Reffered Journal &
Peer Reviewed Journals

RNI No.
APTEL/2003/12253

# భావవీణ


కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Web : www.bhavaveena.com

Vol : 23 Issue No. 06 Monthly June 2026 ISSN No. 2456-4702 Rs. : 15/-



## నాగభైరవ కోటేశ్వరరావు

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(SPECIAL MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **జూన్ - 2026** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***

Kolla Sri Krishnarao (Late)

***E-mail :***

bhavaveena2024@gmail.com

7989781963
9949929674
☎ 7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 23 - Issue. 06 - June 2026 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**

**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**



**EDITORIAL BOARD**

*Honourable Editor*

**Dr. PITTA SANTHI**

*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*

**Dr. PAYARDA NAGAIAH**

*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*

# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Former Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** (Rtd.) M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Prof. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHU BABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. CHINTHAM PRAVEEN KUMAR**
HOD, Dept of Telugu
University Arts & Science College (UASC),
Kakatiya University Subedari - 506001
Hanumakonda,Warangal, Telangna.

7. **Prof. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Prof. N. Eswar Reddy,** M.A., PhD.
Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu
Central University, Gachibowli, Hyderabad,
Telangana.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Associate Professor, Dept. of Telugu
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11 Brodipet, Guntur - 522 002, Andhra Pradesh. Cell : 7386529274, 7989781963, E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Guntur - 522 002. Ph. 94 94 660 509.

# నాగభైరవ కోటేశ్వరరావు

(జననం : ఆగస్టు 15, 1931 - మరణం : 2008 జూన్ 14)

తెలుగు సాహిత్యానికి విశేష కృషి చేసిన ఆధునిక కవి సాహితీవేత్త, తెలుగు సినీ మాటల రచయిత, జాతీయ కవి, కవిరత్న డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు. నాగభైరవ కోటేశ్వరరావు ఆగష్టు 15, 1931 వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తండ్రి నాగభైరవ వెంకట సుబ్బారావు, తల్లి రాఘవమ్మ. వీరి బాల్య విద్యాభ్యాసం స్వగ్రామంలో పూర్తిచేసి అదే రావినూతల హైస్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా తమ ఉద్యోగ జీవితాన్ని ఆరంభించారు. తరువాత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో తెలుగు అధ్యాపకునిగా పదోన్నతి పొందాడు.

## కవిగా, సాహితీవేత్తగా ప్రస్తానం :

నాగభైరవ కోటేశ్వరరావు పెక్కు రచనలు చేశారు. వీరు రచించిన రెండు పుస్తకాలు కాలేజీ స్థాయిలో పాఠ్యాంశాలుగా చేర్చబడ్డాయి.

1988-1992 మధ్యకాలంలో సాహిత్య అకాడమీకి తెలుగు నిపుణునిగా ఉన్నారు. నాగభైరవ కోటేశ్వరరావు సాహితీ వ్యాసంగానికి గుర్తింపుగా తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, రాజాలక్ష్మీ ఫౌండేషన్ పురస్కారం లభించాయి.

నాగభైరవ రచనలలో ఐదు సంప్రదాయ ఛందోబద్ధమైన కావ్యాలు. కాని స్వేచ్ఛా కవిత్వంలోనూ రచనలు చేశారు. నవలలు, నాటకాలు కూడా రచించారు. నాగభైరవ రచనలలో సమాజ శ్రేయస్సు, విశ్వ ప్రేమ ప్రముఖంగా కానవచ్చే అంశాలు. అట్టడుగు వర్గాల వ్యథల గురించి ప్రత్యేకమైన శ్రద్ధ కనిపిస్తుంది.

## రచనలు :

రంగాజమ్మ (1963)

కవన విజయం : భువన విజయంకు పేరడీగా, 20వ శతాబ్దపు తెలుగు కవితా ధోరణులను సమర్పించే ప్రదర్శనా కావ్య నాటకం. ఇది 300 పైగా ప్రదర్శనలలో చూపబడింది.

గుండ్లకమ్మ చెప్పిన కథ (1985)

తూర్పు వాకిళ్ళు (1982)

ఒయాసిస్ (1969)

కన్నీటి గాథ (1969) : 1969లో తీరాంధ్రంలో సంభవించిన పెనుతుఫాను కలిగించిన విషాదం గురించి.

వెలుతురు స్నానం (1980)

పతాక శీర్షిక (1991)

నా ఉదయం (1984)

సంతకం

మానవతా సంగీతం (1972)

కన్నెగంటి హనుమంతు (1992)

మరో అమ్మాయి కథ

సినిమా రంగంలో

నాగభైరవ కోటేశ్వరరావు నందమూరి తారక రామారావుకు సన్నిహితులు. బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమాకు డైలాగులు రచించారు. గడుసు అమ్మాయి, దేవతలారా దీవించండి, సింహగర్జన, ముద్దు ముచ్చట, వసంతం వచ్చింది, పూలపల్లకి మొదలైన చిత్రాలలో పాటలు వ్రాశారు. భార్గవ్ చిత్రానికి సంభాషణలు అందించారు.

నాగభైరవ కోటేశ్వరరావు 2008 జూన్ 14న హైదరాబాద్ లో మరణించారు. నాగ భైరవ కోటేశ్వరరావు పేరుతో నెలకొల్పిన "నాగభైరవ సాహితీ పీఠం". నవలా రచయితలకు ప్రతిభా పురస్కారాలను ఇచ్చి రచయితలను ప్రోత్సహిస్తుంది.

తెలుగు సాహిత్యానికి నాగ భైరవ కోటేశ్వర రావు చేసిన సేవలు చిరస్మరణీయం.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | కొండఫలం : మరికొన్ని కథలు - అభ్యుదయ భావాల విశ్లేషణ (స్త్రీవాదం) | - ఆచార్య డి. జ్యోతిర్మయి<br>- డా॥. మొండి స్వామి | 9 |
| 2. | ఇక్రిసాట్ కేంద్రంలో చారిత్రక అవశేషాలు - పరిశీలన | - డా॥. చంద్రకాంత్ మునేశ్వర్ | 16 |
| 3. | సంస్కృత సాహిత్యంలో వర్ణవ్యవస్థ-వృత్తి పురాణాల ప్రస్తావన | - డా॥. జ్యోతి అనుగుల | 24 |
| 4. | నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం జానపద గేయాలు - సామాజిక జీవనం | - డా॥. సూరేపల్లి గోదావరి | 31 |
| 5. | భీష్మపర్వం - భగవద్గీత ప్రాముఖ్యత | - డా॥. శిరీష పొన్నాడ | 38 |
| 6. | శార్వరి రాసిన హేమమాలిని నవలలో - స్త్రీ వ్యక్తిత్వ వికాసం - సామాజిక విశ్లేషణ | - డా॥. పలివెల చిరంజీవిరావు | 45 |
| 7. | యాదవ / గొల్లల వృత్తి కథల్లో సామాజిక జీవన చిత్రణ | - డా॥. ఇలాసాగర్ ప్రభాకర్ | 50 |
| 8. | ఒక శతాబ్ది తెలంగాణ కథా వికాసం-సామాజిక చిత్రణ | - డా॥. సి.హెచ్. శేఖర్ | 56 |
| 9. | తెలంగాణ జానపద కథలు - కుల పురాణాల ప్రస్తావన | - డా॥. చీర్ల శ్రీనివాసులు | 61 |
| 10. | తరిగొండ వెంగమాంబ రచనల్లో - తిరుమల కొండల ఐతిహ్యాలు | - డా॥. బండి జగన్మోహన్ | 67 |
| 11. | కందుకూరి వీరేశలింగం - సాహిత్యం, సంస్కరణలు : పరిశీలన | - డా॥. లక్కరాజు అర్జునరావు | 73 |
| 12. | వి. ఆర్. రాసాని గారి కథలు - వస్తు వైవిధ్యం | - డా॥. జి. అనసూయమ్మ | 79 |
| 13. | పర్యావరణ కవిత్వం - విమర్శనాత్మక పరిశీలన | - మోటూరి హిమబిందు | 83 |
| 14. | కలం పలికిన సమాజం - ఆధునిక తెలుగు సాహిత్య చైతన్యం - ఒక పరిశీలన | - యెల్లా విజయ | 92 |
| 15. | డాక్టర్ కే. బాలస్వామి గారి 'ఆత్మలింగ దర్శనం' | - బోరవెల్లి పవన్ కుమార్<br>- మంగళగిరి శ్రీనివాసులు | 96 |
| 16. | బహుజనవాదంలో తెలంగాణ విద్యావిధానం | - సక్కరికొండ చంద్రశేఖర్ | 104 |
| 17. | వరంగల్ జిల్లా జానపద గేయకథలో-తిరుపతమ్మ గేయ కథ | - డా॥. ధారవత్ సంతోష్ కుమార్ | 108 |
| 18. | "తెలుగు జాతి తొలి వెలుగు - కందుకూరి" | - డా॥. కమ్ముల రవి గంగాధర శేషుకుమార్ | 116 |
| 19. | సామాజిక చైతన్యానికి అద్దం - చౌడూరి పద్యం | - బి. జమున<br>- డా॥. శ్రీశ్రీ మన్నెమోని కృష్ణయ్య | 119 |
| 20. | తెలంగాణ కథా సాహిత్యంలో మహిళల అస్తిత్వం | - జి. ప్రేమలత | 124 |
| 21. | వేంపల్లి రెడ్డి నాగరాజు 'మట్టివాసన' కవిత - పరిశీలన | - బానావత్ చంద్రకళ | 129 |

| | | |
|---|---|---|
| 22. డా॥. సోమిరెడ్డి జయప్రద కథలు - సంప్రదాయ ధోరణులు | - ముద్దా అనిత<br>- డా॥. డి. యువశ్రీ | 123 |
| 23. తెలుగు - ఆంగ్ల సామెతలు ఒక తునాత్మక పరిశీలన | - మాచిరాజు దుర్గ | 137 |
| 24. పోతన భాగవతం - అంబరీషునిలో నవవిధ భక్తి మార్గాల సంగమం | - గొడుగులూరి గాయత్రి | 141 |
| 25. డా॥. తలతోటి పృధ్వీరాజ్ జెన్ సాహిత్యం - తంకా ప్రక్రియ పరిచయం | - భీమవరపు వెంకటేష్<br>- ఆచార్య జర్రా అప్పారావు | 148 |
| 26. పాపినేని శివశంకర్ కథలు - రైతు జీవన చిత్రణ | - గుంటూరు గోపివలి<br>- ఆచార్య జర్రా అప్పారావు | 155 |
| 27. కె. వి. నరేందర్ కథలు - ప్రపంచీకరణ ప్రభావం | - తుడుం మోహన్ | 160 |
| 28. కస్తూరి మురళీకృష్ణ కథలు వైజ్ఞానిక సంబంధ భయానక రసం | - కర్ర రమేష్<br>- ఆచార్య జర్రా అప్పారావు | 165 |
| 29. ప్రాచీన తెలుగు సాహిత్యంలో దేశి కవిత్వం - పరిణామ వికాసం | - బి. చంద్రబాబు | 172 |
| 30. ఉమ్మడి ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల మాండలికాలు - సామ్యభేదాలు | - గుర్రపు శ్రీకాంత్ | 179 |
| 31. కొడంగల్ మండలంలో స్త్రీ జానపద గేయాలు వైవిధ్యం | - బంటు నర్సిములు | 183 |
| 32. జాషువా కవిత్వం దళితతత్వం | - కొడుపుగంటి సంతోష్ | 190 |
| 33. ఉత్తరాంధ్ర సామెత కథలు - బాలల వ్యక్తిత్వం | - పట్నాన ధర్మారావు<br>- ఆచార్య జర్రా అప్పారావు | 196 |
| 34. అనంతపురం జిల్లా దశాబ్ది కథలు - స్త్రీ జీవిత చిత్రణ | - మఠం బసవరాజు | 202 |
| 35. శ్రీరంగాచార్య పరిశోధన ప్రవణత్వము | - చింతలపల్లి రాఘవేంద్రరావు<br>- మన్నెమోని కృష్ణయ్య | 208 |
| 36. జోగులాంబ గద్వాల జిల్లా జానపద గేయాలు - నైతిక విలువలు | - టి. వెంకట నర్సింహులు | 213 |
| 37. కోనసీమ గ్రామ నామాలు - చారిత్రక నేపథ్యం | - చంద్రమౌళి నాగమహాలక్ష్మి | 220 |
| 38. కాళిదాసు కుమార సంభవ వ్యాఖ్యానాలు - తులనాత్మక పరిశీలన | - బొమ్మిశెట్టి రామాంజినేయులు | 227 |
| 39. ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి నవలలు - స్త్రీల హక్కుల ఉల్లంఘన | - డా॥. సురేఖ దుగులూరు | 233 |
| 40. ఇంజమూరి నర్సిములు పాటలు - భాషా విశేషాలు | - మఠంస్వామి రేవప్పయ్య | 237 |
| 41. The Writer’s Way of Understanding about the Pagodas At Mavalivaram | - Dr. Naga Janu Surepally | 242 |

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# కొండఫలం : మరికొన్ని కథలు - అభ్యుదయ భావాల విశ్లేషణ (స్త్రీవాదం)



ఆచార్య డి. జ్యోతిర్మయి
తెలుగు విభాగం
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
రాజమహేంద్రవరం.

డా॥. మొండి స్వామి
బోధకులు, తెలుగు విభాగం
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
రాజమహేంద్రవరం.
చరవాణి : 89852 53647
Email:nmondiswamy9@gmail.com



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ఈ వ్యాసంలో స్త్రీవాద భావజాలం, దాని ఆవిర్భావం, అభివృద్ధి మరియు తెలుగు సాహిత్యంలో దాని ప్రభావం గురించి వివరించారు. స్త్రీలపై జరుగుతున్న అసమానతలు, కుటుంబ వ్యవస్థలోని అణచివేత, లింగ వివక్ష వంటి అంశాలను చర్చించారు. రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మీదేవి కథల ద్వారా స్త్రీ స్వేచ్ఛ, విముక్తి, సామాజిక చైతన్యం వంటి భావాలను విశ్లేషించారు. ముఖ్యంగా “కొండఫలం” కథా సంపుటిలో గిరిజన స్త్రీల జీవన సమస్యలను ప్రతిబింబించిన తీరు వివరించబడింది.

**కీలక పదాలు :**

స్త్రీవాదం, స్త్రీ స్వేచ్ఛ, విముక్తి, లింగ వివక్ష, కుటుంబ వ్యవస్థ, పితృస్వామ్యం, తెలుగు సాహిత్యం, గిరిజన స్త్రీలు సామాజిక చైతన్యం.

**స్త్రీవాదం - పరిచయం :**

18వ శతాబ్దం చివరి దశకంలో ప్రారంభమైన స్త్రీల హక్కుల పోరాటాన్ని స్త్రీవాదం యొక్క పుట్టుకగా మనం పరిగణించవచ్చు. మరీ ముఖ్యంగా ఈ వాదం 1792లో మేరి వుల్‌స్టన్ క్రాఫ్ట్ వ్రాసిన “ఎ విండికేషన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ విమెన్” మరియు 1845లో అమెరికాకు చెందిన మార్గరెట్ ఫుల్లర్ వ్రాసిన “విమెన్ ఇన్ ది నైన్టీంత్ సెంచరీ” అనే పుస్తకాల ప్రచురణతో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది. 20వ శతాబ్దం ప్రారంభంలో మొదలైన ఓటు హక్కుల ఉద్యమం దీనికి మరింత చేయూతనిచ్చి ముందుకు నడిపింది. 1920లలో స్త్రీల సాహిత్యాన్ని కొన్ని కొత్త కోణాలలోనూ, విధానాలలోనూ విశ్లేషించడం అనేది ప్రారంభమయింది. రెబక్కవెస్ట్, వర్జీనియా వూల్ఫ్ రచనలలో ఈ విధానాలను

మనం గమనించచ్చు. వూల్ఫ్ రచించిన "ఎరూమ్ ఆఫ్ వన్స్ ఓన్" అనే విమర్శనాత్మక వ్యాసం ఈ దశగా బాగా ప్రాచుర్యం పొందింది.

1949లో సిమోన్ డి బోవూర్ రచించిన "సెకండ్ సెక్స్" అనే రచన స్త్రీవాదంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. ఈ రచనలో సమాజంలో స్త్రీ స్థితిగతులు, సంస్కృతిపరంగా సమాజం స్త్రీకి ఇస్తున్న గుర్తింపు గురించి ఆమె విపులంగా చర్చించారు. 1960 తర్వాత స్త్రీలలో మనం "ఇంకా రెండవ తరగతి పౌరులమే" అనే భావన పెంపొందుతూ వచ్చింది. దీని ప్రభావంతో స్త్రీవాదం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. సమాన హక్కులు విద్యా సౌకర్యాలు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగినుల ప్రత్యేక అవసరాలు తీర్చాలని ఒత్తిడిలు, శాసనసభల్లో స్త్రీల సంఖ్య పెరగాలనీ డిమాండ్లతో ఈ కాలంలోని స్త్రీ విముక్తి ఉద్యమం కొనసాగింది. కానీ "స్త్రీల అణచివేతకు కుటంబం కూడా కేంద్ర బిందువేననే వాదాన్ని ఈ దశలోనే స్త్రీవాదం నిరాకరించింది.

1980ల తర్వాత నుండి స్త్రీవాదం కుటుంబం వైపు, సమాజం వైపు మరలింది. దాదాపు రెండు శతాబ్దాలుగా స్త్రీ విముక్తి ఉద్యమాలు కొనసాగుతున్నా, చట్టాలు రూపుదిద్దుకున్నా, హక్కులను సాధించగలిగినా కూడా ప్రపంచం నలుమూలలా స్త్రీలు అణచివేతకు, అసమానతలకు, పీడనకు, హింసకు (లైంగిక, శారీరక) వివక్షకూ గురవుతూనే ఉన్నారు అనే విషయం స్త్రీవాదులు గమనించారు. దీనికి మూలకారనాలను వెతికే దిశగా స్త్రీవాదం ప్రస్తుతం కొనసాగుతుంది.

అసలు స్త్రీవాదం మీద ఇప్పటికీ అనేకమంది స్త్రీలకు కూడా సరియైన అవగాహన లేదని చెప్పడం అతిశయోక్తి కాదు. అనేకమంది స్త్రీలు స్త్రీల విషయాలు, సమస్యల గురించి మాట్లాడుతూ నేను "స్త్రీవాదిని" (Feminist) కాదు అని చెప్పి వాళ్ళ ఉపన్యాసాన్ని కొనసాగించడం దీనికి మంచి ఉదాహరణ స్త్రీల పరిస్థితి ఇలా ఉన్నప్పుడు పురుషుల గురించి చెప్పనవసరమే లేదు. దీనికి కారణం 'స్త్రీవాదం' మీద పెరిగిన అపోహలు, వ్యతిరేక భావనల ప్రచారం అని చెప్పవచ్చు.

నిజానికి చాలామంది అనుకుంటున్నట్లుఆ స్త్రీవాదులు పురుష ద్వేషులు కారు, కుటుంబ వ్యతిరేకులు కారు, సమాజ వ్యతిరేకులు కాదు, వివాహ వ్యవస్థకు వ్యతిరేకులు కారు మరి.. స్త్రీవాదులు ఎవరు.

వీరు "ఏ అసమానతలు, హింసలు లేని వ్యక్తి స్వేచ్ఛను గౌరవించే ఒక మానవీయ లోకాన్ని కాంక్షించేవారు" ప్రపంచంలో ఏ మంచి వాదాన్ని మనం గమనించినా దాని అంతిమ లక్ష్యం ఇదే - మరి స్త్రీవాదంలో తప్పు ఎక్కడ ఉంది. ఈ అంశంలో భాగంగా స్త్రీవాదులు సెక్స్‌కి జెండర్‌కి మధ్య తేడాని వివరిస్తారు. వీరు వీరి రచనలలో కింది నాలుగు అంశాల గురించి ఎక్కువగా చర్చించడం మనం గమనించవచ్చు.

1. జెండర్, 2. లైంగికత్వం, 3. కుటుంబం, 4. పితృస్వామ్యం

ఈ నాలుగూ ఫెమినిస్ట్ ఆలోచనా విధానానికి అతి ముఖ్యమైన భావాలు.

**జెండర్ :**

సెక్స్ అనేది శరీరానికి సంబంధించినది. శారీరకంగా మనం స్త్రీలు పురుషులుగా జన్మించాము. కానీ జెండర్ అనేది సాంఘికంగా, సాంస్కృతికంగా ఏర్పడుతుంది. సాంఘికంగా మనం స్త్రీలు ఆను పురుషులుగాను తయారు చేయబడుతున్నాము. దీనికి ఉదాహరణలుగా మన రోజువారీ జీవితంలో నుండి అనేకం మనం చూడవచ్చు.

**లైంగికత్వం :**

మన సమాజం స్త్రీల లైంగికత్వానికి స్వేచ్ఛను తిరస్కరిస్తుంది. ఈ స్వేచ్ఛను కోరుకోవడం అనేది "రెండు అంచులా పదును కలిగిన కత్తిని" కోరుకోవడం లాంటిది. దీని మీద స్త్రీవాదులకు ఏకాభిప్రాయం లేదు. దానివలనే స్త్రీవాదం

కొంత అపార్థం చేసుకోబడింది. ఒక పక్క లైంగిక స్వేచ్ఛ అనేది పూర్తిగా పరిణితి చెందిన స్త్రీలు మాత్రమే సద్వినియోగ పరచుకోగలరు అనే వాదం బలంగా ఉంది. మరొక పక్క లైంగికత్వం పురుషునికైనా స్త్రీకైనా ఒకటే, అది కేవలం, ఒక శారీరక అవసరంగా గుర్తించే వాదం కూడా బలంగా వినిపిస్తుంది. పాతివ్రత్యం, శీలం అనే పదాలు స్త్రీలకు మాత్రమే వర్తించేవిగా గుర్తించడాన్ని ఇది వ్యతిరేకిస్తుంది. అయితే ప్రస్తుతం మన సమాజం దానికి బహుదూరంలో ఉంది అనడంలో అతిశయోక్తి లేదు.

**కుటుంబం :**

కుటుంబం స్త్రీల అణచివేతకు ప్రధాన కేంద్రంగా కనపడుతుంది. మాతృత్వం కుటుంబాన్ని చారిత్రక అవసరంగా చేసింది. ఇది అనాదికాలంగా ఒక సహజమైన యూనిట్‌గా పరిగణించబడుతుంది. ఇది స్త్రీలను సంతానోత్పత్తి శక్తులుగా, లైంగిక వస్తువులుగా, శ్రామికులుగా, పిల్లల్ని పెంచే యంత్రాలుగా మాత్రమే పరిగణిస్తుంది. అన్ని రకాల అణచివేతలు అక్కడి నుండే బయలుదేరడం ఈనాటి రచయితలు గమనించి, కుటుంబాన్ని సంస్కరించే దిశగా రచనలు కొనసాగిస్తున్నారు. మార్పు కూడా చాలావరకు వచ్చిందనే ఒప్పుకోవాలి అయితే రావాల్సిన మార్పు ఇంకా ఎంతో ఉంది. కుటుంబాన్ని ఒక సహజమైన యూనిట్‌గా కాకుండా ఒక సాంఘికమైన యూనిట్‌గా గుర్తించే చైతన్యం అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది.

**పితృస్వామ్యం :**

ఇది స్త్రీల శ్రమనూ, లైంగికత్వాన్ని, సంతానోత్పత్తి శక్తినీ, భౌతికంగానూ, భావజాలంలోనూ పురుషులు నియంత్రించే ఒక పద్ధతి అని సోషలిస్టులు నిర్వచించారు. స్త్రీత్వం పురుషత్వమనే పాత్రల ద్వారా పురుషులకు వచ్చిన అధికారంగా దీనిని మనం భావించవచ్చు. ఇది స్త్రీల అణచివేతకు ప్రధాన కారణంగా మనం చెప్పుకోవచ్చు. పితృస్వామ్యం స్త్రీలను ఒక చట్రంలో బంధించి పీడనను అంగీకరించే విధంగా తయారు చేస్తుంది.

పై నాలుగు అంశాలకు రాడికల్ ఫెనిమిస్టులు మరియు సోషలిస్టు ఫెమినిస్టులు తమ తమ పరిధిలో నిర్వచించారు. ఎంతోమంది స్త్రీవాదులు ఏదో ఒక వాదానికి కట్టుబడో లేదా రెండింటికీ మధ్యేమార్గంగానే తమ రచనలు కొనసాగించారు. కొనసాగిస్తున్నారు.

తెలుగు సాహిత్యంలోని స్త్రీవాదులు రచనలు రెండు ముఖ్యమైన లక్ష్యాలతో కొనసాగిస్తున్నట్లుగా మనం చెప్పుకోవచ్చు. అవి. 1. విముక్తి, 2. స్వేచ్ఛ.

**విముక్తి :**

ఆధునిక యుగంలో స్త్రీలు కుటుంబ సమస్యల నుండి, ఇంటి చాకిరీ నుండి, పిల్లల్ని పెంచే బాధ్యత నుంచి అంటే తల్లి మాత్రమే వారి పెరుగుదలకు బాధ్యురాలు అనే ఒక అపోహ నుంచి విముక్తి కోరుతున్నారు. అంతేగాక పితృస్వామ్య సమాజంలో స్త్రీ వినియోగంలో ఉన్న అనేక భావజాలాల నుంచి విముక్తి స్త్రీలని కించపరిచేవి, స్త్రీలకు వ్యతిరేకంగా ఉన్నవి.

**స్వేచ్ఛ :**

ప్రధానంగా మూడు రకాలు - వ్యక్తి స్వేచ్ఛ, లైంగిక స్వేచ్ఛ, ఆర్థిక స్వేచ్ఛ.

ఓల్గా, జయప్రభ, పాటిబండ్ల రజని, సావిత్రి, కొండెపూడి నిర్మల అనే రచయిత్రిలు ఈ మూడింటిలో ఏదో ఒక దాని అంశంగా చేసుకొని వారి రచనలను కొనసాగిస్తున్నారు.

**రచయిత్రి పరిచయం :**

వాడరేవు వీరలక్ష్మీదేవి గారు వృత్తి రీత్యా అధ్యాపకురాలు, ప్రవృత్తి రీత్యా రచయిత. వీరు తన పిహెచ్.డికి

పరిశోధనాంశంగా ఒక వినూత్నమైన అంశాన్ని ఎంచుకుని దిగ్విజయంగా పూర్తి చేశారు. అది తరువాత "సత్యాన్వేషి చలం" అనే పుస్తకంగా ముద్రించబడింది. చలం తెలుగు సాహితీ ప్రియులందరికీ సుపరిచితులు, అంతేకాకుండా స్త్రీవాదాన్ని బలంగా వినిపించిన వారు కూడా వీరలక్ష్మి దేవి 1980 దశకం నుంచి వ్రాయడం మొదలుపెట్టి అనేక కథలు (30), సాహిత్య వ్యాసాలు (సుమారు 60) వ్రాశారు. వ్రాయడం మొదలుపెట్టిన 16 సంవత్సరాలకు మొదటి కథా సంకలనం "ఉత్సవ సౌరభం" వెలువడింది, తరువాత కథా సంకలనం 'కొండ ఫలం' మరికొన్ని కథలు, ఏ ప్రసంగం అయినా ఏ వాదం అయినా సమాజం, కుటుంబం, విముక్తి మరియు స్వేచ్ఛల గురించి మాట్లాడితే అది ప్రగతిశీల భావాలను గురించి మాట్లాడినట్లే. ఈ దృష్ట్యా స్త్రీవాదం మొత్తం ఒక ప్రగతిశీలవాదంగా పరిగణించబడాలి

వీరికి రచయిత్రిగా స్త్రీవాద సాహిత్యం మీద అభిమానం ఉందని, స్త్రీల సమస్యల గురించి మాట్లాడటం కూడా తనకి ప్రధానమేనని అయితే దీనితోపాటు మానవ జీవితంలో పరిష్కారం కావలసిన సమస్యలు ఇంకా వున్నాయి, ముఖ్యంగా మనుషులంతా మనుషులుగా మారవలసిన మానవత్వపు విలువల గురించి మనం మర్చిపోతున్న మానవత్వపు విలువల్ని గుర్తుచేయవలసిన అవసరం మరీ మరీ ఏర్పడుతోందని, స్త్రీల సమస్యల పరిష్కారం కూడా మానవత్వం తగ్గేకొద్దీ కష్టమవుతోందని, ఆడవాళ్ళకు కానీ మగవాళ్ళకు కానీ మనుషుల్ని మనుషులుగా నిలబెట్టే రచనలు కావాలని వీరు ఒక వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు.

**విశ్లేషణ :**

కొండఫలంలోని కథలు ఈ కోవకీ చెందినివిగా చెప్పడంలో సందేహం లేదు. ఈ సంకలనంలో మొత్తం 12 కథలు ప్రతి కథలోనూ ప్రేమ, స్నేహం, స్త్రీ స్వేచ్ఛ మానవ సంబంధాలు అంశాలుగా ఉన్నాయి. ఒక్కొక్క కథలో విభిన్నమైన అంశాన్ని రచయిత ఎంచుకొన్నప్పటికీ ఒకటి రెండు కథలలో ఒకే రకమైన ప్రగతి భావాలని మనం గమనించవచ్చు.

కొండఫలం, పేరెంట్, బినామీ అనే కథలు పైకి గిరిజనుల సమస్యలను గురించి మాట్లాడినా అంతర్లీనంగా రచయిత గిరిజన సమస్యలు వారి స్త్రీలను ఎలా పీడిస్తున్నాయో చక్కగా చూపారు. ప్రస్తుతం సాహిత్యంలో మార్జినలైజ్డ్ లిటరేచర్స్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వీరలక్ష్మీదేవి గారు ఈ సాహిత్యంకి గళంగా మారడం ప్రగతిశీల భావాలలో భాగంగా మనం చెప్పుకోవచ్చు.

"కొండఫలం" కథలో గిరిజనుల భూమిని గిరిజనేతరులు ఎలా ఆక్రమించుకుంటున్నదో, ప్రభుత్వం గిరిజనుల కోసం చేసిన చట్టాలు చిత్తశుద్ధి లేని అధికార్ల వలన తిరిగి వారికే ఉరితాడుగా ఎలా బిగుస్తున్నాయో చక్కగా వర్ణిస్తూ ఆ క్రమంలో సీతాలు అనే గిరిజన స్త్రీ మరియు సావిత్రి అనే గిరజనేతర స్త్రీ ఎలా బాధింపబడుతున్నారో వివరిస్తారు. ఇది కామందు చేతిలో లైంగిక వేధింపులకు గురైన ఒక గిరిజన తల్లి కథ. ఆ క్రమంలో పుట్టిన తన కూతురిని కష్టపడి చదివించి వి.ఎ.ఓ.ని ఎలా చేసిందో తెలిపే కథ. ఆ కూతురు సమాజాన్ని ఎదిరించి నిలిచి ధృఢ సంకల్పంతో చదివి తండ్రి అని చెప్పుకోని తండ్రికి ఎలా బుద్ధి చెపుతుందో రచయిత్రి చాలా చక్కగా వివరిస్తారు. ఈ కథలోని రెండు స్త్రీ పాత్రలతో కూడా ప్రగతిశీల భావాలు మనకి గోచరిస్తాయి. అరాచకానికి గురైనా తన బిడ్డని చంపుకోకుండా సమాజానికి ఎదురీది తన కూతురిని పెంచిన తల్లి అలాగే తండ్రి ఎవరో తెలిసినప్పటికీ పేరు చెప్పకుండా తల్లిపేరునే అన్ని ధరఖాస్తులలో రాసుకున్న కూతురు - తల్లి పేరు రాయడం అనేది ఒక విప్లవాత్మకమైన మార్పు అని చెప్పుకోవచ్చు.

"బినామి" కథలో గిరిజనులు హరిజనులు వారి నిరక్షరాశ్యతతో సమాజంలోని అగ్రవర్ణాల వారిచే ఎలా దోచుకోబడుతున్నారో చెప్తూనో, చదువుకుని మంచి బాధ్యతతో ఉన్న ఉద్యోగులు కూడా డబ్బు, పదవి ఉన్నవాళ్ళు చేసే మోసాలలో తమకి తెలియకుండానే ఎలా పావులౌతున్నారో వివరిస్తారు. ఈ కతలో అరుంధతి అనే ఒక స్కూలు ప్రధానోపాధ్యాయని పాత్రలో ఒక స్త్రీ ఉద్యమాన్ని ఎలా నడపగలదో, సమాజంలో అన్యాయాన్ని ఎలా ఎదిరించగలదో వివరిస్తారు.

"ఒక రాత్రి గడవాలి" కథలో స్త్రీవాదలోని ముఖ్య అంశాలైన విముక్తి మరియు స్వేచ్ఛ అనే రెండూ అంశాలు సమపాళ్ళలో కనిపిస్తాయి. విహాయన అనే స్త్రీవాద రచయిత కొంతకాలం తన రచనలతో స్త్రీవాదుల్ని, పాఠకుల్ని రంజింపజేసి కనుమరుగై ఇంటికి అంకితం అవుతుంది. ఈ రచయిత్రి స్ఫూర్తితో పైలట్ ఉద్యోగానికి ఎంపికై ట్రైనింగ్ పూర్తి చేసికొని తిరిగి వచ్చిన వినీల ఈమెని కలవాలని వస్తుంది. అయితే అక్కడ తన ప్రియతమ రచయిత్రిని వంటింటి కుందేలులూ చూడలేక ఆమెని ప్రశ్నిస్తుంది. విహాయన మనోభావాలు నేటి స్త్రీ వాదంలో కనిపించే అన్ని ప్రగతిశీల భావాలకు ఆలవాలంగా కన్పిస్తాయి.

**ఉదా** : ఆడ మగ ఇద్దరూ కలసి ఒకే ఇంట్లో ఉంటున్నారు
మోసగించడం అంటే ఏమిటి?

ఈ కథలో విహాయన భర్త పాత్రని అభ్యుదయ భావాలను చిత్రీకరించారు. పరస్పరం సహకారంతో పయనించే భార్యాభర్తలను మనం ఈ కథలో కలుస్తాం. ఈ కథ స్త్రీవాదంలోని విముక్తి మరియు స్వేచ్ఛ అనీ రెండు అంశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

**"ప్రేమదినం"** కథలో ఏ వయసులోనైనా ప్రేమ అవసరమే అని చెప్తూ, పరిణతి చెందని యువతీ యువకుల మధ్య ప్రేమ ఏ అనర్ధాలకు దారితీస్తుందో చక్కగా వర్ణిస్తారు. అంతేకాకుండా మన సంస్కృతిపై పాశ్చాత్య సంస్కృతుల ప్రభావం ఎలా వుందో రెండు కోణాల్లోంచి చూపిస్తారు. అలాగే ప్రేమ అనే వ్యవహారంలో శారీరకమైన ఆడ మగ ఇద్దరూ పొందినా ఆడది మాత్రమే దాని వలన వచ్చే ఫలితాన్ని ఎలా అనుభవిస్తారో చక్కగా చెప్తారు. "ఆ రోజు వాళ్ళతో ఆ పిల్ల... అన్న ధోరణిలో" ప్రేమ పట్ల స్త్రీకి పురుషునికి భావాలను కూడా విశదీకరిస్తారు. పురుషులు, స్త్రీల యొక్క సున్నితత్వాలను గ్రహించలేరని ఈ విధంగా అంటారు. "మా సున్నితాలు, ఉద్వేగాలూ గ్రహించగలరు గానీ వాటిని గాయపరచకుండా ఉండలేరు ఎంతటి ప్రేమికులమని ప్రకటించే పురుషులూ. అందుకే మా సున్నితాల సన్నితం మాకే తెలుస్తుంది. అవి ఎంత చిన్నపాటి వేడి గాలికయినా ఎంతగా కమిలిపోతాయో, ఆ ప్రేమల పట్ల ఎంత శ్రద్ధ అవసరమో!" ఈ కథలో కథానాయిక భానూ ఆమె స్నేహితురాలు రంజనీల మధ్య ఉన్న ప్రేమ స్నేహం, రంజని భానుకి ప్రేమదినం రోజు గ్రీటింగ్ కార్డు పంపడం వెనుక అంతరార్ధం చాలా గొప్పది. ప్రేమ కేవలం స్త్రీ పురుషుల మధ్యనే కాదు అనే విషయం తేటతెల్లం చెస్తుంది. అంతేకాకుండా ప్రేమ కేవలం శరీరానికీ పరిమితం కాకూడదన్న విషయాన్ని కూడా చెప్తూ ఈ రోజులలోని మీడియా సంస్కృతి ఉగ్గుపాలతో నేర్పింది. అంతేగాని హృదయానికి తిరిగి హృదయాన్నే ఇవ్వాలని చెప్పే ఏ సంస్కృతీ ఇవాళ నిలబడకపోతుంది" అంటూ విమర్శించారు.

**"దీపశిఖ"** అనే కథలోని కథానాయిక ఉజ్వల తల్లి పాత్రలో స్త్రీవాదంలోని స్వేచ్ఛ అనే అంశాన్ని ప్రస్ఫుటంగా వర్ణించారు రచయిత్రి. ఈ కథలో స్త్రీ కోరుకున్న లైంగిక స్వేచ్ఛను రచయిత చూపించారు. యవ్వనంలో ఫలించని ప్రేమ వివాహమయ్యాక ఒక బిడ్డకు తల్లి అయ్యాక ఫలిస్తుంది. దాని ఫలితం ఉజ్వల ఈ కథ రాయడంలో రచయిత్రిపై చలం గారి ప్రభావాన్ని మనం గమనించవచ్చు అంతేకాకుండా ఒక స్త్రీగా తన రచనలలో ఇంత అభ్యుదయాన్ని కనపరచడం అభినందనీయం. స్త్రీ యొక్క లైంగిక స్వేచ్ఛను అంగీకరించని వారందరికీ ఇది విచ్చలవిడితనంగానో వ్యభిచారంలాగానే కన్పించవచ్చు. అయితే ఇక్కడ స్త్రీ లైంగిక స్వేచ్ఛని కాంక్షించిన చలంగారి రచనలను గుర్తు చేసుకుంటే మనం ఆ భావాల నుండి బయటపడవచ్చు. స్త్రీ ప్రేమ నిండిన హృదయంతో ఒక బిడ్డకు జన్మనిస్తే వాళ్ళు ఎంత ఉన్నతులుగా ఎదుగుతారో కూడా రచయిత ఉజ్వల పాత్ర ద్వారా చాలా చక్కగా వివరించారు.

"జ్ఞాన ప్రసూన"- ఇది ఒక ఉద్యోగిని కథ. ఉద్యోగం చేస్తున్నా ఆర్ధిక స్వేచ్ఛ లేని స్త్రీ గురించి ఈ కథ మనకి

తెలుపుతుంది. ప్రేమించి పెళ్ళి చేసుకున్న రఘురామ్ డబ్బు మనిషి, భార్య ఆలోచనలకు విలువ ఇవ్వడు. ఏకప నిర్ణయాలే తీసుకుంటాడు. ఆమె ప్రేమతో ప్రతీదీ అతనితో కలిసి చెయ్యాలనుకోవడాన్ని ఆమె చేతకానితనంగా వక్రీకరిస్తాడు.

"మీ అమ్మకి... ఎలాగో తెలుసుకుంది"

భర్తకి ఉన్న డబ్బు దాహం, భార్యకి ఉన్న సేవాభావాలతో వారిద్దరి మధ్య చదరిగిపోని అగాధంగా ఏర్పడుతుంది. ఆ అగాధాన్ని విస్మరించి తనకంటూ ఒక లోకాన్ని ఏర్పరచుకుని సమాజానికి తన వంతు సేవ చేయడానికి ముందుకెళు తుంది. జ్ఞాన ప్రసూన, భర్తను ఎదిరించి ముందుకు నడుస్తుంది, భర్త నుండి విడిపోకపోయినా రచయిత్రి ఈ కథలో స్త్రీలలో సహజంగా ఉండే ప్రేమ దాహాన్ని వివరించారు. "ఆడవాళ్ళం అందరమూ మనవి నిలువెల్లా ముంచేసే ప్రేమల కోసం ఎంతగానో ఎదురుచూస్తాం. కొందరికి కొంతకాలమయినా దొరుకుతాయి. కొందరికి దొరకనే దొరకవు. అయినా జీవితమంతా ఈ దాహం వదలదు అంటారు. రచయిత్రి తను సృష్టించిన మరో రచయిత పాత్ర ద్వారా మగాళ్ళలో టీనేజ్‌లో ఏర్పడ్డ ప్రేమ ఎక్కువకాలం నిలువదు. ఎందుకంటే అది ఆకర్షణే కాని ప్రేమ కాదు అనే విషయం వివేక్ పాత్ర ద్వారా చాలా చక్కగా వివరించారు. నిర్భయంగా నిస్సంకోచంగా ఉండే ఆడపిల్ల భార్యగా మారాక మగవాడు దీనిని సహించలేడు. భార్యల సొంత వ్యక్తిత్వాలు భర్తలకు నచ్చవు. ప్రేమికుడిగా ఉన్నప్పుడు ఉన్న ప్రేమ భర్త అవగానే ఆ అధికారంలో మాయామవుతుంది.

"మనం కోరుకున్న ప్రేమలు మనకు దొరకవు, ఈ మగ వాళ్ళు ఇవ్వలేరు. ఎంతకీ వాళ్ల అహాలు తృప్తిపరుస్తూ ఉంటే తప్ప మనల్ని పట్టించుకోరు" అని మగవాళ్ళ అహంభావాన్ని చాలా చక్కగా వ్యక్తపరిచారు. ఈ కథలో సమాజంలో అనేక కుటుంబాలలో తృషితలు, వివేక్‌లు కన్పిస్తారు. కొంతమంది తృషితలు రాజీ పడతారు కొందరు పడరు - ఈ కథలోని తృషిత వివేక్ నుండి వేరుగా వచ్చేసినా అతనిలో మార్పుకోసం ఎదురు చూస్తూ ఉంటుంది. కానీ వ్యక్తిత్వాన్ని మాత్రం వదులుకోలేదు - ఇది ప్రగతిశీల భావనే.

**"ఇలా ఉన్నాం"** కథలో మధ్యతరగతి మరియు పేదరికంలో ఉన్న స్త్రీల జీవితాలలోని వ్యత్యాసాన్ని తేటతెల్లం చేస్తారు రచయిత. సమాజంలో నేడు ప్రభుత్వరంగమైనా ప్రైవేటు రంగమైనా ఉద్యోగస్తులపై ఎలాంటి వత్తిడులు ఉన్నాయో, వాటి ప్రభావం వారిపై ఎలా ఉంటుందో కూడా ఈ కథలో చక్కగా వివరిస్తారు రచయిత. లలిత ప్రైవేటు టీచరు, మేనేజ్‌మెంటు పెట్టె ఇబ్బందుల్ని , శ్రమ దోపిడిని గమనించినా ఉద్యోగం చేస్తూనే ఉంటుంది. విజయ గవర్నమెంటు టీచరు అయినా రాజకీయ నాయకుల ఒత్తిడి వీళ్ళను ఎలా కుంగదీస్తుందో రచయిత మనకు తెలుపుతారు. శారద కూడా ప్రైవేటు టీచరు మేనేజ్‌మెంటు వేతనానికి మించిన శ్రమను దోచుకుంటున్నా ఏమి చేయలేని నిస్సహాయతతో డబ్బు అవసరత వలన కుటుంబం కోసం ఉద్యోగం మానకుండా చేస్తూ ఉంటుంది. వీళ్ళందరూ స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. దీనికి కారణం ఏమిటి అని లలిత ప్రశ్నించుకుంటాది. ఇలా ఆలోచిస్తుంది "నూకాలమ్మకీ, రామలక్ష్మికీ ఉన్న స్వేచ్ఛ తమకెందుకు లేదు? వాళ్ల కష్టాలతో పోలిస్తే తమ లెక్కలోవి కా-వు వాళ్ళకి సౌకర్యాల మీద లక్ష్యం ఇబ్బందుల పట్ల భయం లేకపోవడం కారణమా? అదే కారణమయితే స్వేచ్ఛ అంటే అది కాక మరేమిటి -

**"తెలుసుకొనవె యువతా"** అనే కథలో యువత నేడు తమకేమి కావాలో తెలుసుకోలేని ఒక స్థితిలో ఉన్నారనే విషయాన్ని ప్రమోద్ సమీరల ద్వారా తెలియజేస్తారు. నేటి యువతలో గొడవంతా వాళ్ళ భావప్రకటనలోనే ఉందంటారు రచయిత.

**"ఆ పిలుపు ఇంకా అందలేదు"** అనే కథలో ఐదు విలక్షణమైన స్త్రీ పాత్రలను పరిచయం చేసారు రచయిత. ఈ పాత్రలన్నీ మనకి వీటి సమాజంలో తారసపడతారు.

సూనీత - సామాజిక స్పృహ కలిగిన స్త్రీ

సునీత అమ్మమ్మ - వితంతువు ఇంటి చాకిరీ చేస్తూ ఉంటుంది.

సత్యవతి - సునీత బాబాయి ఇంట్లో పని మనిషి

సువర్చల - సునీత వదిన చీరలు నగలపై వ్యామోహం ఎక్కువగా ఉన్న స్త్రీ చెప్పులు కుట్టే ఒక స్త్రీ - స్వయం ఉపాధిని అవలంభిస్తున్నా ఒక స్త్రీ.

సునీతకి ఈ స్త్రీ విభిన్నంగా కన్పిస్తుంది. చదివే మనకి కూడా - చెప్పులు కుట్టే వృత్తిలో పురుషుణ్ణి మాత్రమే మనం చూస్తూ వస్తున్నాం కాబట్టి.

అలాగే సునీతకి తన వదిన ఆమెకి చీరల పట్ల ఉన్న వ్యామోహంతో చిక్కుకున్న విముక్తి పొందలేనిదానిగా కన్పిస్తుంది. కథ చివరలో ఆమె అలా అంటుంది.

'నీకు కుదరలేదు అని వదినతో.... కనీసం...'' అయితే సునీత చెప్పులు కుట్టే స్త్రీ పాత్రలు అరుదుగా ఉంటారు.

ఈ విధంగా కొండఫలం మరికొన్ని కథలు అనే కథ సంకలనం ఒక్కొక్క కథలో ఒక్కోసారి ఒకే ప్రగతి భావం కొన్నిసార్లు అనేకమైన భావాన్ని కలిపి కనుపరుస్తాయి.

రచయిత స్త్రీవాదంలోని అనేకమైన అంశాలను ఈ కథల ద్వారా మనకు చక్కగా విశదీకరించారు. రచయిత స్త్రీ అయినా పురుష ద్వేషిగా ఎక్కడ కనబడలేదు. పురుషులలో కూడా మానవీయ కోణాలను చక్కగా వెలికి తీశారు.

**ఉపసంహారం**

స్త్రీవాద సాహిత్యం సమాజంలో స్త్రీల సమస్యలను వెలికి తీసి, సమానత్వం మరియు స్వేచ్ఛ కోసం చైతన్యం కలిగించడంలో ముఖ్యపాత్ర పోషించింది. వాడ్రేవు వీరలక్ష్మీదేవి కథలు స్త్రీల జీవన వాస్తవాలను స్పష్టంగా ప్రతిబింబిస్తూ, సమాజంలో మార్పు అవసరాన్ని తెలియజేస్తాయి. ఈ వ్యాసం ద్వారా స్త్రీ విముక్తి భావజాలం తెలుగు సాహిత్యంలో ఎంత ప్రాధాన్యం పొందిందో అవగాహన కలుగుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. కొండఫలం - మరికొన్ని కథలు - వాడరేవు వీరలక్ష్మీదేవి.
2. సాహిత్యనుభవం
3. సత్యాన్వేషిచలం
4. మాకు గోడలు లేవు - ఫెమినిస్టు పరిచయం వ్యాసలు
5. కథా శిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య
6. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న


★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఇక్రిసాట్ కేంద్రంలో చారిత్రక అవశేషాలు - పరిశీలన



డా॥. చంద్రకాంత్ మునేశ్వర్
అసోసియేట్ ప్రొఫెసర్ అఫ్ హిస్టరీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎల్లారెడ్డి రెడ్డి.
మొబైల్ నంబర్:9989538243
ఇ మెయిల్ ఐడి : chandrakanthmuneshwar1980@gmail.com

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ. ఈ ఇక్రిసాట్ సంస్థ ఏర్పడక ముందు ఈ ప్రదేశంలో ఇక్కడ రెండు గ్రామాలుండేవి. ఈ రెండు గ్రామాల ప్రజలకు బీహెచ్ఈఎల్ రామచంద్రాపురంలో పునరావాసం కల్పించారు. ఈ రెండు గ్రామాలను ఖాళీ చేయించినపుడు గ్రామాలలోని దేవాలయాలను, చారిత్రక ప్రదేశాలను సంరక్షించే పనులు చేపట్టారు. ఇక్రిసాట్ కార్యాలయాలను, మిగతా భవనాలను నిర్మించాలనుకున్నచోట తవ్వినపుడు బయటపడిన పురావస్తు సంపదను ఇక్రిసాట్ కార్యాలయ ప్రాంగణంలో భద్రపరిచారు. ఆలయాలను వున్నచోటనే కాపాడారు. ఏ ప్రదేశాలలో ఏయే శిల్పాలు దొరికాయో వీలైనంతవరకు వాటిని అక్కడి దరిదాపుల్లో ఒకచోటికి చేర్చారు. ఇక్రిసాట్ లో దొరికిన ఈ చారిత్రక అవశేషాల గురించి 'ఇక్రిసాట్ అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ.పటాంచెరు హైదరాబాద్' వారు 'Historical Relics at Icrisat Centre' అనే ఒక చిన్న పుస్తకం చారిత్రక అవశేషాల సమాచారంతో పాటు ఛాయా చిత్రాలను ముద్రించారు. ఇక్కడి నిర్మాణ అవశేషాలు, వస్తువులు, పురా సంపద, వాస్తు శిల్పకళ నాటి చరిత్ర,సాంస్కృతిక వైభవానికి నిదర్శనం, సజీవ చరిత్రకు సాక్షిగభూతం అని అభివర్ణించవచ్చు. ప్రస్తుత పరిశోధన నా వ్యాసం "ఇక్రిసాట్ కేంద్రంలో చారిత్రక అవశేషాలు-పరిశీలన" అను అంశంపైన కేంద్రికరించబడింది.ఇక్రిసాట్లో లభించిన చరిత్రక, పురావస్తు, సంస్కృతిక, వాస్తు శిల్పకళ అవశేషాల విశేషాల పై ఇప్పటివరకు ఎలాంటి పరిశోధనలు జరగలేదు. కానీ ఇక్రిసాట్ వారు 'Historical Relics at Icrisat Centre' అనే ఒక చిన్న పుస్తకం చారిత్రక అవశేషాల సమాచారంతో ముద్రించారు.నా ఈ పరిశోధన పత్రము యొక్క ముఖ్య ఉద్దేశము ఇక్రిసాట్లో దొరికిన చరిత్రక అవశేషాలను గురించి తెలపడం,వాటి చరిత్రక, పురావస్తు ప్రాముఖ్యత గురించి నేటి తరానికి వివరించడము.ఇక్రిసాట్లో దొరికిన వాస్తు శిల్పకళ సంపద గురించి విషయాలు అందిచడం, ప్రస్తుత స్థితి, సంరక్షణ, నిర్వహణ,భద్రత పై అవగాహన కల్పించడం, రాబోవు తరానికి ఇక్కడి చరిత్రక, అవశేషాలు, సంస్కృతిక సంపద ప్రాముఖ్యత గురించి

తెలియపరచడం నా ఈ పరిశోధన పత్రము యొక్క ఆవశ్యాకతగా భావిస్తున్నాను. నా పరిశోధన రచన విధానము పరిశోధన పద్ధతి ప్రాథమిక, ద్వితీయ ఆధారాలను ప్రామాణికంగా తీసుకొని పరిశోధన పత్రము సమర్పిస్తాను. అందుబాటులో ఉన్న అనేక రచనలను సేకరిస్తాను, చరిత్రకారుల రచనలు, పురావస్తు అధికారుల నివేదికలు, పరిశోధన గ్రంథాలు, రాజ్యాభిలేక పరిశోధనాలయంలో దొరుకు సమాచారము, ప్రభుత్వ రికార్డులు, ప్రముఖ దినపత్రికలలో అచ్చు అయిన సమాచారము, స్వయంగా కావలసిన విషయాలు సంబంధిత అధికారుల నుండి సేకరించిన ప్రాథమిక సమాచారమును ఆధారంగా చేసుకుని, క్షేత్ర పర్యటన ద్వారా కొంత సమాచారాన్ని సేకరించి పరిశోధన సాగిస్తాను. నా ఈ పరిశోధన "ఇక్రిసాట్ కేంద్రంలో చారిత్రక అవశేషాల" పై పరిశోధన, అధ్యయనం చేస్తున్న తోటి పరిశోధకులకు మార్గదర్శకంగా ఉంటుందని ఆశిస్తున్నాను.

**ముఖ్య పదాలు :**

చారిత్రక అవశేషాలు, ఇక్రిసాట్, తవ్వకాలు, పురాతన అవశేషాలు, పురావస్తు శాస్త్రం, ఇక్రిసాట్ చరిత్ర బృహత్ శిలా, టెర్రకోట బొమ్మలు, చాళుక్య, వైదిక, జైన,మన్మూల్, కాచిరెడ్డిపల్లి కోట. మసీదు, అధిష్టానపీఠం, వీరగళ్ళు శాసనస్తంభం, తెలుగు, కన్నడ, యక్షిని త్రైలోక్యమల్లదేవర, సంరక్షణ, భద్రత.

**ప్రవేశిక :**

ఇక్రిశాట్.. ఈపేరు వినగానే సమశీతోష్ణ మండలాల్లో పండే పంటల పరిశోధన కేంద్రమని ఠక్కున గుర్తుకు వస్తుంది. ఎన్నో నూతన వంగడాలు ఇక్కడ పురుడు పోసుకున్నాయని వివరిస్తారు. పక్కపక్కనే నల్లరేగడి, ఎర్రనేలలుండటమే కాదు.. ఈ నేలల కింద మనదైన గొప్ప చరిత్ర ఆనవాళ్లున్నాయి. ఒకప్పుడు ఈ ప్రాంతంలో జైనం వర్ధిల్లింది. ఆ తర్వాత వీరశైవం తన ప్రాభవాన్ని కొనసాగించింది. పశ్చిమ చాళక్యుల పరిపాలన కాలంలో పటాంచెరును 'పొత్తలకెరె' అని పిలిచేవారనే ఆధారాలూ ఇక్కడ లభించాయి. కొత్తరాతియుగంలో వాడిన పనికరాలూ దొరికాయి. ఈ చరిత్ర విశేషాలను గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమే.

అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ, హైదరాబాద్ (ఇక్రిసాట్). ఈ ఇక్రిసాట్ ఏర్పడక ముందు ఈ ప్రదేశంలో ఇక్కడ రెండు గ్రామాలుండేవి. 1. మన్మూల్, 2. కాచిరెడ్డిపల్లి. ఈ రెండు గ్రామాల ప్రజలకు బీహెచ్ఈఎల్ రామచంద్రాపురంలో పునరావాసం కల్పించారు. ఈ రెండు గ్రామాలను ఖాళీచేయించినపుడు గ్రామాలలోని దేవాలయాలను, చారిత్రక ప్రదేశాలను సంరక్షించే పనులు చేపట్టారు. ఇక్రిసాట్ కార్యాలయాలను, మిగతా భవనాలను నిర్మించాలనుకున్నచోట తవ్వినపుడు బయటపడిన పురావస్తు సంపదను ఇక్రిసాట్ కార్యాలయ ప్రాంగణంలో భద్రపరిచారు. ఆలయాలను వున్నచోటనే కాపాడారు. ఏ ప్రదేశాలలో ఏయే శిల్పాలు దొరికాయో వీలైనంతవరకు వాటిని అక్కడి దరిదాపుల్లో ఒకచోటికి చేర్చారు.

క్రి శ 1972వ సంవత్సరంలో ఉమ్మడి మెదక్ జిల్లా నేటి సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో ఇక్రిశాట్ ఏర్పాటైంది. ఈ ప్రాంతంలో అంతకుపూర్వం కాచిరెడ్డిపల్లి, మన్మోల్ గ్రామాలుండేవి. వారిని ఖాళీ చేయించి దీనిని నిర్మించారు. ఆ సందర్భంగా తవ్వకాలు జరుపుతుండగా తొలుత అయిదు టన్నుల బరువున్న వినాయకుడి విగ్రహం లభించింది. హిందువులు ఏదైనా పని చేపట్టేందుకు విఘ్నాలు రాకుండా ఉండాలని వినాయకుడిని పూజిస్తారు. సంస్థ ప్రారంభంలోనే ఈ విగ్రహం లభించడంతో శుభసూచకంగా భావించారు. అప్పటి డైరెక్టర్ రాల్ఫ్ డబ్ల్యూ కమ్మిన్స్ చరిత్ర ఆనవాళ్లను వెలికితీసేలా తవ్వకాలు జరిపించారు. ఈ వినాయక విగ్రహం దాదాపు వెయ్యి ఏళ్ల క్రితందని గుర్తించారు. దీనిని జైనులు పూజించినట్లు శిల్పకళ ద్వారా తెలుస్తోంది.

ఆ తర్వాత వైష్ణవ శిల్పం, ద్వారపాలికలు, హనుమంతుడు, వీరగల్లు, వీరభద్రుడు, జైనయక్షిణులు.. ఇలా చాలా విగ్రహాలు లభించాయి. వీటిలో కొన్ని దెబ్బతిన్నాయి. 12వ శతాబ్దంలో వీరశైవం ప్రాభవమున్న సమయంలో

జైనుల బసదుల స్థానాల్లో శైవాలయాలు నిర్మించినట్లు ఇక్కడి చరిత్ర చెబుతోంది. ఇక్రిశాట్ ఆవరణలో ఒక చెట్టు కింద ఉన్న ఆలయంలో జైనులు నిర్మించిన హోమగుండంతో పాటు శివుడి విగ్రహం ఉన్నాయి. సూర్యదేవాలయంతో పాటు మూడు, నాలుగు కిలోమీటర్ల పరిధిలో చాలా ఆలయాలు ఉన్నట్లు గుర్తించారు. బౌద్ధానకి పటాన్చెరు కేంద్రంగా ఉండేది.

మొదటగా క్రీ.శ 1973 వ సంవత్సరంలో ఇక్రిసాట్ లో రోడ్డుకోసం తవ్వకాలు జరిపిన క్రమంలో దాదాపు 5 టన్నుల బరువున్న గణేశుని విగ్రహం బయటపడింది. హైదరాబాద్ లోని అంతర్జాతీయ మెట్ట పంట పరిశోధన సంస్థ (ICRISAT) యొక్క మొదటి డైరెక్టర్ జనరల్ రాల్ఫ్.డబ్ల్యు.కమ్మింగ్స్ ప్రోత్సాహంతో ఇక్రిసాట్ ఆధ్వర్యంలో కొనసాగించిన తవ్వకాలలో ఎన్నో ప్రాచీన చారిత్రక అవశేషాలు బయటపడ్డాయి. ఇవన్నీ ఇక్రిసాట్ కేంద్రంలో వేర్వేరు చోట్ల ప్రదర్శనకు వుంచారు. ఇక్కడి నిర్మాణ అవశేషాలు, వస్తువులు, పురా సంపద, వాస్తు శిల్పకళ నాటి చరిత్ర,సాంస్కృతిక వైభవానికి నిదర్శనం, సజీవ చరిత్రకు సాక్షిభూతం, నాగరికత కేంద్రాలు అని అభివర్ణించవచ్చు.

**ముఖ్య విషయాలు :**

ఇక్రిసాట్ ప్రాంగాణం (Campus)లో పురాశాస్త్రవేత్తలు కొత్తరాతియుగం రాతిపనిముట్లను గుర్తించారు. స్టోన్ హెంజ్ వంటి పాతరాతి యుగపు బృహత్ శిలా నిర్మాణాలను పటాన్చెరు ప్రాంతంలో గుర్తించినట్లు నివేదికల సాక్ష్యం వుంది. పొరుగున వున్న కొండాపూర్ గ్రామంలో యూరోపియన్ల పోలికలతో టెర్రకోట బొమ్మలు, చెవికమ్మలు, రోమన్ చక్రవర్తి టిబెరియస్ (క్రీ.శ.37) బొమ్మవున్న రోమన్ నాణాలు దొరికాయి.

పటాన్చెరు ఒకప్పుడు శాతావాహన, చాళుక్యుల, కాకతీయుల కాలంలో జైన,బౌద్ధ, వైదిక మతాలకు పవిత్ర కేంద్రం. చాళుక్యుల పాలనాకాలంలో ఈ మతాల సమూహాల మధ్య తీవ్రమైన ఘర్షణలు నెలకొన్నాయి.

ఢిల్లీ సుల్తానుల, దక్కన్ సుల్తానుల అలాగే మొగలుల దండయాత్ర ఆక్రమణలో దక్కనులో కూల్చివేతలకు గురైన దేవాలయాలున్న ప్రాంతంలో ఇక్రిసాట్ కూడా వుంది. లెక్కలేనన్ని విరిగిన శిల్పాలు, చెక్కిన రాతిశకలాల అవశేషాలు అనేకం ఇక్రిసాట్ పరిసర ప్రదేశంలో పడివున్నవి కనిపిస్తాయి.

ఇక్రిసాట్ సరాసారి విస్తీర్ణం 1394 హెక్టర్లు. ఇక్రిసాట్ సరిహద్దులలోపల కాచిరెడ్డిపల్లి, మన్మూల్ గ్రామాలు చేరివున్నాయి. కాచిరెడ్డిపల్లి ఇక్రిసాట్ ప్రధానభవనాలున్న ప్రదేశం కాగా,మన్మూల్ దక్షిణంగా 1కి.మీ. దూరంలో వున్న ప్రదేశం. ఈ రెండు గ్రామాల ప్రజలకు శ్రీనివాసనగర్ లో పునరావాసం కల్పించారు.

మన్మూల్ భాగంలో పురావస్తు విశేషాలున్నాయి. ఒకప్పుడు ఈ గ్రామము అసలు పేరు 'మందగోల' అని అంటారు. మండగోల/మన్మూల్ గ్రామము చుట్టు కోట ప్రాకార నిర్మాణం వుంది. ఇక్కడి మన్మూల్ గ్రామ వ్యవసాయ క్షేత్రలలో నిర్మాణ అవశేషాలు, కుండపెంకులు కోకొల్లలుగా, మట్టి బొమ్మలు, విరిగిన రాతి శిల్పాలు, నాణాలు అనేకం దొరుకుతుంటాయి. సందర్శకులకు, పర్యాటకులకు, పరిశోధకులకు పరిశోధన సందర్శన నిమిత్తం ఈ చారిత్రక అవశేషాలను ఇక్రిసాట్ లోని ఒక భవనంలో భద్రపరచి వుంచారు.

- బూడిద రంగు గ్రానైట్ రాయిలో చెక్కిన గణేశుని శిల్పం వెయ్యేండ్ల కిందటిది. ఈ శిల్పం కళ్యాణి చాళుక్యుల కాలంనాటి శిల్పశైలికి చెందినది.
- మన్మూల్ గ్రామంలో పరిచారకులతో వున్న విష్ణుమూర్తి విగ్రహ శకలం క్రీ.శ. 600వ సంవత్సరం నాటిది లభించింది. విష్ణుమూర్తి వెనక ఎడమచేతిలో శంఖం, కుడిచేతిలో చక్రం, ముందు కుడిచేతిలో గదలున్నాయి. కుడివైపు పరిచారిక చామరగ్రాహిణి, పాత్రను ధరించి వుంది.

- ఇక్రిసాట్‌లో పాముపుట్ట ప్రదేశంలో తవ్వినపుడు 2,3 అడుగుల లోతులో కుడిచేతిలో పుష్పంతో, అడుగున సప్తాశ్వాల రథంతో అధిష్టానపీఠంతో సూర్యుని విగ్రహ శకలాలు, ఇటుకల నిర్మాణం, పెద్ద రాతిసలపలు, స్తంభాలు...ఒక దేవాలయ నిర్మాణం వలె అగుపించాయి. ఇంకా లోతు తవ్వినా ఏ నిర్మాణాలు దొరకలేదు.
- మన్మూల్ గ్రామంలో కొత్తరాతియుగం నాటి ఎన్నో రాతిపరికరాలు నూరుడురాళ్ళు, చేతిగొడ్డండ్లు, రోళ్ళు, గదలు ఇక్కడి శివాలయం చుట్టుపక్కల పరిసరాలలో లభించాయి.
- చక్కగా చెక్కని మొరటు రాతిస్తంభాలతో దీర్ఘచతురస్రాకారపు వైష్ణవ దేవాయమొకటి ఇక్రిసాట్ కేంద్రం దగ్గరలో వుంది. ఈ గుడితో 100యేండ్ల నుంచి సంబంధం కలిగి వున్న ఇద్దరు పూజారు లున్నారు. దీనిని చావుగుడి అంటారు. అందులో పెద్ద సర్పముందంటారు. గుడిని కమ్మేసిన మర్రిచెట్టు వుంది. జయ, విజయులు ద్వారపాలకులుగా చెక్కబడివున్నారు.
- కోటలోని గుడిలో శైవశిల్పాలు అగుపించాయి. 4చేతుల వీరభద్రవిగ్రహం వుంది. వీరభద్రుని చేతిలో ఖడ్గం, డాలు, త్రిశూలం, ఢమరుకాలు ధరించివున్నాడు. కుడివైపు దక్షుని శిల్పమున్నది. ఇక్కడ తొమ్మిది కొత్త రాతియుగానికి చెందిన పనిముట్లు లభించాయి.
- మన్మూల్ కోటను క్రి శ 16వ శతాబ్దంలో కుతుబ్షాహీ వంశీకులు నిర్మించినట్లు ఇక్కడ దొరికిన ఆధారాల ప్రకారం చెప్పబడుతున్నది. మాన్మూల్ కోటలో ముఖ్యమైన కట్టడాలు ఉన్నాయి. పన్నువసూలు కేంద్రం, వేట విశ్రాంతిమందిరం, పేదలకు ఆశ్రయం, పశువుల కొట్టాలున్నాయని ఇక్కడి కోట నిర్మాణంలో ఉన్న ఆధారాలను బట్ట తెలుస్తున్నది.
- కోటచుట్టు మట్టిలో కోకొల్లలుగా కుండపెంకులు, చెక్కిన గ్రానైట్ ముక్కలు దొరుకుతున్నాయి. ఈ కోటలో అదృశ్య శక్తి కాపాడుతున్న బంగారునాణాల నిధి వుందని చెప్పుకుంటారు ప్రజలు.
- కోట కట్టిన తర్వాత కాలం నాటి నిర్మాణం అయిన చిన్నగుడి కోట లోపల వుంది.
- ఇక్కడ క్రి శ 11వ శతాబ్దం నాటి హళే కన్నడంలో వున్న శాసనం, జైన అధిష్టానపీఠము వున్నాయి.
- ఇక్కడ లభించిన ఒక లఘు శాసనంలో ''శ్రీ ఆదిదేవర వసది పేరు నగర జినాలయం'' అని రాసివుంది. అంటే ఇక్కడ రుషభతీర్థంకరుని పేరు మీద జైనబసది వున్నట్టు సాక్ష్యం లభిస్తున్నది.
- గణేశుని విగ్రహం లభించిన చోటుకు దక్షిణంగా పెద్ద వీరగల్లులు బయటపడ్డాయి. నాగశిల్పాలు కూడా దొరికాయి.
- మరుగుజ్జు కుబేర, ఆళ్వారు,యక్షుని శిల్పం ప్రత్యేకం.

మన్మూల్ ఆలయాలలో గ్రామ ప్రజలకు పునరావాసం ప్రదేశముకు పంపే దాకా వాడుకలో ఉండి పూజలు అందుకున్నాయి. కాకతీయానంతరకాలంలో నిర్మించిన నిర్మాణాలు చూడ ముచ్చటగా ఉంటాయి. ఇక్రిసాట్ లోపలికి క్షేత్ర పర్యటనకు వెళ్ళినప్పుడు మొదట శివాలయ ప్రాంగణానికి వెళ్ళాం. అక్కడున్న శివాలయం బయటద్వారం వద్ద గోడకానించి నిలిపిన ఆదిత్యుని విగ్రహశకలం వుంది. ఈ విగ్రహానికి సంబంధించిన సప్తాశ్వాలు చెక్కివున్న అధిష్టానపీఠం ఇక్రిసాట్ కార్యాలయ ప్రాంగణంలో వుంది. ఆలయ గర్భగుడిలో చతురస్రాకారపు పానవట్టం మీద ప్రతిష్టించబడిన అడుగు ఎత్తున్న శివలింగం వున్నది. గర్భగుడి విమానం చాళుక్యశైలిలో కోణాకృతిలో పరిచిన రాతిదూలాలతో నిర్మించి వున్నది. పైన తర్వాతికాలంలో సున్నం ఇటుకలతో కట్టిన విమానం వుంది. అంతరాళంలో కాకతీయశైలి నంది కనిపిస్తుంది. కాని, ఆలయ ముఖద్వారం గడప గ్రానైట్ రాయితో ఇరుకుగా ఉంటుంది.

**శివాలయ ప్రాంగణం :**

శివాలయానికి ఎదురుగా ఒక పక్కన ఉన్న హనుమంతుని దేవాలయంలో పూర్వాభిముఖుడు, దోసిలిలో తామరమొగ్గతో అంజలి ఘటిస్తున్న భక్త(శిఖ) ఆంజనేయుడున్నాడు. ఆ శిల్పానికి ఎడమపక్కన వినాయకుని విడివిగ్రహం వుంది. ఈ గణపతి కూడా ద్విభుజుడు. కుడివైపు తొండము కలవాడు. కిరీటం లేనివాడు. జైన సంప్రదాయ శిల్పం. హనుమంతునికి కుడిపక్కన కత్తి, డాలు ధరించిన నాగశిల్పం వుంది. ఎదురుగా వున్న రాగిచెట్టు మొదట్లో కొన్ని నాగశిల్పాలున్నాయి. ఒక చిన్న నంది విగ్రహముంది. ఇది చాళుక్యశైలిలోని శిల్పము. ప్రాంగంణంలో 12అడుగుల ఎత్తున్న దీపస్తంభం చూడముచ్చటగా వుంది.

**కుతుబ్షాహీ మసీదు :**

శివాలయ ప్రాంగణానికి ఎదురుగా మసీదువున్నది. పైన రెండు పెద్ద మీనార్లతో, 8 చిన్నమీనార్లతో వుంది. 3 ఆర్చులతో ప్రవేశద్వారాలు. మధ్యభాగంలో డోమ్ తో మంచి వాస్తు పనితనంతో నిర్మించిన ఈ మసీదు షియాలది. కుతుబ్షాహిల కాలంనాటిదనిపించే శైలి.

మసీదుకు కుడివైపు కొంతదూరంలో ఎవరిదో ముస్లిం గురువుదో, ప్రముఖునిదో సమాధి, దానిమీద దీపాల గూళ్ళ స్తంభం వుంది. ఇక్కడ కొద్దిదూరంలో కొత్తగా కట్టిన చర్చ్ వుంది.

**మన్మూల్ కోట పురాతన గాదెలు పన్నుల వసూలు కేంద్రంగా కోట :**

వీటన్నిటికన్నా దారిలో ముందువచ్చేది మన్మూల్ కోట. క్రి శ 16వ శతాబ్దంలో కులీకుతుబ్షాల కాలంలో మన్మోల్ గ్రామంలో కోట నిర్మించారు. దీనిని పన్నుల వసూలు కేంద్రంగా, వేటకు వెళ్లినప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి ఉపయోగించేవారు. ఇక్కడ ప్రాచీన కన్నడలో లిఖించిన ఒక శాసనం దొరికింది. ఇది 11వ శతాబ్దం నాటిది. ఇలా ఇక్కడ దొరికిన శిల్పాలు, విగ్రహాలు, ఇతర వస్తువులను భద్రపరిచారు. ఇక్రిశాట్ ప్రాంగణంలో చాలా చోట్ల ఇవి మనకు దర్శనమిస్తాయి. వాటి చరిత్ర గురించి ఇక్కడికి వచ్చిన సందర్శకులు తెలుసుకునేలా తగిన ఏర్పాట్లు చేశారు. ఒక పెద్దవృక్షం కింద గద్దెను నిర్మించి వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. క్యాంటిన్, పరిపాలన భవనం, లాబీల్లో విగ్రహాలను ప్రదర్శనగా ఉంచారు. మన్మోల్, కాచిరెడ్డిపల్లి గ్రామాల్లో రైతులు ధాన్యం నిల్వ చేసుకునేందుకు ఉపయోగించిన గాదెలూ ఇక్కడ మనకు కనిపిస్తాయి. సజ్జ, సెనగ, వేరుశనగ, జొన్న, కంది పంటలపై గొప్ప పరిశోధనలు జరిగే ఈ ప్రాంతం.. ఒకప్పుడు గొప్ప చరిత్రకు నిలయంగా ఉండేది. ఇప్పటికీ అప్పుడప్పుడు ఆనాటి ఆనవాళ్లు వెలుగు చూస్తుంటాయి. పన్నువసూలు కేంద్రంగా, వేట విడిదిగా, పేదలకు, నిరాశ్రితులకు ఆశ్రయంగా వుండేదని తెలుస్తున్నది. ఇక్రిసాట్ సెమినార్లు అపుడపుడు ఇక్కడ జరుగుతుంటాయి. కోట చుట్టు నేలలో కొకొల్లలుగా కుండపెంకులు దొరికాయి. కోట దగ్గర శివుని బొమ్మతో తెలుగుకన్నడ లిపిలో చెక్కబడ్డ, క్రి శ 11వ శతాబ్దపు శాసనస్తంభం వున్నట్టు ఇక్రిసాట్ వారి రచన పుస్తకంలో రాయబడివుంది. అక్కడే ఉత్తరాభిముఖంగా వున్న చిన్న గుడిలో రెండు పక్కల ఏనుగులతో, ఎదురుగా 3 సింహాలున్న 24వ తీర్థంకరుడు వర్ధమాన మహావీరుని అధిష్టానపీఠముంది. మన్మూల్ కోటకు మరికొంత దూరంలో మరొక శివాలయముంది. గుడి గోడల చుట్టూ రెండేసి నాగశిలలు నిలిపివున్నాయి. అవన్నీ చాళుక్యుల కాలానికి చెందిన శిల్పాలే. గుడిలో వున్న చిన్నశివలింగం, నందులు అర్చామూర్తులంత వున్నాయి.

**వైష్ణవాలయం : (చావుగుడి)**

ఇక్రిసాట్లోనే వైష్ణవదేవాలయముంది గర్భగుడి, అంతరాళాలని ఆక్రమించుకుని పెరిగిన మర్రిచెట్టుంది. 100 యేండ్ల కింద ఈ గుడిలో పూజారులిద్దరు విచిత్రంగా మరణించారు అని రచనల ద్వారా తెలుస్తుంది. అప్పటినుంచి ఈ గుడికి చావుగుడిగా పేరుపడ్డది. గుడి మంటపం 16 స్తంభాలతో నిర్మించి వుంది. అంతరాళ ద్వారానికి 2 వైపుల

వైష్ణవద్వారపాలకులు జయ, విజయులున్నారు. అంతరాళం ఉత్తరాశికి లోపలి వైపు మధ్యలో పుష్పం చెక్కివుంది. ఇక్రిసాట్ పరిశోధన పొలాల నడుమ ఒక మర్రిచెట్టు వద్ద 6 నాగశిల్పాలున్నాయి.

కార్యాలయం ముందర 9 అడుగుల ఎత్తైన గణేశుని విగ్రహముంది. క్రి శ 1973 వ సంవత్సరంలో రోడ్డు కొరకు భూమిని తవ్వినపుడు 5 టన్నుల బరువున్న గణేశుని శిల్పం ఇక్కడే బయటపడ్డది. అప్పటి ఇక్రిసాట్ డైరెక్టర్ రాల్ఫ్.డబ్ల్యు. కమ్మింగ్స్ చొరవచూపడం వల్ల ఇక్రిసాట్లో పురావస్తు అవశేషాలన్నీ భద్రపరచి, ప్రదర్శన కోసం కార్యాలయ ప్రాంగణంలో నిలిపివుంచారు.

ఇక్రిసాట్లో క్షేత్ర సందర్శన సందర్భంగా చూసిన చారిత్రక అవశేషాలలో ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఒకప్పుడు జైనమతం, శైవమతాలు గొప్పగా పరిఢవిల్లాయని, తర్వాత కాలంలో వైష్ణవం కూడా ఈ ప్రాంతంలోకి విస్తరించిందని, అనంతరం కుతుబ్షాహీల పాలనలో ఇస్లాం నిర్మాణాలు వెలిశాయి అని నిర్ధారించుకోవచ్చు. ఇక్రిసాట్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఫలహార భోజనశాల (క్యాంటీన్)లో క్రి శ 1973 వ సంవత్సరంలో తవ్వకాలు జరిపినపుడు సేకరించిన పురాశిల్పాలను ప్రదర్శన నిమిత్తం పెట్టారు. వాటిలో ఎన్నో అపురూపశిల్పాలున్నాయి. వాటిని భద్రపరచినతీరు చాల బాగుంది.

**ప్రదర్శన భావనంలోని శిల్పాలు :**

**1. మహేశ్వరి :**

సప్తమాతృకలలో వుండే మహేశ్వరిశిల్పం ఒక గ్రానైటురాతిలో చెక్కబడింది.

**2. అభయాంజనేయమూర్తి :**

దేవాలయ ద్వారస్తంభశకలం మీద చెక్కివున్న ఆంజనేయుని శిల్పమది. ఇక్రిసాట్ లో వున్న వైష్ణవాలయానికి చెందినదిగా క్రింద పూర్తి వివరాలతో రాసి పెట్టారు.

**3. ఆళ్వారు, యక్షులు, కుబేరుడు :**

ఇక్రిసాట్ కార్యాలయ ఫలహార భోజనశాల (క్యాంటీన్)లో పెట్టివున్న శిల్పాలలో ఈ శిల్పమొకటి. ఇక్రిసాట్ వారు వేసిన బులెటిన్లో ఈ శిల్పాన్ని యక్షుడు కుబేరుడని, యక్షుడు, ఆళ్వారు అని తెలిపారు. ఈ శిల్పాన్ని పరిశీలించినపుడు విగ్రహం ముఖం మీద తిరునామం చెక్కివుంది. ఎడమభుజం మీద త్రిదండం వుంది. అంజలి ఘటించిన చేతులతో కనిపిస్తున్న ఈ శిల్పం ఒకవైష్ణవ ఆళ్వారు స్వామిది అద్భుతమైన శిల్ప కళకు తార్కానం ఇక్కడి శిల శిల్పాలు.

**4. గాదెలు :**

ఇక్రిసాట్ ప్రదర్శన ఆవరణలో ఎత్తైన మట్టికాగులు, ఇనుపరేకులతో చేసిన ధాన్యం గాదెలున్నాయి.

**5. జైనయక్షిణి :**

ఒక రాతిస్తంభంమీద జైనయక్షిణి శిల్పం వుంది. కుడిచేతిలో తామరమొగ్గ, ఎడమచేతిలో నిమ్మజాతిఫలం చూడవచ్చు.

**6. చామరధారులు :**

ఇక్రిసాట్ క్యాంటీన్లో ఇద్దరు చామరధారులు రెండుచేతుల్లో చామరం, నిమ్మజాతిఫలం ధరించివున్నారు. ఈ ఇద్దరు జైన తీర్థంకరుని పరిచారకులైన చామరధారులు.

**7. నంది :**

ఇక్రిసాట్ కార్యాలయ ఆవరణలో వున్న నందివిగ్రహం కాకతీయశైలిలో చెక్కిన శిల్పం. ఈ ప్రదేశంలోని శివాలయావరణ నుంచి ఇక్కడికి చేర్చారు.

**8. అధిష్ఠానపీఠం :**

ఈ అధిష్ఠానపీఠం మీద సూర్యరథానికి ఉండే సప్తాశ్వాలు చెక్కివున్నాయి. మన్నూల్ శివాలయం ఆవరణలో వున్న సూర్యశిల్పశకలం ఈ అధిష్ఠానపీఠం మీద వుండేది.

**9. వైష్ణవ ద్వారపాలకులు :**

ఈ ద్వారపాలక శిల్పాలు ఒకప్పుడు ఈ ప్రాంతంలో పెద్దవైష్ణవ దేవాలయ ముండేదనడానికి సాక్ష్యాలు.

**10. వీరభద్రుడు :**

సబ్బు రాయి (సోప్ స్టోన్)లో చెక్కిన వీరభద్రశిల్పం కాకతీయానంతర శైలిలో వుంది. అద్భుతమైన పనితనం వుట్టిపడుతున్న విగ్రహం.

**11. విష్ణువు :**

కార్యాలయ ఆవరణ శిల్పాలలో పైభాగం మిగిలిన విష్ణువిగ్రహముంది.

**12. వీరగల్లులు :**

కార్యాలయ ఆవరణ శిల్పాలలో 3 వీరగల్లులు ఉన్నాయి. వీరగల్లులు దేనికది ప్రత్యేకం.

మొదటి వీరగల్లులో పులివేట దృశ్యం చూపారులను ఆకర్శిస్తుంది. వీరుడు బరిసెతో పులిని వేటాడి చంపుతున్నాడు. అక్కడ పులిబారిన పడి చనిపోయిన వారి శవాలున్నాయి. వీరుడు రాచరికపు వేషంతో చెక్కి వున్నాడు. వీరుడు మరణించి స్వర్గానికి చేరినట్టు పై అంతస్తు దృశ్యంవల్ల తెలుస్తున్నది.

2వ వీరగల్లు కూడా వేటాడుతున్న వీరుని శిల్పమే. మొదటి శిల్పం వంటి ఆహార్యం కనిపిస్తున్నది.

3వ వీరగల్లు మొదటి రెండు వీరగల్లు కన్నా ముందటి కాలానికి చెందినది. వీరునికి వెనుకకు జారవిడిచిన జుట్టు సిగ వుంది. కుడిచేతిలో కత్తి, ఎడమచేతిలో డాలు చెక్కి వున్నాయి.

**శాసనం :**

ఇక్రిసాట్ బులెటిన్లో రాసిన సమాచారం ఆధారంగా ఇక్కడ ఒక చాళుక్య శాసనస్తంభం ఉంది. ఈ శాసనం మొదటివైపు తెలుగన్నడం లిపిలో రాయబడి ఉంది. ఈ శాసనభాగంలో చాళుక్యప్రశంసావళితో త్రైలోక్యమల్లదేవర పేరు ప్రస్థావించబడినది.

**చెరువులు :**

కాకతీయుల కాలము నాటి చెరువులు ఉన్నాయి. వీటిని ఇక్రిసాట్ సంస్థ వారు పునరుద్ధరించారు.

**సంరక్షణ :**

ఇక్కడి తవ్వకాలలో లభించిన చరిత్రక అవశేషాలను, శిల్పాలను, శాసనములను వివిధ పురా వస్తువులను

భారత పురావస్తు శాఖ (ASI) వారి సహాయ సహకారాలతో ఇక్రిసాట్ వారు రాబోవు తరం వారికి మన చరిత్ర, సంస్కృతి తెలిసే విదంగా భావనములో, అక్కడక్కడా భద్రపరచినారు.సందర్శకులకు, చరిత్ర కారులకు, పరిశోధకులకు ఈ సంపద ఒక విలువైన చారిత్రక, పురావస్తు ఆధారాల నిధి.

**ముగింపు :**

అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ, హైదరాబాద్ (ఇక్రిసాట్)లో పూర్వం ఉన్న రెండు గ్రామాలు మన్మూల్, కాచిరెడ్డిపల్లి గ్రామాలలోని చరిత్రక అవశేషాలు ఇక్రిసాట్ సంస్థ కేంద్ర భవణాలు, వ్యవసాయ పరిశోధన కార్యలయము నిర్మాణ సందర్భంలో అనేక చరిత్రక, పూరావస్తు అవశేషాలు బయట పడడం, చరిత్రక అవశేషాలు,

పురావస్తు సంపద, శిల్పాలు, శాసనం వీటిని ఇక్కడ రాబోవు తరానికి వీటి చరిత్రక విశేషాలను అందివ్వడానికి అపూర్వమైన రీతిలో భద్రపరచడం, తవ్వకాలలో లభించిన చరిత్రక అవశేషాలు, శిల్పాలు, శాసనం వివిధ అంశాల వివరాలతో ఇక్రిసాట్ వారు ఒక సమాచార రచనను వెలువరించడం కొనియాడదగినది, మెచ్చుకోదగిగినది చరిత్ర కాలగర్భములో కలిసిపోకుండ కాపాడిన ప్రయత్నం అభినందనీయం. పర్యాటకులకు, పరిశోధకులకు, చరిత్ర ఔత్సాహికులకు ఇక్కడి చారిత్రక, సంస్కృతిక సంపద విశేషాల గురించి తెలుసుకోవాలను కొను వారికి ఒక గొప్ప ఆధారాల నిది లాంటిది. ఇక్కడి చరిత్రక అవశేషాలు కోట, జైన, వైదిక శిల్పాలు, ఆలయము, మసీదు, చాళుక్యుల కాలం నాటి శాసనము పై ఇంక పరిశోదన చేసినట్లు ఐతే మరింత చరిత్రక, సంస్కృతిక సమాచారాన్ని అందించిన వారము అవుతాము.

**ఆధారాలు గ్రంధాలు :**


1) శివ శంకర్.ఏం., 2013 ఇక్రిసాట్, 'Historical Relics at Icrisat Centre' హైదరాబాద్ రిపోర్ట్., ICRISAT Open Access Buletin.
2) The Hindu., 06 February 2020. “ICRISAT Unearth Stateµs Agriculture Heritage”.
3) The Hindu., 06 February 2022. “How Hyderabad got ICRISAT”.
4) ETV భారత్, తెలంగాణా,. 03 ఫిబ్రవరి 2022.,శీర్షిక “పరిశోధన క్షేత్రంలో చరిత్రకు సాక్ష్యం'.
5) క్షేత్ర పర్యటనలో ముఖాముఖీ సమాచారం అందించిన వారు 'శోధన్ మునేశ్వర్ ఇక్రిసాట్ జూనియర్ శాస్త్రవేత్త'. 01 ఏప్రిల్ 2026.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# సంస్కృత సాహిత్యంలో వర్ణవ్యవస్థ - వృత్తి పురాణాల ప్రస్తావన



డా॥. జ్యోతి అనుగుల
అధ్యాపకురాలు, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

శ్రీవర్ణం అనే పదాన్ని ప్రస్తుతం రంగు, జాతి, కులం అనే వాటికి పర్యాయపదాలుగా వాడుతున్నారు. భారతదేశంలో వర్ణవ్యవస్థ ఎలా ఏర్పడింది? దానికి గల కారణాలు ఏమిటి ? అసలు వర్ణం అంటే ఏమిటి? మొదట ఎన్ని వర్ణాలున్నాయి? వాటి పర్యవసానాలు ఏమిటి? అనేవి చాలా ముఖ్య విషయాలుగా చెప్పుకోవచ్చు. ఈనాడు వేల కులాలుగా భారతదేశంలో ముక్కలు చెక్కలై ఛిన్నాభిన్నమవ్వటానికి కారణం ఈ వర్ణవ్యవస్థే. ఋగ్వేదంలో ద్రావిడులకు, కిరాతకులకు భేదం లేదు. వారిని నల్లనివారని, దస్యులు, దాసులు అని ఆర్యులన్నారు. జయించిన ఆర్యులు ఓడిపోయిన అనార్యులతో పొత్తు కుదుర్చుకోక పోవడం వలన వర్ణభేదం ఏర్పడింది. ఋగ్వేదంలో వర్ణం అంటే వర్గం అనే అర్థంలో వాడారుగు పరాజితులైన అనార్యులు ఆర్థిక దోపిడికి, సాంఘికంగా నీచపు సాయికి దిగజార్చబడ్డారు.ఈ విధంగా సప్త సింధు ప్రాంతంలో నివసిస్తున్న ద్రావిడులకు, కిరాతకులకు మధ్య భేదం లేదు. కొత్తగా వచ్చిన ఆర్యుల రాకతోనే ఈ వర్ణవ్యవస్థ ఆవిర్భవించిందని పై నిర్వచనం వల్ల తెలుస్తుంది.

వర్ణం అంటే రంగని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర నాలుగు వర్ణాల వారు నాలుగు రంగులకు చెందిన వారని 'వర్ణం, వర్జ్యంతే కపిలారుణ పితకృష్ణ వర్గైః, నిరూప్యంతి యితి వర్ణా :వర్ణనుతా' అని లింగబటట్టీయం, ఇదేవిధంగా వజోపకోపనిషత్తు చెప్తున్నాయి. ఈ శ్లోకాలలో నాలుగు వర్ణాలకు రంగులను ఆపాదించడం జరిగింది ఇక నిర్వచనాలను గమనిస్తే "మొత్తం మీద దాస దస్యులకు, ఆర్యులకు ఉన్న రంగు తేడా మొదట వర్ణశబ్దం ఉపయోగించటానికి హేతువైంది. అయితే కేవలం ఇది రంగు భేదం మాత్రమే కాదు ఆచారాలతోనూ, మతాలతోనూ, ఆలోచనలతోనూ, ఆహార విహారాలతోనూ వీరికి వారికి ఉన్న తీవ్రమైన భేదం వర్ణ భేదానికి దారితీసింది" ఇదే విధంగా అలాగే "ఋగ్వేదంలో పురుష సూక్తంలో ఒక్క శ్లోకంలో తప్ప నాలుగు వర్ణాలు ఎక్కడా ప్రస్తావించలేదు. అధర్వణ వేదం మొదటి భాగంలో వర్ణాల ప్రస్తావన లేదు. అధర్వణ వేదం చివరి కాలంలో శూద్రులు సామాజిక వర్గంగా ఏర్పడి

ఉండవచ్చునని తెలిపాడు. ఈ విధంగా వర్ణం అన్న పదానికి అనేక రకాలుగా అర్థాలు ఉన్నా వర్ణమే పరిణామ క్రమంలో కులంగా మార్పు చెందింది అని వివరించి చెప్పడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**కీలకపదాలు :**

వర్ణవ్యవస్థ, ఋగ్వేదం, భగవద్గీత, మనుస్మృతి, వృత్తి పురణాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, శూద్రులు, ధనధాన్యాలు, అష్టాదశ కులాలు.

**ప్రవేశిక :**

ప్రాచీన సమాజం పూర్తిగా వృత్తి కులాల శ్రమమీద ఆధారపడింది. "ఆయా శ్రమ సంబంధాల వ్యక్తీకరణ క్రమంలో పుట్టిన భాష విస్తరిస్తున్నప్పుడు అభివ్యక్తుల ప్రాధాన్యంతో సాహిత్యం అయింది. ఏ సమాజంలోనైన ఉత్పత్తి సాధానాలపై పట్టు కలిగిన వర్గాల భావాన్ని సాహిత్యం ప్రతిఫలిస్తుంది. రచయితలు, రచయిత్రులు కూడ సాధారణంగా ఆయా సమాజాల్లో అధిపత్య వర్గాల నుంచే ప్రాతినిధ్యం వహిస్తారు. ఆర్థికపునాదిపై అధిపత్యం కలిగి ఉండటం దీనికి ప్రధాన కారణం శ్రమవిభజనపై ఆధార పడిన వర్గ సమాజంలో కేవలం శరీర శ్రమతో చేతివృత్తులపై ఆధారపడిన వర్గం నిరాశ్రయమవుతుంది. బ్రిటీష్ వాళ్ళు భారతదేశంలో అడుగిడిన తరువాత భారత అర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయింది. ఫలితంగా వృత్తి కులాలు ఉత్పతి కులాలు స్థిరత్వం లేక విధ్వంసం కావడం ప్రారంభమైనాయి.

**వర్ణ వ్యవస్థ – వృత్తి పురాణాలు విశ్లేషణ :**

**ఋగ్వేదం :**

ఇప్పటి వరకూ లభించిన గ్రంథాలలో అతి ప్రాచీనమైనది రుగ్వేదం. అంతేకాకుండా ఇండో యూరోపియన్ భాషల్లో లభించిన మొట్ట మొదటి గ్రంథం కూడా ఇదే. ఇందులో పది మండలాలు ఉన్నాయి. ఇరానియన్ భాషలో వెలువడిన ప్రాచీన గ్రంథమైన అవెస్తాకు, రుగ్వేదానికి చాలా పోలికలున్నాయి. ఈ రెండు గ్రంథాలలో సామాజిక వర్గాలకు ఒకే పేర్లు ఉపయోగించబడ్డాయి. మొట్ట మొదటి ఆర్యుల్ని గురించిన ప్రస్తావన రుగ్వేదంలో కనిపిస్తుంది. రుగ్వేద కాలంలో ఆర్యులతో సంఘర్షించినట్లు చెప్పబడే జాతులు మొహంజోదారో, హరప్పాలోని ద్రావిడులు, కాశ్మీరు నుండి అస్సాం వరకు, ఆపై కొండలోయల్లో నివసించిన మునే ఛ్మేరులు (కిరాతులు) రుగ్వేదంలో ఈ ఉభయుల మధ్య ఎటువంటి భేదాన్ని తెలుపలేదు. వీరినే కృష్ణవర్ణులు, కృష్ణ చర్ములుగా (నల్లని వారుగా) వర్ణించింది.

**వర్ణవ్యవస్థ బీజాలు :**

రుగ్వేదం పదవ మండలంలోని పురుషసూక్తంలో వర్ణ వ్యవస్థ గురించి ప్రప్రథమంగా ప్రస్తావించించబడింది.

> "బ్రాహ్మణో అస్య ముఖ మాసీద్, బాహు రాజన్య కృత
> ఊరుత దస్యయద్ వైశ్య: పద్ భ్యా శూద్ అజాయత: (పురుషసూక్తం - 12 రుక్కు)

విరాట్ పురుషుని ముఖం నుండి బ్రాహ్మణులు, బాహువులు నుండి క్షత్రియులు, ఊరువుల నుండి వైశ్యులు, పాదముల నుండి శూద్రులు పుట్టారని పురుషసూక్తంలో తెలపబడింది. (ఋగ్వేద ఆర్యులు- డా॥బడేకృష్ణఘోషు పుట సంఖ్య : 57)

**మనుస్మృతి :**

ఉత్తర భారతదేశం సంధియుగంలో ఉన్న దశలో మనుస్మృతి రచన జరిగి ఉండవచ్చునని చరిత్రకారుడు డి.డి.కోశాంబి అభిప్రాయపడ్డారు. స్మృతి అంటే ధర్మశాస్త్రం. మనువు రాశాడు కాబట్టి మనుస్మ ృతి అయింది. మనుస్మృతిలో సాంఘిక పరిస్థితులు, ఆచార సంప్రదాయ వ్యవహారాలు తదితర అంశాలకు సంబంధించిన ప్రస్తావన

ఉంది. మనువు కాలం నాటికి వర్ణవ్యవస్థ సమాజంలో ఎంత బలంగా పాతుకుపోయిందో, వర్ణ విభజన ఎంత తీవ్రమైందో తెలుపుతుంది. చాతుర్వర్ణ ధర్మాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**చాతుర్వర్ణ ధర్మాలు :**

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రుల ధర్మాలను ఈ విధంగా తెలిపాడు.

**బ్రాహ్మణ ధర్మం :**

అధ్యాపనంచాధ్యనం
యజనం యానంతధా
దానం ప్రతిగ్రహశ్చేన
బ్రాహ్మణానుం ఆకలయత్ (ప్రథమాధ్యాయం:పుట సంఖ్య: 28)

చదవడం, చదివించటం, యజ్ఞం చేయడం, చేయించటం, దానం ఇవ్వడం పుచ్చుకోవటం బ్రాహ్మణ ధర్మాలు.

**క్షత్రియ ధర్మాలు :**

ప్రజానాం రక్షణం దాన
నిజ్యాధ్యయనం మేవచ
విషయేష ప్రసక్తిశ్చ

**క్షత్రియస్య సమాసత :** (ప్రథమాధ్యాయం, పుట సంఖ్య : 28)

ప్రజల్ని రక్షించటం, దాన ధర్మాలు చేయడం, అగ్నిహెూత్రాదియజ్ఞాలు చేయడం, వేదాలు పఠించటం, ఇంద్రియాకాంక్షలకి చిక్కు పడకుండా ఉండటం క్షత్రియ ధర్మాలు,

**వైశ్యుల ధర్మాలు :**

పశునాం రక్షణ దానం
ఇజ్యాధ్యయన మేవచ
వణిక్పధం కుసీదంచ
వైశ్యస్య కృషిమేవచ (ప్రథమాధ్యాయం పుట సంఖ్య : 28)

యాగములు చేయుట, వేదాధ్యయనం నీటి మార్గములో భూమి మార్గములో వ్యాపారం చేయుట వ్యవసాయం చేయుట వైశ్యుల ధర్మాలు..

**శూద్రుల ధర్మాలు:**

ఏకమేవ తు శూద్రస్య ప్రభు: కర్మ సమాదిశత్
ఏతేషా మేవ వర్ణనాం శుశ్రూషామనసూయా (పుటసంఖ్య: 28)

బ్రహ్మ శూద్రులకు ఒకటే ధర్మం విధిస్తాడు. అదేమిటంటే పై మూడు వర్గాల వారికి అసూయ లేకుండా సేవ చేయడం శూద్రుల ధర్మాలు.

**మనుస్మృతి వృత్తుల ప్రస్తావన :**

చోర, గాయక, వంద్రగి, వడ్డీ వ్యాపారం, చికిత్సక, వేట తదితర వృత్తుల గురించి మనుస్మృతిలో ప్రస్తావన ఉంది. అదే విధంగా కసాయి, కమ్మర్లు, నిషాద, రంగావతరిక, సువర్ణకార (కంసాలి) , శస్త్ర విక్రయ (ఆయుధాలను అమ్మేవారు), శ్వవాన్ (కుక్కలు పెంచేవారు), మేదరివాళ్ళు, చేల నిర్జక , పుంశ్చలీ (వ్యభిచారి) అనే వృత్తుల్ని మనువు పేర్కొన్నాడు. వీటికి సంబంధించిన శ్లోకాలు కూడా ఉన్నాయి. ఈ వృత్తులే కాకుండా వర్ణ సంకరం వలన మరికొన్ని

కొత్త జాతులను తెలిపాడు. వర్ణ సంకరం అనగా ఒకజాతి స్త్రీకి గానీ, పురుషుడికి గానీ వేరే జాతి వారితో సంబంధం కలిగి ఉండటం.

"స్త్రీష్వనంతర జాతాస ద్విజైరుత్పాదితా సుతా
సదృశానే తానాహు ర్మాతృదోషవిగర్హిత" (మనుస్మృతి పుట సంఖ్య : 535, శ్లోకం. 6, పదవ అధ్యాయం)

ద్విజులు తమ జాతి కంటే వెంబడిదగుజాతి స్త్రీల యందు పుట్టించిన కుమారులు మాతృ దోషమును బట్టి నిందితులై, పితృ సజాతీయులే అగుదురు. బ్రాహ్మణునికి క్షత్రియ స్త్రీ యందు పుట్టినవాడు మూర్ధావసిక్తుడు. క్షత్రియునికి వైశ్య స్త్రీ యందు పుట్టినవాడు మహిష్యుడు. వైశ్యునికి శూద్ర స్త్రీ యందు పుట్టినవాడు కరణుడు. ఇందు మూర్ధావసిక్తునికి గుర్రములు, ఏనుగులు మచ్చిక మచ్చిక చేయుట, రథము దోలుట, మహిష్యునికి వృత్తగీతముల చేతను, జ్యోతిష్యము చేతను జీవనమును, ధన ధాన్యముల కాపుదల, రాజసేవ, దుర్గము, అంత పురము వీనికి కావలి కాంచుటయు వృత్తులు. (మనుస్మృతి :పుట సంఖ్య: 535, పదవ శ్లోకం : 6)

ఈ పట్టిక ద్వారా వృత్తులను పరిశీలించి చూచినట్లయితే ఈ క్రింది విధంగా ఉంటాయి.

| సంకరమైన జాతులు | కొత్త జాతి | వృత్తి |
|---|---|---|
| బ్రాహ్మణం క్షత్రియ స్త్రీ | ముర్ధాభిషక్తుడుజ | తోటల పెంపకం |
| బ్రాహ్మణుంవైశ్యస్త్రీ | అంబనిష్టుడు | |
| బ్రాహ్మణుడుంశూద్ర స్త్రీ | నిషాదుడుజ | అంబనిష్టుడు |
| క్షత్రియుడు ం వైశ్యస్త్రీ | మహిష్టుడు | నృత్యగీతములు, జ్యోతిష్యం |
| క్షత్రియుడు ం వైశ్యస్త్రీ | వుగ్రుడు | |
| వైశ్యుడు ంశూద్ర స్త్రీ | కరుణుడు | ద్విజశుశ్రూష |

ఈ విధంగా రకరకాల వర్గాలకు చెందిన వారితో వివిధ వర్గాల స్త్రీలకు మధ్య గల సంబంధాన్ని బట్టి ఏర్పడిన జాతులను మనుస్మృతిలో పేర్కొబడ్డాయి.

**నీచ కులాలు :**

ప్రతి కూల వర్తమాన ఆహ్య బాహ్యతరా పునః
హీన హీన ప్రసూయతే వర్ణా పంచదనైన తు

ఈ విషయమే విస్తరింపబడుచున్నది. శూద్రుని వలన వైశ్య క్షత్రియ బ్రాహ్మణ స్త్రీల యందు పుట్టిన వారు వరుసగా ఆయోగవ క్షత్తృ చండాలురు. వీరు ప్రతిలోమ జాతులు కనుక బాహ్యాలు. ఈ బాహ్యాలగు నాయోగవ, క్షత్తృ , చండాలులురు ముగ్గరును తమ జాతి స్త్రీలయందును, తమకంటే పై జాతులగు చాతుర్వర్ణ స్త్రీల యందును తమకంటే నీచులైనందున మిక్కిలి బాహ్యాలగు పదునేవురు పుత్రులను పుట్టించుదురు. అదెట్లనగా అయోగవుడు తన జాతి స్త్రీలయందును, చాతుర్వర్ణ్య స్త్రీయందు నేవురు పుత్రులను పుట్టింతురు. ఇట్లే క్షత్తృ చండాలురును నైదుగురేసి పుత్రులను పుట్టింపగా మొత్తము పదునైదుగురు అగుదురు. అట్లే అనులోమజుల కంటే హీనులైన వైశ్య క్షత్రియుల వలన పుట్టినవారగు మాగధ వైదేహసూతులు ముగ్గరును ముందటి వలె చాతుర్వర్ణ స్త్రీయందును, సజాతి స్త్రీ యందును నొక్కక్కరు ఐదుగురి వంతున తమకంటే హీనులగు వారిని పుట్టింతురు. ఇట్లు బాహులగువారు తమకంటే నీచులగు బాహ్యలను ముప్పదుండ్రును పుట్టింతురు. "(మనుస్మృతి పదవ అధ్యాయం, శ్లోకం: 31, పుట సంఖ్య: 542)

మళ్ళీ పట్టిక ద్వారా చూచినట్లయితే ఈ కింది వృత్తులు ఏర్పడతాయి.

| సంకర జాతులు | కొత్త జాతి |
|---|---|
| బ్రాహ్మణ స్త్రీ ం క్షత్రియుడు | సూతుడు |
| బ్రాహ్మణ స్త్రీం వైశ్యుడు | వైదేహుడు |
| బ్రాహ్మణస్త్రీ ం శూద్రుడు | చండాలుడు |
| క్షత్రియ స్త్రీ ం వైశ్యుడు | మాగదుడు |
| క్షత్రియ స్త్రీం శూద్రుడు | క్షత్తృ |
| వైశ్య స్త్రీ ం శూద్రుడు | అయోగవుడు |

శూద్రుని వలన వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ స్త్రీల యందు పుట్టిన వారు వరుసగా ఆయోగవుడు, క్షత్తృ, చండాలుడు వీరు ప్రతిలోమ జాతులు. ఈవిధంగా వర్ణ సంకరం పేరుతో ఉపకులాలు సృష్టించి మరికొన్ని శాఖోపశాఖ కులాలకు జీవం పోసినట్లు మనువు వృత్తుల పరంగా దర్శనమిస్తాడు. ఈవిధంగా మనుస్మృతి పదవ అధ్యాయంలో వృత్తులకు సంబంధించిన ప్రస్తావన పుష్కలంగానే ఉంది.

వర్ణసంకరులు అనే విభాగంలో అన్ని రకాల వృత్తులను పేర్కొన్నాడు. వృత్తులకు సంబంధించిన చర్చ ఈ రోజుది కాదు. రుగ్వేదం, కైఫియత్తులు, వృత్తిపురాణాల్లో కూడా ఉంది. అదేవిధంగా డా.బి.ఆర్.అంబేద్కర్, చరిత్రకారుడైన డి.డి.కోశాంబి, రోమిల్లాథాఫర్, హనుమంతరావు వంటి ప్రముఖులు వృత్తికులాలకు సంబంధించి పరిశోధనలు జరిపారు. ఏది ఏమైనా వృత్తి అనగానే మొదటిగా గుర్తొచ్చేది మనుస్మృతి అయినప్పటికీ వృత్తి పురాణాల్లో కూడా వృత్తులకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయి.

**భగవద్గీత :**

భగవద్గీతకు సాహిత్య పరంగా విశేష స్థానముంది. ప్రొఫెసర్ కోశాంబి అభిప్రాయం ప్రకారం భగద్గీతను క్రీ.శ.150 నుండి క్రీ.శ. 850 సంవత్సరాల మధ్య కాలంలో రచించబడిందని పేర్కొన్నాడు. This helps date the work as some where betwen 150-350 AD near the later then the earlier date గుప్తయుగానికి పూర్వం అమలులో ఉన్న ఉన్నతమైన సంస్కృతీ, భాషశైలీలో భగవద్గీత రచించింపబడిందని, అందుచేత గుప్తుల యుగానికి కొంచెం ముందుగా రచించాడనే అభిప్రాయాన్ని కోశాంబి వెలిబుచ్చాడు. భగవద్గీతను గీత అని కూడా అంటారు. అత్యంత ప్రాచీన గ్రంథాల్లో ఇదొకటి. రుగ్వేదం, మనుస్మృతి గ్రంథాల వలే భగవద్గీతలో కూడా వృత్తులకు సంబంధించిన ప్రస్తావన, వర్ణవ్యవస్థ వివరాలు ఉన్నాయి. భగవద్గీతను రాసింది వేదవ్యాసుడు.

**భగవద్గీత వర్ణవ్యవస్థ :**

చాతుర్వర్ణంమయా సృష్టం
గుణ కర్మ విభాగశః
తీస్య కర్తారమపి మాం
విద్యకర్తావ మవ్యయమ్ (చతుర్థాధ్యాయం - జ్ఞానయోగం - శ్లోకం 13)

బ్రాహ్మణ క్షత్రియాది వర్ణ చతుష్టయమును సత్వాది, గుణ, తెపస్యమదమీది, కరగముల యొక్క విభాగాము చేత సృసింపబడినది.

బ్రహ్మణ క్షత్రియ విశాం
శూద్రాణాం చ పరం ప

కర్మాణి ప్రవిభక్తాని
స్వభావ ప్రభవైర్గు ణై : (అష్టాదశ అధ్యాయం-మోక్షసన్యాసయోగం -శ్లోకం 41)

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు,శూద్రులకు వారి వారి జన్మాంతర సంస్కారమును అనుసరించి స్వభావంచే కలిగిన గుణముల చేత వారు ఆచరించవల్సిన కర్మములు విభజింపబడినవి.

రుగ్వేదం, మనుస్మృతి, భగవద్గీతతో పాటు కైఫియత్తులు, వృత్తి పురాణాలు, పురాగాథల్లో వృత్తులు వర్ణాశ్రమలకు సంబంధించిన ఆధారాలున్నాయి. కైఫియత్తులను మెకంజీ సేకరించడని సాహిత్యవేత్తలు పేర్కొన్నారు. అష్టాదశ కులాలు అని 18 కులాల ప్రస్తావన కైఫియత్తులలో ఉంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, పంచములు, షష్టములవంటి అష్టాదశ వర్గాలవారు ఉన్నారని చోళ రాజ కైఫియత్తు తెలుపుతుంది. పద్మశాలీలు, ఉప్పరి కులస్థులు వారి వృత్తి చెంచులు, యనాదులు తదితర వాటికి కైఫియత్తులల్లో స్పష్టంగా ఆధారాలున్నాయి. యానాదులకు సంబంధించి వీరు అరణ్యంలో కుటీరాలు వేసుకొని జీవిస్తారని పేర్కొనబడింది. వృత్తిపురాణాలలో కోమటివారు. (వైశ్యులు), కన్యకా పురాణం, గౌండ్ల పురాణం(గౌండ్ల), భావనాఋషి పురాణం (సాలెలు), దేవాంగ పురాణం (దవాంగులు), మల్లన్న పురాణం (యాదవులు లేదా గొల్లలు), మడీలు పురాణం (చాకలి లేదా రజకులు), మడేలు పురాణం (బసవ పురాణం), జాంబవ పురాణం (మాదిగలు) తదితర పురాణాల్లో కుల వృత్తుల ప్రస్తావన ఉంది.

ప్రాచీన సాహిత్యంలో ముఖ్యంగా జానపద సాహిత్యంలో అనేక జానపద పురాణాలు కనిపిస్తున్నాయి. బేతాళపురాణం, జాంబపురాణం, నాయీ బ్రహ్మణపురాణం, శాలీవాహన పురాణం, గౌడపురాణం, యాదవ పురాణం, మార్కాండేయ పురాణం, విశ్వకర్మ పురాణం, బసవలింగ పురాణం, కోయ పురాణం, మడేల్ పురాణం మొదలైన పురాణాలు కులాల ఆధారంగా ఏర్పడం మనం చూస్తున్నాం. ఏది ఏమైనా ప్రతి పురాణం కులాల విశిష్టతను వివరిస్తూ భారతీయ ఆత్మను ప్రతిబింబిస్తున్నాయి.

**ముగింపు :**

వృత్తిదారులు మరింత దిగువభాగంలోకి నెట్టబడ్డారు.తెలుగు సాహిత్యంలో జాతీయోద్యమం, సంస్కరణోద్యమం, తదనంత కాలంలో మార్క్సిజం ద్వారా అభ్యుదయ సాహిత్యం వ్యవసాయంపై ఆధారపడ్డ కులాలకు అండగా నిలబడింది. శ్రీశ్రీ ప్రవేశంతో శ్రామిక వర్గాలు చైతన్యం పొందాయి.

కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం
జాలరి పగ్గం, సాలెల మగ్గం
శరీర కష్టం, స్ఫురింపచేసే
గొడ్డలి, రంపం, కొడవలి, నాగలిలో
సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు'

తెలుగు కవిత్వం శ్రమజీవనానికి పెద్దపీట వేసిన తొలికవి శ్రీశ్రీయే. ఋగ్వేద కాలం నుండి ఈనాటి ఆధునిక సాహిత్యం వరకు ఉన్న వృత్తి చైతన్యాన్ని వివరించడం జరిగింది.

**ఆధార గ్రంథాలు :**


1. ఓంకార్.యం. 2013. "వర్ణ వ్యవస్థలో భాగమే కులవ్యవస్థ", ప్రజా పిలుపు సాహితి సమితి, హైదరాబాద్.
2. చెన్నయ్య, జె (సంపా). 2013 " తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసం ", సారస్వత పరిషత్తు, హైదరాబాద్.

3. ప్రకాష్, కరత్, బి.వి.రాఘవులు. 2010. "అస్తిత్వ రాజకీయాలు(వ్యాససంకలనం)", ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్.
4. బాలశ్రీనివాసమూర్తి, జి. 2019. "తెలంగాణ సాహిత్య చరిత్ర." నీల్ కమల్ పబ్లికేషన్స్, హైదరాబాద్.
5. సిధారెడ్డి, నందిని. 2008. "కుల వృత్తులు తెలంగాణ సాహిత్యం" తెలంగాణ రచయితల వేదిక, హైదరాబాద్.

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం జానపద గేయాలు - సామాజిక జీవనం



డా॥. సూరేపల్లి గోదావరి
అధ్యాపకురాలు, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

తెలంగాణలోని నల్గొండ జిల్లా కట్టంగూర్ ప్రాంతం జానపద కళలకు, సంప్రదాయ గేయాలకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో వ్యవసాయ పాటలు, బతుకమ్మ పాటలు, ఒగ్గు కథలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు జీవన విధానంలో భాగం. నల్గొండజిల్లా కట్టంగూర్ మండలంలో కట్టంగూర్, పందెనపల్లి, చెరువన్నారం, రామచంద్రాపురం, బొల్లేపల్లి, ఇస్మైల్‌పల్లి, ఎర్సనిగూడ, మునుకుంట్ల, తిమ్మాపూర్, ఈదులూరు, కురుమాతి, అయిటి పాముల, మల్లారం, దుగ్నేవల్లి, పమనగుండ్ల, కల్మెర, పరడా, పిట్టంపల్లి గ్రామాలలో జానపద సంస్కృతిని ప్రతిబింబించే వ్యవసాయ గేయాలు, బతుకమ్మ పాటలు, పనిపాటలు, భక్తిగేయాలు, బాంధవ్యగీతాలు మొదలైన జానపద గేయాలు ఈ మండలంలో ప్రసిద్ధి పొందాయి. నల్గొండ జిల్లాకు చెందిన ప్రముఖ జానపద గాయకులు (యాసరాపు రాంబాబు, మాపల్లె శంకర్, నర్సన్న తదితరులు) జానపద గీతాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లారు. వీరికి సంబంధంచిన శిష్యబృందం కట్టంగూర్ మండలంలో మరియు తెలంగాణ ప్రాంతం అంతా విస్తరించి ఉన్నారు. అయితే జానపద కళలకు ఆదరణ తగ్గడంతో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వ్యవసాయ జీవనం చేసుకున్నట్లు తెలుస్తుంది.

తెలుగు భాష సౌభాగ్యమునకు నల్గొండ జిల్లా ప్రాచీన, ఆధునిక కవులు చేసిన కృషి అనన్య సామాన్యమైంది. జానపద సాహిత్యంలో కథలు, గేయాలు, జానపద కళారూపాలతో ఈ జిల్లాను అలరారుచున్నాయి. ఎన్నో భావనలను తనలో కలుపుకొని మహత్తర జానపద సాహిత్యాన్ని, పద్య సాహిత్యాన్ని, వచన సాహిత్యాన్ని వెలువరించడం ఒక అపూరూప ఘట్టం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఈ జిల్లా చరిత్రను జాతి గుండెలో పదిల పరిచారు. జానపద సాహిత్యంలో అందమైన అలంకరాలు, సామెతలు, పదబంధాలు మొదలైనవి కనబడుతున్నాయి. కొంతమంది కవులు వైవిధ్యమైన అలంకారాలతో, ఛందస్సుతో కావ్యరచనలు చేసిన, భాష ప్రౌఢమై ఉన్నా ప్రతి పద్యము అర్థశబ్ద చమత్కారాలతో తెలంగాణ సమాజానికి విలువైన సాహితీ సంపదగా అందించారు. నల్గొండజిల్లా కట్టంగూర్

మండలంలో అనేకమంది జానపద కళాకారులు జానపద ప్రక్రియకు ఆదరణ తీసుకువచ్చారు. ఈ జిల్లాలో కట్టంగూర్ మండలం అన్ని గ్రామాల్లో కూడా భిన్నమైన కథా వస్తువుతో జానపద గేయాలు ఆదరణ పొందుచున్నవి. వీటిని వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**కీలకపదాలు :**

జానపద గేయాలు, సాంస్క ృతిక కళలు, జానపద కళారూపాలు, సామాజిక దృక్పథం, కరుణరసం, కుటుంబ సంబంధాలు, పల్లెవృత్తులు, వినోదపాటలు, చైతన్యం, శ్రమజీవులు.

**ప్రవేశిక :**

జాతి జీవన విధానాన్ని ప్రత్యేక అస్తిత్వాన్ని నిలబెట్టేదే సంస్కృతి. తెలంగాణ ప్రాయం వివిధ పాలకుల కాలంలో వివక్షతకు ఉపేక్షకు గురై చరిత్ర, సాహిత్యం, సంస్కృతిలేదనే స్థితికి చేరుకుంది. అయితే నల్గొండ జిల్లా భౌగోళికంగా చారిత్రకంగా, రాజకీయంగా సామాజికంగా, సాంస్కృతికంగా సాహిత్యపరంగా ఒక ప్రత్యేకతను కలిగించినన ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఆనాటి నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం అనేక గ్రామాలల్లో వాస్తవ పరిస్థితిని జానపద కవులు, రచయితలు తమతమ రచనల ద్వారా చిత్రించారు. ఇదే తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేక భూమికను నిలబెట్టింది. సాహిత్య, సాంఘిక, మత, కళారంగాలలో తెలుగు సంస్క ృతి వైభవాన్ని ముఖ్యంగా తెలంగాణ వైభవాన్ని వెలిగింపజేసేందుకు ఈ జిల్లా కవులు ఉత్కృష్టమైన సంస్కృతిని అందించారు. వీరి అందించిన స్ఫూర్తి నేటికీ తెలంగాణ ప్రాంతంలో అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రతివ్యక్తి తన కుటుంబం, తన ప్రాంతం, తన భాష, తన సంస్కృతి పట్ల అభిమానం ఉంటుంది. దీని నుండి స్ఫూర్తిపొందే లక్షణం లేకపోతే ఎవరూ ఏమీ సాధించలేరు. సంస్కృతి సంప్రదాయాల పట్ల, ఆచార వ్యవహారాల పట్ల భాషపట్ల ఆరోగ్యకరమైన ప్రాంతీయాభిమానం ఎంతగానో అవసరం. దీనిని గుర్తించి ఈ జిల్లాలో కట్టంగూర్ మండలంలో జానపద సాహిత్య కవులు తమ రచనల్లో తనజాతి గొప్పతనం పట్ల ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగించారు.

**కట్టంగూర్ మండలంలో జానపద గేయాలు – సామాజికత :**

నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలో జానపద గేయల పనిపాటలు, పారమార్థిక గేయాలు లేదా భక్తి గీతాలు, బాంధవ్య గేయాలు, పిల్లల పాటలు, వేడుకపాటలు, వలపు పాటలు, హాస్య గీతాలు, కన్నీటి పాటలు. ఎనిమిది రకాలుగా విభజించారు.

**పని పాటలు :**

పనిపాటల్లో రైతులు పొలంలో పని చేసేటప్పుడు పడవ ప్రయాణాల్లో అలసట ఎక్కువవుతుంది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఎక్కువవుతాయి గుండె వేగంగా కొట్టుకుంటుంది. అలాంటప్పుడు పాటలు పాడడం ద్వారా అలసటను తగ్గించుకుని శ్రమను మర్చిపొయి మానసికంగా దృఢంగా ఉండటానికి ఉపయోగపడుతుంది. ఇటువంటి పాటలకు శబ్దాలు ఉంటాయి. కానీ పదజాలం ఉండదు. ధ్వనిఅనుకరణలు ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు:

ఏ లస్సా ఓ లస్సా ఏ లస్సా ఓ లస్సా
ఏ ఎలస్సాలో ఓ లస్సా ఏ లస్సాబో ఓ లస్సా
ఏలా యేలా యేలా యేలా యేలా యేలా యేలా యేలా
ఏలా యేలా యేలా యేలా యేలా యేలా యేలా యేలా
ఏలా ఏలా జోర్సెయ్ బార్సెయ్

శేఖర్ నాయక్ 57,రామచంద్రాపురం, పరడా గ్రామం, కట్టంగూర్, నల్గొండ జిల్లా.

ఇలా శ్రమ జీవులు తమ శ్రమను, అలసటను తీర్చుకోడానికి పాడుకుంటారు.ఈ పాటలను రైతులు నీటిని తోడేటప్పుడు ఆదే విధంగా పడవ ప్రయాణాల్లో పాడుకుంటారు. కూలీలు పెద్ద పెద్ద బరువులు లేపేటప్పుడు,(ఉదా: కరెంటు స్థంబాలు ఎత్తేటప్పుడు) బండ్లు లాగేటప్పుడు.

పడవ పాటల్లో వేదాంతం కూడా పుష్కలంగా ఉంటుంది. కను చూపు మేర ఉండే సముద్రంలో మెల్లగా ఆలల మధ్య ఊగుతూ సాగే చిన్న పడవను ఏ క్షణంలో ఏగాలి ఏటువైపుకు ముంచుతుందో తెలియని స్థితిలో వేదాంతం గుర్తుకు వచ్చి ఇలా పాడుతుంటారు.

గట్టెక్కుతాదా నా తెప్ప? / కల్లోల జలధిలో మునిగిపోతిందా
కొక్కరోకోమంచు కోడి కూయంగానే / దేవుడిచ్చిన నిద్ర తేలింది రాయంటు
చలిగాలిలో పళ్ళు సవరించుకొంటూ / చద్దిగట్టు నేను చక్కవచ్చాను"

కొమ్ము చంద్రయ్య 48, పిట్టంపల్లి, బొల్లేపల్లి గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

ఇలా పాట సాగే కొద్దీ వేదాంతం కనిపిస్తుంది. ఈ పడవ పాటల్లో మామూలుగా కనిపించే ఊత పదాలు హైలెస్సో, ఏలేయాలా, జోరుసెయ్యి, బారుసెయ్యి, జాలుమాలి మొదలయినవి. నిర్మాణ రంగంలో కాంక్రీటు పనులు చేసేటప్పుడు మగవాళ్ళు,ఆడవాళ్ళు పల్లెలో ఆడూతూ పాడూతూ ఈ పాట పూర్తియ్యేసరికి నాలుగైదు సగం పని పూర్తవుతుంది.

**భక్తి గీతాలు :**

సహజంగా గ్రామాలలో ఉత్సవాలు నిర్వహించేటప్పుడు కొన్ని ప్రత్యేక సందర్భాలలో కోలాటం ఆడుతుంటారు. ఈ కోలాటం ప్రారంభించేటప్పుడు గణపతిని కొలుస్తారు. అందరూ సమూహాంగా ఆడే ఆట కనుక ఒక్కో కులం వారు ఏవిధంగా ఈ గేయంలో కొలుస్తారో తెలుస్తుంది.

గణ నాధ నిగ్గుణ గణనాధ / గజ్జమూర్తి మేదలింగ గణనాధ
తేడ్లమూతొ నీరు తెచ్చి గణనాధ / తోరంపు బొజ్జాలు కడిగి గణనాధ ॥ గణ ॥
అయ్యవార్లు నిన్నే గొల్వ గణనాధ / వాళ్ళు పంచాగమున ఉండువయ్య గణనాధ ॥ గణ ॥
కొమిడి వాళ్ళు నిన్నే గొల్వ గణనాధ

చంద్ర నాయక్ 49, కల్మెర గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా

ఇలా ఆడుతుంటూ ఆ సమూహం, గ్రామాల్లోని, ఐక్యతను తెలుపుతుంటారు. అదేవిధంగా పంట కోతల సమయంలో, ఇళ్ళు కట్టుకునే సందర్భంలో గణనాధుని ధ్యానిస్తూ, కొలుస్తూ

గనపతయ్య గనపతయ్య
ఉండ్రాళ్ళు నీకు పోతూరా ఓ గనపతయ్య
మంద కొడిగ ఉండ బోకురా" అని పూజలు చేసే సమయంలో గణపతిని ఆరాధిస్తారు.

**బాంధవ్య – గీతాలు :**

ప్రాచీన కాలం నుండి కుటుంబ వ్యవస్థ ఉండేది. అవి ఇప్పటి కుటుంబాలుగా కాకుండా కలిసి ఉండే గుణంతో సమాజంలో ఒక భాగంగా ఉండేవి. అలా కొన్ని కుటుంబాల వాళ్ళు అంతా ఒకే చోట నివసించేవారు. అలాంటి వ్యవస్థలో స్త్రీ ప్రముఖ స్థానంలో ఉండేది. వ్యక్తులను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దడంలో అమ్మగా, భర్తను ఆప్యాయంగా చూడడంలో కోడల్ని అదుపులోపెట్టడంలో ఇలా ఎన్నో రూపాల్లో స్త్రీ సాక్షత్కరిస్తుంది.

ప్రపంచంలో ఏదేశంలోనైనా మానవ జన్మకు కారణమైన తల్లికి ప్రత్యేక స్థానం. అలాంటిది బిడ్డలు లేని గొడ్రాలికి ఆ గౌరవం ఉండదు. పిల్లలు లేని వాళ్ళు ఎదురుపడితే అసుభంగా పరిగణిస్తారు. వాళ్ళ నీడ వాళ్ళ మీద పడడం కూడా వారు సహించరు. ఆ సమయంలో నిర్వేదంతో కూడిన బాధలో నుండి ఆవేదనతో ఆ గొడ్రాలు పాడుకునేపాట.

పసుపు కుంకుమలకు పోలేను నేను / పసి బిడ్డలను నేను ఎత్తుకోలేను
ఇల్లు కలకలలాడ చూడంగ / ఒక్క బిడ్డనైనా ముద్దాడ లేను
గొడ్రాలి బతుకయ్యో గౌరవం లేదయ్యే"

రాములమ్మ 57, పమనగుండ్ల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా

అనే ఈ పాటలో ఒక గొడ్రాలు బిడ్డల కోసం ఎంతగా పరితపిస్తుందో, బిడ్డలు లేని కారణంగా తను ఈ సమాజంలో ఎలాంటి వివక్షకు గురౌతున్నానో తెలుపుతుంది. ఈ పరిస్తితులు నేటికీ ఈ సమాజంలో ఉన్నాయి.

అత్త కోడళ్ళు సంబందం గురించి చెబుతూ ఈ సంస్కృతి ఒక మాయని మచ్చ అని చెప్పవచ్చు. కోడలిని ఎప్పుడూ అదుపులో పెట్టాలనే భావనలో అత్త పెత్తనం చేయడం జరుగుతుంది. అందరూ అలా ఉండరు కానీ! సమాజంలో ఉన్న సాదారణ అభిప్రాయంను పరిగణలోకి తీసుకుంటే "అత్తలేని కోడలుత్తమురాలు, కోడలు లేనత్త గుణవంతురాలు" అంటారు. ఇక్కడ నిత్యం ఆరడి చేసే అత్తతో ఒక కోడలు ఈ విధంగా అంటుంది.

అత్తగారా రావమా ఆరడి చేయకమ్మ
ఒత్తులు ఒత్తకమ్మా ఒత్తిగిలి ఉండాలమ్మా ?
కొడుకులు గన్నానంటూ కోమాలి పొంగాకమ్మా

కోటయ్య నాయక్ 52, మల్లారం గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

ఈ విధంగా కోడలు అత్తతో తన మనసులోని భావాలను తెలియజేస్తుంది. అదే విధంగా అత్తమామలు అంటే గిట్టని కోడలు వాళ్ళను లక్ష్యంగా చేసుకుని అపహాస్యం చేస్తుంటారు.

మాయత్త మా మామ ఊరేగుతుంటే / చుట్టపీకలు రెండు చూడొచ్చినాయి
మట్టగిడసలు రెండు మాట్లాడినాయి / కదిరీగలు వచ్చి కత నడిపినాయి
బోదురు కప్పలు వచ్చి భాగోతమాడు"

నర్సమ్మ 64, అయిటి పాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అంటూ ఇరుగు పొరుగు వారితో తన అత్త మామలను ఎగతాళి చేస్తూ తన కోపం, వారితో పంచుకుని ఆనందిస్తుంది.

**పిల్లల – పాటలు :**

పిల్లల పాటలు రెండు రకాలు. అవి పెద్దలు పిల్లల కోసం పాడేవి .ఇంకొకటి పిల్లలు తమకు తామే అల్లుకుని పాడుకునేవి. పెద్దల పాటల్లో లాలిపాటలు, జోలపాటలు ఉంటాయి. ఈ విధమయిన లాలి పాటల్లో స్తుతి రూపంలో ఉండేవి కొన్ని తల్లి తన బిడ్డను లాలిస్తూ దైవ సమానుడు అని రాముడు అతనే, కృష్ణుడు అతనే అని దశావతారాలు ఎత్తిన విష్ణుమూర్తి అతనే అని పాడుతుంది.

లాలి రామన్నలాలి - ననుగన్న బాలగోపాలలాలి
లాలితామరలాలి - నానోము పంట భాగ్యంబలాలి
ఏచి సంద్రమునజొచ్చి - మీనమై సొచ్చి సోమకుని జంపి
తెచ్చి వేదములనెల్ల - నజునకు నిచ్చిన దేవలాలి"

కోటయ్య 60, కురుమాతి గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అంటూ పాడే ఈ పాటలో ఒక తల్లి తన బిడ్డలో భగవంతుణ్ణి చూస్తూ లాలి పాట పాడుతుంది. అదే విధంగా బిడ్డను ఉగ్గు పోసేటప్పుడు, నిద్ర పుచుతూ, అనేక పాటలు పాడుతుంది. ఉగ్గు పాలు పోసాక, ఉగ్గు గిన్నెను ఒకసారి బిడ్డ చుట్టు తిప్పి గొంతు దగ్గర నుండి బొజ్జ వరకు నిమురుతూ

జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం / గుర్రం తిన్న గుగ్గిళ్ళు జీర్ణమై
ఏనుగు తిన్న వెలక్కాయ జీర్ణమై / భీముడు తిన్న పిండి వంటలు జీర్ణమై

చంద్రావతి 64, ఈదులూరు గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అంటూ పాడుతుంది. అదే విధంగా తిండిబోతు పిల్లలు , సోమరి పిల్లల పై పాటను చూస్తే.

నీళ్ళకు బోరా తిమ్మ / నిద్ద రాస్తాదమ్మ / కట్టెలు తేర తిమ్మ
కడుపు నస్తాదమ్మ / గట్టుకు బోర తిమ్మ / నడుము నస్తారమ్మ ''

మొగులయ్య, తిమ్మాపూర్ గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

ఆంటూ తిరుమలగిరి మండల ప్రాంతంలోని వారు పాడుకుంటారు.

**వేడుకల – పాటలు :**

సహజంగా ఈ పాటలు పెళ్ళిళ్ళలో, పండుగల్లో, శుభకార్యాలలో పాడుతుంటారు. పెళ్ళి చూపులలో పెళ్ళి కూతురుని చూపించుకునే సందర్భంలో పెళ్ళి కూతురు మాట, చూపు, ఏ విధంగా ఉందో చూడాలని పాడ్కునేపాట.

''పిలిపించు నీ సీత పిలుపు చూతుము
పిలుపేమి సూసేవు చిలుక పలుకుల్లూ
పిలిపించు నీ సీత నడక చూతుము
నడకకేమి సూసేవు అంస నడకల్లూ
మీ సిరిబాల సీత ఉందని

కేశవ్, మునుకుంట్ల, చెరువన్నారం గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అని ఆడపిల్ల తరుపువారు గర్వంగా చెప్పుకుంటూ పాడుతూ సీత పెళ్ళికూతురుగా రాముడు పెళ్ళికొడకుగా అభివర్ణిస్తూ నిత్యజీవితంలో జానపద గేయాన్ని భాగంగా చేసుకున్నారు. అదేవిధంగా అప్పగింతలు సమయంలో కరుణరస పాటలు అప్పగింతలు పాటలు ఉంటాయి.

అత్తమామలు గాని ఆడపిడ్డలు గాని
లేరమ్మ, నీదెంత పున్నెమోగాని
మగడు ఒక్కడు గానమనసు కెక్కినయట్లు
మర్ణించి నీ వశము చేసుకోవమ్మ

రూపవతి, ఎర్సనిగూడ గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అని ఒక తల్లి తన కూతురుని అత్తగారింటికి పంపే సందర్భంలో అత్తగారింట్లో ఉన్న పరిస్థితులను చెబుతూ భర్తను తన వశం చేసుకోడానికి సలహాలు ఇస్తుంది.

**వలపు – పాటలు :**

సహజంగా ప్రియురాలి మనోభావాలను అత్యద్భుతంగా చిత్రించే గీతాలలో ''చల్ మొహనరంగా'' పాట ముఖ్య మయినది జానపదుల ముద్ద భావనలను కురిపించడంలో ఈ పాట ప్రత్యేకత వేరు.

కంటికి కాటుక బెట్టి కడవను చంకానుబెట్టి
కళ్ళ నీళ్ళు ఉడవ నిండెను గదరా
చల్ మొహనరంగా
కళ్ళనీళ్ళు కడగ నిండిను

గదరా యాదయ్య నాయక్, ఇస్మైల్‌పల్లి గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అని విరహంతో కూడిన వలప పాటను చూడవచ్చు. అదే విధంగా ప్రియుడుతో ప్రియురాలు రేపే వలపుల తలపులు ప్రియునికి ఆనంద లహరులుగా బాసిస్తాయి. ప్రియురాలు ఓరచూపుతో ప్రియున్ని చూస్తూ నవ్వినప్పుడు

నన్ను చూసి నవ్వింది దేశోళ్ళ చిన్నదీ
మెట్టా యెట్టిందీ - అహ మేలు కళ్ళది పెద్ద ॥ నన్ను ॥

సట్టి సేత బుచ్చుకోని సాగెడుతుందీ
మిట్లపల్లలాగ మిడిసి మిడిసి పడుతుందీ ॥ నన్ను ॥
కోక కట్టుకుంది సెవ్వాకు లెట్టుకుంది - కొత్త
ఎల్లిక ఎల్లోరి ఎల్లు ఎల్లుమన్నది ॥ నన్ను ॥
సల్లగ బైతాకు తేను పల్లుకునదీ ॥ నన్ను ॥

కుమ్మరి అంజమ్మ, ఇస్మైల్‌పల్లి, పందెనపల్లి గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

ఈ విధంగా ప్రియురాలి ఓర చూపుతో వలపుల లాహిరిలో జీవిస్తూ ప్రియుడు పాడుకుంటాడు.

అదే విధంగా సంసారంలో వచ్చే చిన్నచిన్న కలహాలతో భార్యభర్తలు అరచుకుని అలుగుతుంటారు. కొద్ది సమయంలోనే ఈ కలహాలు , అలకలు మాయమౌతాయి. అలాంటి ఒక సందర్భంలో

వంకాయ వండాను, వరికూడు వార్చాను
తినమని చెప్పవే తడికా తడికా
వగలాడి మాటలకు వళ్ళంతా మండింది
వద్దని చెప్పవే తడికా తడికా
పట్టు చీర తెచ్చాను పెట్టెలో పెట్టాను

యేసు నాయక్, బొల్లేపల్లి గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా.

అంటూ ఒక్కోసారి ఇద్దరి మద్య మాటా పట్టింపులు ఉన్నప్పుడు సంభషణలు నేరుగా సాగవు అలాంటి సందర్భంలో వారికి ఏ గోడనో, ఏ తడికనో మద్యవర్తిత్వం వహిస్తుంది.

**ముగింపు :**

జానపద సాహిత్యం అనేది ఎప్పుడు ప్రారంభం అయ్యిందో ఖచ్చితంగా చెప్పడం కష్టం ప్రాచీన కాలంలో మానవులు సంఘజీవులుగా ఉండేవారు. సమూహాలుగా జీవనం సాగించేవారు. అలాంటప్పుడు వాళ్ళూ వేడుకలు, ఆటలు , పాటలు అన్నీకూడా సమూహాలుగా నిర్వహించేవారు. జానపద సాహిత్యం చాలా ప్రాచీనమయిన సాహిత్యం. అలాగే సమిష్టి సాహిత్యం. ఇది సమూహాల నుండి ఉధ్భవించబడే సాహిత్యం అని చెప్పవచ్చు. మనసు ఆలోచనలను, అనుభవాలను భావాలను సమూహాలుగా సరళంగా వ్యక్తీకరిస్థారు. జనపద సాహిత్యం లోని ఒక్కోగేయం, కథ, సామెతల వెనుక ఖచ్చితంగా ఒక ఇతివృత్తం ఉంటుంది. ఈ సాహిత్యాన్ని అధ్యయనం చేయడం వల్ల ప్రాచీన

నాగరిక సమాజం ఆచారాలు, సంప్రదాయాలు సంస్కృతులు తెలుసుకోవచ్చు. ప్రాచీన సంస్కృతి కాలక్రమంలో కనుమరుగు కాకుండా చూసుకోవచ్చు. సమాజ వాస్తవిక జీవన చిత్రణ అనేది ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న శిష్ట సాహిత్యం కన్నా జానపద సాహిత్యం ఎక్కువగా ప్రతిబింబిస్తుంది. ఇది ఒక సాహిత్యం మాత్రమే కాదు ఇది ఉల్లాసానికి , మనో వికాసానికి , సమిష్టి తత్వానికి, సంప్రదాయ విజ్ఞానానికి తోడ్పడుతుంది. జానపద సాహిత్యంలోని జానపద గేయాలు సాంస్కృతిక కళలు, కళారూపాలు అన్నీకూడా మానవ శ్రమ నుండి ఉద్భవించినవే. మానవ వికాసంలో భాగంగా శ్రమ నుండి సేద తీరడానికి శ్రమ జీవులే వీటిని సృష్టించుకుంటారు. నల్గొండజిల్లా కట్టంగూర్ మండలం జానపద గేయాలను రక్షించి మన సంస్కృతిని మనమే కాపాడు కుందాం. తెలంగాణను సంస్కృతి రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం.

**ఆధార గ్రంథాలు :**


1. జానపద విజ్ఞాన వ్యాస మంజరి, 2008 నవంబర్, జ్యోతి.పి.ఆచార్య
2. సూర్యాధనంజయ్.డా, నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం- జీనవచిత్రణ, 2009
3. స్త్రీల పౌరాణిక పాటలు, 1963 ఏప్రిల్ ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, హైదరాబాద్.
4. రామరాజు.బి, తెలుగు జానపద గేయ సాహిత్యము, 1958, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాద్.
5. తెలుగు జానపద విజ్ఞానం సమాజం-సంస్కృతి సాహిత్యం, 2000, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# భీష్మపర్వం – భగవద్గీత ప్రాముఖ్యత



**డా॥. శిరీష పొన్నాడ**
ప్రిన్సిపాల్, కెజిబివి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా, చరవాణి : 9493573571.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

'శ్రీమద్భగవద్గీత' హిందువుల పవిత్ర గ్రంథం, అలాగే ప్రపంచ తత్వశాస్త్రంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆధ్యాత్మిక బోధన. ఇది కురుక్షేత్ర యుద్ధ సమయంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి చేసిన జీవనసారం. దీని గురించి మహాభారతం లోని 'భీష్మ పర్వంలో' భగవద్గీత భాగమై ఉంది. యుద్ధభూమిలో తన బంధుమిత్రులను చూసి భయపడి, కర్తవ్యాన్ని మరచిన అర్జునుడికి శ్రీకృష్ణుడు ధర్మాన్ని, మోక్ష మార్గాన్ని ఉపదేశించారు. ఈ గ్రంథం మొత్తం 18 అధ్యాయాలుగా విభజించబడింది. ఇందులో మొత్తం 700 శ్లోకాలు ఉన్నాయి. భగవద్గీతలోని పలు ముఖ్యమైన అంశాలు కనిపిస్తాయి. పరమాత్మ లేదా సర్వేశ్వరుని స్వరూపం. ప్రాణుల లేదా మానవుని ఆత్మ. భౌతిక ప్రపంచం లేదా సృష్టి. అనంతమైన సమయం. మానవుడు చేసే కార్యాలు మరియు వాటి ఫలితాలు. అంతేకాకుండా, ప్రధాన యోగాలు గీతలో ముఖ్యంగా మూడు మార్గాలు చెప్పబడ్డాయి. అవి 1. కర్మ యోగం, 2. జ్ఞాన యోగం, 3. భక్తి యోగం. భగవద్గీత కేవలం మతపరమైన గ్రంథం మాత్రమే కాదు, మనిషి ఎలా జీవించాలి, కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, మనసును ఎలా నియంత్రించాలి అనే విషయాలను నేర్పే ఒక అద్భుతమైన జీవిత మార్గదర్శి. కవిత్రయంలో ఒకరైన తిక్కన సోమయాజి రచించిన ఈ పర్వం సమాజాన్ని జాగృతం చేసింది. ధర్మ ప్రచారంలో భాగంగా జాతికి ఈ అమూల్యమైన సాహిత్య ఫలాన్ని అందించడమే లక్ష్యంగా ఈ భగవద్గీతను అంచనా వేయవచ్చు. ఇలాంటి భగవద్గీత ప్రాముఖ్యతను భీష్మపర్వం ఆధారంగా వివరించడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం.

**కీలక పదాలు:**

కర్మయోగం, భగవద్గీత, స్థితప్రజ్ఞత, ధర్మనిష్ఠ, అర్థదాసత్వం, వీరరస సముద్రం, కురుక్షేత్ర యుద్ధం, వ్యూహరచన పాంచజన్యం, భక్తాగ్రేసరుడు, శరతల్పం మొదలైనవి.

**భీష్మపర్వం గురించి :**

మహాభారతంలోని భీష్మపర్వం అత్యంత ప్రధానమైన పర్వాలలో ఒకటి. దీనిలో చెప్పుకొదగ్గ ముఖ్యాంశం కురుక్షేత్ర యుద్ధం. పద్దెనిమిది రోజుల కురుక్షేత్ర సంగ్రామంలో భీష్ముడు కౌరవ సేవకు సర్వసైన్యాధిపతిగా ఉండి నడిపించిన మొదటి పది రోజుల యుద్ధం ఈ పర్వంలో అత్యంత తేజోవంతంగా వివరించబడింది. దీని తరవాత భగవద్గీత గురించి చెప్పుకోవాలి. సనాతన ధర్మానికి మూలమైన, ఉపనిషత్తుల సారమైన శ్రీమద్భగవద్గీత ఈ పర్వంలోనే ఉంది శ్రీకృష్ణ పరమాత్మ అర్జునికి నిమిత్తమాత్రునిగా చేసి మానవాళికి శ్రేయోమార్గాన్ని భగవద్గీగీత ద్వారా ఈ పర్వంలోనే బోధించాడు. అలాగే ధర్మరాజు కురుసేనలోని పెద్దల ఆశీస్సులు కోరడం ఈ పర్వంలో కనిపిస్తుంది. భీష్ముడు పాండవులను వదిలి మిగిలిన శత్రు సైన్యాన్ని చీల్చి చెండాడటం వర్ణించబడింది. ఆయుధం పట్టనని చెప్పిన కృష్ణుడు భీష్ముడికి అడ్డుగా నిలిచిన శిఖండి పాత్ర ఈ పర్వంలో కీలకంగా ప్రకాశిస్తుంది. చివరగా భీష్ముడు శరతల్పం (అంపశయ్య)పై పడిపోవడంతో ఈ పర్వం ముగుస్తుంది.

**భీష్మ పర్వం – భగవద్గీత ప్రాముఖ్యత :**

మహాభరతంలోని భీష్మ పర్వం కేవలం యుద్ధ ఘట్టాలకే కాక, విశ్వమానవాళికి దిశానిర్దేశం చేసే శ్రీమద్భగవద్గీతకు నిలయమైనందున అత్యంత ప్రాముఖ్యతను సంతకరించుకుంది అని చెప్పడంలో ఏవిధమైన సందేహం లేదు. ఈ పర్వం లో మరియు దాని ప్రబావం గురించి తిక్కన సొమయాజి అద్భుతంగా విశ్లేషించారు.

**భగవద్గీత ప్రాముఖ్యత :**

భగవద్గీత అంటేనే సనాతన ధర్మమునకు వారధి. అందుకే భగవద్గీతను సనాతన ధర్మానికి మూలమైనదిగా ఉపనిషత్తుల సారంగా అభివర్ణించడం గమనించవచ్చు. భారత దేశంలో అనాదిగా సనాతన ధర్మానికి ఉన్న విశిష్టతను వర్ణించడం చాలా కష్టం. సమాజాన్ని నాటి కాలంలో జాగృతం చేయడంలో ఈ సనాతన ధర్మమే ప్రధానంగా నిలిచింది.

భగవద్గీత భారత హృదయం (ఆత్మ) అనడం పండితుల నోట వింటుంటాం. అందుకే నాడు నేడు నిత్యమూ మహాభారతమనే శరీరానికి భగవద్గీత 'ఆత్మ' వంటిదని పండితులు భావించడంలో ఏవిధమైన సందేహం లేదు.

ఇక చెప్పుకోదగ్గ మరో అంశం శ్రేయోమార్గం. కురుక్షేత్ర యుద్ధత్రంలో అర్జునుడిని నిమిత్తమాత్రునిగా చేసుకుని, శ్రీకృష్ణ పరమాత్మ మానవాళకి శ్రేయోమార్గాన్ని (మోక్షమార్గాన్ని) ఈ గీత ద్వారానే ఉపదేశించాడు. పాండవులు ముఖ్యంగా అర్జునుడు, ఆయనతో పాటు మిగిలిన వారు విజయం సాధించారంటే దానికి ఈ భగవద్గీతనే కారణం.

**భగవద్గీత ప్రభావం:**

భగవద్గీత అనేది మానసిక సంఘర్షణకు పరిష్కారంగా చెప్పుకోవచ్చు. యుద్ధరంగంలో తన బంధువులను, గురువులను చూసి అర్జునుడు విషాధంలో మునిగిపోయినప్పుడు, అతని మోహాన్ని (అజ్ఞానాన్ని) తొలగించదానికి గీతోపశం తోడ్పడింది. ఇది కేవలం అర్జునుడికే కాక, నిత్య జీవితంలో మానసిక కురుక్షేత్రాన్ని ఎదుర్కొనే ప్రతి మనిషికి మార్గదర్శిగా నిలుస్తుంది. అలాగే ఫలితాన్ని ఆశించకుండా చేసే నిష్కామ కర్మ "కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన" (టిటిడి భారతం, పీఠిక-5, పుట:5) ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుంది. ఇది మనిషిని తన బాధ్యతల పట్ల కర్తవ్యోన్ముఖుడిని చేస్తుంది. ఇంకా జ్ఞాన వైరాగ్యాలు గురించి చెప్పూ, శరీరం నశ్వరమని, ఆత్మ శాశ్వతమని బోధించడం ద్వారా మనిషిలో మరణం పట్ల భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని మరియు స్థితప్రజ్ఞతను కలిగిస్తుంది. ఇక చివరిది శరణాగతి. అన్ని ధర్మాలను వదిలి తనను శరణు వేడితే మోక్షం లభిస్తుందని (సర్వధర్మాన్ పరిత్యజ్య....) చెప్పడం ద్వారా భగవద్గీత భక్తి మార్గంలోని అత్యున్నతమైన శరణాగతి తత్త్వాన్ని ప్రభావితం చేసింది అని చెప్పడం గమనించవచ్చు.

**భగవద్గీత – సనాతన ధర్మ మూలం :**

భగవద్గీత సనాతన దర్మానికి మూలమైనది, ఉపనిషత్తుల సారమైన శ్రీమద్భగవద్గీత భీష్మ పర్వంలోనే చెప్పబడింది. ఇది భారతీయ వేదాంత సారమంతటినీ తనలో నిముడ్చుకుంది. అలాగే బారతీయ ఆర్షధర్మానికి, సంస్కృతికి వేదాలు, శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు మూలాధారాలుగా నిలుస్తాయి. ఇదే తరహాలో మహాభారతాన్ని పంచమ వేదంగా పరిగణిస్తారు. ఇది ధర్మ ప్రచారంలో మరియు ధర్మ పరిరక్షణలో అద్భుతమైన పాత్రను పోషిస్తుందనేది తెలిసిన విషయమే. ఈ కోణంలో ధర్మంగా వెళితేనే విజయం వరిస్తుందనేది సనాతన ధర్మం యొక్క మూలం. ''యతో ధర్మస్తతో జయ'' (టిటిడి భరతం, భీష్మపర్వం, ప్రథమాశ్వాసము, పుట:263) అంటే ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ విజయం ఉంటుంది. అనే సూత్రం సనాతన ధర&ం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. భగవద్గీతను మహాబారతమనే శరీరానికి హృదయం (ఆత్మ ) వంటిదని పండితులు అభివర్ణిస్తారు. అంతేకాకుండా, వేదోపనిషత్తుల సారాంశమైన భగవద్గీత మరియు ఇతిహాసమైన మహాబారతం సనాతన ధర్మానికి ప్రధాన మూలాలుగా పేర్కొనడం సమంజసం అనవచ్చు.

**ఉపనిషత్తుల సారంగా భగవద్గీత ఎలా విశ్లేషణ :**

భీష్మపర్వంలో అతర్భాగమైన భగవద్గీత సనాతన ధర్మానికి మూలమని, ఉపనిషత్తుల సారమని పండితులు పేర్కొన్నారు. ఇది వేదోపనిషత్తుల సారాంశభూతమైన గ్రంథంగా విశేష ప్రసిద్ధి పొందింది. శ్రీకృష్ణపరమాత్మ అర్జునుడిని నిమిత్తమాత్రునిగా చేసుకొని మానవాళికి శ్రయోమార్గాన్ని (మోక్షమార్గాన్ని) ఈ గీత ద్వారానే ఉపదేశించాడు. మహాభారతం పంచమవేదంగా పిలవబడగా, అందులోని భగవద్గీత చతుర్వేదాల సారరూపంగా పరిగణించబడుతుంది. ఉపనిషత్తులలోని గూఢమైన అంతరర్థాలను లేదా గుహ్యతర జ్ఞానాన్ని అర్జునుడికి సులభంగా అవగతం చేయడం గీత యొక్క ముఖ్యఉద్దేశ్యం. అర్జునుడి మానసిక విషాదాన్ని తొలగింఇ, అతడిని నిష్కామకర్మవైపు మళ్లించడం ద్వారా ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించే ఉపనిషత్తుల లక్ష్యం ఇందులో నెరవేరుతుంది. ముఖ్యంగా, అన్ని ధర్మాలను వదిలి పరమాత్మను మాత్రమే శరణు వేడమనే 'శరణాగతి' తత్త్వం ఉపనిషత్తుల యొక్క అత్యున్నత సారాంశంగా విశ్లేషించయబడింది.

**మహాభారతానికి భగవద్గీత 'ఆత్మ' :**

సాహిత్యపరంగానే కాకుండా, దీనికి ఉన్న ప్రాముఖ్యతను బట్టి చూస్తే, భారతానికి భగవద్గీత 'ఆత్మ' వంటిది అని పండితులు భావించడంలో ఏ రకమైన సందేహం లేదని తెలుస్తుంది. మహాభారతమనే విశాలమైన శరీరంలో భగవద్గీత ఒక అంతశ్చేతనగా, దిశానిర్దేశం చేసే పరమాత్మ తత్త్వంగా నిలుస్తుంది. ఈ కోణంలో విశ్లేషణ చేసినపుడు, భగవద్గీత సనాతన ధర్మానికి మూలమని మరియు ఉపనిషత్తుల సారమని మహాభారతంలో అనేక ఘట్టాలు ఆధారంగా కనిపిస్తున్నాయి. మహాభారతం 'పంచమ వేదం' అయితే, అందులోని గీత చతుర్వేదాల సారాంశంగా భావించబడటానికి కారణం ఇదే. అంతేకాకుండా, కురుక్షేత్ర యుద్ధం కేవలం బయట జరిగే పోరాటమే కాకుండా, మానవ మనోరంగంలో జరిగే సంఘర్షణలను కూడా ఇది ప్రతిబింబిస్తుంది. అర్జునుడి విషాదాన్ని తొలగించి, అతడిని కర్తవ్యోన్ముఖుడిని చేయడం ద్వారా గీత భారతాన్ని ముందకు నడిపించే ఆత్మశక్తిగా మారుతుంది. ఇంకా, శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడిని నిమిత్తమాత్రునిగా చేసి, మానవాళికి శ్రేయోమార్గాన్ని (మోక్షమార్గాన్ని) గీత ద్వారానే ఉపదేశించాడు. ఇది భారతకథకు ఆధ్యాత్మిక పరిపూర్ణతను చేకూర్చింది అనడం ప్రధానాంశం. ఇక సాహిత్యపరంగా చూస్తే, ఆంధ్ర మహాభారతంలో తిక్కన సోమయాజి ఈ తత్త్వశాస్త్ర వివరాలను మరియు పాత్రల అంతరార్థాలను అత్యంత ప్రౌఢంగా చిత్రించారు. ఇది గీత యొక్క ఆత్మ ప్రభావాన్ని మరింత స్పష్టంగా తెలియజేస్తుంది. మొత్తానికి మహాభారతం అనే ఇతిహాస

శరీరానికి ప్రాణశక్తిని, ధర్మబద్ధమైన ఉద్దేశ్యాన్ని అందించేది భగవద్గీతే కాబట్టి, దీనిని భాతర 'ఆత్మ'గా అభివర్ణించబడింది.

**మోక్ష మార్గం – భగవద్ గీత ప్రబోధం :**

భగవద్గీత మోక్ష మార్గాన్ని (శ్రేయోమార్గాన్ని) వివిధ కోణాల్లో అత్యంత ప్రౌఢంగా ప్రబోధించింది. భీష్మపర్వంలో అంతర్భాగమైన ఈ గీత నిష్కామ కర్మయోగం గురించి ప్రబోధించింది. ఫలితాన్ని ఆశించకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించడమే మోక్షానికి మార్గమని బోధించింది. సుఖదుఃఖాలను, లాభనష్టాలను జయాపజయాలను సమానంగా స్వీకరించి 'సమత్వ స్థితిని' యోగంగా అభివర్ణిస్తూ, అది మనిషిని బంధనాల నుండి విముక్తిడిని చేస్తుందని వివరించింది.

తరువాత జ్ఞానయోగం గురించిన ప్రబోధం కనిపిస్తుంది. ఆత్మ నిత్యమని, శరీరం నశ్వరమని గ్రహించడం మోక్ష మార్గంలో ప్రదానమైన ఘట్టం. ఆత్మకు చావు పుట్టుకలు లేవని, అది దేనిచేతనూ సంహరించబడదని తెలుసుకోవడం ద్వారా మనిషి అజ్ఞానాంధకారం నుండి బయటపడతాడు.

చివరిగా శరణాగతి (భక్తిమార్గం) ప్రస్తావన కనిపిస్తుంది. గీతలోని అత్యంత గూఢమైన, అంతిమ సందేశం 'శరణాగతి'. అన్ని ధర్మాలను అంటే మానసిక వికల్పాలను వీడి పరమాత్మను మాత్రమే శరణు వేడితే, ఆయన అన్ని పాపాల నుండి విముక్తిని కలిగించి మోక్షాన్ని ప్రసాదిస్తాడని ప్రబోధించింది. "నన్ను మాత్రమే శరణు కోరు, నేను నిన్ను సర్వపాపాల నుండి విముక్తిడిని చేస్తాను" అనే అభయాన్ని శ్రీకృష్ణుడు ఈ సందేశం ద్వారా అందించాడు.

ఇక ప్రత్యేకించి బోధించబడిన అంశం స్థితప్రజ్ఞత. రాగద్వేషాలకు అతీతంగా, పరమాత్మపై చితాన్ని లగ్నం చేసి జీవించడం మోక్షానికి దారితీస్తుందని గీత వివరించింది. విషయవాంఛల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల కలిగే పతనం గురించి హెచ్చరిస్తూ, బుద్ధిని ఆత్మజ్ఞానం వైపు మళ్లించాలని బోధించింది. భగవద్గీత కర్మ, జ్ఞాన మరియు భక్తి మార్గాల సమన్వయం ద్వారా మానవాళికి పరిపూర్ణమైన శ్రేయోమార్గాన్ని లేదా మోక్ష మార్గాన్ని ప్రబోధిచింది.

**భగవద్గీత – నిష్కామ కర్మ ప్రాముఖ్యత :**

భగవద్గీతలో నిష్కామ కర్మ అనేది అత్యంత కీలకమైన బోధన. భీష్మపర్వంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి ఉపదేశించిన ఈ తత్త్వం అనేక విషయాలకు నిలయంగా దర్శనమిస్తుంది. ముఖ్యంగా కర్మ సిద్ధాంతం. నిష్కామకర్మ అంటే ఫలితాన్ని ఆశించకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించడం. గీతలోని ప్రసిద్ధ శ్లోకమైన "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" దీనికి మూలం. అంటే, మనిషికి కేవలం కర్మ చేసే అధికారం మాత్రమే ఉంది కానీ, ఆ కర్మ ద్వారా వచ్చే ఫలితంపై అధికారం లేదని ఇది బోధిస్తుంది. కురుక్షేత్ర యుద్ధం మానవ మనోరంగంలో జరిగే సంఘర్షణలను కూడా ప్రతిబింబిస్తుంది. అర్జునుడు తన బంధువులపై యుద్ధం చేయడానికి వెనుకాడి విషాదంలో మునిగి పోయినప్పుడు, అతని అజ్ఞానాన్ని తొలగించి, ఫలాపేక్ష లేని ధర్మ యుద్ధానికి సిద్ధం చేయడానికి నిష్కామ కర్మ మార్గమే తోడ్పడింది.

నిష్కామ కర్మ మార్గం మనిషిని కర్మ బంధాల నుండి విముక్తుడిని చేసి మోక్షమార్గాన్ని చూపుడుతుంది. సుఖదుఃఖాలను, లాభనష్టాలను, జయాపజయాలను సమానంగా స్వీకరించే 'సమత్వ స్థితిని' ఇది కలిగిస్తుంది మునుపటి సంభాషణ. ఈ స్థితిని పొందిన వ్యక్తిని 'స్థితప్రజ్ఞుడు' అని పిలుస్తారు. ఇది అంతిమంగా మోక్షానికి లేదా శ్రేయో మార్గానికి దారితీస్తుంది. ఈ కోణంలో భీష్ముడిని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. భీష్ముడు తన జీవితమంతా నిష్కామంగా తన కర్తవ్యాన్ని నిర్వహించిన వ్యక్తిగా కనిపిస్తాడు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, రాజ్యరక్షణ మరియు తన కర్తవ్యాన్ని నిర్వహించిన వ్యక్తిగా కనిపిస్తాడు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, రాజ్యరక్షణ మరియు తన ప్రతిజ్ఞ పాలన కోసం నిరంతరం కర్మలు చేస్తూ, శరతల్పంపై పడిపోయే వరకు ఆయన నిష్కామ కర్మయోగిగా తన బాధ్యతలను నిర్వర్తించాడు.

నిత్య జీవితంలో దీని ప్రాముఖ్యతను గమనిస్తే, ఇది కేవలం యుద్ధానికే పరిమితం కాకుండా, నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక కురుక్షేత్రాలను ఎదుర్కోవడానికి ప్రతి మనిషికి మార్గదర్శిగా నిలుస్తుంది. ఆసక్తిని వీడి, కర్తవ్య నిర్వహణపైనే దృష్టి సారించడం వల్ల మనిషి పతనం కాకుండా ఆత్మజ్ఞానాన్ని పొందుతాడు. మొత్తానికి భగవద్గీత బోధించిన నిష్కామ కర్మ మనిషిని స్వార్థం నుండి కర్తవ్యం వైపు, అజ్ఞానం నుండి జ్ఞానం వైపు నడిపించే ఒక పరిపూర్ణ శ్రేయోమార్గం.

**మానసిక సంఘర్షణకు పరిష్కారం భగవద్గీత :**

భీష్మపర్వంలో మానసిక సంఘర్షణకు భగవద్గీత చూపే పరిష్కారాలు గమనిస్తే, మానవ మనోరంగమే కురుక్షేత్రం అని అర్థం చేసుకోవచ్చు. కురుక్షేత్ర యుద్ధం కేవలం బహిర్గత పోరాటం అని కోణంలో చూడకుండా, "మానవ మనోరంగంలో జరిగే కురుక్షేత్రాన్ని" కూడా ఈ పర్వం ప్రతిబింబిస్తుందని గ్రహించవచ్చు. అర్జునుడికి ఎదురైన విషాదం ప్రతి మనిషికి తన జీవిత గమనంలో ఎదురయ్యే మానసిక సంఘర్షణకు ప్రతీక. సంఘర్షణకు మూలకారణం ఏంటని గమనిస్తే, విషయవాంఛలు గురించిన ప్రస్తావన కనిపిస్తుంది. మనిషి తన మనస్సులో విషయవాంఛల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల కలిగే పతనాన్ని భగవద్గీత అద్భుతంగా విశ్లేషించింది. విషయాలపై ధ్యానం చేయడం వల్ల ఆసక్తి (సంగం) పుడుతుందని, దానివల్ల కోరిక (కామం), అది నెరవేరనప్పుడు కోపం (క్రోధం) కలుగుతాయని గీత వివరిస్తుంది. ఈ క్రోధమే సమ్మోహానికి (అవివేకానికి), తద్వారా స్మృతి భ్రంశానికి (విచక్షణ కోల్పోవడం) దారితీసి మనిషిని పతనం చేస్తుంది.

అలాగే విషాదం నుండి విముక్తి వైపు నడిపిస్తుంది. అర్జునుడు తన బంధువులపై యుద్ధం చేయడానికి వెనుకాడి, "దోష భారము"తో మనస్సు నిండి విషాదంలో మునిగిపోయినప్పుడు, శ్రీకృష్ణుడు అతడిని "నిమిత్తమాత్రునిగా" చేసి ఆ భారాన్ని తొలగించడు. మనస్సులోని వికల్పాలను, అజ్ఞానాన్ని తొలగించి శ్రేయోమార్గాన్ని చూపడమే గీత యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ క్రమంలో శరణాగతి అంతిమ పరిష్కారం అని గీత బోధిస్తుంది. మానసిక సంఘర్షణకు అత్యున్నత పరిష్కారంగా భగవద్గీత 'శరణాగతి' తత్త్వాన్ని ప్రబోధించింది. "సర్వధర్మాన్ పరిత్యజ్య..." అనే సందేశం ద్వారా, అని రకాల మానసిక వికల్పాలను, బాహ్మ ధర్మాలను వదిలి పరమాత్మను మాత్రమే శరణు వేడితే, ఆయన అన్ని పాపాల నుండి విముక్తిని కలిగించి మనస్సుకు ప్రశాంతతను చేకూరుస్తాడని గ్రహించవచ్చు. భగవద్గీత మానవ మనస్తత్వాన్ని లోతుగా విశ్లేషించి, ఆత్మజ్ఞానం మరియు పరమాత్మపై చిత్తాన్ని లగ్నం చేయడం ద్వారా నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక యుద్ధాన్ని ఎలా జయించవచ్చో దిశానిర్దేశం చేస్తుంది.

**జ్ఞాన వైరాగ్యాలు – భగవద్గీత చెప్పిన విశేషాలు :**

భీష్మపర్వంలోని భగవద్గీతలో జ్ఞాన వైరాగ్యాలు మోక్ష మార్గానికి అత్యంత ముఖ్యమైన సూత్రాలుగా పేర్కొనబడ్డాయి. మొదటిది ఆత్మజ్ఞానం. భగవద్గీత శరీరం నశ్వరమని, ఆత్మ శాశ్వతమని బోధిస్తుంది. ఆత్మకు చావు పుట్టుకలు లేవని, అది దేనిచేతనూ సంహరించబడదని తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం. అర్జునుడి మనస్సులోని అజ్ఞానాంధ కారాన్ని తొలగించడానికి శ్రీకృష్ణుడు ఉపనిషత్తుల సారమైన ఈ గుహ్యతర జ్ఞానాన్ని ఉపదేశించాడు. రెండవది వైరాగ్యం. ఫలితాన్ని ఆశించకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించడమే వైరాగ్యానికి మూలమని గీత చెబుతుంది. వైరాగ్యం అంటే కర్మలను వదిలివేయడం కాదు, కర్మల పట్ల మరియు వాటి ఫలితాల పట్ల గల ఆసక్తిని వదిలివేయడం. మూడవది మానసిక పతనానికి కారణం. విషయ వాంఛల పట్ల ఆసక్తి పెంచుకోవడం మనిషిని ఎలా పతనం చేస్తుందో గీత అద్భుతంగా విశ్లేషిస్తుంది. విషయాలపై ధ్యానం చేయడం వల్ల ఆసక్తి, దానివల్ల కోరిక, కోరిక తీరకపోతే కోపం కలుగుతాయి. ఈ క్రోధమే అవివేకానికి, తద్వారా విచక్షణ కోల్పోవడానికి దారితీసి మనిషిని సర్వనాశనం చేస్తుంది. ఈ పతనం నుండి తప్పించుకోవడానికి వైరాగ్యం ఒక్కటే మార్గం అని బోధించబడింది.

జ్ఞాన వైరాగ్యాల ఫలితమే స్థితప్రజ్ఞత. రాగద్వేషాలకు అతీతంగా, సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ పరమాత్మపై చిత్తాన్ని లగ్నం చేసే వ్యక్తిని "స్థితప్రజ్ఞుడు" అని పిలుస్తారు. ఈ స్థితిని పొందిన వ్యక్తికి మానసిక ప్రశాంతత లభిస్తుంది. అన్ని ధర్మాలను (జ్ఞాన, కర్మ మార్గాలను) పరమాత్మకు అర్పించి ఆయనను శరణు వేడటమే వైరాగ్యం యొక్క అత్యున్నత శిఖరమని గీత ప్రబోధించింది. ఆత్మజ్ఞానం ద్వారా అజ్ఞానాన్ని, నిష్కామ కర్మ ద్వారా ఆసక్తిని (వైరాగ్యం) జయించడమే మోక్షానికి లేదా శ్రేయోమార్గానికి పునాది అని భగవద్గీత వివరిస్తుంది.

**స్థిత ప్రజ్ఞత – గీత సూచించిన మార్గాలు :**

భగవద్గీతలో స్థితప్రజ్ఞత సాధించడానికి శ్రీకృష్ణ పరమాత్మ వివిధ మార్గాలను మరియు లక్షణనాలను ప్రబోధించారు. ఫలితాన్ని ఆశించకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించడం స్థితప్రజ్ఞతకు ప్రధాన మార్గం. సుఖదుఃఖాలను, లాభనష్టాలను, జయాపజయాలను సమానంగా స్వీకరించే 'సమత్వ స్థితిని' అలవరచుకోవాలని గీత బోధిస్తుంది. ఇలాంటి సమత్వ బుద్ధి కలిగినవాడే నిజమైన యోగి. దేహం నశ్వరమని, ఆత్మ శాశ్వతమని గ్రహించడం ద్వారా మనిషి మానసిక వికారాల నుండి బయటపడతాడు. ఆత్మకు చావు పుట్టుకలు లేవని, అది దేనిచేతనూ సంహరించబడదని తెలుసుకోవడం ద్వారా అజ్ఞానాన్ని వీడి స్థితప్రజ్ఞతను పొందవచ్చు. ఇంద్రియ నిగ్రహం ద్వారా మనస్సును అదుపులో ఉంచుకోవాలి. విషయవాంఛల పట్ల ఆసక్తిని పెంచుకోవడం వల్ల కోరిక (కామం), అది తీరకపోతే కోపం (క్రోధం) కలుగుతాయని, ఇవి మనిషి విచక్షణను (బుద్ధిని) నాశనం చేస్తాయని గీత హెచ్చరిస్తుంది. రాగద్వేషాలకు అతీతంగా ఉన్నప్పుడే బుద్ధి స్థిరంగా ఉంటుంది. అన్ని ధర్మాలను వదిలి పరమాత్మను మాత్రమే శరణు వేడటం (శరణాగతి) ద్వారా మనస్సుకు పూర్ణ ప్రశాంతత, స్థిరత్వం లభిస్తాయి. పరమాత్మపై చిత్తాన్ని లగ్నం చేసి జీవించడమే స్థితప్రజ్ఞతకు అత్యున్నత మార్గం. బుద్ధిని ఆత్మజ్ఞానం వైపు మళ్లించడానికి నిరంతర అభ్యాసం, విషయాల పట్ల వైరాగ్యం అవసరమని గీత సూచిస్తుంది.

**ముగింపు :**

మహాభారతంలోని భీష్మపర్వం కేవలం యుద్ధ ఘట్టాలకే పరిమితం కాకుండా, ప్రపంచ ఆధ్యాత్మిక చరిత్రలో మణిమకుటమైన శ్రీమద్భగవద్గీతను తనలో నిముడ్చుకుని ఉంది. ఈ పర్వంలోని గీతోపదేశం గురించి క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు పలు విషయాలు భోధపడతాయి. గీతోపదేశ నేపథ్యం, దాని ప్రాముఖ్యత గురించి వివరించబదింది. కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం కావడానికి ముందు, అర్జునుడు తన బంధుమిత్రులను, గురువులను ఎదురుగా చూసి విషాదంలో మునిగిపోతాడు. తన బాధ్యతను విస్మరించి యుద్ధం చేయనని రథంపై కూలబడిపోతాడు. ఈ మానసిక సంఘర్షణ కేవలం అర్జునుడిదే కాదు, ప్రతి మనిషి తన జీవిత యుద్ధంలో ఎదుర్కొనే అజ్ఞానానికి ప్రతీక. ఈ సమయంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడిని నిమిత్తమాత్రునిగా చేసుకుని మానవాళికి శ్రేయోమార్గాన్ని గీత ద్వారా ప్రబోధించాడు. భగవద్గీతను సనాతన ధర్మ మూలంగా మరియు ఉపనిషత్తుల సారంగా వనరులు అభివర్ణించడం విశేషంగా చెప్పుకోవచ్చు. అలాగే సూక్ష్మ పరిశీలన చేసినపుడు, కర్మ, జ్ఞాన, భక్తిమార్గాల సమ్మేళనమే భగవద్గీత అని అర్థమవుతుంది. గీత ప్రధానంగా మూడు ప్రధాన అంశాలను బోధించింది. ఆత్మజ్ఞానం, దేహం నశ్వరమని, ఆత్మ శాశ్వతమని, దానికి చావు పుట్టుకలు లేవని బోధించడం ద్వారా అర్జునుడి భయాన్ని శ్రీకృష్ణుడు తొలగించాడు. నిష్కామ కర్మయోగం, "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" అనే సూత్రం ద్వారా, ఫలితాన్ని ఆశించకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించడమే మోక్షానికి మార్గమని గీత ప్రబోధించింది. సుఖదుఃఖాలను, జయాపజయాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవరచుకోవాలని సూచించింది. విశ్వరూప సందర్శనం, అర్జునుడి అజ్ఞానాన్ని పూర్తిగా తొలగించి, తన దైవత్వాన్ని చాటడానికి పరమాత్మ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ఈ అనంతమైన రూపాన్ని చూసి అర్జునుడు నివ్వెరపోయి, భగవంతుని శరణు వేడుతాడు. ఇక చివరగా, భగవద్గీతలోని

అత్యంత రహస్యమైన మరియు అంతిమ సందేశం 'శరణాగతి'. శరణు కోరితే అన్ని పాపాల నుండి విముక్తి కలిగిస్తానని శ్రీకృష్ణుడు అభయమిచ్చాడు. ఈ శరణాగతి తత్త్వమే మనిషిని ముక్తావస్థకు చేరుస్తుంది. గీతోపదేశం విన్న తర్వాత అర్జునుడు తన మోహం తొలగిపోయిందని, కర్తవ్య నిర్వహణకు సిద్ధమని ప్రకటించడంలో గీతా పర్వం అద్భుతంగా ఆవిష్కృతమైందని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**


1. అంతరార్ధ మహాభారతము (ముక్తి సాధనా మార్గము) - వేదుల సూర్యనారాయణ శర్మ.
2. భారతవరణము (రూపకం) - తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రచురణ
3. శ్రీచిత్ర, పురాణపండ, సంపూర్ణ మహాభారతం, మోహన్ పబ్లికేషన్స్, 2013.
4. శ్రీమదాంధ్ర మహాభారతము (సరళ వ్యాఖ్యాన సహితం) - తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రచురణ, 2013.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# శార్వరి రాసిన హేమమాలిని నవలలో - స్త్రీ వ్యక్తిత్వ వికాసం - సామాజిక విశ్లేషణ



డా॥. పలివెల చిరంజీవిరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్ (కా), ఆర్.జి.యు.కె.టి, (తెలుగు శాఖ), ఐఐఐటి శ్రీకాకుళం.
సెల్. 9666360983.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**సారాంశం :**

శార్వరి రచించిన "హేమమాలిని" నవల ఆధునిక తెలుగు స్త్రీ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన సామాజిక-మానసిక నవలగా భావించబడుతుంది. ఈ పరిశోధన వ్యాసం నవలలోని ప్రధాన పాత్రల వ్యక్తిత్వ నిర్మాణం, వారి అంతర్మథనాలు, భావోద్వేగ సంక్లిష్టతలు, జీవన విలువల మధ్య ఏర్పడే సంఘర్షణలను సమగ్రంగా విశ్లేషిస్తుంది. ముఖ్యంగా హేమమాలిని పాత్ర ద్వారా రచయిత స్త్రీ జీవితంలోని ఆత్మగౌరవం, ఆత్మనిర్భరత, ప్రేమ, కుటుంబ బాధ్యతలు, సామాజిక నిర్బంధాల మధ్య జరిగే అంతర్గత పోరాటాన్ని సున్నితంగా ప్రతిబింబించిన తీరు ఈ వ్యాసంలో పరిశీలించబడుతుంది. నవలలో చోటుచేసుకునే సంఘటనలు కేవలం వ్యక్తిగత జీవన అనుభవాలుగా కాకుండా, సమకాలీన సమాజంలో స్త్రీ ఎదుర్కొనే అనేక సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఒత్తిళ్లకు ప్రతీకలుగా ఎలా రూపుదిద్దుకున్నాయో విశ్లేషించబడుతుంది.

అదేవిధంగా, ఈ వ్యాసం "హేమమాలిని" నవలలో ప్రతిఫలించిన పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ, లింగ అసమానతలు, ఆర్థిక ఆధిపత్యం, భావోద్వేగ దోపిడీ వంటి అంశాలను స్త్రీవాద దృక్పథంతో పరిశీలిస్తుంది. నవలలోని స్త్రీ పాత్రలు ఎదుర్కొనే అవమానాలు, మౌన వేదనలు, స్వీయ అస్తిత్వ సాధన కోసం చేసే నిరంతర పోరాటం సమాజంలోని అనేక మహిళల జీవన వాస్తవాలను ప్రతిబింబిస్తుందని ఈ పరిశోధన వ్యాసం నిర్ధారిస్తుంది. "హేమమాలిని" కేవలం ఒక మహిళ జీవితం చుట్టూ తిరిగే కథ మాత్రమే కాకుండా, సమాజ నిర్మాణంలో స్త్రీ స్థానం, ఆమె భావజాలం, స్వేచ్ఛ, వ్యక్తిత్వ ఆవిష్కరణ వంటి అంశాలపై గాఢమైన చర్చను ప్రారంభించే సామాజికాంశ నవలగా నిలుస్తుందని ఈ వ్యాసం ప్రతిపాదిస్తుంది.

**కీలక పదాలు :**

పరిచయం, నవల నేపథ్యం - రచయిత దృష్టికోణం, హేమమాలిని - విస్తృత పాత్ర విశ్లేషణ,ఆత్మచైతన్యానికి చేరుకున్న హేమమాలిని, ఇతర పాత్రల విశ్లేషణ, స్త్రీ అస్తిత్వ భావన, సామాజిక విశ్లేషణ, ముగింపు.

**పరిచయం :**

తెలుగు నవలా సాహిత్యంలో స్త్రీ జీవితాన్ని ప్రతిబింబించే రచనలు విశిష్ట స్థానం సంపాదించుకున్నాయి. ముఖ్యంగా ఆధునిక కాలంలో రచయితలు స్త్రీని కేవలం కుటుంబ పరిమితుల్లోనే కాకుండా, సమాజపు నిర్మాణాలతో పోరాడే వ్యక్తిత్వంగా చిత్రీకరించడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శార్వరి రచించిన హేమమాలిని నవల స్త్రీ అనుభవాలను సామాజిక, మానసిక, ఆర్థిక కోణాలలో విశ్లేషించిన ప్రాముఖ్యమైన కృతి. ఈ నవలలో కథానాయిక హేమమాలిని జీవితం ద్వారా మధ్యతరగతి కుటుంబాల్లో స్త్రీ ఎదుర్కొనే అణచివేత, నిర్లక్ష్యం, భావోద్వేగ దోపిడీ, త్యాగం వంటి సమస్యలను రచయిత్రి సహజమైన శైలిలో ఆవిష్కరించారు. అంతేకాక, స్త్రీ తన ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు చేసే అంతర్మథనాలను, ప్రతిఘటనను కూడా నవలలో ప్రభావవంతంగా ప్రతిబింబించారు.

ఈ నవల ప్రత్యేకత ఏమిటంటే -ఇది స్త్రీని కేవలం బాధితురాలిగా చూపించకుండా, ఆమె బాధలకు కారణమైన పితృస్వామ్య సామాజిక వ్యవస్థను ప్రశ్నిస్తుంది. కుటుంబం, వివాహం, ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష వంటి అంశాలు స్త్రీ జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో రచయిత విమర్శనాత్మక దృష్టితో పరిశీలించారు. హేమమాలిని పాత్ర ద్వారా స్త్రీలోని ఆత్మవిశ్వాసం, స్వతంత్ర ఆలోచన, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలు స్పష్టంగా వ్యక్తమవుతాయి. అందువల్ల ఈ నవల కేవలం ఒక వ్యక్తి జీవితకథగా కాకుండా, సమాజంలో స్త్రీ స్థితిగతులపై ఒక సామాజిక పత్రంగా నిలుస్తుంది. ఈ వ్యాసం ప్రధానంగా స్త్రీ వాద దృక్పథం సామాజిక విశ్లేషణ అనే రెండు కోణాలలో నవలను అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తున్నాను.

**నవల నేపథ్యం :**

**రచయిత దృష్టికోణం** : శార్వరి రచించిన "హేమమాలిని" నవల సమకాలీన తెలుగు సమాజంలోని స్త్రీ జీవన వాస్తవాలను లోతుగా ప్రతిబింబించే సామాజికాంశంగా నిలుస్తుంది. రచయిత తన దృష్టికోణంలో స్త్రీని కేవలం కుటుంబ బాధ్యతలకు పరిమితమైన వ్యక్తిగా కాకుండా, స్వతంత్ర ఆలోచనలు, ఆశయాలు, భావోద్వేగాలు కలిగిన సామాజిక వ్యక్తిత్వంగా ఆవిష్కరించారు. నవల రచించబడిన కాలంలో మహిళల విద్య, ఉపాధి, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాలపై సమాజంలో ఉన్న పరిమిత దృక్పథాలు, పితృస్వామ్య నియంత్రణలు, కుటుంబ ఆధిపత్య భావజాలం మహిళల జీవితాలను ఎలా ప్రభావితం చేశాయో రచయిత వాస్తవికంగా చిత్రించారు. ముఖ్యంగా స్త్రీ స్వేచ్ఛను అనుమానంతో చూసే సామాజిక పరిస్థితులు, ఆర్థికఅవసరాలవల్ల ఏర్పడే అసమానతలు, మహిళల అభిప్రాయాలకు కుటుంబంలో లభించే నిర్లక్ష్యం వంటి అంశాలు నవలలో స్పష్టంగా ప్రతిఫలించాయి. ఈ విధంగా శార్వరి వ్యక్తిగత కథనాన్ని సామాజిక విశ్లేషణతో మేళవించి, ఒక మహిళ జీవితం వెనుక ఉన్న సామాజిక నిర్మాణాల అసలైన స్వరూపాన్ని పాఠకునికి ఆలోచింపజేసే విధంగా ఆవిష్కరించారు.

**కథానాయిక హేమమాలిని – విస్తృత పాత్ర విశ్లేషణ :**

శార్వరి రచించిన "హేమమాలిని" నవలలో కథానాయిక హేమమాలిని కేవలం ఒక వ్యక్తిగత పాత్ర మాత్రమే కాదు. ఆమె సమాజంలోని అనేక స్త్రీల ప్రతిరూపంగా నిలుస్తుంది. ఆమె జీవిత ప్రయాణం బాల్యం నుండి ఆత్మచైతన్య దశ వరకు సాగుతూ, స్త్రీ జీవితం ఎదుర్కొనే సామాజిక, కుటుంబ, మానసిక ఒత్తిడులను ప్రతిబింబిస్తుంది. రచయిత హేమమాలిని పాత్రను చాలా సహజంగా, జీవనానుభవాలకు దగ్గరగా మలిచారు.

**బాల్య దశలో హేమమాలిని :**

హేమమాలిని బాల్యం ప్రేమ, ఆప్యాయతలతో నిండినది కాదు.నిర్లక్ష్యం, నియంత్రణ, భావోద్వేగ ఒంటరితనంతో కూడుకున్నది. కుటుంబంలో ఆమెకు ప్రత్యేకమైన గుర్తింపు ఉండదు. అబ్బాయిల అభిప్రాయాలకు విలువనిచ్చే కుటుంబ వాతావరణంలో, ఆమె కోరికలు, భావాలు నిర్లక్ష్యానికి గురవుతాయి. ఈ పరిస్థితులు ఆమె మనసులో భయం, అస్థిరత, ఆత్మన్యూనత భావాలను పెంచుతాయి. చిన్న వయస్సులోనే ఆమె "స్త్రీగా ఎలా ఉండాలి?" అనే నియమాలను నేర్చుకోవాల్సి వస్తుంది. ఎక్కువ మాట్లాడకూడదు, ఎదురు తిరగకూడదు, తన కోరికలను బయట పెట్టకూడదు అనే సామాజిక బోధనలు ఆమె వ్యక్తిత్వాన్ని మౌనంగా మార్చేస్తాయి. అయితే ఈ మౌనం బలహీనత కాదు. లోపల దాచుకున్న ఆత్మగౌరవం, సహనానికి సంకేతం. ఈ దశ ద్వారా రచయిత పితృస్వామ్య కుటుంబ వ్యవస్థలో బాలికల పెంపకం ఎలా వారి వ్యక్తిత్వ నిర్మాణాన్ని ప్రభావితం చేస్తుందో చూపించారు.

**యువతిగా హేమమాలిని :**

యువత దశలో హేమమాలిని తన జీవితాన్ని తనే నిర్మించుకోవాలనే ఆకాంక్షతో కనిపిస్తుంది. చదువు ద్వారా ఎదగాలని, ఉద్యోగం ద్వారా ఆర్థిక స్వతంత్రం పొందాలని ఆశపడుతుంది.ఆమె ఆలోచనల్లో స్పష్టత, వ్యక్తిత్వంలో పరిపక్వత కనిపిస్తాయి. కానీ సమాజం మాత్రం ఆమెను ఒక వ్యక్తిగా కాకుండా "ఒక అమ్మాయి"గా మాత్రమే చూడడం ప్రారంభిస్తుంది.ఆమె తీసుకునే ప్రతి నిర్ణయానికి కుటుంబ నియంత్రణ అడ్డుగా నిలుస్తుంది. బయటకు వెళ్లడం, చదువు కొనసాగించడం, తన అభిప్రాయాన్ని వ్యక్తపరచడం వంటి సాధారణ విషయాలకే ప్రశ్నలు ఎదురవుతాయి.ఇక్కడ రచయిత స్త్రీ స్వేచ్ఛపై సమాజం విధించే కనిపించని సంకెళ్లను ఆవిష్కరించారు.హేమమాలిని ఈ దశలో తిరుగుబాటు స్వభావం ప్రదర్శించకపోయినా, తన అంతరంగంలో ప్రశ్నలు వేస్తూ ఉంటుంది. "నా జీవితంపై నిర్ణయం తీసుకునే హక్కు నాకు లేదా?"1 అనే ప్రశ్న ఆమె మనసులో పెరుగుతుంది.ఇది ఆమె ఆత్మచైతన్యానికి మొదటి అడుగు.ఈ దశలో హేమమాలిని పాత్ర ఆధునిక విద్యావంతురాలైన యువతి ఎదుర్కొనే సామాజిక విరోధాలను ప్రతిబింబిస్తుంది.

**వివాహానంతర హేమమాలిని :**

వివాహం తర్వాత హేమమాలిని జీవితం కొత్త ఆశలతో ప్రారంభమైనా, త్వరలోనే అది బాధ్యతల బంధనంగా మారుతుంది. భార్యగా, కోడలిగా, కుటుంబ సభ్యురాలిగా ఆమెపై ఎన్నో బాధ్యతలు మోపబడతాయి. కానీ ఆమె భావాలకు, అభిప్రాయాలకు విలువ ఇవ్వబడదు.భర్త ఆమెను జీవిత భాగస్వామిగా కాకుండా, కుటుంబ వ్యవస్థలో తన పాత్రను నిర్వహించే వ్యక్తిగా మాత్రమే చూడడం ప్రారంభిస్తాడు. అత్తింటి వాతావరణం ఆమె వ్యక్తిత్వాన్ని మరింత అణిచివేస్తుంది.ఇక్కడ రచయిత వివాహ వ్యవస్థలో దాగి ఉన్న లింగ అసమానతను స్పష్టంగా చూపించారు.హేమమాలిని అనుభవించే బాధ బాహ్య హింస మాత్రమే కాదు.భావోద్వేగ నిరాకరణ, మౌన అవమానం, ఒంటరితనం కూడా. ఆమె తన మనసులోని వేదనను బయటపెట్టలేక మౌనంగా భరిస్తుంది.ఈ మౌనం ద్వారా రచయిత స్త్రీల జీవితాల్లో కనిపించని మానసిక వేదనను ఆవిష్కరించారు.అయితే,ఈ దశలోనే హేమమాలిని తన జీవితాన్ని కొత్త కోణంలో అర్థం చేసుకోవడం ప్రారంభిస్తుంది. తాను కేవలం కుటుంబ బాధ్యతలకేపరిమితమైన వ్యక్తి కాదని తెలుసుకుంటుంది.

**ఆత్మచైతన్యానికి చేరుకున్న హేమమాలిని :**

నవల చివరి దశలో హేమమాలిని పూర్తిగా సమాజాన్ని మార్చే విప్లవకారిణిగా మారదు. కానీ తన అస్తిత్వాన్ని, తన విలువను గుర్తించే స్థాయికి చేరుకుంటుంది.ఇది ఆమె పాత్రలో అత్యంత ముఖ్యమైన మలుపు.ఆమె తన జీవితాన్ని ప్రశ్నించడం ప్రారంభిస్తుంది. తన బాధలకు కారణమైన సామాజిక నిర్మాణాలను అర్థం చేసుకుంటుంది. "స్త్రీగా

పుట్టడం తప్పా? లేక సమాజం నిర్మించిన నియమాలే తప్పా?''2అనే ఆలోచన ఆమెకు ఆత్మచైతన్యాన్ని కలిగిస్తుంది.హేమమాలిని చివరికి బాహ్య విజయాన్ని కాకుండా, అంతర్గత విముక్తిని పొందుతుంది. తన భావాలను అణచిపెట్టకుండా, తన అస్తిత్వాన్ని అంగీకరించే ధైర్యం ఆమెకు వస్తుంది.ఇది స్త్రీ విముక్తి కేవలం ఆర్థిక స్వతంత్రం లేదా సామాజిక తిరుగుబాటులోనే కాకుండా, ఆత్మగౌరవంలో, స్వీయ అవగాహనలో కూడా ఉందని సూచిస్తుంది.

**ఇతర పాత్రల విశ్లేషణ :**

**భర్తపాత్ర :** హేమమాలిని భర్త వ్యక్తిగతంగా చెడ్డవాడిగా కనిపించకపోయినా, పితృస్వామ్య ఆలోచనలకు ప్రతినిధిగా నిలుస్తాడు. భార్య భావాలను అర్థం చేసుకునే సున్నితత్వం అతనిలో ఉండదు.అతని ద్వారా రచయిత సమాజంలో సాధారణంగా కనిపించే ''ఆధిపత్యపు పురుషత్వం''3ను చూపించారు.

**అత్త పాత్ర :** అత్త పాత్ర సంప్రదాయ కుటుంబ విలువలకు ప్రతీక. ఆమె కూడా ఒక స్త్రీ అయినప్పటికీ, మరో స్త్రీ బాధను అర్థం చేసుకోలేకపోతుంది.ఈ పాత్ర ద్వారా రచయిత పితృస్వామ్యం కేవలం పురుషుల ద్వారా మాత్రమే కాకుండా, స్త్రీల ద్వారా కూడా కొనసాగుతుందని తెలియజేశారు.

**తల్లి పాత్ర :** హేమమాలినికి తల్లి ప్రేమ ఉన్నప్పటికీ, సమాజ భయాలతో బంధించబడిన వ్యక్తిగా కనిపిస్తుంది. ఆమె తన కూతురికి పూర్తి మద్దతు ఇవ్వలేకపోవడం ద్వారా, స్త్రీల అసహాయ స్థితి వ్యక్తమవుతుంది.

సమాజం ఒక అదృశ్య పాత్రగా నవల అంతటా పనిచేస్తుంది. అది తీర్పులు చెబుతుంది, నియమాలు విధిస్తుంది, కానీ బాధ్యత తీసుకోదు.

**సామాజిక విశ్లేషణ :**

**1. పితృస్వామ్య వ్యవస్థ విమర్శ :** ఈ నవల పితృస్వామ్యాన్ని ప్రత్యక్షంగా కాకుండా, జీవిత అనుభవాల ద్వారా విమర్శిస్తుంది. స్త్రీని త్యాగానికి పుట్టినదిగా భావించే ఆలోచనను రచయిత ప్రశ్నిస్తారు.

**2. కుటుంబ వ్యవస్థలో స్త్రీ స్థానం :** కుటుంబం రక్షణగా కనిపించినా, అదే స్త్రీకి సంకెళ్లు వేస్తుంది.హేమమాలిని జీవితమే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ.

**3. ఆర్థిక స్వతంత్రం :** స్త్రీ ఆర్థికంగా స్వతంత్రంగా లేకపోతే ఆమె నిర్ణయాలు కూడా స్వతంత్రంగా ఉండవని నవల స్పష్టం చేస్తుంది.

**4. మౌన హింస :** నవలలో శారీరక హింస కంటే మానసిక అణచివేత ఎక్కువగా కనిపిస్తుంది.ఇది ఆధునిక సమాజంలో స్త్రీ ఎదుర్కొనే ప్రధాన సమస్యగా రచయిత సూచిస్తారు.

**స్త్రీ అస్తిత్వ భావన :**

''హేమమాలిని'' నవలలో స్త్రీ అస్తిత్వం అంటే తిరుగుబాటు మాత్రమే కాదు.తనను తాను తెలుసుకోవడం, తన విలువను గుర్తించడం కూడా అస్తిత్వ పోరాటమే అని రచయిత చూపిస్తారు.స్త్రీ విముక్తి కేవలం ఆర్థిక స్వతంత్రం లేదా సామాజిక తిరుగుబాటులోనే కాకుండా, ఆత్మగౌరవం, స్వీయ అవగాహనలో కూడా ఉందని ఈ నవల స్పష్టం చేస్తుంది. తనను తాను తెలుసుకోవడం, తన విలువను గుర్తించడం కూడా అస్తిత్వ పోరాటమే అని రచయిత చూపిస్తారు.

**ముగింపు :**

హేమమాలిని పాత్ర ఒక వ్యక్తి కథ మాత్రమే కాదు.అది సమాజంలోని అనేక స్త్రీల అంతర్మథనానికి ప్రతిబింబం. బాల్యంలో నిర్లక్ష్యం, యువతలో నియంత్రణ, వివాహానంతర అణచివేత, చివరికి ఆత్మచైతన్యం-ఈ ప్రయాణం

ద్వారా రచయిత స్త్రీ జీవితంలోని వాస్తవాలను హృదయానికి హత్తుకునేలా చిత్రించారు.హేమమాలిని చివరికి సమాజాన్ని జయించకపోయినా, తనను తాను తెలుసుకుంటుంది. అదే ఆమె అసలైన విజయం.

మొత్తానికి, హేమమాలిని నవల స్త్రీ జీవితంలోని అంతర్మథనాలను, సామాజిక బంధనాలను, భావోద్వేగ సంఘర్షణలను లోతుగా ప్రతిబింబించిన ప్రాముఖ్యమైన సామాజిక - స్త్రీవాద రచనగా నిలుస్తుంది. శార్వరి స్త్రీని కేవలం కుటుంబ పరిమితుల్లో బంధితురాలిగా కాకుండా, తన అస్తిత్వం కోసం పోరాడే వ్యక్తిగా ఆవిష్కరించారు. ఈ నవల ద్వారా పితృస్వామ్య వ్యవస్థ, లింగ అసమానతలు, భావోద్వేగ నిర్లక్ష్యం వంటి అంశాలు స్పష్టంగా వెలుగులోకి వస్తాయి. "హేమమాలిని" పాఠకుడిలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, స్త్రీ స్వేచ్ఛ, గౌరవం, వ్యక్తిత్వం వంటి విలువలపై ఆలోచనకు దారితీస్తుంది. అందువల్ల ఈ నవల తెలుగు సాహిత్యంలో స్త్రీ వాద దృక్పథాన్ని బలపరిచిన విలువైన కృతిగా గుర్తింపుపొందింది.

**పాద సూచికలు:**

1. శార్వరి - హేమమాలిని, హైదరాబాద్ : తెలుగు ప్రచురణలు, పుట. 45.
2. కె. లలిత, స్త్రీవాద సాహిత్య విమర్శ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, పుట. 62.
3. వోల్గా, "తెలుగు నవలల్లో స్త్రీ చైతన్యం", సాహిత్య వ్యాసాలు, పుట. 28.
4. ఎస్.రామకృష్ణ, సామాజిక నవలల విశ్లేషణ, నవచేతన పబ్లికేషన్స్, పుట. 91.
5. జయప్రభ, ఆధునిక స్త్రీ వాద దృక్పథాలు, హైదరాబాద్, పుట. 37.

**ఆధార గ్రంథాలు :**


1. హేమమాలిని - శార్వరి, తెలుగు ప్రచురణలు, హైదరాబాద్, మొదటి ముద్రణ: 2014.
2. స్త్రీవాద సాహిత్య విమర్శ - కె. లలిత,విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, ముద్రణ: 2010.
3. ఆధునిక స్త్రీ వాద దృక్పథాలు - జయప్రభ,నవతెలంగాణ పబ్లిషర్స్, హైదరాబాద్, ముద్రణ: 2016.
4. సామాజిక నవలల విశ్లేషణ - ఎస్. రామకృష్ణ, నవచేతన పబ్లికేషన్స్, హైదరాబాద్, ముద్రణ: 2012.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN
2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# యాదవ / గొల్లల వృత్తి కథల్లో సామాజిక జీవన చిత్రణ



డా॥ ఇలాసాగర్ ప్రభాకర్
మచ్చ బొల్లారం అల్వాల్, హైదరాబాద్.
ఫోన్ : 9000609815, E-mail : prabhakarelasagar@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

మానవ జీవితానికి ప్రాథమిక అవసరాలు కూడు, గూడు, గుడ్డ. వీటికి అనుబంధంగా ఎన్నో అవసరాలు ఉంటాయి. ఆదిమకాలంలో మానవులు అవసరానికి తగిన వాటిని మాత్రమే ఉత్పత్తి చేసుకొని జీవనం సాగించారు. ఒక్కొక్కరు ఒక్కొక్క వస్తువును ఉత్పత్తి చేసి, ఒకరికి మరొకరు వస్తు వినిమయం చెయ్యటం ద్వారా సంఘ జీవనం కొనసాగింది. ఈ వస్తూత్పత్తి ఒక వారసత్వంగా మారి కాలపరిణామ క్రమంలో వృత్తులుగా ఏర్పడ్డాయి. ధనం అనేది మారక ప్రమాణం అయిన తర్వాత వృత్తి ధనాన్ని సంపాదించే సాధనమైంది. ఇలా వృత్తి అనేది సామాజిక జీవితంలో ఉత్పత్తి పంపిణీ విధానంలో అతి ముఖ్యమైన అంశంగా మారింది. ఈ వృత్తులే తరువాతి కాలంలో కులాలుగా మార్పు చెందాయి. వీటిలో యాదవ కులానికి చెందిన కథలను వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**కీలక పదాలు :**

కథ, కథానిక, మధ్యతరగతి జీవితము, అస్తిత్వము, చైతన్యం, సంఘర్షణ, కులవృత్తులు, బహుజనులు. గ్రామీణ నేపథ్యము.

**ప్రవేశిక :**

ఈనాడు మనం సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యమని, ఆధునిక సాహిత్యమని రెండు రకాలుగా చెప్పుకుంటున్నాం. క్రీ.శ. 11వ శతాబ్దం నుండి తెలుగు సాహిత్యం ఉన్నట్లు తెలుస్తుంది. క్రీ.శ. 11శతాబ్దం నుండి 19వశతాబ్దం పూర్వార్ధం వరకు వెలువడిన సాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యం అంటున్నాము. ప్రాచీన సాహిత్యంలో ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు, ప్రబంధాలు, రూపకాలు, శతకాలు ప్రధాన సాహిత్య ప్రక్రియలు. 19వ శతాబ్దం ఉత్తరార్ధం నుండి నేటి వరకు ఆధునిక సాహిత్యం అంటున్నాం. ఆధునిక సాహిత్యంలో నవల, నాటిక, కథ, కవిత్వం, గేయం, విమర్శ, వ్యాసం, స్వీయ, జీవిత చరిత్రలు ప్రధాన సాహిత్య ప్రక్రియలు.

నేటి ఆధునిక కథా సాహిత్యంలో యాదవ జీవిత చిత్రణతో పాటు వివిధ కులాల వృత్తుల చిత్రీకరణ జరుగుతుంది. అంతేకాకుండా విలువల విధ్వంసం, అమానవీయత, మానవ సంబంధాలు, ఉమ్మడి కుటుంబాల విచ్ఛత్తి, గ్రామీణ జీవితాలలో వస్తున్న మార్పులు, నగరజీవన సంక్షోభం, పర్యావరణం, ప్రపంచీకరణ మొదలైన సామాజిక విషయాలను కథ నేడు మునుపెన్నడు లేని విధంగా గాఢంగా స్పృశిస్తోంది. నూతన పరిణామాలను ఆహ్వానిస్తుంది. వివిధ కులవృత్తి సంఘటనలకు, ఉద్యమాలకు, పోరాటాలకు నేటి కథకులు స్పందిస్తున్నాడు. 'యాదవ/గొల్లల కథల్లో సామాజిక జీవన చిత్రణ'లో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ఇలా ఎన్నో అంశాలను తెలుసుకోవడమే ఈ వ్యాస లక్ష్యం. అన్ని కులవృత్తుల వాళ్ళు ఇటువంటి కుల అస్థిత్వ చైతన్యంతో కథలను ఉధృతంగా రాయడం నేటి చారిత్రక అవసరం.

**యాదవ వృత్తి కథల్లో సామాజిక జీవనచిత్రణ – విశ్లేషణ :**

గొల్ల కురుమలు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోవడానికి చాలా కీలకమైన పాత్ర వహించిన కులం. "వీరు ప్రధానంగా గొర్రెలు, మేకలుపెంచుకుంటారు. పాలు, పెరుగు, నెయ్యి, సల్ల సంపన్నంగా ఉంటాయి. వ్యవసాయానికి సనాతన ఎరువు మంద ఏరుగుడు.గొర్లు, మేకల గుంపును 'మంద' అంటారు. పొలాల్లో మంద పన్నందుకు రైతులు ప్రతిఫలం ఇస్తారు. లేదా మందని వాళ్లకంచెల్లో మేపుకొనిస్తారు. తుమ్మ ఆకు, కాయలు కొట్టుకోనిస్తారు. గోల్లలు గొర్రెల ఉన్నితో గొంగళ్లు నేస్తారు. కొండలు, గుట్టలు,అడవులు తిప్పుకుంటూ మందను తిప్పుతారు." (నందిని సిధారెడ్డి, కుల వృత్తులు తెలంగాణ సాహిత్యం, పుట.12) నాలుగు గొర్రెలు,మేకలతో జీవితాలను వెలదీస్తున్న యాదవుల జీవితాలను ప్రధాన వస్తువుగా చేసుకొని వెలువడిన కథలు తెలంగాణ తెలంగాణ కథా సాహిత్యంలో కనిపిస్తున్నాయి.

కాలువ మల్లయ్య రాసిన 'అడవిగాచిన వెన్నెల' గొర్రెల్ని, మేకల్ని కాసే గొర్ల కాపరులు ఊరికి దూరంగా ఉంటూ రాత్రిపూట వాటన్నింటిని ఒకచోట చేర్చి మందగా కాస్తుంటారు. కూర జంతువులను దాడి నుండి,రాత్రి దొంగల నుండి కానీ మందకు ఎలాంటి ప్రమాదం లేకుండా కంటిమీద కునుకు లేకుండా సంసారానికి, సౌఖ్యానికి దూరంగా ఒంటరిగా వారి జీవితం ఎలా సాగుతుందో ఈ కథలో విశ్లేషించాడు రచయిత. కాలువ మల్లయ్య రాసిన మరో కథ 'సోతంత్ర దినం' ఈ కథలో దొర పొలంలో గొర్ల మంద పెట్టమంటే అవసరం ఉండి డబ్బులు కొన్ని ముందే అడిగి ఇవ్వమన్నందుకు కోపంతో దొర ఇంట్లో నగలను ఎత్తుకుపోయాడని అబద్ధపు కేసు పెట్టి ఇరికించి, హింసకు గురి చేయడం లాంటి సంఘటనలు కనబడుతాయి. 'భూమికోసం', 'ఓ గొల్లకథ', 'వానరావాలే' ఇలాంటి అనేక కథల్లో తాను పుట్టి పెరిగిన గొల్లల జీవితాన్ని కాలువ మల్లయ్య సజీవంగా చిత్రించారు.

భూపాల్ రాసిన 'సేవకుడు' కథ గొర్ల కాపరుల జీవితంలో కుక్క ప్రాధాన్యతను తెలుపుతూ, అది చూపే విశ్వాసాన్ని, తన యజమానికి ఆపద వచ్చినప్పుడు అది ఏవిధంగా ప్రాణాలతో రక్షించుకుందో వివరిస్తూ, గొర్రెలను తోడేళ్ళ నుండి రక్షించిన విధానాన్ని ఈ కథలో అద్భుతంగా ఆవిష్కరింపబడింది. ఆత్మ కథనాత్మక పద్ధతికి చెందిన ఈ కథను గొల్లవృత్తికి చెందిన బుచ్చయ్య తన కథను తాను చెప్పుకుంటాడు. బోయ జంగయ్య రాసిన 'తోడేళ్ళు' తెలంగాణలో నైజాం కాలంలో జనగాం ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకున్న విసునూరి రామచంద్ర రెడ్డి కొడుకు బాబు దొర దౌర్జన్యాలను, దోపిడిని, క్రూరత్వాలను గొల్ల మల్లయ్య పాత్ర ద్వారా మన కండ్ల ముందు ప్రత్యక్ష కథనంలా ఉంచుతుంది.

బోయ జంగయ్య రాసిన మరో కథ 'దొంగలు' ఈ కథలో బీరప్ప గొర్రెల్ని కొనుక్కోవడానికి అప్పు కావాలని ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఖర్చుల పాలైన తీరును, ప్రభుత్వ అధికారుల అవనీతిని ఒక సామాన్యుడు ఎలా ఎదిరించి తన లక్ష్యాన్ని సాధించుకున్నాడో ఈ కథ వివరిస్తుంది. భూపాల్ రాసిన 'అంబల్ల బండ' కథ తెలంగాణలో

కొనసాగిన దొరల పెత్తనం, దోపిడి అంతమొందించడానికి, అడ్డుకట్ట వేయడానికి ఒక గొల్లవాడు తమ కులపొళ్ళందరిని ఏకం చేసి ప్రజలకు తీర్పులు చెప్పేదొరను, దొరకు సహాయపడే ప్రభుత్వ అధికారులను, ఊరి అంబల్ల బండ దగ్గరికి తీసుకువచ్చి గొల్ల కుల పెద్ద తీర్పులు చెప్పి ఎలాంటి శిక్షలు వేశాడో ఈ కథ వివరిస్తుంది.

పెద్దింటి అశోక్ కుమార్ రాసిన 'ఇగురం' కథలో గొల్లవారి జీవితంలో పెనవేసుకున్న గొర్రెలు, మేకలను ఎట్టి పేరుతో దొరలు పటెండ్లు, సర్పంచ్, పోలీసులు తీసుకుపోవడం దాన్ని ధిక్కరించిన వారికి జరిగే కష్టానష్టాలను చిత్రించింది. అల్లం రాజయ్య కిరణ్ పేరుతో ప్రచురించిన 'శత్రువు నేర్పిన పాఠం' తరతరాలుగా బడుగు బలహీన వర్గాలను హింసించే దొరల నుంచి తమను తాను కాపాడుకోవడానికి గొల్లలు తమ గొర్రెలను మేకలను అడవి మృగాలు ఎత్తుకెళ్తే వాటిని ఎదుర్కొనేందుకు మందు గుండు పెట్టి వాటిని చంపే అలవాటు గొల్లవారిది. అదే సూత్రం ఊరి దొరను ఎదుర్కొవడానికి, నిర్మూలించడానికి ఉపయోగిస్తారు. సంఘ విద్రోహులుగా, ఉగ్రవాదులుగా గొల్ల గంగులు, గొల్ల పర్వతాలను చూపించి తప్పుడు కేసుల్లో ఇరికించి కోర్టుల చుట్టూ, పోలీసుల చుట్టూ తిప్పడాన్ని దొరల ఎత్తులను తిప్పికొట్టి ప్రత్యామ్నాయ ఉపాయంతో పోరాడిన వైనాన్ని ఈ కథ చిత్రించింది.

బి.ఎస్.రాములు రాసిన 'బతుకు నేర్పిన పాఠం' కథలో గొల్ల కులానికి చెందిన ఎర్రగొల్ల మల్లయ్య తన గొల్లలు మాత్రమే కాకుండా పూర్వాల్ని కూడా ఊరు వాళ్ళవి దురవి కాస్త బతుకుతూ ఉంటాడు అడవిలో గొర్ల మేసినందుకు దండగ కట్టాలంటారు ఫారెస్ట్ అధికారులు మాత్రమే దండగడతానని దురగొట్లకు దొరికిన దండగ కట్టాలి అనడంతో అక్రముఖ్య కేసులు పెట్టి జైలు పాలు చేసిన ఉదంతాన్ని చిత్రించింది కథ. ఈ కథ 'ఇంటర్వ్యూ' పేరుతో నూతన మాస పత్రికలో 1980-81 మధ్య ప్రచురణ పొందింది.

పై కథలే కాకుండా ఇంకా ఆదిరాజు వీరభద్రరావు 'ఆదిలక్ష్మి' ,కె.వి నరేందర్ రాసిన 'పాలమ్మ', జూకంటి జగన్నాథం 'స్తన్యం', నల్ల భూమయ్య 'గొల్లమల్లక్క', ప్రభంజన్ యాదవ్ కుమార్ 'శనార్తి' ఉప్పల నరసింహం 'తిరగబడ్డ భూమి' బర్ల మహేందర్ 'గుడ్డి గొర్రె', అట్టెం దత్తయ్య 'బతుకు బండి', 'కాపరి' సందినేని రవీందర్ 'పద్మవ్యూహం'వంటి కథలు గొర్ల కుర్మల జీవితంలో జరిగిన సంఘటనలను, వారి జీవితంలోని ప్రధాన సమస్యలను అక్షికరించాయి.

తెలంగాణ కథా సాహిత్యం యాదవ/ గొల్లల కథలను వారి సామాజిక జీవన చిత్రించింది. తొలికథగా ఆదిరాజు వీరభద్రరావు 1928లో రాసిన 'ఆదిలక్ష్మి'గా చెప్పవచ్చు. ఇంకా కిరణ్- శత్రువు నేర్పినపాఠం, బోయజంగయ్య- దొంగలు, తోడేళ్లు, భూపాల్- అంబల్ల బండ, కె.రామమోహన్‌రాజు- గొల్లకథ, కాలువమల్లయ్య - అడవికాచిన వెన్నల, సొతంత్రదినం, నందిని సిద్ధారెడ్డి-పుల్లర, నల్లభూమయ్య- గొల్లమల్లక్క, పెద్దింటి అశోక్‌కుమార్- ఇగురం మొదలైన కథలు తెలంగాణలో యాదవవృత్తి జీవితాన్ని చిత్రించాయి.

**గొల్లకథ :**

గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తుల వారికి కష్టాలు వచ్చినప్పుడు అదే అదునుగా భావించి వారిని దోచుకోవడానికి ప్రయత్నం చేసే అగ్రవర్ణాల క్రూర మనస్థత్వాల్ని చిత్రించినకథే కె.రాంమోహన్‌రాజు 'గొల్లకథ' ఈ కథ ఆత్మకథనాత్మక పద్ధతికి చెందినది. గొల్లవృత్తికి చెందిన బుచ్చయ్య తన కథను తానే చెప్పుకుంటాడు.

భార్య కడుపునొప్పితో అనారోగ్యానికి గురికావడంతో బుచ్చయ్య దేవతలమీద నమ్మకంతో తనకున్న పొట్టేలును బలిస్తాడు. అయినా ఆరోగ్యం బాగుపడకా శాస్త్రుగార్లతో మందులు తెప్పించిన ఫలితం ఉండదు. భార్య రోగం పెరిగిపోతూ ఉంటుంది తప్ప తక్కువకాదు. చివరికి బుచ్చయ్య దావఖానాకు తీసుకుపోతారని శ్రాస్తులు గారిని అడుగుతాడు. దానికి నీయిష్టం లెక్కలు ఎక్కువైనాయిరా అని ఎగతాళి చేసి పోతాడు. భార్య బాధను భరించలేక

ఆసుపత్రికి తీసుకపోవడానికి పైసల్లేక, అప్పుకోసం కొమటి సత్తయ్య ఇంటికి వెళ్ళి అడిగితే నీగొర్లు తాకట్టు పెట్టురా అంటాడు. తాకట్టు పెడ్తే పైసలు పైసలు ఇయ్యకపోతే వడ్డీ ఎక్కువవేసి గొర్లన్నీ అతని సొంతం చేసుకుంటాడని. దీంతో తనకున్న జీవధారం కూడా పోతుందని ముందుగానే గ్రహించిన బుచ్చయ్య తాకట్టుకు ఒప్పుకోడు. కావలంటే రెండు గొర్లు అప్పుకింద తాకట్టు పెడ్తానంటాడు బుచ్చయ్య కానీ కొమటి సత్తయ్య ఒప్పుకోడు. భార్య కడుపునొప్పితో బాధపడుతుంటే చూడలేక ఏదిఏమైనాగాని ఆసుపత్రికి తీసుకుపోవాలనుకుంటాడు. ఊరికి బస్సు సౌకర్యం లేదు. కొంతదూరం బండిమీద తీసుకపోవాలి. కానీ ఊర్లో అందరికి బండ్లులేవు. ఉన్నవే నాలుగు అందులో కొమటి సత్తయ్య, రెడ్డి, కుమ్మరిఇ గోవిందులకు మాత్రమే ఉన్నాయి. బుచ్చయ్య తన ఆపద పరిస్థితిని చెప్పి కుమ్మరి గోవిందుని బండి అడిగితే సరే నేను తీస్కోని వస్తపో అని అనడంతో బుచ్చయ్య సంతోషంతో ఇంటికి వెళ్ళి భార్యకు బండివస్తుందని, నిన్ను ఆసుపత్రికిఇ తీసుకెళ్తానని నీకేం కాదని ధైర్యం చెప్తాడు.

కానీ ఎంతసేపటికి గోవిందు రాకపోవడంతో బుచ్చయ్య మళ్ళీపోతాడు. వడ్లు మార్కెట్‌కు తీసుకపోవడానికి బండికట్టమన్నాడని లేకపోతే ఉన్నబాకీ కట్టమంటడన్నా భయంతో బండికడ్తాడు కుమ్మరి గోవిందు. ఈదంత విన్న బుచ్చయ్య విపరీతమైన కోపంతో గోవిందుతో మనిషికంటే వడ్లు మార్కెట్‌కు తీసుకపోవడం ఎక్కువనారా అని తిట్టిపోతాడు.

అరేయి ఎవ్వడు వానిసుకమే సూస్కోనీరా, కనివారీ మీరంతా నావోల్లే ! గదే నాకు బలంరా! అరేయిఇ నన్ను ఏందోజెయ్యాల్నని పెద్దింటోడు నాకు బండియ్యకుండ జేసిండు. గదేంజేత్తదిరానన్ను ?నాకొక నా బుజాలల్ల సత్తవబోతే బండిలేకుంటేందిరా ఆమడదూరం దాన్ని భూజాలమీద మోస్కపోత. రెండు గొర్లమ్మి వైద్యం జేయిత్త అరేయి నా కష్టకాలం మీరన్న కంటతడి బెట్టింద్రు సాలా బిడ్డా గయింతసాలు. గదేరా నాబలం, నా సత్తవ అని పెయిమీద దెల్వకుంట పోయి రెండుగొర్లు విప్పి తాడుగట్టి చేతులబట్టుకొని భార్యను భూజాన వేసుకొని ఆసుపత్రి వైపు నడిచాడు బుచ్చయ్య. ఒకనాటి తెలంగాణ గ్రామీణ సమాజంలో వేళ్ళూనుకపోయినా పటేల్, పట్వారీ తనాలకు సజీవసాక్ష్యం ఈగొల్లకథ. పేదవాళ్ళకు పేదవాళ్ళే సహాయం చేయకుండ ధనవంతులు ఎలాంటి కుట్రలు పన్నుతారో కండ్లకు కట్టినట్టు చూపించాడు రచయిత. బుచ్చయ్య లాంటి వారు ఎందరో ఇలాంటి పట్వారీలు, కొమటోళ్ళు, రెడ్లు వారి చేతుల్లో బలైన విధానం తెలంగాణ కథల్లో వివిధ సందర్భాలలో మనకు దర్శనమిస్తుంది.

**తోడేళ్ళు :**

తెలంగాణలో నైజాము కాలంలో జనగాం ప్రాంతాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్న విసునూరి రామచంద్రారెడ్డి కొడుకు బాబుదొర దౌర్జన్యాలను, దోపిడిని, క్రూరత్వాలను గొల్లమల్లయ్య పాత్ర ద్వారా మన కండ్లముందుంచిన కథ బోయజంగయ్య రాసిన తోడేళ్ళు.

పొద్దు బారడుంది. ఊరికి కోసెడు దూరంలో ఉన్న బంజరు బీడులో గొర్రెల మందలను మేపుతూ ఉంటాడు గొల్ల మల్లయ్య, ఎన్నింటిని అమ్మితే కూతురు పెండ్లికైన అప్పు తీరుతుందో అని అంచనాలు వేసుకుంటు వుంటాడు. ఉన్నట్టుండి గొర్లన్నీ ఒక్కసారి బెదిరి దిక్కులు చూడసాగాయి. అది గమనించిన మల్లయ్య చంకలోని కర్రను చేతిలోకి తీసుకొని, భుజం మీద గొంగలిని సరిచేసుకుంటూ మంద దగ్గరికి నడిచి నుదుట ఎడమ అరచేతిని పడిగెలా ఉంచి చూపుల్లో ఏకాగ్రతను పెంచి చుట్టూ చూస్తాడు. తోడేళ్ళుగాని, నక్కలుగాని కనిపించకపోయే సరికి ఊపిరిపిల్చుకుంటాడు. గొర్రెలు ఎందుకు బెదిరాయో అనుకుంటున్నప్పుడే ఇంకా భయంగా పరుగున పరుగున వెళ్ళి పక్కనే ఉన్న వర్రలోకిఇ చేరుతాయి. గొర్రెల ఆందోళన గ్రహించిన మల్లయ్య మరొసారి తీక్షణంగా చుట్టూ చూస్తు వర్రె వైపుకు నడుస్తూ ఊరి బాటవైపు చూపు నిలుపడంతో పరిగెత్తుకొస్తున్న గుర్రపు డెక్కల చప్పుడు విన్న మల్లయ్య అమ్మో ! నా మంద ఇక మాయమైపోతది అనుకుంటూ గొర్రెల వైను నడుస్తాడు. కుక్కబాటలో నిల్చుని

దగ్గరికి వస్తున్న గుర్రాన్ని దానిమీదున్న దొరబాబును, వెనకాల పరుగెత్తుకొస్తున్న జనాల్ని చూస్తూ సన్నగా విషాదంగా మూలిగింది. అది గమనించిన మల్లయ్య భుజంమీద నల్లని గొంగలిని నిండా కప్పుకుని గొర్రెలమధ్య తాను ఓ గొర్రెలా వంగిఇ కూర్చుంటాడు. పెద్దగా మొరుగుతూ శక్తినంతా కూడదీసుకొని గుర్రంమీదికి పరుగెత్తుకొస్తున్న కుక్కను చూసి దొరబాబు చేతిలోని తుపాకితో చంపివేస్తాడు.

తుపాకి శబ్దానికి గొర్రెలన్నీ అటు ఇటూ కదిలాయి భయంతో మళ్ళీ ఒక దగ్గరికి చేరుతాయి. గొర్రెను సమీపించి గొర్రెలవైపు నడుస్తూ కావలిసినన్నిటిని పట్టుకొండిరా అంటూ దొర అరుస్తాడు. దొరతోపాటు వచ్చినవారు బాగా బలిసిన పొట్టేళ్ల వెనుక కాళ్ళను పట్టుకొని ఈడ్చుకెల్తారు. మందలో దాక్కొని వున్న మల్లయ్యను దొర కనిపెట్టి గుర్రపు కాళ్ళతో తన్నిస్తాడు. వంగివున్న మల్లయ్యను గుర్రం తన్నడంతో వెన్నుముక విరిగి డొక్కలోకి వంగిపోయి పడిపోతాడు. వణుకుతున్న చేతులతో బొర్లపడి వున్న తన భర్త ముఖాన్ని తనవైపు తిప్పుకుంది బీరమ్మ. నోరు మూగపోయింది. పక్కనే నిల్చున్న పెద్దమనిషి ఒకరు ముక్కు దగ్గర వేలువుంచి "ఎప్పుడో శ్వాస ఆగిపోయింది అంటాడు. ఒంటిమీదన్నీ గుర్రపుడెక్కల గుర్తులు. కండ్లల్లో నుండి ముక్కులో నుండి రక్తపు చారలు. అందరూ దుఃఖపు చూపులతో తలలొంచుకున్నారు. ఆ తలలు పైకెత్తేదెప్పుడో ? అంటూ కథ ముగుస్తుంది.

తెలంగాణలో 1946-50కాలంలో పల్లెల్లో చిన్నకులాల వారు ఏవిధంగా శ్రమదోపిడికి, అధికారుల దోపిడికీ గురౌతున్నారో చెప్తూ వారి నిస్సహాయతను తెల్పుతుందీ కథ. వారిలో ధైర్యాన్ని నిలపడానికి కథలో రచయిత ఆ తలలు పైకెత్తేదెపుడో? అని ప్రశ్నిస్తాడు. ఈ ప్రశ్న దాదాపు నేడు కనుమరుగయ్యిందని చెప్పవచ్చు. కానీ ఇందులో దొరల దోపిడిని మాత్రమే వివరించాడు. పేదల ఐక్యతతో పోరాటం, తిరుగుబాటు చెయ్యడం లాంటిది గానీ, యాదవులు సామాజికంగా ఏర్పర్చుకున్న కట్టుబాట్లను గానీ పెద్దగా చెప్పలేదు. ఆనాటి సమాజంలో దొరల హింసకు ఆకృత్యాలను, దోపిడినీ చిత్రించడంలో మాత్రం రచయిత సఫలీకృతమయ్యాడనే చెప్పవచ్చు.

**లంబల్లబండ :**

తెలంగాణలో కొనసాగిన దొరలపెత్తనం, దోపిడీని అంతమొందించడానికీ, అడ్డుకట్టవేయడానికి ఒక గొల్లవాడు తమ కులపొల్లందరిని ఏకంచేసి ప్రజలకు తీర్పులు చెప్పు దొరను, దొరకు సాయపడే ప్రభుత్వ అధికారులను ఊరి లంబల్లబండ దగ్గరికి తీసుకువచ్చి గొల్లకులపెద్దచేత ఎలాంటి శిక్ష విధించారు తెల్పినకథే భూపాల్ 'లంబల్ల బండ' (అంబల్ల బండ అంటే పొద్దెక్కిన కాసేపటికి అంబలి తాగే, తినే ప్రదేశం)

తాతలు, ముత్తాతలు కాలం నుండి అంబల్లబండే గొల్లలకు రచ్చబండ అయింది. దాని ప్రక్కనున్న చెట్టు సేదతీరిస్తే, దిగువనున్న బావి దప్పిక తీర్చేది. గొర్లను, బర్లను కాసే పిల్లలకు ఈ బండ జారుడుబండ కాగా, దగాపడిన వాళ్ళకు, పంచాయితీ తీర్పులకు ఈ బండ న్యాయమైన తీర్పులకు తిరుగులేని కొండగా నిలుస్తుంది. కోర్టు పనిమీద పట్నం వెళ్లిన ఆ ఊరి దొర శ్రీనివాసరావు కారుకొని ఎక్కి తిరిగేగేయంత స్థోమతతున్న సనాతన ఆచారాలు, పాత పద్ధతులు, వదలకుండా ఇంకా ప్రయాణానికి కచ్చురం బండినే వాడుతుంటాడు. కచ్చురం అంబల్ల బండ దగ్గరికి రాగానే బురదలో ఇరుక్కుంటుంది. బండిని నడుపుతున్న సాయిలు అర్ధగంటసేపు ప్రయత్నించినా కచ్చురం లేవకపోవడంతో దూరంగా గొర్లను కాస్తున్న శ్రీశైలం కనిపించేసరికి సాయిలు పిలుస్తాడు. ఇరుసు వరకు బురదలో కూరుకుపోయిన పయ్యను చూసిన శ్రీశైలం దొర కిందకి దిగుతనే బండిని పైకెత్తడానికి వీలుంటుందని చెప్పడంతో దొర బండి దిగగానే ఒక్క ఊపున చక్రం ఎత్తి బండిని ముందుకు నెట్టిస్తాడు. దీన్ని అవమానంగా భావించిన దొర శ్రీనివాసరావు శ్రీశైలంపై పగను పెంచుకుంటాడు. పదిహేన్ల పోరగాడు తనను వెక్కిరించడం, సంఘం పెట్టడం, శ్రీనివాసరావు అనుమానంతో సమయం కోసం ఎదురు చూస్తాడు.

తెలంగాణలో ఒకనాటి సమాజంలో దొరలను, పట్వారీ, పటేల్, భూస్వాములైన అగ్రకుల అధిపత్యాన్ని ఎదిరించలేక పోయారు. కాని సమాజంలో కమ్యూనిస్టుల ప్రభావం పెరిగి ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటు, పోరాటం చేయడంతో అగ్రకులాల ఆధిపత్యం కొంతవరకు తగ్గిందని చెప్పవచ్చు. ఈ కథలో గొల్లవారు ఒక సంఘంగా ఏర్పడి చైతన్యంతో కలిసికట్టుగా భూస్వాముల దోపిడీలను, దౌర్జన్యాలను ఎదురించి గెలిచిన తీరు అద్భుతంగా చిత్రించిందీ కథ.

**ముగింపు :**

భారతదేశం భిన్న సమాజాలు, జాతుల సమ్మేళనం, భారత సంస్క ృతి విభిన్న సంస్కృతుల సమహారం. సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రాంతీయ సాంస్క ృతిఇక, తదితర కారణాల వల్ల భారతీయులు విభజించబడ్డాయి. యాదవులది ప్రధానంగా శ్రమ, సంస్కృతి, ఉత్పత్తి సంస్కృతి. శాఖోపాశాఖలుగా చీల్చబడినా యాదవులందరిదీ ఒకే సంస్కృతి. యాదవులను గొల్లలు, కురుమలు అని కూడా అంటారు. గొల్ల సంస్కృతి చాలా గొప్ప సంస్కృతి. సమాజ మనుగడకు , అభివృద్ధికి దోహదపడుతున్న సంస్క ృతి. మనిషి మొదట ఆకులు, అలములు తిని బతికారు. ఆ తర్వాత జంతువులను చంపి తినడం నుండి జంతువులను మచ్చిక చేసుకోవడం, వ్యవసాయం చేయడం గమనిస్తే పశుపోషణతోనే మానవ నాగరికతా మొదలైందని అర్థమౌవుతుంది.

కథా సాహిత్యంలో యాదవుల కథలు ఒక మైలురాయిగా చెప్పవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆచార సంప్రదాయాలతోపాటు కాలంతో పాటు వచ్చిన మార్పులను యాదవులు కథుల చిత్రించాయి. బహుజన కులవృత్తులకు గ్రామీణ సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉన్నప్పటికీ ప్రపంచీకరణ, పారిశ్రామీకీకరణతో వచ్చిన మార్పుల వల్ల కనుమరుగయ్యాయి. సొతంత్రదినం, శత్రువు నేర్పినపాఠం, గొల్లకథ, తోడేళ్ళు, అడవికాంచిన వెన్నల కథల్లో అగ్రకులాల వారు, భూస్వాములు, వెనుకబడిన అణగారిన వర్గాలపై చేసేదాడులను దౌర్జన్యాలను చిత్రిస్తే, అంబల్ల బండ, ఇగురం కథలు భూస్వాములను, దొరలను ఎదురించిన వైనాన్ని వివరించాయి. ఈ వ్యాసంలో ముఖ్యమైన గొల్లకథ, తోడేళ్ళు, లంబల్లబండ కథలను మాత్రమే విశ్లేషించడమైనది.

**ఆధార గ్రంథాలు :**


1. తెలుగులో కవితోద్యమాలు, తెలుగు అకాడమి ప్రచురణ, హైదరాబాద్
2. ఆచార్య జి. నాగయ్య తెలుగు సాహిత్య సమీక్ష రెండవ భాగం, నవ్యపబ్లికేషన్స్ తిరుపతి.
3. త్రివేణి, పి. 2012, " ముదిగంటి సుజాతారెడ్డి రచనలు సమగ్ర పరిశీలన" తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాదు.
4. చెన్నయ్య, జె (సంపా). 2013 " తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసం ", సారస్వత పరిషత్తు. హైదరాబాద్.
5. బాలశ్రీనివాసమూర్తి, జి. 2019. "తెలంగాణ సాహిత్య చరిత్ర." నీల్ కమల్ పబ్లికేషన్స్.హైదరాబాద్.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఒక శతాబ్ది తెలంగాణ కథా వికాసం-సామాజిక చిత్రణ

**(1900-2000)**



డా॥. సి.హెచ్. శేఖర్
Inspector of police, Kukatpally, Hyderabad, Telangana.
Ph :712596926.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాసంగ్రహం :**

తెలంగాణ కథాసాహిత్యంలో తెలంగాణ కథకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఇక్కడ కథ సమస్యలనుండే పుట్టింది. కోస్తా, రాయలసీమ ప్రాంతాలలోని కథలకంటె తెలంగాణ కథ భిన్నంగా కన్పిస్తుంది. అందుకు కారణం చారిత్రకంగా కొన్ని వందల సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని ప్రజలు నిత్యం సంఘర్షణలకు లోనవుతూ పరాయి పాలనలో మగ్గిపోవడమే, ఇక్కడి వాతావరణ పరిస్థితులు, సంస్కృతీ సంప్రదాయాలు, జీవన విధానం, ఆచార వ్యవహారాలు మిగతా ప్రాంతాల కంటే కూడా భిన్నంగా ఉంటాయి. 'పేదరికం, నిరక్షరాస్యత, భూసమస్య, వెట్టిచాకిరి, చాలీచాలని వ్యవసాయం, అణచివేత మొదలైన ప్రాంతీయ సమస్యలు తెలంగాణ కథకు మౌలిక లక్షణాలు అందువల్లనే తెలంగాణా కథ సామాన్య మానవుని జీవితానికి వాస్తవికతా దర్శనంగా రూపొందింది.

వర్తమానంలో జీవించడానికి చరిత్రను తెలుసుకోవలసిన అవసరం ఉంది. తద్వారా ఆనాటి సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత తరానికి చరిత్ర ఒక ప్రేరణను కలిగిస్తూ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ రోజు తెలంగాణలో ఏ బస్సు ఎక్కినా, ఏ గ్రామం వెళ్ళినా ఏ మనిషిని కదిపినా ఒక విషాద స్వరంతో, వీరత్వంతో ఏదో ఒక కథ మన కళ్ళకు సాక్షాత్కరిస్తుంది. తెలంగాణలోని ప్రతి ఇల్లు కథలకు పుట్టిల్లు, ప్రతి జీవితం ఒక కథాలయం, ఇది ఈనాటి తెలంగాణ కథ పరిస్థితి. 'తెలంగాణలో అపారమైన వస్తు సంపద ఉంది ఈనాడు. కాని దానికి తగినంత వాఙ్మయసంపద ఎదగలేదు. ఇందుకు కారణం తెలంగాణ అనేక రంగాల్లో ఎన్నో ఏళ్ళుగా వెనుకబడిన ప్రాంతంగా ఉండటమే.

ఇక్కడి ప్రజలు భూమికొరకు, భుక్తికొరకు, విముక్తి కొరకు పోరాటాలు చేశారు. "భారత దేశానికే పోరాటాల వారసత్వాన్నందించిన నేల తెలంగాణ, నిరంకుశ నైజాం వ్యతిరేక పోరాటాలు, భూపోరాటాలు తెలంగాణాలో తీసుకొచ్చిన మార్పులు గణనీయమైనవి. ఉద్యమాలు తెలంగాణా రచయితలతో అనివార్యంగా కలం పట్టించినాయి. తెలంగాణా

కథకులెప్పుడు నేలవిడిచి సాము చేయలేదు. వారు అన్ని ఉద్యమాలను, సామాజిక మార్పులను, విధ్వంసమవుతున్న విలువలను, జీవిత సమస్యలను, పల్లెపట్టణాల జీవిత చిత్రణను వివరించడానికి ఒక శతాబ్ది తెలంగాణ కథలను తీసుకొని పరిశీలించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

**Keywords :**

కథానిక, నిరక్షరాస్యత, ప్రాంతీయత, విమోచనోద్యమము, వెట్టిచాకిరి, స్త్రీవాదము, దళితవాదము, అస్తిత్వవాదము, మైనార్టీవాదము, ప్రపంచీకరణ.

**ప్రవేశిక :**

తెలుగు సాహిత్యంలో ఈనాడు కథా ప్రక్రియకి మంచి గుర్తింపు, గౌరవం వచ్చింది. చాలా మంది తెలంగాణ రచయితలు కథాసంకలనాలు వెలువరిస్తున్నారు. వివిధ దిన, వార, మాస పత్రికలు కూడా కథాసాహిత్యానికి సముచిత స్థానం కల్పిస్తున్నాయి. ప్రతి రచయితకు కథ రచించడానికి ఒక సాహిత్య నేపథ్యముంటుంది.

ప్రాంతం, ప్రాంతీయత తెలుగు కథకి ఇవాళ కొత్త అంశాలు కావు. తెలుగు కథ పుట్టినప్పటినించీ 'ప్రాంతం' ఆ కథకి పునాది. ప్రాంతం నేపథ్యం లేకుండా తెలుగు కథ ఏనాడూ లేదు. కాని, ప్రాంతాన్ని వొక దృక్పథాంశంగా తీసుకోవడం గత మూడు దశాబ్దాలుగా తెలుగు కథా నిర్మాణంలో, కథా సాహిత్య విమర్శలో కనిపిస్తున్న మార్పు. అయితే, ప్రాంతీయ వాదం అనే భావనకి ఇంతకు ముందే తెలుగు సాహిత్య, సామాజిక రంగాలలో వొకచట్రం నిర్మితమయివుంది కాబట్టి, ఆ పదానికి బదులు 'స్థానికత' అని కొంత విస్తృతార్థంలో వుపయోగించాల్సిన అవసరం వుంది. "ప్రాంతీయ అసమానత అనే అంశమే ఈ కొత్త శతాబ్ది ప్రయాణానికి కేంద్రబిందువు అయినప్పటికీ, తెలుగు కథ ఆ పరిమితిని దాటి, 'స్థానికత'ని బలంగా తీర్చిదిద్ది, ప్రపంచీకరణని సవాలు చేయబోతుంది. ఆ ప్రాంతంలో వుండే ఇతర అసమానతల్ని కూడా సమంగా చూడకతప్పదు. తెలంగాణలో దళిత స్త్రీవాదులు, ముస్లిం రచయితల కథల్లో ఈ కొత్త అసమానతల కోణాలు మనం చూడవచ్చు.

ఇక్కడి స్థానిక సమస్యల సమాహారాన్ని పాఠకుని కళ్ళకు కట్టిస్తున్నాయి. ఇతర ప్రాంతాల కథల స్థానికతకు, "తెలంగాణా కథ స్థానికతకు ప్రధానమైన భేదం కూడా ఇదే. నేల విడిచి సాము చెయ్యని కథ తెలంగాణా కథ. అంటే కాల్పనికత కన్నా వాస్తవికతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడమే తెలంగాణా కథలోని స్థానికత. ఇది నాటి నుంచి నేటిదాకా కొనసాగుతున్న ధోరణిగా గుర్తించవచ్చు. సంక్షోభాలు, దుఃఖాలు, పేదరికం, అమాయకత్వం, అవిద్య, వివక్ష, నిజాయితీ, పీడన వంటి ఎన్నో పార్శ్వాలు ఈ వందేళ్ళ తెలంగాణా కథలో చోటు చేసుకోవడం పరిశీలిస్తే ఈ కథల్లో స్థానికతను మనం అంచనా వెయ్యవచ్చు.

**ఒక శతాబ్ది తెలంగాణ కథా వికాసం – విశ్లేషణ :**

తెలంగాణ తెలుగు కథ సమగ్రమైంది. ఒక స్వతంత్రమైన భాషా సాహిత్యంలో ఒక ప్రాంతంలో ఎన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు విన్పిస్తాయో తెలంగాణ తెలుగు కథలో అన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు ప్రతిఫలించాయి. కొన్ని వాదాలు, ధోరణులు, స్వరాలు తెలంగాణ 'కథ'లో సాహిత్యంలోనే పుట్టాయి, వికసించాయి. తెలంగాణ తెలుగు కథ ఒక సమగ్రతతో వ్యుత్పన్నతతో కన్పిస్తున్నది. స్వతంత్రత, మౌలికతలు తెలంగాణ కథలో వున్నాయి. 1901, 1902ల్లో ఆమె రాసిన 'లలితా శారదలు, ధన త్రయోదశి' కథలు ఇప్పుడు దొరుకుతున్నాయి. ఆరంభ కథల్లో పరిణత శిల్పాన్ని ఆశించటం అత్యాశే అవుతుంది. అయినా అచ్చమాంబ కథలు సంఘ సంస్కరణ భావాలతో సరళ శైలిలో వున్నాయి. తెలంగాణ ఆడబిడ్డ అచ్చమాంబ తెలుగు కథకు ఆద్యురాలని చెప్పుకోవాలె.

నిజాం నిరంకుశ పాలనలో అక్షరాస్యత తక్కువ. ఇతర ప్రాంతాల వాళ్ళతో ఆదాన ప్రదానాలు లేవు. ఇంగ్లీషు మొదలైన సాహిత్యాల ప్రభావం ఇక్కడ లేదు. కాని తెలంగాణ గడ్డ మీద మొదటి కథ రాసిన మాడపాటి

హనుమంతరావు తెలంగాణ విమోచనోద్యమంలో అగ్రేసరుడుగా వున్నాడు. ఆయన ప్రేమ్‌చంద్ ఉర్దూ కథల చేత ప్రభావితుడయ్యాడు. ఆయన రాసిన 'హృదయశల్యము' మొట్టమొదటి తెలంగాణ తెలుగు కథ. ఆ కథలో రాణి రుద్రమదేవి పాత్రగా వుండటం చేత చారిత్రక కథ అనిపించవచ్చు. కాని అది కల్పిత కథ. సమకాలిక సమస్య. స్త్రీకి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కావాలని చెప్పే కథ. ఇది మచిలీపట్నం నుంచి వచ్చే గురజాడ 'దిద్దుబాటు' కథ అచ్చయిన ఆంధ్రభారతి పత్రికలోనే 1912 జనవరిలో అచ్చయింది.

తెలంగాణ నుంచి వచ్చిన మొదటి పత్రిక 'హితబోధిని' (1913). దాన్ని నిర్వహించే బండారు శ్రీనివాసరావు రాసిన కథ 'రాజయ సోమయాజులు' ఆ పత్రికలో 1914లో అచ్చయింది. తెలంగాణలో అచ్చయిన మొదటి కథ అది. అది బాల్య వివాహాన్ని ఎదిరిస్తూ రాసిన కథ. చమత్కారపూర్ణమైన సన్నివేశాలు, వ్యంగ్య సంభాషణలు, నాటకీయతతో కథ ఆసక్తికరంగా సాగింది. ఆనాటి సంఘ సంస్కరణలను చిత్రిస్తూ తెలంగాణ నుంచి ఆరంభ కాలంలో కథలు చాలా వచ్చాయి. మాడపాటి, సురవరం ప్రతాపరెడ్డి, కాళోజి, వి.ఆర్. అవధాని వంటి వాళ్ళెందరో సంఘ సంస్కరణలను, స్త్రీ జనోద్ధరణను చిత్రించే కథలు రాసారు. సురవరం ప్రతాపరెడ్డి హుసేన్‌బీ అపరాధం, వింత విడాకులు వంటి ఎన్నో కథల్లో ఆనాటి స్త్రీల దుస్థితిని చిత్రించాడు. షబ్నవీసు 1921లో 'బాలికా విలాపము' కథను స్త్రీ పునర్వివాహం వస్తువుగా చిత్రించాడు. కాళోజి 'తెలియక ప్రేమ తెలిసి ద్వేషము'లో అంటరానితనాన్ని చిత్రిస్తూ రాసాడు.

నైజాంలో వృత్తిపనులవాళ్ళ వెట్టిచాకిరిని, దొరల ప్రభుత్వోద్యోగుల అధికార అహంకారాన్ని చిత్రిస్తూ వట్టికోట 'పరిగె', సురవరం 'సంఘాల పంతులు', పొట్లపల్లి రామారావు 'న్యాయం', ఆవులపిచ్చయ్య 'ఔరా', భాగ్యరెడ్డివర్మ 'వెట్టిమాదిగ', కాంచనపల్లి 'దావతు' వంటి ఎన్నో కథలు వచ్చాయి. రైతుల నుంచి బలవంతంగా పంటపండినా పండకపోయినా శిస్తులను వసూలు చేసే దౌర్జన్యాలను చిత్రిస్తూ పి.వెంకటేశ్వరరావు 'ఇది పంట కాదా', మంద రామారెడ్డి 'సర్కారు కిస్తు' భాస్కరభట్ల 'ఇజ్జత్' కథలు రాసారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విమోచనోద్యమాన్ని కమ్యూనిస్టుల సాయుధ పోరాటాన్ని, రజాకార్ల ఆగడాలను వర్ణిస్తూ తెలంగాణ కథకులు ఎన్నో కథలు రాసారు. పి.వి.నరసింహారావు 'గొల్ల రామవ్వ', అయోధ్య రామకవి 'తెలంగాణ మంటల్లో', కె.ఎల్.ఎన్. 'అమరవీరుడు', కాంచనపల్లి 'ఆకలి', నెల్లూరి కేశవస్వామి 'యుగాంతం' వంటి ఎన్నో కథలు వచ్చాయి. సామాన్యుల్లో సైతం ప్రతిఘటన చైతన్యం ఎలా పురివిప్పిందో 'అమరవీరులు', గొల్లరామవ్వ' వంటి కథలు చిత్రించాయి. హిందూ ముస్లింల సఖ్యతను, సమైక్యతను చిత్రిస్తూ వట్టికోట, కాంచనపల్లి, నెల్లూరి కేశవస్వామి వంటి రచయితలు కథలు రాసారు. నిజాంతో వ్యతిరేకతే కాని ముస్లిం ప్రజలతో వైరమేమీలేదని ఈ కథలు చాటాయి. ఫ్యూడల్ నిజాంకు వ్యతిరేకంగా హిందూ ముస్లింలు ఏకమై పోరాడారు. ఆ విధంగా నిజాం పాలనలో ప్రజా జీవితాన్ని సమస్యలను అన్యాయాలను దౌర్జన్యాలను రచయితలు అన్ని వర్గాల దృక్పథం నుంచి కథలు రాసారు. ఈ కథలు గొప్ప శిల్పంతో వున్నాయి.

తెలంగాణ విమోచనం జరగగానే ఏర్పడిన ఆర్థిక మాంద్యం నిరుద్యోగం నైరాశ్యం విమోచనోద్యమంలో పాల్గొన్న వాళ్ళు ఎదుర్కొన్న పేదరికం వంటి సమస్యలను చిత్రిస్తూ ఊటుకూరు రంగారావు, హీరాలాల్ మోరియా, పైడిమర్రి వెంకట సుబ్బారావు, కె.లింగరాజు కథలు రాసారు. ఈ విభిన్న పార్శ్వం కూడా తెలంగాణ తెలుగు కథలో బాగా ప్రతిబింబించింది. 1920-56 మధ్య కాలంలో తెలంగాణ తెలుగు కథలు ఎక్కువ రావడంతో ప్రచురణలు కూడా జోరుగానే సాగాయి. తెలంగాణ నుంచి 1929లోనే కథనంతా మాండలికంలో రాసిన కథ ఎస్.బి.సీతారామారావు 'గరీబోన్ని' వచ్చింది. 1940లో చరుకుపల్లి రఘోత్తమరావు 'కోవిల్లో' చరుకుపల్లి హరికృష్ణారావు 'పల్లెబడి' కథలతో పాటు కథనంతా మాండలికంలో రాసిన కథలు 'కమతెమ్మరలు' కథా సంకలనంలో అచ్చయ్యాయి. ఈ విధంగా కథనంతా మాండలికంలో రాయటం తెలంగాణలోనే ఆరంభమైంది.

1960, 70ల్లో రచయిత్రులు రచనలు ముమ్మరంగా చేస్తున్న కాలంలో తెలంగాణ నుంచి యశోదారెడ్డి, మాదిరెడ్డి సులోచన, పొల్కంపల్లి శాంతాదేవి, ఇల్లిందల సరస్వతి రచనలు చేసి తెలంగాణ సాహిత్య గరిమను నిలిపారు. 1970లో విరసం ఏర్పడి ఉత్తర తెలంగాణలో విప్లవోద్యమం ప్రారంభమైనపుడు అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, సాహు, పి.చంద్, చరబండరాజు, నిఖిలేశ్వర్ వంటివాళ్ళు తెలంగాణ భాషలో మాండలికంలో తెలంగాణ ప్రజల పోరాటాలను, ఉద్యమస్ఫూర్తిని చిత్రిస్తూ కథలు రాసారు. విప్లవోద్యమం స్ఫూర్తితో తిరుగుబాటు ధోరణులను చిత్రిస్తూ బి.ఎస్.రాములు, వుప్పల నరసింహం, దేవరాజు మహారాజు, పులుగు శ్రీనివాస్, సదానంద్‌శారద, భూపాల్, కాలువ మల్లయ్య వంటి రచయితలు తెలంగాణ భాషలో కథలు రాసారు. ఆ విధంగా ఉత్తరాంధ్రలోకన్నా విప్లవ కథ ఎక్కువ సంఖ్యలో విభిన్న దృక్కోణాలతో వైవిధ్యంతో తెలంగాణ నుంచి వచ్చింది.

తెలంగాణ అస్థితను, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలనే పట్టుదలతో తెలంగాణ భాషలోనే కథలు రచించారు. జీవనోపాధికి పట్నం వలస వచ్చిన వాళ్ళు పల్లెల మీద అనురాగం, బాల్యం నాటి మధుర స్మృతులను, భాషాభిమానం తెలంగాణ సంస్కృతిపై అభిమానం వ్యక్తం చేస్తూ కథలు రాసారు. ఈ భావజాలమంతా ఒక సైద్ధాంతికతను పొందింది. అదే తెలుగు కథలో 'తెలంగాణ అస్తిత్వవాదం'గా రూపుదిద్దుకుంది.

తెలుగు సాహిత్యంలో ఒక నూతన వాదం ప్రాంతీయ అస్తిత్వవాదంగా అవతరించింది. తెలంగాణ భాషా సంస్కృతుల మీద అభిమానం, తెలంగాణ ప్రజా జీవితాన్ని, వ్యవసాయం వృత్తి పనుల విధ్వంసం, వలసలు, సెజ్‌ల పేరుతో భూమి అపహరణలు, సేకరణలు, భూములను కోల్పోయినవాళ్ళ వెతలను, నీటి సమస్యను చిత్రిస్తూ పెద్దింటి అశోక్‌కుమార్, బి.ఎస్.రాములు, కాలువ మల్లయ్య, కాసుల ప్రతాపరెడ్డి, జాతశ్రీ, దిలావర్, బోధనం నర్సిరెడ్డి, మేరెడ్డి యాదగిరిరెడ్డి, అంబల్ల జనార్ధన్, కె.వి.నరేందర్, ఉదయమిత్ర, జీవన్, నేరెళ్ళ శ్రీనివాసగౌడ్, ఎలికట్టె శంకర్రావు, బి.వి.ఎన్.స్వామి, పంజాల జగన్నాథం, శిరంశెట్టి కాంతారావు, ప్రశాంత్, చిన్నయ్య, గీతాంజలి, అనిశెట్టి రజిత, ముదిగంటి సుజాతారెడ్డి, కరుణతాయారు, సి.హెచ్.మధు మొదలైన రచయితలెందరో కథలు రాస్తున్నారు. 1990ల నాటి వరకు తెలంగాణ కథ అంటే కేవలం పోరాట కథ తప్ప వేరే లేదన్న భ్రమను తొలగిస్తూ ఈ రచయితలు తెలంగాణ తెలుగు జన జీవితపు భిన్న పార్శ్వాలను చిత్రిస్తున్నారు.

తెలంగాణ తెలుగు కథలో ప్రాంతీయ అస్తిత్వవాదం కొత్తగా ఉద్భవించటమే కాక అంతకుముందున్న స్త్రీవాదం, దళితవాదం పంటి అస్తిత్వవాదాలు కూడా కావలసినంతగా తెలంగాణ కథలో ప్రాధాన్యం వహించాయి. దళిత వాదంలోనూ కసి కక్షలకన్నా శాంతి సమానత సహజీవన భావాలను తెలంగాణ దళిత రచయితలు బోయ జంగయ్య, వేముల ఎల్లయ్య, యెన్నెం ఉపేందర్ వంటివాళ్ళు తమ రచనల్లో వ్యక్తం చేసారు.

ముస్లిం మైనారిటీవాదం తెలంగాణలోనే పురుడు పోసుకున్న నూతనవాదం, ముస్లింలు ప్రధాన స్రవంతిలో ప్రధాన జన జీవనంలో స్థానాన్ని కోరుతూ తమవైన సమస్యలను వేదనలను చిత్రిస్తూ కథలు రాసారు. స్కైబాబా, అఫ్సర్, అన్వర్, అలీ, గౌసుమొయినుద్దీన్, ఖాజా, రహమతుల్లా వంటి రచయితలెందరో ఈ భావజాలాన్ని చిత్రిస్తూ మంచి కథలు రాసారు. దళిత వాదంలో స్త్రీ స్వరాన్ని వినిపిస్తూ జాజుల గౌరి, సుభద్ర, గోగు శ్యామల బలమైన కథలు రాసారు. అదే విధంగా ముస్లిం వాదంలో స్త్రీ స్వరాన్ని వినిపిస్తూ షాజహాన్, పర్వీన్ కథలు రాసారు. ఎన్నో వాదాలు, వాదాల్లో భిన్న ధోరణులు భిన్న స్వరాలు, నూతన వాదాల నిర్మాణం తెలంగాణ తెలుగు కథల్లో చోటు చేసుకున్నాయి. ఒక స్వతంత్రమైన భాషా సాహిత్యం ఎంత విస్తృతమైన భావజాలంతో ఎదుగుతుందో తెలంగాణ తెలుగు కథ అంత విస్తృత భావజాలంతో ఎదిగి ఒక సమగ్ర కథా సాహిత్యంగా నాటికి నేటికి నిలిచింది.

**ముగింపు :**

సామాజిక సమస్యలు, జన పోరాటాలు కథా వస్తువులవుతున్న సమయంలోనే సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావం

తెలంగాణా ఆర్థిక, సామాజిక రంగాన్ని కుదిపివేసింది. 'కరువుకాటకాలు, తాగునీటి సమస్యలు, కల్తీవిత్తనాలు, పురుగుమందులతో అస్తుబిస్తు అవుతున్న రైతాంగం రియల్ ఎస్టేట్‌దార్ల కంబంధహస్తాల్లో చిక్కి పంటపొలాలు ఇళ్ళస్థలాలుగా మారుతున్న ప్రక్రియలో చిన్నాభిన్నమయింది. ఈ క్రమంలో వలసలు తప్పనిసరి అయినాయి, హత్యారాజకీయాలు చోటుచేసుకుని ఎందరో రైతుల ఆత్మహత్యలకు దారితీసాయి. 'ఒకప్పుడు తెలుగుకథకు పెద్దదిక్కు తూర్పు అని భావించారు. మధ్యలో రాయలసీమకు మళ్ళింది. ఈనాడు రాశిలోను, వాశిలోను సాహితీ పరులందరూ తెలంగాణ దిక్కు చూడాల్సిందే. నేలవిడిచి సాముచేయని తెలంగాణ కథ బహుముఖీన వికాసం చెందుతుంది. తీసుకున్న వఃస్తువుకు తగ్గ భాషా శిల్పాలతో తెలంగాణలో మొదటి నుంచే గొప్ప కథలు వస్తున్నాయి. అన్ని తరాల్లోనూ తెలంగాణా కథ ప్రజాపక్షమే వహించింది.

తెలంగాణ కథ అన్ని ఉద్యమాలను తనలో సంలీనం చేసుకుంది. నిజాం నిరంకుశ పాలన దుర్మార్గాన్ని ఎత్తిచూపింది, రజాకారుల దౌర్జన్యాన్ని ఎండగట్టింది, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసింది, భూస్వామ్య వ్యవస్థ పతనం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. మధ్యతరగతి బతుకువెతలతో, గిరిజనపోరాటాలు, మైనార్టీల బాధలు, దళితులెదుర్కొన్న కష్టాలు, చేసినపోరాటాలు, బహుజన, కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి వర్గాల సమస్యలను, భూపోరాటాలను, ప్రపంచీకరణ భాగోతాన్ని, నానాటికి పతనమవుతున్న విలువలను, వృత్తులను, అనాగరికమవుతున్న మానవ సంబంధాలను తెలంగాణ కథ అనేక పార్శ్వాలతో స్పృశించింది. వీటిని సంక్షిప్తంగా ఈ వ్యాసంలో వివరించడం జరిగినది.

**ఆధార గ్రంథాలు :**


1. డా॥ ద్వానా శాస్త్రి, తెలుగు సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్, 2002.
2. ఆచార్య జి.నాగయ్య, తెలుగు సాహిత్య సమీక్ష, నవ్య పరిశోధక ప్రచురణలు, 2019.
3. తొలితరం తెలంగాణ కథలు- సంకలనం, ముదిగంటి సుజాతారెడ్డి, ప్రథమ ముద్రణ 2002.
4. కాలువ మల్లయ్య, తెలుగు కథ- తెలంగాణ కథ, జగన్నాథ పబ్లికేషన్స్ 2020.
5. ఊరుమ్మడి బతుకులు- సి.యస్.రావు- సి.యస్.రావు కథా సంపుటి ద్వితీయ ముద్రణ - డిసెంబరు, 2010.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణ జానపద కథలు – కుల పురాణాల ప్రస్తావన



డా॥. చీర్ల శ్రీనివాసులు
తెలుగు ఉపాధ్యాయులు, షాషాబ్ గుట్ట, మహబూబ్ నగర్.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

హిందూ సమాజం ప్రత్యేకత కులవ్యవస్థ. భారతదేశంలో వేల సంవత్సరాలనుండి వస్తున్న కులాలు ఇప్పట్లో అంతం కావనీ, కులాల వారిగానే రాజకీయం బలపడుతుందని, అధికారాన్ని హస్తగతం చేసుకుంటాయనీ లోహియా చెప్పినట్లుగానే కులవ్యవస్థ అంతం కావడం లేదు. రాజకీయంగా బలపడుతున్నది. అందుకే కులాలను స్నేహ సమాజాలుగా పరిగణించి వాటి మధ్య సయోధ్యను సాధిస్తే సమాజంలో సమైక్యత ఏర్పడుతుందని కొంతమంది మేధావుల అభిప్రాయం. ఈ అభిప్రాయమే జానపదుల కథావస్తువుల్లో అంతర్లీనంగా ఉంది. జానపదులు ప్రతి కులానికీ, ఉపకులానికీ కథలను చెప్పుకుంటారు. ప్రతి కుల మూలపురుషుడు భగవదంశ సంభూతుడే. ప్రతి కులవృత్తి భగవంతునిచే ఆదేశింపబడి ఆచరింపబడుతున్నదే. కులవృత్తి పరికరాలన్నీ పవిత్రమైనవే. సమాజానికి ప్రతి కులం, కులవృత్తి అవసరమనే ఈ కుల పురాణాలకథలు ఉపదేశిస్తాయి. తెలంగాణలో కొన్ని కుల పురాణాలను పరిచయం చేయడమే ఈ వ్యాస ఉద్దేశం.

**కీలకపదాలు :**

జానపద విజ్ఞానం, జానపద సాహిత్యం, జానపద కథలు, సంస్కృతి, శాస్త్రీయ విజ్ఞానం, సామాజిక పరిణామాలు, మౌఖిక కథలు, కులవృత్తులు, గ్రామీణ జీవనం.

**ప్రవేశిక :**

పూర్వం శివపార్వతుల వివాహానికి అవిరేసులు అవసరమైతే కుమ్మరి మూలపురుషుడు సృష్టింపబడినాడు. నాటి నుండీ పరమేశ్వరుని ఆదేశం ప్రకారం కుండలు చేసే వృత్తిని కుమ్మరి వారు చేపట్టారు. శంకరుని రుద్రాక్షమాల నుండి సృష్టింపబడ్డ కాటమయ్య రాక్షసుని సంహరించి గౌడుల కులదైవమై ఈశ్వరుని ఆనతి ప్రకారం గౌడవృత్తిని చేపట్టాడు.

ఒకమారు పార్వతీదేవి అలంకరణలో లోపముందని శంకరుడు తన జటను నేలపై వేయగా గాజులు, కుంకుమలతో వెలువడ్డ వ్యక్తి బలిజలకు మూల పురుషుడు అయ్యాడు. ఆనాటి నుండి అతని సంతతి వారు గాజులు, కుంకుమలను తయారు చేస్తున్నారు. ఒక వేసవిలో పార్వతీపరమేశ్వరులు లోకసంచారం చేస్తుండగా వారిరువురకు దాహం అయ్యింది. ఎండకు చెమట వచ్చి చెమట చుక్కలు నేలపై పడగా తట్ట, గడ్డపార, పలుగులు పట్టుకొని స్త్రీ పురుషులు జంటగా ఉద్భవించారు. వారు అక్కడి బావిని తవ్వి ఆదిదంపతుల దాహార్తిని తీర్చి అదే వృత్తిని చేపట్టారు. వారి సంతతివారు వడ్డెరవారుగా ఈనాటికీ బావులను తవ్వు తున్నారు.

ఈ విధంగా కుల పురణాల కథలు ప్రతికులం ప్రముఖమైందే సమాజపు అవసరాలకు తీర్చే వృత్తిని చేపట్టిందే అని బోధిస్తాయి. కులకథలను కొన్ని రాత్రుల వరకు వృత్తి గాయకులు గానం చేస్తుంటారు. పెద్దవారం మాత్రం చిన్న చిన్న కథలను చెప్పుతుంటారు. కథకులు ఎవ్వరైనా కుల పురణా కథలన్నీ కులాలన్నీ గౌరవింపదగినవనే సూచిస్తాయి.

**జానపదుల కుల పురాణాలు – విశ్లేషణ :**

ఒక దేశానికి సంబంధించిన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, కళల లోతులను పరిశీలించడానికి ఆ దేశ చరిత్ర, సాహిత్యంతో పాటు, ఒక్కొక్కసారి వాటి కంటే ఎక్కువగా జానపద సాహిత్యం ప్రధాన భూమిక పోషిస్తుంది. జానపద సాహిత్యంలోని గేయాలు, కథా గేయాలు, వీరగాథలు, పొడుపు కథలు, సామెతలు, పండగలు, వేడుకలు, వినోదాలు, క్రీడలు మొదలైన అనేక జానపద ప్రక్రియల వల్ల ఒక ప్రాంత సాంస్కృతిక సంపద, విశిష్ఠత మనకు తెలుస్తుంది. వీటితోపాటుగా నృత్యాలు, యక్షగానాలు, వీధి భాగవతాలు, చిందుభాగవతాలు, కోలాటాలు, పగటివేషాలు, తోలుబొమ్మలు, పటం కథ, రుంజకథ, ఒగ్గుకథ, పిచ్చుకకుంట్ల కథ, పంబ కథ మొదలైన కళా సంబంధమైన ప్రదర్శనల ద్వార సాంస్కృతిక, సామాజిక అంశాలు తెలుస్తున్నాయి. వీటిలో కొన్ని కుల పురాణ కథలకు సంబంధించిన కళారూపాలున్నాయి. ఈ కళారూపాలను పరిశీలిస్తే కొన్ని ఆసక్తికరమైన అంశాలు కనిపిస్తాయి.

ఒక్కొక్క కులం వారు ఒక్కొక్క వైవిధ్యమైన కళారూపాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. కొన్ని కులాలవారికి కొన్ని ప్రత్యేక నైపుణ్యాలు విద్యలు ఉన్నట్లు గమనించవచ్చు. సాధనాశూరులు, గారడీవిద్యలు, మంగలి కులం వారు కొన్ని రకాలు వైద్యాలు చేస్తుంటాయి. ఆ కులం వారు మాత్రమే వంశ పారంపర్యంగా ఆ విద్యలను, నైపుణ్యాలను కళా రూపాన్ని పోషిస్తూ ఉంటారు. ఉదా: పంబకథను 'పంబ' అనే వాద్య పరికరాన్ని ఉపయోగిస్తూ పంబలవారు గానం చేస్తారు. వీరు మాదిగ కులానికి ఉపకులం. అలాగే రుంజకథను రుంజలు తమ ప్రధాన కులమైన విశ్వకర్మలకు మాత్రమే చెపుతారు. చాలా కళారూపాలను ప్రధానకులం వారి పోషణలో. వారి ఉపకులాల వారు ప్రదర్శనలివ్వడం పారంపర్యంగా వస్తుంది.

'సమాజానికి కథ సత్యం వంటిది'. మత ధార్మిక సంబంధమైన కథలను పామరులు, పండితులు సత్యమని నమ్ముతారు. పవిత్రంగా భావిస్తారు. కథను చెప్పడంలో, కల్పనల్లో, రచనా శైలిలో, భాషలో భేదమున్నా పురాణ కథలను మాత్రం ఇరువురూ పవిత్రంగానే భావిస్తారు. జనపదాల్లో మత సంబంధమైన గ్రామ దేవతల, పౌరాణిక దేవతల కథలు చెప్పడం వృత్తిగా, భృతిగా చేసుకున్న కథా గాయకులున్నారు. అలాగే పురాణాలను విన్పించడమే వృత్తిగా పెట్టుకున్నవారు ప్రాచీన కాలంలో ఉండేవారని బ్రహ్మాండ పురాణం సాక్ష్యం చెపుతుంది. పృథు చక్రవర్తి యజ్ఞానికి హరి, సూతుడనే పేరుతో పౌరాణికుడైనాడనీ, అతని సంతతి వారందరూ సూతులైనారనీ బ్రహ్మాండ పురాణంలో వుంది. మహాభారతకథను సూతుడు విన్పించాడు. మార్కండేయ పురాణంలో కూడా బలరాముడు వనవిహారానికి వెళ్ళినప్పుడు సూతుడు పురాణకథలను మునులకు విన్పిస్తుంటాడు. దీనివల్ల జనపదాల మాదిరి ప్రత్యేక వ్యక్తులే కథలను చెప్పే సంప్రదాయం నాటి మునుల ఆశ్రమాల్లో ఉండేదని వ్యక్తమవుతుంది.' (ప్రేమలత

19:2000) పురాణకాలం నాటి నుంచి ఉన్న కథలు చెప్పే సంప్రదాయాన్ని కాలానుగుణంగా, కథానుగుణంగా ఆపాదించుకున్నారు జానపదులు.

కుల పురాణ కథ ప్రదర్శనలో వైవిధ్యమైన కళారూపాలను తయారు చేసుకున్నారు జానపదులు. కులకథా ప్రదర్శకులలో పది ఉపకులాల గాయకులు లేదా కళాకారులు మాదిగ కులానికి ఉన్నారు. రెండవ స్థానం గొల్లకులం వారిది. వాద్య విశేషాన్ని బట్టి కూడా వారు చెప్పే కథలకు పేరు వచ్చింది. కొందరు వేసే వేషాలను బట్టి కళారూపాల పేర్లు వచ్చాయి. చాకలివారు 'పటం కథ' ద్వారా మడేలు పురాణం చెపుతారు. 'పంబ' అనే వాద్యాన్ని వాయిస్తూ చెప్పేదే పంబ కథ. గోసంగి వేషం ద్వారా మాదిగల జాంబపురాణం చెప్పబడుతుంది. 'ఒగ్గు' వాయించడం ద్వారా బీరప్పలు మల్లన్న కథ చెపుతారు. ఇలా రుంజ, కిన్నెర, శారద మొదలైన పరికరాలు వాయిస్తూ చెప్పేవి కొన్ని కథలైతే, నాటకం, పటం, కథాగేయం ద్వారా ప్రదర్శించే కొన్ని కళారూపాలు ఉన్నాయి.

జానపద సాహిత్యంలో కుల కథా వైశిష్ట్యం పురాణస్థాయికి చెందినది. అందుకే కులకథలు 'కుల పురాణాలు'గా వ్యవహరించబడుతున్నాయి. ఉదా: గౌడ పురాణం, జాంబపురాణం, మడేలు పురాణం, దేవాంగపురాణం, విశ్వకర్మ పురాణం మొదలైనవి. 'కుల పురాణాలు' అని ఉండడం వలనే పురాణస్థాయిలో కులకథలు ఉన్నాయి అని చెప్పడం ఇక్కడ ఉద్దేశ్యం కాదు. సృష్టి సంబంధమైన గాథలూ, దేవతాసంబంధమైన గాథలూ, ఇతివృత్తాలూ, పురాణపాత్రలు మొదలైన చాలా అంశాలు పురాణాలలోనూ, కులపురాణాలలోనూ సమానంగా కనిపిస్తాయి. త్రిమూర్తులు, ఋషులు, దేవతాగణాలు పాత్రలుగా లేని కులపురాణాలు కనిపించవు. బ్రహ్మ, విష్ణు, శివుడు, సరస్వతి, లక్ష్మి, పార్వతి పాత్రలు పురాణాలలోలాగ కుల పురాణాలలో కూడా ప్రధానపాత్ర పోషిస్తాయి. వీరిలో పార్వతీ - పరమేశ్వర్లు కుల పురాణపురుషుల వృత్తిని, పనిముట్లను నిర్దేశించడంలో ఎక్కువగా సహాయపడతారు.

కులపురుషుల పుట్టుక త్రిమూర్తుల ద్వారానే జరుగుతుంది. గౌడపురాణంలోని గౌడ కులపురుషుడు కౌండిన్యుడు బ్రహ్మచెమట ద్వారా జన్మిస్తాడు. కౌండిన్యునికి కులవృత్తిని (కల్లుగీత) ఇచ్చినవాడు శివుడు. పద్మ పురాణంలో పద్మశాలీల కులపురుషుడి పుట్టుకకు పురాణాలలోని మార్కండేయునితో సంబంధం యకనిపిస్తుంది. మార్కండేయుడు యజ్ఞం చేస్తే మార్కండేయుని యజ్ఞ గుండం నుంచి భావ నారాయణుడు జన్మిస్తాడు. బ్రహ్మ పద్మ తంత్రులను ఇచ్చి దేవతలకు, మానవులకు వస్త్రాలను నేయవలసినదిగా భావనారాయణుని ఆజ్ఞాపిస్తాడు. భావ నారాయణుడు పద్మశాలీల కులపురుషుడు. మడేలు కులపరాణంలోని కులపురుషుడైన మడివాళ మాచయ్య కథ పురాణాలలోని శివుని దక్షం యజ&ఞంతో ముడిపడి ఉంది. శివుని అవమానించిన దక్షుని యజ్ఞాన్ని నాశనం చేయడానికి శివుడు తన జడనుంచి వీరభద్రుణ్ణి పుట్టిస్తే, దక్షయజ్ఞం నాశనం చేసిన తర్వాత వీరభద్రునికి పట్టిన చెమట నుంచి పుట్టినవాడు మడివాళు మాచయ్య మడివాళుమాచయ్యకు కులవృత్తిని (బట్టలను శుభ్రం చేసేపనిని) శివుడే ఇస్తాడు. ఇక జాంబపురాణం గమనిస్తే మాదిగ కులపురుషుడు జాంబవంతుడు సృష్టికి పూర్వం త్రిమూర్తుల కంటే ముందే జన్మిస్తాడు. ఆదిశక్తి తన కోరికను తీర్చమని త్రిమూర్తులను తరుముతున్న సమయంలో ఆదిశక్తి యొక్క నొసట ఉన్న చిత్రకన్నును, త్రిశూలాన్ని తీసుకుని ఆమెను భస్మం చేయమని సలహా ఇస్తాడు జాంబవంతుడు త్రిమూర్తులకు జాంబపురాణంలో. కామధేనువు మరణించినప్పుడు ఆ గోవును పచనం చేయమని జాంబవంతుని సహాయాన్ని కోరతారు దేవానుదేవతలు. ఆ గోవును పచనం చేసే సమయంలో వంటపాత్ర నుంచి పైకిలేచి కిందపడిన మాంసం ముక్కను తీసి దానిని ఊదినందుకు ఆ వంట మలినమైనదిగా వంట సహాయకారిగా ఉన్న చెన్నయను మాల కులంవానిగాను, జాంబ వంతుని మాదిగకులం వానిగాను కలియుగంలో అంటరానివారుగా జీవించమని దేవతలు శపిస్తారు. ఇలా అనేక కులపురాణాలలో పౌరాణిక అంశాలు చాల కనిపిస్తాయి. పురాణ పురుషుల వలె జానపద కుల పురాణ పురుషులు అయోనిజలు. స్త్రీ నుంచి జన్మించకుండా చెమట నుంచి, జడల నుంచి పురుషుని శరీరం నుంచి జన్మించడం అటు

పురాణాలలోనూ, ఇటు కుల పురాణాలలోనూ కనిపిస్తుంది. కుల కథలలో మూలాంశాలు (మాటిఫ్స్) (అద్భుతాంశాలు లేక కథాగమనాన్ని మలుపు తిప్పే అంశాలు) చాలా ఉన్నాయి.

కుల పురుషులందరూ పురాణ పురుషులే. అంటే కుల పురాణాలలోని మూలపురుషుల పాత్రలు పురాణాలలో, ఇతిహాసాలలో తరచుగా కనిపించేవే. గౌడ పురాణంలో కౌండిన్యుడు గౌడకుల మూలపురుషుడు. పురాణాలలో కౌండిన్యుడు 'ఒకముని, శాండిల్యుని శిష్యుడు. బృహదారణ్యంకంలో ఈ పేర్లు ప్రస్తావితమయేయి. కౌండిన్యుని పేరు మీద ఒక గోత్రశాఖ ఉంది. యీ నాటికీ కౌండిన్యస గోత్రీకులు ఉన్నారు. ఇతను శివుణ్ణి దూషించాడు. విష్ణువు ఇతన్ని కాపాడేడు. ఈ కారణంగా విష్ణు గుప్తుడయేడు'. (ఆర్వీయార్. 115:2006). జాంబపురాణం ప్రకారం జాంబవంతుడు మాదిగ కులపురుషుడు. సృష్టి కంటే ముందు, త్రిమూర్తులకంటే ముందే విశ్వ రూపుని చేత సృష్టింపబడినవాడు. రామాయణ మహాభారతాలలో జాంబవంతుని పాత్ర మనకు కనిపిస్తుంది. రామాయణంలో జాంబవంతుడు శ్రీరాముడు అరణ్యాలలో సీతను వెదికేటప్పుడు రామునికి సమాయంగా చేసిన పాత్ర. శ్రీరాముడు సీతను వెదకడానికి పంపిన స్థానిక వీరులలో ఒకడు. మహాభారతంలో జాంబవంతుడు శ్రీకృష్ణునితో యుద్ధం చేసిన వీరుడు. శమంతక మణికోసం శ్రీకృష్ణుడు జాంబవంతునితో యుద్ధం చేస్తాడు. చివరికి జాంబవంతుడు తన కూతురు జాంబవతిని కృష్ణునికిచ్చి పెళ్ళి చేస్తాడు.

రామాయణంలోని జాంబవంతుడు రామునికి సమాయం చేస్తే, మహాభారతంలో జాంబవంతుడు కృష్ణునితో యుద్ధం చేస్తాడు. పురాణాల ప్రకారం జాంబవంతుడు చిరంజీవి. రామాయణ, మహాభారతాల్లో ఈ రెండు సందర్భాల్లోనూ ఉన్న జాంబవంతుడు స్థానిక వీరుడుగా, ఆత్మాభిమానం ఉన్న స్థానిక రాజుగా కనిపిస్తున్నాడు. బహుశా ఈ లక్షణాల వల్ల జానపదుల జాంబపురాణంలో జాంబవంతుని తమ కులపురుషునిగా సృష్టించుకుని ఉండవచ్చు. మడివాళ మాచయ్యకథ పాల్కురికి సోమన బసవపురాణంలో కూడా కనిపిస్తుంది. ఈ కథను చాకలివారి ఉపకులాలైన మటం చాకళ్ళు, గంజికూటివారు చెపుతారు. వీరభద్రుని చెమట నుంచి పుట్టడంతో మడివాళు మాచయ్య పాత్ర పురాణపాత్రతో సంబంధం కలిగి ఉంది. జానపదుల కథలలో చాలా కథలు దక్షయజ్ఞంతోనే ముడిపడి ఉన్నాయి. పద్మశాలీల కులపురుషుడు భావనారాయణుని పుట్టుకకు తక్షణ కారణం కాళువాసుర, మూలకాసుర రాక్షసులను చంపడం. వారిని చంపి దేవతలకు ప్రశాంతతను కలిగించడం కోసం జన్మిస్తాడు భావనారాయణుడు. ఆ కార్యాన్ని పూర్తి చేసిన భావనారాయణుడికి వస్త్రాలను చేసే వృత్తిని ఇస్తాడు బ్రహ్మ. ఆ కుల కథలలో కులపురుషులకు కులవృత్తిని, పనిముట్లను త్రిమూర్తులే ఇస్తారు. ఒక వృత్తి గొప్పది, మరొకవృత్తి తక్కువదిగా భావిస్తున్న మన సమాజాలలో మా వృత్తి తక్కువది కాదు. మా కులవృత్తి సమాజ సేవ కోసం చేసే పవిత్రవృత్తి. మాకు ఈ వృత్తిని ఇచ్చినది పురాణపురుషులే అని తమ ఆత్మాభిమానాన్ని చాటి చెబుతున్నాయి జానపద కులపురాణాలు.

పురాణ, జానపదుల సాహిత్యాలను గమనిస్తే చాలా వరకు సమానమైన అంశాలు, కొన్ని చోట్ల కొన్ని విభిన్న అంశాలు కనిపిస్తాయి. ప్రపంచంలోని ప్రతి మానవ సమాజంలోనూ ఆ సమాజానికి చెందిన పురాణగాథలు వ్యాప్తిలో ఉంటాయి. దాదాపు ప్రతి సమాజానికి ఆ సమాజ ప్రాచీనతను, సాంస్కృతిక పారంపరికతను తెలియచేసే కథలున్నాయి. పురాగాథలలోని పురుషులు ఆ పురాగాథలు వ్యాప్తిలో ఉన్న సమాజానికంతటికీ పురాణ పురుషులుగా, దైవాలుగా, ఆరాధనీయులుగా కొనియాడబడతారు. జానపదులు తమ కులకథలను నిర్మించుకునేటప్పుడు ఆ సమాజంలో బలీయంగా ఉన్న పురాగాథలను దాటలేకపోయారు. ఒక సమాజంలో అనాది నుంచి వస్తున్న పౌరాణిక అంశాలు, పాత్రలే కులకథలలోనూ ఉన్నాయి. ఇక్కడ ఇంకొక ముఖ్యమైన అంశాన్ని గమనించాలి. ఏ సమాజంలోనైనా మౌఖిక సాహిత్యమే ముందు పుడుతుంది. తర్వాత మాత్రమే అది లిఖితం అవుతుంది. మానవ సమాజ ఆరంభ దశలో ఉన్న మౌళికమైన భావనలు మానవ పరిణామక్రమంలో కొన్నిచోట్ల తొందరగా లిఖితం కావు. అవి జానపదుల

నోళ్లలో వంశపారంపర్యంగానూ, మార్పులు చెందుతూనూ వ్యాప్తిస్తుంటాయి. లిఖిత సాహిత్యం మీద జానపదసాహిత్యం ప్రభావం లేకుండా ఉండదు. ఇవి రెండు పరస్పర ఆధారితాలు, జానపదుల మనస్తత్వం, ఆచారాల ప్రభావం, కుల నియమాలు ఇలా చాలా అంశాలు జానపద సాహిత్యం మీదనే కాకుండా లిఖిత సామిత్యం మీద ప్రభావాన్ని చూపుతాయి.

ఈ విధంగా కులపురాణాలు పురాణాలకు సమాంతరదృష్టి అన్న సుబ్బాచారి మాట కాదనలేనిది. ఇతివృత్తాలలో, కథా నిర్మాణాలలో, పాత్రచిత్రణలలో మూలాంశాలలో (మాటిఫ్స్) మనస్తత్వ చిత్రణలలో చాలా అంశాలు రెండింటిలోనూ సమానంగా ఉన్నాయి. జానపద ప్రక్రియలలో కులకథలు ఈ అంశాలన్నింటి వల్ల విశిష్ట స్థానాన్ని పొందాయి. కులాల ఆత్మాభిమానాన్ని నిలబెట్టడానికి నిలువెత్తు ఆధారాలుగా కులకథలు ఉపయోగపడ్డాయి. సామాజిక హోదాను పొందడానికి దోహదం చేసాయి. జానపద సాహిత్యం, కులకథలు అటు పురాణ లక్షణాలను, ఇటు కుల ఆచారాలను, సంప్రదాయాలను, కులవృత్తులను గౌరవించే బాధ్యత సమాజానికి ఉందని గుర్తు చేస్తున్నాయి. జాతి సంస్కృతిలో ఆచార సంప్రదాయాలు ప్రధాన అంశాలు. ఆచార సంప్రదాయాలు జాతి నడవడికను క్రమబద్దీకరిస్తాయి, భావ సమైక్య సాధనకు కృషి చేస్తాయి.

**ముగింపు :**

భారతీయ సంస్కృతీ సంప్రదాయాల మూలాలు జనపదాల్లో, జానపద సాహిత్యంలో, ముఖ్యంగా జానపద కథల్లో పరిరక్షించబడుతున్నాయి. అయితే జానపద కథలంటే అర్థం లేని అద్భుతాలతో, అంతులేని కల్పనలతో ఉంటాయనీ, శాస్త్రీయ విజ్ఞానమభివృద్ధి చెందిన ఈ కాలానికి అవి నిష్ప్రయోజనాలనీ చాలామంది విద్యావేత్తల అభిప్రాయం. ఆధునిక దృక్పథంతో పరిశీలిస్తే వీటిలో అద్భుతాలతోపాటు ఆధ్యాత్మిక బోధనలుంటాయి. మానవతా విలువలను పెంపొందించే ఉపదేశాలే జానపద కథావస్తువులుగా రూపుదిద్దుకొంటాయి. మానవ సంబంధాలను ప్రేమమయం చేసే సూక్తులే కథలుగా మలుచుకుంటాయి. రేపటి పౌరులను ఉత్తమ సంస్కృతీపరులుగా తీర్చిదిద్దే నీతులు, ధర్మాలే కథావస్తువులుగా రూపొందుతాయి. లిఖిత చరిత్ర చెప్పని సామాజిక మత పరిణామాలను దేవతల కథావస్తువులు వ్యక్తం చేస్తాయి. సామాన్యుల సాహసకృత్యాలు, పల్లె చరిత్రలు, చరిత్రకు సమగ్రతను సమకూరుస్తాయి. పల్లెల్లో రాయి రప్పకు, బావికీ, చెరువుకూ, ఊరికీ కథలుంటాయి. వీటినే 'ఐతిహ్యాలు' అంటారు. వీటిలో కల్పన ఎక్కువైనా, చరిత్ర కూడా కన్పిస్తుంటుంది.

సమాజాన్ని కట్టుదిట్టం చేసే కులాలనూ, కులవృత్తులనూ, కట్టుబాట్లనూ, వాటి పుట్టుపూర్వోత్తరాలనూ, ఔన్నత్యాన్ని తెలిపే కథలు కులాల ప్రాధాన్యతను తెలుపుతాయి. కుల కథలు కులాలన్నీ సమానమే అని బోధిస్తాయి. పనిలోని అలుపును మరవడానికీ, మనస్సును ఉల్లాసపర్చడానికీ వినోద కథలను కథనం చేస్తుంటారు. తరతరాలనుండీ వస్తున్న సంప్రదాయాలను ఆచారాలను వివరించడానికి, వాటి ప్రాధాన్యతను తెలుపడానికి కథలనల్లి కథకులు తర్వాతి తరాల వారికి చెబుతుంటారు. సమాజంలోని వివిధ రకాల మనస్తత్వాల వలనే జానపద కథలు కూడా వైవిధ్యభరితంగా ఉంటాయి. ఇవి తమ కథా కథన వైచిత్రివల్ల, వస్తు వైవిధ్యం వల్ల అనేక వేల సంవత్సరాల నుండీ మౌఖికంగానే జీవిస్తున్న వివిధ కులవృత్తుల కుల పురణాలను సంక్షిప్తంగా వివరించడం జరిగినది.

**ఆధార గ్రంథాలు :**


1. గౌడపురాణము (ద్విపద కావ్యం) మల్లికార్జున సిద్ధయోగి సేకరణ పరిష్కరణ, ప్రా॥ ననుమాస స్వామి, ఉదయశ్రీ పబ్లికేషన్స్, సికింద్రబాదు - 2006.
2. తెలుగులో కులపురాణాలు ఆశ్రిత వ్యవస్థ, డా.పి.సుబ్బాచారి సెంటర్ ఫర్ ఫోక్ కల్చర్ స్టడీస్ యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

3. సురాభాండేశ్వరొపాఖ్యానం (వచనం), శ్రీరాములు రెడ్డి పూతలపట్టు సేకరణ, విక్టోరియా జుబ్లీ ముద్రాక్షరశాల, చిత్తూరు, 1953.
4. తెలుగులో కులపురాణాలు, ఆశ్రితవ్యవస్థ, పులికొండ సుబ్బాచారి. 2000.
5. సుందరం ఆర్వీయస్, ఆంధ్రుల జానపద విజ్ఞానం, 1990
6. మోహన్.జి.యస్, జానపద విజ్ఞాన వ్యాసావళి, శ్రీనివాసా పబ్లికేషన్స్, మలయనూరు, 1981.
7. తెలుగు వారి జానపద కళారూపాలు, రాధాకృష్ణ మూర్తి, మిక్కిలినేని 2002
8. రామరాజు.బి, తెలుగు జానపద గేయ సాహిత్యము, 1958, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాద్.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# తరిగొండ వెంగమాంబ రచనల్లో - తిరుమల కొండల ఐతిహ్యాలు



డా॥. బండి జగన్నాథన్
తెలుగు అధ్యాపకులు, ఎస్వీ డిగ్రీ కళాశాల,అన్నమయ్య జిల్లా.
ఫోన్ : 9966143191.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

తరిగొండ వెంగమాంబ తన రచనలలో తిరుమల కొండకు గల వివిధ నామాలను వాటి వెనుక ఉన్న జానపద మరియు పౌరాణిక ఐతిహ్యాంలను ఎంతో అద్భుతంగా వర్ణించింది. ఒక వ్యక్తిని గురించి, స్థలమును గురించి, లేదా సంఘటనను గురించి సాంప్రదాయబద్ధంగా వివరించే పద్ధతిని ఐటిహ్యాం అని అంటారు. సాధారణంగా తిరుమల కొండలను "ఏడుకొండలు" అంటారు. కానీ వెంగమాంబ తన గ్రంథమైన"శ్రీ వెంకటాచలం మహత్యం"లో తిరుమల కొండలకు గల అనేక పేర్లను అద్భుతంగా వివరించబడింది. అవి:-చింతామణి పర్వతం, జ్ఞానాద్రి, తీర్థాచలం, పుష్కరశైలం, వృషభాద్రి, గురుడాత్రి, వెంకటాద్రి, శేషాద్రి, నారాయణాద్రి, నీలాద్రి, శ్రీనివాసాద్రి, నరసింహాద్రి, ఆనందాద్రి, అంజనాద్రి మొదలకు నామాలు మరియ ఐటిహ్యాలలో చక్కగా వర్ణించింది.

**కీలకాంశాలు :**

వాజ్మయం, ఐత్యాహం ఐటిహ్యాం, మౌఖిక, వృషభాత్రి, గరుడాద్రి, వెంకటాద్రి, శేషాద్రి, శేషతత్వం, స శేషాకృతి, నంజ నాద్రి.

**ప్రవేశిక :**

ఆంధ్ర వాజ్మయంలో వెలసిన కవయిత్రులలో తరిగొండ వెంగమాంబకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈమెను తెలుగు మీరాగా, మహాయోగినిగా, తత్వార్థ వివేకినిగా, పండితురాలిగా పిలుస్తారు. కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీనివాసుడిని నిరంతరం ధ్యానిస్తూ, అతనిపై అనేక రచనలు చేసి తెలుగు సాహిత్య లోకానికి అందించిన మహనీయురాలు.

**విషయ వివరణ :**

ఒక వ్యక్తిని గురించి, స్థలాన్ని గురించి లేదా సంఘటనను గురించి సాంప్రదాయబద్ధంగా వివరించే దాన్నే

'ఐతిహ్యం' అంటారు. ఐతిహ్యాన్ని ఆంగ్లంలో 'Legend' అని అంటారు. ఇవి పురాణాల కంటే చిన్నవిగా ఉండి పరిమిత పాదాంతరాలను కలిగి ఉంటాయి.ఇవి మౌఖికంగా ఒక తరం నుండి మరోతరానికి సంక్రమిస్తాయి. వీటిలోని విషయాలన్నీ యదార్థాలేనని చెప్పలేకపోయినప్పటికీ, జరిగాయని మనం నమ్మేవాటిని ఐతిహ్యాలుగా చెప్పవచ్చు.

**తిరుమల కొండలకు సంబంధించిన ఐతిహ్యాలు :**

సాధారణంగా తిరుమల కొండను "ఏడుకొండలు' అని అంటారు. కానీ వెంగమాంబ తన 'శ్రీ వేంకటాచల మాహాత్మ్యము' గ్రంథంలో ఈ కొండకు గల అనేక పేర్లను, వాటి వెనుక ఉన్న ఐతిహ్యాలను కింది విధంగా వర్ణించారు:

**చింతామణి పర్వతం :**

సంపదలను కోరుతూ సేవించే వారిని 'చింతామణి' వలె ఆదుకొని వారి కోరికలను తీరుస్తున్న పర్వతం కాబట్టి దీనికి చింతామణి పర్వతం పేరు వచ్చింది. ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 28, పద్యం 106)లో కింది విధంగా వర్ణించింది.

"చింతించిన యర్థము లిపు
డెంతని లేదనక జనుల కిచ్చుచునుండున్
సంతోషముగా నిందున
జింతామణి యనెడు పేరు శ్రీగిరి కొప్పెన్"

**జ్ఞానాద్రి**

పరిపూర్ణమైన జ్ఞానాన్ని కోరేవారికి జ్ఞానాన్ని అనుగ్రహించేది కాబట్టి దీనికి 'జ్ఞానాద్రి' అనే పేరు వచ్చింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 28, పద్యం 107)లో కింది విధంగా వర్ణించింది

"జ్ఞానం బించుక, గల్గిన
మానపు లందుండిరేని మఱి మఱి జ్ఞానం
బానాట వృద్ధి బొందును
దానన్ 'జ్ఞానాద్రి' యనగ ధరపై నొప్పెన్"

**తీర్థాచలం**

ఈ ఐతిహ్యానికి రెండు కారణాలు ఉన్నాయి: 1. అనేక తీర్థాలు ఉండే కొండకావడం వలన ఈ కొండకు 'తీర్థాచలం' అనే పేరు వచ్చింది. 2. కోరిన కోరికలను తీర్చే తీర్థాలకు నిలయమై ఉండటంవలన ఈ కొండకు 'తీర్థాచలం' అనే పేరు వచ్చింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 28, పద్యం 108)లో కింది విధంగా వర్ణించింది.

"అర్థముఖములకు కోర్కుల
　　సార్థకములు సేసి జనుల సంరక్షింపన్
దీర్థము లందుండుట నది
　　తీర్థాచలమనెడు పేర దోపితమయ్యెన్"

**పుష్కరశైలం**

వేంకటాచలంలో అనేకమైన పుష్కరిణులు ఉండటం చేత దీనికి 'పుష్కరశైలం' లేదా 'పుష్కరాద్రి' అనే పేర్లు వచ్చాయి.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 28, పద్యం 109)లో కింది విధంగా వర్ణించింది.

"నిష్కామ తపోధనులకు
బుష్కలముగ స్నాన పాన పూజ లొనర్పన్
బుష్కరిణులు గల వందున
బుష్కరశైలం బనంగ భూమిని వెలసెన్"

**వృషభాద్రి**

పూర్వం 'వృషభాసురుడు' అనే వారు వేంకటాచలంలో తపస్సు చేసిముక్తిని పొందడం వల్ల ఈ కొండకు 'వృషభాద్రి' అనే పేరు వచ్చింది. ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం' (పుట 28, పద్యం 110)లో కింది విధంగా వర్ణించింది.

"మును వృషభాసుర్ఁడనియెడి
యనిమిష కంటకన్ఁడు దాని యందుండి తపం
బొనరించిన కారణమున
ననఘా! వృషభాద్రి పేర నవనిన్ వెలసెన్"

**గరుడాచలం (గరుడాద్రి)**

శ్రీమహావిష్ణువు హిరణ్యాక్షుడిని వరాహరూపంలో సంహరించిన తర్వాత, గరుత్మంతుణ్ణి పిలిచి వైకుంఠం నుండి తన క్రీడాద్రిని భూమికి తీసుకురమ్మని ఆదేశిస్తాడు. గరుత్మంతుడు ఆ విధంగా క్రీడాద్రిని తేవడం వల్ల దీనికి 'గరుడాచలం' అనే పేరు వచ్చింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 28, పద్యం 122)లో కింది విధంగా వర్ణించింది.

"గురుతర వైకుంఠంబున
నిరవుగ నున్నట్టి దాని నీ భూస్థలికిన్
గరుటామంతుడు దెచ్చుట
నరుదుగ నది గరుడాద్రి యన విలసిల్లెన్"

**వేంకటాచలం (వేంకటాద్రి)**

దీనికి జనవ్యవహారంలో రెండు రకాల ఐతిహ్యాలు ఉన్నాయి:

1. 'వేం' అనగా సమస్త పాపాలు, 'కటః' అనగా దహించునది. సమస్త పాపాలను దహించే క్షేత్రం కాబట్టి 'వేంకటాచలం' అయింది.
2. 'వేం' అనగా అమృతత్వం, 'కటః' అనగా ఐశ్వర్యం. అమృతత్వాన్ని, ఐశ్వర్యాన్ని ప్రసాదించేది కాబట్టి 'వేంకటాద్రి' అయింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 31, పద్యం 125)లో కింది విధంగా వర్ణించింది.

"అమరఁగా వకార మమృత బీజము, కట
ములును సంపదర్థముల వెలుంగు;
నట్టిమరీఁడు గూడి యమృత సంపద లిచ్చు
నందుచేత వేంకటాద్రి యయ్యె"

**శేషాచలం (శేషాద్రి)**

వాయుదేవునితో జరిగిన యుద్ధంలో ఆదిశేషుడు ఓడిపోయి చింతిస్తుండగా, శ్రీనివాసుడు వచ్చి అతడిని ఓదార్చి

తన ఆభరణంగా, పాన్పుగా, పీఠంగా, గొడుగుగా చేసుకుంటాననిఅభయమిచ్చి, ఈ క్షేత్రం నీ పేరుతో శేషాచలం (శేషాద్రి)'ప్రసిద్ధి చెందుతుందని వరమిచ్చాడు.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 30, పద్యం 123)లో కింది విధంగా వర్ణించింది.

"శేషాకృతితో నమరి వి
శేషత్వము నొంది సర్వశేషిని దనపై
భూషణముగ నిపికొనుటను
శేషాచలమనగ భూప్రసిద్ధంబయ్యెన్"

**నారాయణాద్రి (నారాయణాచలం)**

పూర్వం 'నారాయణుడు' అనే బ్రాహ్మణ భక్తుడు స్వామివారి పుష్కరిణీ తీరాన తపస్సు చేసి హరిని మెప్పించాడు. ఈ క్షేత్రం తన పేరుతో ప్రసిద్ధి చెందాలని ఆయన కోరుకోగా స్వామి అనుగ్రహించి ఇప్పటినుంచి ఈ కొండ 'నారాయణద్రి'గా విరాజుల్లుతుందని పరమిచ్చాడు.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 29, పద్యం 112)లో కింది విధంగా వర్ణించింది.

"నారాయణ్బుఁడను విప్రుం
డారూఢిగఁ దపముసేసి హరి మెప్పించెన్
ధారుణిఁ దత్కారణమున
నారయ నారాయాణాద్రి యన ఘనమయ్యెన్"

**నీలాద్రి (నీలగిరి)**

పూర్వం 'నీలుడు' అనే ముని (లేదా జానపదుల ప్రకారం 'నీలుడు' అనే వానరుడు) ఇక్కడ తపస్సు చేసి నివసించడం వల్ల దీనికి 'నీలాద్రి' అనే పేరు వచ్చింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 29, పద్యం 117)లో కింది విధంగా వర్ణించింది.

"మును నీలుండను పేరిటి
వనచరుడా శైలమున నివాసముచేసెన్
గనుకన్ నీలగిరీంద్రం
బనగా విఖ్యాతి బొందె నది ధరమీదన్"

**శ్రీనివాసాద్రి (శ్రీనివాసపర్వతం)**

శ్రీమహాలక్ష్మిని తన వక్షఃస్థలంలో వ్యూహలక్ష్మిగా ధరించి, శ్రీమన్నారాయణుడు "శ్రీనివాసుడు"గా తిరుమలలో దర్శనమిస్తుండటం వల్ల దీనికి 'శ్రీనివాసాద్రి (శ్రీనివాసపర్వతం)' పేరు వచ్చింది. ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 30, పద్యం 118)లో కింది విధంగా వర్ణించింది.

"శ్రీకి నివాసంబై, భూ
లోకములో మానవులు విలోకింప మహా
శ్రీకర్పుఁడై హరి యుండఁ గఁ
బ్రాకటముగ శ్రీనివాసపర్వతమయ్యెన్"

**వృషాద్రి (వృషాచలం)**

ధర్మదేవత కోరిక మేరకు శ్రీనివాసుడు వరం ఇవ్వడం, అలాగే 'వృషం' (ధర్మం) కూడా ఇక్కడ తపస్సు చేయడం

వల్ల దీనికి 'వృషాద్రి' లేదా 'వృషాచలం' అనే పేరు వచ్చింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం' (పుట 31, పద్యం 124)లో కింది విధంగా వర్ణించింది.

"అధిక ధర్మములకు నాటపట్టయి ధర్మ
సిద్ధ బ్రజకు గలుగఁ జేయుచుండు
నందుచే వృషాద్రి యను నామధేయం
దాని కొప్పు చుండు ధరణిమెఱెద"

**నరసింహాద్రి**

ప్రహ్లాదవరదుడైన శ్రీనరసింహస్వామి హిరణ్యకశిపుణ్ణి సంహరించి, ప్రహ్లాదుడిని కరుణించిన దివ్యక్షేత్రంకావడం వల్ల దీనికి 'నరసింహాద్రి' అని పేరు వచ్చింది.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 29, పద్యం 114)లో కింది విధంగా వర్ణించింది.

"నరసింహం డాదితిసుద్నుఁ
నరుడుగ ఖండించి యచట నా ప్రహ్లాదుం
గరుణను బ్రోచిన కతమున
నరసింహ గిరీంద్ర మనెడి నామము గల్గెన్"

**ఆనందాచలం (ఆనందాద్రి)**

శ్రీమహాలక్ష్మి శ్రీనివాసుని వక్షఃస్థలంలో ఉండి భక్తులకు సంపదలను ఇస్తూ, ఆనందింపజేయడం వల్ల ఈ క్షేత్రానికి' ఆనందాచలం (ఆనందాద్రి)' పేరు వచ్చింది. ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం' (పుట 30, పద్యం 119)లో కింది విధంగా వర్ణించింది.

"శ్రీనినురంబున నిడికొని
శ్రీ నారాయణుడు ప్రజకు సిరులిచ్చుచు నం
దానందించుచు నుండఁగ
నాందాచల మనంగ నగ్గిరి యొప్పెన్"

**అంజనాద్రి**

పూర్వం అంజనాదేవి ఈ క్షేత్రంలో ఘోర తపస్సు చేసి, హనుమంతుడిని పుత్రుడిగా పొందడం వల్ల దేవతలంతా కలిసి ఈ కొండకు 'అంజనాద్రి' అని పేరు పెట్టారు.ఈ ఐతిహ్యాన్ని వెంగమాంబ 'శ్రీ వేంకటాచల మహత్యం'(పుట 29, పద్యం 115)లో కింది విధంగా వర్ణించింది.

"అంజనాదేవి తపము ముందచట జేసి
పొసఁగ హనుమంతుడను వరపుతఁగ్రాంచె
నపుడు దేవతలెల్ల సహాయు లగుచు
నా గిరికి 'నంజనాద్రి' రమర నిడిరి"

**ఉపసంహారం**

ఈ విధంగా తరిగొండ వెంగమాంబ తన రచనలలో తిరుమల కొండకు గల వివిధ నామాలను, వాటి వెనుక ఉన్న జానపద మరియు పౌరాణిక ఐతిహ్యాలను ఎంతో అద్భుతంగా వర్ణించారు. లోకంలో కేవలం 'ఏడుకొండలు'

అనే పేరు మాత్రమే ఎక్కువగా ప్రచారంలో ఉన్నప్పటికీ, వెంగమాంబ తిరుమల కొండను ఇన్ని రకాల పేర్లతో అభివర్ణించడం ఆమె సాహిత్య ప్రతిభకు, క్షేత్ర మహాత్మ్య పరిజ్ఞానానికి నిదర్శనం.

**ఆధార గ్రంథాలు :**


1. శ్రీ వెంకటాచల మహత్యము - తరిగొండ వెంగమాంబ
2. ఏడుకొండలు - డా. జూలకంటి బాలసుబ్రమణ్యం
3. ఆంధ్రుల జానపద విజ్ఞానం - డా. ఆర్ వి ఎస్ సుందరం
4. చిత్తూరు జిల్లా జానపద విజ్ఞానం - డా. పేటా శ్రీనివాసులు రెడ్డి
5. జానపద విజ్ఞానాధ్యయనం - డా. జి ఎస్ మోహన్


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# కందుకూరి వీరేశలింగం - సాహిత్యం, సంస్కరణలు : పరిశీలన



డా॥. లక్కరాజు అర్జునరావు

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026


## సారాంశం

కందుకూరి వీరేశలింగం (1848-1919) దక్షిణ భారతదేశ మేధో, సాంస్కృతిక చరిత్రలో మహోన్నత సంస్కర్తగా విశిష్ట స్థానం పొందారు. తన సాహిత్యం ద్వారా సామాజిక సంస్కరణలకు నాంది పలికారు. పాత్రికేయత, కల్పిత సాహిత్యాన్ని వ్యూహాత్మకంగా వినియోగించారు. దీని ద్వారా ఆయన తెలుగు సాహిత్యాన్ని నైతిక విమర్శకు, సామాజిక జోక్యానికి చురుకైన సాధనంగా మలిచారు. ఈ పరిశోధనా వ్యాసం వలస పాలన కాలంలోని దక్షిణ భారతదేశంలో సంఘసంస్కరణకు సాధనాలుగా వీరేశలింగం వినియోగించిన సాహిత్య వ్యూహాలను చర్చిస్తుంది. ముఖ్యంగా పాత్రికేయత, కల్పిత సాహిత్యం, వ్యంగ్యరచన, యథార్థవాద కథన శైలిని పరిశీలిస్తుంది. అలాగే వీరేశలింగం అనుసరించిన ముద్రణాధారిత సంస్కరణ పద్ధతులను పరిశీస్తుంది. సమకాలీన డిజిటల్ జర్నలిజం, సామాజిక మాధ్యమాలు, కథనాధారిత ఉద్యమాల వంటి ఆధునిక సమాచార మాధ్యమాలతో తులనాత్మకంగా విశ్లేషిస్తుంది. సాహిత్యాన్ని సంఘసంస్కరణతో సమన్వయపరచిన సాహితీవేత్త వీరేశలింగం.ఈయన నైతిక సమాచార ప్రసారం, లింగ సమానత్వం, హేతుబద్ధ ప్రజాచర్చల అభివృద్ధికి నేటి సమాజంలోనూ శాశ్వతమైన ఆదర్శ నమూనాగా నిలుస్తుందని ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుంది.



## ముఖ్య పదాలు

పాత్రికేయత, కల్పిత సాహిత్యం, సామాజిక సంస్కరణ, ఆధునిక మాధ్యమాలు, స్త్రీ సాధికారత.


## పరిచయం

సాహిత్యం, సామాజిక సంస్కరణల మధ్య సంబంధం ఆధునిక భారతదేశ మేధో చరిత్రలో పునరావృతమవుతూ వచ్చిన ముఖ్యమైన అంశం. పంతొమ్మిదవ శతాబ్దంలో ముద్రణా సంస్కృతి (ప్రతీఅత్ జబశ్రీబతీవ) అభివృద్ధి చెందడంతో రచయితలు, సంస్కర్తలు నేరుగా సామాజిక జీవితంలో జోక్యం చేసుకునే అవకాశం లభించింది. ఫలితంగా సాహిత్యం

కేవలం వినోద సాధనంగా కాకుండా, ప్రజలను ఒప్పించే, విమర్శించే మరియు చైతన్యపరిచే శక్తివంతమైన మాధ్యమంగా రూపాంతరం చెందింది. దక్షిణ భారతదేశంలో కందుకూరి వీరేశలింగం సాహిత్యాన్ని సామాజిక సంస్కరణల కోసం వ్యవస్థీకృతంగా వినియోగించిన తొలి సంస్కర్తలలో ప్రముఖుడిగా నిలిచారు. కేవలం సాహిత్య సౌందర్యానికే పరిమితమైన రచయితలతో పోలిస్తే, వీరేశలింగం పాత్రికేయతను, కల్పిత సాహిత్యాన్ని సామాజిక మార్పుకు సాధనాలుగా చైతన్యపూర్వకంగా ఉప యోగించారు. ఆధునిక తెలుగు సాహిత్యానికి ఆద్యుడిగా ఆయన చేసిన సేవలతో పాటు, రచన యొక్క సామాజిక ప్రయోజనం గురించి ఆయనకు ఉన్న స్పష్టమైన దృక్పథం కూడా ఆయన ప్రాధాన్యాన్ని మరింత పెంచింది. పాత్రికేయతను హేతుబద్ధమైన చర్చలకు వేదికగా, కల్పిత సాహిత్యాన్ని నైతిక విద్యకు సాధనంగా ఆయన భావించారు. ఈ రెండు ప్రక్రియల ద్వారా ఆయన పితృస్వామ్య విలువలను, మత ఛాందసత్వాన్ని మరియు సామాజిక అన్యాయాలను సవాలు చేశారు. ఈ పరిశోధనా వ్యాసం వీరేశలింగం ఉపయోగించిన సాహిత్య వ్యూహాలను పరిశీలించడంతో పాటు, ప్రజాభిప్రాయాన్ని, సామాజిక విలువలను ప్రభావితం చేయడంలో మాధ్యమాలు ఇప్పటికీ కీలకపాత్ర పోషిస్తున్న సమకాలీన సమాజంలో వాటి ప్రాసంగికతను విశ్లేషిస్తుంది.

## చారిత్రక మరియు మేధోపరమైన నేపథ్యం

### వలసవాద ఆధునికత మరియు ముద్రణా సంస్కృతి

పంతొమ్మిదవ శతాబ్దపు దక్షిణ భారతదేశంలో వలసవాద విద్యా వ్యవస్థ, ముద్రణా సాంకేతికత మరియు ప్రాంతీయ భాషా పాత్రికేయత గణనీయంగా విస్తరించాయి. ఈ పరిణామాలు కొత్త ప్రజా వర్గాల ఆవిర్భావానికి దోహదపడి, సంస్కరణవాద ఆలోచనల వ్యాప్తికి అనుకూల పరిస్థితులను సృష్టించాయి. ముద్రణా సంస్కృతి సంప్రదాయం మరియు ఆధునికత మధ్య సంభాషణలు, చర్చలు మరియు సమన్వయాలు జరిగే కీలక వేదికగా మారింది. వీరేశలింగం జ్ఞానోదయ (Enlightenment) హేతువాదం, బెంగాల్, మహారాష్ట్ర ప్రాంతాల్లో జరిగిన సంస్కరణ ఉద్యమాల ప్రభావానికి లోనయ్యారు. ముఖ్యంగా రాజా రామమోహన్ రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ఆలోచనలు ఆయనపై ప్రభావం చూపాయి. అయితే, సంస్కరణలకు తెలుగు భాషనే ప్రధాన సాధనంగా ఉపయోగించడం ద్వారా ఆయన ప్రత్యేకతను చాటుకున్నారు. దీనివల్ల సామాజిక విమర్శ మరియు సంస్కరణ భావాలు ప్రాంతీయ ప్రజలకు సులభంగా చేరువయ్యాయి.

### సామాజిక ఛాందసత్వం మరియు సంస్కరణల అవసరం

బాల్యవివాహాలు, వితంతు పునర్వివాహ నిషేధం మరియు మహిళలకు విద్యను నిరాకరించడం వంటి ఆచారాలు పంతొమ్మిదవ శతాబ్దపు తెలుగు సమాజంలో బలంగా పాతుకుపోయి ఉన్నాయి. ఈ సంప్రదాయాలను మత గ్రంథాల ఎంపిక చేసిన వ్యాఖ్యానాల ద్వారా సమర్థించేవారు. వీరేశలింగం సామాజిక అణచివేతకు మూలకారణాలుగా అజ్ఞానం మరియు మూఢనమ్మకాలను గుర్తించారు. వాటిని ఎదుర్కొనేందుకు హేతుబద్ధమైన చర్చలను మరియు సాహిత్య ప్రబోధాన్ని ప్రధాన సాధనాలుగా వినియోగించారు.

## సామాజిక సంస్కరణల వ్యూహంగా పాత్రికేయత

### పత్రికలు మరియు ప్రజా చర్చా వేదిక నిర్మాణం

వీరేశలింగం నిర్వహించిన లివివేకవర్ధిని మరియు చింతామణి వంటి పత్రికలు తెలుగు ప్రజా చర్చా వేదిక (Public Sphere) నిర్మాణంలో కీలక పాత్ర పోషించాయి. ఈ పత్రికలలో సామాజిక ఆచారాలు, స్త్రీ విద్య, మతం, నైతిక విలువలు వంటి అంశాలపై వ్యాసాలు, సంపాదకీయాలు, చర్చలు ప్రచురించబడేవి. ఫలితంగా పాత్రికేయత కేవలం సమాచార ప్రసార సాధనంగా కాకుండా, విమర్శనాత్మక చర్చలకు మరియు సామాజిక అవగాహనకు వేదికగా

మారింది. సంభాషణకు, భిన్నాభిప్రాయాలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వీరేశలింగం పాత్రికేయత హేతుబద్ధమైన విచారణ సంస్కృతిని పెంపొందించింది. పాఠకులు సంప్రదాయాలను ప్రశ్నిస్తూ, సామాజిక ఆచారాలను హేతువు మరియు నైతికతల ఆధారంగా విశ్లేషించేందుకు ప్రేరేపించబడ్డారు.

### నైతిక పాత్రికేయత మరియు సంస్కర్త బాధ్యత

పాత్రికేయతలో నైతిక బాధ్యతకు వీరేశలింగం అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. సంచలనాత్మకతను మరియు అతిశయోక్తి వాదనలను ఆయన తిరస్కరించారు. రచయితలు సమాజ శ్రేయస్సు మరియు సత్యాన్ని ప్రధాన లక్ష్యాలుగా పరిగణించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ దృక్పథం, వాణిజ్య ప్రయోజనాల కోసం నైతిక విలువలను పక్కనపెట్టే నేటి కొన్ని మీడియా సంస్థల విధానాలకు భిన్నంగా నిలుస్తుంది.

## నైతిక మరియు సామాజిక బోధనకు సాధనంగా కల్పిత సాహిత్యం

### తెలుగు సామాజిక నవల ఆవిర్భావం

వీరేశలింగం రచించిన రాజశేఖర చరిత్రములి తెలుగు గద్య సాహిత్యంలో తొలి సామాజిక నవలలలో ఒకటిగా విస్తృతంగా గుర్తించబడింది. పౌరాణిక కథనాల సంప్రదాయానికి భిన్నంగా, ఈ నవల మూఢనమ్మకాలు, నైతిక కపటత్వం వంటి సమకాలీన సామాజిక సమస్యలను ప్రస్తావించింది. కథన యథార్థవాదం (Narrative Realism) ద్వారా వ్యక్తిగత సంస్కరణ సామాజిక పురోగతికి ఎలా దోహదపడుతుందో వీరేశలింగం చూపించారు.

### కథన వ్యూహాలు మరియు సంస్కరణవాద భావజాలం

పాత్రల చిత్రణ, కథా వికాసం మరియు బోధనాత్మక కథన పద్ధతులను ఉపయోగించి పాఠకులను నైతిక ఆత్మ పరిశీలన వైపు వీరేశలింగం నడిపించారు. కల్పిత సాహిత్యం ద్వారా సామాజిక సమస్యలను మానవీయ కోణంలో చూపించి, సంస్కరణలను భావోద్వేగపూర్వకంగా ప్రజలకు చేరువ చేశారు. ఈ విధానం ఆధునిక కథనాధారిత ఉద్యమాలకు (Narrative Activism) సమానంగా ఉంటుంది. నేటి కాలంలో కూడా కథల ద్వారా సానుభూతిని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇదే వ్యూహం ఉపయోగించబడుతోంది.

## వ్యంగ్యం, నాటకం, ఛాందసత్వంపై విమర్శ

వీరేశలింగం సంస్కరణోద్యమంలో వ్యంగ్యం ఒక ముఖ్యమైన ఆయుధంగా పనిచేసింది. లిబ్రహ్మ వివాహములి వంటి నాటకాల ద్వారా మహిళా విద్యకు వ్యతిరేకంగా ఉన్న ఛాందసవాదుల ధోరణిని ఆయన ఎద్దేవా చేశారు. ప్రత్యక్ష ఘర్షణకు దిగకుండా, ఛాందసవాదంలోని వైరుధ్యాలను బయటపెట్టడానికి వ్యంగ్యం ఆయనకు సమర్థమైన సాధనంగా మారింది. తద్వారా సంస్కరణల పట్ల ఏర్పడే ప్రతిఘటనను తగ్గించగలిగారు. నాటక కళ ప్రదర్శనా స్వభావం సంస్కరణ భావాలను అక్షరాస్యత తక్కువగా ఉన్న లేదా నిరక్షరాస్యులైన ప్రజలకు కూడా చేరవేసింది. ప్రజా ప్రదర్శనల ద్వారా సామాజిక విమర్శ ఒక సామూహిక అనుభవంగా మారి, సాహిత్యం సామాజిక బోధన సాధనంగా ఉన్న పాత్రను మరింత బలపరిచింది.

## పరస్పరపూరక వ్యూహాలుగా పాత్రికేయత మరియు కల్పిత సాహిత్యం

వీరేశలింగం చేసిన అత్యంత వినూత్నమైన కృషి పాత్రికేయత మరియు కల్పిత సాహిత్యాన్ని సమన్వయపరచడంలో కనిపిస్తుంది. పాత్రికేయత హేతుబద్ధమైన చర్చలకు నాంది పలికితే, కల్పిత సాహిత్యం కథల ద్వారా సంస్కరణ విలువలను బలపరిచింది. ఈ ద్వంద్వ వ్యూహం సామాజిక సమస్యలపై నిరంతర చర్చకు దోహదపడటమే కాకుండా, బహుస్థర సంస్కరణవాద చర్చా వేదికను సృష్టించింది.?

### మహిళా విద్య

మహిళా విద్య సామాజిక పురోగతికి అత్యవసరమని వీరేశలింగం నిరంతరం వాదించారు. విద్య పొందిన మహిళలు

కుటుంబ సామరస్యాన్ని దెబ్బతీస్తారనే అప్పటి ప్రబలమైన అభిప్రాయాలను ఆయన తన రచనల ద్వారా ఖండించారు. దానికి బదులుగా విద్యావంతులైన మహిళలను హేతుబద్ధంగా ఆలోచించే, నైతిక విలువలను ఆచరించే వ్యక్తులుగా చిత్రించారు.

**వితంతు పునర్వివాహం మరియు సామాజిక ధైర్యం**

వితంతు పునర్వివాహానికి మద్దతుగా వీరేశలింగం చేపట్టిన సాహిత్య ప్రచారం మతగ్రంథాల పునర్వ్యాఖ్యానాన్ని మరియు నైతిక తర్కాన్ని సమన్వయపరిచింది. తెలుగు ప్రాంతంలో తొలి వితంతు పునర్వివాహాన్ని నిర్వహించడంలో ఆయన పోషించిన పాత్ర, సమాజాన్ని సంస్కరణలకు సిద్ధం చేయగల సాహిత్య శక్తిని ప్రతిబింబిస్తుంది.[7]

**తులనాత్మక విశ్లేషణ: వీరేశలింగం మరియు ఆధునిక మాధ్యమాలు**

**ముద్రిత పాత్రికేయత మరియు డిజిటల్ మాధ్యమాలు**

వీరేశలింగం పత్రికలు హేతుబద్ధమైన చర్చలకు వేదికలుగా పనిచేశాయి. ఇవి నేటి అభిప్రాయ ప్రధాన జర్నలిజానికి కొంతవరకు సమానంగా ఉన్నాయి. అయితే నేటి డిజిటల్ మీడియా వ్యవస్థ వేగం, సమాచార విచ్ఛిన్నం మరియు అల్గోరిథమ్ ఆధారిత వ్యాప్తి వంటి లక్షణాలతో నిండి ఉంది. ఈ నేపథ్యంలో ఆలోచనాత్మక చర్చలు మరియు నైతిక బాధ్యతపై వీరేశలింగం ఉంచిన ప్రాధాన్యం, డిజిటల్ సంచలనాత్మకతకు ఒక సమతౌల్య దృక్పథాన్ని అందిస్తుంది.

**కల్పిత సాహిత్యం, సినిమా మరియు కథనాధారిత ఉద్యమాలు**

నైతిక బోధన సాధనంగా వీరేశలింగం వినియోగించిన కల్పిత సాహిత్యం, నేటి సినిమాలు, వెబ్ సిరీస్‌లు మరియు డిజిటల్ కథనాలలో కనిపించే సామాజిక చైతన్య దృక్పథానికి సమానంగా ఉంది. లింగ వివక్ష, కుల వివక్ష మరియు సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రస్తావించే ఆధునిక కథనాలు కూడా వీరేశలింగం నవలల మాదిరిగానే సామాజిక సమస్యలను మానవీయ కోణంలో చూపించి ప్రజల్లో సానుభూతిని పెంపొందించడానికి ప్రయత్నిస్తాయి.

**తప్పుడు సమాచార యుగంలో హేతువాదం**

మూఢనమ్మకాలపై వీరేశలింగం చేసిన విమర్శలు నేటి తప్పుడు సమాచారం (Misinformation) మరియు కుహన శాస్త్రం (Pseudoscience) విస్తరిస్తున్న కాలంలో మరింత ప్రాసంగికంగా కనిపిస్తాయి. హేతుబద్ధమైన విచారణపై ఆయన ఉంచిన ప్రాధాన్యం బాధ్యతాయుతమైన మీడియా వ్యవహారాలు మరియు విమర్శనాత్మక అక్షరాస్యత అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది.

**పరిమితులు మరియు విమర్శనాత్మక దృక్పథాలు**

వీరేశలింగం సంస్కరణ కార్యక్రమాలు విప్లవాత్మకమైనవే అయినప్పటికీ, అవి ప్రధానంగా ఉన్నత కుల హిందూ సమాజ సమస్యలపైనే కేంద్రీకృతమయ్యాయి. కుల అణచివేత మరియు ఆర్థిక అసమానత వంటి అంశాలకు పరిమిత స్థాయిలో మాత్రమే ప్రాధాన్యం లభించింది. అయినప్పటికీ, హేతువాదం మరియు మహిళా సంస్కరణలపై ఆయన ఉంచిన దృష్టి తరువాతి కాలంలో వచ్చిన మరింత విస్తృతమైన సామాజిక ఉద్యమాలకు పునాది వేసింది.

**వారసత్వం మరియు సమకాలీన ప్రాసంగికత: మీడియా సిద్ధాంతాల దృక్పథం**

కందుకూరి వీరేశలింగం వారసత్వం తెలుగు సాహిత్య చరిత్ర మరియు ప్రాంతీయ సామాజిక సంస్కరణల పరిధిని దాటి, మీడియా, సమాచార ప్రసారం మరియు ప్రజా చర్చల విస్తృత సిద్ధాంతపరమైన చట్రంలో కూడా ముఖ్యమైన స్థానాన్ని పొందింది. జుర్గెన్ హాబర్మాస్ ప్రతిపాదించిన "ప్రజాచర్చా వేదిక" (Public Sphere) సిద్ధాంతం ద్వారా వీరేశలింగం పాత్రికేయత, సాహిత్య కార్యకలాపాలను అర్థం చేసుకోవచ్చు. హాబర్మాస్ అభిప్రాయం ప్రకారం హేతుబద్ధమైన విమర్శనాత్మక చర్చలు ప్రజల్లో సమాచారపూర్వక అభిప్రాయాలను నిర్మిస్తాయి. వీరేశలింగం పత్రికలు

వలసకాల దక్షిణ భారతదేశంలో అలాంటి ప్రజా చర్చా వేదికలుగా పనిచేశాయి. అవి నైతిక తర్కం, సామాజిక విమర్శ మరియు పౌర చైతన్యాన్ని ప్రోత్సహించాయి. మాన్యుయెల్ కాస్టెల్స్ ప్రతిపాదించిన "నెట్‌వర్క్ సమాజం" (Network Society) సిద్ధాంతం ప్రకారం వీరేశలింగం సాహిత్య ఉద్యమం "సమాచార శక్తి" (Communication Power) ప్రారంభ రూపంగా భావించవచ్చు. పంతొమ్మిదవ శతాబ్దపు ముద్రణా సంస్కృతి పరిమితుల మధ్య పనిచేసినప్పటికీ, ఆయన పత్రికలు, కరపత్రాలు మరియు బహిరంగ ప్రదర్శనల ద్వారా సంస్కరణ భావాల సమాచార నెట్‌వర్క్‌ను నిర్మించగలిగారు. ఈ నెట్‌వర్క్‌లు పితృస్వామ్య ఆధిపత్యం, మత ఛాందసత్వం, జ్ఞానసంబంధ అన్యాయాలను సవాలు చేసే ప్రత్యామ్నాయ కథనాలను వ్యాప్తి చేశాయి. కాస్టెల్స్ దృక్పథంలో, సామాజిక విలువలను ప్రభావితం చేయడంలో సాంస్కృతిక సృష్టికర్తలు ఎంత ముఖ్యమైన పాత్ర పోషించగలరో వీరేశలింగం ఉదాహరణ స్పష్టంగా చూపిస్తుంది.

నేటి డిజిటల్ మీడియా ప్రపంచంతో పోల్చినప్పుడు వీరేశలింగం నమూనా ప్రాసంగికత మరింత స్పష్టమవుతుంది. ఆధునిక మీడియా అపూర్వమైన వేగం, విస్తృతిని అందించినప్పటికీ, అల్గోరిథమ్ ఆధారిత వ్యాప్తి, సమాచార విచ్ఛిన్నం మరియు భావోద్వేగ ధ్రువీకరణ కారణంగా హేతుబద్ధమైన చర్చలను బలహీనపరుస్తోంది. దీనికి విరుద్ధంగా, వీరేశలింగం సమాచార ప్రసారం నైతిక ఉద్దేశం మరియు సంభాషణాత్మక భాగస్వామ్యంపై ఆధారపడింది. అంతిమంగా, ముద్రితమైనా డిజిటల్ అయినా మీడియా ప్రజాస్వామ్య విలువను పొందేది నైతిక బాధ్యత మరియు హేతుబద్ధ విమర్శతో మార్గనిర్దేశం చేయబడినప్పుడే అని వీరేశలింగం తన కార్యాచరణ ద్వారా నిరూపించారు.

వలసకాల సమాజంలోనూ, సమకాలీన సమాజంలోనూ సాహిత్యం మరియు పాత్రికేయత సామాజిక జవాబుదారీతనానికి ఎలా సాధనాలుగా మారగలవో ఆయన రచనలు స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.

**ముగింపు**

కందుకూరి వీరేశలింగం పత్రికారచన, కల్పిత సాహిత్యాన్ని వ్యూహాత్మకంగా వినియోగించిన తీరు మహోన్నతమైనది. దక్షిణ భారతదేశంలో సాహిత్య ఆధారిత సామాజిక సంస్కరణలకు తొలి అడుగు. అత్యంత ప్రభావవంతమైన నమూనాలలో ఆయన కృషి ఒకటిగా నిలిచింది. ఆయన ముద్రణా సంస్కృతిని నైతిక విమర్శలకు, హేతుబద్ధ చర్చలకు వేదికగా మార్చారు. ఆయన సాహిత్యాన్నీ, సమాజాన్నీ మిళితం చేశారు. పాత్రికేయాన్ని, కల్పిత సాహిత్యం, వ్యంగ్యం, సామాజిక ఉద్యమాలను సమన్వయపరచిన ఆయన విధానం గొప్పది. అది సామాజిక మార్పులో మీడియా పాత్రను అర్థం చేసుకోవడానికి శక్తివంతమైన చట్రాన్ని అందిస్తుంది. తప్పుడు సమాచారం, అసమానతలు, నైతిక సంక్షోభాలతో పోరాడుతున్న నేటి ప్రపంచంలో కూడా వీరేశలింగం సంస్కరణ దృష్టి అత్యంత శక్తివంతంగా కొన సాగుతోంది.

**ఆధార గ్రంథాలు**


1. ఆరుద్ర, సమగ్ర ఆంధ్ర సాహిత్యం. హైదరాబాద్: తెలుగు అకాడమీ.
2. కందుకూరి వీరేశలింగం, స్వీయచరిత్రము. రాజమహేంద్రవరం: హితకారిణి సమాజము ప్రచురణ.
3. కందుకూరి వీరేశలింగం, ఆంధ్ర కవుల చరిత్ర. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ.
4. కందుకూరి వీరేశలింగం జీవిత విశేషాలు, సంఘ సంస్కరణోద్యమం.
5. కందుకూరి వీరేశలింగం, రాజశేఖర చరిత్రము, రాజమండ్రి, 1880.
6. కె. రామకృష్ణరావు, సోషల్ రిఫార్మ్‌మూమెంట్ ఇన్ ఆంధ్రా హైదరాబాద్ : తెలుగు విశ్వవిద్యాలయం,1998.

7. కె.ఎస్.మూర్తి, ఆంధ్రలో వితంతు పునర్వివాహ ఉద్యమం -1993.
8. నిడదవోలు వెంకటరావు, తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.
9. వకుళాభరణం రామకృష్ణ, కందుకూరి వీరేశలింగం. న్యూఢిల్లీ: నేషనల్ బుక్ ట్రస్ట్, 2008.
10. D. Anjaneyulu, Kandukuri Veeresalingam. New Delhi: Publications Division, Govt of India, 1976.
11. Sumit Sarkar, Modern India, 1885-1947, qÖ«&ó ©¢, eÖ«¿ù$T\HŽ, 1983.
12. Stuart Hall, The Work of Representation, in Representation, ed. Stuart Hall, London Sage 1997.
13. Sisikumar Das, A History of Indian Literature: 1800-1910. New Delhi: Sahitya Akademi.
14. Uma Chakravarti, Gendering Caste, Culcutta, 2003).
15. Velcheru Narayana Rao, Texts and Traditions in Telugu Literature, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, 2003.

★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# వి. ఆర్. రాసాని గారి కథలు – వస్తు వైవిధ్యం



డా॥. జి. అనసూయమ్మ
పాఠశాల సహాయకులు (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోవూరు, నెల్లూరు.
సంచారవాణి : 9391643916

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో అంగ్లభాషా ప్రభావంతో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ మార్పులు నవల, నాటిక, జీవిత చరిత్ర త మొదలగు ప్రక్రియలుగా తెలుగు సాహిత్యంలోకి వచ్చేలా చేశాయి. ఈ ప్రక్రియలతో పాటు వచ్చిన కథా ప్రక్రియ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసింది. సమాజంలోని దురాచారాలను రూపుమాపడానికి అనేక మంది రచయిత్రులు, రచయితలు కథను ఆయుధంగా మలుచుకున్నారు. సమాజాన్ని జలగల్లాగా పట్టి పీడిస్తూ సమాజాభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన అవినీతి అక్రమాలను, దుర్మార్గ దురాచారాలను, అంటరానితనాల పై తమ దైన శైలిలో రచనల ద్వారా వ్యతిరేకిస్తూ కథలు రాసి సమాజానికి హితోపదేశం కలిగిస్తున్నారు. అలాంటి వారిలో వి.ఆర్.రాసాని గారు కూడా ఒకరు. భౌతిక, సామాజిక, అంతర్గత జీవితాన్ని, ఆ జాతి సంస్కృతిని, నమ్మకాలను, తాత్త్వికతను ఔపోసాన పట్టి రచనలు చేస్తున్న ప్రముఖ కథా రచయితల్లో వి.ఆర్ రాసాని ఒకరు. వీరు రాసిన కథలల్లో వస్తువైవిధ్యాన్ని చిత్రీకరించడమే ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

**కీలక పదాలు :**

చీకటి కోణాలు, అక్షింతలు, వాస్తవికత, అగ్రవర్ణాలు, ఆధిపత్యం, అవరోధాలు, దీనస్థితి, అజ్ఞాతం, సేవాదృక్పథం, బసివిని, కులవృత్తి,

## 1. ప్రవేశిక :

వి.ఆర్. రాసాని శతాధిక కథలు రాశారు.'మట్టి బతుకులు','ముద్ర' వంటి విశిష్ట నవలలు రాశారు. వి.ఆర్. రాసానిగా తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులైన రాసాని వెంకట్రామయ్య చిత్తూరు వాసి. వీరు తన రచనల ద్వారా రాయలసీమ ప్రజల ఆకాంక్షల్ని, ఆవేదనల్ని, కష్టాలను, వివిధ కులాల సంస్కృతీ సంప్రదాయాల్ని చిత్రించారు.

అంతేగాకుండా బహుజన గిరిజన జీవితాల్లోని చీకటి కోణాలను తన సాహిత్యం ద్వారా వెలుగులోకి తీసుకువస్తున్న గొప్ప సాహితీవేత్త. వీరి సాహిత్యం సమాజాన్ని తట్టి లేపుతుంది. ఎందుకంటే వీరి కథల్లో రాయలసీమ ప్రజల జీవన విధానం ప్రతిబింబిస్తుంది. అట్టడుగు జీవితాలను ప్రత్యక్షంగా గమనించిన రాసాని గారు ఇతర రచయితల కంటే విలక్షణ దృక్పథంతో దళిత, బడుగు, బలహీన వర్గాల జీవితాల్ని ఆయన రచనల్లో వాస్తవికతతో ప్రతిబింబింపజేశారు.

**2. విషయ వివరణ :**

మూఢాచారాలు పురోగతికి అవరోధాలు. ముఖ్యంగా దళితుల్లో మాతమ్మ ఆచారానికి మూఢత్వం, నిరక్షరాస్యత, పేదరికం అనేవి ప్రధాన కారణాలు అనే విషయాన్ని వి.ఆర్. రాసానిగారి 'అక్షింతలు' కథలో తెలియజేశారు. బాల బసివినిగా మార్చబడిన భాగ్యమ్మ కథే 'అక్షింతలు'. భాగ్యమ్మను ఏడెనిమిదేళ్ళ వయసులో పెండ్లి బాజాలతో బసివినిగా మారుస్తారు. తన మేనత్త కొడుకు తంగమణికి, తన బాబాయి కూతురు అలివేలుకు అదే పెండ్లి బాజాల నడుమ పెళ్ళి జరుగుతుంది. కానీ భాగ్యమ్మ మాత్రం మాతమ్మ ఆచారానికి అన్యాయంగా బలైపోతున్న తన జీవితాన్ని, భవిష్యత్తును తలచుకొని దు:ఖిస్తూ తన చేతిలోని అక్షింతల్ని నేలకేసి కొడుతుంది. మాతమ్మ పేరుతో భాగ్యమ్మ ఊరుమ్మడి వేశ్యగా తయారవుతుంది. ఈ కథలో మాతమ్మ ఆచారానికి అన్యాయంగా బలైపోతున్న దళిత స్త్రీల జీవితాన్ని రచయిత చిత్రించారు. స్వార్థపూరితులైన భూస్వాములు, ఊరిపెద్దలు మానవత్వాన్ని మరచి సభ్యసమాజం సిగ్గుపడేలా మాతమ్మ ఆచారాన్ని బలవంతంగా నిలబెట్టుకుంటూ వస్తూ, ఆడపిల్లల జీవితాలను అన్యాయంగా చిదిమేస్తున్నారు. ఇది సభ్యసమాజం సిగ్గుపడే ఓ దుశ్చర్య. భూస్వాములు అనాగరిక ఆచారాల పేరుతో మానవ సంబంధాలను ఎలా మట్టి పాలు చేస్తున్నారో తెలియజేస్తుందీకథ.

అగ్రవర్ణాల ఆధిపత్యానికి నలిగిపోయిన దళిత జీవితానికి ప్రతీక. వి.ఆర్.రాసాని 'వీరజాటీ' కథ. అగ్రవర్ణాల వారి ఆధిపత్యపు పెత్తనం తమ కింది స్థాయి కులం వారు ఆర్థికంగా ఎదగడం సహించని నైజం. దాని వెనుక దాగి ఉన్న నిజం ఈ కథలో తారసపడుతుంది. అగ్రవర్ణ ఆధిపత్యానికి బలికాబడిన దళితుడైన కోటప్ప జీవితమే వీరజాటీ కథ. ఎండనక, వాననక, రేయనక, పగలనక డప్పుకొడుతూ ఆ డప్పుకనుగుణంగా వీరతాటితో దెబ్బలు తగలకుండా, నేర్పుతో కోటప్ప జీవనం సాగిస్తుంటాడు. కోటప్ప గంగమ్మను మోస్తూ డప్పు కొట్టి వీరతాడుతో శరీరాన్ని కొట్టుకుంటూ నడివీధిలో ప్రదర్శనలిస్తుంటాడు. ఇలా జీవనం కొనసాగించడం కష్టంగా ఉండడంతో తనకంటూ ఒక సొంతగూడును ఏర్పాటు చేసుకోవాలన్న ఆలోచన వస్తుంది. ఆ ఆలోచనతోనే వీరమనాయుడి దగ్గర వేలిముద్ర వేసి అయిదొందలు అప్పుతీసుకొని ఆ డబ్బుతో కోటప్ప పోడు భూమిని సాగుభూమిగా మార్చుకుంటాడు. ఆ వేలిముద్ర నెపంతో వీరమనాయుడు కుట్ర చేసి కోటప్ప సాగుచేసుకొన్న భూమిని వశం చేసుకొంటాడు. ఇందులో దళితులు భూస్వాముల చేతిలో ఏవిధంగా మోసపోతారో తెలుస్తుంది.

తరతరాలుగా సంక్రమించిన పేదరికంలో మగ్గిపోతూ బతుకు దెరువు కోసం వారి ఆచారాన్ని ఆసరాగా చేసుకొని హీనంగా, దీనంగా జీవిస్తున్న దళిత జీవితాన్ని వర్ణించే మరో కథ "చావుకూడు" కథ. శవం మీద పోసిన బియ్యాన్ని సంచిలో భద్రంగా మునిదాసప్ప దాచుకుంటాడు. చివరి కార్యక్రమంగా కాళ్ళు కట్టివేసిన కోడిని గుంతకు అటు ఇటు మూడుసార్లు తిప్పి దానిని కూడా కొడుకు శివదాసప్పకిస్తాడు. అంతటితో ఆ కార్యక్రమం ముగుస్తుంది. ఇక వారం దాకా తిండికి దిగుల్లేదు. ఈలోపు ఎవడో ఒకడికి చావు మూడక పోతుందా! నా కరువు తీరకపోతుందా! అనుకుంటూ ఆనందంగా మునిదాసప్ప సారా కొట్టుకు బయలుదేరుతాడు. అంటే ఒక వ్యక్తి చనిపోతే, ఆ చావుకు వచ్చే బియ్యమే జీవనాధారంగా బతికే దీనస్థితిని రచయిత ఈ కథలో చిత్రీకరించారు.

వి.ఆర్. రాసాని గారి 'పగటితారలు' కథలో ఎన్నోతరాల నుంచి వీధినాటక ప్రదర్శనలనే ప్రధాన వృత్తిగా చేసుకొని జీవించే వీధినాటక ప్రదర్శనకారులు గ్రామీణ బ్యాంకులో అప్పుచేసి, కరువుకు పంటలు పండక, అప్పులు తీర్చలేక

ఊరొదిలిపోతారు. బ్యాంకు వాళ్ళు వారిని గురించి వెదకడంతో అప్పులు తీర్చలేక అజ్ఞాతంలోకి వెళ్ళిన దీనస్థితిని ఈ కథలో వివరిస్తారు.

దళితుల సుప్రసిద్ధ కళ అయిన డప్పుల నృత్యాన్ని గురించి తెలిపే కథ వి.ఆర్. రాసాని 'హోమం' కథ. "కులాలను గుర్తింపజేసే ఈ విద్యలు మాకొద్దు" అంటూ దళితులు కొండ్రెడ్డి అనే భూస్వామి దాష్టీకానికి, దౌర్జన్యానికి తిరగబడి డప్పుల్ని అగ్నికి ఆహుతి చేసిన తీరును రాసాని గారు ఈ కథలో చిత్రించారు.

సిన్నాయుడు అనే దళితుడు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో వార్డు మెంబరుగా గెలుస్తాడు. కొండ్రెడ్డికి సిన్నాయుడిని చూస్తేనే తక్కువ జాతివాడన్న చిన్నచూపు."ఏం సిన్నాయుడు ఇక్కడికి వచ్చినారు. ఇంకో చెరువు ఏమైనా చూసుకున్నారా" అని అడుగుతాడు. ఈ చెరువులో మేము కూడా చేపలు పడతాం అంటాడు చిన్నాయుడు. మీరు చెరువులో చేపలు పడితే చేపలు సైతం మైలపడతాయంటాడు కొండ్రెడ్డి.

"మేం పీల్చి వదిలేసిన గాలే మీరు పీలుస్తావుంటారు. మరి ఆ గాలి మీ నెత్తుర్లో కలిసిపోయి, మీ నెత్తురు మైల కాలేదా?" అని సిన్నాయుడు అంటాడు. "వాళ్ళు మనలను వెలివేసినట్లే....మనమూ వాళ్ళను వెలేద్దాం....కుక్క తలవంటిది ఎబ్బులో ఒగబ్బుడు పనికొస్తుందంటారు. మనం దానికంటే గొప్పే. ఆమాట కొస్తే ఈలోకంలో శానామంది కంటే మనమే గొప్ప. మనతో కూడా వాళ్ళకు పనులుంటాయి. మంచికి, చెడుకీ మనం పోయి వాళ్ళకు సాయం చేయాల్సిందే గానీ, మనకు మాత్రం వాళ్ళు సాయపడరు. అందుకే వాళ్ళను మనమే యేలేసేస్తున్నాం అంతే?" అని సిన్నాయుడు చెబుతాడు.

"మనం ఇంకావురికీ డప్పులు కొట్టను పోవాల్సిన పని లేదు. కొమ్ములూదాల్సిన అవసరము లేదు. మన కులాలను గుర్తుకు తెచ్చే ఈ వాద్యాలూ మనం వదిలేస్తున్నాం. అందుకే మీ వాద్యాలన్నీ తీసుకురాండి కాల్చేద్దాం. ఇవి ప్రతినిత్యం మనల్ని అంటరానోళ్ళుగా....గుర్తుకు తెచ్చే వాద్యాలు. ఈ సమాజంలో నుంచీ మనల్ని వేరుచేసే విద్యలు మనకొద్దు. కులాలను గుర్తు పట్టించే ఈ విద్యలు వద్దే వద్దు వేసెయ్యండి" అంటూ అందరూ ఒక్కసారిగా తమ వస్తువులను మంటలలో కాల్చి వేస్తారు. సామూహికంగా దళితులంతా ఊరి అగ్రవర్ణాల వారిని వెలివేసి నిరసన తెల్పడం గొప్ప మార్పు. దళితుల జీవితాలలో వచ్చిన చైతన్యాన్ని రచయిత చిత్రించిన తీరు సామాజిక దృక్పథంతో సందేశాన్నిచ్చిన రాసాని గారి కథనం అద్వితీయం.

ఈ కథలో దళితులు తాగే నీరు, పీల్చేగాలిని సైతం లాగేసుకునే అగ్రవర్ణులపైన దళితులు తిరుగుబాటును ప్రదర్శిచుంట. తమ కులానికి చిహ్నంగా ఉన్నటువంటి వస్తువులను పారవేసి, కులవృత్తిని నిరసించడం. దళితులు అందరూ ఏకమై తమ వృత్తులను విడిచిపెట్టి చైతన్యవంతులుకావడం ఈ కథలో కొసమెరుపు.

పైన వివరించిన కథల్లో 'అక్షింతలు' కథ మాతమ్మ ఆచారానికి అన్యాయంగా బలైపోయిన భాగ్యమ్మ జీవితాన్ని చిత్రిస్తుంది. 'వీరజాటీ' కథ అగ్రవర్ణ ఆధిపత్యానికి బలైపోయిన దళితుడు కోటప్ప జీవితాన్ని 'చావుకూడు' కథ పేదరికానికి తోడు దళితుడైన దాసప్ప అనుభవించే కటిక దరిద్ర్యాన్ని చిత్రిస్తుంది. 'పగటితారలు' కథ నమ్ముకున్న కులవృత్తిని వదిలివేసి, పొలం పండించుకొని బతకాలనే వీధినాటక ప్రదర్శనకారుల జీవితాల్ని కరువు అజ్ఞాతంలోకి పంపిన వైనాన్ని చిత్రీకరిస్తుంది. 'హోమం' కథ భూస్వాముల దాష్టీకాన్ని ప్రశ్నించే సందేశానిస్తుంది.

**3. ఉపసంహారం :**

ఈ విధంగా రాసాని గారు ఎన్నో కథల ద్వారా అణగారిన బడుగు, బలహీనవర్గాల గురించి ముఖ్యంగా స్త్రీలపై కులం, కట్టుబాట్లు, ఆచారాల పేరుతో జరుగుతున్న అన్యాయాల్ని ఎదిరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

ఆచారాలు, సంప్రదాయాలు పేరుతో దళిత స్త్రీల జీవితాల్ని అంధకారమయంగా చేసే మూఢాచారాల్ని తన

రచనల ద్వారా ఖండించిన గొప్ప రచయిత వి.ఆర్.రాసాని గారు. దళితుల జీవితాల వెనుక దాగివున్న వెతలను కథా ప్రక్రియగా రచించిన రాసానిగారి సాహిత్య సేవాదృక్పథం అభినందనీయం. వారి కలం నుండి ఇంకా ఎన్నో రచనలు వెలువడి సమసమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆశిస్తున్నాను.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. కథా శిల్పం - వెంకటసుబ్బయ్య వల్లంపాటి
2. కథానిక స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి పోరంకి
3. తెలుగు కథా వికాసం -పద్మరాజు పాలగుమ్మి
4. విషపురుగు కథాసంపుటి - వి.ఆర్. రాసాని
5. రాయలసీమ తొలితరం కథలు - తవ్వా వెంకటయ్య


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# పర్యావరణ కవిత్వం - విమర్శనాత్మక పరిశీలన



మోటూరి హిమబిందు
సీనియర్ రీసెర్చ్ స్కాలర్, తెలుగుశాఖ, యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం**

సమస్త జీవకోటికి ఆధారమైనది పర్యావరణం. అలాంటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మానవుని ప్రాథమిక బాధ్యత. పర్యావరణ కవిత్వం రావడం వలన ప్రజల్లో ప్రకృతి, పర్యావరణం పట్ల ప్రేమను, పరిరక్షణ పై బాధ్యతను కలిగిస్తుంది. స్వార్థం కోసం పర్యావరణాన్ని నాశనం చేయడం మాని ,జీవవైవిధ్య ప్రాధాన్యతను తెలియజేసి, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించే విధంగా పాఠకులలో పర్యావరణ స్పృహను కలిగిస్తుంది. తద్వారా పర్యావరణ పరిరక్షకులుగా మారేందుకు స్ఫూర్తినిస్తుంది. తెలుగు సాహిత్యంలో పర్యావరణ స్పృహను తీసుకురావడానికి కవులు గొప్ప గొప్ప రచనలను చేశారు. వాటిలో భాగమైన పర్యావరణ కవిత్వాన్ని, ఆ కవిత్వం రావడానికి ముందు జరిగిన పర్యావరణ ఉద్యమాలను, భారతదేశంలో జరిగిన పర్యావరణ ఉద్యమాలకు సంబంధించిన మూలాలను, పర్యావరణ కవిత్వానికి, పర్యావరణ ఉద్యమ కవిత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విమర్శనాత్మకంగా తెలియజేయడం ఈ పత్రం ఉద్దేశ్యం.

సాహిత్యం ఎల్లప్పుడూ సమకాలీన సామాజిక పరిస్థితులకు ప్రతిబింబంగా నిలుస్తుంది. ఆధునిక కాలంలో మానవ మనుగడకు అతిపెద్ద ముప్పుగా పరిణమించిన ప్రకృతి విధ్వంసాన్ని ప్రశ్నిస్తూ పుట్టిన బలమైన స్వరమే 'పర్యావరణ కవిత్వం'. ఒకప్పుడు కేవలం ప్రకృతి సౌందర్య వర్ణనకే పరిమితమైన కవిత్వం, నేడు పర్యావరణ ఆవేదనగా ఎలా రూపాంతరం చెందిందో "పర్యావరణ కవిత్వం - విమర్శనాత్మక పరిశీలన" అనే ఈ వ్యాసంలో లోతుగా విశ్లేషిస్తుంది. పెరుగుతున్న నగరీకరణ, పారిశ్రామికీకరణ, మానవ స్వార్థం వల్ల ధ్వంసమవుతున్న పర్యావరణ సమతుల్యతను కవులు తమ కవితల ద్వారా ఎలా వివరించారో ఈ అధ్యయనం పరిశీలిస్తుంది. అడవులు, నదులు, కొండలు కనుమరుగవుతున్న తీరును వివరిస్తూ.. సమాజాన్ని మేల్కొల్పడానికి కవులు ప్రయోగించిన వస్తువు, శిల్పం, ప్రతీకలను ఇందులో విమర్శనాత్మకంగా అంచనా వేయడం జరుగుతుంది. పర్యావరణ స్పృహను రగిలించడంలో, తెగిపోతున్న

మానవ-ప్రకృతి బంధాన్ని తిరిగి కలపడంలో సమకాలీన కవుల పాత్రను ఈ వ్యాసం సోదాహరణంగా చర్చిస్తుంది. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక సామాజిక ఉద్యమం మాత్రమే కాదని, అది భవిష్యత్ తరాల ప్రాణ రక్షణ అని ఈ వ్యాసం నిర్ధారిస్తుంది.

**కీలక పదాలు**

పర్యావరణ కవిత్వం, ప్రకృతి విధ్వంసం, పర్యావరణ స్పృహ, పారిశ్రామికీకరణ, ఆధునిక కవిత్వం, జీవ వైవిధ్యం, మానవ మనుగడ.

**ఉపోద్ఘాతం**

ఆధునిక తెలుగు సాహిత్యం ఉద్యమ కవిత్వం/కవితా ఉద్యమాలతో ప్రారంభమైంది. సంఘ సంస్కరణోద్యమ కవిత్వం ఈ ఉద్యమ కవితలన్నిటికీ నాంది పలికింది. ఆ తర్వాత వచ్చిన జాతీయోద్యమ,హేతువాద, భావ, అభ్యుదయ, దిగంబర, విప్లవ, స్త్రీవాద, దళితవాద, మైనారిటీ వాద, బీసీ వాద, ఆధునికానంతరవాదం మొదలైన కవితోద్యమాలు వచ్చాయి. వాటి వాటి కాలంలో అవి ఎంతో ప్రభావితం అయ్యాయి. వీటిలో భావ కవిత్వం, స్త్రీవాదం దిగంబర కవిత్వం వంటివి కొన్ని తీవ్రమైన చర్చనీయాంశమైనా. సంఘసంస్కరణోద్యమం, జాతీయ, అభ్యుదయ కవితోద్యమాలు సమాజంలో ఎంతో మార్పును, ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చాయి. కానీ, ఇవేవీ కూడా ఎక్కువ కాలం వాటి మనుగడను కొనసాగించలేకపోయాయి. కానీ పర్యావరణ ఉద్యమం మాత్రం 17వ శతాబ్ది నుండి నేటికీ అత్యంత ప్రాచుర్యాన్ని కలిగి ఉందనటానికి ఉదాహరణ నేటికీ విస్తృతంగా వస్తున్న పర్యావరణ సాహిత్యమే నిదర్శనం.

**భారతదేశ పర్యావరణ ఉద్యమం – విమర్శ**

పర్యావరణ కవిత్వాన్ని తెలుసుకోవడానికి ముందు పర్యావరణ కవిత్వం రావడానికి గల కారణాలను, వాటి మూలాలను ముందుగా తెలుసుకోవడం ఎంతైనా అవసరం. 1973 వ సంవత్సరం మార్చి చివరి వారంలో ప్రారంభమైన చిప్కో ఉద్యమంతో భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు పునాది ఏర్పడింది. ఆ తర్వాత 1980లో భారతదేశంలో పర్యావరణ చర్చ అత్యంత తీవ్రంగా జరిగింది. దీనికి శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు ,కార్యకర్తలు తోడ్పడ్డారు. చిప్కో ఉద్యమం తర్వాత పర్యావరణ చైతన్య తీవ్రత భారతదేశంలో సంస్థాపరమైన కొన్ని మార్పులకు దారి తీసింది. అడవుల సంరక్షణ, వన్య జంతువుల సంరక్షణ, కాలుష్య నియంత్రణ కోసం కొత్త చట్టాలు వచ్చాయి. 1980 సంవత్స రంలో భారత ప్రభుత్వం నూతనంగా పర్యావరణ శాఖను ఏర్పరిచింది. తర్వాత దీన్ని పూర్తిస్థాయి మంత్రిత్వ శాఖగా ఉన్నతీకరించింది.(ప్రకృతితో సంభాషణ, 2025, పుట:15,16)

భారతదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలన్నిటిలో పర్యావరణ పరిశోధనకు కొత్త కేంద్రాలు తెరిచారు. 'జీవావరణ చరిత్ర', 'పర్యావరణ సామాజిక శాస్త్రం', జీవావరణ ఆర్థిక శాస్త్రం లాంటి పరిభాషలో పాఠ్యాంశాలలోను, విశ్వవిద్యాలయాల పరిశోధనా చర్చనీయాంశాలలో చేరాయి. 'పర్యావరణ జర్నలిస్టు' అనే కొత్త వర్గం ఉనికిలోకి వచ్చింది. అడవులు, కాలుష్యం, జీవవైవిధ్యం, గ్రాస్ రూట్స్ పోరాటాలు వంటి వాటిపై వీరి రచనలు, రిపోర్టులు వార్తాపత్రికలు, మ్యాగజైన్లలో ప్రచురితమయ్యాయి.

అయితే అమెరికన్ పర్యావరణవాదులు తమ పర్యావరణ ఉద్యమ ప్రారంభానికి 1962 సంవత్సరంలో "రేచల్ కార్సన్" రచించిన" సైలెంట్ స్ప్రింగ్" (Silent Spring) అనే పుస్తకం మూలం అన్నారు. (ప్రకృతితో సంభాషణ, 2025:17) సైలెంట్ స్ప్రింగ్ సృష్టించిన వివాదం అమెరికాలో పర్యావరణ క్షీణత సమస్య చుట్టూ జనాన్ని సమకూర్చటంలో కీలక పాత్ర పోషించింది. ఈ విధంగా 1960ల తర్వాత ఇతర ఉద్యమాల లాగానే పర్యావరణ ఉద్యమం కూడా ప్రదర్శనలు, ర్యాలీలు, పుస్తకాలు, కరపత్రాల ప్రచురణ ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చింది.

సైలెంట్ స్ప్రింగ్ తర్వాత దాన్ని అనుసరించిన సాహిత్యం ఒక కొత్త విద్యా రంగం- 'పర్యావరణ పరిరక్షణ చరిత్ర' ఉద్భవానికి కారణమైంది. పర్యావరణ పరిరక్షణ చరిత్ర అనే పదాన్ని మొట్టమొదటిసారిగా 1972లో అమెరికా పండితుడు రోడరిక్ నాష్ వాడారు. (ప్రకృతితో సంభాషణ, 2025, పుట:17)

ఇదిలా ఉంటే సైలెంట్ స్ప్రింగ్ రచనకు ముందే అమెరికా దేశంలో 1860 దశాబ్దంలో వాయు కాలుష్య వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైంది. 1880లో పర్యావరణ నిలకడ ఉద్యమం, పర్యావరణ న్యాయ ఉద్యమాలు జరిగాయి. ఆ తర్వాత అమెరికాలో 1890-1920 మధ్యకాలంలో పర్యావరణ ఆరోగ్య ఉద్యమం చేపట్టబడింది. ఈ కాలంలోనే పర్యావరణ శాస్త్రాంశాల ప్రచారాల వల్ల ప్రజల్లో అవగాహన పెరిగి పర్యావరణ పరిరక్షణ అంశాల పరిధి విస్తరించింది. అయితే 1969 లో కాలిఫోర్నియాలోని శాంతా బార్బరా నది ప్రవాహ తీరంపై సంభవించిన జీవా వరణానికి ప్రమాదకరమైన ఆమ్ల విస్పోటం (oil spill) నష్టాలను గ్రహించిన ప్రజానీకంలో పర్యావరణ పరిరక్షణ ఉద్యమ భావన మరింత బలపడింది. భారతదేశంలో జరిగిన పర్యావరణ ఉద్యమానికి పాశ్చాత్య దేశాల్లో జరిగిన ఉద్యమాలు ప్రేరణగా నిలిచాయి అనటం సరైనది కాదు. అమెరికాలో 1865 దశాబ్దం నుండి పర్యావరణ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. బ్రిటన్ లో 1971లో ధరిత్రిమిత్రుల వ్యవస్థ, గ్రీన్ పీస్ వంటి ఉద్యమాలు జరిగాయి. (ఆర్థికాభివృద్ధి -పర్యావరణం, 2022, పుట:301)

అయితే భారతదేశంలో జరిగిన చిప్కో ఉద్యమం అప్పటికప్పుడు జరిగింది కాదు. 1930లో ఉత్తర ప్రదేశ్ లోని తిలారి ప్రాంతంలో చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా మొదలైన ఉద్యమం 1970 నాటికి చిప్కో ఉద్యమంగా మారింది. చిప్కో అంటే" చెట్లను నరికి వేయకుండా ఆ లింగనం చేసుకోవటం లేదా కౌగిలించుకోవడం" అని అర్థం. దీనికంటే ముందు 1730-50 మధ్యకాలంలో పంజాబ్ లోని సింధు ప్రాంతంలో చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా బీస్ -నౌ ఉద్యమం జరిగింది. (ఆర్థికాభివృద్ధి- పర్యావరణం, 2022, పుట:302)

ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ "ప్రకృతితో సంభాషణ" అనే పుస్తకంలో "రామచంద్ర గుహ" భారతదేశంలో చిక్కో ఉద్యమానికి ముందే, అమెరికా యూరప్ దేశాలతో సమానంగా పర్యావరణ ఆలోచనలు ఉన్నాయని తెలియజేశారు. ప్రొఫెసర్ పురుషోత్తమ రెడ్డి 'దృశ్య దృశ్యం' అనే పర్యావరణ సంబంధమైన నవలకు రాసిన ముందుమాటలో ఈ విధంగా పేర్కొన్నారు. "పాశ్చాత్య సాహితీ ప్రపంచంలో ఇలాంటి ఆలోచన ధోరణి 60వ దశాబ్దంలోనే ప్రారంభమైంది. అందుకు మూలం "రాచెల్ కార్స్ న్" అనే అమెరికన్ రచయిత్రి రచించిన "సైలెంట్ స్ప్రింగ్" అన్న నవల.

భారతదేశం కంటే ముందు పాశ్చాత్య దేశాలలోనే పర్యావరణ ఉద్యమాలు, ఆలోచన ధోరణి ఏర్పడింది అనటం సమంజసం కాదు. పర్యావరణ ఉద్యమాల విషయంలో భారతదేశం ఇతర పాశ్చాత్య దేశాల కంటే కొన్ని దశాబ్దాల ముందు వరుసలో ఉంది. పర్యావరణ స్పృహ అనేది భారతీయుల్లో మొదటి నుంచి ఉన్నప్పటికీ పెరుగుతున్న జనాభా, పేదరికం ఇవన్నీ పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడానికి కారణమయ్యాయి.

వివిధ దేశాలలో జరిగిన పర్యావరణ ఉద్యమాల కారణంగా పర్యావరణ పరిరక్షణకు మరింత బలాన్ని చేకూర్చుతూ ఐక్యరాజ్యసమితి 'జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని' ఏర్పాటు చేసింది. ఇది యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం (UNEP) ద్వారా నిర్వహించబడుతుంది. ఆరోజున పర్యావరణం పై ఐక్యరాజ్యసమితి సమావేశాన్ని ప్రారంభించింది. 1972 జూన్ 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు మానవ పర్యావరణం పై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. ఈ సందర్భంగా 1972లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రకటించారు. 1973 వ సంవత్సరంలో మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటినుండి జూన్ 5న ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ వేరువేరు నగరాల్లో, విభిన్న రీతుల్లో

అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు. ఈ పర్యావరణ దినోత్సవాన్ని ఆంగ్లంలో 'ఎకో డే' అని, 'ఎన్విరాన్మెంట్ డే' అని పిలుస్తారు. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన విధంగా ప్రజలలో ప్రపంచ అవగాహనను కలిగించటానికి ఈరోజున కొన్ని కార్యక్రమాలను చేపడతారు. పర్యావరణం ప్రకృతి అనే పదాలను ఒకే అర్థంలో వాడుతున్నా వాటి మధ్య కొంత వ్యత్యాసం ఉంది. ప్రకృతి పర్యావరణంలో ఒక భాగం. కాబట్టి ఈ ప్రకృతి పర్యావరణ దినోత్సవాలు వేరువేరు తేదీల్లో జరుగుతాయి.

ప్రకృతిని ఆంగ్లంలో (nature) అని అంటారు. 'ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 28వ తేదీన' ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఆరోజు ప్రకృతి సంరక్షణ, పర్యావరణ రక్షణ పై అవగాహన కల్పించడానికి, సహజ వనరులను సంరక్షించడానికి అవసరమైన చర్యలను చేపట్టి ప్రజలను ప్రోత్సహించటం వంటి కార్యక్రమాలను చేపడతారు. ఆ రోజున ప్రకృతి పరిరక్షణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలను, వృక్ష సంరక్షణ కార్యక్రమాలను, పర్యావరణానికి అనుకూలమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను, పర్యావరణ సంరక్షణ కోసం వివిధ సంస్థలు ,ప్రభుత్వాలు, ప్రజలు కలిసి పనిచేయడానికి ప్రోత్సాహ పరిచే కార్యక్రమాలను నిర్వహిస్తారు.ప్రకృతిని పరిరక్షించడానికి కృషి చేసిన వారికి అవార్డులను ప్రకటించటం వంటి కార్యక్రమాలను ఆరోజున చేపడతారు.

**పర్యావరణ కవిత్వం-కవితోద్యమ వ్యత్యాసం**

పర్యావరణ కవిత్వం వేరు, పర్యావరణ ఉద్యమ కవిత్వం వేరు. కవిత్వంలో పర్యావరణం ఉండటం వేరు, పర్యావరణమే ప్రధాన ఇతివృత్తంగా ఉన్న కవిత్వం వేరు. పర్యావరణ కవిత్వం ప్రకృతి వర్ణన(నదులు, చెట్లు, గాలి, నీరు, ఆకాశం), ప్రకృతి ఆరాధన వంటి సౌందర్యాత్మక అంశాలు ప్రధాన వస్తువుగా ఉంటాయి. పర్యావరణ ఉద్యమ కవిత్వం పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే చర్యలను వ్యతిరేకిస్తూ, పర్యావరణ సమస్యలపై పోరాటం చేస్తూ, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుకునే విధంగా ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తుంది. పర్యావరణ కవిత్వం ప్రాచీన సాహిత్య పరిధిలోకి వెళ్తుంది. ప్రాచీన సాహిత్యంలో కూడా పర్యావరణ ప్రస్తావన, అవగాహన/ స్పృహ అనేది ఉంది. మన భారతీయ సంస్కృతి అంటేనే ప్రకృతి ఆరాధన. ప్రకృతిని దైవంగా చేసుకొని పూజించడం , తద్వారా పరిరక్షించడం జరుగుతుంది. ప్రాచీన సాహిత్యంలోని కావ్యాలలో ప్రబంధాలలో ప్రకృతి వర్ణన విస్తారంగా కనిపిస్తుంది. కానీ, అష్టాదశ వర్ణనలో ప్రకృతి వర్ణన కూడా భాగం కాబట్టి వాటిలో తప్పనిసరి ప్రకృతి ప్రస్తావన ఉంటుంది. అదే పర్యావరణ ఉద్యమ కవిత్వంలో అయితే గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం, సహజ వనరుల దుర్వినియోగం, అడవుల నరికివేత మొదలైన అంశాలు ప్రధాన వస్తువుగా ఉంటాయి. పర్యావరణ కవిత్వం ప్రకృతిని ఆరాధిస్తే, పర్యావరణ ఉద్యమ కవిత్వం పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతుంది. ఈ పర్యావరణ ఉద్యమ కవిత్వం ఆధునిక సాహిత్య పరిధిలోకి వస్తుంది.

ఈ విధంగా ప్రాచీన సాహిత్యంలో పర్యావరణ కవిత్వం పర్యావరణాన్ని కాపాడుకోవాలి అనే విషయాన్ని పరోక్షంగా తెలియజేసింది. కానీ ఆ పర్యావరణాన్ని పరిరక్షించకపోతే వచ్చే అనర్థాలను తెలియజేయలేకపోవాటానికి ఆనాటి పర్యావరణ స్థితి సమతౌల్యంగా ఉండటం కారణం అని భావించవచ్చు.ఆధునిక కాలంలో వచ్చిన పర్యావరణ ఉద్యమ కవిత్వం వాటి అనర్థాలను, నష్టాలను స్పష్టంగా తెలియజేసింది. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా ఆధునిక సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో అంటే కవిత్వం, కథ, నవల, నాటకం, వ్యాసం మొదలైన వాటి ద్వారా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ప్రజల్లో పర్యావరణ చైతన్యం తీసుకురావడమే పర్యావరణ ఉద్యమం లక్ష్యం.

**పర్యావరణ కవిత్వం :**

ప్రపంచవ్యాప్తంగా వచ్చిన పర్యావరణ ఉద్యమాల ప్రభావంతో కవిత్వంలో పర్యావరణ కవిత్వం (Eco- poetry) వ్యాప్తిలోకి వచ్చింది. పర్యావరణ పరిరక్షణను ప్రధాన వస్తువుగా/ఇతివృత్తంగా చేసుకుని వచ్చిన కవిత్వాన్ని పర్యావరణ కవిత్వం అంటారు. పర్యావరణ కవిత్వం అనగానే మొదటిగా గుర్తొచ్చేది ఎన్. గోపి గారు రాసిన "జల గీతం" అనే దీర్ఘ కావ్యం. ప్రకృతిలో 3%నీరు, 1% భూమి ఉండడంతో దీనిని భూగోళం కాకుండా జలగోళం/జలచక్రం అంటే బాగుంటుంది అన్నారు. "నీరు ఎక్కడ పుట్టిందో తెలియదు కానీ దానివల్లే సమస్త జీవులు బ్రతుకుతున్నాయి "అని చెప్పి, పాఠకులలో జలస్పృహను కలిగించాలనే ఆశయంతో రాసిన కావ్యం ఇది.ఈ భూమి మీద 97% నీరు ఉన్నప్పటికీ అది మనుషులకి పనికిరాని సముద్ర జలం అంటే ఉప్పునీరు. మిగిలిన 2% పైగా మంచు రూపంలో ఉన్న నీరు, మిగిలిన 1% కంటే తక్కువ ఉన్నది ప్రాణులన్నిటికీ పనికొచ్చే మంచినీరు. ఆ ఒక్క శాతం మంచి నీటిని కాపాడుకోవడానికి ప్రజల్లో జల స్పృహ కలిగించడానికి చేసిన గొప్ప ప్రయత్నం ఈ జన గీతం అనే కావ్యం. అలాగే "వాతావరణ కాలుష్యం పెరిగి మంచు మీద ఒత్తిడి మొదలైంది. భూగోళం మీద సంతులనానికి మంచు ఒక ఆధారం. అది కాస్త కరిగిపోతే జలప్రళయం సంభవించి నేల తుడిచిపెట్టుకుపోతుంది. నేను ఈ సుదీర్ఘ కవిత రాయటానికి ఈ పైన ఉన్న అంశాలు ప్రేరణ ఇచ్చాయి." (ఎన్.గోపి., జలగీతం ముందు మాట)అని చెప్పడంతో పర్యావరణ పరిరక్షణ తన వంతు బాధ్యతగా నిర్వర్తించారనే విషయం బోధపడుతుంది. జల గీతంలో కవితలు ఈ విధంగా ఉన్నాయి.

"మనిషీ!/గుర్తున్నానా /నేను జలాన్ని /తరిగిపోతున్న అమృతాన్ని/ వాడి వత్తులవుతున్న కమలాన్ని /ఏడాదికోసారి వర్షానై /సుదీర్ఘ ప్రక్రియలో తేలిన మీగడనై /ప్రాణికోటిని చేర వచ్చిన ఉదక బిందువును /ప్రేమ కెరటాలతో పరవళ్లు దొక్కే వాత్సల్య సింధువును." ఈ కవితా పంక్తులలో కవి జలానికి (నీటికి) ప్రాణం పోసి, మనిషితో ప్రత్యక్షంగా మాట్లాడిస్తున్న తీరు అత్యంత హృద్యంగా, ఆలోచింపజేసేలా ఉంది. నీరు తనను తాను "తరిగిపోతున్న అమృతంగా", "వాడిపోతున్న కమలంగా" అభివర్ణించుకోవడంలో.. మానవ స్వార్థం వల్ల అంతరించిపోతున్న జల వనరుల దీనస్థితి, రాబోయే నీటి ఎద్దడి తీవ్రత స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక నీటి బిందువు ప్రాణికోటిని చేరడానికి ప్రకృతి చేసే సుదీర్ఘమైన వర్ష ప్రక్రియను "తేలిన మీగడ" అనే అద్భుతమైన ప్రతీకతో కవి వర్ణించారు. మనిషి దృష్టిలో నీరు కేవలం ఒక వస్తువు మాత్రమే కావచ్చు, కానీ ప్రకృతి దృష్టిలో అది సకల జీవరాశులను బతికించే "ప్రేమ కెరటం", నిస్వార్థమైన "వాత్సల్య సింధువు" (తల్లి లాంటి సముద్రం) అని ఈ పంక్తులు వివరిస్తున్నాయి. మనిషి తన ఉనికికి మూలమైన నీటి పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని సున్నితంగా ప్రశ్నిస్తూనే, జల సంరక్షణ ఆవశ్యకతను ఈ కవిత అత్యంత బలంగా, ఆర్తిగా మన హృదయాలకు హత్తుకునేలా తెలియజేస్తోంది.

"పోగొట్టుకున్న తర్వాత తెలుస్తుంది/దేని విలువైనా,/నీరంటే నీరా/బంగారం!"బంగారం ప్రవహించదు కాబట్టి/ బంగారం గొంతు దిగదు కాబట్టి/దీని ముందు అదేం బంగారం!""

"నీటి విలువ/ఎడారిలో ఉన్న వాళ్ళకు తెలుస్తుంది/నీటి విలువ/ఎడారిలో సుక్కించే వాళ్లకు తెలుస్తుంది."

నీళ్లు లేని తనం/నిలువునా కాల్చేస్తుంది./నీళ్లు లేని తనం/ప్రాణాలను పీల్చేస్తుంది./నీళ్లు లేని తనం/ఎంతటి వాన్నయినా/నిలువునా కూల్చేస్తుంది." (జల గీతం కవిత)

ఎన్. గోపి గారు రచించిన 'జల గీతం' లోని ఈ కవితా పంక్తులు నీటి ప్రాముఖ్యతను, భవిష్యత్తులో రాబోయే జలాభావ ప్రమాదాన్ని అత్యంత ప్రభావవంతంగా కళ్లకు కడుతున్నాయి. మానవ సహజాన్ని విశ్లేషిస్తూ, "ఏదైనా కోల్పోయిన తర్వాతే దాని నిజమైన విలువ తెలుస్తుంది" అని కవి హెచ్చరిస్తున్నారు. భౌతిక సంపదకు ప్రతీకైన

'బంగారం' దాహాన్ని తీర్చలేదని, ప్రాణం నిలపడానికి గొంతు దిగదని చెబుతూ.. జీవనాధారమైన నీటి ముందు ఆ బంగారం ఏమాత్రం సరిపోదని తేల్చి చెప్పారు. గుక్కెడు నీటి కోసం ఎడారిలో అలమటించే వారికే జలం విలువేమిటో సంపూర్ణంగా అర్థమవుతుందనడం ద్వారా, నీరు పుష్కలంగా అందుబాటులో ఉన్నప్పుడు మనిషి ప్రదర్శించే నిర్లక్ష్యాన్ని కవి సున్నితంగా ప్రశ్నిస్తున్నారు. నీరు లేకపోవడం అనేది మనిషిని నిలువునా దహించి, ప్రాణాలను తోడేస్తుందని, ఎంతటి బలవంతుడినైనా, ధనవంతుడినైనా అంతిమంగా నేలకూల్చుతుందని తీవ్రమైన పదజాలంతో హెచ్చరిస్తున్నారు. మొత్తంగా ఈ పంక్తులు, నీరు కేవలం ఒక ప్రకృతి వనరు మాత్రమే కాదని, సంపద కన్నా మిన్న అయిన నిజమైన 'ప్రాణదాత' అని వివరిస్తూ జల సంరక్షణ ఆవశ్యకతను పాఠకుల హృదయాల్లో నాటుకునేలా చేస్తున్నాయి.

నానాటికి మనిషి జీవితం బిజీ అయిపోతుంది. కొన్నాళ్లకి నీరు తమను తాము పరిచయం చేసుకోవాల్సి వచ్చినా ఆశ్చర్య పోవాల్సింది లేదు. మనిషికి అత్యంత చులకనైనది, విలువ లేనిది ఏదైనా ఉంది అంటే నీరే. డబ్బుకి ప్రాధాన్యత ఇచ్చే ఈ రోజుల్లో ప్రాణాన్ని నిలబెట్టే నీటికి విలువ ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాము. ఆహార పదార్థాలు కి ప్రత్యామ్నాయంగా అనేకం ఉన్నాయి. మరి నీటికి ప్రత్యామ్నాయంగా ఇంకేముంది? నీటిని తయారు చేయగలిగే సామర్థ్యం మనిషికి ఉందా? అలాంటప్పుడు అంత విలువైన నీటిని ఎంత అవివేకంగా దుర్వినియోగం చేస్తున్నాము!. ఇటీవల ఒక సినీ దర్శకుడు సినిమాలో భాగంగా కృత్రిమ కొలను సృష్టించడానికి 150 ట్యాంకర్ల నీటిని దాదాపు 15 లక్షల లీటర్ల నీటిని తెలంగాణ ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ను అడగటం, వారు తిరస్కరించడం జరిగింది. అది కూడా వేసవికాలం నీటి కొరత కావటంతో...లేదంటే?

పర్యావరణం ఇంత క్షీణ దశలో ఉన్నా, సహజ వనరులు తరిగిపోతున్నా పర్యావరణ స్పృహ కలగని వాళ్ళు ఇంకా అనేకులు ఉన్నారు అనడానికి ఇలాంటి సంఘటనే నిదర్శనం.

భారతదేశంలోని హైదరాబాదులో"కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ "అనే పర్యావరణ పరిరక్షణ సంస్థ చేపట్టిన ఉద్యమంలో భాగం"అక్షర వృక్షాలు" అనే పర్యావరణ కవితా సంపుటిని ప్రచురించటం. 2010లో ఏర్పడిన ఈ సంస్థ మొదటి సంవత్సరంలోనే తెలంగాణలోని 140 గ్రామాలలో లక్ష యాభై వేలకు పైగా మొక్కలు నాటడం పూర్తి చేసి వన ఉద్యమాన్ని దీక్షతో నిర్వహించింది. అలాగే ఈ ఆకు పచ్చని చెట్ల ఆవశ్యకతను అక్షర రూపంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పర్యావరణ కవితలను సంపుటిగా ప్రజల్లోకి చేరువ చేయడం జరిగింది. దీనిలోని కవితలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

"ధరిత్రి గీతం"లో సబ్బిని లక్ష్మీనారాయణ ఇలా వర్ణించారు. "ధరణి తల్లడిల్లుతుంది/అవని అశ్రువులు కారుస్తుంది/నేల నిట్టూర్పు విడుస్తుంది/బతుకు బండబారిపోతుంది/ఆకాశపు అంచుల దాకా వెళ్తే/రక్షణ వలయం ఓజోన్ పొర/జల్లెడలా చిల్లులు పడిపోతుంది/నేలతల్లి గుండెను తవ్వితేజీవజాలం కరువైతుంది/గాలి కలుషితమై/ప్రాణవాయువు కరువైతుంది/ఇప్పుడన్నీ కొంటున్నాం/పచ్చి మంచినీళ్లతో సహా/ఇకముందు/ప్రాణవాయువుని కూడా కొనుక్కోవాలేమో!" అనడం ద్వారా ఆధునిక మానవుని స్వార్థం వల్ల ప్రకృతి మాత పడుతున్న ఆవేదనను, భవిష్యత్తులో రాబోయే పర్యావరణ విపత్తును అత్యంత హృదయవిదారకంగా వర్ణిస్తున్నాయి. భూమాత కన్నీరు కారుస్తూ, నిట్టూరుస్తున్న తీరును వివరిస్తూ.. మానవ చర్యల వల్ల నేలతల్లి గుండె గాయపడి జీవజాలం అంతరించిపోతోందని కవి ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశంలో మనకు రక్షణ కవచంగా ఉన్న 'ఓజోన్ పొర' కాలుష్యం వల్ల జల్లెడలా చిల్లులు పడటాన్ని, గాలి కలుషితమై ప్రాణవాయువు కరువవుతున్న కఠోర వాస్తవాన్ని కళ్లకు కట్టారు. ఒకప్పుడు ఉచితంగా దొరికే స్వచ్ఛమైన నీటిని నేడు బాటిళ్లలో డబ్బుపెట్టి కొనుక్కుంటున్న మనం, ఇదే తీరున పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే.. రేపు పీల్చే 'ప్రాణవాయువును' (ఆక్సిజన్) కూడా కొనుక్కోవాల్సిన దయనీయ స్థితి వస్తుందని కవి చేసిన హెచ్చరిక

పాఠకులను తీవ్రంగా ఆలోచింపజేస్తుంది. అభివృద్ధి పేరుతో సాగుతున్న విధ్వంసాన్ని ఆపకపోతే భవిష్యత్ తరాల మనుగడకే ముప్పు తప్పదని ఈ కవిత స్పష్టం చేస్తోంది.

"వృక్షమేధ యాగం" అనే కవితలో సోమిశెట్టి వేణుగోపాల్ ఇలా వర్ణించారు. "మళ్లీ ఒకమహావృక్షం నేలకొరిగింది/ దశాబ్దాల సుందర నిర్మాణం/నిర్దాక్షిణ్యంగా నిర్మూలించబడింది/ఎత్తిన గొడ్డలిలోకూడా/ఒక కర్ర /తనను చంపటానికి కూడా/తానే సహాయపడి/ఆ నిలువెత్తు సహనానికి/సారూప్యమే కనిపించదు." అనడం ద్వారా ఈ కవితా పంక్తులు చెట్ల నరికివేతను అత్యంత దయనీయంగా, గుండెను పిండేసేలా వర్ణిస్తున్నాయి. పదుల సంవత్సరాల పాటు ప్రకృతి చెక్కిన ఒక అద్భుత శిల్పం లాంటి మహా వృక్షం, మానవుని స్వార్థం వల్ల క్షణాల్లో నిర్దాక్షిణ్యంగా నేలకొరుగుతున్న తీరును కవి తీవ్ర ఆవేదనతో తెలియజేశారు. ఇందులో కవి వాడిన ఒక అద్భుతమైన ప్రతీక (ఐతీశీఅఎ) పాఠకులను బలంగా ఆలోచింపజేస్తుంది. చెట్టును నరకడానికి ఎత్తిన 'గొడ్డలి' పిడిలో ఉన్నది కూడా ఒక కర్రే అని గుర్తుచేస్తూ... తనను చంపడానికి, తన నాశనానికి తానే ఆయుధంగా మారుతున్న వృక్షం యొక్క త్యాగాన్ని కవి హృద్యంగా వివరించారు. తన ప్రాణాలు తీస్తున్నా ఏమాత్రం ఎదురు తిరగకుండా, తనను తాను అర్పించుకుంటున్న చెట్టు యొక్క 'నిలువెత్తు సహనానికి' ఈ సృష్టిలో మరేదీ సాటిరాదని ఈ కవిత స్పష్టం చేస్తోంది. మనిషి చేతుల్లో వృక్షాలు బలైపోతున్న తీరును 'యాగం'తో పోలుస్తూ పర్యావరణ విధ్వంసంలోని విషాదాన్ని ఈ పంక్తులు మన కళ్లకు కట్టాయి.

"చెట్టు" అనే కవితలో ఉండేల. మాలకొండా రెడ్డి ఇలా వర్ణించారు. "జీవిత లక్ష్యాన్ని గూర్చి చెట్టేమని అంటుంది/ ప్రతిఫలమును ఆశించక ఫలములీయమంటుంది/ఎండలోన తానుండి నీడ నీకు ఇస్తుంది/వానలోన తాను తడిసి గొడుగు నీకు పడుతుంది." అని వృక్షాల నిస్వార్థ స్వభావాన్ని, వాటి త్యాగగుణాన్ని అత్యంత సరళంగా, అర్థవంతంగా వివరిస్తున్నాయి. మనిషి జీవితానికి అసలైన లక్ష్యం ఏమిటో, ఎలా బతకాలో ఒక చెట్టు తన ఆచరణ ద్వారా ఎలా బోధిస్తుందో కవి ఇందులో అద్భుతంగా ఆవిష్కరించారు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా మధురమైన ఫలాలను అందించడం, తాను మండుటెండలో మాడిపోతూ ఇతరులకు చల్లని నీడను ఇవ్వడం, తాను వానలో తడుస్తూ ఆశ్రయం కోసం వచ్చిన మనిషికి గొడుగులా రక్షణ కల్పించడం.. ఇవన్నీ చెట్టుకున్న అత్యున్నతమైన పరహిత కాంక్షకు నిదర్శనాలు. తన సర్వస్వాన్ని పరుల కోసమే ధారపోసే చెట్టు కేవలం ఒక మొక్క కాదని, మానవాళికి నిస్వార్థ సేవను నేర్పించే ఒక గొప్ప 'గురువు' అని ఈ కవిత మనకు ఉత్కృష్టమైన సందేశాన్ని ఇస్తుంది.

"చేయూత" అనే జె.రసిక్ ఖవాజా గారి అనువాద కవితలో..."మనకు ప్రాణప్రదమైన /పర్యావరణాన్ని/ దాని సహజమైన స్వచ్ఛతతో/ మననీయండి!/ దాని పరిరక్షణ, భద్రత దారిలో/ఆటంకాలు పెట్టకండి /అటు గోడలు కట్టకండి" అని ఉద్బోధ చేస్తారు. ఈ పంక్తులు పర్యావరణ పరిరక్షణ పట్ల మానవుడు వహించాల్సిన బాధ్యతను సూటిగా, స్పష్టంగా తెలియజేస్తున్నాయి. మనిషి ప్రాణాలతో బతకడానికి మూలాధారమైన పర్యావరణాన్ని కలుషితం చేయకుండా, దాని 'సహజమైన స్వచ్ఛతతో' దాన్ని బతకనివ్వాలని కవి ఇక్కడ ఆవేదనతో కూడిన విజ్ఞప్తి చేస్తున్నారు.

పైన విశ్లేషించిన కవితలన్నీ మానవ మనుగడకు అత్యవసరమైన పర్యావరణ పరిరక్షణను ఒక తీవ్రమైన హెచ్చరికగా, బాధ్యతగా గుర్తుచేస్తున్నాయి. భౌతిక సంపదైన బంగారం కన్నా ప్రాణదాత అయిన 'నీరు' అత్యంత విలువైందని చెబుతూ జలసంరక్షణ ఆవశ్యకతను నొక్కిచెప్పాయి. అభివృద్ధి పేరుతో మనిషి సృష్టిస్తున్న కాలుష్యానికి నేలతల్లి పడుతున్న ఆవేదనను, ప్రాణవాయువును (ఆక్సిజన్) సైతం కొనుక్కోవాల్సిన భవిష్యత్ దుస్థితిని వివరిస్తూ రాబోయే పర్యావరణ విపత్తును కళ్లకు కట్టాయి. ఎండవానలను లెక్కచేయకుండా మనిషికి నిస్వార్థంగా ఫలాలను, నీడను ఇస్తూ.. తనను నరికే గొడ్డలికి సైతం పిడియై సాయపడుతున్న వృక్షాల త్యాగగుణాన్ని, అటవీ విధ్వంసంలోని విషాదాన్ని హృద్యంగా ఆవిష్కరించాయి. మొత్తంగా ఈ కవితలు.. ప్రకృతి సహజత్వాన్ని నాశనం చేయకుండా, మన

స్వార్థంతో అడ్డుగోడలు కట్టకుండా, పర్యావరణాన్ని దాని స్వచ్ఛతతో బతకనివ్వడమే మానవాళి భవిష్యత్తుకు ఏకైక రక్ష అని ముక్తకంఠంతో ఉద్బోధిస్తున్నాయి.

ప్రకృతిని రక్షించే క్రమంలో, దాని భద్రతకు ఆటంకాలు కలిగించవద్దని, "అడ్డుగోడలు కట్టవద్దని" కవి చేసిన హెచ్చరికలో లోతైన అర్థం దాగి ఉంది. ఇక్కడ గోడలు కట్టడం, ఆటంకాలు పెట్టడం అంటే... అభివృద్ధి పేరుతో దౌర్జన్యంగా నిర్మిస్తున్న కాంక్రీటు అడవులు, పర్యావరణ హితానికి వ్యతిరేకంగా మనిషి తన స్వార్థం కోసం సృష్టిస్తున్న కృత్రిమ అడ్డంకులు అని అర్థం చేసుకోవచ్చు. ప్రకృతి తనను తాను కాపాడుకునే స్వేచ్ఛను హరించకుండా, పర్యావరణ పరిరక్షణకు అడ్డుపడకుండా ప్రతి ఒక్కరూ 'చేయూత' నివ్వాలని ఈ కవిత బలంగా ఉద్బోధిస్తోంది. ప్రకృతి రక్షణ అంటే అంతిమంగా మన ప్రాణాలను మనం రక్షించుకోవడమే అనే గొప్ప సందేశం ఈ పంక్తులలో దాగి ఉంది. చెట్లు ఆహారాన్ని, స్వచ్ఛమైన గాలిని, వర్షాన్ని, కలప ఇలా చెప్పుకుంటూ పోతే జీవులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఇస్తుంది. అంతటి విలువైన చెట్లను పరిరక్షించుకోవడం ఎంతైనా అవసరం.

"తన ఎదపై తన్నుకునే దీవెన నాతల్లి /ఆనందాశ్రువుల జార్చినట్లు / రాళ్ళు విసిరే మీకు/ పళ్లను అందిస్తున్నా/ సూర్యరశ్మి బువ్వగా/ లవణాలే పాలుగా కలిపి/, ఉగ్గుపాలపిండి తిండి చేసినానురా/ కడుపు నింపు మాతకు/ కడుపు కోత పెట్టకు/ చనిపోయిన మనుషులకై/చితికి ఉన్న మమ్మునరికి/ చితిపేర్చి తగలేసే / నాగరికత మీది/ బ్రతుకంటే త్యాగమునే /బాధ్యత మాది/ మా తనువును త్రెంచినా/ వేళ్లు భూమిలో మిగుల్చు / మళ్లీ మీ కోసము/ చిగురించే దారి ఉంచు!/ పెకలించాలంటే, మొదట/ పది చెట్లను పెంచు!" అని సుద్దాల అశోక్ తేజగారు కవిత్వం రాశారు. ఇలా తెలుగులో పర్యావరణ స్పృహతో ఎంతో కవిత్వం వచ్చింది.

ఇటీవల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మహారాష్ట్రలో 400 పైగా చెట్లను నరికి వేయడంతో సినీ నటుడు సాయాజీ షిండేకు వాటిని సంరక్షించాలని ఆలోచన వచ్చింది. వాటిని మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని కోరిగొ తాలూకా అంబావాడే గ్రామంలో ఒక అనాధాశ్రమాన్ని (చెట్ల అనాధాశ్రమం) ఏర్పాటు చేసి వందల ఏళ్ళ వయసున్న ఆ పెద్దపెద్ద వృక్షాల మొదళ్లను శాస్త్రీయ పద్ధతిలో ఆశ్రమానికి తరలించారు. నాటిన చెట్లలో 70 శాతం మళ్లీ చిగురించాయని తెలిపారు. ఈ చెట్ల అనాధాశ్రమం ఈ సంవత్సరం జనవరి నెల నుంచి మొదలైంది. తన స్నేహితుడు, అతను కలిసి 500 చెట్లను రక్షించాలని ఉద్దేశం కలిగి ఉన్నామని. వాయు మహాబలేశ్వర్ రోడ్డులోని చెట్లను అతని స్నేహితుడు కాపాడగా తనకు ప్రేరణ కలగడంతో తాను కూడా హైవే అధికారులు, గ్రామస్తులను సంప్రదించి 400 చెట్లను కాపాడగలిగానని తెలిపారు. అయితే ఒక్కొక్క చెట్టును తీసి మరోచోటకి తరలించి వాటిని మళ్ళీ నాటి రక్షించడానికి ఒక్కో చెట్టుకి 25 నుంచి 30 వేల వరకు ఖర్చు అవుతుందని వాటన్నిటికీ నిధులను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సమకూరుస్తుంది అని తెలిపారు. కేవలం పర్యావరణం ఒక అవగాహన తీసుకురావడం మాత్రమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టడం గొప్ప విషయం. ఇలాంటి సంఘటనలు ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తాయి.

**ముగింపు :**

పారిశ్రామిక విప్లవం, సహజ వనరుల దుర్వినియోగం మొదలైన కారణాలవల్ల పర్యావరణం విధ్వంసం కావడంతో దానిని పరిరక్షించుకోవాలనే దృక్పథంతో చేసే ప్రయత్నాలలో ఒకటి పర్యావరణ సాహిత్యాన్ని తీసుకురావటం. తద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహనను మరింత లోతుగా తీసుకువెళ్లడం. ఇప్పటికే పర్యావరణానికి సంబంధించిన సాహిత్యం విస్తృతంగా వచ్చింది. దానిపై పరిశోధనలు కూడా జరుగుతున్నాయి, సందర్భానుసారంగా ప్రత్యేక సెమినార్లు జరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన ప్రజలందరిలో చేరింది. కానీ ,అది పూర్తిగా ఆచరణలోకి రావాలంటే ప్రజలు ,ప్రభుత్వం కలిసికట్టుగా వ్యవహరిస్తే పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించవచ్చు.

దీనితో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందరూ అనుభవించే వీలుంటుంది. పారిశ్రామికీకరణ, స్వార్థపూరిత మానవ చర్యల వల్ల జీవావరణం వినాశనం అంచుకు చేరుకున్న తరుణంలో, పర్యావరణ కవిత్వం కేవలం ఒక సాహిత్య ధోరణిగా కాక.. మానవ మనుగడకై పుట్టిన అనివార్యమైన ఆర్తనాదంగా ఆవిర్భవించిందని ఈ విశ్లేషణలో స్పష్టమవుతోంది. ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే ప్రాచీన కావ్యాల దశ నుండి, ప్రకృతి విధ్వంసాన్ని నిలదీస్తూ, జల మరియు వృక్ష సంరక్షణను ఉద్బోధించే ఆధునిక ఉద్యమ కవిత్వపు దశకు సాహిత్యం పరిణామం చెందడం వెనుక తీవ్రమైన సామాజిక ఆవేదన దాగిఉంది. కవులు తమ కవితల ద్వారా వనరుల దుర్వినియోగాన్ని ఎండగట్టడమే కాకుండా, పాఠకులలో బలమైన పర్యావరణ నైతికతను రగిలించారు. అయితే, అక్షరాల ద్వారా రగిలిన ఈ చైతన్యం.. కేవలం పరిశోధనలకు, పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, వ్యక్తుల దైనందిన సామాజిక ఆచరణగా, పటిష్టమైన ప్రభుత్వ విధానాలుగా రూపాంతరం చెందినప్పుడే దాని అసలైన లక్ష్యం నెరవేరుతుంది. అంతిమంగా, పర్యావరణాన్ని కాపాడుకోవడమంటే ప్రకృతికి మనం చేసే ఉపకారం కాదని, అది మన భవిష్యత్ తరాల ఉనికిని నిలబెట్టుకునే అనివార్యమైన ఆత్మరక్షణ చర్య అని ఈ పర్యావరణ కవిత్వం విశ్వజనీనమైన సత్యాన్ని బలంగా స్థాపిస్తోంది.

**ఆధారగ్రంథాలు :**


1. గుహ, రామచంద్ర. (2025). ప్రకృతితో సంభాషణ: భారతీయ పర్యావరణవాద మూలాలు (దుర్గెంపూడి చంద్రశేఖర రెడ్డి, తెలుగు అనువాదం). హైదరాబాదు: ఎమ్మెస్కో ప్రచురణలు.
2. గోపి, ఎన్. (2002). జల గీతం. హైదరాబాదు: చైతన్య ప్రచురణలు.
3. నాగేశ్వరరావు, కందం. (2022). ఆర్థికాభివృద్ధి - పర్యావరణం. హైదరాబాదు: తెలుగు అకాడమీ ప్రచురణలు.
4. నారాయణరెడ్డి, టి. వి. (2002). తెలుగు కావ్యాలలో ప్రకృతి చిత్రణ. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
5. బాపురెడ్డి, జె., రామారావు, ఎస్. వి., & పార్వతీశం, ఓలేటి. (2020). అక్షర వృక్షాలు, పర్యావరణ కవితలు, హైదరాబాదు: కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# కలం పలికిన సమాజం – ఆధునిక తెలుగు సాహిత్య చైతన్యం – ఒక పరిశీలన



యెల్ల విజయ
తెలుగు అధ్యాపకురాలు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), రామగిరి, నల్గొండ.
సెల్ : 8125446832 Email : yellavijaya1982@gmail.com

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహము :**

"సాహిత్యం సమాజానికి అద్దం" అనే మాట యాదృచ్ఛికంగా పుట్టలేదు. మనిషి నవ్వు, కన్నీరు, బాధ, ఆశ, ఆవేదన, తిరుగుబాటు - ఇవన్నీ కలం ద్వారా వెలుగులోకి వచ్చినప్పుడు అది సాహిత్యంగా రూపుదిద్దుకుంటుంది. ముఖ్యంగా ఆధునిక తెలుగు సాహిత్యం కేవలం వినోదానికి పరిమితం కాకుండా, సమాజాన్ని ఆలోచింపజేసే శక్తిగా మారింది. పేదరికం, కుల వివక్ష, స్త్రీ అసమానతలు, నిరుద్యోగం, రాజకీయ అవినీతి, మానవ విలువల పతనం వంటి అనేక సామాజిక సమస్యలను ఆధునకి రచయితలు తమ రచనల ద్వారా ప్రజల ముందుంచారు. అందుకే ఆధునిక తెలుగు సాహిత్యం ఒక చైతన్య ఉద్యమంగా నిలిచింది.

"పువ్వులా పరిమళించేది ప్రేమ
దీపంలా వెలిగించేది సాహిత్యం"

పువ్వు పరిమళం ఎలా నిశ్శబ్దంగా వ్యాపిస్తుందో అలాగే మంచి సాహిత్యం కూడా సమాజంలో చైతన్యాన్ని వ్యాప్తి చేస్తుంది.

**కీలక పదాలు :**

ప్రతిస్పందన, మౌన గురువు, అంతర్మథనం, నిశ్శబ్దసాక్ష్యం, వైఫల్యం.

**ప్రవేశిక :**

మనిషి జీవితం భావాల సమాహారం. ఆ భావాలకు భాషను ఇచ్చేది సాహిత్యం. సమాజంలో జరిగే సంఘటనలు, ప్రజల బాధలు, ఆశలు, పోరాటాలు, all find expression through literature. అందుకే సాహిత్యాన్ని "సమాజానికి అద్దం"గా పేర్కొంటారు. ముఖ్యంగా ఆధునిక తెలుగు సాహిత్యం ప్రజల జీవితాలను కేంద్రంగా చేసుకొని సమాజ

చైతన్యానికి మార్గదర్శిగా నిలిచింది. పేదరికం, అసమానతలు, స్త్రీ సమస్యలు, రైతుల కష్టాలు, యువత ఆవేదనలు వంటి అనేక అంశాలను ఆధునిక సాహిత్య రచయితలు తమ కలం ద్వారా ప్రజల ముందుంచారు. ఈ విధంగా ఆధునిక సాహిత్యం సమాజ మేల్కొలుపుకు శక్తివంతమైన సాధనంగా అవతరించింది.

**విషయ వివరణ :**

**తెలుగు సాహిత్య ఆవిర్భావం :**

"ప్రతి గొప్ప ఉద్యమం వెనుక ఒక కలం ఉంటుంది". కాలం మారినప్పుడు భావాలు మారుతాయి; భావాలు మారినప్పుడు సాహిత్యం కొత్తరూపం దాల్చుతుంది. పాశ్చాత్య విద్య, జాతీయోద్యమం, సామాజిక సంస్కరణ ఉద్యమాల ప్రభావంతో తెలుగు సాహిత్యంలో ఆధునికత ఆవిర్భవించింది. రాజులు, దేవతలు, పురాణ గాథలు నుంచి సాహిత్యం సాధారణ మనిషి జీవితం వైపు మళ్ళింది.

రైతు కష్టం, కార్మికుడి చెమట, నిరుద్యోగ యువకుడి ఆవేదన, మహిళల అంతర్మథనం - all became subjects of literature. ఈ మార్పుతో సాహిత్యం ప్రజల గుండెచప్పుడుగా మారింది.

"కాలం మారితే కవిత్వం మారుతుంది;
కానీ మనిషి బాధ మాత్రం మారదు"

**సమాజ సమస్యలకు అద్దంగా సాహిత్యం :**

ఆధునిక తెలుగు సాహిత్యం సమాజంలోని అసమానతలను బలంగా ప్రశ్నించింది. కుల వివక్ష, పేదరికం, అవినీతి, నిరక్షరాస్యత వంటి సమస్యలు ముందుంచారు. ఒక చిన్న కథను పరిశీలిస్తే -

ఒక గ్రామంలో చదవాలని ఆశతో ఉన్న బాలుడు రాత్రి వీధి దీపం కింద చదువుకుంటున్నాడు. అదే సమయంలో పెద్ద భవనాల్లో వెలుగులు మెరిసిపోతుంటాయి. కానీ ఆ వెలుగుల కంటే అతని కళ్ళల్లోని ఆశ ఎక్కువ ప్రకాశిస్తుంది. ఈ దృశ్యం సమాజంలోని ఆర్థిక అసమానతలను మాత్రమే కాదు, విద్య కోసం జరుగుతున్న పోరాటాన్ని కూడా తెలియజేస్తుంది.

ఇలాంటి సాధారణ జీవిత సంఘటనలే ఆధునిక సాహిత్యానికి ప్రాణం.

**ప్రజా చైతన్యంలో కవిత్వం పాత్ర :**

కవిత్వం హృదయాన్ని వేగంగా తాకే ప్రక్రియ. ముఖ్యంగా ఆధునిక కవిత్వం ప్రజల బాధలను స్వరంగా మార్చింది. కవులు కేవలం ప్రకృతిని మాత్రమే వర్ణించలేదు. సమాజంలోని అన్యాయాన్ని కూడా ప్రశ్నించారు.

"కవి కలం కదిలితే
నిద్రలో ఉన్న సమాజం మేల్కొంటుంది"

ప్రజా కవిత్వం యువతలో ఆలోచన శక్తిని పెంచింది. శ్రమ, గౌరవం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను వ్యాప్తి చేసింది.

**స్త్రీ చైతన్యానికి ఆధునిక సాహిత్యం :**

గతంలో స్త్రీ పాత్ర ఇంటికే పరిమితమై ఉండేది. కానీ ఆధునిక తెలుగు సాహిత్యం మహిళను ఆలోచించే వ్యక్తిగా, ప్రశ్నించే వ్యక్తిగా చిత్రించింది. మహిళల విద్య, స్వేచ్ఛ, ఆత్మగౌరవం వంటి అంశాలు సాహిత్యంలో ప్రధాన చర్చగా మారాయి.

ఒక తల్లి తన పిల్లల కోసం తన కలలను త్యాగం చేస్తుంది. ఒక యువత తన స్వేచ్ఛ కోసం సమాజంతో పోరాడుతుంది. ఇలాంటి పాత్రలు పాఠకుడి మనసును కదిలిస్తాయి.

"ఆమె మౌనం ఓటమి కాదు,
ఎన్నో ప్రశ్నల ప్రారంభం"

"తల్లి తన కలలను కాలానికి అప్పగిస్తుంది,
కానీ పిల్లల భవిష్యత్తును ఆశతో నిర్మిస్తుంది"

ఈ విధంగా ఆధునిక సాహిత్యం మహిళా చైతన్యానికి వేదికగా నిలిచింది.

**కథలు, నవలలు – జీవిత వాస్తవాల ప్రతిబింబం :**

ఆధునిక కథలు, నవలలు మనిషి జీవితంలోని వాస్తవాలను సమాజంగా చిత్రించాయి. నగర జీవన ఒత్తిడి, మధ్యతరగతి కుటుంబాల సమస్యలు, రైతుల ఆత్మవేదన వంటి అంశాలు పాఠకులకు లోలోపల ఆలోచింపజేస్తాయి.

ఒక రైతు అప్పుల బాధతో తన పొలాన్ని చూస్తూ కన్నీరు పెట్టుకుంటాడు. ఆ కన్నీటి వెనుక కేవలం ఒక వ్యక్తి బాధ కాదు, తన కుటుంబ బాధ మాత్రమే కాదు, మొత్తం సమాజ వ్యవస్థ వైఫల్యం దాగి ఉంటుంది.

"పొలంలో ఎండిపోయేది పంట మాత్రమే కాదు,
ఎన్నో రైతు కుటుంబాల ఆశలు కూడా..."

"రైతు కళ్ళల్లో కనిపించే ప్రతీ కన్నీటి బొట్టు,
నేల బాధ మాత్రమే కాదు... సమాజ నిర్లక్ష్యానికి నిశ్శబ్ద సాక్ష్యం"

"మంచి కథ మనిషిని ఒక్క క్షణ ఏడిపించగలదు,
జీవితాంతం ఆలోచింప చేయగలదు"

**ఆధునిక సాహిత్య ప్రభావం :**

నేటి యువతలో చైతన్యాన్ని పెంపొందించడంలో ఆధునిక తెలుగు సాహిత్యం కీలక పాత్ర పోషిస్తుంది. పోటీ, ఒత్తిడి, నిరాశల మధ్య జీవిస్తున్న యువతకు మంచి సాహిత్యం మార్గదర్శిగా నిలుస్తోంది.

ఒక మంచి పుస్తకం మనిషి జీవితాన్ని మార్చగలదు
ఒక మంచి కవిత మనసులో కొత్త ఆశలు నింపగలదు

అందుకే సాహిత్యాన్ని "మౌన గురువు" అని పిలుస్తారు.

"పుస్తకం చదివిన మనిషి
ఒక్క జీవితమే కాదు, అనేక జీవితాలు జీవిస్తాడు"

**ఆధునిక తెలుగు సాహిత్యం – సమాజ మార్పుకు మార్గదర్శి :**

ఆధునిక సాహిత్యం సమాజాన్ని మేల్కొల్పే శక్తి. మంచి సాహిత్యం మనిషిలో ఆలోచనలను రగిలిస్తుంది. ఆ ఆలోచన మార్పుకు దారి తీస్తుంది. సమాజంలో చీకట్లు పెరిగినప్పుడు సాహిత్యం దీపంలా మారుతుంది. అన్యాయం పెరిగినప్పుడు అది ప్రశ్నగా మారుతుంది. మానవత్వం తగ్గినప్పుడు అది మనసును మేల్కొల్పుతుంది.

**ఉపసంహారం :**

మొత్తం చూస్తే "ప్రతి గొప్ప ఉద్యమం వెనుక ఒక కలం ఉంటుంది"

ఆధునిక తెలుగు సాహిత్యం సమాజంలోని ప్రతిస్పందనను తన కలంతో ఆవిష్కరించిన మహత్తర శక్తిగా నిలిచింది. ఇది కేవలం వినోదానికి పరిమితమైన ప్రక్రియ కాదు; మనిషిని ఆలోచింపజేసే, ప్రశ్నించే, మార్పు వైపు నడిపించే చైతన్య దీపిక. పేదవాడి కన్నీటి వెనుకనున్న బాధను స్త్రీ హృదయంలోని మౌన వేదనను, యువతలోని ఆశయాలను, అసమానతలను సాహిత్యం అత్యంత హృద్యంగా ప్రతిబింబించింది.

ఆధునిక రచయితల కలం ప్రజల గుండెచప్పుడు అయ్యింది. వారి రచనలు సమాజాన్ని కదిలించాయి. మానవ విలువలను మేల్కొల్పాయి. అందుకే సాహిత్యం కేవలం అక్షరాల సమాహారం కాదు. అది సమాజ మార్పుకు మార్గదర్శకం.

"అణగారిన మనిషి అరుపుకి అక్షర రూపమే ఆధునిక సాహిత్యం"

అందువల్ల ఆధునిక తెలుగు సాహిత్యాన్ని చదవడం అంటే కేవలం కథలను తెలుసుకోవడం కాదు; సమాజాన్ని అర్థం చేసుకోవడం, మనిషిని మనిషిగా చూడడం, మార్పు కోసం ఆలోచించడం.

"మనిషిని మనిషిగా నిలబెట్టేది మానవత;
మానవతను నిలబెట్టేది సాహిత్యం"

కలం చేతిలో ఉన్న రచయిత కేవలం పదాలు రాయడు; సమాజ భవిష్యత్తును నిర్మిస్తాడు. అందుకే ఆధునిక తెలుగు సాహిత్యం నేటికీ జీవించి ఉంది. రేపటికి మార్గదర్శిగా నిలుస్తుంది.

**ఆధార గ్రంథాలు :**


1. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర - ఆరుద్ర.
2. మహాప్రస్థానం - శ్రీశ్రీ.
3. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు - డా॥. సి. నారాయణరెడ్డి.
4. కరుణ శ్రీ కవితా వైభవం.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# డాక్టర్ కే. బాలస్వామి గారి 'ఆత్మలింగ దర్శనం'



**బోరవెల్లి పవన్ కుమార్**
పరిశోధక విద్యార్థి, భారతీయ
ఇంజనీరింగ్ సైన్స్ మరియు టెక్నాలజీ
ఇన్నోవేషన్ యూనివర్సిటీ,
అనంతపురం. చరవాణి :
8125211720, 8919976218.

**మంగళగిరి శ్రీనివాసులు**
పర్యవేక్షకులు, సహాయ
ఆచార్యులు, తెలుగు విభాగం
పాలమూరు విశ్వవిద్యాలయం,
మహబూబ్ నగర్.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహము :**

ఈ వ్యాసము నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన ప్రసిద్ధ కవి, పండితులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ కే. బాలస్వామి గారు రచించిన "ఆత్మలింగ దర్శనం" అనే పద్య గ్రంథంపై సాగిన సమగ్ర సమీక్ష. ఈ గ్రంథంలో భక్తి, అద్వైత వేదాంత రహస్యాలు, త్రికరణ శుద్ధి ఆరాధన, అక్షర బిల్వార్చనల వైశిష్ట్యం తేటగీతి పద్యాలలో ఎలా ఆవిష్కృతమయ్యాయో, ప్రముఖ పండితుల అభిప్రాయాలతో పాటు పద్యాల ప్రతిపదార్థ, భావ, వ్యాకరణ, ఛందస్సు, అలంకార విశేషాలతో సహా ఇందులో విశ్లేషించబడింది.

**కీలక పదాలు :**

ఆత్మలింగ దర్శనం, డాక్టర్ కే. బాలస్వామి, తేటగీతి, అద్వైత సిద్ధి, అర్ధనారీశ్వరి, అక్షర బిల్వాలు, ప్రతిపదార్థము, వ్యాస సమీక్ష.

**ప్రవేశిక :**

తెలంగాణ నేల అనేక కవులకు పురిటిగడ్డ. అలాంటి కవులలో నారాయణపేట జిల్లా మరికల్ గ్రామములో శ్రీమతి బాలకిష్టమ్మ, శ్రీ అవుసలి కిష్టయ్య పుణ్య దంపతులకు మన్మధ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన తేదీ 25-03-1955 తెల్లవారుజామున బ్రహ్మీ ముహూర్తంలో ఒక దివ్య విభూతి జన్మించింది. "పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది" అన్న నానుడిలా చిన్నప్పటినుంచి అపారమైన తెలివితేటలతో గురువుల మనసును దోచుకొని, ఆ గురువులకే సహ ఉద్యోగిగా తెలుగు పండితుడిగా తాను చదువుకున్న పాఠశాలలోనే ఉద్యోగం సాధించినారు డాక్టర్ కే. బాలస్వామి గారు.

ఆయన ఆధ్యాత్మికంగా, సామాజికంగా 65 గ్రంథాలు రచించారు. డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం మాజీ రాష్ట్రపతి గారి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును 2000 సంవత్సరంలో అందుకున్నారు. ఆయన కరము నుండి జాలువారిన విశిష్ట రచనలలో 'ఆత్మలింగ దర్శనం' ఒకటి. ఈ గ్రంథాన్ని ప్రస్తుత వ్యాసంలో సమీక్షిద్దాం.

**విషయ వివరణ :**

**గ్రంథ నేపథ్యం – పండితుల ప్రశంసలు :**

ఈ ఆత్మలింగ దర్శనం అక్షరాలుగా ఆవిష్కృతమై 215 పద్యాలుగా దర్శనమిచ్చింది.

డాక్టర్ కే. బాలస్వామి గారు కవి పండితులు మాత్రమే కాదు పరిణతి చెందిన భక్తులు. త్రికరణ శుద్ధిగా శివ తత్వమును నమ్మినట్టు వారు అది యే భక్తి అనబడును అని ఒరిస్సా ప్రభుత్వ విద్యాశాఖ తెలుగు విభాగ విశ్రాంత రీడర్ డాక్టర్ పండితారాధ్యుల వీరేశలింగం గారు అభిప్రాయపడ్డారు.

మహారాష్ట్ర భివండికి చెందిన గండూరి లక్ష్మీనారాయణ కవి గారు వీరిని ఇలా మెచ్చుకోలు చేశారు :

"నిండు మనస్సుతోను మము నింగికి తీయని తెలుగు వాణితో
దండిగా నెత్తినావు కవితాత్ముడ,జోహారు నీకు,సర్వదా
గుండెల నిండ నిలుపుదుము, కూరిమితో భవదీయ పద్యముల్,
పండిత వర్య! మీ రచన భాషయు, భావము, తెల్గు తేజమున్."

జాతీయ కవి, ఉపన్యాస కేసరి పాలమూరు డాక్టర్ ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి గారు "ఈ శతకంలోని కొన్ని పద్య పాదాలు సామెతలుగా చలామణి అయ్యేవిధంగా ఉన్నాయి. కవి ప్రయోగించిన ఉపమానాలు మన నిత్య జీవితానికి చాలా సన్నిహితంగా ఉన్నాయి" అని పేర్కొంటూ "కవిచంద్ర వర్ధిల్లు" అని 5 కంద పద్యాలతో కవిని ప్రస్తుతించారు.

ఆత్మకూరు కవి శ్రీ రాజాలపల్లి బాబు దేవి దాస్ రావు గారు కవిగారిని ఇలా ప్రస్తుతించారు :

"కలుగుగావుత మీకుమీ సుతులకు కప్రంపు సౌఖ్యమ్ములున్
వెలుగుగావుత కీర్తి చంద్రికలు ఈ విశ్వమ్ములో ఖ్యాతిగా
: లగున్ గావుత మీరు కష్టములు ఎంత గొప్పదౌ బాటలో
ఇకపై నాల్గుయుగాలు మెచ్చునటు యేయి! మిత్రమా! ఎద్గుమా!"

**పద్యాల తాత్త్విక, వ్యాకరణ విశ్లేషణ :**

**పద్యం – 1 : విఘ్నేశ్వర ప్రార్థన**

శ్రీ గణాధిపతిని శీఘ్రమే కరుణించిన
ఆత్మ లింగ శతక మాది దలతు
వన్నె వాసి కెక్కి వర్ధిల్ల జగమంత
జయము శుభము లిమ్ము జయ గణేష!...1

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| శ్రీ గణాధిపతిని | = | సిరిసంపదలను ఇచ్చే, ప్రమథ గణాలకు అధిపతియైన వినాయకుడిని |
| శీఘ్రమే | = | త్వరగానే (వెనువెంటనే) |
| కరుణించిన | = | కరుణాకటాక్షాన్ని పొందినవాడనై |
| ఆత్మలింగ శతకము | = | 'ఆత్మలింగ శతకం' అనే ఈ కావ్యం యొక్క |

| | | |
|---|---|---|
| ఆది | = | ప్రారంభాన్ని (మొదటి పద్యాన్ని) |
| దలతు | = | తలచుకుంటున్నాను (ప్రార్థిస్తున్నాను). |
| జయ గణేష! | = | విజయాలను ఇచ్చే ఓ గణపతి దేవా! |

జగము + అంత (జగమంత) = ఈ లోకమంతా

| | | |
|---|---|---|
| వన్నె వాసికెక్కి | = | కీర్తి ప్రతిష్ఠలను పొంది |
| వర్థిల్ల | = | సుభిక్షంగా వర్ధిల్లేలా |
| జయము | = | విజయాన్ని |
| శుభముల్ | = | మంగళాలను |
| ఇమ్ము | = | మాకు ప్రసాదించుము. |

**పద్య భావము :**

ప్రమథ గణాలకు అధిపతియైన ఓ శ్రీ విఘ్నేశ్వరా! నీ కరుణాకటాక్షాలను శీఘ్రమే పొంది, నేను ఈ 'ఆత్మలింగ శతకము'ను ప్రారంభించి, మనస్సులో నిన్ను ధ్యానిస్తున్నాను. విజయ స్వరూపుడవైన ఓ గణేషా! ఈ లోకమంతా కీర్తి ప్రతిష్ఠలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లేలా అందరికీ ఎల్లప్పుడూ జయాన్ని, మంగళకరమైన శుభాలను ప్రసాదించు తండ్రీ!

**సంధులు :**

| | | |
|---|---|---|
| శీఘ్రము + ఏ | : | శీఘ్రమే - ఉత్వ సంధి. |
| శతకము + ఆది | : | శతకమాది - ఉత్వ సంధి. |
| జగము + అంత | : | జగమంత - ఉత్వ సంధి. |
| శుభములు + ఇమ్ము | : | శుభములిమ్ము - ఉత్వ సంధి. |
| గణ + అధిపతి | : | గణాధిపతి - సవర్ణదీర్ఘ సంధి. |

**సమాసాలు :**

| | | |
|---|---|---|
| గణాధిపతి | : | గణములకు అధిపతి - షష్ఠీ తత్పురుష సమాసము. |
| ఆత్మలింగ శతకము | : | ఆత్మలింగము అనే పేరు గల శతకము - సంభావనా పూర్వపద కర్మధారయ సమాసము. |
| జయగణేషుడు | : | జయమును ఇచ్చే గణేషుడు - ఉపపద తత్పురుష సమాసము. |
| ఛందస్సు | : | ఈ పద్యం "తేటగీతి" లక్షణాలను కలిగి ఉంది. (సూర్య, రెండు ఇంద్ర, రెండు సూర్య గణాలు). 1వ గణ మొదటి అక్షరం 'శ్రీ'కి, 4వ గణ మొదటి అక్షరం 'శీ'కి యతి మైత్రి కుదిరింది. |
| అలంకారాలు | : | 'శ', 'వ', 'జ' కారాలు పదే పదే రావడం వల్ల లివృత్త్యనుప్రాస, కావ్యారంభ మంగళం వల్ల లిలిఆశీరలంకారములి కలవు. |
| పద ప్రయోగాలు | : | 'శీఘ్రమే కరుణించిన' అనే పదం భగవత్ కృపా సాంద్రతను, 'వన్నె వాసికెక్కి' అనే జాతీయం లోక కీర్తిని సూచిస్తాయి. |

**పద్యం – 5 : సరస్వతీ ప్రార్థన**

పలుకులమ్మ నోట పలికించు పద్యాలు
మధుర భావమందు మనజు లొప్ప
ఆత్మలింగ శతక మా చంద్ర తారకం
వెలుగ జేయ వమ్మ కలుగ శుభము .....5

**పద్య భావము :**

ఓ సరస్వతీ దేవి (పలుకులమ్మ)! మానవుల మనస్సులలో తీయ్యనైన, పవిత్రమైన భావాలు ఒప్పేలా నా నోట పద్యాలను పలికించు. ఈ విధంగా రూపుదిద్దుకునే 'ఆత్మలింగ శతకం' అనే ఈ కావ్యం, ఆ చంద్రసూర్యులు, నక్షత్రాలు ఉన్నంత కాలం (ఆచంద్రతారకం) లోకంలో వెలుగులు విరజిమ్మేలా అనుగ్రహించు తల్లీ!

**పద ప్రయోగాలు :**

పలుకులమ్మ = సరస్వతీ దేవి; మనజులు = మానవులు; ఆచంద్ర తారకం = శాశ్వతంగా.

**సంధులు :**

పలుకులు + అమ్మ, భావము + అందు, మనజులు + ఒప్ప, వెలుగజేయవు + అమ్మ - ఇవన్నీ ఉత్వ సంధులు. కలుగున్౦శుభము - సరళాదేశ సంధి.

**సమాసాలు :**

| | | |
|---|---|---|
| పలుకులమ్మ | : | పలుకులకు అమ్మ - షష్ఠీ తత్పురుష. |
| మధుర భావము | : | మధురమైన భావము - విశేషణ పూర్వపద కర్మధారయ. |
| ఆచంద్రతారకము | : | చంద్రుడును, తారకలును ఉన్నంతవరకు - అవ్యయీభావ సమాసము. |
| అలంకారము | : | కావ్యం శాశ్వతంగా వెలగాలని కోరడం వల్ల లిఆశీరలంకారము, 'ప' కార పునరావృత్తి వల్ల లివృత్త్యనుప్రాసలి కలవు. |

**పద్యం – 14 : భక్త సులభుడు శివుడు**

మూడు గణములు ఇచ్చి ముక్కంటి ప్రీతిగా
శివుని దలచి దలచి చిత్తమందు
పిలిచినంత లోనే ప్రేమతో పలుకడా!
వత్స!యనుచు హృదయ వాసియగుచు...14

**పద్య భావము :**

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అనే మూడు రూపాలు కలిగిన ఆ ముక్కంటికి (శివునికి) ప్రీతి కలిగేలా... మనస్సులో నిరంతరం ఆ శివుడినే ధ్యానిస్తూ, ఆర్తితో పిలిచినంత మాత్రంలోనే ఆయన ప్రేమతో పలకకుండా ఉంటాడా? తప్పక పలుకుతాడు! మన హృదయంలోనే నివసించే అంతర్యామియై, ఎంతో వాత్సల్యంతో "నాయనా! (వత్సా!)" అంటూ ఆదుకుంటాడు.

| | | |
|---|---|---|
| పద ప్రయోగాలు | : | ముక్కంటి = మూడు కన్నుల శివుడు; వత్స = కుమారా/నాయనా; హృదయవాసి = అంతర్యామి. |
| సంధులు | : | ఇచ్చి + ముక్కంటి - ఇత్వ సంధి; చిత్తము + అందు, పిలిచినంతంలోనే - ఉత్వ సంధులు; వత్స + అనుచు, వాసి + అగుచు - యడాగమ సంధులు. |

**సమాసాలు :**

| | | |
|---|---|---|
| మూడు గణములు | : | మూడు సంఖ్య గల గణములు - ద్విగు సమాసము. |
| ముక్కంటి | : | మూడు కన్నులు కలవాడు --- బహువ్రీహి సమాసము. |
| హృదయ వాసి | : | హృదయమునందు నివసించువాడు --- సప్తమీ తత్పురుష. |

**ఛందస్సు : తేటగీతి పద్యం.**

అలంకారాలు : 'దలచి దలచి'లలో అర్థభేద జంట వల్ల చేకానుప్రాస, భక్తుడు పిలిస్తే శివుడు పలుకుతాడనే విశేషాన్ని ఆయన అంతర్యామి అనే సామాన్యంతో సమర్థించడం వల్ల అర్థాంతరన్యాస అలంకారము కుదిరింది.

**అంతరంగ పూజ – అద్వైత దర్శనం**

**పద్యం – 16 : అద్వైత సిద్ధి**

అంతరంగ మందు అద్వైత సిద్ధిని
పొంద వలయు నరుడు పూజ జేసి
దేవదేవునెపుడు దేహమందున జూడు
విశ్వనాథుడుండు వెలుగులందు....16

**పద్య భావము :**

మానవుడు బాహ్య పూజలు చేసినప్పటికీ... అంతిమంగా తన అంతరంగంలో 'జీవుడు, దేవుడు ఒక్కటే' అనే అద్వైత స్థితిని పొందాలి. ఆ దేవదేవుడైన పరమశివుడిని ఎప్పుడూ నీ దేహమునందే (ఆత్మ స్వరూపంగా) దర్శనం చేసుకోవాలి. ఎందుకంటే, ఆ విశ్వనాథుడు అంతటా నిండి ఉండే జ్ఞాన కాంతులలో నివాసముంటాడు.

సంధులు : అంతరంగము + అందు, దేవదేవుని + ఎపుడు, విశ్వనాథుడు + ఉండు, వెలుగులు + అందు - ఉత్వ సంధులు. పూజ + చేసి - గసడదవాదేశ సంధి.

**సమాసాలు :**

| | | |
|---|---|---|
| అద్వైత సిద్ధి | : | అద్వైతము అనేడి సిద్ధి - రూపక సమాసము. |
| దేవదేవుడు | : | దేవుళ్లకు దేవుడు - షష్ఠీ తత్పురుష. |
| విశ్వనాథుడు | : | విశ్వమునకు నాథుడు - షష్ఠీ తత్పురుష. |

**ఛందస్సు : తేటగీతి పద్యం. 'దే' అక్షరానికి యతి మైత్రి.**

అలంకారాలు : పాదాంతాలలో 'అందు' శబ్దాల వల్ల లిఅంత్యప్రాస, పరమాత్మ అంతర్గత రూపాన్ని ఉన్నదున్నట్లు చెప్పడం వల్ల లిలిస్వభావోక్తిలి కలవు.

**పద్యం – 21 : అర్ధనారీశ్వర తత్త్వం**

అంబ శివుని సగము అర్ధనారీశ్వరీ
జగతి నడుపు చుండు జయము గాను
విశ్వనాథుడేలు విశ్వమ్ము సర్వము
బాలసామి నోట బలికె కవిత......21

**పద్య భావము :**

జగన్మాత అయిన అంబ, పరమశివుని శరీరంలో సగభాగమై 'అర్ధనారీశ్వరి' రూపంలో ఈ జగత్తునంతటినీ ఎంతో జయప్రదంగా నడిపిస్తోంది. ఆ విశ్వనాథుని అనుగ్రహం చేతనే బాలస్వామి నోట ఈ కవితా రూపంలో పద్యాలు పలుకుతున్నాయి.

| | | |
|---|---|---|
| సంధులు | : | సగము + అర్ధనారీశ్వరి, నడుపుచు + ఉండు, విశ్వనాథుడు + ఏలు - ఉత్వ సంధులు. నోట + పలికె (నోటబలికె) - సరళాదేశ సంధి. |

**సమాసాలు :**

| | | |
|---|---|---|
| అర్ధనారీశ్వరి | : | అర్ధశరీరమున నారియైన ఈశ్వరి - మధ్యమపదలోపి సమాసము. |
| విశ్వమ్ము సర్వము | : | సర్వమైన విశ్వము - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము. |
| అలంకారాలు | : | 'వ', 'స' కారాల ఆవృత్తి వల్ల లివృత్త్యనుప్రాస, కవిత్వ ప్రాప్తికి శివపార్వతుల జగత్ రక్షణే కారణం అనడం వల్ల లిలికావ్యలింగ అలంకారములి ప్రకాశిస్తోంది. |

**పద్యం - 75 : శరణాగతి ప్రార్థన**

చిత్తమందు నీవే శివలింగ భవహరా
భావమందు నీవె భర్గదుర్గ
హృదయమందు నీవె హృదయేశ సర్వేశా
పాహి పాహి లింగ పార్వతీశ....75

**పద్య భావము :**

సంసార బంధాలను, పాపాలను హరించే ఓ శివలింగ స్వరూపుడా! నా చిత్తమునందు, భావమునందు, హృదయమునందు నీవే కొలువై ఉన్నావు. ఓ పార్వతీపతీ! నన్ను కాపాడు, కాపాడు (రక్షించు).

| | | |
|---|---|---|
| ప్రతిపదార్థ విశేషాలు | : | భవహరా = జన్మల భయాన్ని పోగొట్టేవాడా; భర్గ = తేజోమయుడా; పాహి పాహి = రక్షించు రక్షించు. |
| సంధులు | : | చిత్తము + అందు, భావము + అందు, హృదయము + అందు - ఉత్వ సంధులు. హృదయ + ఈశ, సర్వంఈశ - గుణ సంధులు. పార్వతీ + ఈశ - సవర్ణదీర్ఘ సంధి. |
| సమాసాలు | : | భవహరుడు (ద్వితీయా తత్పురుష), హృదయేశుడు, సర్వేశుడు, పార్వతీశుడు (షష్ఠీ తత్పురుష), భర్గదుర్గ (ద్వంద్వ సమాసము). |
| అలంకారాలు | : | 'నీవే' అనే పదబంధ పునరావృత్తి వల్ల లిలాటానుప్రాస, 'భ', 'ప' కారాల వల్ల వృత్త్యనుప్రాసలి అలంకారాల శోభ కనిపిస్తుంది. |

**కీర్తనా భక్తి - అక్షర బిల్వార్చన**

**పద్యం - 86 : నిరంతర పూజ**

నిత్య కోటిలింగ నీరాజనాలిచ్చి
పూజ జేయ చుంటి రాజమౌళి
నాగభూషనిన్ను నానా విధాలుగా!
పొగడు చుంటి లింగ పొద్దులనక.....86

**పద్య భావము:**

తలపై చంద్రుడిని ధరించిన ఓ రాజమౌళీ! నీకు ప్రతిరోజూ కోటిలింగాల రూపంలో నీరాజనాలు ఇస్తూ పూజలు చేస్తున్నాను. ఓ నాగభూషణుడా! పగలు, రాత్రి అనే తేడా లేకుండా (పొద్దులనక) నిన్ను అనేక విధాలుగా కీర్తిస్తూనే ఉన్నాను.

| | | |
|---|---|---|
| సమాసాలు | : | కోటిలింగములు (ద్విగు సమాసము), రాజమౌళి, నాగభూషణుడు (బహువ్రీహి సమాసాలు). |
| అలంకారాలు | : | 'న', 'ల', 'ప' హల్లుల ఆవృత్తి వల్ల లివృత్త్యనుప్రాస, రాత్రింబవళ్లు స్తుతించే ఆరాధనా శైలిని సహజంగా వర్ణించడం వల్ల లిలిస్వభావోక్తిలి లీనమై ఉంది. |

**పద్యం – 196 : అక్షర బిల్వాలు**

ప్రతి నిమిషము లింగ బ్రస్తుతి జేసేద
పద్య కుసుమ మాల పరిమళింప
ఆత్మలింగ నీకు అక్షర బిల్వాలు
ఓం నమశ్శివాయ ఓం నమస్తు....196

**పద్య భావము :**

ఓ ఆత్మలింగ స్వరూపుడా! నా పద్యాలనే పూలదండ భక్తి సువాసనలను విరజిమ్మేలా నేను ప్రతి నిమిషం నిన్ను కీర్తిస్తూనే ఉంటాను. స్వామీ! నీ అర్చన కోసం నా కవితలోని అక్షరాలనే బిల్వపత్రాలుగా (మారేడు దళాలుగా) నీకు సమర్పిస్తూ 'ఓం నమశ్శివాయ' అని నమస్కరిస్తున్నాను.

| | | |
|---|---|---|
| సంధులు | : | నమః + శివాయ = నమశ్శివాయ (విసర్గ/శ్చుత్వ సంధి); నమః + తు = । నమస్తు (విసర్గ/సత్వ సంధి). |
| సమాసాలు | : | ప్రతి నిమిషము (అవ్యయీభావము), పద్య కుసుమ మాల (రూపక గర్భిత షష్ఠీ తత్పురుష), అక్షర బిల్వాలు (రూపక సమాసము). |
| అలంకారము | : | పద్యాలను 'కుసుమ మాల' తోనూ, అక్షరాలను 'బిల్వ దళాల' తోనూ అభేదంగా చెప్పడం వల్ల ఇది పరమ రమణీయమైన లిరూపక అలంకారములి. |

**పద్యం – 224 : త్రికరణ శుద్ధి సేవ**

చేతులారా శివుని చేతును పూజలు
నోరు నొవ్వ దలతు ఓం శివాయ
దయను జూపు శివుడ దర్శనాలందున
నన్నుగావుమయ్య నాత్మలింగ.......224

**పద్య భావము :**

ఓ ఆత్మలింగ స్వరూపుడా! నా చేతులు ధన్యమయ్యేలా ఆ పరమశివునికి నిత్యం అర్చనలు చేస్తాను. నా నోరు అలసిపోయేంతగా ఆ 'ఓం శివాయ' అనే మంత్రాన్ని స్మరిస్తూనే ఉంటాను. ఆ సదాశివుడు తన దివ్య మంత్రాలు నాపై కరుణాకటాక్షాలను కురిపించుగాక!

| | | |
|---|---|---|
| సంధులు | : | దయను + చూపు - సరళాదేశ సంధి; నన్నున్ + కావుము - ద్రుతప్రకృతిక సంధి; కావుము + అయ్య - ఉత్వ సంధి. |

| | | |
|---|---|---|
| అలంకారాలు | : | చేతులు, నోరు, అంతరంగములతో ఆరాధించే విధానాన్ని ఆర్ద్రంగా చెప్పడం వల్ల లిస్వభావోక్తి, 'త/ద', 'శ' అక్షరాల ఆవృత్తి వల్ల లిలివృత్త్యనుప్రాసలి అలరారుతున్నాయి. |

**పద్యం – 227 : నిత్య శుభ ప్రదాత**

ఆత్మలింగా నిన్ను ఆర్తితో వేడితి
కరుణజూపు లింగ కాంక్ష ధీర
నీదు దర్శనంబు నిత్యము నొసగుము
నీది కృపయే మాకు నిత్య శుభము...............227

**పద్య భావము :**

ఓ ఆత్మలింగ స్వరూపుడా! నా మనస్సులోని కోరికలు తీరేలా, ఆర్తితో నిన్ను వేడుకుంటున్నాను, నాపై కరుణ చూపించు. నీ దివ్య దర్శనాన్ని నాకు నిత్యము ప్రసాదించుము. నీ కృపయే మా జీవితాలకు నిత్య మంగళప్రదమైన శుభాలను చేకూరుస్తుంది.

| | | |
|---|---|---|
| వ్యాకరణ విశేషాలు | : | ఆర్తితోంవేడితి - తృతీయ తత్పురుష సమాస ఆధారిత పదం; కృపయే --- కృపంఏ (త్వార్థ/ఇత్వ సంధి చాయ). |
| ఛందస్సు | : | శతక నియమానుసారంగా నడిచిన ఉత్తమ తేటగీతిలి పద్య నడక. |

**ఉపసంహారము**

డాక్టర్ కే. బాలస్వామి గారు 'ఆత్మలింగ దర్శనము' అనే గ్రంథం ద్వారా - "నా ప్రార్థన విని, నా పూజలుకొని, నన్ను కరుణించు లోకనాథా! నీకివే శతకోటి అనంత కోటి ప్రణామాలు. నిత్యం నిన్ను నా హృదయంలో ఆత్మలింగ ప్రకాశంగా దర్శించుకోవాలని, ధరించాలని, అందరినీ తరింపజేయాలని నిన్ను కీర్తిస్తున్నాను. నా భక్తిలో లోపాలున్నా క్షమించి మా కోరిక నెరవేర్చు. ఆత్మీయంగా ఇప్పుడే దర్శనం కలిగించు శివ శివ! నన్ను ప్రార్థించడం తప్ప నేనేమీ చేయలేను భక్తమందార, భక్తవశంకర, భవహర, శంభో మహాదేవ, హర హర శివ శివ మహాదేవ, విశ్వనాథ, ఆత్మలింగ శరణు శరణు పాహిమాం, పాహిమాం, రక్షమాం, రక్షమాం, ఓం నమశ్శివాయ ఓం నమశివాయ" అంటూ స్వామి వారిని వేడుకుంటూ ఈ మహత్తర కావ్యాన్ని ముగించారు.

ఈ శతకం కేవలం ఒక భక్తి కావ్యం మాత్రమే కాదు, ప్రతి మానవుడు తన దేహంలోనే పరమాత్మను చూసుకోవాలనే అద్వైత సత్యాన్ని ప్రబోధించే దివ్య జ్ఞాన సాధన. తెలుగు సాహిత్య రంగంలో, విశేషించి శతక సాహిత్యంలో డాక్టర్ కే. బాలస్వామి గారి 'ఆత్మలింగ దర్శనం' ఆచంద్రతారకం నిలిచిపోయే విశిష్ట గ్రంథం అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**గ్రంథ ద్రవ్య దాతలు :**

ఈ గ్రంథం శ్రీ శక్తి వైద్యనాథ్ లింగం శ్రీమతి శెట్టి నాగమణి, నారాయణపేట్ జిల్లా మరికల్ గ్రామ వాస్తవ్యులు ఈ గ్రంథ ద్రవ్యదాతలు.

**ఆధార గ్రంథాలు :**

1. బాలస్వామి, కే. (డాక్టర్) - లిఆత్మలింగ దర్శనం (పద్య సంపుటి).
2. నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూపం (తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్)

★

భావవీణ
**BHAVAVEENA**
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
*Journal of Arts, Literary, Culture & Language Study*
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# బహుజనవాదంలో తెలంగాణ విద్యావిధానం



సక్కరికొండ చంద్రశేఖర్
తెలుగు ఉపాధ్యాయులు, నిజామాబాద్, సెల్ : 9704225206.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

"బహుజన వాదంలో తెలంగాణ విద్యా విధానం" అనే అంశం సామాజికంగా ప్రజలకు కలిగే న్యాయం, సమాన అవకాశాలు, అణగారిన వర్గాలను శక్తివంతం చేయడం అనే లక్ష్యాలపై ఆధారపడిన ఒక ముఖ్యమైన దృక్పథం. ఈ వ్యాసం ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగంలో తీసుకున్న చర్యలు బహుజన వాద ఆలోచనలకు దగ్గరగా ఉంటాయనే విషయాన్ని ఉద్బోధిస్తుంది.

**కీలక పదాలు :**

బహుజన వాదం, భావన - తెలంగాణ విద్యా విధానం - గురుకుల వ్యవస్థ - ఉచిత విద్యా పథకాలు - మహిళా విద్య - లక్ష్యాలు - సవాళ్ళు - పరిష్కారాలు - రాజకీయ పరిస్థితులు - సామాజిక స్థితిగతులు - ప్రజా జీవనం - ప్రభుత్వ పాలన - లక్ష్యాల సాధన.

**ఉపోద్ఘాతం :**

మానవుడు అనాదిగా తన మేధా సంపత్తితో స్వీయాధిక్యతను చాటుతూనే ఉన్నాడు. అనాదిగా తన చుట్టూ వున్న పద్ధతిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ తన అనుకూలమైన వ్యవస్థను నిర్మించుకుంటూ, తనకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మనిషిని తన దైనందిన జీవితంలో అర్థవంతమైన ప్రగతిశీల జీవనానికి మార్గం చూపే ముఖ్య ప్రక్రియ విద్య, ఆదర్శాలు, లక్ష్యాలు లేని విద్యావిధానం సరిగా రూపొందదు. విద్యా లక్ష్యాలు ఆ దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులకనుగుణంగా రూపొందడం వల్ల దృఢమైన వ్యవస్థను ఏర్పరచుకోవడం జరుగుతుంది.

ప్రపంచ చరిత్రలో అనేక గొప్ప వ్యక్తులు, శాస్త్రవేత్తలు, విద్వాంసులు, మేధావులు ఉద్భవించి ప్రపంచగతిని

ప్రగతిపథంలోకి మళ్లించి, సమాజ వికాసానికి, వ్యక్తి వికాసానికి ఎంతగానో తోడ్పడ్డారు. వారి నుండి పొందిన స్ఫూర్తి ఆధారంగానే నేటి విద్యావ్యవస్థ రూపుదిద్దుకున్నది. డా॥. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి అభిప్రాయంలో భారతీయ సమైక్యతను ఇటుకలు, సున్నంతోకాని, సుత్తి ఉలితో కాని కట్టడానికి వీలు కాదు. ఇది ప్రజల మనస్సులలో, హృదయాలలో నిశ్శబ్దంగా అభివృద్ధి చెందాలి. ఈ జాతీయ సమైక్యతను విద్య ద్వారా మాత్రమే సాధించవచ్చని డాక్టర్ రాధాకృష్ణన్ గారి అభిప్రాయం.

బహుజన వాదం అనేది సమాజంలో అణగారిన వర్గాలైన దళితులు, బీసీలు, గిరిజనులు, మైనారిటీల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న సిద్ధాంతం. విద్య ఈ వర్గాలను శక్తివంతం చేయడానికి ప్రధానమైన సాధనం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యారంగంలో తీసుకున్న చర్యలు బహుజన వాద భావజాలానికి అనుగుణంగా ఉండటం గమనించదగినది. ఈ వ్యాసంలో బహుజన వాద లక్ష్యాలను ఎలా ప్రతిబింబిస్తున్నదో విశ్లేషించబడుతుంది.

బహుజన వాదం "అత్యధిక జనాభాకు అత్యధిక ప్రయోజనం" అనే భావనపై ఆధారపడుతుంది. చారిత్రాత్మకంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలను కల్పించడం వారి సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచడం దీనిలోని ప్రధాన లక్ష్యం, విద్య ద్వారా ఈ వర్గాలు చైతన్యవంతమై సమాజంలో సమాన స్థానం పొందగలవు.

**విషయ వివరణ :**

నిజాం పరిపాలన పెద్ద కుదుపుకులోనై అనేకక ఒడిదుడుకులోనైన ప్రాంతం తెలంగాణ. నాటి సామాజిక పరిస్థితి అధ్వాన్నంగా ఉండేది. వెట్టిచాకిరి, బానిసత్వం అమలులో ఉండేది. చదువుకునేందుకు సరైన వ్యవస్థ లేక ప్రజలు నిరక్షరాస్యత, అజ్ఞానంలో తమ జీవితాన్ని గడిపేవారు. తెలుగువారైన ప్రజలు నిజాం నిరంకుశత్వం వలన ఉర్దూ మీడియంలో చదువుకునేవారు. అలా కొద్దిమంది మేధావులు తమ సాటి ప్రజల కడగండ్లను దీనిస్థితిని తొలగించే ప్రయత్నం చేయడానికి కంకణం కట్టుకున్నారు. నాటి దీనస్థితిని రూపుమాపేందుకు అనేక మార్గాల్లో ఎదిరించారు. ఉద్యమబాట పట్టి విప్లవ శంఖాన్ని పూరించారు.

ఎన్నో ఉద్యమాలు, విప్లవాలు ప్రజల ప్రాణ త్యాగాలు తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించింది. వారి ధన, మాన, ప్రాణ త్యాగాలు, అవమానాలు ఎదుర్కోవడం వలన నిజాం నిరంకుశ పాలన అంతమైంది. నిజాం పరిపాలన తరువాత పరిపాలనలోకి వచ్చిన ప్రభుత్వంలో పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చింది. అయినప్పటికీ విద్యా ఉద్యోగాల్లో, సాగునీటి పంపకాలలో, ఆదాయ పంపిణీలోని అసమానతలు, తెలంగాణ భాషా సంస్కృతిక రంగాల్లో వెనుకబాటుకు, చిన్నచూపుకు గురైంది. తద్వారా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకమైంది.

ఏ జాతి జీవనమైన, వారి భాష, సంస్కృతి, స్వేచ్ఛ, విలువలు హక్కుల పరిరక్షణ ఆ ప్రాంత ప్రజల జీవనాన్ని ప్రతిబింబిస్తాయి. దీనికి విద్య వెన్నెముకగా నిలుస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు చేపట్టింది.

**విద్యా విధానంలో బహుజన దృక్పథం :**

**గురుకుల విద్యా వ్యవస్థ విస్తరణ :**

రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. సోషల్ వెల్ఫేర్, బీసీ మరియు మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇవి అణగారిన వర్గాల పిల్లలకు నాణ్యమైన నివాస విద్యను అందిస్తున్నాయి. ఈ విధానం వల్ల పేద కుటుంబాల పిల్లలు కూడా మెరుగైన విద్యను పొందుతున్నారు.

**ఉచిత మరియు సమగ్ర విద్య :**

విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫార్ములు, హాస్టల్ వసతి సదుపాయాలు, పౌష్టిక ఆహారం ప్రభుత్వం ఉచితంగా అందించడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గించబడింది. తద్వారా విద్యలో సమానత్వాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నది. ఇంకా ఉచిత నిర్బంధ విద్యను అమలును దృఢపరచాలి.

**బాలికల విద్యకు ప్రోత్సాహం :**

బహుజన వాదంలో మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. తెలంగాణలో బాలికల కోసం కెజిబివి వంటి ప్రత్యేక గురుకులాలు, హాస్టల్ సదుపాయాలు, భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.

**స్కాలర్‌షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ :**

ఆర్థికంగా వెనుకబడి, సామాజికంగా వ్యగ్రతకు గురైన పేదవారి పిల్లలు వారి విద్యను కొనసాగించేంటందుకు ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు కూడా ఉన్నాయి. ఇవి బహుజన వర్గాల విద్యార్థులకు కొత్త అవకాశాలను తెరుస్తున్నాయి.

**సామాజిక న్యాయం :**

పాఠ్యాంశాలలో సమానత్వం, మానవ హక్కులు, సామాజిక న్యాయం, తెలంగాణ సంస్కృతి, భాష, కళలు, సాహిత్యం పట్ల అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులలో చైతన్యం తేవడానికి కృషి చేయడం జరుగుతున్నది. దీనివల్ల వెనుకబాటుకు, అణచివేతకు గురైన తమ సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను గుర్తెరిగి సంస్కృతి పరిపుష్టిని చేకూర్చుకునే అవకాశం కలుగుతుంది.

ఈ విధంగా బహుజనవాద లక్ష్యాల సాధనలో విద్యా విధానం ప్రధాన పాత్ర వహిస్తుంది. అణగారిన వర్గాలను ఇది శక్తివంతం చేసి వారిలో చైతన్యాన్ని కలిగిస్తుంది. బహుజనులకు అనేక రంగాలలో సమాన అవకాశాలను కల్పిస్తుంది. తద్వారా సామాజిక అసమానతలను పోగొడుతుంది. ఆర్థికంగా పురోగతిని సాధింపజేసి సామాజిక రుగ్మతలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి గొప్ప పౌరులుగా ఎదిగేలా చేస్తుంది.

**పరిమితులు మరియు సవాళ్ళు, పరిష్కార మార్గాలు :**

- ప్రస్తుత తెలంగాణ విద్యా విధానం బహుజన వాదానికి అనుగుణంగా ఉన్నప్పటికీ కొన్ని సవాళ్లు ఉన్నాయి.
- తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోపం అధికంగా ఉంది. దీనిని నివారించడానికి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోపం అధికంగా ఉంది. దీనిని నివారించడానికి గ్రామీణ విద్యా మౌలిక వసతులను అభివృద్ధి పరచాలి.
- విద్యా వ్యవస్థను పీడిస్తున్న సమస్యలలో నాణ్యమైన ఉపాధ్యాయుల కొరత. దానిని నివారించడానికి ఉపాధ్యాయుల నియామకం మరియు వారికి వృత్తి నైపుణ్య శిక్షణ అవసరం ఉంది. తద్వారా విద్యా నాణ్యతలో అసమాతనలు తగ్గుతాయి.
- డిజిటల్ సౌకర్యాల కొరత - పాఠశాలలకు అంతర్జాల సౌకర్యాలను కలుగజేసి, నాణ్యమైన డిజిటల్ పరికరాలను అందజేయడం, దాని వల్ల డిజిటల్ ఎడ్యుకేషన్‌ను విస్తరించాలి.
- పాఠశాలలు మరియు కళాశాలలు మధ్య గ్యాప్ అధికంగా ఉండడం - సమగ్రమైన పర్యవేక్షణ వ్యవస్థ, నాణ్యమైన బోధన పద్ధతులు - పాఠ్యాంశాల వల్ల విద్యార్థులను ఆకర్షించడం ద్వారా ఈ సమస్యను దూరం చేయవచ్చు. దీనికోసం మాతృభాష అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది.

**ముగింపు :**

విద్యారంగంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉ

ంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింహభాగం విద్యారంగానికే ఖర్చు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని (2020) పటిష్టంగా అమలు పరచాలి. సర్వశిక్ష అభియాన్, రాజీవ్ విద్యామిషన్, ఎన్‌పిఇజిఎల్ వంటి జాతీయ కార్యక్రమాలను పట్టిష్టంగా అమలు చేయాలి. బాల బాలికల సర్వతోముఖాభివృద్ధి కోసం సక్సెస్ పాఠశాలలు సార్వత్రిక పాఠశాలలు (ఓపెన్ స్కూల్స్) నెలకొల్పి, మధ్యాహ్న భోజనం వంటి పథకాలను ఉన్నత విద్యకు విస్తరించాలి. నవోదయ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలను ఇంకా ఎక్కువస్థాయిలో విస్తరించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమగ్ర కంప్యూటర్ శిక్షణ (ఐసిటి ప్రాజెక్ట్)ను బలోపేతం చేయాలి.

బహుజన వాదంలో తెలంగాణ విద్యా విధానం ఒక ప్రగతిశీల అడుగు. ఇది అణగారిన వర్గాల అభివృద్ధికి, సమాజంలో అసమాతలను నిర్మూలించి సమానతలను స్థాపించడానికి దోహదపడుతుంది. గురుకుల పాఠశాలలు, ఉచిత విద్య, స్కాలర్‌షిప్స్ వంటి చర్యలు బహుజనవాద లక్ష్యాలను సాధించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అయితే ఈ సవాళ్లను అధిగమించి ఈ విధానాన్ని మరింత బలపరిస్తేనే తెలంగాణ విద్యా వ్యవస్థ సమామ మార్పుకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పవచ్చు. మరిన్ని సవాళ్లను అధిగమిస్తే ఈ విధానం మరింత సమర్ధవంతంగా మారుతుంది. తద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం.

**ఆధార గ్రంథాలు :**


1. విద్యా దృక్పథాలు - తెలుగు అకాడమి
2. ప్రముఖ రచయితల వ్యాసాలు మరియు జర్నల్స్
3. తెలంగాణ ప్రభుత్వం, విద్యాశాఖ అధికారిక నివేదికలు
4. అంతర్జాల వనరులు - ప్రభుత్వ వెబ్‌సైట్‌లు, విద్యా పోర్టల్స్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# వరంగల్ జిల్లా జానపద గేయకథలో – తిరుపతమ్మ గేయ కథ



డా॥. ధరవత్ సంతోష్ కుమార్
బంజార నగర్, తొర్రూర్, మహాబూబాబాద్, తెలంగాణ. చరవాణి : 9704450273.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహము :**

సాహిత్యపు మౌలికరూపం జానపదం. సాహిత్యం లిఖిత రూపం ధరించడానికి పూర్వం అదివాఙ్మయ రూపంలో ఉంది. ఈ వాఙ్మయ సాహిత్యానికి మౌలిక రూపంమే జానపదం. ఏభాషలోనైనా లిఖితరూప సాహిత్యం ఆవిర్భావించడానికి పూర్వం జానపద సాహిత్యం పుట్టింది. ఈ మౌఖిక సాహిత్యం లిఖితరూపాన్ని సంతరించేక్రమంలో వివిధ రూపాలలో పరిఢవిల్లింది. నిర్ధిష్టరూపం, రూపలక్షణం, రూపపరిణామం మొదలైన అంశాల్ని ప్రాతిపదికగా తీసుకోని మనం నేడు లిఖితరూపమైన వివిధ ప్రక్రియలుగా వింగడిస్తున్నాం. కానీ ఈ ప్రక్రియల ఆవిర్భావానికి పూర్వమే ప్రజాజీవితంలో మమేకమైన జానపద సాహిత్యం ఆవిర్భవించింది. కాలసూచికంగా లిఖిత సాహిత్య ఆవిర్భావానికి వీలుంది. జానపద సాహిత్య ఆవిర్భావం నిర్ధిష్టంగా చెప్పడం కష్టం.

మానవ ఆవిర్భావంతోనే అతని హావభావ ప్రకటనలోని విశిష్టతలతో జానపదం పురుడు పోసుకుంది. జానపదాన్ని విడి లిఖితసాహిత్యన్ని అధ్యయనం చేయడం నేలవిడిచి సాగుచేయడమే అవుతుంది. నేడు పరిశోధన పరిధి పెరిగిన క్రమంలో జానపద సాహిత్యంపై విస్తృతమైన పరిశోధనలు వస్తున్నాయి. జానపద సాహిత్య ఆవిర్భావం, జానపద సాహిత్య వికాసం, ప్రక్రియభేదం మొదలైన కోణాలలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనల మౌలికతత్త్వం జానపద సాహిత్యాన్ని రక్షించడం,అందులో ఉన్న వైవిధ్యాన్ని తరువాత తరాలకి అందించడం.

**కీలక పదాలు :**

దులానదుప్పట్లు, వరిగడ్డివాసాలు, ఈతాకు ఇల్లట, తాటాకుతడి, తుంగదూలాలే, మట్టిగురుగులు, మానాకుగంటాడు, ఏకును దండాలు, గుడ్డిదోమల్ల, బతుకమ్మ గుండు, పూనిగొట్టిందా.

**ప్రవేశిక :**

తెలుగు సాహిత్య పరిశోధన అనేక రకాలుగా పరిఢవిల్లింది. అది భావకవిత్వం రూపంలో, అభ్యుదయ కవిత్వ

రూపంలో, విప్లవ కవిత్వరూపంలో, దళిత కవిత్వరూపంలో, స్త్రీవాద సాహిత్యరూపంలో తెలుగు సాహిత్య పరిశోధన శాఖోపశాఖలుగా జరిగింది. జానపద సాహిత్యాన్ని కూడా తెలుగు సాహిత్య పరిశోధనలో భాగంగానే తీసుకోవడం జరిగింది. కానీ అదృష్టవశత్తు తెలుగు సాహిత్యానికి పూర్వకాలం నుంచే అనేక లిఖితమైన ఆధారాలున్నాయి. కానీ జానపద సాహిత్యాన్ని లిఖితబద్ధం చేసే ప్రక్రియ చాలా ఆలస్యంగా ప్రారంభమైందని వివరించవచ్చును.

"ప్రాచీనకాలం నాటి విభిన్న సాంస్కృతిక సమూహాల సంస్కృతీ వికాసాలను గుర్తించడానికి వారి ఆచార వ్యవహారాలు, విశ్వాసాలు, సంప్రదాయాలు, కళలు, సాహిత్యాది విషయాల్ని గమనించడానికి మనకు ద్వివిధమైన సామగ్రి లభిస్తోంది. ఒకటి తరతరాలుగా గ్రంథస్థంకాక కేవలం మౌఖిక సంప్రదాయంలో (Oral Tradition) నిలిచిపోయిన విజ్ఞానం. మరొకటి నాగరికత ప్రవాహానికిలోనై గ్రంథస్థరూపం పొందిన విజ్ఞానం. మొదటిది సాంప్రదాయక విజ్ఞానం, దీన్నే జానపద విజ్ఞానమని (Folklore) అంటాం. రెండోది గ్రాంథిక విజ్ఞానం (Booklore)." (మోహన్, జి.ఎస్. 2000 : 22).

ప్రపంచంలో ఉన్న ఏ భాషా సాహిత్యానికైనా, ఆ భాష యొక్క గొప్పతనం తెలుసుకోవడానికైనా, ఆ భాషా మూలరూపాలు తెలుసుకోవాలన్నా జానపద సాహిత్యమే మూలమని పరిశోధకులు వివరించడం జరిగింది. దీనినిబట్టి తెలుగు సాహిత్యానికి మూలం జానపద సాహిత్యమనే చెప్పాలి. తెలుగు సాహిత్యం కేవలం నన్నయకాలం నుంచే లేదని, నన్నయకు పూర్వమే తెలుగు సాహిత్య వికాసం జరిగిందని పరిశోధకులు నిర్ధారణ చేయడం జరిగింది. కావున తెలుగు సాహిత్యానికి పూర్వం కూడా జానపద సాహిత్యం ఉంది. దానివల్ల తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగువారి ఆచారాలు, సంప్రదాయాలు, మొదలైన అంశాలను గూర్చి మనం తెలుసుకుంటున్నాం. ముఖ్యంగా తెలుగువారి జీవన పరిస్థితులు, విధానాలను, వారి జీవన సరళిని తెలుసుకోవడానికి జానపద సాహిత్యమే మూల ఆధారం.

"జానపద కవిత్వంలో రెండు భాగాలు ప్రధానంగా ఉంటాయి. అందులో మొదటిది జానపదగేయం, రెండోది గేయకథ. ఈ గేయ కథలను డా. బిరుదురాజు రామరాజు గారు చారిత్రక గేయాలనీ, వీర గీతాలనీ, శ్రీహరి ఆదిశేషువు గారు వీరకథ వాఙ్మయమనీ, లేదా, సాహసిక కథావాఙ్మయమనీ, డా. తంగిరాలవెం కటసుబ్బారావుగారు, వీరగాథలనీ, డా. అర్వీయస్. సుందరం గారు కథాగేయాలనీ పిలిచారు. ఈ జానపద గేయకథలను ఆంగ్లంలో "Ballads" లేక "Narrative Folk Poetry" అని పిలుస్తారు. ఇది "బాహ్యారూపమునూ yric ను ఆంతరస్వరూపమున Epic ను పోలియుండునని పాశ్చత్య విమర్శకులు నిర్ణయించిరి. ఇది గేయరూపమునయున్న చిన్న ఇతిహాసం, లేదా కథాత్మకమగు పెద్దగేయము. Ballad శబ్దమునకు సరియైన తెలుగు శబ్దము వీరగాథ. జానపద గేయరూపము నుండి, వీరరస ప్రధానమగు కథను చెప్పుచు, సంచార గాయక భిక్షువుల (Minstrels) చేపాడబడు సరళ కథాగేయమే వీరగాథ అని తెలుగున నిర్వచించవచ్చును." (కాటమరాజు కథలు, మొదటి సంపుటం 1998 : పీఠిక - 1. X).

లిఖిత రచనలపై, లిఖిత రచనల విశిష్టతలన ంగురించి చెప్పడానికి లేదా అందులోని విషయాలను చెప్పడానికి ఆకారాలుఉంటాయి. కానీ జానపద సాహిత్యంలోని ప్రక్రియ వైవిధ్యానికి జనపదుని హావభావ ప్రకటనే మూలం. వచన రచనలలో ప్రముఖస్థానం సంపాధించుకున్న కథ జానపద సాహిత్యంలో కూడా ఉంది. ఇంకోరకంగా చెప్పాలంటే వచన రచనలలో ప్రక్రియ భేదాలైన ఇతిహాసం, పురాణం, నవల, నాటకం ఇత్యాది అన్ని ప్రక్రియలలో కూడా మౌలికంగా కథ ఉంటుంది. ఈ ప్రక్రియ అన్నింటిలో ఉన్న కథకి జానపద సాహిత్యంలో ఉన్న కథకి రూపంలో భేదం ఉంటుంది. ఇతిహాసం, పురాణం, నవల ఇత్యాది ప్రక్రియలలో కథ నిర్దిష్టంగా నిర్వచించదగ్గ ఒకరూపాన్ని సంతరించుకోని ఉంటుంది.

**విషయ వివరణ :**

జానపద సాహిత్యాన్ని ప్రధానంగా నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చును. గద్యాఖ్యానాలు, జానపద కవిత్వం, సామెతలు, పొడుపు కథలు. గద్యాఖ్యానాలను పుక్కిటి పురాణాలు, ఐతిహ్యాలు, జానపద కథలుగానూ, జానపద సాహిత్యాన్ని జానపద గేయాలు, జానపదగేయ కథలుగా వర్గీకరించవచ్చును. జానపద సాహిత్యంలో గేయకథలకు ఒక ప్రముఖమైన స్థానం ఉంది. గేయంలో కథ అంతర్లీనంగా ఉంటుంది. గేయానికి కథకు అవినాభావ సంబంధం ఉంటుంది. అందుకే ఆర్వీ.యస్.సుందరం గారు ఈశ్వరుడే అర్ధనారీశ్వరుడైనట్లుగా గేయమే కథాగేయం అవుతుందని పేర్కొన్నారు. జానపదగేయాలపై ఎక్కువగా పరిశోధనలు జరిగాయి, కానీ, జానపద గేయకథలపై ఎక్కువగా పరిశోధనలు జరగలేదు.

జానపద సాహిత్యంలో కథ అనునది వచన కథ, గేయకథ వంటి రూపాలలో పరిఢవిల్లుతుంది. వచన కథకి, జానపదంలో మౌఖికంగాసాగే వచన కథకి జనపదుడే మూలం అనిచెప్పవచ్చు. గేయకథలో కూడా గేయాన్ని కథరూపంలో చెప్పేటువంటి వ్యక్తి కేంద్రంగా కథనిర్మాణం జరుగుతుంది. దీనికి భిన్నంగా శిష్టసాహిత్యంలో (ఇతిహాసం, కథ, ఇత్యాది ప్రక్రియలలో) కథ నిర్దిష్టమైన నిర్మాణం ఉంటుంది. కాబట్టి జానపదంలో ఉన్న గేయాలు, గేయ కథలు అందులో ఉన్నటువంటి వస్తువు మొదలైన అంశాలు గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

గేయకథల ఆవిర్భావం ఎలా జరుగుతుంది? వాటి నిర్మాణం ఎలాఉంటుంది? గేయకథలు చెప్పే సందర్భంలో గేయకథకుడి కథన విధానం ఎలాఉంటుంది? కథలో కథన విధానం ఎలా ఉంటుది? మొదలైన అంశాల గురించి నేను పిహెచ్.డి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరంగల్ జిల్లా గేయకథల ఆధారంగా వివరించే పనిని ఈపత్రంలో చేశాను. నేను ఒక గేయకథను తీసుకోని అందులో ఉన్న నిర్మాణం - వస్తువు-సామాజిక ఇత్యాది అంశాలను వివరించే క్రమాన్ని ఈపత్రంలో చేశాను. తిరుపతమ్మ గేయకథను తీసుకోని విశ్లేషణ మరియు అందులోని ఉన్న సామాజికాంశాలను ఈపత్రంలో వివరించే పనిని చేశాను.ఈ తిరుపతమ్మ గేయకథను చింతకుంట్ల ముత్తమ్మ, వయస్సు 60 సంవత్సరాలు, గ్రామము : గోపాలగిరి, మండలం : తొర్రూర్, జిల్లా : వరంగల్, తెలంగాణ వాస్తవ్యులు దగ్గర నేను సేకరించడం జరిగింది. ఈ గేయకథ నిడిది 60 నిమిషాలు, నలుగురూ కలిసి వంత పడటం జరిగింది.

**తిరుపతమ్మ గేయకథ :**

పుట్టింది పెరిగింది ఏఊరు తల్లి ఓ తిరుపతమ్మ - 4 సార్లు
పుట్టింది పెరిగింది పెదకంచెబోలు ఓ తిరుపతమ్మ - 2 సార్లు
నిన్ను మనువిచ్చింది ఏ ఊరు తల్లి ఓ తిరుపతమ్మ - 2 సార్లు
నన్ను మనువుఇచ్చింది చినకంచెబోలు ఓ తిరుపతమ్మ - 2 సార్లు
దూలాన దుప్పట్లు దులిపి ఏసిరా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
వరిగడ్డివాసాలు తుంగదూలాలే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఈతాకు ఇల్లాట తాటాకు తడి ఓ తిరుపతమ్మ - 2 సార్లు
తినకంచంలేదు ఒట్టిచిప్పలులేవ్ ఓ తిరుపతమ్మ - 2సార్లు
తాగచెంబులేవ్మట్టి గురుగులేవ్ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
యప్పుడు గోపయ్య ఏమంట ఉండే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
గోగులమందను ఏగదోలినాడ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
వాకుంట మందను ఏగదోలిండ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
దిగిరానిబావిలో దిగి నీళ్ళుదాపే ఓ తిరుపతమ్మ - 4 సార్లు

| | |
|---|---|
| ఎక్కేకిపుట్టలు యోపుతున్నాడ ఓ తిరుపతమ్మ | - 2 సార్లు |
| వాగంద్రగొడ్డలిచేత పట్టిండా ఓ తిరుపతమ్మ | - 4 సార్లు |
| ఏమిచెతునెను ఏనూటబోదో ఓ తిరుపతమ్మ | - 2 సార్లు |
| గోగులమందను గోట్టుకున్నాడా ఓ గోపయ్య | - 4 సార్లు |
| ఏరాలియెంకమ్మ ఏమంటా ఉండే ఓ గోపయ్య | - 4 సార్లు |
| ఏమిచేతునెను ఏనూటబోదో ఓ గోపయ్య | - 2 సార్లు |
| చేతాడుబోక్కన చేతికి చెర్రా ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఏడేడుసుల్లుళ్ళు పోయింది కాదా ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఎన్నడన్ననేను చెదిన ఓ అక్క ఓ గోపయ్య | - 4 సార్లు |
| ఏడేడుసుల్లుళ్ళు పొయిందా బుడ్డి ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఏరాలియెంకమ్మ చెతికి చిందా ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఎన్నడన్న నేను సల్లిన అక్క ఓ గోపయ్య | - 4 సార్లు |
| విసుర్రాయి ఏమోచెతికి చిందా ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఎన్నడన్ననేను ఇసిరాన్న అత్త ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఏమిచెతునేను ఏనూటబోదో ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఇన్నిన్నికష్టలు నెన్నట్టబడదు ఓ గోపయ్య | - 2 సార్లు |
| మానాకు గంటాడు నాకులెదయె ఓ గోపయ్య | - 2 సార్లు |
| కడుపుకు అన్నంనాకు లేదయె ఓ గోపయ్య | - 2 సార్లు |
| వరనబుట్టిన నేను ఉన్నాన ఓ గోపయ్య | - 2 సార్లు |
| తల్లిదండ్రికెమో ఒకబిడ్డన్రా ఓ గోపయ్య | - 2 సార్లు |
| నాఇని తొడాంద్రూ ఏవరూలేరయ్య ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఆకలి అయితాంది అన్నంబెట్టె ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఏకునుగుదండలు పురుగులున్నాయిరా ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఎన్నడన్న నేను తిన్నానత్త ఓ గోపయ్య | - 4 సార్లు |
| పెట్టిన అన్నంపడావేసిందా ఓ గోపయ్య | - 2 సార్లు |
| నీకును మదంవచ్చింది కాదా ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఆబర్రెగుర్తులో పడవేసినాదె ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఏమిచెతునేను ఏనూటబోదు ఓ గోపయ్య | - 2 సార్లు |
| ఎక్కడిమందను ఏగదోలినవురా ఓ గోపయ్య | - 2 సార్లు |
| నాయినిబాదాలు జుత్తలేవయ్య ఓ గోపయ్య | - 2 సార్లు |
| వాగాంద్రగోడ్డలి చెతపట్టినావా ఓ గోపయ్య | - 2 సార్లు |
| పునిఉన్నచోటి నాపునిమెపినావా ఓ గోపయ్య | - 4 సార్లు |
| బంగారిపైటలు నడుముచుట్టిందా ఓ తిరుపతమ్మ | - 4 సార్లు |
| బజరుపంటిని ఎళ్ళిపోతాదా ఓ తిరుపతమ్మ | - 4 సార్లు |
| అప్పుడు గోపయ్య ఏంజేసిండో ఓ గోపయ్య | - 2 సార్లు |

చెప్పుల బజారుసప్పుడో లేదో ఓ గోపయ్య - 2 సార్లు
నాఇనిపున్నం యాడబోతాదో ఓ గోపయ్య - 2 సార్లు
గుడ్డోలుకూనోలు బజారల పంట్టో ఓ గోపయ్య - 2 సార్లు
వాళ్ళకు ఉంగ్టాలుపోతాయి కదా ఓ గోపయ్య - 2 సార్లు
నాఇనిపున్నంయాడబోతాదే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
వాళ్ళకు చెప్పులు నేనుకుట్టినే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
యట్టనే బజారు తిరుగుతున్నావా ఓ గోపయ్య - 2 సార్లు
పూని ఉన్నచోటనే పూనిపెట్టిండో ఓ గోపయ్య - 2 సార్లు
వాగాంధ్రగొడ్డలి చేతులున్నియిరా ఓ గోపయ్య - 2 సార్లు
గోపయ్యను అకడపులికొట్టిందా ఓ గోపయ్య - 2 సార్లు
ఇక్కడకాదనే ఓతిరుపతమ్మ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బంగారి చెతలు చేతికిచిరే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఏడును సుల్లుళ్ళుపోయింది కాదా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
చెదినచెదాడు నీళ్ళులెవయ్యె ఓ తిరుపతమ్మ - 2 సార్లు
చిపిరికట్టలు తీసుకున్నాదే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
చెంపలిపట్టెం ఏమోదెబ్బలు కొట్టె ఓ తిరుపతమ్మ - 2 సార్లు
వాక్కడ రైతాలు నీకు ఘూరన ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఇఇనిబాదాలేనేను పడన్రా గోపయ్య - 2 సార్లు
గోపయ్యజాడలో నేనుబోయనో ఓ గోపయ్య - 2 సార్లు
పెదబావ ఎంకన్న ఎమంటాఉండే ఓ గోపయ్య - 2 సార్లు
గుర్రాలసవార్ల గుడ్డిదొమర్ల ఓ తిరుపతమ్మ - 2 సార్లు
జానడంత జాగనాకియ్యరాదా ఓ బావయ్య - 2 సార్లు
నీకును భాగంలేదంటడేమి ఓ బావయ్య - 2 సార్లు
గుర్రాలసవర్ల గుడ్డిదొమల్ల ఓ తిరుపతమ్మ - 2 సార్లు
జానడంత జాగనాకియ్యరాదా మాయత్త గారు - 4 సార్లు
నన్ను అడక్కపిల్ల నీబావను అడిగే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఇఇని బాదాలు నాకెందుకురా ఓ గోపయ్య - 2 సార్లు
గుమ్ముల సందాది పొర్క తిసిందా ఓ గోపయ్య - 2 సార్లు
వాకిలి ఊకవే ఓ తిరుపతమ్మ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఎన్నడన్న నేను ఊకిన ఓ అత్త ఓగోపయ్య - 4 సార్లు
ఇఇని బాదాలు నేనుపడన్రా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బంగారి పైటలు నడుంచుట్టిందా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బాటాలు పట్టుకఎళ్ళి పోతావే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఆకలయిన నాకు అన్నంలేదో ఓ గోపయ్య - 2 సార్లు
మాడాకుగంటాడు నునెలేదాయ్యా ఓ గోపయ్య - 2 సార్లు

కడుపుకు అన్నాము నాకులేదయ్యా ఓ గోపయ్య - 2 సార్లు
పూని ఉన్నచోట పూనిమెపకురా ఓ గోపయ్య - 2 సార్లు
గోపయ్యజాడలో పోతాఉన్నదా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బతుకమ్మ గుండు ఎక్కడున్నదిరా ఓ గోపయ్య - 2 సార్లు
అడవిల కాదనగుండుకిందా రా ఓ గోపయ్య - 2 సార్లు
పులివచ్చినిన్ను పూనిగొట్టిందా ఓ గోపయ్య - 2 సార్లు
తిరుపతమ్మ గాథ ఏమిజేసిందో ఓ తిరుపతమ్మ - 2 సార్లు
వక్కటాచేయి ఏమోదొరికింది గాధా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
పైటలు ఇడుసుకాకొంగులేసిందా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
వాఇనిచేయిలు ఇంటికితెచ్చె ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బంగారి మంచెం ఉంచుకున్నాదా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
నాలుగుకోళ్ళాకు దయ్యలు బెట్టె ఓ తిరుపతమ్మ - 2 సార్లు
సబ్బులుయక్కడ కడుక్కున్నదెమీ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
చెయిని యక్కడ గడిగిన వమ్మ ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బంగారి మంచంలా చేయిపెట్టింది ఓ తిరుపతమ్మ - 2 సార్లు
చెయిని పక్కన పెట్టుకున్నాదా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
పక్కలబెట్టుకా పండుకున్నదిరి ఓ గోపయ్య - 4 సార్లు
తల్లిదండ్రికెమో ఒక్కబిడ్డన్రా ఓ గోపయ్య - 2 సార్లు
నాయినికట్టలు నాకెందుకయ్య ఓ గోపయ్య - 2 సార్లు
నన్నును వారాలు గోరిననాడు ఓ గోపయ్య - 2 సార్లు
నాతల్లిదండ్రి ఏమనిమొక్కె ఓ గోపయ్య - 2 సార్లు
తల్లికిదండ్రికి సందులేదాయ్య ఓ గోపయ్య - 2 సార్లు
తిరుపతమ్మ కాడికి నేనువత్తానానే ఓ గోపయ్య - 2 సార్లు
వాగొర్రైబోతుల బండికట్టెంర్రో ఓ తిరుపతమ్మ - 2 సార్లు
బండిమిదానెమో పావకట్టిండ్రా ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఆపాలకాయాలు నీకుపెట్టిరే ఓ తిరుపతమ్మ - 2 సార్లు
ఎడ్లబండికాదు ఏమీకాదయ్యో ఓ తిరుపతమ్మ - 2 సార్లు
గొర్రైబోతులనెమో బండికట్టిరా ఓ తిరుపతమ్మ - 2 సార్లు

## తిరుపతమ్మ గేయ కథ విశ్లేషణ :

### పరిచయం

తిరుపతమ్మ కథ గేయ రూపంలో ఉన్న జానపద కథ. ఇందులో తిరుపతమ్మ అనే స్త్రీ జీవితం వర్ణించబడింది. తిరుపతమ్మ పుట్టింది మొదలు చనిపోయేంత వరకు ఆమె జీవితంలోని ప్రధాన ఘట్టాలు ఈ గేయంలో వివరంచబడ్డాయి. వరంగల్ జిల్లా తొర్రూరు మండలంలోని జనపదులు ఈ కథను పంటపొలాలలో పనిచేసే సందర్భంలో పాడుకుంటారు. ఈ గేయకథ నిడిది 60 నిమిషాలు. దీనిలో జానపదగేయ కథ లక్షణాలు ఉన్నాయి. ఈ కథాగేయంలో కథన పద్ధతి, కథావస్తువులను ఈ కిందివిధంగా వివరించవచ్చు.

**మౌఖిక ప్రచారం :**

ఈ తిరుపతమ్మ కథాగేయం మౌఖికరూపంలో ప్రచారంలో ఉంది. ఈ కథాగేయానికి లిఖిత ఆధారాలు కనిపించడంలేదు. వరంగల్ జిల్లా తొర్రూరు మండలంలో ఈ గేయకథ మౌఖికరూపంలో ప్రచారంలో ఉంది. ఈ కథాగేయం గానంచేసే సందర్భంలో ఒకరు కథను గానంచేస్తే మిగతావారు అందుకొని వంతపాడటం కనిపిస్తుంది.

**సహజశైలి :**

తిరుపతమ్మ కథలోని శైలి సరళమైనది. ఇందులో పదాల పునరావృత్తి కనిపిస్తుంది. జానపదుల జీవితంతో మమేకమైన వస్తువులను సూచించే పదాలు ఇందులో వాడబడ్డాయి.

**ఉదా :**

1. దూలానదుప్పట్లు దులిపి ఏసిరా ఓ తిరుపతమ్మ.
2. వరిగడ్డి వాసాలు తుంగదూలాలే ఓ తిరుపతమ్మ.
3. ఈతాకు ఇల్లాట తాటాకు తడి ఓ తిరుపతమ్మ.

పై మూడు గేయకథ పాదాలలో వర్ణించబడిన దూలాలు, దుపట్లు, వరిగడ్డి, వాసాలు, ఈతాకు, తాటాకు తడి వంటి పదాలు జానపదులకు పరిచితమైన వస్తువులను సూచిస్తున్నాయి.

**కథన పద్ధతి :**

ఈ కథాగేయం ఎత్తుగడ ఒకరు ప్రశ్నవేస్తున్నట్లు అందుకు మరొకరు సమాధానం చెబుతున్నట్లుగా ప్రారంభమౌతుంది. ఈ ఎత్తుగడలో కథాగేయంలోని ప్రధానపాత్ర అయిన తిరుపతమ్మ పాత్ర పరిచయం చేయబడింది. కథాగేయం కొనసాగే సందర్భంలో కథాగేయాన్ని గానంచేసే వ్యక్తి తిరుపతమ్మ జీవితాన్ని వ్యాఖ్యానించడం కనిపిస్తుంది. కొన్ని సందర్భాలలో కథను గానంచేసే వ్యక్తి తనకి, కథాగేయంలోని పాత్రలకు అభేదాన్ని పాటిస్తూ కథనుగానం చేయడం కనిపిస్తుంది. మొత్తం మీద ఈ కథాగేయంలోని కథనంలో సర్వసాక్షి దృక్కోణం కనిపిస్తుంది.

**పునరావృతి :**

ఈ కథాగేయంలో "ఓతిరుపతమ్మ", "ఓగోపయ్య" అన్నపదాలు పునరావృత్తం అవుతున్నాయి. ఈ పునరావృత్త పదాలలో ఒకటి కథాగేయంలోని ప్రధానపాత్ర తిరుపతమ్మను సూచించగా ఇంకొకటి తిరుపతమ్మ భర్త గోపయ్య పాత్రను సూచిస్తున్నది.

**కథ వస్తువు :**

తరతరలుగా సమాజంలో స్త్రీలు అనేకమైన అణచివేతలకు, బాధలకు, ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఈ గేయకథ మొత్తంలో తిరుపతమ్మ అనే స్త్రీ జీవితం గూర్చి వివరిస్తూ తన జననం, వివాహం, వివాహనంతరం అత్తారింట్లో ఆమెపడే కష్టాలు వివరించబడ్డాయి. నేటికి కూడా అనేక గ్రామాలలో తిరుపతమ్మవలె స్త్రీలు అనేక బాధలకు గురి అవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చిన వారి జీవితంలోని వెలుగును తీసుకురావడం లేదు.

**పరిశోధన ఆవశ్యకత :**

జానపద విజ్ఞానంలోని సాహిత్య సంబంధమైన అంశాలను నేడు తెలుగు సాహిత్య పరిశోధనలో భాగంగా పరిశీలిస్తున్నారు. జానపద సాహిత్యంలో పరిశోధనలు గేయ, కథ, జాతీయాలు, సామెతలు, పొడుపుకథలు ఇత్యాది అంశాలపై పరిశోధనలు జరిగాయి. ఇప్పటివరకూ గేయకథలపై కొన్నిజిల్లాల పరిధులకు లోబడి పరిశోధనలు జరిగాయి. కాబట్టి వరంగల్ జిల్లా జానపద గేయకథలను సేకరించి లిఖితబద్ధం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ

గేయకథలలోని సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సామాజిక మొదలైన అంశాల గురించి విశ్లేషించి భవిష్యత్తరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నేడు ఆధునిక సమాజం పాశ్చాత్య సంస్కృతివైపు అడుగులు వేస్తోంది. జానపద సాహిత్యం కనుమరుగై పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. కనుక నా వంతు బాధ్యతగా గేయకథలకు పరిమితమై, పరిశోధనచేసి పిహెచ్.డి పట్టాను 2019లో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి తీసుకున్నాను.

**ఉపసంహారం :**

సమాజం మారేకొద్ది సమాజంలో ఉన్న జానపదుల అలవాట్లలో, ఆచార వ్యవహారాలలో, సంస్కృతిలో మార్పు సహజం కావున నేడు ప్రపంచీకరణ నేపథ్యంలో, మారుతున్న సమాజానికి అనుగుణంగా ప్రజలలో కూడా మార్పు వస్తుంది. తద్వారా మన సంప్రదాయం, ఆచారాలు, అలవాట్లు, గేయాలు, కథలు, గేయకథలు, సామెతలు, తిట్లు, ఆటలు ఇత్యాది అంశాలను మనం పూర్తిగా దూరం అవుతున్నాం. అవి పూర్తిగా మార్పుకు లోనుకాక ముందే మేల్కొని వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. జానపద సాహిత్య పరిధి విస్తృతమైంది. జానపద సాహిత్య పరిధిని గిరిగీసి చెప్పడం కష్టం. జానపద సాహిత్యం రత్నాలఘని. తవ్వితీసేకొద్ది విలువైన వజ్రాలు బయటపడుతూ ఉంటాయి. పూర్వం జానపద సాహిత్యం సంకుచితంగా ఉండేది. వాటిలో కథలు, పాటలు, సామెతలు, పొడుపు కథలు, ఆచారాలు లాంటివి మాత్రమే జానపద సాహిత్యం కిందికి వస్తే, ఈనాడు జానపద సాహిత్యపరిధి చాలా విస్తృతంగా మారింది. జానపద సాహిత్యం ప్రాదేశికంగా ఇల్లు, ఊరు, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం ఆధారంగాను, వివిధ ప్రక్రియల ఆధారంగానూ, వృత్తుల ఆధారంగానూ సమూహాల ఆధారంగాను, ఇత్యాది అంశాలను పరిశీలించవచ్చును.

**ఆధారగ్రంథాలు :**


1. కృష్ణకుమారి, నాయని, 2012 : తెలుగు జానపద గేయగాథలు, తెలుగు అకాడమి, హైదరాబాదు.
2. భక్తవత్సలరెడ్డి, ఎన్. 2012 : తెలుగు జానపద విజ్ఞానం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
3. మోహన్, జి.యస్, 2001 : జానపద విజ్ఞానాధ్యయనం, శ్రీనివాస పబ్లికేషన్స్, బెంగుళూరు.
4. రామరాజు, బి. 1978 : తెలుగు జానపద గేయ సాహిత్యము, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాదు.
5. సుందరం, ఆర్వీయస్. 1998 : ఆంధ్రుల జానపద విజ్ఞానం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
6. సుబ్బరామిరెడ్డి, ఎ. 1991 : కడప జిల్లా జానపగేయ గాథలు, శ్రీలక్ష్మీ పబ్లికేషన్స్, కడప.
7. సుబ్బారావు, టి.వి. 2012 : జానపద సాహిత్యము -వీరగాథలు, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
8. సుబ్బారావు, టి.వి.(సం) 1998 : కాటమరాజు కథలు, మొదటి సంపుటం, ద్వితీయ ముద్రణ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ - 04.


★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal) Journal of Arts, Literary, Culture & Language Study ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# "తెలుగు జాతి తొలి వెలుగు - కందుకూరి"



డా॥. కమ్ముల రవి గంగాధర శేషుకుమార్
తెలుగు లెక్చరర్, పోణంగి, పశ్చిమగోదావరి జిల్లా.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.P.O) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ఆధునిక తెలుగు జాతి తొలివెలుగుగా నిలిచిన గొప్ప దార్శనికుడు, ఆధునికాంధ్ర సాహిత్యయుగాదికి పునాదిలా నిలిచిన యుగపురుషుడు శ్రీ కందుకూరి వీరేశలింగం. ఆయన రచనలు, చేపట్టిన సాహితీ ప్రక్రియలు ఆధునిక తెలుగు సాహితీ సౌధానికి పునాది రాళ్ళు. మెరుగైన సమాజనిర్మాణం కోసం సంఘసంస్కరణే మార్గంగా కృషిచేసిన గొప్ప సాహితీమూర్తి. ఆయన ప్రతీరచనలోనూ సంఘ సంస్కరణాభిలాష ప్రస్ఫుటమౌతుండటంతో పాటు మానవతాదృక్పథం అంతర్లీనంగా గోచరిస్తుంది. సుదీర్ఘ గ్రంథమైన స్వీయచరిత్రము ఆయన వ్యక్తిత్వ మనస్తత్వాలకు దర్పణంలా నిలుస్తుంది. కవిగా, రచయితగానే కాకుండా పత్రికా రంగంలో కూడా ఎందరో మహనీయులకు స్ఫూర్తిప్రదాత.

**కీలక పదాలు :**

తొలివెలుగు - యుగపురుషుడు - స్త్రీవిద్య - సంఘసంస్కరణ - సేవానిరతి - వివేకవర్ధిని - రావుబహద్దూర్ - నవయుగ వైతాళికుడు - ఆదర్శప్రాయం - స్ఫూర్తిదాయకం.

**ప్రవేశిక :**

పంతొమ్మిదో శతాబ్దం ఉత్తరార్థ కాలంలో మానవత్వానికి అవరోధాలుగా పరిణమించిన పలు దురాచారాలను మూఢవిశ్వాసాలనూ, ముఖ్యంగా బాల్యవివాహాలూ, వృద్ధ వివాహాలూ, స్త్రీ వివక్ష, అవిద్య, ఉద్యోగుల లంచ గొండితనం, వేశ్యలంపటత్వం, సామాజిక అసమానతలు, కులతత్వం వంటి సాంఘిక రుగ్మతలను రూపుమాపేందుకు గొప్ప సంకల్పంతో కృషిచేశారు. మానవతా భావనలతో పరిమళించే సామాజిక వికాసాన్ని సాధించేందుకు జీవితాంతం కృషిచేసిన మహామనీషిగా కందుకూరి వారి స్థానం విశిష్టమైనది.

**విషయ విశ్లేషణ :**

వీరేశలింగం గారు సమాజంలో చదువు నేర్వని తల్లి, ఆ బిడ్డలకు ప్రథమ శత్రువుగా భావించేవారు. అందుకే స్త్రీవిద్యను ప్రముఖంగా ప్రోత్సహించారు. 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరివారి వంశంలో వీరేశలింగంగారే ఒక్కగానొక్క వంశాంకురం. ఆయన చిన్నతనంలోనే తన తాత తల్లి, తన తల్లి వితంతువులుగా ఉండటంతోపాటు వారియొక్క పరిస్థితిని మరియు పరిసర వితంతువు స్త్రీల దుస్థితిని ప్రత్యక్షంగా చూసినవాడైన వీరేశలింగం అనంతర కాలంలో వితంతు పునర్వివాహాలకు సంకల్పించాడు. స్త్రీల అవిద్య కూడా ఇందుకు అవరోధంగా భావించి బాలికా విద్యకు పెద్దపీట వేశాడు. వితంతు స్త్రీలకు మళ్ళీ వివాహం చేయడం శాస్త్ర సమ్మతమైన సత్కార్యంగా భావించాడు. 1881లో మొదటి పునర్వివాహం జరిపించడం ఆరోజుల్లో పెద్ద సాహసంగానే చెప్పాలి. అనాధ బాల పోషణాలయం వంటి పలు సంస్థలు నెలకొల్పి నిస్సహాయులకు అండగా నిలిచాడు.

1875 జూన్ నెల 'వివేకవర్ధిని'లో గుళ్ళూ గోపురాలకే కాకుండా ప్రజలకు ఉపయోగపడే అన్నదాన సత్రాలను నడిపిండం లాంటి దానధర్మాలు సాగించిన పందిరి మహాదేవుడి దాన నిరతిని గురించి రాస్తూ "పరమ దయాపరుడైన ఈశ్వరుడు అనుగ్రహించి ఈ లోకోపకార పారీణునిం జిరాయురుపేతుంగా జేయుగాక" అని కొనియాడిన తీరును గమనిస్తే మానవసేవ, పరోపకార కృత్యాలే నిజమైన దైవకార్యాలన్నట్లుగా ప్రకటించి చూపిన తీరులో మానవతా భావ ప్రబోధం ప్రస్ఫుటమౌతుంది.

వీరేశలింగం గారు స్త్రీలలో చైతన్యం పెంపొందించేందుకు 1883లో "సతీహితబోధిని" అనే మాసపత్రికను స్థాపించారు. ఆ పత్రికలో సత్యవతి చరిత్ర అనే చిన్న నవలను ప్రతినెల ప్రచురించేవారు. ఆ నవలలో కథానాయిక సత్యవతి పాత్ర ద్వారా సతీసహగమన వృత్తాంతాన్ని దాని దుష్ఫలితాలను వర్ణించాడు. సతీసహగమన దురాచారాన్ని ఖండించడంతోపాటు దాన్ని సమూలంగా రూపుమాపవలసిన ఆశ్యకతను తన పత్రికలద్వారా సందేశాత్మకంగా తెలియచెప్పేవాడు. వివేకవర్ధిని 1885 నవంబరు సంచికలో పేర్కొనబడిన దాని ప్రకారము ఆరోజుల్లో భారతదేశంలో పదేళ్ళ లోపు బాల వితంతువులు 63 వేలు, 25 సం.ల లోపు వారు లక్షా డెబ్బది నాలుగు వేలుగా చెప్పబడినదంటే ఆ పరిస్థితి యొక్క తీవ్రత అర్థమౌతుంది. ఇంకా లెక్కకు రానివారు ఎంతమందో? ఈవిధంగా ఆయన పత్రికల ద్వారా కూడా సామాజిక రుగ్మతలను రూపుమాపే సదాశయంతో కృషిచేశారు. వితంతువుల దయనీయ స్థితితో పాటు, కన్యాశుల్కం అనే దురాచారం కూడా నాటి సమాజంలో ఏవిధంగా వేళ్ళూనుకుందో తన పత్రిక ద్వారానే తెలియచెప్పడంతో పాటు, అందుకు తగిన పరిష్కారాలు సూచించడం మరియు ప్రజల్లో తగిన అవగాహన పెంపొందించేందుకు ఆచరణాత్మకంగా కృషిచేశారు.

"నారీశక్తి సే వికసిత్ భారత్ (2047) నేపథ్యంలో కందుకూరివారి సేవలు, సేవానిరతి ప్రస్తుత తరానికి కూడా ఆదర్శప్రాయం. బాలికల కోసం పాఠశాల నిర్వహణ, మహిళాజన వికాసోద్ధరణ కృషి, నిస్సహాయురాళ్ళైన స్త్రీల రక్షణ కోసం రక్షణాసంస్థలు నడపడం, సామాజిక చైతన్య సభలు, సమావేశాలు నిర్వహించడం, హాజరు కావడం, మొదలగునవన్నీ మనిషిలోని మంచితనాన్ని వెలికితీసి, మానవత్వాన్ని చాటిచెప్పే ప్రయత్నాలే నన్నది నిర్వివాదాంశం. సామాజిక చైతన్యం కోసం ప్రజలకు ఉపయోగపడే టౌన్ హాలు కోసం తన స్వంత హాలుని, స్థలాన్ని దానం చేసిన దానమూర్తి వీలేశలింగం గారు. ఇలా దాదాపు తన యావదాస్తిని సమాజం కోసమే వెచ్చించిన గొప్ప మానవతావాదిగా కందుకూరి వారి స్థానం సుస్థిరమైనది.

ఇండియా గవర్నమెంటు నుంచి "రావుబహద్దూర్" బిరుదును పొందిన సందర్భంలో ఆవుల చిన పార్థసారథి నాయుడు గారి చేత చెన్నపట్నం నుంచి నడిపింపబడిన 'ఆంధ్రప్రకాశిక'లో వెలువడిన అభినందన పత్రము కందుకూరి వారి సేవానిరతికి ఒక మచ్చుతునక. ఆంధ్రప్రకాశిక 1893 జనవరి 14న ప్రచురితమైన అభినందన పత్రములోని

వాక్యాలే ఇందుకు సాక్ష్యాలు. "ప్రస్తుతము ఇంగ్లీషు విద్యనభ్యసించిన నాగరికులందరిలోను ఈయన మహనీయుడు. ఈయనయొక్క అత్యద్భుతమగు నీతివర్తనయును, తెలుంగు గ్రంథముల వ్యాప్తికిని, అభివృద్ధికిని ఈయన పడిన ప్రయాసయును, సంఘ సంస్కరణము కొరకు ఇరువది సంవత్సరముల నుండి ఈయన పడుచుండిన పాటును ముఖ్యముగా స్త్రీ పునర్వివాహమునకై తన ధనమును, కాలమును, శక్తిని వినియోగ పరచుటయును, గుణవంతు ఆయినట్టియు దేశ క్షేమమును కోరినట్టియు, బుద్ధిమంతులైనట్టియు, సర్వజనులలోను ఆ మహనీయునకు మిగుల విఖ్యాతిని కలుగజేసినవి.... ఆ బిరుదు ఈ మహనీయుని నామమునకు చేర్పబడుటవలన దానికే ఎక్కువ కాంతి కల్గినది" అని ప్రస్తుతించడం వీరేశలింగం గారి గొప్పతనానికి నిదర్శనం.

**ఉపసంహారం :**

కందుకూరి వీరేశలింగం గారు సాహిత్యంలోనే కాకుండా సంఘ సంస్కరణ ఉద్యమకర్తగా కూడా ఆంధ్రుల చరిత్రలో ఒక గొప్ప దిగ్గజం. ఎన్ని బిరుదులైన ఆయన సేవానిరతి ముందు చిన్నబోతాయి అనడం అతిశయోక్తి కాదు. రాజమండ్రిలో 1907 డిశంబర్ 27న రాజమండ్రిలోని నాటక శాలలో జరిగిన ఘన సన్మానంలో కందుకూరి వారిని ఉద్దేశించి "దుఃఖభాజనులకు బ్రోపును, దీనులకుం బ్రాపును, శరణాగతులకుంకాపును, అసన్మార్గులకు రాపును నగు తమకును..." అని పునర్వివాహ సాంఘికులు మరియు పట్టణ ప్రముఖులు కీర్తించడం ఆయనలోని మానవతా దృక్పథానికి నిదర్శనం. స్త్రీ పునర్వివాహం మొదలుకొని, హితకారిణ సమాజం, వితంతు శరణాలయము, పలు పాఠశాలలు, పాఠశాలల్లో అందరికి విద్యార్జన ప్రవేశం కల్పించుట కోసం చేసిన ఉపన్యాసాలు, చేపట్టిన కార్యకలాపాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయి. ఆలోచింపచేస్తాయి. ముందుకు నడిపిస్తాయి. అందుకే కందుకూరి వారు మాటల్లోను, రచనల్లోకాదు, చేతల్లో కూడా మన తెలుగుజాతి గర్వించదగ్గ గొప్ప ఆచరణాత్మక సంఘ సంస్కరణవాదిగా, సంఘ సంస్కర్తగా ఆయన స్థానం సుస్థిరం, సర్వోన్నతం.

**ఆధార గ్రంథాలు :**


1. "వీరేశలింగం పంతులు - సమగ్ర పరిశీలన' - అక్కిరాజు రమాపతిరావు
2. స్వీయచరిత్ర - కందుకూరి వీరేశలింగం
3. మహాత్మా కందుకూరి వీరేశలింగం - బండారు తమ్మయ్య
4. తెలుగు సాహిత్య చరిత్ర - డా. జి.నాగయ్య
5. కందుకూరి స్త్రీ పాత్రలు - డా॥ శారద పావని
6. సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర - ఆరుద్ర


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# సామాజిక చైతన్యానికి అద్దం - చౌడూరి పద్యం



బి. జమున
పరిశోధక విద్యార్థిని, తెలుగు
భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పాఠశాల గార్లపహాడ్,
జిల్లా : మహబూబ్ నగర్
ఫోన్ : 8500169682.

డా. మన్నెమోని కృష్ణయ్య
పర్యవేక్షకులు,
తెలుగు శాఖ పాఠ్య
ప్రణాళికా సంఘం అధ్యక్షులు,
పాలమూరు విశ్వవిద్యాలయం.



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

చౌడూరి గోపాలరావు రచించిన సాహిత్యంలోని పద్య కావ్యాలైన మధుశాల, అభాగిని కావ్యాలలో సామాజిక జీవన వాస్తవాలు ప్రతిబింబిస్తాయి. సరళమైన భాషలో, భావ గాంభీర్యముతో, కరణ రసాత్మకంగా చిత్రించారు. సమాజంలోని అసమానతలను, స్త్రీ జీవిత దుస్థితిని, మానవ సంబంధాల విలువలను కవి హృద్యంగా ఆవిష్కరించారు.

**కీలక పదాలు :**

చౌడూరి సాహిత్యం, పద్యకావ్యం, సామాజిక స్పృహ, మానవతావాదం, స్త్రీ జీవితం, సమాజ సంస్కరణ, జీవన వాస్తవాలు, కారుణ్య భావం.

**ప్రవేశిక :**

సామాజిక కట్టుబాట్లను ధిక్కరించి అభ్యుదయ మార్గంలో సమాజాన్ని నడిపించిన సంస్కర్తలు, కవులు, గాయకులు, రచయితలు సమాజాన్ని కొత్త పుంతల్లో నడిపించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తారు. సంకుచిత ఛాందస వాద చెర నుండి సమాజాన్ని విడిపిస్తారు. కులమతాలకు, వర్ణ వర్గాలకు అతీతంగా అభ్యుదయ భావ వికాసంతో కృషి చేసి, మానవులంతా సమానమని గొంతెత్తి ఘోషించిన సంస్కర్తల ఉదారవాదానికి సమాజం పెద్దపీట వేస్తుంది. కులమతాల కుళ్ళును నిరసించి, సర్వ మానవ శ్రేయోదాయకమైన సందేశంతో మాట చెప్పినా, పాట పాడినా, ప్రబోధాత్మకమైన ఏ పని చేపట్టినా అది ఈ సమాజానికి హితము చేకూర్చేది అయినప్పుడు సామాజికులు ఆ అంశాలను శిరోధార్యంగా భావిస్తారు. అనుసరిస్తారు. అభ్యుదయ మార్గంలో సమాజాన్ని ముందుకు నడిపించిన సంస్కర్తలు ఎందరో ధృవతాలుగా మనకు దృగ్గోచరమవుతారు. అలాంటి కోవకు చెందిన రచయితలలో చౌడూరి గోపాలరావు ప్రముఖులు అని చెప్పడంలో సందేహం లేదు.

**విషయ వివరణ :**

పాలమూరు జిల్లాలో సుప్రసిద్ధ రచయిత. వక్త, పరిశోధకుడు, సాహితీ సంస్థల స్థాపకుడిగా, గాయకుడిగా, పత్రికా సంపాదకుడిగా, ప్రెస్ నిర్వాహకుడిగా, ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షా నిర్వాహకుడిగా, వయోజన విద్య ప్రచారకర్తగా, ప్రవచన కర్తగా, నటుడిగా, వ్యాఖ్యాతగా,విశ్లేషకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశీలి చౌడూరి గోపాలరావు. మానవతా కోణంతో సమాజాన్ని దర్శించి సంఘసంస్కరణ దృష్టితో రచనలు చేసి, సమాజానికి మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు.ప్రేరణాదాయకమైన చౌడూరి వ్యక్తిత్వం ఎందరెందరికో స్ఫూర్తిదాయకం.

**సాహిత్య, సామాజిక సేవ :**

చౌడూరి పాలమూరు జిల్లాలో అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటం వీరి సాహిత్య ప్రతిభా పాటవాలకు,పాండిత్య పటిమకు నిలువెత్తు నిదర్శనం. ఎస్వీ రామారావుస్థాపించిన జ్యోతిర్మయి సాహిత్య సంస్థలో చౌడూరి ప్రధాన కార్యదర్శిగా అనేక సాహిత్య, సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. జ్యోతిర్మయి పత్రిక ఆధ్వర్యంలో చాలా పుస్తకాలను ప్రచురించారుతన మార్గదర్శకత్వంలో ధర్మరక్ష పత్రికను నిర్వహించారు. ఉపాధ్యాయుడిగా పాఠశాలకే పరిమితము కాకుండా సమాజన్ని చైతన్య పరచడానికి అనేక రకాలుగా కృషి చేశారు.నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మలిచే బాధ్యతను తీసుకున్న గొప్ప సంస్కర్త చౌడూరి. జ్ఞాన యజ్ఞ సమితిని స్థాపించి గ్రామాలలో యజ్ఞాలను నిర్వహించడం సత్సంగాలు, మాతృమండలి, బాల సంస్కార కేంద్రాలను నిర్వహించారు. సామాజిక పరివర్తనయే తన ప్రధాన ఆశయంగా భావించి పన్నెండు గ్రంథాలను ఆవిష్కరించిన చౌడూరి సాహిత్య సేవ అనన్య సామాన్యం.ఈ గ్రంథాల నిండా ఆదర్శ సమాజాన్ని స్థాపించడానికి సోపానాలను సోదాహరణంగా వివరించిన చౌడూరి ప్రజాకవి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**చౌడూరి పద్యకావ్యాలు :**

పద్య కావ్యాలను ప్రతిభావంతంగా రచించడంలో చౌడూరి అందవేసిన చేయి. అత్యద్భుత పద విన్యాసంతో అలవోకగా పద్యాలను అల్లడంలో అతని కతడే సాటి. మైమరపించే పద్యగాన మాధుర్యం ఆయన స్వంతం. చౌడూరి రచించిన పద్య కావ్యాలలో మొదటిది 1. రోహిణి (ఖండకావ్యం) ప్రస్తుతం అలభ్యం. 2. మధుశాల దీనిని స్నేహలత కవితా సంఘం వారు 1964లో ప్రచురించారు.ఈ కావ్యంలో ఉత్పల,చంపక మాలలతో కూడిన వంద పద్యాలను రచించారు. 3.అభాగిని 1965 సంవత్సరంలో చౌడూరి అభాగిని కావ్యాన్ని రచించారు. ఈ కావ్యంలో చౌడూరి స్త్రీ హృదయంతో మమేకమై నూట యాబై ఐదు పద్యాలలో అనాథగా అసువులు కోల్పోయిన స్త్రీ జీవితాన్ని కరుణార్ద్ర భరితంగా ఆవిష్కరించారు. సమకాలీన సామాజిక ధోరణులను ప్రతిబింబించేలా పద్యకావ్యాలలో విభిన్నంశాలను సృజించారు.

**మధుశాల పద్య కావ్యం :**

సుప్రసిద్ధ పారసీక కవి ఉమర్ ఖయ్యాం రచించిన రుబాయిలను తెలుగులోకి అనువాదం చేసిన లబ్ధప్రతిష్టులైన కవులెందరో ఉన్నారు.అందులో ముఖ్యంగా రాయప్రోలు సుబ్బారావు, దువ్వూరి రామిరెడ్డి, ఆదిభట్ల నారాయణదాసు, బూర్గుల రామకృష్ణారావు, జంధ్యాల పాపయ్య శాస్త్రి మొదలగు ప్రముఖులెందరో ఉన్నారు. ఉమర్ ఖయ్యాం రుబాయిలకు అనువాదముగా దువ్వూరి రామిరెడ్డి రచించిన పానశాల స్ఫూర్తితో చౌడూరి మధుశాలను రచించి పాలమూరు పద్య కవితా సుగంధాలను సాహిత్య జగత్తుకు అందించారు.దువ్వూరి సాహిత్యాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ కవితా కల్పనలోని అనల్ప శిల్ప సౌందర్యాన్ని ఆకళింపు చేసుకొని ఆ మాధుర్యాన్ని పరిచయం చేసిన ప్రతిభా సంపన్నుడు చౌడూరి. దువ్వూరి పానశాలను యథాతథంగా గ్రహించక చౌడూరి స్వేచ్ఛా మార్గాన్ని అనుసరించారు. మధుశాలలో ప్రయోగించిన ఉపమానాలు, కల్పనలు, దృష్టాంతాలు, అలంకారిక వైచిత్రి అత్యద్భుతమైన రీతిలో

రచించి పాఠకులలో ఆసక్తిని రేకెత్తించారు. మధుశాల కావ్యంలోని ప్రస్తావనలో ఉమర్ ఖయ్యాంను గురించి ప్రస్తావిస్తూ ....

"ఓయి!ఖయామ!నా తలపులూరగ నీదగు పానశాలకుం
బోయి గ్రహించినాడ మధుపూరితపాత్ర కరద్వయమ్మునన్
హాయిగ ద్రావినాడ హృదయమ్ము భరించినయంత మత్తునై
వ్రాయగబూనితిన్ బుడతవారధులీదదలంచినట్లుగన్"

ఓయీ! ఖయామా! నామది తలపులలో నిండినట్టి నీదగు పానశాలకు వెళ్ళి మధువుతో నిండిన పాత్రను చేతిలోకి తీసుకుని హాయిగా త్రాగినాను. ఉడుత సముద్రమును ఈదవలెనని తలంచినట్లుగా నేను నా తనివిదీరా మధువును సేవించి రాయడానికి సిద్ధపడినానని తెలియచేశారు.ఇందులో చౌడూరి పద్య రచనా నైపుణ్యం అనన్యం.

"చదివితి వేదముల్ సకల శాస్త్రములెల్ల నెరింగినాడ నా
మది బ్రవహించు సంశయము మాపుదురంచు సతమ్ము పెద్దల
న్వెదకితి శిష్యునైతి ప్రభవించిన తెల్విని విప్పిచూడ నే
యది గానరాక రిక్త హృదయంబుననేగితి బానశాలకున్"

వేదములను, సకల శాస్త్రములను అధ్యయనం చేశాను. నా మదిలో వున్న సంశయములను తీర్చుకోవాలనే తపనతో పెద్దలను వెదికి వారికి శిష్యరికం చేశాను. నాకు అబ్బిన తెలివితేటలతో విశ్లేషించి చూస్తే నా సందేహాలకు సమాధానం లభించక శూన్య హృదయంతో పానశాలకు వెళ్ళినాను అనే విషయాన్ని మధుర మనోహరంగా తెలియ చేశారు.

"శాంతిని గోరదేని మధుశాలకు రమ్ము విశాలతత్వమున్
కొంత యెరుంగవచ్చు,సుర గ్రోలెడి వారి సమీపమందు,నా
చెంత వసించ నైక్యతయు శీధు గృహమ్మున మోక్షకామి వే
దాంత రహస్యమున్నెరుగు నయ్యెడలేవు నిరాశాపాశముల్ "

శాంతిని కోరుకున్న వారు మధుశాలకు వెళ్ళాలని ఈ పద్యంలో కవి చమత్కరిస్తాడు. అచ్చట విశాల తత్వాన్ని కొంత గ్రహించవచ్చు. సురను సేవించే వారి సమీపమందు ఐకమత్యం వెల్లివిరిస్తుంది. మధుశాలలో మోక్షకామి వేదాంత రహస్యాన్ని తెలుసుకుంటాడని, అక్కడ నిరాశా పాశములు వుండవని, ఆనంద రసతరంగాలలో తేలిపోతూ వుంటారని కవి మద్యపానం చేసే వారిని గురించి తెలియ చేశారు.

మధుశాల కావ్యంలో చౌడూరి విభిన్నమైన అంశాలను తీసుకుని సమకాలీన సమాజంలో జరుగుతున్న విపరీత ధోరణులను ఎత్తి చూపించారు.

**అభాగిని పద్య కావ్యం**

చౌడూరి గోపాలరావు రచించిన "అభాగిని" పద్యకావ్యంలో నానా యాతనలను అనుభవించిన ఒక దీనురాలి వృత్తాంతాన్ని తీసుకుని కరుణ రసస్ఫోరకంగా రచించారు. వరకట్నం అనే దురాచారం, సమాజంలో సమస్యగా మారి పట్టిపీడిస్తున్న సందర్భంలో కట్నం ఇచ్చుకోలేని ఆడపిల్లలెందరో ఈ మహమ్మారి బారిన పడి బలైపోతున్నారు. సామాజిక పరివర్తనయే తన ధ్యేయంగా వరకట్న దురాచారాన్ని పెకిలించడానికి తన వంతు బాధ్యతగా తీసుకుని వరకట్నం అనే వధ్యశిలపై బలైన మగువ కన్నీటి జీవితాన్ని కళ్ళకు కట్టినట్లుగా అభాగిని గ్రంథాన్ని రచించారు. కట్నం ఇచ్చు

కోలేని తల్లిదండ్రులు పెళ్ళి కాని ఆడపిల్లల్ని ఇంట్లో ఉంచుకోలేక వృద్ధులైన వారికి పిల్లనిచ్చి పెళ్ళి చేయడం, ఆడపిల్లల నిస్సహాయస్థితిని, మనోవేదనను కరణరసార్ద్రంగా వర్ణించారు.

" బ్రద్దలౌను గనుగొనల ధారలు కాల్వలయ్యెడిన్
దుండగముల్ బొనర్ప గల ధోరణి చిత్రము కన్నవార వి
ట్లుండుట ఘోరమౌగద ధర్మముదప్పువారికే
యండయులేదటంచిటు "యభాగిని" తెల్లముగాగ సేయదే"

వరకట్న బాధితులైన ఆడపిల్లల దుస్థితి చూస్తే గుండెలు బ్రద్ధలవుతాయని, కన్నీళ్ళు కాల్వలవుతాయని, దుండగములు చేసే వారి ధోరణి చిత్రమని, కన్నవారు ఇలా వుండటం ఘోరమని, అభాగిని కావ్యం తెలియచేస్తుంది. ఈపద్యంలో కవి రస స్ఫోరకంగా పలుకుబడులు, జాతీయాలతో, ఉత్ప్రేక్షతో పద్యానికి భావ పుష్టిని కలిగించారు. ఈ పద్యం సామాజిక వాస్తవికతకు నిలువుటద్దం అని చెప్పవచ్చు.

"రుసరుసలాడెనత్త కడురోషమునన్ నను జూచి కోడలున్
విసములు గ్రక్కె స్త్రీ జనము వెక్కసమాడిరి బంధువుల్ గనన్
ముసలి పతిన్ వధించెనని మూతులు ద్రిప్పిరి,ఊరి వారలున్
గుసగుసలాడిరయ్యా యొనగూడిన నా విధవత్వమెన్నుచున్"

విధి వంచితురాలైన అభాగినిని కట్న కానుకలు ఇవ్వలేని తల్లిదండ్రులు ఒక వృద్ధుడికి కట్టబెట్టారు. వృద్ధుడైన భర్త మరణిస్తే అత్త కోడలిపై నిర్దాక్షిణ్యంగా రుస రుసలాడింది రోషంతో తోడికోడలు నిందించింది.తోటి స్త్రీలు ఎగతాళి చేశారు, బంధువులు ముసలి భర్తను చంపుకున్నదని మూతులు తిప్పుకున్నారు.ఊరి వాళ్ళు ఆమె వైదవ్యాన్ని చూసి రకరకాలుగా పరిహాసమాడినారు. చౌడూరి ఈ పద్యాన్ని పలుకుబళ్ళతో జాతీయాలతో వాస్తవికతను కళ్ళకు కట్టినట్లు రచించారు.

'ఉదయమె లేచి వంట యిలు నూడ్చియు పాత్రల దోమి యింటిలో
నుదకము నింపి వంట యను వొందగ జేయవలెన్ బ్రభాతనుం
దెదుట జనంగ రాదు,చరియించిన దిట్లు లభించు దధ్యమా
విధవలకంచు మా భరత వీరులు వ్రాసిరి ధర్మ సూత్రముల్"

పూర్వ కాలంలో భర్త మరణించిన స్త్రీల దుస్థితిని తెలియచేస్తూ వారి నిత్యకృత్యాలను ఈ పద్యంలో సాక్షాత్కరింప చేశారు. ఇంటి పనులన్నింటిని తానే చేయాలి. ఇల్లు ఊడ్చి, పాత్రలను కడగడము,నీళ్ళను మోసుకుని తీసుకు రావడము, వంట పని చేయడము,పనులు చేయడమే తప్ప ఎవరితోను మాట్లాడకూడదు.ఆమె ఇంటి ముందుకు వచ్చి ఎవరికీ కనిపించకూడదు.ఇలాంటి కఠినమైన నియమాలను పెట్టి వారికి స్వేచ్ఛ లేకుండా ఆనాటి ధర్మసూత్రాలు రూపొందించారని కవి తెలియచేశారు. ఇలాంటి దురాచారాలను నిర్మూలించాలనే తలంపుతో స్త్రీల పట్ల సానుభూతితో, సహృదయంతో, సామాజిక పరివర్తనను ఆకాంక్షించి అభాగిని కావ్యాన్ని రచించారు చౌడూరి.

**ఉపసంహారం :**

ఏ ప్రక్రియను చేపట్టినా సామాజిక సమస్యలే తన కవితా వస్తువుగా స్వీకరించి సమాజాన్ని సంస్కారవంతంగా నడిపించాలనే ధ్యేయంతో రచనలు చేసిన సంస్కరణశీలి చౌడూరి గోపాలరావు.

**ఆధార గ్రంథాలు :**


1. గోపాలరావు చౌడూరి, మధుశాల 1964 సరోజిని ప్రచురణలు, మహబూబ్ నగర్.
2. గోపాలరావు చౌడూరి, అభాగిని 1965 సరోజిని ప్రచురణలు, మహబూబ్ నగర్.
3. రామారావు ఎస్వీ,ఆధునిక యుగ కవుల చరిత్ర పసిడి ప్రచురణలు
4. చౌడూరి ఆరు పదులు (షష్టిపూర్తి ప్రత్యేక సంచిక) జ్యోతిర్మయి సాహిత్య సాంస్కృతిక సమితి.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలంగాణ కథా సాహిత్యంలో మహిళల అస్తిత్వం



జి. ప్రేమలత
పరిశోధక విద్యార్థిని, తెలుగు అధ్యాపకురాలు, గురుకుల పాఠశాల, రంగారెడ్డి జిల్లా.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

తెలుగులో 'ఎగ్జిస్టెన్షియలిజం' అనే తాత్త్విక ధోరణికి సాహిత్యపరంగా అస్తిత్వవాదం అని వాడుతున్నాం. అనే ఇంగ్లీష్ మాటకు మనం సమానార్థకంగా 'అస్తిత్వం', 'గుర్తింపు' అనే మాటల్ని వాడుతున్నాం. వీటిని వివేచించుకునే ముందు ఈ మౌలిక భావన మనోవైజ్ఞానిక, తాత్త్విక, రాజకీయ స్వభావాలతో ముడిపడిందా లేదా అనేది కూడా మనం ఆలోచించాలి. అస్తిత్వం వ్యక్తి జీవలక్షణం, జన్యు లక్షనం, జన్యు ప్రేరితం, గాయపడిన వ్యక్తి స్వభావం, సముదాయాల, సమాజాల ప్రాంతీయ సాలిడారిటీకి సంకేతం అని స్థూలంగా నిర్వచించుకుంటున్నాం. ఉదాహరణకు మైనారిటీ భాషల అస్తిత్వం, దళిత అస్తిత్వం, మహిళల అస్తిత్వం, మైనారిటీ సముదాయాల అస్తిత్వం, ప్రాంతీయ అస్తిత్వం అనే మాటలు సాహిత్యంలో విరివిగా వినబడుతున్నాయి. అంతేకాదు వీటిని రాజకీయ కోనం నుంచి కూడా విశ్లేషిస్తున్నారు. అప్పుడు ఇవి అస్తిత్వ రాజకీయాలుగా రాజకీయ రంగంలో ఆందోళనలకు, ఉద్యమాలకు కారణమవుతున్నాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే మనం ప్రస్తావించుకుంటున్నవన్నీ భాషా, సామాజిక, సాంస్కృతిక సముదాయాల ఆకాంక్షలను వ్యక్తపరుస్తూ అసమానత, పీడనను ప్రతిఘటిస్తూ ఉండే లక్షణాల్ని తెలిపే పదమే అస్తిత్వం. అది చైతన్యాన్ని కల్గించినప్పుడు అస్తిత్వ చైతన్యంగా రూపొందుతుంది. ప్రాంతాల గుర్తింపు, ఆర్తిని ప్రకటించినపుడు ప్రాంతీయ అస్తిత్వం అవుతుంది. అయితే మనుషులకు స్వేచ్ఛ ఉంది అర్థం పర్థం లేని ప్రపంచంలో తాము చేసే వాటికి తామే బాధ్యులమని అస్తిత్వవాదం చెప్పే తాత్త్విక భావనతో దీనికి సంబంధం లేదు. ఒక భౌగోళిక ప్రాంతం లేదా ఉపప్రాంతంలోని వివిధ సముదాయాల సామాజిక వర్గాల ప్రత్యేక లక్షణాలను, భావాలను, విశ్వాసాలను ప్రతిఫలించే నిర్దిష్ట లక్షణాలను ప్రాంతీయ అస్తిత్వం అని చెపుతూ మహిళల అస్తిత్వాన్ని ఈ వ్యాసంలో వివరించడం జరిగింది.

**కీలక పదాలు :**

కథ - కథానిక, అస్తిత్వం, పురుషాధిక్య సంబంధం, కుటుంబ సంబంధాలు, జోగిన వ్యవస్థ, బిసి కార్మికులు, ధవాఖాన, మహిళా రిజర్వేషన్ బిల్లు, మహిళ ఉద్యమాలు, గ్రామీణ నేపథ్యం, చైతన్యం, దళిత స్పృహ.

**ప్రవేశిక :**

గత నాలుగు దశాబ్దాల పైబడి స్త్రీవాదం ఒక అస్తిత్వ సిద్ధాంతంగా రూపొందడానికి స్త్రీవాద రచయితలు ఎంతో శ్రమించారు. ఈ సిద్ధాంత ప్రాతిపదిక నుంచే రాజకీయాలు కూడా రూపుదిద్దుకున్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు, మహిళోద్యమాలు మన సమాజంలో మహిళల పట్ల చూపుతున్న వివక్ష, పీడన, లైంగికత, తెలుగు కథా రచయితలను బహుశా భారతదేశంలోని ఇతర భాషల్లో వారికంటే కూడా దీక్షతో కథా సృజన చేయడానికి దోహదం చేశాయి. తెలంగాణ వాళ్ల తమ అస్తిత్వ ఆకాంక్షల్ని తెలంగాణ కథల ద్వారా వెల్లడించడానికి ఇప్పుడిప్పుడే అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల వెలువడిన 'హొసూరు కథలు' తెలుగు అస్తిత్వ ఆకాంక్షలను వెల్లడిస్తున్నాయి.

1980 నుండి విస్తృతంగా కథా రచన చేసినవారు తాడిగిరి పోతరాజు, బోయ జంగయ్య, బి.యస్. రాములు, అల్లం రాజయ్య, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, ఉప్పల నరసింహం, భూపాల్, సాహు, దేవరాజు మహారాజు, సదానంద శారద, కాలువ మల్లయ్య, చెరబండరాజు, రామా చంద్రమౌళి, పులుగు శ్రీనివాస్, కె.రాంమోహన్‌రావు, పోల్కంపల్లి శాంతాదేవి, అంపశయ్య నవీన్, పసుపులేటి మల్లికార్జునరావు మొదలగువారు ముఖ్యులు. ఈకాలంలో చెప్పుకోదగిన కథా సంకలనాలు, కథలు చాలానే వచ్చాయి. అందులో తెలంగాణ పోరాట కథలు అల్లం రాజయ్య 'భూమి కథలు', 'నేలతల్లి విముక్తి కోసం', 'బొగ్గుపొరల్లో', సదానంద శారద 'జాడీ' కథలు, 'నల్లకలువ' మొదలైనవి. తెలుగునాట సాహిత్యంలో అస్తిత్వ వాదాలు రూపుదిద్దుకుంటున్న కాలం అది. స్త్రీవాదానికి భీజం పడి దళిత చైతన్యవాదం వేళ్లూనుకొని, మైనారిటీ వాదానికి నారుపోసి నీరుకడుతున్న కాలము ఈ విధంగా తెలంగాణ కథా సాహిత్యంలో మహిళా అస్తిత్వాన్ని రచయితలు వివరించారు.

**స్త్రీ అస్తిత్వ కథలు – విశ్లేషణ :**

సాహిత్యానికి సమాజానికీ మధ్య ఎపుడూ విడదీయరాని సంబంధం ఉంటుంది. సమాజం లేకుండా సాహిత్యం లేదు. ఏ కాల నిర్ణయం చేయాలన్నా ఆ కాలానికి చెందిన ఆ కాలంలో వచ్చిన సాహిత్యమే ఉపయోగపడుతుంది. అందుకే 'సమాజ దర్పనం సాహిత్యం' అన్నాడు మాక్సిం గోర్కి. సాహిత్యంలో సామాజిక నిబద్ధత కలిగిన రచన నిలుస్తాయి. ఆయా కాలాల్లోని సామాజిక కొలమానాలు సాహిత్యంలో కనిపించాలి. వెలువడే సాహిత్యంలో కొన్ని నియమాలుంటాయి. ఆ నియమ నిబద్ధతలకు అనుగుణంగానే సాహితీ ప్రక్రియను గుర్తిస్తాం. ఈ సాహిత్య ప్రక్రియల్లో కథానిక పాత్ర గణనీయమైంది. కథానిక ఆధునకి ప్రక్రియే అయినా ప్రపంచమంతా ప్రజాస్వామ్యం వైపు పయనిస్తున్న కాలంలో పుట్టిన ప్రక్రియ. అందువల్ల స్త్రీ అస్తిత్వ కథలపై సామాజిక బాధ్యత ఎక్కువ. మన తెలుగు కథలనను, కథకులను పరిశీలిస్తే ఈ బాధ్యతను గుర్తెరిగే కథా రచయితలు కథా సృజన చేశారనిపిస్తుంది.

గిరిజన సంస్కృతి, స్త్రీ శ్రమదోపిడి, గిరిజన ప్రాంతాల్లో విస్తరించిన ఉద్యమం 'అడవిలో వెన్నెల' కథలో మాతృత్వపు కోణంలోంచి సమాజంలోని డొల్లతనాన్ని 'పాలు' కథలో ఆవిష్కరించారు. సింగరేణిలో ఉద్యోగాల కోసం ఉన్న ఊరిని, భూములను అమ్ముకొని వలస పోతుంటే తండ్రుల తరం పడే వేదనను తెలంగాణ భాషలో ఆవేదనగా ఆర్తిగా చిత్రించిన అల్లం రాజయ్య మారుపేరుతో ఉద్యమ కథల్ని రాశారు. భూపోరాటాల్లో పాల్గొన్న యువకుల కుటుంబ సభ్యులను చెరిచి వారిని ఉద్యమానికి దూరం చేయడంలో భాగంగా పోలీసులు చేసే హత్యాచారాలను నిరసిస్తూ సాహు రాసిన 'పోలీసు దాడి' కథ వాస్తవ సంఘటనలను ఆధారం చేసుకొని రాసిందే. సాహు ప్రధానంగా గిరిజన జీవితాలను చిత్రిస్తూ కథలు రాశాడు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని జరుగుతున్న మోసాలను

'రక్తపింజర' కథలో చిత్రించాడు సాహు. నాగరిక సమాజంలో నాగరికథ పేరున ఆధునికీకరణ ముసుగులో నలిగిపోతున్న జీవితాలశ్రీను క్రమంగా అక్షరబద్ధం చేస్తున్న జాతశ్రీ 'ముక్తాయింపు' అనే కథతో మొదలుపెట్టి ఈ దశాబ్దంలో మనిషి అవసరాలు, చైతన్యం, దైన్యాన్ని కథలుగా మలిచారు.

స్త్రీ కథలని, దళితుల కథలని ప్రత్యేకంగా రాయకపోయినా వారి అస్తిత్వం కాపాడే ప్రయత్నం చేసిన కథలు తెలంగాణ నుంచి వచ్చాయి. బోయ జంగయ్య కథలు, సదానంద శారద 'సుక్కురారం' బి.యస్. రాములు 'మార్పు', ఆడెపు లక్ష్మీపతి 'రాబందులు', కాలువ మల్లయ్య 'సొసంత్ర దినం', 'అడవిగాచిన వెన్నెల', 'అగ్నిగుండం' జూకంటి జగన్నాథం 'కళేబరం' తదితర కథల్లో అస్తిత్వ నేపథ్యం ఉంది. ఆ ఉద్యమాలతో సంబంధం ఉన్నా లేకున్నా తెలంగాణ గ్రామాల గురించి ఇవి తెలంగాణ నుంచి మాత్రమే వచ్చే వీలుందనిపించే కథలు తెలంగాణ నుంచి వచ్చాయి. కె. రామ్మోహనరాజు రాసిన 'గొల్లకథ', ఉప్పల నరసింహం రాసిన 'ఇత్తనపు కోడె', సదానంద శారద రాసిన 'జాడీ' కాలువ మల్లయ్య రాసిన 'దొరసాని చీర', 'బోధివృక్షం', 'దొంగోడొచ్చిండు' అల్లం రాజయ్య రాసిన 'మనిషిలోపలి విధ్వంసం' కథలు ఇందుకు ఉదాహరణలు. తెలంగాణ కథకుల అస్తిత్వ కథల్లో కొన్ని ఉదాహరణలను పరిశీలించవచ్చు.

బోయ జంగయ్య ముప్పు కథలో ఒక త్యాగమయి కథ. భర్త అప్పులు బాధ జూచి, తనే స్వయంగా పట్నం వెళ్ళి కిడ్నీ అమ్మేసి భర్తకు సహాయం చేసిన గొప్ప బాధ్యత గల స్త్రీ మూర్తి కథ. 'దించుకోడానికో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ కోసమో' అంది ఇంకొకావిడ. 'సీత ఎప్పుడో చేయించుకుంది' అంది మరొకావిడ. 'అట్లా ఒకవేళపోతే మొగనికి చెప్పదా!' అంటుంది ఒకామె. 'ఏం చెప్పుతుంది అప్పుల కుప్పలు కూర్చుంటే' అంటుంది చిట్వీఏసెటామె. 'అప్పు అయితే ఇల్లిడిసి పోతే తీరుతుందా' అని నడీడు మనిషి అంటుంది. ఈ విధంగా ఎంతోమంది ఎన్నో విధాలుగా ఎత్తి పొడుపు మాటలు అంటూనే వున్నారు.

సీత వస్తుంది అనగా అందరు అటువైపు చూస్తారు. రిక్షాలో వస్తున్న సీత ముఖం గుంజుకపోతుంది. రిక్షా వానికి డబ్బులిచ్చి నవ్వుతో ఇంట్లోకి వెళుతుంది. సంకలోంచి సంచి జారి కిందపడింది. డాక్టర్లు రాసిన చీటీలు, సగం వాడిన మందుల సీసాలు, బ్యాండేజ్ క్లాత్ చుట్టలు, పిల్లలకోసం బిస్కెట్ ప్యాకెట్స్ అందులో ఉంటాయి. ఇల్లంతా మందుల వాసన. రవిక కింద నడుంభాగంలో వెన్నుముఖ నుండి బొడ్డు వరకు బేండేజి ఉంటుంది. సీత గోపాల్ దగ్గరికి వెళ్ళి గోపాల్ ముఖాన్ని తన దోసిల్లోకి తీసుకొని 'ఒక మనకు అప్పుండదు' అంటూ నడికట్టునవున్న నోట్ల కట్టలను భర్తవళ్ళో ఉంచుతుంది. ఈ కథలో కుటుంబం కోసం స్త్రీ ఎటువంటి సాహసం, త్యాగం అయినా చేస్తుందన్న నీతి ఉంది. ఈ కథలో సీత పాత్ర స్త్రీలందరికి ఆదర్శం. బోయ జంగయ్య కథలలో 'ముప్పు' కథ తలమానికం.

బోయ జంగయ్య వారెంట్ కథలో కూడా ఈ జోగిని వ్యవస్థ దురాచారాన్ని దొరలు ఏ విధంగా ఉపయోగించుకున్నారో చెప్పేదే. ఒక ఊరిలో రంగి అనే జోగిని ఉంటుంది. పిల్లలు కలుగకుండా చాలా ఏండ్లు పసరు తాగింది. తండ్రి లేని పిల్లలను ఈ లోకంలో ఎట్ల జూస్తరో రంగికి తెలుసు. అయినా జోగిని రంగి తల్లిప్రేమ తీపితో ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఆ బిడ్డే విమల. విమల ఐదేండ్ల దాకా ఊళ్లోనే ఉంది. సుస్తి చేస్తే తెల్లోల్ల దావఖానకు పోతే, అక్కడ పెద్ద డాక్టరు అన్ని తెలుసుకొని విమలను వాళ్ళే పెద్దచేసి, చదివిస్తామంటారు. బిడ్డన్న మంచిగ బతుకుదతని ఫాదర్‌కి ఇచ్చేసింది. విమల పదిహేను వరకు చదివింది. రోగులకు సేవ చేసుకుంటూ ఉండేది. ఆ దావఖానను మూసేసి ఆ ఫాదర్ కొంతకాలం తరువాత వాళ్ళ దేశం వెళ్లిపోతాడు. చేసేది లేక తిరిగొచ్చింది విమల.

విమలను చూసిన పూజారికి కండ్లు మెరమెర అన్నాయి. వానలు పడుతలేవని దొర అందర్ని గుంపేసిండు. రంగి బిడ్డ విమలతో శక్తి పూజలు జరిపించడానికి ఊరు చాటింపు జేసింత్రు. కాదన్న రంగిని దొరగడిలో కట్టి పడేసినారు. తిట్టి కొట్టి, కొత్తబట్టలను కట్టించి, బండమీద శివుని గుడి దగ్గర ఉత్సవ విగ్రమం పక్కన విమలను బలవంతంగా

బాసింగాలు కట్టి పుస్తె కట్టించి పెళ్ళి జరిపించారు. రేపు కాదంటదో ఏమోనని ఫోటోలు కూడా తీయించారు. ఈ విషయం పోలీసులకు తెలియకుండా ఊరంతా కట్టడి చేశారు. కర్ఫ్యూ కంటే కఠినమైన గ్రామకట్టడి ఎవర్నీ నోరు తెరువనీయలేదు. ఈ స్థితిలో విమల దొరసాని సహకారంతో బయట పడుతుంది.

స్త్రీ పురుషులిరువురు కూడా స్వార్థపూరితంగా ఉండి ఎదుటివాళ్ళ జీవితాలను నాశనం చేయటం కనిపిస్తుంది. అయితే ఒక్కొక్కరిది ఒక్కో రకమైన స్వార్థం. డబ్బుకోసం కొందరు. సుఖాలకోసం కొందరు, పదవుల కోసంకొందరు, అధికార దాహంతో కొందరు ఇలా ఎవరికి వారు ప్రవర్తించిన విధానంలో ఎదుటివారిని పావులుగా వాడుకోవటమో, అవసరమైతే అంతం చేయటమో, మానసికంగా క్రుంగదీయటమో, వేదనకు గురిచేయటమో కనిపిస్తుంది. వీరిలో ఎక్కువమంది డబ్బే ప్రధానంగా భావించినప్పటికీ అనుసరించిన మార్గాలు, అమలు చేసిన పథకాలు వేరుగా కనిపిస్తాయి. ఆ డబ్బు రాగానే కళ్లకు మైకం కమ్మినట్లు కన్ను మిన్ను కాకుండా ప్రవర్తించటం, తనంత గొప్పవాడు లేడన్నట్లు విర్రవీగటం కనిపిస్తుంది. డబ్బుంటేచాలు ఏదైనా సాధించవచ్చుని, ఎలాగైనా ప్రవర్తించవచ్చుని, విచక్షణా రహితంగా నడుచుకోవటం కనిపిస్తుంది.

భగవంతుని సృష్టిలో స్త్రీ పురుషులు సమానమే అయినా సమాజం దృష్టిలో స్త్రీని ఒకింత చిన్నచూపు చూడటమే అనాదిగా వస్తుంది. దాన్ని ఆసరాగా చేసుకొని స్త్రీని వంటింటి కుందేటిగా మార్చి పురుషుడు తన ఆధిక్యతను చూపటం కోసం భార్యను హింసించటం, తన సుఖం కోసం డాబు, దర్పం ప్రదర్శించి ఎదుటివారిని లొంగదీసు కోవటానికి ప్రయత్నించటం, అమాయకులైన స్త్రీలు దానికి బలికావడం కనిపిస్తుంది. తరాలు మారినా అంతరాలు మారనట్లు పురుషుని తర్వాతే స్త్రీ స్థానం నిలిచిపోయింది. పరిస్థితులకనుగుణంగా స్త్రీలో చైతన్యం రావాలన్నదే వీరి కోరిక. 'ప్రత్యేకించి స్త్రీ పాత్ర చిత్రణ విషయానికి వస్తే సమాజంలో, కుటుంబ వ్యవస్థలో అత్యంత ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిన స్త్రీ ఎన్నో రకాలుగా వర్ణించబడింది. సమాజంలో వస్తున్న సామాజిక, ఆర్థిక రాజకీయ మార్పులకనుగుణంగా స్త్రీని వర్ణించారు రచయితలు. ముఖ్యంగా పారిశ్రామిక విప్లవం తర్వాత సమాజంలో కుటుంబ జీవనంలో స్త్రీ నిర్వహించవలసిన పాత్రలో ఎంతో మార్పు రావడం గమనించదగిన విషయం. ఒకవైపు ఇట్లా స్త్రీని ఆత్మాభిమానంతో ప్రవర్తించే వ్యక్తిత్వాన్న అభివృద్ధి చేసుకొంటున్న మానవశక్తిగా నిరూపించే ప్రయత్నాలు జరుగుతుండగా మరొకవైపు స్త్రీని ఆత్మాభిమానం ప్రసక్తే లేకుండా అస్తిత్వంలో వున్న కుటుంబ వ్యవస్థతో రాజీపడి బ్రతికే దానిగా చిత్రిస్తూ కథలు వచ్చాయి.

తెలంగాణ నుంచి రావలసినంత కావలసినంత స్త్రీవాద సాహిత్యం రాలేదని అంటారు. తెలంగాణలో రాడికల్ ఫెమినిజం చోటు చేసుకోలేదు. కాని స్త్రీ స్వేచ్ఛ సమానతలు సమానావకాశాలను కోరుతూ స్త్రీల వ్యథలను శ్రమ దోపిడీని చిత్రిస్తూ గీతాంజలి, ముదిగంటి సుజాతారెడ్డి, అనిశెట్టి రజిత కథలు రాశారు. బచ్చేదాని, విసుర్రాయి, మట్టిబంధం వంటి కథల సంపుటాలు వచ్చాయి. ఇంకో విశేషమేమిటంటే దళిత స్త్రీవాదంలో స్త్రీ స్పృహను, వ్యథలను చిత్రిస్తూ జాజుల గౌరి, గోగు శ్యామల, జె. సుభద్ర వంటి రచయిత్రులు తెలంగాణ మాండలికంలో బలమైన కథలు రాశారు. జాజుల గౌరి దళిత స్త్రీ జీవితాలను చిత్రిస్తూ 'మన్సు బువ్వ' అనే కథల సంపుటిని ప్రచురించింది. స్త్రీ దళిత స్పృహను చిత్రిస్తూ ఇతర ప్రాంతాల నుంచి సాహిత్యం ముఖ్యంగా కథలు రాలేదు. తెలంగాణా నుంచే వచ్చాయి. అదే విధంగా ముస్లిం స్త్రీవాదంలో స్త్రీల వ్యధలను షాజహానా కవిత్వంలోనే కాక కథల్లోనూ చిత్రించింది. ఇట్లా ముస్లిం స్త్రీల వ్యథను చిత్రించే కథా సాహిత్యం ఇతర ప్రాంతాల నుంచి రాలేదు.

తుమ్మేటి రఘోత్తమరెడ్డి 'పనిపిల్ల' కథలో పేద వారి బతుకుల గురించి ఆలోచించి, వారి జీవితాలను బాగు చేసే మనుషులుంటారా? స్వార్థంతో నిండి వున్న ఈ ప్రపంచంలో నిరుపేదైనా, గొప్పవారైనా వారి బతుకు ఒకేవిధంగా ప్రారంభమవుతుంది. ఆ తరువాతే మార్పులు మొదలవుతాయి. "పనిపిల్లగా చేరిన పసిపాప సన్నగా, నల్లగా తిండిలేక

ఎముకలు తేలి కనిపిస్తుంది. బట్టలు చిరిగి ఉన్నాయి. జుట్టు పరికి కంపలాగా రేగి ఉంది. కళ్లలో ఏ భావముందో కూడా తెలియదు''. పేదరికం పాపని అట్లా తయారుచేసింది. విధ్వంసమైన, గాయపడిన గూడెం నుంచి ఆ పాప బయటి ప్రపంచంలోకి వచ్చింది. ఇలాంటి జీవితాలు ప్రపంచీకరణలో కొట్టుకుపోతున్నాయని కథలు, కవిత్వాలు రాస్తున్నాం. రాసే పదాలు, మాట్లాడే మాటలు వారికి చేరుతున్నాయా? అనేదే ప్రశ్నగా మారింది.

ఆడెపు లక్ష్మీపతి 'ముసల్దాని ముల్లె' కథలో ప్రజల్లో కనిపించకుండా పోతున్న ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను కాపాడే ప్రయత్నం చేశాడు కథకుడు. ముసల్దాని ముల్లెలో ఉన్నవి మాగిన అరటిపండ్లే కాని ఆ పండ్లను ఆరాటంగా తన మనవలకు ఇవ్వాలని దాచుకుంటుంది. మనుషుల మధ్య 'ప్రేమ' అనే బంధం శాశ్వతంగా కొనసాగాలని కోరుతూ అర్థాలు చెప్పలేని, మనసుకు సంబంధించిన భావాలకు ఉనికి లేకుండా చెయ్యొద్దని ఈ కథ ద్వారా కథకుడు కోరుతున్నాడు.

**ముగింపు :**

ఇక ఈ దశాబ్దపు తెలంగాణ కథలో వస్తువు అత్యంత కీలకపాత్రను పోషించింది. ముఖ్యంగా అస్తిత్వ వాదాలు పుంజుకున్న కాలం కూడా ఇదే. అందువల్లనే వస్తు స్వీకరణ పూర్తిగా సామాజిక ప్రయోజనాత్మకమైంది. అసమసమాజంలో మహిళలు తరతరాలుగా అణచివేతకు, పీడనకు గురయ్యారు. దీంతో స్త్రీవాదం, దళితవాదం వచ్చిన కథకులు తమ కథల్లో ఈ జీవితాన్ని బలంగా చిత్రించారు. బోయ జంగయ్య, గుండెడప్పు కనకయ్య (మేమిట్లుండం), జాజుల గౌరి (మన్ను బువ్వ) గోగు శ్యామల (నల్లరేగడి సాళ్లు), జూపాక సుభద్ర, వేముల ఎల్లయ్య, భూతం ముత్యాలు, పసునూరి రవీందర్, గాదె సైతం వెంకటేష్, డప్పొల్ల రమేష్, సిక యాదగిరి వంటి దళిత రచయితలు దళిత స్త్రీ జీవితంలోని అనేక సంక్లిష్ట విషయాలను కథలుగా మలిచారు. "ఆయా వర్గాల నుంచి వచ్చిన రచయితలు జీవితాలను గెలుచుకుని, తమ చరిత్రను తాను రాసుకునే క్రమంలో పీడిత కులాల చరిత్రను కథీకరిస్తున్నా.. తెలంగాణ కథా అస్తిత్వ సాహిత్యమంటే స్త్రీల విముక్తికోసం పీడితుల కోసం రాసిన సాహిత్యం. అందులో భాగమే తెలంగాణ నుంచి ప్రవాహంగా వస్తున్న దళిత స్త్రీ కథా సాహిత్యం. ఇదే ఇరవయొకటో శతాబ్ది సాహిత్యం.

**ఆధార గ్రంథాలు :**

1. భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి - అంబేడ్కర్ - హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రథమ ముద్రణ, 2006.
2. తెలుగు గిరిజన సాహిత్య వ్యాసాల సంకలనం - బండ్ల పబ్లికేషన్స, హైదరాబాద్.
3. వాఙ్మయ త్రైమాసిక పరిశోధనా పత్రిక, జులై-సెప్టెంబరు, 2007.
4. తెలంగాణ కథ వర్తమాన జీవిన చిత్రణ (1990-2010), డా॥. ఎం. దేవేంద్ర.
5. జంగయ్య, బోయ - 1996, చీమలు (కథల సంపుటి), నల్లగొండ : ప్రగతి పబ్లికేషన్స్.
6. గౌరి - కాంచనపల్లి - కొలిమి - లిఖిత సాహితీ బులెటిన్ - సంచిక, 33, ఫిబ్రవరి 2006.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# వేంపల్లి రెడ్డి నాగరాజు 'మట్టివాసన' కవిత – పరిశీలన



బానావత్ చంద్రకళ
పరిశోధక విద్యార్థిని, తెలుగు భాషా & అనువాద అధ్యయన శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, శ్రీనివాసవనం, కుప్పం, చరవాణి: 83095 77055,
Email : seenunaick123@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

వేంపల్లి రెడ్డి నాగరాజు మొదట కవితలతో తన సాహిత్య జీవనాన్ని మొదలుపెట్టారు. ఇంతింతై వటుడంతై అన్న చందాన జీవిత అనుభవాలకు, నూతన ఆలోచనలకు, వైజ్ఞానికతను జోడించి కవితలు రాయడం మొదలు పెట్టారు. ఊహకందిన ఊసులను కవితా దృష్టితో చేసిన రచనలు స్నేహితులతో, కుటుంబ సభ్యులతో పంచుకునేవారు. వారు తన కవిత్వంలోని చమత్కారాన్ని, సాహిత్య స్పృహను గుర్తించి ప్రోత్సాహం అందించారు. అక్కడితో వెనుతిరిగి చూడనవసరం రాలేదు.

**కీలక పదాలు :**

పిల్లకాలువలు, పిల్ల తెమ్మెరలు, హరివిల్లు, పుడమితల్లి, మట్టివాసన, గమ్మత్తు, పాశ్చాత్య నాగరికత.

## 1.ప్రవేశిక :

కోటి రూపాలయిన ఒక్క రూపాయితోనే మొదలు ఎలాగో ఎంతటి కవి అయిన సూక్ష్మ సాహిత్యపు బీజంతోనే మొదలుపెడుతాడు. సమాజంలోని సమస్యలు, పరిష్కారమార్గాల పట్ల ఆలోచనలు చేసేవారు. దీనికంతటికి మూలం ఒక రకంగా తన పత్రికా విలేకరి వృత్తి కూడా సహాయపడింది. సమాజం పట్ల కవికి ఎటువంటి ఆలోచనలు ఉంటాయో వారి రచనలవల్ల తెలుసుకోవచ్చును. జనాభా సమస్య, ఆడశిశువుల భ్రూణహత్యలు, వరకట్నం, పేదరికం, రైతుపడే కష్టాలు, ఆకలి కేకలు, కాలుష్యం, ఇంధన ధరలు ఇలా చెబుతూపోతే ప్రతీ అంశం పట్ల తను వాటిని సాధించి, పరిష్కారమార్గాలు చూపడం వల్ల వేంపల్లి రెడ్డి నాగరాజు గారి దార్శనికత వీరి కవితలు, రచనల వల్ల బోధపడుతుంది.

"వ్యక్తికి బహువచనం శక్తి" అని నిర్వచించిన శ్రీరంగం శ్రీనివాసరావుగారి మూలాలు, భావాలు వేంపల్లి రెడ్డి నాగరాజు గారి రచనలపై ప్రభావం కనిపిస్తున్నది.

శ్రీశ్రీగారు ఏ విధంగా అయితే భావకవిగా, అభ్యుదయ కవిగా తరువాత విప్లవకవిగా తన భావజాలంతో వర్ధిల్లారో వేంపల్లి రెడ్డి నాగరాజు గారు కూడా ఈ మూడు కవితా ధోరణులతో తన రచనలు చేయడం నేను గుర్తించాను. సమాజంలోని అసమానతలు ఇతనికి ఎంతగానో బాధించాయి. సగానికి సగం సమస్యలు తెలియనితనం వల్ల ఎవరికి వారే సృష్టించుకుంటున్నారని వీరు రచనల ద్వారా చెప్పకనే చెప్పారు.

కాలం మారింది. సమాజం మారింది. సమాజంలో ప్రతిరోజూ క్రొత్తక్రొత్త ఆవిష్కరణలు, సమస్యలు, నూతన సమస్యలు, నూతన పోకడలు, ప్రాశ్చాత్య సంస్కృతి, పాలకుల అనాలోచిత నిర్ణయాలు ప్రజలపై నిత్యం ప్రభావం చూపుతూనే ఉన్నాయి. రచయితగా సమాజం పట్ల పట్టు సాధించి మానవ, భూమి మీద నివశిస్తున్న జీవ, జంతుజాలానికి తనవంతు సహాయం, సానుభూతిని, జాగురతను కల్గించడం నేటికాలం కవుల విధిగా వేంపల్లి రెడ్డి నాగరాజు రచనలు ఉండటం నేటి రచయితలందరికీ ఆదర్శప్రాయం. అన్ని జన్మలలోకెల్లా మానవ జన్మ ఉత్తమోత్తమమైనది. దీనిని సక్రమంగా ఉపయోగించక, అడ్డుదారిలో బ్రతకడం, ఇతరులను, సమాజాన్ని శాసించాలనే భావజాలం నేటి కంప్యూటర్ కాలంలో అధికమైపోయింది. "గత కాలము మేలు వచ్చుకాలము కంటెన్" అని ఆదికవి నన్నయ గారు ఇచ్చిన సందేశం సూక్ష్మంలో మోక్షంలా నేటి కాలపు మానవులు ప్రవర్తిస్తుండటం వేంపల్లి రెడ్డి నాగరాజు గారిని నిత్యం బాధిస్తూ ఉండేది.

ఈ వినూత్న ఆలోచనలు, సమాజంపట్ల గల నిబద్ధత వేంపల్లి రెడ్డి నాగరాజు గారికి కవితలు రాయడానికి ప్రోత్సాహాన్ని చేకూర్చాయి. మొదటిగా చిత్తూ కాగితాలకు పరిమితమైన వేంపల్లి రెడ్డి నాగరాజు కవితలు దైనందిన దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికల ద్వారా పాఠకుల ముంగిట చేరి ప్రశంసలు పొందాయి. మనిషిగా పుట్టిన తరువాత తనవంతుగా చేయవలసిన కార్యాలు రెండు 1.చేతనయినంత సహాయం అందించడం 2.తన వల్ల ఇతరులకు కానీ, పర్యావరణానికి గానీ హాని కల్గించకపోవడం. నమ్మిన సిద్ధాంతంపై జీవితాన్నే పణంగా పెట్టిన మహానీయులు కొందరైతే, రోజుకో, పూటకు మాట మార్చి సహచరులను సైతం సంభ్రమాశ్చర్యాలకు గురి చేసేవారు మరికొందరు. జీవితం ఒక రోజులాంటిది. సగం చీకటి, సగం వెలుగు. ఎలాగో జీవితంలో సగం కష్టాలు, సగం సుఖాలుంటాయనే తత్వం బోధపడక నేటి మానవ జీవనం అస్తవ్యస్తమవుతోంది. ఈ తరుణంలో వేంపల్లి రెడ్డి నాగరాజు లాంటి రచయితలు మరెందరో ఈ సమాజానికి అవసరం.

**2.'మట్టివాసన' విషయ వివరణ :**

ఈ కవితలో వేంపల్లి రెడ్డి నాగరాజు తన బాల్యంలోని అనుభూతులను చాలా చక్కగా తెలియజేశారు. మబ్బు పట్టిన ఆకాశాన్ని చూసినప్పుడు తన మనసు పురివిప్పిన నెమలిలా నాట్యం చేసేదని గుర్తు చేసుకున్నారు. ఈ కవిత మొదటి కవిత, ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సాహిత్య వార్షిక సంచిక, 2005లో ప్రచురించబడింది. జలతారు తెరలు వ్రేలాడినట్లు నింగి నుండీ నేలకు ధారగా కురిసే వాన చినుకులు కనిపించినప్పుడు తను మళ్ళీ వారి పల్లెలో గడిపిన బాల్యంపు అనుభూతుల్లోకి జారుకునేవారని తెలియజేశారు. కల్లాకపటం తెలియని ఆరేడేళ్ళ పసితనంలో అయ్యవార్ల బెత్తం దెబ్బలు గుర్తుకొస్తున్నా లెక్కచేయక చింపిన నోటు పుస్తకం కాగితాలతో చేసిన పడవల్ని వీధుల్లో ప్రవహించే పిల్లకాలువలపై వదిలిన మధుర క్షణాలు ఎప్పటికీ తన మనోఫలకంపై చెరిగిపోని చిత్రాల్లా గోచరమవుతూనే ఉంటాయని ఈ కవిత ద్వారా తెలియజేశారు. ఈ కవిత చదువుతున్న పాఠకులకు సైతం తమ బాల్య స్మృతులు గుర్తుకు వచ్చేలా చేసిన రచనలో తన సమజత్వం ఉట్టిపడుతుంది.

**2.1.'మట్టివాసన' – బాల్యం :**

ఈ 'మట్టివాసన' కవితలో తను చదువుకునే రోజుల్లో పాఠశాల దుస్థితిని, లాంగ్ బెల్ కోసం వారు ఎదురుచూసే

తీరును, ఆ సమయంలో గడియారంలోని సెకన్ల ముళ్ళు కూడా గంటల ముళ్ళులాగా బద్ధకంగా తిరిగేదని తెలియజేశారు.

"బడి వదలగానే పొద్దు పోయిందాకా వర్షంలో తడుస్తూనే
జట్టుతోపాటు పరుగులెత్తి వీధుల్లో ప్రవహించే
పిల్ల కాలువలకు గట్లు కట్టి తడిసి ముద్దయిపోయి
చలికి వణుకుతూ ఇంటికి చేరుకునే నన్ను
తిట్ల హారతితో ఆహ్వానించి, అభిమానంతో కోపగించుకుని
ఆపై ఆప్యాయంగా అక్కున చేర్చుకునే వెచ్చని అమ్మఒడి
నాలుగు చినుకులు రాలినా నాకిప్పటికీ జ్ఞాపకానికొస్తుంది"

(మట్టివాసన, వేంపల్లి రెడ్డి నాగరాజు, పుట.01)

**2.2. 'మట్టివాసన' – రైతు సమస్యలు :**

కింది కవితలో రచయిత రోహిణీ కార్తె ఎండల గురించి చెబుతూ రాయలసీమ భూములు నోళ్ళు తెరుచుకున్న బీళ్ళన్నీ రాలిన చినుకులతో తనువంత తమకంతో తడుపుకుని పచ్చిక బయళ్లుగా రూపాంతరం చెంది తనను ఆడుకునేందుకు రమ్మని పిలిచే ఆటస్థలాలయ్యేవి అని గుర్తుచేశారు.

"పిల్ల తెమ్మెరలకు మెల్లగా తలలూపే
ఆరవిరిసిన అందమైన గడ్డిపూలు
హరివిల్లులోని రంగులన్నీ
తమ రెక్కలకు అద్దుకున్నట్లు కనిపిస్తూ
హద్దు లేకుండా ఎగిరే సీతాకొక చిలుకలు
పొద్దు తెలియనీయకుండా
ఆటలో అలసిపోనివ్వని నా నేస్తాలయ్యేవి
తొలకరి చినుకులకు తడవగానే
పులకరించే పుడమి తల్లి వెదజల్లే
మధురమైన మట్టివాసన కలిగించే మత్తు కోసం
నా శరీరం గమ్మత్తుగా పలవరించేది
యాంత్రికత రంగు పులుముకుని
మమ్మీ డాడీల సంస్కృతిలో పెరుగుతున్న నా పిల్లలకు
నా బాల్యంలోని వర్షానుభూతుల్ని పొరలు పొరలుగా విప్పి
ఎన్ని రకాలుగా వర్ణించి చెప్పినా తక్కువే
ఎందుకంటే పాశ్చాత్య నాగరికత భ్రమలో
పల్లె పదానికి అర్థం మరిచిపోయి పట్నవాసులుగా
అనుభూతులకు, అనుభవాలకు దూరంగా
బ్రతుకీడుస్తున్న వాళ్ళకు అరక్షణం తీరిక దొరికినా
మక్కువగా కనిపించే కంప్యూటర్ గేమ్స్
అన్నింటికన్నా ఎక్కువే గాబట్టి" (మట్టివాసన, వేంపల్లి రెడ్డి నాగరాజు, పుట.01)

**3. ఉపసంహారం :**

యాంత్రికత, సాంకేతిక, పాశ్చాత్య పోకడలో మన సాంప్రదాయాల్ని రోజు రోజుకూ మరచిపోతున్నామని తెలిపారు. మమ్మీడాడీ లాంటి పాశ్చాత్య పలుకులతో మన సంస్కృతిని మర్చిపోతున్నామని తెలిపారు. ఈ విషయంలో రచయిత తన పిల్లల ప్రస్తావన కూడా తెచ్చి తన రచన పట్ల విశ్వసనీయతను ప్రదర్శించారు.

**ఆధార గ్రంథాలు :**

1. రెడ్డి నాగరాజు వేంపల్లి, మట్టివాసన, చైతన్య పబ్లికేషన్స్, రాయచోటి, 2006.

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# డా॥. సోమిరెడ్డి జయప్రద కథలు - సంప్రదాయ ధోరణులు



**ముద్దె అనిత**
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.
చరవాణి : 9441623544.

**డా॥. డి. యువశ్రీ**
పర్యవేక్షకురాలు, తెలుగు విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.
చరవాణి : 9885940011.



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

సాహిత్యానికి కథ జీవనాడి. సమకాలీన సమాజాన్ని చిత్రించడంలో కథకు సాటి మరో ప్రక్రియ రాదు. సమాజ సహజ వాస్తవ పరిస్థితులను కథ ఉన్నది ఉన్నట్లుగా చిత్రిస్తుంది. 'ఏకాంశ వ్యగ్రమై స్వయం సమగ్రమై కథాత్మక వచనా ప్రక్రియ కథ' అని పోరంకి దక్షిణామూర్తి గారన్నారు. ఒక అంశాన్ని తీసుకొని చక్కగా విశ్లేషిస్తుంది కథ. ఆధునిక సాహిత్యంలో సామాజిక సమస్యలను చిత్రిస్తూ, సామాజిక చైతన్యమే పరమావధిగా ఎందరో రచయితలు రచయిత్రులు కథా సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారు. అటువంటి వారిలో చెప్పుకోదగ్గ రచయిత్రి డా॥. సోమిరెడ్డి జయప్రద గారు. వీరి కథల్లోని సంప్రదాయ ధోరణులను తెలియజేయడమే ఈ పత్ర ప్రధానోద్దేశం.

**కీలక పదాలు :**

సంప్రదాయం, ఆనవాయితీ, సారె, పరామర్శ, పుట్టిల్లు, ఆచారం, నిర్బంధం, అమెరికా, విమోచనం, మూర్ఖత్వం, అడుగుజాడ.

**ఉపోద్ఘాతం :**

నెల్లూరు జిల్లాలో మొదటి నవలా రచయిత్రిగా డా॥. పెళ్ళకూరు జయప్రద సోమిరెడ్డి గారు పేరు పొందారు. వీరు నెల్లూరు జిల్లాలోని బొడ్డువారిపాళెంలో 1945వ సంవత్సరంలో జన్మించారు. వృత్తిరీత్యా వైద్యులు. వీరి ప్రవృత్తి సాహితీ రచనలు చేయడం. ఊపిరి సలుపని వైద్య వృత్తిని ఈదుతూనే ఎన్నో సృజనాత్మక రచనలు రచించారు. స్త్రీవాద రచయిత్రిగా మంచి పేరు సంపాదించుకొన్నారు.

సమాజ హితమే లక్ష్యంగా 380కి పైగా కథలు, 14 కథా సంపుటాలు, మూడు కవితా సంపుటాలు, 9 నవలలు రచించారు. ఇవిగాక పాటలు, వివిధ వ్యాసాలు, నానీలు, రేడియో ప్రసంగాలు మొదలైన విభిన్న ప్రక్రియల్లో

రచనలు చేశారు. జయప్రద గారి రచనలన్నింటిలో సామాజిక అభ్యుదయ ఆకాంక్ష కన్పిస్తుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా సంప్రదాయాల్లోని కుళ్లను తన కథలతో కడిగేసే ప్రయత్నం చేశారు. సంప్రదాయాలు పాటించాలి. కాని, వాటివల్ల ఎదుటివారికి నష్టం కల్గుతున్నప్పుడు అవి పాటించక్కరలేదంటారు రచయిత్రి. సమాజంచే విధించబడ్డ సాంప్రదాయాల్లోని డొల్లతనాన్ని, మూర్ఖత్వాన్ని ప్రశ్నించారు. ఆంక్షల వలయాల్లో చిక్కుకొని నిషిద్ధ ప్రాణులుగా బతుకులీడుస్తున్న స్త్రీల నిర్భంధత్వాన్ని నిరసిస్తూ కథలు రచించారు.

జయప్రద గారి కథల్లో సంప్రదాయ ధోరణులను తెల్పడం కోసం కొన్ని కథల్ని పాఠకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేశాను. అవి సారె, ఆనవాయితీ, విచారింపు, శాపవిమోచనం, ఇదా సంస్కృతి, ఆడంబరం ఖరీదు.

**సారె :**

'సారె' అనే పదం మన సంప్రదాయంలో ఎంతలా జీర్ణించుకుపోయిందంటే... కారే కన్నీళ్ళకు సైతం కరగనంతా అంటారు రచయిత్రి సోమిరెడ్డి జయప్రద. సారెలు పెళ్ళి సారె, అంపకా సారె, కడుపు సారె, ఉగాది సారె, బిడ్డసారె అని పలు రకాల సారెలు మన సంప్రదాయంలో భాగం. అయినవాళ్ళను సారెల పేరుతో పీడించుకొని తినేవాళ్ళు అంతకంతకు పెరిగిపోతున్నారు.

'సారె' కథలో యమున కడుపులో నొప్పితో బాధపడుతుంది. దూరపు బంధువైన జయమ్మని తీసుకొని డాక్టరు కరుణన దగ్గరకు వెళ్తుంది. ఆమెకు గర్భసంచి కాన్సర్ ప్రమాదం వుందని ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టరు చెబుతుంది. యమున ఇంటి బాధ్యతంతా మోస్తుంటుంది. భర్త అసమర్థుడు. మెడలో వున్న గొలుసు కుదవపెట్టి ఆ డబ్బుతో ఆపరేషన్ చేయిం ఉకోవాలనుకొంటుంది. ఆడబిడ్డకు ఉగాది సారె పెట్టాలని అత్తపోరుతో సారె పెడ్తుంది. ఆసుపత్రికి మిగిలిన డబ్బుతో వెళ్లాలనుకుంటే యమున కూతురికి కడుపుసారె, పెద్ద కూతురికి బిడ్డ సారెలు పెట్టాల్సి వచ్చి ఆసుపత్రికి పోలేకపోతుంది. పది నెలల తర్వాత అప్పు చేసుకొని దూరపు బంధువు జయమ్మ పోరుతో ఆసుపత్రికి వచ్చేసరికి కాన్సర్ బాగా ముదిరిపోయిందని బ్రతికే అవకాశాలు తక్కువని తెలుస్తుంది. మనిషి ప్రాణం కంటే ఆచారాల్లో భాగమైన సారె పెట్టడమే ఎక్కువ అనుకొనే మూర్ఖ సంప్రదాయాలు పాటించనక్కరలేదంటారు రచయిత్రి.

'సారె' అనేది పూర్వీకులు ముచ్చటగా పెట్టుకొన్న సాంప్రదాయం. అయితే, ఆ సారె ఈనాడు ఎంతమంది కళ్ళల్లో కన్నీరు నింపుతుందో? ఎందుకిలా జరుగుతుంది! నేటికీ ఇటువంటి పరిస్థితులు పేదవాళ్ళను ఎంత ఇబ్బంది పెడ్తున్నాయో అని రచయిత్రి తన ఆవేదనను తెలియజేశారు.

**ఆనవాయితీ :**

మొదటి కాన్పు పుట్టింటి వాళ్ళు చేయించాలనే మూర్ఖ సాంప్రదాయం వల్ల ప్రానాలు కోల్పోయిన ఆడపిల్ల కథ ఇది. మల్లీశ్వరి గర్భవతి. ఆమె తల్లి జయమ్మ. మల్లీశ్వరి అత్తగారు కామాక్షమ్మ. కోడలి మొదటి కాన్పును పుట్టింటి వాళ్లే చేయాలని పట్టుబడుతుంది. పుట్టింటి వాళ్ళ పరిస్థితి అంతంత మాత్రమే ఉంటుంది. బిడ్డ అడ్డం తిరిగి పేగు మెడలో వేసుకొందని ఆపరేషన్ చేయాలని డాక్టర్ చెప్తారు. జయమ్మ "మేమున్న పరిస్థితుల్లో ఇప్పుడు కాన్పు చేయించలేము, అందుకని కోడలి కాన్పు చేయించమని పరిపరి విధాలుగా వియ్యంకురాలిని ప్రాధేయపడ్తుంది. ఇప్పుడు ఆపరేషన్ చేయిస్తే, మా పరిస్థితి మెరుగుపడిన తర్వాత డబ్బు ఇస్తామని బ్రతిమలాడుతుంది". కామాక్షమ్మ ఒప్పుకోదు. కడుపుసారె ఎట్లాగు పెట్టలేదు. ఆడపిల్ల మొదటి కాన్పు పుట్టింటి వాళ్ళు చేయించాలి. అదే ఆచారం. కాన్పుకి పుట్టింటికి తీసుకెళ్ళమని చెప్తుంది. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో జయమ్మ ఉంటుంది. గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్పిస్తే తన భర్త ప్రాణాలు పోయింది గుర్తు తెచ్చుకొని బాధపడ్తుంది. డబ్బుకోసం జయమ్మ, ఆమె కొడుకు ఎంత ప్రయత్నించినా డబ్బు దొరకదు. తీరా మల్లీశ్వరికి నెలలు నిండి కాన్ప నొప్పులు మొదలవుతాయి.

చిన్న ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చేసరికి పరిస్థితి విషమించి మల్లీశ్వరి, ఆమె కడుపులో బిడ్డ చనిపోతారు. తల్లి కూతుర్ని కాపాడుకోలేని నిస్సహాయస్థితిలో ఉండిపోయింది. అత్తగారింట డబ్బుండి కూడా మూర్ఖపు ఆచారాల వల్ల మల్లీశ్వరి జీవితం బలైపోయింది.

మన పూర్వీకులు ఆడపిల్ల అమ్మగారింట పురుడు పోసుకొంటే తల్లి లాలన వుంటుందని ఒక సంప్రదాయాన్ని ఏర్పరిచారు. ఈ ఆచారాన్ని సమాజంలో రూల్‌గా మార్చుకొన్నారు. ఇది సరికాదని, పరిస్థితులకు తగ్గట్టుగా మనుషులు ప్రవర్తిస్తే ఎటువంఇ అనర్థం జరగదని రచయిత్రి ఈ కథ ద్వారా తెలియజేశారు.

**విచారింపు :**

సౌందర్య పుట్టుకతోనే కురూపి. అందవిహీనులు. అయినా ఆమె తల్లి ఎంతో అపురూపంగా చూసుకొంటూ పెంచి పెద్ద చేసింది. సౌందర్యను ఎవరెన్ని మాటలన్నా తల్లి పట్టించుకొనేది కాదు. సౌందర్య తల్లి హఠాత్తుగా చనిపోతుంది. సౌందర్య పుట్టెడు దుఃఖంలో మునిగిపోయి ఉంటే పరామర్శ, విచారింపు పేరిట ఆమె దూరపు బంధువులు పదే పదే తల్లి గురించి ప్రస్తావిస్తూ బాధిస్తారు. జీవితం పట్ల భయాన్ని, ఆందోళనను కల్గిస్తారు. తల్లి లేకుండా ఒంటరిగా జీవించడమనే చేదు నిజాన్ని సౌందర్య జీర్ణించుకొంటుండగా పదే పదే గుర్తు చేసి బాధిస్తుంటారు. బంధువులంతా వచ్చి సౌందర్యను ఓదారుస్తూ, జీవితం మీద లేనిపోని భయాలు కల్గిస్తారు. ఈ విచారింపులు అనేవి మనుష్యులను ఓదార్చాలే కానీ, పదే పదే బాధ పెట్టకూడదంటారు రచయిత్రి.

**శాప విమోచనం :**

'శాప విమోచనం' అనే కథలో స్నిగ్ధ సామాన్య బడిపంతులు కూతురు. ఆమెకు బంధువుల ద్వారా అమెరికా పెళ్ళి సంబంధం వస్తుంది. స్నిగ్ధ తండ్రి మగ పెళ్ళి వారితో తలతూగే శక్తి తనకు లేదంటాడు. అత్తగారు ఉన్నదే పెట్టి చేయండని బ్రతిమలాడి పెళ్ళి చేసుకుంటారు. పెళ్ళైన తర్వాత స్నిగ్ధను ఆమె భర్త అమెరికా తీసుకెళ్తాడు. స్నిగ్ధ గర్భవతి అవుతుంది. నెలలు నిండిన తర్వాత స్నిగ్ధను పుట్టింటికి పంపించమని ఆమె తండ్రి అత్తగారిని అడుగుతాడు. అప్పుడు అత్తగారు టిక్కెట్లు బుక్ చేసుకుని, అమెరికాకు వెళ్ళి తీసుకొచ్చుకోమంటుంది. అంత శక్తి తనకు లేదని బాధపడుతాడు. అల్లుడిని అడిగితే అదే సమాధానం చెప్తాడు. పైగా మీ అమ్మాయి మీకు భారమైతే నేనే చూసు కుంటానని మాటలంటాడు. స్నిగ్ధ తన తండ్రిని ఓదార్చి తను పుట్టింటికి రానని చెప్తుంది. తండ్రికి కష్టం కలిగించకూడదని నిర్ణయించుకుంటుంది. పెళ్ళి కాగానే భార్యని వస్తువులా చూస్తూ ఆమె తన వాళ్ళని మరిచిపోవాలనీ, ప్రేమించకూడదనే నియమాలు పెట్టే అత్తగారు, భర్తలాంటి వారిని ఏం చేస్తే బుద్ధి వస్తుందని, సంప్రదాయాల పట్ల తనకున్న వ్యతిరేకతను రచయిత్రి ఈ కథ ద్వారా తెలియజేసారు.

**ఇదా సంస్కృతి :**

'ఇదా సంస్కృతి' అనే కథలో మానస భర్త మాట ప్రకారం జీవిస్తూ, నలుగురు పిల్లల్ని కంటుంది. ఇంటిబాధ్యతలు చక్కగా నెరవేరుస్తుంది. ఆమెకు గుండె జబ్బు ఉంటుంది. మానసను చూసే డాక్టరు ఇక పిల్లల్ని కనవద్దని, గుండె ఆపరేషన్ చేయించుకోమంటుంది. మానస తన భర్తని అడగాలని చెప్తుంది. డాక్టరు చెప్పినట్టు ఆమె భర్తని అడిగితే హాస్పిటల్‌లో చేర్చడు. మానస గర్భవతిగా ఉంటుంది. గుండె జబ్బుతో మానస ఆరోగం క్షీణించి, ఫిట్స్ వచ్చి చనిపోతుంది. బిడ్డలు తల్లి లేని అనాధలవుతారు. 'పుణ్యస్త్రీగా పోయింది. ఎంత అదృష్టం చేసుకుంటే ఇట్లాంటి చావు వస్తుంద'ని అమ్మలక్కలు ఆశ్చర్యపోతుంది. దదాపు ఈ పరిస్థితి నేటి సమాజానికి లేకపోయినా, ఇంకా కొన్ని మారు మూల ప్రాతాల్లో ఇలా జరుగుతూనే ఉంది అని రచయిత్రి ఈ కథ ద్వారా తెలిపారు. భర్త అడుగుజాడల్లో భార్య నడవడం మన హిందూ సంప్రదాయం. ప్రాణం మీదికి వచ్చినా భర్త మాట జవదాటకుండా ఉండటం మూఢత్వం అంటారు రచయిత్రి సోమిరెడ్డి జయప్రద గారు.

**ఆడంబరం ఖరీదు :**

ఈ కథలో స్వప్నకు ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుకు. ఆమె తన ఇద్దరి కూతుర్లకు సంప్రదాయబద్ధంగా ఆడంబరమైన ఖర్చుతో పెళ్ళిళ్ళు చేస్తుంది. స్థోమతకు మించి సారెలతో, కానుకలతో పెళ్ళిళ్ళు జరిపిస్తుంది. కొంతకాలానికి స్వప్న భర్త చనిపోతాడు. కుటుంబం ఆర్థికంగా పతమవుతుంది. సాంప్రదాయాల పేరిట చేసిన అతి ఖర్చుల వల్ల ధనం లేని వాడిగా మిగిలిన చక్రి తన తల్లిని ప్రశ్నిస్తాడు. ఈ కథలో రచయిత్రి హిందూ వివాహ సంప్రదాయాలు పాటించడం మంచిదే. కానీ, సాంప్రదాయాల పేరిట, ఆడంబరాలకు పోయి ఆతి ఖర్చు చేయొద్దంటారు.

**ముగింపు :**

డా. సోమిరెడ్డి జయప్రద గారి కథల్లో సంప్రదాయాల పేరిట నలిగిపోతున్న సగటు మహిళల్ని చూసాం. సంప్రదాయాల్ని మన పూర్వీకులు ఆనాటి సమాజ క్షేమాన్ని కోరి ఏర్పరచుకొన్నారు. కాలం మారుతున్న కొద్ది సంప్రదాయాలు మారాలి. మనుషుల మనస్తత్వాలు మారాలి.

**ఆధార గ్రంథాలు :**


1. సాంప్రదాయాల మేలిముసుగులో సమాజం, కథా సంపుటి: డా. సోమిరెడ్డి జయప్రద
2. ప్రమిద, కథా సంపుటి: డా. సోమిరెడ్డి జయప్రద
3. మాతొలినాటి కథలు, కథా సంకలనం - సుప్రజ ముగ్గురు రచయిత్రులు
4. జయప్రదం - సాహితీ స్వర్ణోత్సవ సంచిక, 2012


★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal) Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# తెలుగు – ఆంగ్ల సామెతలు ఒక తునాత్మక పరిశీలన



మాచిరాజు దుర్గ
తెలుగు ఉపాధ్యాయిని, అన్నవరపు వారి ఉన్నత పాఠశాల, బాపట్ల.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

తెలుగు - ఆంగ్ల సామెతలు (Proverbs) అనేవి మన జీవిత అనుభవాలను, జ్ఞానాన్ని సంక్షిప్తంగా తెలియజేసే సూక్తులు. ఇవి ప్రజల సంస్కృతి, ఆలోచన విధానం, జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయి. సామెతలు అంటే అనుభవజ్ఞులు చెప్పిన సూక్తులు. ఇవి తక్కువ మాటల్లో ఎక్కువ అర్థాన్ని చెప్పే వాక్యాలు. మన పూర్వీకుల జ్ఞానం, జీనవ పాఠాలు వీటిలో దాగి ఉంటాయి.

**కీలక పదాలు :**

సామెతలు (Proverbs) - అనుభవజ్ఞానం (Experience) - జీవన సత్యాలు (Life Truths) - సంక్షిప్త వాక్యాలు (Short Sayings) - నీతిబోధ (Moral Teaching) - సంస్కృతి (Culture) - సంప్రదాయం (Tradition)

**ప్రవేశిక :**

సామెతలు అనేవి ప్రజల అనుభవంతో పుట్టిన జ్ఞానముత్యాలు. ప్రతి భాషలోనూ సామెతలు ముఖ్యమైన స్థానం కలిగి ఉంటాయి. తెలుగు, ఆంగ్ల భాషల్లోని సామెతలు జీవన సత్యాలను తెలియజేస్తాయి. భావం ఒకటే అయినా, వ్యక్తీకరణ భిన్నంగా ఉంటుంది. తెలుగు సామెతలు ప్రకృతి, కుటుంబం మీద ఆధారపడితే, ఆంగ్ల సామెతలు సాధారణ అనుభవాలపై ఆధారపడతాయి. సామెతలు మానవ జీవితానికి మార్గదర్శకత్వం చేస్తాయి. నీతిని, విలువలను నేర్పిస్తాయి. భాషను అందంగా ప్రభావవంతంగా చేస్తాయి. అందువల్ల తెలుగు - ఆంగ్ల సామెతలు భాషా సంపదలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచి, మన ఆలోచనలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. సామెతలు ప్రజల భాషలో మరల మరల వాడబడే వాక్యాలు. "సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు" అంటారు.

**విషయ వివరణ :**

**"మెరుస్తున్నదంతా బంగారం కాదు" - All that glitters is not gold**

**వివరణ :**

బయటకు అందంగా లేదా విలువైనట్లు కనిపించే ప్రతి వస్తువు నిజంగా విలువైనది కావడం లేదు. రూపాన&తీఇన చూసి మోసపోకూడదు. ఈ సామెత ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నది. తెలుగు వారికి ఇష్టమైన సామెతలతో, ఎక్కువగా వాడే సామెతలలో ఇది ఒకటొ అని చెప్పవచ్చు. మనుషుల వ్యక్తిత్వాన్ని, అసలు నైజాన్ని ఈ సామెత బయటకు తీసుకువస్తుంది.

**"ఆలస్యం అమృతం విషం" - The sooner the better**

**వివరణ :**

ఏ పనిచేసినా ఆలస్యం చేయకుండా వెంటనే చేస్తే మంచి ఫలితం వస్తుంది. ఆలస్యం చేయడం వల్ల సమస్యలు పెరగవచ్చు. ఒక మంచి పనిని తలపెట్టిన తడవుగా ఆలస్యం చేయకుండా పూర్తి చేయడం వలన ఎన్నో లాభాలున్నాయి. ఆలస్యం చేయడం వలన కాలయాపన జరిగి ఫలితంలో తేడా రావచ్చు. అంటే సరైన ఫలితాన్ని మనం పొందలేకపోవచ్చు. రామాయణంలో రావణాసుడు మరణమునకు చేరువగా ఉండి లక్ష్మణునకు ఈ విధముగానే సలహా ఇచ్చెను అని పెద్దలు చెబుతుంటారు.

**"పొరుగుంటి పుల్ల కూర రుచి" - The grass on the other side of the wall is always greener**

**వివరణ :**

మన దగ్గర ఉన్నది సాధారణంగా కనిపిస్తుంది. కానీ, ఇతరుల దగ్గర ఉన్నది మెరుగ్గా అనిపిస్తుంది. ఇది మనసు స్వభావం. మన దగ్గర ఉన్న వస్తువు విలువ మనం తెలుసుకొనలేక పరుల దగ్గర ఉన్న వస్తువును చూచి మన దానికంటే గొప్పగా భావించి అది మనకు లేదే అని బాధపడేవారి గురించి చెప్పిన సామెత ఇది.

**"ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం" - Don't count your chickens before they are hatched.**

**వివరణ :**

ఇంకా ఫలితం రాకముందే ఆశలు పెట్టుకొని పథకం వేయకూడదు. ముందుగా ఆ పని జరగనివ్వాలి. కొంతమంది ఎక్కువగా ఊహిస్తూ ఉంటారు. వారు ఏదో ఒక పని చేసి దాని ఫలితం కోసం ఎదురుచూస్తే తప్పులేదు. ఏ పని చేయకుండా ఏదో జరుగుతుంది అని ఊహించి తన్మయం చెందుతుంటారు. అలాంటి వారిని హెచ్చరించే సామెతే ఇది.

**"తనను తాను పొగడకూడదు" - Don't blow your own trumpet**

**వివరణ :**

తన గొప్పతనాన్ని తానే చెప్పుకోవడం మంచి కాదు. మనలోని మంచితనం గాని, సమర్థత గాని మరిఏదైనా శ్లాఘనీయమైన గుణం ఉన్నచో దానిని ఇతరులు పొగడవచ్చు మనకు మనమే పొగుడుకొనుట సమంజసం కాదు. అది చివరికి ఆత్మస్తుతి - పరనిందకు దారి తీయవచ్చు.

**"రోమ్ నగరం ఒక రోజులో నిర్మించబడలేదు" - Rome city was not built in a day**

**వివరణ :**

పెద్ద పనులు, గొప్ప విజయాలు ఒక్క రోజులో సాధ్యం కావు. వాటికి సమయం, సహనం, కష్టం అవసరం.

ప్రపంచంలో ఏ గొప్ప కార్యము కూడా రాత్రికి రాత్రే పూర్తి అవ్వలేదు. కొన్ని నెలలో, సంవత్సరాలో, కొన్ని దశాబ్దాలో పట్టి ఉండవచ్చు. 'రోమ్' లాంటి గొప్ప నగరం రాత్రికి రాత్రే నిర్మించబడలేదు. చాలాకాలం పట్టింది. ఈ సామెత వలన మనం తెలుసుకోవాల్సినది ఏమనగా ఒక గొప్ప కార్యం పూర్తి అగుటకు చాలా సమయం పడుతుంది.

**"కాలం చాలా విలువైనది" - Time is more valuable than money**

**వివరణ :**

గడిచిపోయిన సమయం తిరిగి తీసుకొని రావడం ఎవరితరం కాదు. కావున సమయాన్ని వృథా చేయకూడదు. ఈ సామెత కాలం యొక్క శక్తిని తెలియజేస్తుంది. కాలం ఎంతో విలువైనది అన్న విషయాన్ని గుర్తు చేస్తుంది. వృథా అయిన కాలమును, గడచిన కాలమును కానీ మనము వెనుకకు తీసుకొని రాలేము. మనకు లభించిన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మనము మన పనులను పూర్తి చేసుకొనవలెను. ఈ సామెత కూడా తెలుగు నాట అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది.

**"మాటలకంటే చేతలు గొప్పవి" - Actions are greater than words**

**వివరణ :**

మాటలు చెప్పడం సులభం, కానీ ఆ మాటలను కార్యరూపంలో చూపించడం గొప్ప విషయం. అందుకే వ్యక్తి యొక్క గొప్పతనాన్ని అతని పనులు, ప్రవర్తన, సాధించన ఫలితాలు నిర్ణయిస్తాయి. మాట్లాడటం సులభమే, పనిచేయడం కష్టం. అందులోనూ నలుగురు మెచ్చుకునే రీతిగా పనులు చేయడం ఇంకా కష్టం. మాటలు చెప్ప వాళ్ళు చాలాచోట్ల కనిపిస్తుంటారు. మన పనికి పనికి వచ్చేవాళ్ళు, మీకు తోడుగా మేముంటాం అని పనిచేసేవాళ్ళు, అప్పజెప్పబడిన పనిని నిర్విఘ్నంగా పూర్తి చేసేవారు తక్కువ మంది ఉంటారు. ఒకరికి సలహా ఇవ్వడం చాలా తేలిక కానీ, ఒకరికి సహాయపడటం, ఉపయోగపడటం కొద్దిగా కష్టం.

**"కాకి పిల్ల కాకికి ముద్దు" - Every potter likes his own pots**

**వివరణ :**

ప్రతి ఒక్కరికి తమ సొంతవారు లేదా తమ వస్తువులు చాలా ఇష్టంగా గొప్పగా అనిపిస్తాయి. ప్రేమ వల్ల వారి లోపాలు కూడా కనిపించవు. ఎవరు చేసిన పని వారికి నచ్చుతుంది. మనము ఎదుటివారు చేసిన పనిని మనకు నచ్చలేదని విమర్శించకూడదు. వారికి చేతనైన రీతిలో వారు దానిని చేసి ఉంటారు అన్న విషయాన్ని మనము గుర్తుపెట్టుకోవాలి. ఎవరి పిల్లలు వారికి ముద్దుగానే ఉంటారు. మనకు వారు నచ్చకపోవచ్చు అంత మాత్రాన వారు అందముగా లేరని కాదు. ఈ సామెత మనకు చాలా నీతిని బోధిస్తుంది. ఎవరిని తక్కువ చేయకూడదు అని హెచ్చరిస్తుంది.

**"అయ్యవారు వచ్చేదాక అమావాస్య ఆగదు" - Time and tide wait for no man**

**వివరణ :**

ఒకరి కోసం కాలం గానీ, పనులు గానీ ఆగవు. ప్రతి విషయం తన సమయానికి జరిగి తీరుతుంది. కాలము మరియు అల ఎవరికోసమూ ఆగవు. అయ్యవారు వచ్చేదాక అమావాస్య ఆగుతుందా? ఆగదు కదా! అలాగని సముద్రంలోని అల కూడా ఒకరి కోసం ఆగదు కదా! ఈ సామెత మనకు ఏమి చెబుతుందంటే ఈ ప్రపంచంలో కొన్ని విషయాలు అందరికీ అతీతమైనవి. వాటిని అనుసరించి మన పోవాలే గాని అవి ఎదురుచూడవు, ఆగవు.

**"దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కపెట్టుకోవాలి" - Make his way the sun shines**

**వివరణ :**

అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడే లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నించాలి. అవకాశం పోయిన తర్వాత ఎంత

ప్రయత్నించినా ప్రయోజనం ఉండదు. మన దగ్గర సంపద ఉన్నప్పుడు దానిని సద్వినియోగం చేసుకో, అలాగే మన దగ్గర శారీరక, మానసిక శక్తులు ఉన్నప్పుడు వాటిని ఉపయోగించుకొని మనం బాగు పడాలి అంటే జీవితలో ఎదగాలి. ఎండ బాగా ఉన్నప్పుడే గడ్డిని ఆరబెట్టుకుంటే మంచిది కదా. అలాగే దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి కదా.

**"కాలు జారితే తీసుకోగలం, మాట జారితే తీసుకోలేము" - A slip of the tongue is worse than a slip of the foot**

**వివరణ :**

మాట్లాడే ముందు ఒక్కసారి ఆలోచించు మాట్లాడు, మాట బయటకు వెళ్ళాక వెయ్యిసార్లు ఆలోచించినా ప్రయోజనం ఉండదు. భగవంతుడు మనకు ఇచ్చిన నోరును అవసరమైన మేరకు మాత్రమే వాడవలెను. కాలు జారితే తీసుకోవచ్చు కానీ మాటలు జారితే తీసుకోలేము కదా, మన మాట ఎదుటి వారిని సంతోష పెట్టకపోయినా పర్వాలేదు గాని, ఇబ్బంది మాత్రం పెట్టకూడదు. మనం మాట్లాడే మాటల వల్ల ఎదుటివారు మన వ్యక్తిత్వాన్ని అంచనా వేయగలరు. అందుకని మన నోటిని మనం అదుపులో పెట్టుకోవాలని ఈ సామెత చెప్తుంది.

**"దొంగను దొంగే పట్టగలడు" - A thief knows a thief as a wolf knows of wolf**

**వివరణ :**

ఎలాంటి తంత్రాలు, మోసాలు చేసే వ్యక్తినైనా, అదే తంత్రాలు తెలిసినవాడే సులభంగా గుర్తించగలడు. తప్పుడు పని చేసేవారికి అలాంటి పనులే చేసేవారు ఎక్కడ ఉంటారో తెలియటానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఒక దొంగ తాను తప్పించుకొనే క్రమంలో ఎక్కడ దాక్కుంటాడు. ఆ దాక్కున్న ప్రాంతంలోనే తనలాగనే దొంగతనం చేసి దాక్కోవడానికి వచ్చే వాళ్ళను గమనిస్తాడు. కాబట్టి దొంగ ఎక్కడ ఉంటాడో మరొక దొంగ కనిపెట్టగలడు.

**"చిక్కి శకిలించే కన్నా, వెళ్ళి వెక్కిరించడం మేలు" - Better an open enemy than a false friend**

**వివరణ :**

వెనుక నుంచి నష్టం చేయడం కంటే ఎదురుగా విమర్శించడం మంచిది. మనం పూర్తిగా ఒక ఇబ్బంది నుండి గాని, ఒక ప్రమాదం నుండి గాని, శత్రువులు పన్నిన ఒక పన్నాగం నుండి గాని బయట పడకుండానే ఆనందాన్ని గాని, భరోసా గాని, ఎదుటి వారితో సంప్రదింపులు గాని, మితిమీరిన ఆత్మవిశ్వాసంతో కూడుకున్న సంజ్ఞలు గాని చేయరాదు.

**ఉప సంహారం :**

తెలుగు మరియు ఆంగ్ల సామెతలు రెండూ మనిషి జీవితానికి విలువైన మార్గదర్శకాలు. ఇవి మనకు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాపడతాయి. సామెతలు భాషను సమృద్ధిగా చేసి, మన జీవితాన్ని సన్మార్గంలో నడిపించే అమూల్యమైన సంపదగా నిలుస్తాయి. సామెత అంటే జీవిత సత్యాల సంక్షిప్త రూపము. పెద్దల అనుభవాల నుండి వచ్చిన ఈ సామెతలు నేటితరానికి దిశానిర్దేశం చేస్తాయి అని భావిస్తున్నాను. తెలుగు భాష సొబగును మరింత పరిపుష్టం చేస్తూ నైతిక విలువలను నేర్పిస్తాయి ఈ సామెతలు.

**ఆధార గ్రంథాలు :**


1. తెలుగు సామెతలు - గిడుగు వెంకట రామమూర్తి
2. ఆంధ్ర సామెతలు - చిలుకూరి నారాయణ రావు
3. తెలుగు సామెతలు సంకలనం - విశాలాంధ్ర ప్రచురణలు
4. A dictionary of English proverbs - William George Smith
5. The concise oxford dictionary of proverbs - J. Simpson & J. Speake


★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# పోతన భాగవతం – అంబరీషునిలో నవవిధ భక్తి మార్గాల సంగమం

గొడుగులూరి గాయత్రి
పరిశోధక విద్యార్థిని, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
E Mail : 25htph11@uohyd.ac.in

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

మహాకవి బమ్మెర పోతన రచించిన 'శ్రీమదాంధ్ర మహాభాగవతం' భక్తిరస ప్రధానమైన కావ్యం. భాగవతంలోని సప్తమ స్కంధంలో ప్రహ్లాదుడు భగవంతుని చేరుకోవడానికి 'శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం' అనే తొమ్మిది మార్గాలను (నవవిధ భక్తి మార్గాలు) ప్రతిపాదించాడు. అయితే, ఈ తొమ్మిది మార్గాలను కేవలం సిద్ధాంత పరంగా విశ్లేషించడం వేరు, వాటిని ఆచరణాత్మకంగా జీవితంలో అన్వయించుకోవడం వేరు. అటువంటి అరుదైన సమన్వయాన్ని నవమ స్కంధంలో వచ్చే అంబరీష మహారాజు వృత్తాంతంలో మనం చూడవచ్చు. అంబరీషుడు సప్తద్వీపాలకు అధిపతి అయినప్పటికీ, అంతులేని రాజవైభవాన్ని భగవంతుని ప్రసాదంగానే భావించాడు తప్ప, తన సొత్తుగా ఏనాడు భావించలేదు. సాధారణంగా భక్తులు ఏదో ఒక మార్గాన్ని ఎంచుకుని భగవంతున్ని ఉపాసిస్తారు, కానీ అంబరీషుడు తన సర్వేంద్రియాలను భగవంతుని సేవకే అంకితం చేసి తన సర్వస్వాన్ని భగవంతునికే నివేదించి అత్యున్నత స్థితికి చేరుకున్నాడు. తన భౌతిక కర్మలన్నింటినీ భక్తిగా మార్చుకున్నాడు. మనస్సును నిరంతరం విష్ణు ధ్యానంలో, వాక్కును కీర్తనలో నిమగ్నం చేసి అంతర్గత శుద్ధిని సాధించాడు. దుర్వాస మహర్షి ఘట్టం అంబరీషుని భక్తికి ఒక అగ్నిపరీక్ష వంటిది. తపోబలం వల్ల కలిగిన అహంకారానికి, శరణాగతి వల్ల కలిగిన ఆత్మబలానికి మధ్య జరిగిన ఈ సంఘర్షణలో, తనను చంపడానికి కృత్య అనే రాక్షసి వస్తున్నా చలించని అంబరీషుని స్థితప్రజ్ఞత ఆత్మనివేదన భక్తి యొక్క అసలైన శక్తిని చాటుతుంది. భగవంతుడు తన సుదర్శన చక్రాన్ని అంబరీషునికి రక్షణగా పంపి, తాను 'భక్త పరాధీనుడని' స్వయంగా ప్రకటించడం ఈ ఉపాఖ్యానంలోని పరాకాష్ఠ అంశం. అంబరీషుని భక్తి ఏకపక్షమైనది కాదు; అది నవవిధ మార్గాల అద్భుత మేళవింపు. భక్తి అంటే ప్రపంచాన్ని వదిలి అడవులకు వెళ్లడం కాదని, రాజ్యంలో ఉంటూ బాధ్యతలు నిర్వహిస్తూనే ప్రతి పనిని దైవార్పితం

చేయవచ్చని అంబరీష చరిత్ర నిరూపిస్తుంది. ఈ పరిశోధన పత్రం అంబరీషుని జీవనశైలిలో నవవిధ భక్తి మార్గాలు ఎలా అంతర్లీనమై ఉన్నాయో సవివరంగా చర్చిస్తుంది.

**కీలక పదాలు :**

పోతన, భాగవతం, అంబరీషుడు, నవవిధ భక్తి, సుదర్శన చక్రం, ఆత్మనివేదన, భక్త పరాధీనత, దుర్వాసుడు.

**ఉపోద్ఘాతం :**

భారతీయ సాహిత్యంలో పురాణాలకు విశిష్ట స్థానం ఉంది. అందులోనూ 'భాగవతం' భక్తి రస ప్రధానమైనది. సంస్కృతంలో వేదవ్యాసుడు రచించిన భాగవతాన్ని, తెనుగు సాహిత్యానికి అమృత గుళికగా అందించిన మహాకవి బమ్మెర పోతన. భక్తి అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు, అది ఒక జీవన విధానమని భాగవతం చెప్తుంది. ప్రహ్లాదుడు నవవిధ భక్తి మార్గాలను (శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం) నిర్వచిస్తే, అంబరీష మహారాజు ఆ నవవిధ భక్తి మార్గాలను తన దైనందిన జీవితంలో ఏకకాలంలో ఆచరించి చూపాడు.

**అంబరీష మహారాజు – వ్యక్తిత్వం :**

వైవస్వత మనువు కుమారులలో ఒకరైన నభగుణ కుమారుడు నాభాగుడు. నాభాగుని కుమారుడు అంబరీషుడు.

"సప్తద్వీప విశాల భూభరము దోఃస్తంభంబునం బూని సం
ప్రాప్త శ్రీయుత్నుఁడై మహీవిభవసంపచ్చాతురిం గల్గి దు
ర్వ్యాప్తిం జెందక వైష్ణవార్చనల మేరం గాలముం బుచ్చుచున్
సుప్తం బొందక యొప్పె సద్గుణ గరిష్టుం డంబరీషుండిలన్." (భాగవతం: నవమ స్కంధం-81)

అంబరీషుడు సప్తద్వీపాలకు అధిపతి అయినప్పటికీ, అంతులేని సంపదను మట్టిగడ్డతో సమానంగా చూసిన విరాగి. రాజ్యాన్ని పరిపాలించడం అనేది భగవంతుడు ఇచ్చిన బాధ్యతగా భావించి చెడునడతకు లోనుకాకుండా, నిత్యం విష్ణుపూజలు ఆచరిస్తూ ఈ లోకంలో ప్రశస్తిగాంచాడు. అందుకే అంబరీషుని భక్తిని ఇహ లోకానికి పర లోకానికి మధ్య సమతుల్యతకు నిదర్శనంగా భావించవచ్చు.

**నవవిధ భక్తి మార్గాలు :**

పోతనామాత్యుడు రచించిన భాగవతం ప్రకారం భగవంతుని చేరుకోడానికి నవవిధ భక్తి మార్గాలున్నాయి. 'నవ' అనగా 9 రకాలైన భక్తి మార్గాలను భాగవతంలోని సప్తమ స్కంధంలో ప్రహ్లాదుని నోట వ్యాసుడు పలికించిన భక్తి శాఖలు ఇవి;

"శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనమ్"

**దీనికి పోతన చేసిన ఆంధ్రీకరణం :**

"తనుహృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తి మార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స
జ్జన్నుఁడై యుండుట భద్రమంచ్నుఁ దలతున్ సత్యంబు దైత్యోత్తమా!"

(భాగవతం : సప్తమ స్కంధం- 167)

| | | |
|---|---|---|
| శ్రవణము | : | భగవంతుని కథలను వినడం. |
| కీర్తనము | : | వాక్కుతో విష్ణువును స్తుతించడం. |
| స్మరణము | : | మనస్సును ఎప్పుడూ దైవంపైనే లగ్నం చేయడం. |
| పాదసేవనము | : | విష్ణు క్షేత్రాలకు వెళ్లడం, భక్తుల పాద సేవ చేయడం. |
| అర్చనము | : | షోడశోపచార పూజలు నిర్వహించడం. |
| వందనము | : | అహంకారం వీడి భగవంతుడికి ప్రణమిల్లడం |
| దాస్యము | : | తనను తాను భగవంతుని సేవకుడిగా భావించడం. |
| సఖ్యము | : | దేవుడిని తన రక్షకుడిగా, స్నేహితుడిగా నమ్మడం. |
| ఆత్మనివేదనము | : | చివరకు తన సర్వస్వాన్ని సమర్పించడం. |

**అంబరీషుడు – నవవిధ భక్తి మార్గాల సంగమం :**

అంబరీషుడు కేవలం ఒక చక్రవర్తే కాదు, తన రాజ్యాన్ని ఏలుతూనే మనస్సును భగవంతునిపై లగ్నం చేసిన భాగవతోత్తముడు. అంబరీషుని నిత్య జీవన శైలిలో హరిని సేవించిన తీరులో నవవిధ భక్తి మార్గాలను మనం దర్శించవచ్చు. ఒక సాధకుడు తన ఐదు జ్ఞానేంద్రియాలను (కళ్లు, ముక్కు, చెవులు, నాలుక, చర్మం), ఐదు కర్మేంద్రియాలను (నోరు, చేతులు, కాళ్లు మొదలైనవి) మరియు మనస్సును ఏ విధంగా భగవంతుని సేవలో వినియోగించాలో పోతన గారు ఈ పద్యంలో అత్యద్భుతంగా వర్ణించారు.

సీ. చిత్తంబు మధురిపు శ్రీపాదముల యంద;
పలుకులు హరిగుణపఠనమంద;
కరములు విష్ణుమందిర మార్జనములంద;
శ్రవములు హరికథాశ్రవణమంద;
చూపులు గోవింద రూపవీక్షణమంద;
శిరము గేశవ నమస్కృతుల యంద;
పదము లీశ్వరగేహపరిసర్పణ ములంద:
కామంబు చక్రికైంకర్యమంద;

తే. సంగ మచ్యుత జనతనుసంగమంద,
ఘ్రాణ మసురారి భక్తాంఘ్రి కమలమంద;
రసన దులసిదళములంద; రతులు పుణ్య,
సంగతులయంద యా రాజచంద్రమునకు. (భాగవతం: నవమ స్కంధం - 82)

అంబరీషుని మనస్సు శ్రీహరి పాదాల మీదే, మాటలు హరి గుణసంకీర్తనమీద, చేతులు విష్ణు మందిరాలను శుభ్రపరచడమందే, చెవులు హరికథలను వినడమందే, చూపులు గోవిందుని రూపాన్ని తనివి తీరా చూడడం మీదే, తల కేశవునికి నమస్కరించడమందే, పాదాలు విష్ణుదేవుని ఆలయాలను చుట్టిరావడమందే, కోరిక హరిసేవ చేయడం మీదే, చెలిమి విష్ణుభక్తుల పాదపద్మాలతోనే, నాలుక పవిత్ర తులసీ దళములములను సేవించుటలోనే, కోరికలు పుణ్యవిషయాలందే నిమగ్నమై ఉండేవి.

**శ్రవణం :**

శ్రవణం అంటే వినడం. సత్పురుషుల వాక్యాలు, సద్గ్రంథాలు విన్న మానవుడు మంచివాడుగా మారడానికి

వీలవుతుంది. భగవంతునికి చేరువ కావడానికి శ్రవణం సులభమైన మార్గం. ఇది జ్ఞానానికి మార్గం చూపుతుంది. దీని వలన మానవులకు భగవంతుని పట్ల విశ్వాసం పెరుగుతుంది. 7 రోజుల్లో మరణిస్తానని తెలిసి కూడా 7 రోజుల్లో భాగవతం విని మోక్షాన్ని పొందిన పరీక్షిత్తు మహారాజు శ్రవణ భక్తి నాశ్రయించి మోక్షాన్ని పొందాడు.

"శ్రవములు హరికథాశ్రవణమందు" - అంబరీషుడు పనికిరాని వార్తలు, ఇతరుల చాడీలు, కీడు కలిగించే మాటలు వినడానికి ఆసక్తి చూపకుండా; భగవంతుని లీలలను, పుణ్య కథలను వినడమే చెవులకు ఉన్న నిజమైన పని అని నమ్మాడు. వినడం ద్వారా కలిగే జ్ఞానమే మోక్షానికి తొలి మెట్టు అని నిరూపించాడు.

**కీర్తనం :**

భగవంతుని మహిమలను నిరంతరం కీర్తించుట కీర్తనా భక్తి విధానం. భగవంతుని సాక్షాత్కరింప చేసుకోడానికి కీర్తన భక్తి ఉత్తమమైనది. నారదుడు, తుంబురుడు, ప్రహ్లాదుడు, అన్నమయ్య, రామదాసు మొదలైన వారు కీర్తన భక్తితో పరమపదం పొంది భగంతుని చేరారు.

"పలుకులు హరిగుణపఠనమందు" అంబరీషుడు తన పలుకులను అనవసరమైన మాటలకు, పరనిందకు, అబద్ధాలకు వినియోగించకుండా తన వాక్కును కేవలం సత్యం పలకడానికి, దైవ నామ స్మరణకు మాత్రమే పరిమితం చేశాడు.

**స్మరణం :**

భగవంతుని లీలలను మనసులో నిలుపుకొని ఆ లీలను నిరంతరం స్మరించడమే స్మరణ భక్తి విధానం. అనేక మంది మునులు, ప్రహ్లాదుడు మొదలైన వారు స్మరణ భక్తితో భగవంతుని చేరి ధన్యులైనారు.

సాధారణంగా మానవుని మనస్సు ఎప్పుడూ భవిష్యత్తు గురించి ఆందోళన లేదా గతంలోని కోపతాపాలతో నిండి ఉంటుంది. అలాగే దేవుడిని కష్టాల్లో మాత్రమే తలుస్తాడు. కానీ అంబరీషుడు "చిత్తంబు మధురిపు శ్రీపాదముల యందు" అనగా భగవంతునిపై ఎప్పుడూ మనస్సు లగ్నం చేసి సర్వదా భగవంతుని స్మరణలోనే జీవించాడు.

**పాద సేవనం :**

భగవంతుని సర్వావయవాలలో అత్యంత ప్రధానమైనవి పాదాలు. భగవంతుని పాదాలు భక్తితో సేవించడం పాద సేవన భక్తి విధానం. భరతుడు, గుహుడు మొదలైన వారు ఈ పాదసేవ ద్వారా ముక్తిని పొంది భగవంతుని చేరారు. లక్ష్మీదేవి నిత్యం శ్రీహరి పాదసేవన చేస్తుంటుంది.

మానవుడు తన పాదాలను కేవలం ప్రాపంచిక సుఖాల కోసం, అధికార ప్రదర్శన కోసం లేదా పాపపు పనుల దిశగా నడిపిస్తాడు. కానీ అంబరీషుడు "పదము లీశ్వరగేహపరిసర్పణ ములంద" భగవంతుని ఆలయానికి లేదా భక్తుల సేవకు నడిచి వెళ్లడమే పాదాలకు సార్థకత అని భావించాడు. రాజుగా పొందవలసిన పల్లకీ సేవలను వదిలి భక్తితో శ్రీహరి సేవకై నడక సాగించాడు.

**అర్చనం :**

భగవంతునికి ప్రతిరోజు తులసి పుష్పాదులు, ఇతర సుగంధ ద్రవ్యాలను సమర్పించి అర్చన రూపంలో దేవుని పూజించడం అర్చనా భక్తి విధానం. మానవులు తమ ఇంటి దైవాన్ని, తాము నమ్ముకున్న భగవంతుని అర్చనా మూర్తులను ఇంట్లో ప్రతిష్ఠించుకొని పూజాద్రవ్యాలతో ధూప దీప నైవేద్యాలతో నిత్యం దేవతలను అర్చించడం అనేది అర్చనా భక్తి విధానంకి చెందుతుంది. ప్రస్తుత సమాజంలో ఈ విధానం ఎంతో ప్రాచుర్యంలో ఉంది. విష్ణుదత్తుడు వంటి ఆళ్వారులు ఎంతోమంది భగవంతునికి నిత్యపూజా కైంకర్యాలు చేసేవారు అర్చన భక్తి విధానంతో భగవంతుని సన్నిధి చేరి మోక్షాన్ని పొందారు.

అంబరీషుడు: "కరములు విష్ణుమందిర మార్జనములందు" భగవంతుని పూజించే చేతులే నిజమైన చేతులని భావించి తన చేతులను స్వార్థం కోసం, సంపాదన కోసం వినియోగించకుండా స్వయంగా ఆలయాన్ని శుభ్రం చేయడం ఉపయోగించాడు. తన 'అధికార గర్వాన్ని' వదిలి, చేతులను భగవంతుని సేవకు అంకితం చేశాడు అంబరీషుడు.

**వందనం :**

వందనం అనగా నమస్కారం. ఎన్ని యాగాలు చేసినా, శాస్త్రాలు చదివినా భగవంతునికి నమస్కరించని వారు ఆ ఫలితాన్ని పొందలేరని అంటారు. అందుకే దేవునికి చేసే వందనం ఎంతో గొప్ప ఫలాన్ని ఇస్తుంది. కేవలం భక్తి పూర్వకమైన నమస్కారంతో భగవంతుని సులభంగా చేరుకోవచ్చని ఎంతోమంది భాగవతుల కథల ద్వారా తెలుస్తోంది.

"శిరము గేశవ నమస్కృతుల యందు" అంబరీషుని శిరస్సు కేశవునికి నమస్కరించడంలోనే నిమగ్నం అయ్యి ఉంటుంది. భగవంతుని ముందు సాష్టాంగ నమస్కారం చేయటం అంటే తన అహంకారాన్ని నేలకు అర్పించడం. తన ప్రతి అంగాన్ని భగవత్ వినమ్రతకు చిహ్నంగా మార్చాడు.

**దాస్యం :**

దాస్యం అన్న మాటకు అర్ధం తాను నమ్మిన దైవానికి దాసుడిగా ఉండడం అని. అలా దేవునికి దాసుడిగా ఉండడమే దాస్య భక్తి విధానం. ప్రతి మానవుడు తనకు ఇష్టమైన దేవునకు ఎల్లప్పుడు సేవకుడై, దాసుడై భక్తి శ్రద్ధలతో పూజించాలి. హనుమంతుడు వంటి వారు దాస్య భక్తిని ఆశ్రయించి దేవుని చేరుకొని ముక్తిని పొందారు.

"కామంబు చక్రికైంకర్యమందు" హరికి నిత్య సేవ చేయాలనేదే అంబరీషుడి కోరిక. చక్రవర్తి హోదాలో ఉండి కూడా తనను తాను భగవంతుని దాసుడిగా భావించాడు. అధికార అహంకారం లేకుండా సేవ చేయడం వల్ల కలిగే వినయం ఆత్మనివేదనకు దారితీస్తుందని అంబరీషుని సేవాతత్పరత ద్వారా మనం గ్రహించవచ్చు.

**సఖ్యం :**

సఖ్యం అనగా స్నేహం. ఒక మంచి మిత్రునితో చేసే స్నేహంతో మనకు కలగని మంచిలేదు. ఇక భగవంతునితో స్నేహం చేస్తే ఎంతటి గొప్ప ఫలమో తెలిపేదే సఖ్య భక్తి విధానం. భగవంతునితో సఖ్యమేర్పరచుకున్న వారు ధన్యులు. కుచేలుడు, అర్జునుడు, సుగ్రీవుడు మొదలైన వారు సఖ్య భక్తితో స్వామికి ప్రీతి పాత్రులు అయ్యారు. మోక్షాన్ని పొందారు.

"సంగ మచ్యుత జనతనుసంగమంద, ఘ్రాణ మసురారి భక్తాంఘ్రి కమలమందు" అంబరీషుడు విష్ణుభక్తుల పాదపద్మాలతోనే చెలిమి చేసేవాడు. విష్ణువుని, విష్ణు భక్తులను స్నేహితులుగా భావించి, ప్రతి ఆలోచనను ఆయనకే అంకితం చేశాడు.

**ఆత్మ నివేదన :**

నవ విధ భక్తి మార్గాలలో చివరిది అత్యంత శ్రేష్టమైనది ఆత్మనివేదనం. ఈ భక్తి మార్గంలో ఇక మనకు జీవితంలో భగవంతుడు తప్ప ఇంకో ధ్యాస లేదన్నట్లు ఏ పని చేసినా, ఏ ఫలితం పొందినా, కష్టంలో, సుఖంలో ప్రతిదీ భగవదర్పణం అనుకుంటూ దేవునికి శరణాగతి చేయడమే ఆత్మనివేదన భక్తి మార్గం. భగవంతుడు తప్ప ఇతరులెవరు లేరని శరణాగతి కోరడం. భక్తి మార్గాలన్నిటికన్నా ఆత్మ నివేదన మోక్ష మార్గానికి సులభమైన మార్గం. బలిచక్రవర్తి, గజేంద్రాదులు ఆత్మ నివేదన భక్తి మార్గంతోనే ముక్తులు అయ్యారు.

తన దేహం తనది కాదు, అది దేవుడిది అని భావించి నిశ్చలంగా ఉండటమే "ఆత్మనివేదనం". అంబరీషుడు తన సర్వేంద్రియాలను భగవంతునికి అంకితం చేసి తన సర్వస్వాన్ని భగవంతునికే నివేదించటం ద్వారా ఈ స్థితిని

పొందాడు. అందుకే దుర్వాస మహర్షి ఘట్టంలో తన ప్రాణాల మీదకు వచ్చినా అంబరీషుడు భయపడలేదు. మానవుడు 'నేను, నాది' అనే మమకారాన్ని చనిపోయేవరకు వదలడు. ఆ మామకారాన్ని విడిచి నిస్వార్థంగా జీవించటమే ఉత్తమ జీవనానికి నాంది.

**దుర్వాస ఘట్టం – అంబరీషుని భక్తికి నిదర్శనం :**

అంబరీషుని భక్తి యొక్క లోతును ప్రపంచానికి చాటింది 'దుర్వాస మహర్షి ఘట్టం'. అంబరీషుడు అత్యంత నిష్ఠతో ఏకాదశి వ్రతం చేసి, ద్వాదశి సమయంలో పారణ (భోజనం) చేయాల్సి ఉండగా దుర్వాసుడు వస్తాడు. అతిథిని వదిలి భుజించకూడదు, అలాగని ద్వాదశి దాటకూడదు. ఈ స్థితిలో కేవలం తులసి తీర్థం తీసుకున్న అంబరీషునిపై దుర్వాసుడు ఆగ్రహించి అంబరీషుడిని వదించటానికి 'కృత్య'ను సృష్టిస్తాడు. అంబరీషుడికి రక్షణగా ఉన్న సుదర్శన చక్రం ఆ కృత్యకు ఎదురు నిలిచి ఒక్క క్షణంలో దానిని అంతం చేసి దుర్వాసమహర్షి వెంటపడింది.

"భువి దూఱన్ భువి దూఱు, నబిఁ జొర నబిం జొచ్చు, నుద్వేగియై
దివిఁ బ్రాఁకన్ దివిఁ బ్రాకు, దిక్కులకుఁ బో దిగ్వీథులం బోవుఁ, జి
క్కి వెసం గ్రుంకినఁ గ్రుంగు, నిల్వ నిలుచున్, గేడింపఁ గేదించు నొ
క్క వడిన్ తాపసు వెంటనంటి హరిచక్రం బన్యదుర్వక్రమై" (భాగవతం: నవమ స్కంధం - 107)

ఈ విధంగా దుర్వాసుడు ఎటు వెళ్తే సుదర్శన చక్రం కూడా అటే వెళ్తుంది. దుర్వాసుడు ముల్లోకాలు చుట్టి వస్తాడు. భక్తపరాధీనుడైన శ్రీహరి దుర్వాసుణ్ణి చూసి 'బలమైన తీగలతో మత్తగజాన్ని బంధించినట్లు నన్ను భక్తులు భక్తిలతలతో కట్టిపడవేస్తారు. ఆ బంధాలలో చిక్కుకొని నేను ఆ భక్తుల్ని విడిచి వెళ్ళలేను'. కాబట్టి నిన్ను రక్షించ గలిగినవాడు అంబరీషుడే; వెళ్ళి అతన్ని శరణు వేడు. అతడు తప్పకుండా నీకు అభయమిస్తాడు అని శ్రీపతి చెప్పగా; దుర్వాసమహర్షి అంబరీషుడి దగ్గరకు రొప్పుతూ వచ్చి, కాళ్ళపై పడి బోరున విలపిస్తాడు. దయామయుడైన అంబరీషుడు సుదర్శన చక్రాన్ని భక్తితో స్తుతించగా సుదర్శనచక్రం శాంతిస్తుంది. అప్పుడు దుర్వాస మహర్షి అంబరీషుని భక్తిని గురించి కొనియాడి ఆతిథ్యం స్వీకరిస్తాడు.

అంబరీషుని వలె మన ఇంద్రియాలను దైవచింతనలో ఉంచితే, భగవంతుడే స్వయంగా మనకు రక్షకుడిగా నిలుస్తాడు. అంటే మనం ధర్మాన్ని అనుసరిస్తే ఆ ధర్మే మనల్ని రక్షిస్తుంది అనే అంశాన్ని ఈ ఘట్టం ద్వారా తెలుసుకోవచ్చు.

**ముగింపు :**

అంబరీషుని భక్తి ఏకపక్షమైనది కాదు, అది నవవిధ మార్గాల మేళవింపు. అన్నీ మార్గాలు కలిసి ఒక 'సంగమం'లా అంబరీషునిలో కనిపిస్తాయి. భక్తి అంటే సమాజాన్ని వదిలి వెళ్లడం కాదు, సమాజంలో ఉంటూనే ప్రతి పనిని దైవార్పితం చేయడమని అంబరీష చరిత్ర చాటి చెప్తుంది. సామాన్య మానవుడు తన ఇంద్రియాలకు దాసుడు అవుతాడు. కానీ అంబరీషుడు తన ఇంద్రియాలను భగవంతునికి దాసోహం చేశాడు. అందుకే ఆయన భక్తి కేవలం పూజాగదికే పరిమితం కాకుండా, ఆయన శరీరమే ఒక దేవాలయంగా, ఆయన చేసే ప్రతి పనీ ఒక అర్చనగా మారింది. పోతన తన సహజ సిద్ధమైన శైలిలో అంబరీషుని పాత్ర ద్వారా మానవాళికి ఒక ఆచరణాత్మక భక్తి మార్గాన్ని అందించారు. నేటి యాంత్రిక సమాజంలో బాధ్యతలు నిర్వహిస్తూనే మనస్సును ప్రశాంతంగా, దైవచింతనలో ఎలా ఉంచవచ్చో అంబరీష చరిత్ర మనకు నేర్పుతుంది. ఆయన ఓర్పు, క్షమాగుణం మానవాళికి ఆదర్శప్రాయం.

**ఆధార గ్రంథాలు :**

1. కరుణశ్రీ, (సం. పా).1983. భాగవత వైజయంతిక. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.

2. నాగయ్య, జి. 2021. తెలుగు సాహిత్య సమీక్ష (మొదటి సంపుటి). హైదరాబాదు: నవ్య పరిశోధక ప్రచురణలు.
3. పోతన, బమ్మెర.2010. పోతన భాగవతము (మూడవ సంపుటము, 7, 8, 9 స్కంధములు). తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానములు.
4. బలరామకృష్ణ సుబ్బరాజు, కనుమూరి.1990. పోతన ఆంధ్ర మహాభాగవతమున భక్తి శృంగారము. భీమవరం-1: శ్రీ కౌసల్య ప్రింటర్స్ & బైండర్స్.
5. శ్రీనివాస్, అద్దంకి. 2021. పోతన భాగవత సంగ్రహము. హైదరాబాదు: వై. వి. రెడ్డి ప్రింటర్స్డబైండర్స్.
6. శ్రీరామమూర్తి, కొర్లపాటి.1983. పోతన సాహిత్య గోష్ఠి. వాల్తేరు: ఆంధ్ర విశ్వకళాపరిషత్.

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# డా॥. తలతోటి పృధ్వీరాజ్ జెన్ సాహిత్యం – తంకా ప్రక్రియ పరిచయం



భీమవరపు వెంకటేష్
పరిశోధక విద్యార్థి, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వవిద్యాలయం.
చరవాణి : 9010440198, E-mail : venkeyrocks198@gmail.com

ఆచార్య జర్రి అప్పారావు
ప్రొఫెసర్ & హెడ్, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వవిద్యాలయం
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
చరవాణి : 9492495813
drraojarra@gmail.com



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

జపనీయ సాహిత్యం దాదాపు రెండువేల సంవత్సరాల సుదీర్ఘ మరియు అత్యంత సంపన్నమైన చరిత్రను కలిగి ఉంది. ప్రకృతి అందాలు, మానవ భావోద్వేగాలను కేవలం మూడు లైన్లలో ప్రతిబింబించే హైకూ కవిత్వ ప్రక్రియ విశ్వవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందినది. సాంప్రదాయ విలువలు, ఆధునిక జీవన విధానాల సమ్మేళనంగా సాగే ఈ సాహిత్యం క్రమంగా తెలుగులోకి ప్రవేశించింది. తెలుగులో హైకూలను చాలామంది కవులు రచించారు. హైకూలతో పాటు జెన్ సాహిత్య ప్రక్రియలైన తంకా, సెన్ ర్యూలు తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించారు. కానీ హైకూ అంతటి వ్యాప్తిని తక్కిన ఈ రెండు ప్రక్రియలు (తంకా, సెన్ ర్యూ) పొందలేకపోయాయి. తంకా ప్రక్రియలు గురించి డాక్టర్ తలతోటి పృధ్విరాజ్ గారు తెలుగు పాఠకులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో 'పృధ్వి తంకాలు' అను పేరుతో తంకా రచన చేశారు. తంకాలు ముఖ్యంగా మానవ సంబంధాలు, ప్రేమ, ప్రకృతి మొదలైన అంశాలను ఆధారంగా చేసుకుని రాస్తారు. జపనీయ కవిత్వం అంతా కూడా ప్రకృతి నుంచి పుట్టినదిగా మనకు అర్థమవుతుంది. స్నేహం, ప్రేమ, విరహం మొదలైన అంశాలను తంకాలలో చెబుతుంటారు. ఈ వ్యాసంలో మానవ సంబంధ్యాలు అలాగే ప్రకృతి గురించి తెలుసుకుంటాము.

**కీలక పదాలు :**

జపనీయ సాహిత్యం, జెన్ సాహిత్యం, హైకూ, తంకా, ప్రకృతి, ప్రేమ, జ్ఞాపకం, సజీవం.

**ప్రవేశిక :**

నేటి తెలుగు సాహిత్యంలో ఉన్న అనేక ప్రక్రియలు ఇతర భాష ప్రభావం చేత మన భాషలోకి ప్రవేశించాయి. వాటిలో కొన్ని ప్రక్రియలు చాలా విశేషమైన స్థానంలో కొనసాగుతున్నాయి. కొన్ని ప్రక్రియలు అలా వచ్చి ఇలా

వెళ్ళిపోయాయి. పాండిత్య నిరూపణ ప్రధానంగా సాగిన సాహిత్యం కాలక్రమేణా బడుగు బలహీన వర్గాల గొంతుకగా మారింది. "కాదేది కవిత కనర్హం" అని శ్రీశ్రీ మహాప్రస్థానంలో తెలిపినట్లు కవితకు అనర్హమైన వస్తువు అంటూ ఏదీ లేదు. కవి చెప్పదలచుకున్న విషయాన్ని బట్టి ఏ ప్రక్రియలో చెబితే బాగుంటుంది అనేది పూర్తిగా కవియొక్క ఇష్టం మీదనే ఆధారపడి ఉంటుంది. అక్షర సంక్షిప్తత అనేది కవిత్వంలో ముఖ్యమైన లక్షణం. సంక్షిప్తత అన్నది అక్షరంలో మాత్రమే కానీ చెప్పదలచుకున్న విషయంలో కాదు. తక్కువ అక్షరాలలో (కేవలం 17 అక్షరాలలో) జపనీయ కవిత్వమైన హైకూ ప్రక్రియ తంకా ప్రక్రియ గురించి తలతోటి పృథ్వీరాజ్ గారు రచించిన "పృథ్వీ తంకాలు" ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**కవి పరిచయం :**

తలతోటి పృధ్వీరాజ్ గారు ఆయన రచనల ద్వారా ఆధునిక సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. పృధ్వీరాజ్ గారు శ్రీమతి సామ్రాజ్యం, శ్రీసత్యానందం గార్లకు నెల్లూరు జిల్లా, కావలి నందు జూలై 6, 1972న జన్మించారు. ప్రాథమిక విద్యనంతటిని ప్రకాశం జిల్లా అద్దంకిలో పూర్తి చేశారు. డిగ్రీ విద్యను విజయవాడ లయోలా కళాశాలలో పూర్తిచేశారు.

**విషయ వివరణ :**

జెన్ సాహిత్యంలో ఒక ప్రక్రియైన తంకా పుట్టుపూర్వోత్తరాలు, ఒక సాహిత్య ప్రక్రియగా వెలుగొందిన విధానం, తంకా రాసే విధానం, తంకా ఎన్ని విధాలుగా రాయచ్చు అనే నియమ నిబంధనల గురించి కూలంకషంగా తెలుసుకుందాం.

**తంకా ప్రక్రియ ఆవిర్భావం – వికాసం :**

ఏడవ శతాబ్దంలో జపాన్‌లో తంకా ప్రక్రియ ఆవిర్భవించింది. తొలుత ప్రేమికుల మధ్య రహస్య సందేశాలను కవితా వస్తువులుగా తీసుకొని రాసేవారు. రాత్రంతా ప్రేమికునితో లేదా ప్రియురాలితో గడిపిన తర్వాత మరుసటి ఉదయం ఒక కృతజ్ఞతా పూర్వక సందేశం పంపడం ఆ రోజుల్లో సంస్కారవంతులకు అలవాటుగా ఉండేది. స్త్రీ పురుషులు తంకా కవిత్వం రాయడం తప్పనిసరి అని భావించేవాళ్ళు. ఆనందోత్సహాలతో జరుపుకునే ప్రతి సందర్భంలో పై కవిత రాయడం ఒక విధిగా భావించేవారు. ఆ రకంగా కవిత్వం అన్నది జపాన్ సమాజంలో ఒక జీవన విధానమై ఉన్నప్పుడు తంకా కవిత్వరూపం బహుళ ప్రాచార్యం పొందింది. తంకాను 5-7-5-7-7 పంక్తులలో ఒక విసనకర్ర మీదనో, చెట్టు కొమ్మమీదనో లేదా పువ్వు మీద కాని తంకాలు (కవితా సందేశం) రాసి పంపించేవాళ్లు. ఒక అంతరంగిక వార్తాహరుడు ఈ సందేశాన్ని వారికి అందించినప్పుడు అతనికి మర్యాదలు చేసి తను తెచ్చిన సందేశానికి తిరుగు జవాబు జవాబు అంటే మరో తంకాను నర్మగర్భంగా ఉండేలా రాసి వార్తాహరుడు ఈ సందేశాన్ని వారికి అందించినప్పుడు అతనికి మర్యాదలు చేసి తను తెచ్చిన సందేశానికి తిరుగు జవాబు అంటే మరో తంకాను నర్మగర్భంగా ఉండేలా రాసి వార్తాహరుడు పంపేవారు. ఈ ప్రక్రియ ఆ రోజుల్లో విజయవంతంగానే సాగేది. మగవారి వివాహేతర సంబంధాలు సమంజసమేనని భావించే సమాజంలో తంకా ఒక బహుళ ప్రాచుర్యం పొందిన కళారూపం అయింది. కవితలు బాగా రాయగలిగిన స్త్రీలు ఎందరో మిత్రులని మరియు ఎంతో ధనాన్ని కూడా సంపాదించగలిగారు. కనుక కవితల పోటీలు కూడా తరచుగా నిర్వహింపబడేవి. జపానంలో మూల కవితారూపంగా ఉన్న తంకా రాజదర్బారు దృష్టిని కూడా ఆకర్షించింది. కవితా సంకలనాలు సేకరించి భాంగాడారాలలో ఉంచవలసిందిగా ఆనాటి చక్రవర్తులు కూడా ఆదేశించడం జరిగింది. దానితో జపానం భాండాగారాలలో అన్ని కవితా రూపాలకంటే తంకాల సేకరణ అధికమయింది. హైకూలు రాయడంలో చదవడంలో ఆనందం పొందే వారంతా తంకాలు రాసి చదివి ఆనందంలో మునిగి తేలారు.

తంకా కవితా వస్తువు ఏదైనా అయి ఉండవచ్చు దీనికి పరిధి అంటూ ఏమీ లేదు పూర్వం లాగా ప్రేమికుల మధ్య రహస్య సందేశమే కానక్కర్లేదు. కాలానికి అనుగుణంగా అనేకమైన విషయాలను కవితా వస్తువుగా తీసుకొని రాయవ్చు అయితే తంకా రచనకు నేపథ్యంగా మానవ ప్రకృతిని ఉపయోగించుకోవాలా లేదా అనేది ఒక వ్యక్తిగతమైన ఐచ్ఛిక విషయం. జపాన్ నమూనాకు దగ్గరగా ఉండదలచుకున్నవారు, గొప్ప నిబద్ధతతో ఉండదలచుకున్నవారు, మానవ స్వభావంతో సమన్వయం కలిగి ఉండేలా రాయాల్సి ఉంటుంది. నిడివిలో హైకూకంటే తంకాలు రెండు పాదాలు అధికంగా ఉండడం వల్ల హైకూలో భారం అనిపించే ఇతివృత్త వ్యక్తీకరణ తంకా ద్వారా సాధ్యపడటమే కాక మానవ ప్రకృతిపై మరింత లోతైన ఆలోచనకు వివిధ ఇతివృత్తాల వ్యక్తీకరణకు హైకూకంటే తంకాలో చెప్పడానికి సౌలభ్యం ఎక్కువ. మూడవ లైన్‌లో ఒక ప్రధాన మనశ్చిత్రం వస్తుంది. అది మొదటి రెండు మరియు నాలుగు ఐదు పాదాలలో ఉండే భిన్న కవితా వస్తువులకు వారధిగా ఉంటుంది. హైకూ రచనల్లో చేయి తిరిగినవారు తంకాలోని చివరి రెండు పాదాలని బాగా రక్తి కలిగించాలి. సరైన వ్యక్తీకరణ కవితా వస్తువును తంకా రచనకు ఎంపిక చేసుకున్నప్పటికీ, అది మనకు ఆనందాన్ని కలిగించాలి. సరైన వ్యక్తీకరణ సాధనగా మనకి ఉండాలి. ఎవరైనా ఓ కొత్త వస్తువును ఎన్నుకుంటే అది సంప్రదాయక కవితా వస్తుస్వీకరణ విషయంపైన దాడిగా మనం భావించకూడదు. వారి యొక్క వ్యక్తిగతమైన అభివృద్ధికి అది ఒక సంకేతంగా మనం భావించాలి.

**తంకా కవితా నిర్మాణం :**

తంకా ప్రారంభమైన దినాలలో చివరి మూడు పాదాలు 5-7-7తో తంకాను ముగించే సంప్రదాయం ఉన్నా కాలక్రమంలో అప్పుడప్పుడు చివరి రెండు పాదాలని 7-7తో ముఇంచే వాళ్ళు కూడా ఉన్నారు. లయ విషయంగా పరిశీలిస్తే ఒక్కో తంకాను రెండు ప్రత్యేక విభాగాలతో (ఒక్కోసారి మూడు విభాగాలతో) నాలుగు పద్ధతుల్లో చెప్పవచ్చు.

కొంతకాలం తంకాలో రెండవపాదం తరువాత విరువు పాటించే వాళ్ళు. అంటే ఒకటి రెండు పాదాలు ఒక యూనిట్‌గా, ఆ తర్వాత మిగిలిన మూడు, నాలుగు, ఐదు పాదాలను, మరొక యూనిట్‌గా రాసే పద్ధతిని మొదటి పద్ధతిగా చెప్పుకోవచ్చు. ఒకటి, రెండు, మూడు పాదాలు ఒక యూనిట్‌గాను, నాలుగైదు పాదాలు రెండవ యూనిట్‌గాను రాయడం రెండవ పద్ధతి. మూడవ పద్ధతిలో మొదటిపాదం మొదటి యూనిట్‌గాను, రెండు మూడు పాదాలు రెండవ యూనిట్‌గాను, నాలుగు, ఐదు పాదాలు మూడవ యూనిట్‌గాను రాసేవారు. నాలుగవ పద్ధతిలో ఒకటి రెండు పాదాలు మొదటి యూనిట్‌గా, మూడు నాలుగు పాదాలు రెండవ యూనిట్‌గా, ఐదవపాదం మూడవ యూనిట్‌గా కూడా రాస్తున్నారు. ప్రస్తుత తంకా రాయదలచ్చుకునేవారు హైకూ నియమాలే మార్గదర్శకాలుగా పెట్టుకోవచ్చు. హైకుగా పదిహేడు అక్షరాలతో ఒదగని భావాన్ని తంకా లక్షణాలు పాటిస్తూ తంకాగా రాయవచ్చు.

**ప్రేమతత్త్వం :**

తంకా కవిత్వంలో ముఖ్యంగా ప్రేమ గురించి ప్రేమ తాలూకు విరహం గురించి, స్మృతుల గురించి, కొద్దిపాటి తత్త్వాన్ని కూడా తెలిపే విధంగా ఉంటుంది. కానీ ఈ కవిత్వం వీటివరకే పరిమితమా అంటే కాదని చెప్పవచ్చు. ఈ కవిత్వంలో అన్ని అంశాలు అంతర్లీనంగా ఉంటాయి.

> "ఎక్కడుంటాయి / ప్రేమను ఎరుగని / మదిలోగిలి
> మృత్యుముఖం చూడని / గృహాలు.. ఈ దేహాలు.."

ఈ కవితా పంక్తులు మానవ జీవితంలోని అత్యంత క్లిష్టమైన మరియు లోతైన సత్యాలను ప్రశ్నిస్తున్నాయి. ప్రేమను ఎరుగని మదిలోగలి అనగా ప్రేమలేని మనస్సు ఒక శూన్యం. 'మది'ని ఒక 'లోగిలి' (ఇల్లు)తో పోల్చడం ఇక్కడ విశేషం. ఇల్లు కళకళలాడాలంటే మనుషులు ఉండాలి, అలాగే మనస్సు సజీవంగా ఉండాలంటే అందులో

ప్రేమ ఉండాలి. ప్రేమను అనుభవించని మనస్సు వెలుగులేని చీకటి గది లాంటిది. అటువంటి మనస్సులు ఎక్కడ ఉంటాయన్న ప్రశ్న, సమాజంలో పెరుగుతున్న యాంత్రికతను మరియు మనుషుల మధ్య దూరాన్ని సూచిస్తోంది. రెండవ యూనిట్‌లో 'మృత్యుముఖం చూడని గృహాలు ఈ దేహాల' అనుటలో పుట్టన ప్రతి ప్రాణి మరణించక తప్పదు అనేది ప్రకృతి నియమం. ఇక్కడ 'గృహం' అంటే మనం నివసించే ఇల్లు మాత్రమే కాదు, మన వంశ పరంపర కూడా. చావు తాకని ఇల్లు ఈ లోకంలో ఉండదు. బుద్ధుడి కాలంలోని 'కిసా గౌతమి' కథను ఇది గుర్తుకు తెస్తుంది (చావులేని ఇంట ఆవగింజలు తీసుకురమ్మని బుద్ధుడు చెప్పడం). మరణం అనేది అనివార్య అని, దానిని ఎవరూ తప్పించుకోలేరని ఇది స్పష్టం చేస్తోంది. చివరిగా 'ఈ దేహాలు' అని అనడంలో కవి ఒక తాత్త్విక కోణాన్ని ఆవిష్కరించారు. మన శరీరం కూడా ఒక ఇల్లు వంటిదే. అందులో ప్రాణం అనే అతిథి కొన్నాళ్లు మాత్రమే ఉంటుంది. ఈ దేహాలు ఎప్పటికైనా మృత్యువుకు లొంగిపోవాల్సిందే. ప్రేమ లేని జీవితం వ్యర్థమని, మరణం లేని దేహం ఉండదని ఈ పంక్తులు హెచ్చరిస్తున్నాయి.

మొత్తంగా ఈ కవితా పంక్తులు శాశ్వతత్వం మరియు నిరుపాధిక ప్రేమ కోసం వెతికే మానవ తపనను ప్రతి బింబిస్తున్నాయి. అయితే, ప్రకృతిలో ఇవి రెండూ లేని చోటు అంటూ ఏదీ లేదు. ప్రేమ ప్రతి హృదయంలోనూ ఉండాలి, మరణం ప్రతి దేహానికీ తప్పదు అనే విషయాన్ని తలతోటి పృథ్వీరాజ్ గారు తంకా రూపంలో తెలిపారు.

"గంజదొంగలు / సర్వం దోచుకెళ్లారు / పదిలాంగానే
నా మదది అల్మారాలో / బాల్యం జ్ఞాపకాలన్నీ"

ఈ కవితా పంక్తులు మనిషి జీవితంలో భౌతిక సంపద కంటే జ్ఞాపకాల సంపద ఎంత విలువైనదో చాలా అందంగా చెప్తున్నాయి. "గజదొంగలు - సర్వం దోచుకెళ్లారు" లోకంలో దొంగలు బంగారం, వెండి, డబ్బు వంటి భౌతిక వస్తువులను దోచుకోగలరు. 'గజదొంగలు' అని సంబోధించడం ద్వారా, వారు అత్యంత సమర్థులని, విలువైన వస్తువులన్నింటినీ పట్టుకుపోయారని కవి చెబుతున్నారు. ఇది జీవితంలో ఎదురయ్యే నష్టాలకు లేదా కాలం మన నుండి లాక్కునే భౌతిక సుఖాలకు ప్రతీక. మనస్సును ఒక 'అల్మారా'తో పోల్చడం ఇక్కడ గొప్ప ఊహ. బయట ఉండే బీరువాల్లోని నగలను దొంగలు ఎత్తుకెళ్లగలరు కానీ, మనసు అనే రహస్య గదిలో భద్రపరచుకున్న భావాలు ఎవరూ తాకలేదు. అది అత్యంత సురక్షితమైన ప్రదేశమని కవి భావన. 'పదిలంగానే బాల్యం జ్ఞాపకాలన్నీ' మనిషికి ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎంత సంపద కోల్పోయినా, అతనిని తిరిగి నవ్వించగలిగేవి 'బాల్య జ్ఞాపకాలు'. ఆ అమాయకత్వం, ఆ ఆటలు, ఆ మధుర క్షణాలు కాలానికిగానీ, దొంగలకు గానీ దొరకవు. అవి మనిషి అంతరాత్మతో అంతర్భాగమై ఉంటాయనే గొప్ప జీవన సత్యాన్ని చాటుతోందీ కవిత.

బయటి ప్రపంచంలో మనం సంపాదించేది ఏదీ శాశ్వతం కాదు, కానీ మన మనసులో నిక్షిప్తమైన తీపి జ్ఞాపకాలు మాత్రమే మన చివరి వరకు మనతో ఉండే నిజమైన ఆస్థి. భౌతిక నష్టానికి కుంగిపోనక్కర్లేదని, మన జ్ఞాపకాలే మనకు కొండంత అండ అని కవి భరోసా ఇస్తున్నారు.

**కనులబాస :**

"అద్భుత సృష్టి / బోధపడకున్ననూ / అర్థమౌతోంది
ఆమె కనుల బాస / నా.... ఈ నయనాలకు"

ఈ కవితా పంక్తులు ప్రేమ యొక్క భాషను, అది పదాలకు అందని అనుభూతిని ఎంత అద్భుతంగా ఆవిష్కరిస్తుందనే విషయం వివరిస్తుంది.

'అద్భుత సృష్టి - బోధపడకున్ననూ' అని అనుటలో ప్రకృతిలో దేవుడి సృష్టి ఎంతో విలక్షణమైనది. ముఖ్యంగా మనిషి మనసు, భావాలు అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఈ అనంతమైన సృష్టి రహస్యాలు శాస్త్రీయంగానో లేదా తార్కికంగానో మనకు పూర్తిగా బోధపడకపోవచ్చు (అంటే మెదడుకు తట్టకపోవచ్చు)

'అర్థమౌతోంది ఆమె కనుల బాస నా.. ఈ నయనాలకు' అనుటలో భాష అనేది కేవలం పెదవుల నుండే రానక్కర్లేదు. కొన్నిసార్లు మాటుల చెప్పలేని భావాలను కళ్లు చెబుతాయి. ఇక్కడ 'ఆమె కనుల బాస' (కళ్ల భాష) అనేది ప్రేమికుడికి లేదా కవికి అర్థమవుతోంది. అంటే, తర్కానికి అందని విషయాలు సైతం హృదయానికి త్వరగా అర్థమవుతాయని దీని అర్థం. చూసేకళ్లు రెండూ ఒకేలా ఉన్నా, ప్రేమలో ఉన్న కళ్లకు మాత్రమే ఎదుటివారి కళ్లలోని నిగూఢ భావాలు కనిపిస్తాయి. ఆమె కళ్లలోని ఆశ, ప్రేమ, మౌనం లేద కోపం ఏదైనా సరే, ఈయన కళ్లకు స్పష్టంగా 'అర్థమౌతోంది'. ఇది ఒక ఆత్మీయ అనుబంధానికి ప్రతీతి.

ఈ కవిత "మౌన భాష" యొక్క గొప్పతనాన్ని చాటుతోంది. లోకరీతి లేదా సృష్టి రహస్యాలు బుద్ధికి అర్థం కాకపోయినా, ప్రేమ అనే వారధి ద్వారా రెండు మనుసులు ఒకరినొకరు కళ్ల ద్వారానే పలకరించుకోవచ్చుని, ఆ స్పందన అత్యంత సహజమైనదని కవి భావం.

**మనస్సముద్రం :**

"అనివార్యమై / అలవెంట అలలా / నన్ను మేల్కొల్పే
నీ కలల అలలు / మనస్సముద్రతీరం"

ఈ కవితలో సముద్ర గమనాన్ని తెలుపుతూ సముద్రంలో ఎలా అయితే అలలు సత్యం ఆగకుండా వస్తాయో అలాగే ప్రేయసి తాలూకు ఆలోచనలు కూడా ఒకదాని వెంట మరొకటి సముద్రపు అలల వలె అనివార్యంగా వస్తున్నాయని కవి చాలా చక్కగా తెలియజేశారు.

ఈ కవిత పంక్తులు ప్రేమ లేదా స్మృతి యొక్క గాఢతను, అది మనసుపై చూపే ప్రభావాన్ని అత్యంత కళాత్మకంగా ఆవిష్కరించాయి. 'మనసు'ను 'సముద్రం'తో, 'కలల'ను 'అలల'తో పోల్చిన తీరు అద్భుతం.

సముద్రంలో అలలు రావడం ఎంత సహజమో, వాటిని ఆపడం ఎంత అసాధ్యమో... నీ జ్ఞాపాలు లేదా కలలు రావడం కూడా అంతే 'అనివార్యం' అని కవి చెబుతున్నారు. ఒక అల వెనుక మరొక అల నిరంతరం వస్తూనే ఉన్నట్లుగా, నీ గురించిన ఆలోచనలు నా మనసులో పరంపరగా వస్తూనే ఉన్నాయి. ఇది ఆ అనుబంధం యొక్క విడదీయరాని తనాన్ని సూచిస్తుంది.

సాధారణంగా కలలు మనిషిని నిద్రపుచ్చుతాయి. కానీ ఇక్కడ 'నీ కలల అలలు నన్ను మేల్కొల్పుతున్నాయి' అనడంలో ఒక లోతైన అర్థం ఉంది. అంటే, ఆ కలలు లేదా జ్ఞాపకాలు ఎంత శక్తివంతమైనవంటే, అవి మనిషిని నిమ్మళంగా ఉండనివ్వవు. నిరంతరం లోపల ఒక చైతన్యాన్ని, ఒక తీపి అలజడిని సృష్టిస్తూనే ఉంటాయి. ఆ జ్ఞాపకం రాగానే మనసు ఒక్కసారిగా మేల్కొంటోంది. మనసును ఒక అనంతమైన 'సముద్రం'తో పోల్చడం ఇక్కడ ముగింపు వాక్యం. సముద్ర తీరాన్ని అలలు ఎలాగైతే ముద్దాడి వెళ్తాయో, మనసు అనే తీరాన్ని నీ కలలు అలా తాకుతున్నాయి. సముద్రం లోతుగా ఉన్నా, తీరం వద్దే అలల తాకిడి ఎక్కువగా తెలుస్తుంది. అలాగే మనసు లోతుల్లో అన్ని భావాలున్నా, నీ జ్ఞాపకాలు మాత్రం తీరం మీద అలల్లా నిరంతరం స్పర్శిస్తూనే ఉన్నాయి దీని భావం.

ఈ కవిత జ్ఞాపకాల ఉదృతిని వర్ణిస్తోంది. మనిషిని నిరంతరం వెంటాడే, నిద్రలోనూ మేల్కొల్పే ఒక మధురమైన అనుభూతిని 'సముద్రం-అలల' రూపకంలో చాలా గాఢంగా చెప్పారు. ఇది ఒక రకమైన మధురమైన వేదనను లేదా నిరంతర ప్రేమానురాగాన్ని వ్యక్తపరుస్తోంది.

**నమ్మదగిన కవిత్వం :**

"ఒంటరితనం / అలవర్చుకోవాలి / దంపతులైనా
పోయే వాళ్ళమే కదా / వెనకనో.... ముందునో"

ఈ కవితా పంక్తులు అత్యంత కఠినమైన జీవన సత్యాన్ని మరియు వైరాగ్యాన్ని ప్రబోధిస్తున్నాయి. బంధాలపట్ల మోహాన్ని వీడి, ఆత్మనిర్భరతవైపు సాగాలనే సందేశం ఇందులో ఉంది.

ఒంటరితనం అలవర్చుకోవాలి అనగా - సాధారణంగా మనిషి ఒంటరితనాన్ని చూసి భయపడతాడు. కానీ కవి ఇక్కడ ఒంటరితనాన్ని అలవాటు చేసుకోవాలి అని చెబుతున్నారు. అంటే, మానసికంగా ఎవరి మీద ఆధారపడకుండా, తనతో తాను గడపడం నేర్చుకోవాలని దీని అర్థం. ఇది మనిషికీ అంతర్గత బలాన్ని ఇస్తుంది. భార్యాభర్తల్ని బంధం లోకంలో అత్యంత బలమైనది. జీవితాంతం తోడుంటామని ప్రమాణం చేసుకుంటారు. కానీ, ఆ బంధం కూడా శాశ్వతం కాదని కవి గుర్తుచేస్తున్నారు. ఎంతటి అన్యోన్య దంపతులైనా సరే, అంతిమంగా తమ ప్రయాణాన్ని ఒంటరిగానే ముగించాలని ఇది స్పష్టం చేస్తోంది.

మరనం అనేది అనివార్యం. ఒకేసారి ఇద్దరూ వెళ్ళడం అనేది ప్రకృతిలో అరుదు. ఎవరో ఒకరు ముందు వెళ్ళాలి, మరొకరు వెనుక మిగలాలి. ఆ మిగిలిన సమయంలో ఎదురయ్యే శూన్యాన్ని తట్టుకోవాలంటే, బ్రతికున్నప్పుడే 'ఒంటరితనాన్ని' ఒక సాధనగా మార్చుకోవాలి. ముందుగా వెళ్ళేవారైనా, వెనుక మిగిలేవారైనా ఆ మానసిక సిద్ధత కలిగి ఉండాలని కవి ఆవేదనతో కూడిన హెచ్చరిక చేస్తున్నారు.

బంధాలు ఉన్నప్పుడే వాటిని గౌరవించాలి, కానీ అవి శాశ్వతం కావనే నిజాన్ని గ్రహించాలి. ఒంటరిగా ఉండటం నేర్చుకోవడం అంటే నిరాశలో మునిగిపోవడం కాదు, అది ఒక రకమైన ఆధ్యాత్మిక పరిణతి. జీవితం యొక్క చివరిదశలో ఎదురయ్యే ఒంటరితనాన్ని తట్టుకోవడానికి, ఇప్పటినుంచే మనసును సిద్ధం చేసుకోవాలనే ఒక గొప్ప తాత్విక చింతన ఈ పంక్తుల్లో కనిపిస్తోంది.

**మిత్రుని జ్ఞాపకం :**

"మిత్రుడు పోతూ / మంచిని మిగిల్చాడు / అప్పుడప్పుడు
నాలో బ్రతకాలని / తాను జ్ఞాపకాలుగా..."

ఈ కవితా పంక్తులు మిత్రుని మరణాన్ని, ఆ మరణం తర్వాత మిగిలే శాశ్వతమైన అనుబంధాన్ని చాలా హృద్యంగా ఆవిష్కరించాయి. మనిషి భౌతికంగా దూరమైనా, అతను చేసిన 'మంచి' అతన్ని ఎలా సజీవంగా ఉంచుతుందో ఇక్కడ కవి వివరించారు.

సాధారణంగా ఎవరైనా వెళ్ళిపోయేటప్పుడు ఆస్థిపాస్తులు మిగిల్చి వెళ్తారు. కానీ, ఒక నిజమైన మిత్రుడు తాను వెళ్తూ తన వెనుక 'మంచి'ని (మంచి గుణాలను, చేసిన సహాయాన్ని) వదిలి వెళ్తాడు. మరణం కేవలం దేహానికే కానీ, అతను పంచిన మంచితనానికి కాదని దీని అర్థం. ఆ మంచియే అతనికి ఒక గుర్తింపుగా మిగిలిపోతుంది. మిత్రుడు ఎందుకు ఆ మంచిని, జ్ఞాపకాలను వదిలి వెళ్ళాడంటే.. తన మిత్రుడి మనస్సులో తను ఎప్పటికీ మరణించకూడదని, మిత్రుడు భౌతికంగా లేకపోయినా, తన ఆలోచనల్లో, తన స్మరణలో అప్పుడప్పుడు అలా మెరిసి, మళ్ళీ మళ్ళీ పుట్టాలని ఆ మిత్రుడి కోరికగా కవి భావిస్తున్నారు. ఇది కవితలోని అత్యంత లోతైన భావం. జ్ఞాపకం అనేది మనిషిని అమరజీవిని చేస్తుంది. 'తాను జ్ఞాపకాలుగా' మారిపోయాడు అనడంలో.. మిత్రుడు ఇప్పుడు ఒక రూపం కాదు, ఒక భావం అని అర్థం. ఆ జ్ఞాపకం ఎప్పుడు గుర్తొచ్చినా మిత్రుడు మళ్ళీ బ్రతికినట్లే అనిపిస్తుంది. ఇది స్నేహం యొక్క ఉన్నత స్థితిని చాటుతోంది.

ఈ కవిత మరణం తర్వాత కూడా జీవించే మానవత్వాన్ని చూపిస్తోంది. స్నేహం అనేది మరణంతో ముగిసిపోయేది

కాదు. ఒక వ్యక్తి చేసిన మంచి పనులు, పంచిన ప్రేమ జ్ఞాపకాలుగా మారి అవతలి వ్యక్తి హృదయంలో సజీవంగా ఉంటాయి. మిత్రుడిని కోల్పోయిన బాధ కంటే, అతడు మిగిల్చిన మంచితనాన్ని స్మరించుకోవడం ద్వారా ఆ స్నేహాన్ని గౌరవించాలని ఈ తంకా చెబుతుంది. చాలా భావోద్వేగపూరితమైన మరియు అర్థవంతమైన కవిత నేటికాలంలో కూడా ఇటువంటి మానవీయ సంబంధాల విలువను చాటిచెప్పే రచనలు ఎంతో అవసరం.

**ఉపసంహారం :**

సాహిత్యం అంటే మనిషిని ఉన్నతీకరించాలి. మానవ ఆలోచనలను సన్మార్గం వైపు నడిపించాలి. సాహిత్యం మానవ జీవిత సమయంలో ఒక దిక్సూచిలా సాయపడుతుంది అనడంలో సందేహం లేదు. కథ, నాటక, నవల ఏదైనా దాని అంతిమ లక్ష్యం మంచిని బోధించడం. అయితే ఒక నవల చదవాలన్నా, ఒక్క కథ చదవాలన్నా పట్టే సమయం కంటే కవిత్వం అయితే చెప్పదలచుకున్న విషయాన్ని తక్కువ పదాలలో విస్తృత అర్థంలో తక్కువ సమయంలో చెప్పడానికి అవకాశం ఉంటుంది. అందుకే కవిత్వాన్ని పదునైన ఆయుధంగా, విలువైన సంపదగా భావించి గౌరవిస్తాం. అందుచేతనే తలతోటి పృధ్వీరాజ్ గారు ఎవరికి తెలియని నూతన ప్రక్రియైన తంకాను పాఠకులకు పరిచయం చేసి తంకా ప్రక్రియపై అవగాహన కలిగించే దిశగా 77 తంకాలతో 2003 సంవత్సరంలో "పృథ్వీ తంకాలు" అనే పుస్తకాన్ని రచించారు.

**ఆధార గ్రంథాలు :**

1. What is a Tanka? - Richard Mac Donald
2. Defination of Tanka? - Kathy Lippard Cobb
3. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానా శాస్త్రి.
4. పృథ్వీ తంకాలు - తలతోటి పృథ్వీరాజ్
5. తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య

★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** https://www.bhavaveena.com/

# పాపినేని శివశంకర్ కథలు – రైతు జీవన చిత్రణ



**గుంటూరు గోపీవలి**
పరిశోధక విద్యార్థి, పరిశోధక విద్యార్థి, ఆంధ్ర విశ్వవిద్యాలయం.
చరవాణి : 8374413135, E-mail : gopivali2795198@gmail.com

**ఆచార్య జర్రి అప్పారావు**
ప్రొఫెసర్ & హెడ్, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వవిద్యాలయం
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
చరవాణి : 9492495813
drraojarra@gmail.com



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ఆంగ్ల సాహిత్యం నుండి భారతీయ సాహిత్యంలోకి వచ్చిన ప్రక్రియ కథా ప్రక్రియ. ఈ ప్రక్రియ వలన సాహిత్యం సామాన్య పాఠకునికి మరింత చేరువై, విషయావగాహన సులభతరం అయింది. అందరి మన్ననలు పొందిన ఈ కథా ప్రక్రియ ద్వారా మన రచయితలు ఎన్నో సామాజిక సమస్యలను చర్చించారు. అదే విధంగా డా॥ పాపినేని శివశంకర్ గారు కూడా తమ కథల ద్వారా అనేక సామాజిక సమస్యలు చర్చించి, సమాజంలో నైతిక వర్తన కోసం ప్రయత్నించారు. వీరు రైతుల బాధలు, కన్నీళ్ళు వారు ఎదుర్కొనే కష్టాలను తెలియజేస్తూ అనేక కథలు రాశారు. అందులో మట్టిగుండె అనే కథను ఈ వ్యాసంలో పరిశీలించడం జరిగింది. ఉద్యోగరీత్యా పల్లెకు దూరం అయి పట్టణంలో ఉంటున్న కథానాయకుడు పల్లెకు వచ్చి తన పల్లెలో జరిగిన మార్పులు, రైతులు పడుతున్న కష్టాలు, రాజకీయాలవలన పల్లెప్రజలు ఒకరికొకరు దూరం అవడం చూసి చలించిపోతాడు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న కష్టాలు, కల్తీ విత్తనాలు, పురుగుల మందులు, దళారీల మోసం, ప్రకృతి వైపరీత్యాలు ఇలా అనేక సమస్యలవలన రైతుల జీవన విధానం ఎంత వ్యధతో కూడుకొన్నదో రచయిత కళ్ళకు కట్టినట్టుగా చిత్రించారు. ఇలా ఈ మట్టిగుండె అనే కథలో రైతుల జీవన విధానంలోని సమస్యలను పరిశీలించటం జరిగింది.

**కీలక పదాలు :**

రైతుల జీవనవిధానం, శ్రమదోపిడి, గిట్టుబాటు ధర, జ్ఞాపకం, యాంత్రిక జీవనం, రాబడి, శాకిరి, కౌలు.

**ప్రవేశిక :**

భారతదేశంలో సుమారు డెబ్భైశాతంమంది వ్యవసాయ రంగం మీద ఆధారపడి బతుకుతున్నారు. అందుకే ఇది వ్యవసాయ ఆధారిత దేశం. దేశ జాతీయాదాయంపై వ్యవసాయ రాబడి అధిక ప్రభావాన్ని చూపుతోంది. అలాంటి

సేద్యానికి, వ్యవసాయ భూమికి రైతే రాజు. ఇతను లేనిదే పంట లేదు. పంట లేనిదే ఆకలి తీరదు. ఆకలి తీరకుండా ఎవరూ జీవించలేరు. అందుకే రైతు దేశానికి వెన్నెముకగా మారాడు. 'జై కిసాన్' అని కీర్తింపబడుతున్నాడు. కృషీవలుడని, నిత్య శ్రామికుడని పిలవబడుతూ సమాజానికి అన్నదాతగా మిగిలాడు.

రైతులను ఆహా! ఓహో! అని పొగిడి అతన్ని గురించి ఏమాత్రం పట్టించుకోని వ్యవస్థ ఇది. ఇక్కడ రైతుకి పెట్టుబడులు, రాబడులు, నీటి వనరులు, దళారీల మోసం, అప్పుల ఊబులు, ప్రకృతి విలయాలు వంటివి చుట్టుముడుతున్నాయి. ఎలక్షన్ల సమయంలో రైతుల ఓట్ల కోసం హామీలు గుప్పించేవారు సింహాసనం ఎక్కిన తర్వాత రైతు గురించి పట్టించుకొనే నాథులు లేరు. అలాంటప్పుడు రైతుకి తమవంతు సహకారంగా అతని కష్టాన్ని గుర్తించమని, వారికి జరుగుతున్న అన్యాయాలు, వారి కష్టాలను అతని తరపున విన్నవిస్తున్న సాహితీ మిత్రులు రైతు ఆవేదనలు అడుగడుగునా తెలుసుకున్న వారిగా వారి గళాలకు తమ కలాలను అరువిచ్చారు. సమకాలీన సమాజంలో రైతు సమస్యలు, కారణాలు, చైతన్యాన్ని వారి అభివృద్ధిని కాంక్షిస్తూ రచనలను చేస్తున్నారు. ప్రత్యక్ష పరోక్షాలుగా వారి తరపున పోరాడటంలో కృతనిశ్చయులైనారు. ఇదే కోణంలో రైతుల పక్షాన నిలబడి, రైతుల కోసం కథలు రాసిన కథా రచయిత పాపినేని శివశంకర్.

సమాజంలో అండనుకోరే అమాయకులైన రైతు కష్టాలకు స్పందించి, రైతులకు న్యాయం జరగాలని, వారి ప్రాభవాలను దెబ్బతీసే పలు సమస్యలను చర్చకు పెట్టారు రచయిత పాపినేని శివశంకర్. కొన్ని కథల్లో రైతు జీవన చిత్రణలోని పలుకోణాలను స్పృశించారు. అందులో మట్టిగుండె అనే కథను పరిశీలించడమైనది.

**కవిపరిచయం :**

పాపినేని శివశంకర్‌గారు నవంబర్ 6, 1953న గుంటూరు జిల్లా నెక్కల్లు గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు శాంతమ్మ వెంకటకృష్ణారావు గార్లు. వీరిది వ్యవసాయ కుటుంబం శివశంకర్ గారు ఎం.ఏ తెలుగు, పి.హెచ్‌డి. చేసి తాడికొండ బి.ఎస్.ఎస్.బి. కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా 1977 నుండి 2010 వరకు పని చేసి ప్రిన్సిపల్‌గా పదవీ విరమణ పొందారు. శివ శంకర్ కవి, రచయిత, విమర్శకుడు. ఇలా సాహితీ త్రిముఖుడుగా ప్రసిద్ధి చెందినారు. వీరి రచనలు స్తబ్ధత చలనం (1984), ఒక సారాంశం కోసం (1990), ఆకుపచ్చని లోకంలో (1998), ఒక ఖడ్గం ఒక పుష్పం (2004), రజనీగంధ (2013), తొలివలపు (2019) కవితా సంపుటాలు రాశారు. ఇందులో రజనీ గంధకు 2016లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. వీరు ఇంకా సాహిత్య మౌలిక భావనలు (1996), నిశాంత (2008), తల్లి నిన్ను దలంచి (2012), ద్రవాధునికత (2015), మహా స్వాప్నికుడు (2016) అనే విమర్శనా గ్రంథాలు రాశారు. మట్టి గుండె (1992), సగం తెరిచిన తలుపు (2008), సరళరేఖలు వక్రరేఖలు అనే కథా సంపుటాలు రాశారు.

**విషయ వివరణ :**

సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా రైతుల జీవన విధానంలో మాత్రం ఎప్పుడూ సమస్యల వలయంలా ఉంటుంది. వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, వాటివలన వారు అనుభవిస్తున్న కష్టాలు, అలాగే పల్లె జీవనంలోని మార్పులు ఈ కథద్వారా తెలుసుకుందాం.

**మట్టిగుండె కథా సంగ్రహం :**

నగరంలోని కాంక్రీట్ అరణ్యంలో పన్నెండేళ్లుగా బతుకుతున్న కథానాయకుడు, తన మూలాలను మర్చిపోలేక, తన సొంత ఊరిపై ఉన్న మమకారంతో తిరిగి వస్తాడు. తాత తండ్రులు సంపాదించిన పొలం కౌలు డబ్బులు రెండేళ్లుగా రాకపోవడం, భార్య చేసే ఒత్తిడి కారణంగా అతను గ్రామానికి చేరుకుంటాడు. ఊరికి వెళ్లే దారిలో

మారిన రోడ్లు, బస్సు ప్రయాణం అతనికి కొత్తగా అనిపిస్తాయి. ఊరికి చేరుకున్నాక, అతను నేరుగా బుచ్చిరామయ్య ఇంటికి వెళ్తాడు. అక్కడ బుచ్చిరామయ్య కూతురు సీతను చూసి ఆశ్చర్యపోతాడు. చిన్నతనంలో సీత తన భార్య కావాలని ఆశపడిన జ్ఞాపకాలు అతనికి గుర్తొస్తాయి, కానీ ఇప్పుడు ఆమె నుదుట బొట్టు లేకపోవడం (వైధవ్యం), ఆమె పడుతున్న కష్టం చూసి అతని మనసు కలత చెందుతుంది. సీత భర్త బస్సు ప్రమాదంలో చనిపోయాడని, ఆమెకు పిల్లలు కూడా లేరని తెలుసుకున్నప్పుడు అతనిలో ఒక రకమైన పశ్చాత్తాపం కలుగుతుంది. నేనే సీతను పెళ్లాడి ఉంటే ఆమె బతుకు మరోలా ఉండేది అని అతను లోలోపల మధనపడతాడు. మరుసటి రోజు అతను తన పాత ఇంటిని చూడటానికి వెళ్తాడు. కానీ అది ఇప్పుడు వేరే వాళ్లకు అమ్మేసి ఉండటం, చిన్నప్పుడు ఆడుకున్న పెద్ద పొన్న చెట్టు కనిపించకపోవడం అతన్ని నిరాశకు గురిచేస్తాయి. తన ఊరిలో తాను ఒక పరాయివాడిగా మారుతున్నాననే భావన అతనిలో మొదలవుతుంది.

గ్రామంలోని రాజకీయ కక్షలు కూడా పెరిగిపోతాయి. రాజకీయ పార్టీల విభేదాల వల్ల మనుషుల మధ్య ఐక్యత దెబ్బతిని, ఒకరి గడ్డి వాములను మరొకరు తగలబెట్టుకునే స్థాయికి దిగజారారని కథానాయకుడు గమనిస్తాడు. మాజీ ప్రెసిడెంట్ కోటయ్య మాటల్లో, "రైతు మాట కూలీ వినడు, తండ్రి మాట కొడుకు వినడు" అనే అరాచక స్థితి గ్రామంలో నెలకొంటుంది. చివరికి, బుచ్చిరామయ్య కష్టపడి కొంత డబ్బును కథానాయకుడి చేతిలో పెడతాడు. వారి దీనస్థితి చూసి ఆ డబ్బు తీసుకోవడానికి అతను సంకోచించినా, సీత ఒత్తిడితో తీసుకుంటాడు. తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కిన అతనికి, తన ఊరు నాశనమైందని, తన స్వప్నం భగ్నమైందని అనిపిస్తుంది. అటు పట్నం తనది కాక, ఇటు తన సొంత ఊరు కూడా తనది కాకుండా పోయిందని, ఒక లేగదూడ అడవిలో దారి తప్పినట్లుగా తాను మిగిలిపోయానని కథానాయకుడు భావించడంతో కథ ముగుస్తుంది.

**కథా విశ్లేషణ :**

ఈ కథ నగర జీవితంలో స్థిరపడిన ఒక వ్యక్తి తన సొంత ఊరికి తిరిగి వచ్చినప్పుడు కలిగిన భావోద్వేగాలను, గ్రామీణ మార్పులను ఆవిష్కరించింది. రైతులకు గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబిలో కూరుకుపోవడం, పాత విలువల స్థానంలో స్వార్థం పెరగడం వంటి సామాజిక అంశాలను ఎంతో హృద్యంగా చిత్రించింది. రైతులకు సొంత నేల పట్ల ఉన్న అవినాభావ సంబంధాన్ని, మారుతున్న కాలంలో గ్రామాల దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపించింది. కథలోని ప్రధాన భాగం వ్యవసాయ రంగంలోని సంక్షోభాన్ని చర్చించింది.

రచయిత నేటి గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం ఎదుర్కొంటున్న అనేక క్లిష్టమైన సమస్యలను, వారి జీవన పోరాటాన్ని చాలా లోతుగా విశ్లేషించారు. ఆర్థిక ఇబ్బందులతో అప్పుల ఊబిలో రైతులు కూరుకుపోతున్నారని, రైతు జీవితం అప్పులతో మొదలై, అప్పులతోనే ముగుస్తుందని ఈ కథ స్పష్టం చేస్తోంది. బుచ్చిరామయ్య ద్వారా రచయిత నేటి రైతు స్థితిగతులను కళ్లకు కట్టినట్లు చూపించారు. 'అప్పుల్లేని రైతు లేడు' అని, గిట్టుబాటు ధర లేక కల్తీ విత్తనాలు, ఎరువుల వల్ల రైతు శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతోందని బుచ్చిరామయ్య ఆవేదన చెందుతాడు. శ్రమ తప్ప మిగిలేది కనబడదని బుచ్చిరామయ్య బాధపడటంలో వాస్తవ కోణాన్ని దర్శించవచ్చు. ఈ పాత్ర ద్వారా రచయిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని విషాదాన్ని వివరించారు. పంట పండించడానికి ప్రతి దశలోనూ విత్తనాలు, ఎరువుల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది, కానీ తీరా పంట చేతికి వచ్చాక ఆ అప్పులు తీరడం లేదు. పొలం మీద సంపాదించి మేడలు కట్టిన రైతులు ఎవరూ లేరని, పైగా పొలాలు అమ్ముకుని ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని కథ తెలుపుతోంది. అలాగే గిట్టుబాటు ధర లేక, పెట్టిన పెట్టుబడి తిరిగి రాక రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాగే రైతు శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని ఈ కథలో ప్రధానంగా చిత్రించారు. ఉదాహరణకు, పత్తి క్వింటాలుకు కేవలం నాలుగు వందల రూపాయలే రావడం, దళారుల దోపిడీ వల్ల రైతుకు

దక్కాల్సిన లాభం నగరాల్లోని వ్యాపారుల పరమవుతోందని రచయిత పేర్కోవడంలో నేడు రైతుజీవన స్థితిగతులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ప్రకృతి వైపరీత్యాలు ఏవీ చెప్పిరావు, కానీ వాటి పర్యవసానం రైతులజీవితాల అతలాకుతలం. వ్యవసాయం అనేది పూర్తిగా ప్రకృతి మీద ఆధారపడిన జూదంలా మారిందని ఈ కథ చూపిస్తుంది. వానల్లేక పంటలు ఎండిపోవడం ఒకవైపు అయితే, పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్లు వచ్చి సర్వనాశనం చేయడం మరొకవైపు రైతును కుంగదీస్తున్నాయి. ఇదంతా ఒకెత్తు అయితే, మరోవైపు వాగుల్లో నీరు లేకపోవడం, బావుల్లో నీళ్లు లేవకపోవడం వంటి పరిస్థితులు రైతుల దీనావస్థకు అద్దం పడుతున్నాయి.

రైతులు ఎదుర్కొంటున్న మరొక సమస్య కల్తీ విత్తనాలు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పెట్టుబడులు పెట్టినా, సరైన విత్తనాలు దొరక్కపోవడం ఒక సమస్య అయితే, దొరికిన విత్తనాలు కల్తీవి కావడం మరొక సమస్య. మంచి దిగుబడి వస్తుందని ఆశించి కొన్న విత్తనాలు సరిగా మొలవకపోవడం చూస్తుంటాం. అంతేకాకుండా, ఎరువుల ప్రభావం వ్యవసాయాన్ని పట్టిపీడిస్తున్న పెద్ద సమస్య. వీరు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో కల్తీ ఎరువులు ఒకటి. కల్తీ మందుల వల్ల పురుగు చావకపోవడం వంటివి రైతు పెట్టుబడిని బూడిదలో పోసిన పన్నీరుగా మారుస్తున్నాయి. మొత్తానికి కల్తీ వల్ల రైతు దారుణంగా నష్టపోతున్నాడని ఈ కథలో చెప్పడం వెనుక ప్రభుత్వాలు కల్తీని అరికట్టాలనే సూచన చేయడం గమనించవచ్చు.

రైతుని ఇబ్బంది పెడుతున్న సమస్యల్లో భూ వివాదాలు కూడా ఒకటి. వీటితోపాటు గ్రామీణ రాజకీయాల ప్రభావం మరొక సమస్య. పొలం గట్ల విషయంలో, తోవల విషయంలో రైతుల మధ్య వచ్చే తగాదాలు కథలో కనిపిస్తాయి. 'పొలాలు కలిపేసుకోవడం' వల్ల తోవలు మాయమైపోతున్నాయి, భూమి సరిహద్దుల విషయంలో తగాదాలు రావడం, పక్క పొలాల వారు భూమిని ఆక్రమించుకోవడం వంటి సంఘటనలు రైతులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తమ తాత ముత్తాతల నాటి భూములను అమ్ముకోవాల్సి వస్తోంది. అలాగే రైతుల మధ్య వివాదాలు పెరిగి, కోర్టు కేసులు వరకూ వెళ్తున్నారని చెప్పడం వాస్తవాంశం. అలాగే గ్రామంలోని రాజకీయ పార్టీల విభేదాలు రైతుల మధ్య ఐక్యతను దెబ్బతీసి, ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకునేలా చేస్తున్నాయి. చివరికి పగతో ఒకరి గడ్డి వాములను మరొకరు తగలబెట్టుకునే స్థాయికి ఈ కక్షలు చేరుతున్నాయి. ఇలాంటి వాటి వల్ల రైతులు మానసికంగాను, ఆర్థికంగాను కృంగిపోతున్నారు. వీటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ కథా ముఖంగా వెల్లడించడం ఈ కథలో చెప్పుకోదగిన అంశాల్లో ఒకటి.

రైతు సమస్యలను అంచనా వేసే క్రమంలో సమాజంలో వారి విలువలు ఏవిధంగా ఉన్నాయో చూడాల్సిన అవసరం ఉంది. ఈ తరుణంలో మారుతున్న సామాజిక విలువలు గురించి ప్రస్తావించాలి. ఒకప్పుడు రైతు అంటే గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు రైతు, కూలీగా మారిపోవడంతో తన విలువను కోల్పోతున్నాడని, సమాజంలో రైతు అంటే గౌరవం కూడా అంతంత మాత్రంగానే ఉందని ఈ కథలోని పాత్రలు ద్వారా తెలిపి ఆవేదన వ్యక్తం చేయడం కనిపిస్తుంది. అలాగే ఈ కథలో తండ్రి మాట కొడుకు వినకపోవడం, గ్రామంలో పెద్దల పట్ల గౌరవం తగ్గడం వంటివి రైతు కుటుంబాల్లోని మార్పులను సూచిస్తున్నాయి.

'మట్టి గుండె' కథ రైతు పడే శారీరక శ్రమను మాత్రమే కాకుండా, అతని మానసిక ఆవేదనను మరియు వ్యవస్థీకృత దోపిడీని కళ్లకు కట్టినట్లు చూపింది. వ్యవసాయ రంగంలోని సంక్షోభం రైతుల ఆర్థిక స్థితిగతులను, వారి ఆత్మగౌరవాన్ని ఎలా దెబ్బతీస్తోంది అనేది ఈ కథనంలో స్పష్టంగా చెప్పబడింది. దీనికితోడు రైతుల వృత్తిపై గౌరవం

తగ్గడం కూడా ఒక సమస్యగానే చూడొచ్చు. గ్రామంలో సరైన సదుపాయాలు (విద్యుత్తు, రోడ్లు) లేకపోవడం, వ్యవసాయం లాభసాటిగా లేకపోవడంతో, గ్రామంలోని పెద్ద కుటుంబాలు చితికిపోయి పట్టణాలకు వలస వెళ్తున్నాయి. రైతు బిడ్డలు కూడా ఈ వృత్తిని వదిలి వేరే పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ కథలో జ్ఞాపకాలకు, వాస్తవాలకు మధ్య గల సంఘర్షణను తెలియజేశారు. కథానాయకుడు గతంలో తాను చూసిన ఊరికి, ప్రస్తుతం ఉన్న ఊరికి మధ్య ఉన్న తేడా అతన్ని కలచివేస్తుంది. చిన్నప్పుడు ఆడుకున్న పెద్ద పొన్న చెట్టు కనిపించకపోవడం, తన సొంత ఇల్లు వేరే వాళ్లకు అమ్మేయడం చూసి అతను మానసిక వేదనకు గురవుతాడు. తన బాల్య స్నేహితులు కూడా ఇప్పుడు రాజకీయాల వల్ల, కక్షల వల్ల అతన్ని చూసి ముఖం చాటేయడం అతనికి ఊరిపై ఉన్న మమకారాన్ని ప్రశ్నార్థకం చేస్తుంది. కథానాయకుడు బాధ్యతకు, భావోద్వేగాలకు మధ్య నలిగిపోవడం ఈ కథలో కనిపిస్తుంది. పట్టణంలో ఉన్న తన భార్య తనను 'కౌలు డబ్బుల' కోసం పంపడం, కానీ ఇక్కడ పొలంలో శ్రమ తప్ప ఏమీ మిగలని బుచ్చిరామయ్య దీనస్థితి చూడటం అతనిలో పెద్ద సంఘర్షణకు దారితీస్తుంది.

ఈ కథలో రచయిత చిత్రించిన పాత్రల్లో బుచ్చిరామయ్య పాత్ర ఒకటి. ఈ పాత్ర ద్వారా వ్యవసాయం గురించి వ్యక్తం చేసిన ఆవేదన నేటి ప్రతీ రైతు ఆవేదనగా చెప్పొచ్చు. ఏటా కష్టపడి సాగు చేసినా, చేతికి వచ్చిన పంట నోటికి అందడం లేదని, 'శాకిరి తప్ప మిగిలేది కనబడట్లా అని ఆయన బాధపడటంలో వ్యవసాయరంగంలోని సమస్యలను పరోక్షంగా ఎత్తిచూపినట్లైంది.

అలాగే డబ్బు కంటే, మనుషులు, వారి కష్టాలే మిన్న అనే సందేశాన్ని కథానాయకుడి ప్రవర్తన ద్వారా చూడవచ్చు. ఊరి నుండి కౌలు డబ్బులు వసూలు చేయడానికి వచ్చిన అతను, బుచ్చిరామయ్య, సీత పడుతున్న కష్టాలను చూసి, చివరకు వారు ఇచ్చిన డబ్బును తీసుకోవడానికి నిరాకరిస్తాడు. తన స్వార్థం కోసం లేదా పట్టణ సౌకర్యాల కోసం గ్రామాన్ని, తనను ప్రేమించిన మనుషులను వదిలి వెళ్లడం వల్ల కలిగే మానసిక వేదనను చిత్రించి చక్కని ఆలోచన కలిగించారని చెప్పొచ్చు.

**ఉపసంహారం :**

చివరిగా మట్టి గుండె కథ మట్టితో నిండిన గుండె కాదు, కష్టాలెన్ని ఎదురైనా ఆ మట్టిని నమ్ముకుని బతికే రైతు ఆవేదన, ఆత్మగౌరవం. గ్రామాలు నాశనమైతే మనిషికి తన మూలాలు ఉండవని, కాబట్టి గ్రామీణ వ్యవస్థను, రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనే బలమైన సందేశాన్ని ఈ కథ ద్వారా డా॥ పాపినేని శివశంకరంగారు తెలియజేయటం జరిగింది.

**ఆధార గ్రంథాలు :**


1. మట్టిగుండె - పాపినేని శివశంకర్
2. కథాశిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య
3. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి
4. కథాశిల్పం - పాలగుమ్మి పద్మరాజు


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# కె. వి. నరేందర్ కథలు – ప్రపంచీకరణ ప్రభావం



తుడుం మోహన్
పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం,
సెల్ : 9949638696.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ప్రపంచీకరణ (Globalization), ఆధునిక యంత్రాల రాక వల్ల భారతదేశపు సాంప్రదాయ కుల వృత్తులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని కె.వి.నరేందర్ కథలకు అణ్వయిస్తూ ఈ వ్యాసం రాయబడింది. రజక వృత్తికి సంబంధించిన వాషింగ్ మిషన్స్, డ్రైక్లీనింగ్, నాయిబ్రాహ్మణ (మంగళి) వృత్తులలో బ్యూటీపార్లర్స్ రావడంతో వృత్తులకు విలువలు పెరిగి ధరలు పెంచడం. బోర్వెల్స్, ప్రోక్లెయిన్స్ తో ఒడ్డెరులకు పనులు లేకపోవడం. హార్వెస్టర్, రైస్ ట్రాన్స్ ప్లాంటర్ వ్యవసాయ రంగంలో అడుగు పెట్టడంతో కూలీలకు ఉపాధి లేక పొట్టగడువకపోవడం. డిజిటల్ విప్లవంతో ఆర్టిస్టులు, పుస్తకాల విక్రయ దారుల అస్థిత్వం దెబ్బతినడం గురించి ఈ వ్యాసంలో విశ్లేషించబడింది.

**కీలక పదాలు :**

ప్రపంచీకరణ = గ్లోబలైజేషన్ (Globalization), యాంత్రీకరణ = మిషనైజేషన్ (Mechanization), యంత్రాలతో పనులు పూర్తి చేయడం, హార్వెస్టర్ = పొలం కోసే యంత్రం, రైస్ ట్రాన్స్ ప్లాంటర్ = నాటు వేసే యంత్రం.

**ప్రవేశిక :**

కాల క్రమంలో మానవుని మనుగడ అనేక మార్పులకు గురవుతుంది. నేటి మానవుడు విశ్వమంతా తన ఉనికిని చాటుకుంటున్నాడు. వివిధ కాలాల్లో పరిస్థితులకు అనుగుణంగా జీవన శైలిని మార్చుకుంటున్నాడు. ఈ పరిణామ క్రమంలో ఆధునిక మానవుని జీవితంపై ప్రపంచీకరణ (Globalization) అనేది చెరగని ముద్ర వేసింది. ప్రపంచీకరణ ప్రక్రియను వేగవంతం చేయడంలో యాంత్రీకరణ (Mechanization) ఒక వెన్నెముక లాంటిది. ఒక్కమాటలో చెప్పాలంటే, యాంత్రీకరణ అనేది 'ఇంజిన్' అయితే, ప్రపంచీకరణ అనేది ఆ ఇంజిన్ ప్రయాణించే 'దారి'. ఇవి మధ్యతరగతి ప్రజలపై చూపిన ప్రభావాన్ని కె.వి.నరేందర్ తన కథలలో చిత్రించారు.

**యంత్రాల వలన ధ్వంసం అవుతున్న కుల వృత్తులు :**

ప్రపంచీకరణలో భాగంగా పట్టణాలతో పాటు గ్రామాలు కూడా మార్పులకులోనై వాటి మనుగడని కోల్పోతున్నాయి. ఒకప్పుడు దొరికిన అనురాగాలు, ఆప్యాయతలు నేడు గ్రామాల్లో దొరుకడంలేదు. పల్లెటూల్లో ఉండే వాతావరణం పట్టణాల్లో దొరుకదని 'సొంత ఇల్లు' కథలో "ఒక్కసారిగా మట్టి వాసన నిలువెల్లా వీచింది... గుండెల్నిండా పీల్చుకున్నాడు. ఏ బ్యాంకూ అందించని పరిమళం.... ఏ ఫైనాన్స్ లూ ఇవ్వలేని ప్రశాంతత... మార్బుల్ స్టోన్స్ పిఓపి గోడల్తో కట్టుకున్న ఇంట్లో దొరకని ఆత్మతృప్తి చూరుకింద నీళ్ల శబ్దం పియానో రాగమవుతుంది" (సిటీ;పుట:30) అని ఊరుని స్వర్గంలా ఇల్లుని ఇంధ్రభవనంలా చిత్రించారు నరేందర్. దేశాలు దాటి గ్రామాలకు చేరుతున్న విదేశీ వస్తువుల దాటికి తట్టుకోలేక గ్రామాల్లోని చేతివృత్తులు కనుమరుగు అవుతున్నాయి. ప్రపంచీకరణ ప్రభావం వల్ల గ్రామాల్లో యాంత్రీకరణ పెరిగి కులవృత్తులు కుంటుపడుతున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన చేతివృత్తులనే నమ్ముకున్నవారి జీవితాలు అందకారంగా మారుతున్నాయి. ఆధునిక పనిముట్లు చేతివృత్తులని దెబ్బతీస్తున్నాయి. చేతిలో చేవవున్నా పనిలేక బలహీన వర్గాలవారు నలిగిపోతున్న అంశాలు ఉసుళ్ళు, వాన కథలలో కనిపిస్తాయి.

**రజక (చాకలి) వృత్తి :**

బట్టలు ఉతుకడం, పెండ్లి పత్రికలు పంచడం, గ్రామ దేవతల దగ్గర కోడి, మేక, గొర్రేల్ని కోయడం, శుభ కార్యాలకు సహాయం చేయడం రజకుల వృత్తి. ఇలా ప్రజలకు అక్కరపడే రజకులు వాషింగ్ మిషన్స్, డ్రైక్లీనింగ్ వచ్చాక వారివృత్తి ఎలా ఉందో 'ఉసుళ్ళు' కథ తెలుపుతుంది. ఊరిలో రజకులు సంఘం పెట్టి యాభై రూపాయలు పెంచమన్నందుకు దొర ఊరు బందుపెట్టిస్తాడు, పెండ్లీలకు పేరంటాలకు చాకలి వాల్లని పిలువద్దని, రజకుల పశువులు దొర చేన్లు చెలకల్లో మేపకూడదని డప్పు చాటింపు వేయించి రెండు నెలలు రజకులని సర్వగోసలు పెడుతాడు. ఊరిలో రజకులకు యాభై రూపాయలు పెంచడానికి ఇష్టపడలేదు. కానీ పట్నంలో అదే దొర భార్య డ్రైక్లీనింగ్ పేరుతో ఒక్కరి దగ్గర మూడువందల ఇరవై రూపాయలు తీసుకుంటుంది. "నీయవ్వ ఉన్నోడు ఉతికితే డ్రై క్లీనింగ్ లేనోడు ఉతికితే సాకలి రుకం" (ఊరు:పుట:38) అనే మాటలు రజకుల బాధని తెలుపుతాయి. వాషింగ్ మిషన్స్, డ్రై క్లీనింగ్ రావడంతో వృత్తికి విలువ పెరిగింది. ఒకప్పుడు సాకలి రుకమని తక్కువగా చూసినవారే డ్రై క్లీనింగ్ సెంటర్లు పెట్టి బట్టలు శుభ్రం చేస్తున్నారు. పల్లెల్లో వాషింగ్ మిషన్స్, డ్రై క్లీనింగ్ పెడితే నడువదు. పేద ప్రజలు దీనికి ముందుకురారు. పట్టణాలలో రజకులు వాషింగ్ మిషన్స్, డ్రై క్లీనింగ్ పెట్టుకోవాలంటే గదికి అద్దె కట్టాలి, ఇంటి కిరాయి కట్టాలి, ఊరిలో ఉన్న తల్లిదండ్రులకు, భార్యాపిల్లలకు డబ్బులు పంపించాలి. ఇవన్ని మధ్యతరగతి వారికి తలకుమించిన భారం. దీంతో చాకలిరుకం చేసేవారు కరువై చాకలి వృత్తి కనిపించకుండా పోతుంది.

**నాయిబ్రాహ్మణ (మంగలి) వృత్తి :**

చేతివృత్తుల్లో ఏ వృత్తికి ఆ వృత్తి గొప్పదే కానీ క్షురక వృత్తికి ఒక ప్రత్యేకత ఉంది. కులమత భేదం లేకుండా తన దగ్గరికి వచ్చిన వారికి పుండున్నా, సుండున్నా, చీదరించకుండా తల వెంట్రుకలు, గడ్డం తీసి మనిషిని మల్లెపువ్వులా మార్చేవారు నాయి బ్రాహ్మణులు (మంగళివారు). మనిషి భౌతికంగా అందంగా ఉన్నాడంటే దానికి కారణం మంగళివారని చెప్పడంలో అతిశయోక్తిలేదు. ఎంత శ్రద్ధగా పనిచేసినా ఆ పనికి సరైన ప్రతిఫలం వారికి దక్కేది కాదు. చేసిన పనికి ప్రతిఫలం ఎక్కువ కావాలని అడుగుతే కులం కట్టడి చేసి వారితో ఊరి ప్రజలకు సంబంధం లేకుండా చేయడం 'ఉసుల్లు' కథలో కనిపిస్తుంది. మంగళి అంజవ్వ దొరసానికి తలంటు పోసేటప్పుడు తన పనిలో ప్రజల ఆరోగ్యాన్ని చూసింది కానీ పైసలు చూడలేదు. దొరసాని పట్నంలో బ్యూటీపార్లర్ పెట్టి మసాజ్ చేసి రెండు వందలు తీసుకుంటది. "ఈ దుకాణం నడిపే దొర్సాని నీల్లాడినప్పుడు అంజవ్వ మంత్రసానితనం నుంచి తల్లి పిల్లకు తలంటు

పోసేదాక ఆర్నెల్లు కష్టపడితే ఏం పెట్టింఁడ్రు? ఓ చీరె రెండు రైక కనుమలు, నూటయాభై రూపాయలు. చిన్న కులపోడు చేస్తే ఓ రేటు... అదే పని వీళ్ళు చేస్తే ఇంకో రేటు... ఉన్నోడు తోమితే మసాజ్... లేనోడు తీడితే మంగళిరుకం'' (ఊరు; పుట : 37) అని బాధపడుతుంది రాజవ్వ. బ్యూటీపార్లర్, మెన్స్ పార్లర్ పేర్లతో ఉన్నత కులం వారు ఎక్కువ డబ్బు సంపాదిస్తున్నారు. వీటి దాటికి తట్టుకోలేక మంగళి షాపులు మూతపడుతున్నాయి. దీని వల్ల మంగళి వృత్తి చేసేవారు తమ వృత్తిని వదిలేసి వేరే పనులు వెతుక్కుంటున్నారు.

**ఒడ్డెర వృత్తి :**

నూతులు, బావులు తవ్వడం బండలు కొట్టడం ఒడ్డెరుల వృత్తి. వచ్చిన ప్రజలకు నీటిని అందించామనే తృప్తితో జీవించే ఒడ్డెరులకు ప్రొక్లెయిన్స్ వచ్చిన తర్వాత బావులు తవ్వే పనులు తగ్గిపోయాయి. బోర్వెల్స్, ప్రొక్లెయిన్స్ వచ్చాక బోర్లు వేయడం, నూతులు తవ్వడం సులభమైంది. మనుషులు కొన్ని నెలలు తవ్వినా పూర్తికాని పని కొన్ని గంటల్లోనే పూర్తవుతుంది. కానీ వీటి వలన ఒడ్డెరులకు ఉపాధి లేకుండా అవుతుంది. అయినా అక్కడక్కడ కొన్ని బావుల పనులు దొరికేవి. బావులు తవ్వినప్పుడు వాటిలో నీళ్లు పడకపోవడం, నీళ్ళు పడినా డబ్బులు ఇవ్వకుండా నిందలు వేయడం 'వాన' కథలో చూడవచ్చు. ''మేం ఈ ఊరికచ్చి నాలుగేండ్లయింది. ఎన్ని బాయిలు తవ్వినం బోరింగులచ్చి మా పొట్ట కొట్టినయ్. పుట్టి బుద్దేరిగిన కాన్నుంచి పది పన్నెండూర్లు తిరిగిన. సలువ గల పూరు గిక్కన్నే ఉందామనుకున్నం కనికరించుండ్రి బాంచెన్ అన్నడు చేతులు జోడిచ్చి. ఉప సర్పంచి కల్పించుకున్నడు. అది కాదురా వెంకటసామి నీ ఆపతి నీది మా ఆపతి మాది. వానలు పడాల్నా వద్దురా? పంచాయితోల్లు చెప్పినట్టు ఇయ్యాల్నో రేపో ఊరెల్లిపోవుడే మంచిది అన్నాడు. గంతేరా ఊరు సల్లగున్న నాటికి రా, నీ పైసలు ఎటూపోవు. వర్షాలు పడి పంటలు పండినంక రారా, నీ పైసలు నీకిచ్చుడు ఖరారు అని సర్పంచ్ కూడా లేచిండు'' (ఊరు;పుట:137) బావులు తవ్వించుకున్నవారు డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక ఒడ్డెరులు ఊరిలో ఉన్న కారణంగానే వర్షాలు పడటం లేదని వేంకటసామిని నిందించి, ఊరు విడిచి వెళ్ళాలని పంచాయితీలో తీర్మాణిస్తారు. కనీసం వారు చేసిన పనికి డబ్బులు కూడా ఇవ్వకుండ ఊరి నుండి వెల్లగొడుతారు. నీళ్ళు పడినా కొంతమంది డబ్బులివ్వడానికి ఇష్టంలేక ఒడ్డెరుల మీద నిందలు వేసి, పంచాయితీ పెట్టి ఊరినుండి వెళ్ళగొట్టడం హృదయాన్నికలచివేస్తుంది.

**వ్యవసాయ కూలీలపై యంత్రాల ప్రభావం :**

దేశంలోని పారిశ్రామిక రంగం దెబ్బతిన్నప్పుడు ఉద్యోగాలు కోల్పోయిన వారందరికీ వ్యవసాయరంగమే ఆధారం. యంత్రాలు రావడంతో నేడు వ్యవసాయరంగం పై ఆధారపడిన వారికి ఉపాధి లేకుండా అవుతుంది. ''నరెందర్ కథలు తెలంగాణ గ్రామీణ వ్యవస్థలో చోటు చేసుకున్న సామాజిక మార్పులకు, తిరగబడుతున్న విలువలకు అద్దం పడుతున్నాయి.'' ('పల్లె బతుకుల నిలువెత్తు సంతకం - కె.వి.నరేందర్ ఊరు కథలు' వ్యాసం, భావ వీణ మాసపత్రిక నవంబర్-2022) అనే మాటలకు 'మట్టి మనసు' కథ నిదర్శనం. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయరంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. పనులు చేయడానికి కూలీలకు బదులు యంత్రాలు వచ్చాయి. ట్రాక్టర్, హార్వెస్టర్, రైస్ ట్రాన్స్ ప్లాంటర్ (నాటువేసే యంత్రం) పల్లెలకు రావడం వల్ల కూలీల కొరత తగ్గింది. ట్రాక్టర్ వచ్చాక పొలం దున్నడం, జంబు కొట్టడం, పొలాన్ని చదును చేయడం, బంతికొట్టడం వంటి పనులు సులభమయ్యాయి. హార్వెస్టర్ వచ్చాక పొలం కోయడం, కుప్ప వేయడం వాటిని మోయడం, బంతి కొట్టడం, వడ్లు తూర్పాల పట్టడం వంటి ఎన్నో పనులు తగ్గాయి. వీటివల్ల వందల మంది కూలీలు కొన్ని రోజుల తరబడి చేయవలసిన పనులు యంత్రాలతో ఒక్కరోజులో, కేవలం కొన్ని గంటల్లో పూర్తి అవుతున్నాయి. రైతులు ఎన్నో రోజులు కష్టపడితే వచ్చే పంట ఒక్కరోజులోనే ఇంటికి వస్తుంది. కానీ కూలీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ''అయ్యా... బువ్వెయ్యి... బాంచెన్.... అవ్వకు పని దొరుకుత లేదు... ఆకలైతంది...అయ్యా... బుక్కెడంత బువ్వెయ్యి...'' (ఊరు, పుట:70) అనే మాటలు కూలీల పై

యంత్రాల ప్రభావాన్ని తెలుపుతునన్నాయి. వ్యవసాయానికి సంబంధించి ఆధునిక యంత్రాలు రావడంతో రైతులకు పనులు సులభతరం అయ్యాయి. కానీ కూలి పనులు చేసుకునే వారు మాత్రం పనులు లేక పస్తులుండటం, వలసలు వెళ్ళే పరిస్థితి దాపురిస్తుంది.

**డిజిటల్ విప్లవం :**

కంప్యూటర్, అంతర్జాలం అందుబాటులోకి వచ్చాక కళాకారులు, పుస్తకాల విక్రయ దారుల అస్థిత్వం దెబ్బతింటున్న విధానాలు చిన్ని ఆర్ట్స్, షఫీ బుక్ స్టాల్ కథలలో చూడవచ్చు. నేడు ఏ రెస్టారెంట్ చూసినా ఏ షాపింగ్ మాల్స్ చూసినా ఏ షాపుని చూసినా వాటిముందు రంగురంగుల అక్షరాలతోకూడిన పేర్లతో ఫ్లెక్సీలు కనిపిస్తాయి. కంప్యూటర్ లో డిటిపి చేసి ప్రింటు తీస్తున్నారు. డిజిటల్ బోర్డులు వచ్చాయి. కానీ ఒకప్పుడు సైన్ బోర్డు ఆర్టిస్టులు ఉండేవారు. ఇనుప బోర్డ్ మీద బ్రష్ లతో కావలసిన రంగుతో షాపులు, రైస్ మిల్లు, విద్యాసంస్థలు మొదలైన వాటికి పేర్లు రాసేవారు. ఒక్కొక్క ఆర్టిస్ట్ చేతికింద ఇద్దరు, ముగ్గురు అసిస్టెంట్ పిల్లలు ఉండేవారు. 'చిన్ని ఆర్ట్స్' కథలో రమణ అనే ఆర్టిస్ట్ ముగ్గురు అసిస్టెంట్లతో, రంగుల బ్రష్ లతో బోర్డులు రాస్తూ క్షణం తీరిక లేకుండా ఉండేవాడు. ఫ్లెక్సీలు వచ్చాక ఆర్టిస్టులకు పని లేకుండా అవుతుంది. "కిషనన్నా... నువ్వు పాన్ షాప్ పెట్టుడేందే... లక్ష్మి ప్రింటింగ్ ప్రెస్ ల కంపోజర్‌గా పనిచేద్దువు గదనే అని అడిగాడు. ఏం చేయాలి... మా ఓనర్ రెండు కంప్యూటర్లు తెచ్చిండు. దాంట్లనే టిడిపి చేస్తు ప్రింటింగ్ చేస్తుండు. నాతోని ఏంపని... వెళ్లిపొమ్మన్నడు. బతుకుదెరువు ఎట్లని పాన్ షాప్ పెట్టిన" (సిటీ;పుట:62) అని కిషన్ రమణతో అంటాడు. పనిలేక కుటుంబం గడవడం భారంగా మారిన ఆర్టిస్టు రమణ ఆరు నెలల నుండి షాప్ కిరాయి కట్టలేకపోతాడు. భార్య బట్టలు కుడితే వచ్చిన డబ్బులతో జీవితం గడుపే పరిస్థితికి దిగజారిపోవడం గుండెని తడి చేస్తుంది.

'షఫీ బుక్ స్టాల్' కథలో బాబా అనే వ్యక్తి బుక్ స్టాల్ నడిపి ముగ్గురు ఆడపిల్లలకు పెళ్ళిలు చేస్తాడు. ఉదయం ఐదు గంటల నుంచి బుక్ స్టాల్ ఎప్పుడు తీస్తారా అని ఎదురు చూసేవాళ్ళు జనం. ఏదైనా పత్రిక ఆలస్యం అయితే బాబా త్వరగా తెప్పించు అని అడ్వాన్స్ ఇచ్చేవారు. పరీక్ష రిజల్ట్ వచ్చిన రోజు ఒక జాతరలా ఉండేది. పది పన్నెండు మంది కుర్రాళ్లు తన దగ్గర డైలీ పేపర్లు వేసి బతికే వాళ్లు. జనాభా, వాహనాలు పెరిగినకొద్ది రోడ్లు, బస్టాపులు వెడల్పు చేస్తున్నారు. ఈ క్రమంలో బాబా బుక్ స్టాల్ తీసేయాల్సి వస్తుంది. బుక్ షాప్ ని ఎలాగైనా దక్కించుకోవాలని ప్రాణప్రదంగా దాచుకున్న పెళ్లినాటి వెండి పళ్లెం అమ్మేసి కౌన్సిలర్ కు లంచం ముట్టజేసి షాప్ వచ్చేలా చేసుకుంటాడు. లాభంకోసం కాకుండా తృప్తికోసం బాబా బుక్ స్టాల్ నడపాలి అనుకుంటాడు. బాబా కొడుకు మాత్రం మారుతున్న కాలానికి అనుగుణంగా బుక్ స్టాల్ లో లాభం లేదని కుటుంబాన్ని పోషించడం కష్టం అవుతుందని అదే షాప్‌లో జ్యూస్ సెంటర్ పెడుతాడు. తన కళల ప్రపంచమైన ఆ బుక్ స్టాల్ స్థానంలో జ్యూస్ సెంటర్ రావడం తట్టుకోలేని బాబా బాధతో బస్సుకిందపడి చనిపోతాడు. చిరు వ్యాపారులు వారి వృత్తిపట్ల ఎంత విశ్వాసాన్ని కల్గి ఉండేవారు అనేది ఈ కథ ద్వారా తెలిజేశాడు కె.వి.నరేందర్.

**ముగింపు :**

ప్రస్తుత సమాజంలో మనిషి జీవితం మీద ప్రభావం చుపుతూ చాపకింద నీరులా వస్తున్న ప్రపంచీకరణ, యాంత్రీ కరణలు కె.వి.నరేందర్ కథలలో అద్భుతంగా చిత్రించబడ్డాయి. మధ్యతరగతి ప్రజలు ప్రంపంచీకరణ, యాంత్రీకరణ ప్రభావానికి విలవిలలాడే అంశాలతో పాటు స్థానికతని బలంగా ప్రతిపాదించడం జరిగింది. కథ నడకలో కంటతడి పెట్టిస్తూనే మానవ సంబంధాలను, సంస్కృతిక అంశాలను కలగలిపి కథలు రచించిన కె.వి.నరేందర్ తెలుగు కథా సాహిత్యంలో అగ్ర స్థానాన్ని సంపాదిచుకున్నారు.

**ఆధార గ్రంథాలు :**


1. ఊరు (కథా సంపుటి) -- కె.వి.నరేందర్.
2. సిటీ (కథా సంపుటి) -- కె.వి.నరేందర్.
3. కథమానం భవతి -- కె.వి.నరేందర్.
4. కె.వి.నరేందర్ రచనలు పరిశీలన -- తాడూరి రవీందర్.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# కస్తూరి మురళీకృష్ణ కథలు వైజ్ఞానిక సంబంధ భయానక రసం



**కర్రి రమేష్**
పరిశోధక విద్యార్థి(పా/టై),
తెలుగుశాఖ, ఆంధ్ర
విశ్వవిద్యాలయం,
విశాఖపట్నం-03
చరవాణి : 6281109892.

**ఆచార్య జర్రా అప్పారావు**
ప్రొఫెసర్ & హెడ్, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వవిద్యాలయం
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
చరవాణి : 9492495813
drraojarra@gmail.com



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

భయానక రస కథలు భయంతో కూడిన భావోద్వేగానికి లోనుచేస్తాయి అతీంద్రియ ఘటనలు, రకరకాల ప్రయోగ వికటాలు, భయానక ప్రదేశాలు, మరణం, ఆత్మలు, చిత్రమైన మృగాలు, ఉన్మాదాలు, ముందు వెనుక ఆలోచించక విపరీత శక్తుల్ని మేల్కొల్పటం, నిశ్శబ్దం వంటివి భీతిని ప్రేరేపిస్తాయి. కస్తూరి మురళీకృష్ణ తన కథల ద్వారా భయాన్ని రేకెత్తించే సంఘటనల సమర్పణలు చేసినా వాటి ద్వారా కొన్ని ఆలోచనలు, హితాలు పలకటం గమనించవచ్చు. కేవలం భయానక వాతావరణ సృష్టిని మాత్రమే చేయక తాను చెప్పాల్సిన కొన్ని విశేషాలను కూడా జతచేయటం ఈ కథలను ప్రత్యేకంగా నిలిపాయి. వర్ణించలేని ఒక అనుభూతి భావనా లోకంలోనికి అక్షరాలతో నడిపి అనుభవపూర్వకతని కలిగించే యత్నం ఈ కథల ద్వారా జరిగింది. నలుగురూ వెళ్ళే మార్గం కన్నా నా దారిలో నేను వెళ్ళి నా శైలితోనూ, వస్తువుతోనూ అభిమానాన్ని పొందగలనన్న విశ్వాసంతో ఈ తరహా కథలు తీర్చిదిద్దబడినవి. ప్రతీ కథా ఓ దృశ్యరూపకంగా కళ్ళముందు ఆయా వాతావరణాన్ని నిలిపి ఓ ప్రత్యక్ష ఉద్విగ్నతకు లోబరుస్తుంది. వీటిలో వైజ్ఞానిక సంబంధ భయానకం ఎలా ఉంటుందో విశ్లేషించడమే ఈ వ్యాస ముఖ్యోద్దేశం.

**కీలక పదాలు :**

1. ఫాంటమ్ లింబ్ 2. సీరియల్ కిల్లర్ 3. భ్రాంతి 4. టెర్రిఫైయింగ్ 5. న్యూరోఫిజిషియన్

**ప్రవేశిక :**

కథల్లోని ఇతివృత్తాలు సమాజం, వ్యక్తుల నుండి పుట్టుకొచ్చి చివరికి తిరిగి అక్కడకే చేరటం ఆధునిక సాహిత్యపు సాంప్రదాయంగా మారింది. దాంతో పాటుగా భిన్నములైన వస్తువులు, అంశాలు కథలుగా తీర్చిదిద్దే అవకాశం కూడా

మరింత పెరిగింది. అలాంటప్పుడు ప్రత్యేకించి కొన్ని రసమయమైన కథలు సృష్టించే అనువు రచయితలకు కలిగింది. అంతవరకూ పురాణ, ఇతిహాస, నాటకాలకో, కొన్ని రచనలకో పరిమితమైనవి కూడా కొత్త రూపంలో, సరికొత్త హంగులతో తయారై కథకు మరో ముఖాన్ని ప్రకటితం అయ్యేలా చేసాయి. అదో సరికొత్త అధ్యాయానికి తెర తీసినట్లైంది. శృంగారం, హాస్యం, కరుణం, రౌద్రం, వీరం, భయానకం, బీభత్సం, అద్భుతం, శాంతం వంటివి ప్రధానమైన నవరసాది కథలు రూపొందాయి. అలా భయానక రస ప్రధాన కథలకు శ్రీకారం చుట్టబడింది. ప్రాచీన సాహిత్యంలో రాక్షసులు, దుష్ట పాత్రలు, యుద్ధవర్ణనలు, కర్మ సిద్ధాంతాల్లో కొంత భయానకరస పోషణతో ఉండేవి. అలాంటి "భయానక రసానికి స్థాయి భావం భయం. భరతుడు భయానక రసానికి కృత్రిమం, అపరాధజన్యం, విత్రాసతకం అనే మూడు భేదాలను చెప్పాడు. కస్తూరి మురళీకృష్ణ భయానకరస ఇతివృత్త కథల్లోనూ సందర్భానుసారంగా వస్తుపరంగా ఇవి కానరావటం విశేషం. అలాగే భయానకం ఉన్నచోట రౌద్రం, బీభత్సం, అద్భుతం అనేవి కూడా ఎంతో కొంత అవినాభావం కలిగి సంఘటనల దృష్ట్యా కథల్లోనికి వస్తువును అనుసరిస్తూ చేరుతుంటాయి. అపుడే పాఠకుడు ఉత్కంఠతతో కూడిన ఆసక్తిని కథ పట్ల చూపగలడని తెలుస్తోంది. మనిషి బుద్ధిజీవి మరియు భావోద్రేకాల ప్రకటితుడు. అతనిలో ఈర్ష్య, కోపం, భయం, బాధ, కలవరం, ఉద్రేకం, ఉత్సాహం, ఉన్మత్తం, హాస్యం, మంచి, చెడు, మానవత అన్నీ కలగలిసేవుంటాయి. అలాగే మనిషి ఎంతటి బలవంతుడో అంతటి పిరికివాడు. ఆశాజీవిగా అంతా బాగుండాలనే కోరుకుంటాడు కానీ, అందుకు భిన్నాన్ని మాత్రం ఎదుర్కోవటానికి భయపడుతారు. అందుకే వెలుగులోనికి ప్రయాణించినంత ఆనందంగా చీకటిలోనికి నడవలేడు. సుఖాన్ని కోరుకున్నంతగా దు:ఖాన్ని భరించలేడు. అతని దృష్టిలో సంతోషమే అతడికి పరమావధి సున్నితుడైన అతడిని ఏదేని భయపెడితే మెదడు నుండి కాలి గోటి చివరివరకు చేరి చేష్టలుడిగించగలదు. ఆ పరిస్థితి నుండి తేరుకోవటానికి సమయం పడుతుంది. సాహిత్యం ద్వారా అటువంటి అనుభూతిని అందించే విధితో భయానక కథలుంటాయి. ఇలాంటి కథల వలన సాధించేది ఏముంటుం దంటూ కొందరు విమర్శించినా, పెదవి విరిచినా, పాఠకులు ఇలాంటివి కూడా కోరుకుని ఆస్వాదించగలడు, అలాగే ఆదరించగలరు. తన కథల ద్వారా రచయిత దీన్ని రుజువు చేసారు.

**రచయిత పరిచయం :**

కస్తూరి మురళీకృష్ణ 1965 జనవరి 10 వ తేదీన తెలంగాణాలోని నిజామాబాద్ జిల్లా, బోధన్ తాలూక, శక్కర్ నగర్‌లో జన్మించారు. వీరి తల్లి కస్తూరి సత్యవతి, తండ్రి కస్తూరి సూర్యనారాయణ. వీరి విద్యాభ్యాసం అంతా తెలంగాణాలోనే సాగింగి. 1984లో డిగ్రీ విద్యను పూర్తి చేశారు. అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1986లో ఎం.ఎస్సీ. 1995లో ఎం.ఏ. ఫిలాసఫీ, 2025లో ఎం.ఏ సైకాలజీని పూర్తిచేశారు. అలాగే భోపాల్‌లోని మానససరోవర విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీలో ప్రస్తుతం పిహెచ్.డి. పరిశోధన చేస్తున్నారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక రైల్వేలో ఉద్యోగంలో చేరారు. 1989లో ఎంక్వైరీ కమ్ రిజర్వేషన్ క్లర్కుగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. తరువాత 1996లో అకౌంట్స్ డిపార్ట్‌మెంటుకు మారి ఉద్యోగోన్నతి పొంది సీనియర్ సెక్షన్ ఆఫీసర్‌గా 2025 జనవరి 31 న ఉద్యోగ విరమణ చేశారు.

**వైజ్ఞానిక సంబంధ భయానక కథలు :**

వైజ్ఞానిక సంబంధమైన భయానక కథలు కొన్ని కస్తూరి మురళీకృష్ణ ప్రచురించిన 'ఆ అరగంట చాలు', 'థ్రిల్లింగ్ - చిల్లింగ్' కథాసంపుటుల్లో కలవు. ఈ సంపుటాలలో మొత్తం ఎనిమిది కథలు ఈ రకమైన భయానక రసాన్ని ఆవిష్కరించాయి.

**ఆ అరగంట చాలు...:**

సైన్స్ ఫిక్షన్ హారర్‌ని కలిగివున్న ఈ కథ వైజ్ఞానిక సంబంధ భయాన్ని కళ్ళకుగట్టింది. గ్రహాంతర వాసులు,

సాంకేతిక అభివృద్ధి, సంఘటనాత్మక ఉత్కంఠం కలిగి ఊహాతీతంగా భవిష్యత్ కాల వినాశనం ఎలా జరుగుతుందో, ఈ భూమి ఎంత అల్లకల్లోలమై నశిస్తుందోనన్న చర్చకు తావిచ్చింది. ప్రపంచ దేశాలు తమ రకరకాల ప్రయోగాలతో నేలని విడిచి రోదసీ యాత్రలతో ఇతర గ్రహాలపైకి అడుగుపెడుతున్నాయి. అలాగే భూగ్రహం మీద మానవ మనుగడ ఎలా సాగుతోందో అదే విధంగా ఇతర గ్రహాలపై జీవ సంచారం ఉందని నమ్ముతున్నాడు. ఆ పరంగా దేశవిదేశ, విజ్ఞాన శాస్త్రవేత్తలు, అంతరిక్ష పరిశోధకులు ఏవేవో ప్రయోగాలతో ఏదో తెలుసుకోవాలన్న జిజ్ఞాసతో ఉన్నారు. అలాంటి అంతరిక్ష వాసుల వలన భూమికి, ప్రకృతికి, మానవ జీవితానికి రాబోవు ప్రమాదం భయంకరమైనదని తెలుపుతూ కల్పనతో సాగిన కథ ఇది. కాకుంటే ఆ కల్పన కూడా యదార్ధంగానూ ఇలాగే జరుగుతుందేమోననే ఒక భీతికి దారితీయించే అనుభూతినిచ్చారు. అలాగే అంతరిక్ష వాసులతో జాగ్రత్త అనే హెచ్చరికను కూడా జారీ చేస్తోంది. ఇప్పటికే అభివృద్ధి పేరిట జరుగుతోన్న చేటు సమస్త భూమండలాన్ని అనేక విధాలుగా బాధిస్తూ భయపెడుతూ ఉంది. మానవ జీవనాన్ని శాసిస్తోన్న పలు తప్పుల ఫలితాలు రేపటి రోజుని ప్రశ్నార్థకం చేస్తోంది. అది ఇంకా ముందుకువెళ్తే జరిగే ముప్పు ఎలాంటిదోనన్న అంచనాని కథ వేయించింది.

శరీరం, మనసు గుగుర్పాటుకి గురవటం అనేది భయపడితే జరిగేవి. అలాగే అసహజమైన వాటిని చూసినా, ఊహించిన జలదరింపుగా అనిపిస్తుంది. ఒక్కోసారి ఏం జరుగుతుందో తెలియకుండా వేసే అడుగు ఎంత విజ్ఞానినైనా వణికించి పిచ్చివాడిని చేయగలదు. అలాగే ఇతర గ్రహాలపై మానవుడు జీవించే అవకాశం ఉందేమోనన్న మనిషి ఆశలో అక్కడి వనరులను తాను వినియోగించుకోగలడేమోననే కోణం కూడా ఉంది. అలాగే పెరుగుతున్న జనాభాని అనుసరించి వేరే గ్రహంపై ఆవాసానికి గల అనుకూలతలను వెతుకుతుండటం మరొకటి. అన్నిటినీ మించి ఏదో తెలుసుకోవాలనీ, అన్నింటినీ శోధించాలనే మనిషి తపన గ్రహాలమీదకు, గ్రహాంతరవాసుల మీదకు మరలింది. బుధగ్రహవాసులకు, భూగోళ నివాసులకు మధ్య ఏర్పడుతున్న సంబంధాల పెంపుదలలో భాగంగా భూమి మీదకు వచ్చిన బ్రబూ చేసిన ప్రయోగం వలన కిరణ్‌కుమార్ భయానక పరిస్థితుల్లోనికి నెట్టబడ్డాడు. ఎంతటి దారుణగతి అతనిదో తెలుపుతూ అతడే స్వయంగా ఎంచుకున్న అనుభవాల్లోంచి ఒకదానిని గమనిస్తే అర్థం చేసుకోగలం.

“ఎవరో పరిగెత్తుకు వస్తున్నట్టనిపించి చూశాను. ఈసారి అప్రయత్నంగా నా గొంతులోంచి కేక వెలువడింది. నా కడుపుతిప్పి వాంతి అయింది. ఆ వస్తున్న మనిషి ఎవరో కానీ మాంసం ముద్ద. పైన చర్మం లేదు. లోపల ప్రేగులు, రక్తప్రసరణ, ఆహారం జీర్ణం అవటం అంతా కనిపిస్తున్నది. నేనెన్ని కేకల పెట్టానో నాకే తెలియదు. ఇదంతా ఏమిటి? ఇది కలా? నిజమా? బ్రబు నన్నేమన్నా చేశాడా? నిజంగా ప్రకృతి ఇలా ఉంటుందా? ఇవన్నీ జరుగుతుంన్నాయా? మనకు వినబడి, కనబడిందే లోకం అని పొరబడుతున్నామా? మన ఇంద్రియాల శక్తికి మించి ఇంకా ఎన్నో శక్తులున్నాయా?” (ఆ అరగంట చాలు : కస్తూరి మురళీకృష్ణ, పుట - 16)

మనిషికన్నా తెలివైన, స్వార్థపరుడైన బ్రబు వంటి గ్రహాంతరవాసి భూమిమీదకు వస్తే కిరణ్‌కుమార్‌కి పట్టిన గతే అందరికీ పట్టగలదని చెప్పటమే అతడి మాటల్లోని భయానక పరమార్థం. మనిషి తానే బుద్ధిగలవాడని మిడిసి పడతాడు. అందుకే ప్రమాదాన్ని తన పరిశోధనలతో కొనితెచ్చుకుంటాడు. బ్రబు వంటి బుధగ్రహవాసిని స్నేహసంబంధాలకై మనిషి ఆహ్వానించాడు. కానీ అతడు తమ గ్రహ నేరస్తులకు శిక్షాస్థలంగా భూమి సరైందోలేదోనన్న పరీక్ష నిమిత్తం వచ్చాడు. అతిథి అని ఆదరిస్తే తన దుష్టతని ప్రయోగంగా ప్రదర్శించాడు. నేరస్తులను అనాగరికులున్న అండమాన్ వంటి అడవుల్లో ఎప్పుడో పూర్వం వదిలివేసే వారట. అలా భూమినే ఒక అనాగరిక, శిక్షాప్రాంతంగా భావించి బుధగ్రహ నేరస్తులను వదిలివేస్తే అది వారికెలాంటి శిక్షా అనుభూతినిచ్చినా, మనుషులకు మాత్రం ఆ ప్రయోగం బెడిసికొట్టగలదు. మనిషి ఆలోచనలను కూడా మనిషి మెదడు నుండి మాయం చేసే బ్రబూ వంటి వారికి మనిషెపుడూ దూరంగా ఉండాల్సిందే. “ఇటువంటి శక్తులున్న వ్యక్తులు భూలోకానికి వస్తే వాళ్ళు మన

మానవ జాతిని సర్వనాశనం చేస్తారు. కాబట్టి వారిని మన లోకానికి రానివ్వద్దు'' అని కిరణ్‌కుమార్ పాత్ర ద్వారా రచయిత సూచించారు.

**పొరపాటు గ్రహపాటు :**

అంతరిక్ష పరిశోధనల నేపథ్యంలోని ఈ కథ సైన్స్ ఫిక్షన్ హారర్‌ని పండించింది. మనకు తెలియనివి ఎన్నో ఈ విశ్వాంతరాళంలో ఉన్నాయని, మనిషికన్నా తెలివైన జీవులు మరెక్కడోవున్నాయన్న నమ్మకాన్ని కథ కనబరిచింది. మేధావులు, అంతరిక్ష పరిశోధకులు కూడా ఇలాగే అభిప్రాయపడుతుంటారు. ఈ విశ్వంలో ఎన్నో గ్రహాలు, ఉపగ్రహాలు, నక్షత్రమండలాలు ఉన్నాయి. కొన్నింటిని, వాటి కాంతిని మనం చూడగలుగుతున్నాము. భూగ్రహంపై నివసించే మనం సూర్య గ్రహాన్ని, చంద్రుడనే భూమి యొక్క ఉపగ్రహాన్ని ఎక్కడో మిణుకుమనే నక్షత్రాలను చూస్తుంటాం. ఈ సౌరకుటుంబం వెలుపల మరెన్నో ఇటువంటివి ఉన్నాయని 'బిగ్ బాంగ్ థియరీ', 'అంతరిక్ష యానాలు' వంటి ప్రతిపాదనలతో, ప్రయోగాలతో సంబంధిత నిత్యాన్వేషణ కొనసాగుతూనే ఉంది. మనిషి అంచనాలకు అందని ఖగోళ అంశాలెన్నో ఓ అద్భుత, నిగూఢ నిధులుగా దాగి ఉన్నాయి. అటువంటి వాటి గురించి నిరంతరం తెలుసుకోవాలన్న ప్రయత్నాన్ని ప్రపంచదేశాలు, ఇస్రో, నాసావంటి ఎన్నో సంస్థలు చేపడుతుంటాయి. ఈ భూగ్రహం మానవాళికి ఎలా ఆవాసంగా మారిందో, ఇలాంటి పోకడతోనే మరేదైనా గ్రహమో, ఉపగ్రహమో ఉంటే అందులోని జీవం ఎలాంటిదో మనిషికి అనువైన వాతావరణం అక్కడ ఉందో, లేదోనన్న వెతుకులాట జరుగుతూ ఉంటుంది. అదే విధంగా భూవాసుల్లాగే మరేదో గ్రహవాసులు కూడా జీవాన్వేషణ జరుపుతుంటారన్న అంశాలన్నింటినీ ఈ కథ ముందుకు తెచ్చింది. అభూత కల్పనతో ఉన్నా మనలాంటి. మనకన్నా తెలివైన జీవులున్నాయన్న వాదనకే కథ తావిచ్చింది. అలాగే భయానకమైన అంతరిక్ష ప్రయోగాన్ని, దాని ఫలితాన్ని ఉదహరిస్తూ భయపెట్టింది.

**బ్రహ్మరూప :**

ఈ కథ 'సైన్స్ ఫిక్షన్ హారర్' కోవకు చెందిన భయానికాన్ని వ్యక్తం చేసింది. ఎన్నెన్నో పరిశోధనలు, సిద్ధాంతాల ఆధారంగా ఈ కథ ఆలోచింపజేస్తూనే భయపెట్టింది. అందులో భాగంగా అసలు ఈ కథకు వున్న పునాదినీ, అది ప్రతిపాదించిన సూత్రాలను, అది ప్రయోగాత్మకమైతే వికటించినపుడు జరిగే అనర్థాలను కూడా తెలిపింది. అలాగే ఇంగ్లాండుకు చెందిన రూపర్ట్ షెల్‌డ్రేక్ అనే పరిశోధకుడు, రచయిత, విమర్శకుడు అయిన వ్యక్తి 'మార్ఫికల్ రెసొసెన్స్' అనే సిద్ధాంతాన్ని ప్రపంచానికి నినదించాడు. దాన్ని అనుసరిస్తూ ప్రయోగాన్ని చేసినపుడు అది వికటిస్తే ఏం జరిగిందోనన్న ఘటనని కల్పన చేసిన కథ ఇది. ఇలా ఓ శాస్త్రవేత్త చెప్పిన సిద్ధాంతానికి పొడిగింపుగా కథని కల్పన చేయటం ఓ గమ్మత్తు. ఇలా వాస్తవాంశాన్ని, ఊహపూరిత అంశాన్నీ కలిపి జతపరచడం సృజనాత్మకమైంది. విజ్ఞానిగా ఎదిగిన మనిషి పరిశోధకులుగా, సిద్ధాంత కర్తలుగా, శాస్త్రవేత్తలుగా తమ తమ భావనలు, ప్రయోగాలను సమాజం ముందుకు తెస్తుంటారు. వాటిలో కొన్ని నిరూపించబడుతాయి. ప్రపంచం వాటిని ఆమోదించే దిశగా అవి సఫలం కాబడుతుంటాయి. కొన్ని నిరూపణకి నోచుకోక వ్యర్థం అవుతుంటాయి. కొన్ని అనర్థాలకు దారితీసి ఎలాంటి ఉపద్రవాలకు ఊతం కాగలవోనని భయానికంగా అభివర్ణించిన ఈ కథ ఒక గగుర్పాటుని కలిగించగలదు.

ప్రయోగాలను చేయటం తాము లేవనెత్తిన విషయాలను చర్చించి సిద్ధాంతీకరించడం నాటి నుండి నేటికి జరుగుతున్నదే. ఆ చెట్టునుండి రాలిన ఆపిల్‌తో భూమికి ఉన్న గురుత్వాకర్షణ శక్తిని న్యూటన్ నిరూపించాడు. అదే దారిలో భౌతిక, రసాయనిక, అంతరిక్ష ప్రయోగాలెన్నో ఎన్నింటినో కనుగొన్నాయి. అవన్నీ శాస్త్రవేత్తలు, పరిశోధకుల ద్వారా నియమాలుగా, సూత్రాలుగా, సిద్ధాంతాలుగా ప్రపంచాన్ని ఓ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. కాకుంటే వాటిల్లో కొన్ని నిష్ప్రయోజమని, నిష్ఫలమని, నిర్ధారణ కానివని ఓ మూలకు చేరుతుంటాయి. అలాంటప్పుడు అవి నిజమేనంటూ, సహేతుకమేనంటూ సాగే ప్రయోగాలు విజ్ఞానవేత్తల మెదడుకు పదును పెడుతూనే ఉంటాయి.

అలా రూపర్ట్ షెడ్రేక్ ప్రతిపాదనను అనుసరించి కథలోని బ్రహ్మరూప పాత్ర ఓ యంత్రాన్ని కనిపెట్టాడు. దాని ద్వారా ప్రపంచంలో జరిగే మార్పులను ముందే పసిగట్టవచ్చు అని భావించాడు. దానికై ఆయంత్రాన్ని తనకు సంధానించుకున్నప్పుడు ఏం జరిగిందో కథానాయకుడు కళ్ళారా చూసాడు. ఆ భయానక ప్రయోగ ఫలితం గురించిన అతడి ప్రత్యక్ష అనుభవమిది - "గదంతా 'జుం' అంటూ స్పందిస్తోంది...లయబద్ధంగా ఊగుతోంది. బ్రహ్మరూపవైపు చూశాను. అతడి శరీరం మొత్తం ఝుమ్మంటూ స్పందిస్తోంది. స్పందించటమే కాదు. అతడి మెదడు దగ్గర హెల్మెట్‌లోకి జారుకుంటోంది. శరీరం మొత్తం స్పందనతో ఝుంకారమై అణువులుగా విడిపోతూ ఒక ద్రావకం పల్లానికి జారినట్టు హెల్మెట్‌లోకి జారుతోంది. నా నోట్లోంచి అరుపు కూడా బయటకు రావటం లేదు. అప్పుడు గమనించాను. గది అంతా ఝుమ్మంటూ స్పందిస్తూ నెమ్మదినెమ్మదిగా కుంచించుకుపోతోంది..." (థ్రిల్లింగ్ -చిల్లింగ్ : పుట - 80)

అక్కడ కథానాయకుని స్థానంలో మనమే అంతా నిలబడి చూస్తున్నట్లుగా భయ కంపనాలకు లోను చేస్తోన్న భావన పై వాక్యాలద్వారా కలుగుతోంది. ప్రతిజీవి, ప్రతీ అణువూ కణాల వలయం కనుక ఆ వలయాల స్పందనల తరంగదైర్ఘ్యంతో ప్రతి స్పందించగలిగితే వాటిని అందుకోగలం అనేది బ్రహ్మరూప నిరూపించదల్చుకున్నాడు. అలా సానుభూతితో స్పందించడం (రిజొనాన్స్)లోని తరంగ దైర్ఘ్యం తడబడి లెక్కలు తప్పి ఎక్కువ తక్కువలైతే మనుషులు, వస్తువులు అన్నీ అణువులుగా గాలిలోనికి కలిసిపోయే ప్రమాదం ఉంది. బ్రహ్మరూపవిషయంలో అదే జరిగింది. అతడు, అతడి ఆవాసం, వస్తువులు అన్నీ క్షణంలో మాయమైపోయాయి. కథానాయకుని కాలి వేలు అణువులై ఆవిరైనా అతడు ఎలాగో ప్రాణాలతో తప్పించుకోగలిగాడు. ఆ చర్య అక్కడితో ఆగింది కనుక సర్లేదు. కానీ పరిసరాలకు పాకి భూమండలంలోని సమస్తమూ అణువులుగా విడిపోయివుంటే అది ఊహకే అందని దారుణం కాగలదు. రచయిత ఇలాంటివి జరుగుతాయి కనుక అప్రమత్తత అవసరం అనీ, కొన్ని ప్రయోగాలను రాబోవు సమస్యల్ని అన్ని వైపులా ఊహించి తగిన సన్నద్ధాలతో చేయాలని సూచించారు. 'అంతా ప్రాకృతికం అని వదిలేస్తే విజ్ఞాన శాస్త్రమే లేదు. ప్రాకృతికం ఎందుకయింది? ఎలా అయింది? అని ప్రశ్నించి పరిశోధించి తెలుసుకోవాలి' అన్నట్టి వాదన సరైనదే. కానీ కొన్ని ప్రయోగాలు గుడ్డిలో కూర్చుని ఒంటరిగా ఏదో కనిపెట్టాలని చేయదగినవి కావు. అలాంటివి ఏ మాత్రం అటో ఇటో అయితే అది ఆ ఒక్కరితో పోదు. ఒక భయానకానికో, బీభత్సానికో దారితీయించేవి ఏవైనాగానీ ఒక సమూహ చర్చలు, వాదనలు, సూచనల మధ్య జరగాలి. అప్పుడే తప్పొప్పుల పరీక్షలు, సూక్ష్మ పరిశోధనలు వెలికితీయబడుతాయి. అప్పుడే ఒక సమగ్రత అనేది ప్రయోగాలకు అన్వయించబడుతుంది. లేదంటే చిన్న తప్పుకు పెద్ద మూల్యాన్నే చెల్లించాల్సి వస్తుందని సోదాహరణంగా విశదపరిచారు.

**చచ్చీ, చావని మనుషులు! :**

సైన్స్ ఫిక్షన్ హారర్‌ని ప్రతిఫలిస్తోన్న ఈ కథ కొన్ని ప్రయోగాల దుష్పరిణామాలు ఎలా ఉంటాయో తెలిపే క్రమంలో ఆలోచింపజేసింది. మానవుడు ఓ నిరంతర అన్వేషి. అతడు తన జ్ఞానాన్ని అనేక పరిణామాలకు ఆవిష్కరణలకు, అభివృద్ధికి వినియోగిస్తూ నిత్యవిద్యార్థిగా సాగిపోతుంటాడు. అతనికి ఎంత సాధించినా, ఇంకా ఇంకా ఏదో పొందాలని, అందుకోవాలని తపిస్తూనే ఉంటాడు. అలాంటి తపన ఆశాజీవికి ఉన్నదే అయినా అది పెను విపత్తులకు దారితీస్తే అంతా తలక్రిందులు కాగలదు. అలాంటప్పుడు ఎదురయ్యే విపత్కరాలు మాత్రం దారుణంగా జీవావరణాన్ని దెబ్బతీస్తూ ఆరని మారణకాండ నెలకొనగలదు. అందుకే అత్యాశకు పోయి అనర్థాలను కొనితెచ్చుకోకూడదన్న హితవు కూడా ఈ కథ అందించింది. పుట్టడం, గిట్టడం అన్నవి మనిషి చేతిలో లేదు. కాకుంటే ఆయుష్షుని కొంత పెంచుతూ, అనారోగ్యాన్ని కొంత తగ్గిస్తూ కొద్దికాలం మరణాన్ని వాయిదా వేసుకోగలడేగానీ చిరాయువు మాత్రం కాలేడు. అందుకై మనిషి ఎన్ని పరిశోధనలు చేసినా అవి వ్యర్థమై జీవన గతిని, ప్రకృతి ధర్మాన్ని మార్చేవి కావు. ఒకవేళ వాటిని మీరి చేసే పరీక్షలు ఏవైనాగానీ వికటించి ఊహించని దారుణాలకు దారితీయించగలవన్న కోణాన్ని కథ వెలికితీసింది.

మనిషికి తన మేధపై ఎంత నమ్మకమున్నా మితిమీరిన చేష్టలు ప్రమాదాన్ని కొనితెచ్చి సర్వనాశనాలకు గురిచేయగలదు అనే వాస్తవాన్ని గ్రహింపజేసింది.

**ప్రయోగ ఫలితం :**

ఈ కథ సైన్స్ ఫిక్షన్ హారర్ తరహాలో సాగి మానవుని అదుపులేని ప్రయోగాలు తప్పిదాలు వినాశకాలకు దారి తీస్తున్నాయన్న కోణాన్ని స్పృశించింది. మనిషి అభివృద్ధి సాంకేతికంగా వైజ్ఞానికంగా, మేధోపరంగా ఎంతగా ఉన్నా ప్రకృతి ధర్మానికి విరుద్ధ పరిశోధనలవైపు వెళ్తే జరిగే అరాచకాలు మనిషికే ముప్పు తేగలవని తేల్చి చెప్పింది. ఆధునిక కాలంలో దేన్నైనా గొప్పగా సాధించి అందరి చేతా జేజేలు పొందాలనో, తనదైన పేరుని చరిత్రలో నిలుపుకోవాలనో, ఎవరూ చేయలేనిది తాను చేయాలనో ఆరాటం పెరిగింది. అలాగే జీవశాస్త్రవేత్తలు తమ నిరంతర అన్వేషణలో రకరకాల ఆవిష్కరణలు చేయాలని జీవితాంతం తపిస్తారు. దీంతో తాము చేసేవి, కనుగొనేవి గొప్పగా వింతగా నిరూపించుకోవాలనే యత్నాన్ని చేస్తారు. అవి మంచినికోరి చేసేవే అయినా వారి ఊహ, వాస్తవం రెండూ భిన్న ధృవాలై ప్రకృతిని విభేదిస్తే అక్కడ అపసవ్యత గోచరించగలదు. అవి తీవ్ర వైఫల్యాలకు తావివ్వటంతో పాటు అపాయకరమైన పరిస్థితుల్ని, భయానక వాతవారణాలు నెలకొల్పగలవు. అందుకే మనిషెంత బుద్ధిశాలి అయినాగానీ ప్రమాదకరమైన పరిశోధనలవైపు వెళ్ళి విపరీతాలను కొనితేవద్దన్న హెచ్చరికను, సందేశాన్ని కలిపిన కథగా పరిధులను గుర్తు చేసింది.

**చీకటిలో :**

ప్యూర్ హారర్ స్టోరీగా రూపొందిన ఈ కథ కొన్ని రసాయనిక ప్రయోగాలు మనిషిని మనిషే అంతంచేసే ఉన్మాదానికి దారితీయిస్తాయంది. మనిషిలోని మంచి, మానవత నశించి ఒక రాక్షసునిగా అవతరింపజేసే పిచ్చి ప్రయోగాల శక్తి ద్రావక సేవనలు ప్రమాదకాలు. వైజ్ఞానికం అదుపుతప్పి సహజానికి కాక కృత్రిమానికి దారి తీయించినపుడు అక్కడ అభివృద్ధికాక తిరోభివృద్ధి జరిగి మనిషి కాస్తా రక్కసునిగా మారగలడు ఉన్మాదిగా మారి సహజ హృదయస్పందనలను కోల్పోయిన శిలగా నడుచుకోగలడు. విపరీత పరిశోధనలతో తనని తాను మార్చుకోవటమే కాకుండా కొడుకుని కూడా తనదారిలోనికి నడిపించుకున్న ఓ దుష్టుని దారుణాలు ఈ కథలో భయానక రసాన్ని ఉత్పన్నం చేసాయి. తమకు తామే శాస్త్రవేత్తలుగా తలిచి అరాకొరా జ్ఞానాలతో చేసే పనులు అవకతవకలై ఇతరుల ప్రాణాలను హరించగలదు. చివరికి అది బంధాలను సైతం బండబారేలా చేయగల దుర్మార్గానికి తావు కాగలదు. మనిషి మనిషిగా జీవించడం ప్రధానం. దాన్ని మరచిన మనిషి తనని తాను అతీతునిగా ఎంచి కొన్ని ప్రయోగాలతో తప్పుదారిపడితే అక్కడ జరిగే దారుణాలు అత్యంత హేయమైనవి కాగలవు అని కథ చర్చించింది.

**నేను చచ్చిపోతానా? :**

ఓ అరుదైన రోగ ప్రభావ భయానకాన్ని ఈ కథ సృష్టించినందున వైజ్ఞానిక సంబంధ భయానక కథల్లోనికి చేర్చడమైంది. విజ్ఞానం ఎంత పెరిగినా కొన్ని జబ్బులు శారీరకంగా, మానసికంగా పీడిస్తున్నా వాటికి మందులు, నివారణలు లేకపోవటం అనేది విజ్ఞాన పరమైన బాధాకరం. అవి జన్యుసంబంధమో, అంటురోగమో మరే విధమైన తీరుకలదోకూడా తేల్చలేక నూటికో కోటికో ఒక్కరికి రావటం, చావుకు వైపుకు నడిపించడం చూస్తే వైద్య విజ్ఞాన వైఫల్యం, నిర్లక్ష్యం, అయోమయాలు అర్థం కాగలవు. ప్రాచీన కాలపు అయుర్వేదమైనా, తర్వాత వచ్చిన అలోపతి, హోమియోపతి వంటివైనా వైద్యశాస్త్రాన్ని ఒక మెట్టు ఎక్కించినవే. కాకుంటే కొన్ని మొండిరోగాల విషయంలో కొనసాగే అనిశ్చితి. ఇబ్బంది పెడుతుంది. శతాబ్దాలుగా ముందు లేని రోగంగానే పరిశోధనాస్థాయిలోనే ఉండిపోవటం అన్నది ఆలోచించాల్సిన సంగతి. మందులే లేనప్పుడు ఆ రోగ బాధితుల జబ్బు తెచ్చే కష్టాలు శారీరకంగా, మానసికంగా భయోత్పాతాలకు,

బాధలకు గురిచేయగలవు. అలాంటి 'మొర్గెల్లన్స్ సిండ్రోమ్' అనే వ్యాధి గురించిన ప్రస్తావనలతో ఈ భయానక కథ ఒళ్ళు గుగుర్పొందేలా భీతిల్లజేస్తూ ఊపిరి బిగబట్టి చదివించేదిగా ఉంది.

**తెల్లపొగ :**

సైన్స్ ఫిక్షన్, సైన్స్ ఫాంటసీలను కలగలుపుకున్న ఈ కథ తెలియని ఓ లోకాన్ని సృశించింది. ఆ లోకంలోనికి తీసుకెళ్ళి కొద్దికొద్దిగా పొగలో కరిగిపోతోన్న ఓ ప్రత్యక్ష అనుభూతినిచ్చి భయంతో గడ్డకట్టించింది. ఏదో తెలియని నీడలు చుట్టూ ఆవహించి తమలో అందర్నీ కలిపేసుకుంటూన్న భావనే ఓ భయానక తీవ్రతను ఆపాదమస్తకానికి అంటించింది. చూడటానికిదెయ్యాలున్నాయా లేవా? దెయ్యాల లోకం అన్నది ఈ విశ్వాంతరాళంలో ఉందని నిరూపింప జేసే ప్రయోగాత్మకత కథ కనుక వైజ్ఞానిక సంబంధ భయానకం కోవకే చెందుతుంది. మనిషి ఎంతో తెలివైనవాడిగా వాస్తవాలను దాటి ఒక ఊహ, ఓ నమ్మకం తనకు తెలియని అదృశ్య విశ్వాంతరాలవైపుకు దృష్టిని సారిస్తాడు. ఆ శూన్యంలో, ఆ చీకటిలో ఏముందోనని కళ్లను ఆలోచనలను చిట్లించి చూస్తూ పరికిస్తాడు.ఏదో ఉందన్న ఆసక్తి అతడిని ఏదో కనుగొని నిరూపించమనే దారివైపుకు ఉసిగొల్పుతుంది. కానీ తాను కనుగొనేది నిద్రిస్తున్న అనంత తీరాల్లోని ఆత్మశక్తులను మేల్కొల్పడం అనీ, అదే మేల్కొంటే జరిగేది భయానకమేనన్నది అతడు అంచనా వేయలేనిది. కొన్ని పరిశోధనల్లో ప్రమాదాన్ని కొనితెచ్చేవే ఉంటాయన్న హెచ్చరికని చేస్తూ ప్రయోజనం లేని ప్రయోగాల దుగ్ధ వద్దనే హితవునీ కథ ప్రబోధించింది.

**ముగింపు :**

ఈ విధంగా కస్తూరి మురళీకృష్ణరాసిన కథల్లో భయానక రసం ఉట్టిపడింది. రాసిన ఎనిమిది భయానక కథలూ కూడా ఒక ప్రత్యేకతతో వైజ్ఞానికతలను పంచుతూనే భయపెట్టడం అనేది గొప్ప విశేషంగా చెప్పుకోవచ్చు. అంతే కాదు, నేటి ఆధునిక రచయితల కంటే ఒక మెట్టు ఆలోచించి కథా వస్తువులో కొత్తదనాన్ని ఆవిష్కరించడం, అది కూడా హర్రర్ నేపథ్యంలో సాగడం అనేది గమనిచందగ్గ విశేషం. అలాగే ముందుమాటలో రచయిత స్వయంగా చెప్పుకున్నట్లు ఈయన రాసిన భయాన కథలే తెలుగు సాహిత్యంలో మొదటి భయానక రస కథలుగా గుర్తించవచ్చు.

**ఆధార గ్రంథాలు :**


1. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి -తెలుగు కథా రచయితలు-హైదరాబాద్ -1982.
2. దక్షిణామూర్తి , పోరంకి -కథానిక - స్వరూప స్వభావాలు,హైదరాబాద్, 1986.
3. మురళీకృష్ణ, కస్తూరి- ఆ అరగంట చాలు(కథాసంపుటి), కస్తూరి ప్రచురణలు, దమ్మాయిగూడ, హైదరాబాదు-83, 2012.
4. మురళీకృష్ణ, కస్తూరి- థ్రిల్లింగ్ -చిల్లింగ్ కథలు(కథాసంపుటి), సాహితి ప్రచురణలు,విజయవాడ, 2024.
5. శరత్‌జ్యోత్స్నారాణి, ఆచార్య ఎస్. -తెలుగు కథాసాహిత్యం - ఆధునిక దృక్పథాలు - జ్యోత్స్నా కథాపీఠ ప్రచురణలు, విద్యానగర్, హైదరాబాద్.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# ప్రాచీన తెలుగు సాహిత్యంలో దేశి కవిత్వం - పరిణామ వికాసం



బి. చంద్రబాబు
పరిశోధక విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం,
Email : chandrachandu164@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ప్రపంచ సాహిత్యంలో ప్రాచీన భారతీయ సాహిత్యం ప్రత్యేకమైనది. ఎన్నో రసవత్తరమైన ప్రక్రియలు వెలువడ్డాయి. సంస్కృత సాహిత్యాన్ని అనుసరిస్తూ మన తెలుగు సాహిత్యాలలో కూడా అనేక ప్రక్రియలు వెలువడ్డాయి. తెలుగు సాహిత్యం అంటే సంస్కృతం నుంచి వచ్చినదే కానీ తెలుగులో ప్రత్యేకంగా ఎటువంటి ప్రక్రియలు లేవు అని భావించే వారికి సంస్కృత ప్రభావం ప్రతిబింబించకుండా కథా వస్తువు, వర్ణనలు, భాష, రీతులు, అలంకారాలు, కవి సమయాలు, ఛందస్సు, సాహిత్య ప్రక్రియలు మొదలైన వాటిలో దేశి లక్షణాలను ప్రదానంగా తీసుకొని దేశీయ ప్రజా జీవితానికి సన్నిహితంగా జన సామాన్య వ్యాప్తికొరకు ఉద్దేశించబడిన ప్రజాకవిత దేశికవిత.

తెలుగు సాహితీ ప్రస్తానంలో దేశి కవిత్వం ఒక ప్రవాహంలా సాగిపోయింది. తొలినాళ్లలో అంటే నన్నయ కంటే ముందే జానపద బాణీలతో కూడిన ఏలలు, గొబ్బి పదాలు, విసుర్రాతి పాటలు, దంపుడు పాటలు, అలాగే శాసనాలలో ప్రజా వ్యావహారంలో దేశి కవితా సౌరభం కనిపిస్తుంది. నన్నయ యుగంలో కూడా నాగి గీతాలు, రగడలు లాంటి దేశి కవిత్వం కన్పిస్తుంది. ఆ తర్వాత వచ్చిన శివకవి యుగంలో పాల్కురికి సోమన వంటి కవులు ఛందస్సును సామాన్యుడికి చేరువ చేస్తూ ద్విపదలు, రగడలు, గేయాలను విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చారు. తిక్కన యుగం నాటికి ఈ బాణీ మరింత పరిణతి చెంది ద్విపద కావ్యాలుగా రూపుదిద్దుకొని, ఎర్రన యుగంలో వచన రచనల రూపంలో దేశి శైలి కొత్త పుంతలు తొక్కింది. ఒక శ్రీనాథ యుగంలో ద్విపదలతో పాటు భక్తిభావం నిండిన సంకీర్తనలు ప్రాచుర్యం పొందాయి. ప్రబంధ యుగానికి వచ్చేసరికి తాళ్ళపాక అన్నమయ్య వంటి వారి సంకీర్తనల ద్వారా పదకవిత్వం పతాక స్థాయికి చేరుకోగా, చివరగా దక్షిణాంధ్ర యుగంలో యక్షగానాలు, పదకవితలు మరియు వచన రచనల ద్వారా దేశి సాహిత్యం సామాన్య ప్రజలందరికీ చేరువై, ఒక సంపూర్ణమైన రూపాన్ని సంతరించుకుంది.

**కీలక పదాలు :**

దేశీ కవిత, మార్గ కవిత, ప్రాచీన సాహిత్యం, జానపద సాహిత్యం, సంస్కృత సాహిత్యం పండితారాధ్య చరిత్ర వ్యవహారిక భాష.

**ఉపోద్ఘాతం :**

వస్తువు దేశీయమై ఉండాలి. తమిళ, కర్ణాటక, మాలయాళ, తెలుగు ప్రాంతాలలో ప్రసిద్ధమైన సంస్కృత సంబంధం ప్రత్యక్షంగా లేని కథను దేశీయ వస్తువు అంటారు. ఇందులో పురానేతిహాసాలు సంస్కృత సాహిత్య ప్రభావం ఉండకూడదు. ప్రఖ్యాతం, మిశ్రమం, కల్పితం అన్న మూడు ఇతివృత్త భేదాలలో దేశి కవిత కూడా ప్రఖ్యాతాన్ని చాలా వరకు ఒప్పుకుంటుంది. అది దేశీయమై ఉండాలన్నది ఒక్కడ ప్రధాన నియమం. ప్రఖ్యాతం కాకపోయినా సమకాలీన చరిత్రను వస్తువుగా గ్రహించడం దేశీ కవిత్వం అవుతుంది.

సంస్కృత ప్రభావం ప్రతిబింబించకుండా కథా వస్తువు, వర్ణనలు, భావం, భాష, రీతులు, అలంకారాలు, కవి సమయాలు, ఛందస్సు, సాహిత్య ప్రక్రియలు మొదలైన వాటిలో దేశి లక్షణాలు ప్రధానంగా ఆరోపించి దేశీ ప్రజా జీవితానికి సన్నిహితంగా జన సామాన్య వ్యాప్తి కొరకు ఉద్దేశించబడిన ప్రజాకవిత దేశీ కవితగా చెప్పవచ్చు.

ధోరణి, వాదం, ఉద్యమం మూడు అంశ్యాలు మనం ఒకేలా వాడుతున్నా కొంచెం తేడా కన్పిస్తుంది. ధోరణి అంటే ఒక తీవ్రమైన ఆలోచనగా చెప్పవచ్చు. అదే ఆలోచన ధోరణిలో కొంతమంది అనుసరిస్తూ ఉంటారు. అయితే ఈ ధోరణికి సరైన లక్ష్యం అందరి మద్దతు ఉండదు. అప్పుడు ఆ ధోరణి వాదంగా అవుతుంది. ఒకవేళ ఈ ధోరణికి అందరి మద్దతు సరైన లక్ష్యం ఉంటే అది ఉద్యమంగా మారుతుంది. అయితే దేశీ కవిత్వం ఒక ధోరణిలా మాత్రమే ఉండకుండా అందరి మద్దతును సంపాదించుకొని, వాడుక భాషలోనే సాహిత్యం అందరికి చేరువవుతుంది అనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం వలన దేశీ కవిత్వాన్ని దేశీ కవితోద్యమంగా చెప్పుకోవచ్చు.

లలిత కళలు ఐదింటిలో కవిత్వం ఒకటి. కవిత్వం చిరస్థాయిగా నిలిచి ఉంటుంది. ఎందుకంటే కవిత్వం అనేది ఛందస్సుతో, లయబద్ధంగా, అలంకారయుక్తంగా మార్పు చెందడానికి వీలు లేకుండా ఉంటుంది. కనుక మన కవులు సమాజానికి ఉపయోగపడాలనే దృష్టితో మార్గకవిత్వాన్ని తమ ఆయుధంగా ఎన్నుకున్నారు. కానీ ప్రాచీన కవుల మార్గ కవిత్వం పండితులకు మాత్రమే అర్థమవుతుంది. ప్రజలలో భక్తిని స్థాపించడానికి పాల్కురికి సోమనాథుడు దేశీ కవిత్వాన్ని తెలుగు సాహిత్యానికి పరిచయం చేశాడు. అయితే దేశీ కవిత్వం ఒక మత ఉద్యమంలో భాగంగా తీసుకొని రావటం వలన మొదట అందరికీ చేరువ కాలేదు. తర్వాత రంగనాథ రామాయణం లాంటి కావ్యాలు కొంతవరకు చేరువైన ప్రాచీన సాహిత్యంలో మార్గ కవిత్వం రాసే వాళ్ళనే కవులుగా చూసే పద్ధతి ఉండటం వలన కొంతవరకు దేశీ కవిత్వం వెనుక పడుతూనే వచ్చింది. తర్వాత తంజావూరు రాజుల కాలంలో కొంత ప్రాముఖ్యత లభించింది. నేటి ఆధునిక సాహిత్యంలో గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు లాంటి వారి వలన దేశీ కవిత్వానికి పాఠశాలల్లో గుర్తింపు వచ్చింది. తర్వాత తంజావూరు రాజుల కాలంలో కొంత ప్రాముఖ్యత లభించింది. నేటి ఆధునిక సాహిత్యంలో గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు లాంటి వారి వలన దేశి కవిత్వానికి పాఠశాలలల్లో గుర్తింపు వచ్చింది.

**వ్యాస విశ్లేషణ :**

చందశ్శాస్త్రంలో మార్గ, దేశీ ఛందస్సులను మన సౌలభ్యంకోసం వాడుతున్నాం. ఏ ఛందో గ్రంథాలలోను మార్గ, దేశి పదాలను ఉపయోగించలేదు. తెలుగులో నన్నెచోడుడు మొదటగా మార్గదేశి పదాలను పేర్కొన్నాడు. అయితే నన్నెచోడుడు మార్గ కవిత్వం అంటే సంస్కృత కవిత్వం అని తెలుగు దేశి అని భాషను నేపథ్యంగా చేసుకొని చెప్పాడు. తర్వాత పాల్కురికి సోమనాథుడు ప్రజలందరికి అర్థమయ్యేవిధంగా ద్విపద అనే కొత్త ఛందస్సుతో

వాడుక భాషలో రాయటం ద్వార దేశి కవిత్వంకి సరైన రూపం వచ్చింది. ఈ పత్రం ద్వార దేశి కవిత్వం ప్రస్థానం, పరిణామం తెలియజేస్తాను.

**దేశి కవిత్వం :**

సంస్కృత ప్రభావం ప్రతిబింబించకుండా కథా వస్తువు, వర్ణనలు, భావం, భాష, రీతులు, అలంకారాలు, కవి సమయాలు, ఛందస్సు, సాహిత్య ప్రక్రియలు మొదలైన వాటిలో దేశి లక్షణాలు ప్రధానంగా ఆరోపించి దేశ ప్రజా జీవితానికి సన్నిహితంగా జన సామాన్య వ్యాప్తికొరకు ఉద్దేశించబడిన ప్రజా కవిత దేశీ కవితగా చెప్పవచ్చు.

**నన్నయ్యకు పూర్వం దేశి కవిత :**

నన్నయ కంటే పూర్వం సాహిత్యం చాలావరకు శాసనాలను ఆధారంగా చేసుకున్నదే. అయినా పద, గేయ రూపమైన సాహిత్యం కూడా కొంత ఉన్నట్లు ఆధారాలు లభిస్తున్నాయి. ఆటవీకులలో లిఖిత భాష లేకపోయినా వాగ్రూప భాష ఉంది. వారి ఆనందాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తం చేసుకునే అవకాశం ఉంది. ఏ భాషలో అయినా కవిత్వ పరిణామానికి గేయమే మొదటి దశ. ఆటవీకులు కూడా తాము నిత్యం పాడుకునే గేయాలను దేవి కవిత్వానికే చెందుతాయి.

నన్నయ కంటే పూర్వం ఉన్న శాసనాలలో దేశి కవితా రీతులు కన్పిస్తున్నాయి. క్రీ.శ. 610 నాటి పొట్లదుర్తి మాలెపాడు శాసనంలోని రగడ, క్రీ.శ. 848 నాటి పండరంగని అద్దంకి శాసనంలోని తరువోజ, క్రీ.శ. 885 నాటి యుద్ధమల్లుని బెజవాడ శాసనంలోని మధ్యాక్కరలు దేవి కవిత్వానికి చెందినవి. నన్నయ కంటే పూర్వమే జానపదుల్లో దంపుడు పాటలలో తరువోజ ఛందస్సు ఉందని విన్నకోట పెద్దన తన కావ్యాలంకార చూడామణిలో పేర్కొన్నారు. సంస్కృత ప్రభావంతో తెలుగులో సాహిత్యం ప్రారంభం కాకముందు నుండే దేశి కవిత్వంలో జనజీవనంలో లాలి పాటలు, పెళ్లి పాటలు, దంపుడు పాటలు మొదలైనవి ఉన్నాయి. నేటికీ కొన్ని ప్రాంతాలలో ఈ జానపదుల్లో దేశి కవిత్వం కొంతవరకు లభ్యం అవుతూనే ఉంది.

**నన్నయ నుండి దేశి కవిత్వం :**

నన్నయ భారతంలో తరువోజ, మధ్యాక్కర, అక్కర, మధురాక్కర మొదలైనవి పద్యాలను వాడారు. అలాగే మూల భారతంలో లేకపోయినా తనకాలంలో వ్యాప్తిలో ఉన్న నాగీ గీతాలు భారతంలో పేర్కొన్నాడు. ఇవన్నీ దేశి కవిత్వంలో భాగమే. నన్నెచోడుడు కుమార సంభవంలో దేశి కవిత్వం రాసే వారిని అభినందించటమే కాకుండా తన కాలంలో ప్రచారంలో ఉన్న ఊయల పాటలు, గౌడు గీతాలు, అంక మాలికలు రాగయుక్త గేయాలు, అభినయంతో కూడిన ఆలతులను పేర్కొన్నారు. దేశీ కవిత్వాన్ని నన్నెచోడుడు అభిమానించిన తీరు ఈ క్రింది పద్యం ద్వారా మనం తెలుసుకుందాం.

కం॥ మును మార్గ కవిత లోకం
బున వేళయుగ దేశి కవిత బుట్టించి తెనుం
గును నిలిపి రంధ్రవిషయం
బున జన చాలుక్య రాజు మొదలు పలువుర్ (కు.అ : XXVII)

కం॥ మార్గ కుమార్గము దేశి య
మార్గము వగవంగ దనకు మది వదలక దు
ర్యార్ల పదవరు లన దగు
దూర్తపులం స నలవి మహి సుకవులకున్ (కు.అ. : XXVII)

ఈ పద్యంలో నన్నెచోడుడు తెలుగు కవిత్వంలో ముందుగా మార్గకవిత స్థిరపడింది. తర్వాత దేశి కవిత్వాన్ని చాళుక్య రాజులు మొదలైన రాజులు పోషించారని పేర్కొన్నాడు. అంతేకాకుండా నన్నెచోడుడు "మార్గకు మార్గము దేశియ మార్గము" అని పేర్కొన్నాడు అనగా మార్గ కవిత్వానికి మార్గం చూపించిందే దేశి కవిత్వం అని పేర్కొన్నాడు. ఆనాటి కవులలో దేశియ కవిత్వానికి ఎంత ఆదరణ ఇచ్చేవారో దీనిని బట్టి మనకు అర్థమవుతుంది.

**తెలుగు సాహిత్యంలో దేశి కవిత్వం – ప్రారంభం :**

తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి కవి నన్నయభట్టే అయినప్పటికీ తొలి తెలుగుకవి పాల్కురికి సోమనాథుడు. అల్పాక్షరాల్లో అలన్పార్థం రచన అని చెప్పినది కూడా పాల్కురికినే. దేశి కవిత్వానికి సాహిత్య గౌరవం తీసుకొచ్చాడు. పాల్కురికి సోమనాథుడు దేశి ఛందస్సుని చేపట్టి

కం॥. ఉరుతర గద్య పద్యోక్తులకంటే
సరసమై పరిగిన జాను తెనుంగు
చర్చింపగా సర్వ సామాన్య మగుట
కూర్చెద ద్విపదులు కోర్కిదైవా (కు.అ. : XXVI)

సంస్కృత భాషలో ఉన్న క్లిష్టమైన గద్య, పద్యాల కంటే అందరికీ సులభంగా అర్థమయ్యేలా, మధురంగా ఉండే జాను తెనుగులో రాసిన పద్యాలు బాగుంటాయి. అలాగే సామాన్యులకు కూడా సులభంగా అర్థమవుతుంది. అందుకే అందరికీ అర్థమయ్యేలా, సరళమైన తెలుగులో ద్విపదలు రచిస్తాను అని సాహిత్యంలో దేశి సాహిత్యం అనే నూతన మార్గం తొక్కాడు. పాల్కురికి తర్వాతి కాలానికి చెందిన మొల్ల కూడా తన మొల్ల రామాయణంలో

సీ॥. దేశీయ పదములు దెనుగులు సాంస్కృతుల్
సంధులు ప్రాజ్ఞుల శబ్ద వితతి
శయ్యలు రీతులు జాటు ప్రబంధంబు
లాయా సమాసంబు లర్థ దృష్టి
భావార్థములు గావ్య పరిపాకములు రస
భావ చమత్కృతుల్ పలుకు సరవి
బహుము వర్ణములను విభక్తులు ధాతు ల
లంకృతి చ్ఛందో విలక్షణములు

తే॥. గావ్య సంపద క్రియలు నిఘంటువులును
గ్రమము లేవియు నెఱుంగ, విఖ్యాత గోప
వరపు శ్రీకంఠమల్లేశు వరముచేత
నెఱింగవిత్వంబు జెప్పగా నేర్చుదాన, (మొ.అ : 48)

దేశీయ పదాలు, తెలుగు పదసంపద, సంస్కృత పదాలు, సంధులు, పండితుల శబ్దజాలం, శైలులు, రీతులు, ప్రబంధ నిర్మాణం, సమాసాలు, అర్థగ్రహణశక్తి వంటి భాషా అంశాలతో పాటు భావం, రసం, చమత్కారం, కవిత్వ పరిపక్కత వంటి సాహిత్య గుణాలు కవికి అవసరిమని చెప్పాడు. అలాగే వర్ణాలు, విభక్తులు, ధాతువులు, అలంకారాలు, ఛందస్సు లక్షణాలు కూడా కవిత్వ సంపదలో భాగమని కానీ ఇవేవి తెలియపోయినా, గోపవరపు శ్రీకంఠమల్లేశుని అనుగ్రహంతో తాను కవిత్వం నేర్చుకున్నానని చెప్పి తన తన కావ్యాన్ని ఎలా రాశాడో వివరించాడు.

ఆ॥. తేనె సోక నోరు తీయన యగు రీతి
దోడ నర్థ మెల్ల దోచకుండ
గూఢ శబ్ధములను గూర్చిన కావ్యమ్ము
మూగ చెవిటివారి ముచ్చటగును (మొ.అ. 48)

ఇందులో కవిత్వ స్వరూపాన్ని స్పష్టంగా నిర్వచించాడు. తేనె స్పర్శతో నోరు తీయనగునట్లు, కవిత్వం కూడా పాఠకునికి సహజంగా, మాధుర్యంతో అనుభూతి కలిగించాలి. భావం స్పష్టంగా, అర్థమయ్యే విధంగా వ్యక్తమవడం కవిత్వానికి ముఖ్య లక్షణంగా పేర్కొన్నాడు. గూఢార్థములతో, క్లిష్ట పదాలతో నిండిన కవిత్వం పాఠకునికి అర్థమవ్వదని, అలాంటి రచన మూగ చెవిటివారి సంభాషణలతో సమానమని చెప్పాడు. కవిత్వంలో సౌలభ్యం, స్పష్టత రసపూర్ణత అవసరమని పాల్కురికి సోమనాథుడు అభిప్రాయాన్ని బలపరిచాడు.

ఛందశాస్త్రంలో పద్యాలు వృత్తాలు, జాతులు, ఉపజాతులు అని మూడు రకాలుగా ఉన్నాయి. వృత్తాలు సంస్కృతం ప్రభావంతో తెలుగులోకి వచ్చాయి. జాతులు, ఉపజాతులు దేశీయమైనవి. విన్నకోట పెద్దన తన కావ్యాలంకారం చూడామణిలో జానపదుల్లో దంపుడు పాటల్లో తరువోజ ఛందస్సు ఉందని చెప్పారు. పాల్కురికి సోమనాథుడు ఆ తరువోజ ఛందస్సులోని నాలుగు పాదాలలో రెండు పాదాలు తీసుకొని పాడుకోవటానికి వీలుగా ఉండేలా ప్రాసయతి ద్వారా అనుప్రాస సౌందర్యాన్ని తేవడం. ప్రాస లేదా యతికి ఐచ్ఛికతను చెప్పటం, గణానికో పదంలాగా ఉండకుండా గణంలో స్వేచ్ఛ చూపటం, గమన వైవిధ్యం కలిగించటం, యతిని విచ్ఛేదంగా కాకుండా సద్రుశాక్షర నిబద్ధం చేయటం అలాగే గేయంలో లేని ద్వితీయాక్షరప్రాసను ఇతర పద్యాలలాగా నిక్షేపించటం ద్వారా తెలుగు సాహిత్యంలో ద్విపద ఛందస్సు ద్వారా దేశి కవిత్వానికి సాహితీ గౌరవం తీస్కొనివచ్చాడు. పాల్కురికి సోమనాథుడు మార్గ కవిత్వం పండితులకు మాత్రమే అర్థమౌతుంది. సామాన్యులకు కూడా చదుకోవటానికి, పాడుకోవటానికి వీలుగా తన బసవ పురాణం, పండితారాధ్య చరిత్రలో ద్విపద ఛందస్సు ద్వారా అందరికి అర్థమయ్యేలా రాయటమే, కాకుండా తన కాలంలోని భక్తుల కథలు తీసుకొని సమకాలిన అంశాలు చెప్పటం ద్వారా దేశి సాహిత్యానికి సాహిత్య గౌరవం లభించింది. పండితారాధ్య చరిత్రలో మల్లికార్జున పండితుని శిష్యులు తుమ్మెద పదములు, ప్రభాత పదములు, వెన్నెల పదములు, వాలేశు పదములు, నివాళి పదములు, గొబ్బి పదములు, సంజ వర్ణన, మరిగణ వర్ణన పదములు పాడుతూ వెలనాటి చోడుని సభకి వెళ్ళారని రాశాడు. అలాగే ఆనంద గీతములు, శంకర గీతములు శంకర గీతములు, చారు గీతాలు చారు గీతాలు, కోలాట పాటలు, చాగు భళాలు అలాగే దేశిమార్గమునకు చెందిన నాటక ప్రదర్శనలు, గద్యలు, రగడలు వంటి దేశియ కవిత్వాన్ని పండితారాధ్య చరిత్రలో తెలియజేశాడు.

**దేశి సాహిత్యం – పరిణామ వికాసం :**

నాచన సోమనాథుడు తన వసంత విలాసంలో జాజర పాటలు పేర్కొన్నాడు. వసంత వేడుకలు ఈ జాజర పాటలకు ప్రత్యేక ఆదరణ కలదు.

ది॥. వీణాగానం వెన్నెల తేట
రాణమీరగా రమణుల పాట
పేరు చెప్పిన పిన బ్రాహ్మణు వీట
జానలు మెత్తురు జాజర పాట (అ. పీ. : 77)

ఈ పాటలను వసంతోత్సవం పండుగ సందర్భంగా పల్లెటూర్లలో ఇప్పటికీ పాడుతున్నారు.

తాళ్లపాక కవులు వైష్ణవ మత వ్యక్తికి ఎన్నుకునే పద్ధతి దేశీయ కవిత్వంలో భాగమైనది. శివ కవుల మార్గాన్ని అన్ని

విధాలుగా అనుసరిస్తూనే దేశీ కవిత్వానికి సంకీర్తన రూపంలో అందించారు తాళ్లపాక కవులు. సంకీర్తనలు, ద్విపద కావ్యాలు, శతకాలు, ఉదాహరణము, వచనము, రగడ, మంజరి మొదలైన ప్రక్రియలో సాహిత్యాన్ని సృష్టించారు. తాళ్లపాక అన్నమయ్య శృంగార, ఆధ్యాత్మి సంకర్తీనలను మాత్రమే రాసి ఉంటే ప్రజలకు చేరువ అయ్యేవాడు కాదు. జోల పాటలు, ఉయ్యాల పాటలు, తలుపు దగ్గర పాటలు, మేలుకొలుపు పాటలు, తుమ్మెద పదాలు, మంగళ హారతులు మొదలైన దేశీయ పదాలు చెప్పటం. అలాగే ఆధ్యాత్మికతను వృత్తులకు అన్వయించి చెప్పే నేర్పు, భావుకత అన్నమయ్యను ప్రజలకు దగ్గర చేశాయి.

పొత్తుల పాపమనేటి పోడు నఱికి వేసి
చిత్త మనియెడు చేను చేనుగా దున్ని
మత్తిలి శాంతమనే మంచివాన పదనున
విత్తు దురు హరిభక్తి వివేకులు
వేమరు వైరాగ్యమనే వెలుగు వెట్టి
దోమటి నాచారవిధుల యెరువులు వేసి
నోముచున్నారు జ్ఞానపు బైరుద్యోగ జనులు (తె.దే : 322)

వంటి కీర్తనలు ఆధ్యాత్మిక సంపదనే కాదు, దేశీయ వ్యవసాయ చైతన్యాన్ని కళ్ళముందు నిలుపుతాయి.

అలాగే శ్రీనాథుడు కూడా తన ద్విపద క్రీడాభిరామంలో జాజర పాటలు, జక్కుల పాటలు, పరశురాముని పాటలు, ఏకవీరాదేవి పాటలను పేర్కొన్నారు. పోతన భాగవతంలో గోవిందుని పాటలు, కొఱవి గోపరాజు వెన్నెలగుడి పాటలు, తాళ్లపాక కవుల పదములు, సంకీర్తనలు, ఏలలు, గొబ్బిళ్ళు, చందమామ పాటలు, అర్ధ చంద్రికలు, దామెర్ల వెంగళ భూపాలుడు తన బహుళాశ్వర చరిత్రలో జాజర పాటలు, దవళములు, కళ్యాణ పాటలు పేర్కొన్నాడు. పాలవేకరి కదిరీపతి శుకసప్తతిలో సువ్వాలు పదాలు, దవళాలు, ఏల పదములు, రాట్నము పాటలు, గొబ్బిళ్ల పాటలు, పరశురాముని పాటలు తెలియజేశారు. దక్షిణాంధ్ర యుగంలోని రాఘునాథ నాయకుడు, విజయ రాఘవ నాయకుడు, రామ భద్రాంబ, కృష్ణాజి పద కవితలు, యక్షగానాలు మొదలైన దేశి ప్రక్రియలు రచించారు. కంచెర్ల గోపన్న పదాలు. క్షేత్రయ్య మువ్వ గోపాల పదాలు, త్యాగయ్య కీర్తనలు, ఎలకూచి బాల సరస్వతి, కంకటి పాపరాజు, గోగులపాటి కూర్మనాథ కవి మొదలైన వారి పదాలు, అప్పకవి లాలి, దవళయులు, సువాల, పెండ్లి పాటలు మొదలైనవి, కస్తూరి రంగకవి ఆనంద రంగరాట్ఛందంలో రాట్నములు, ధవలము, హారతి పాటలు, జోల పాటలు, ఏల పాటలు శోభనములు, గొబ్బిళ్ళు వంటి పాటలు తెలుగు సాహిత్యంలో దేశి కవిత్వానికి మార్గాన్ని నిర్ధేశించాయి. సంస్కృత ప్రభావంతో తెలుగులోకి ఎన్ని ప్రక్రియలు వచ్చినప్పటికీ అందులో అక్కడక్కడ మన కవులు దేశీయ సాహిత్యానికి సంబంధించిన విషయాలు నిక్షిప్తం చేస్తూ తమ రచన ద్వారా మధురమైన సాహిత్యాన్ని మన సమాజానికి అందించారు.

దేశీ కవిత్వం ప్రత్యేకమైనది అని నిరూపించడానికి వస్తువు, ఛందస్సు, భాషను ప్రధాన కారణాలు కనిపిస్తాయి. వర్ణనలలో కూడా దేశీ కవిత ప్రత్యేతకను చెప్పే అష్టాదశ వర్ణనలు ఉండాలన్నది సోమనాథుడు కంటే ముందే ఒక సంప్రదాయం ఉంది. అయితే ఈ అష్టాదశ అనే విషయంలో ఏ వర్ణనలలో ఏవి అని చాలా బోధాలు ఉన్నాయి. అయితే సోమనాథుడు కంటే ముందే ఒక సంప్రదాయం ఉంది. అయితే ఈ అష్టాదశ అనే విషయంలో ఏ వర్ణనలలో ఎఓ ఏవి అని చాలా బేధాలు ఉన్నాయి. అయితే సోమనాథుడు తీసుకున్న కథ, వస్తువు, పాత్రలు దేశీయమైనవి కావడం వలన గ్రామీణ చైతన్యంతో కూడిన వర్ణనలు కనిపిస్తాయి.

ద్వి॥. కొక్కొరో కుర్రని కూయవమొన్న
గ్రక్కున గాలార్చి కంఠంబు విచ్చి
జలజలా రెక్కలు సడలించి నీల్గి
తొలికోడి కనువిచ్చి నిలిచి మైనం
నిక్కించి మెడసాచి నిక్కిమున్సాచి
ముక్కున నీకెలు చక్కొల్పి కడుపు (తె.దే : 322)

అని కోడి వర్ణన కనిపిస్తుంది. అలంకారశాస్త్రంలో పక్షివర్ణన అనే అంశం గురించి ఉంటుంది. కానీ ఏ పక్షి గురించి అనేది ఉండదు. అందువల్ల వర్ణించేందుకు ఎంచుకున్న వస్తువును బట్టి దేశీయతను పాటించవచ్చు. కానీ వర్ణనలలో మార్గ, దేశీ అన్న భేదం ఉండదు. వర్ణనలలో కవి ప్రతిఫలింప చేసిన దేశీయతను బట్టి వర్ణనలలో దేశి కవిత్వాన్ని గుర్తించవలసి ఉంటుంది.

**ముగింపు :**

తెలుగులో దేశీ కవిత్వం ప్రాచీన సాహిత్యంలో పాల్కురికి సోమనాథునిలో మొదలై ఆధునికయుగంలో వికసించింది. గురజాడ అప్పారావు గేయాలు, గీతాల ద్వారా కొనసాగిన మార్గం. ఒకవైపు ప్రజా సాహిత్యంగా ప్రసిద్ధమైన పాటలు మరొకవైపు దేశీ కవిత ఉద్యమాన్ని అంతర్లీనంగా ముందుకు తీసుకెళ్లాయి. సాహిత్యంలో దేశీయతను ప్రతిఫలించడం మాత్రమే కాకుండా వస్తువు, భాష, ఛందస్సు, భావం, రీతి వంటి అనేక అంశాలలో దేశీ కవిత్యోద్యమం విలసిల్లింది. మొత్తం తెలుగు సాహిత్యంలో దేశీ కవిత్వం ద్విపద కావ్యాలు, శతకం, సంకీర్తనలు, ఉదాహరణలు, వచనం, రగడ, మంజరి, పాటలు, గేయాలు మొదలైన ప్రక్రియలలో సాహిత్యాన్ని సృష్టించారు.

**సంకేత పదసూచి :**

తే = తెలుగులో కవిత్యోద్యమాలు
దే = దేశి కవిత్యోద్యమం
మొ = మొల్ల రామాయణం
అ = అవతారిక
అ = అన్నమాచార్య చరిత్ర
పీ = పీఠిక
కు = కుమార సంభవం

**ఉపయుక్త గ్రంథసూచి :**


1. నాగయ్య జి. (2019), తెలుగు సాహిత్య సమీక్ష (సంపుటం 1, 2), హైదరాబాద్ : నవ్య పరిశోధక ప్రచురణలు.
2. యాదగిరి కె, (2016), తెలుగులో కవిత్యోద్యమాలు : హైదరాబాద్ : తెలుగు అకాడమి.
3. సుందరం ఆర్వియస్(1970), తెలుగు సాహిత్యములో దేశి కవిత, నెల్లూరు : మానస సరోవర ప్రచురణలు.
4. ప్రభాకర శాస్త్రి వేటూరి (2008), అన్నమాచార్య చరిత్ర పీఠిక, తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానములు.
5. మృత్యుంజయరావు జొన్నలగడ్డ (1994), నన్నేచోడదేవకృత, కుమార సంభవము, హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.
6. మొల్ల ఆతుకూరి (2017), రామాయణము, హైదరాబాద్ : ఎమెస్కో బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఉమ్మడి ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల మాండలికాలు - సామ్యభేదాలు



గుర్రపు శ్రీకాంత్
పరిశోధక విద్యార్థి. తెలుగు అధ్యయన శాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం , నిజామాబాద్.
ఫోన్ : 7981005143. మెయిల్ ఐడి : gurrapusrikanth33@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ప్రజల వాడుకలో ఉన్న భాష ఎప్పుడూ మారుతూనే ఉంటుంది. "బారా కోసావార్ భాషా బదల్ తీ" అని మరాఠీ సామెత. ప్రతి పన్నెండు కోసులకు అంటే ప్రతి ఇరవై నాలుగు మైళ్ళకు భాష మారుతూ ఉంటుంది అని దీని అర్థం. భాషా వ్యవహారంలో కనిపించే భేదాలను బట్టి తెలుగు దేశాన్ని నాలుగు ప్రధాన భాష మండలాలుగా విభజించారు. తెలంగాణ ప్రాంతంలోని తెలుగు మాండలికమును ఉత్తరమండలంగా గుర్తించారు. తెలంగాణ ప్రాంతంలోని భాషను పరిశీలించినట్లయితే ఇక్కడి జిల్లాలలో పదజాలంలోనూ, అర్థంలోనూ, ఉచ్చారణలోనూ, వ్యాకరణంలోనూ తేడాలు కనిపిస్తాయి. ఒకే భాషకు చెందిన ఈ భేదాలను మాండలికాలు అంటారు. నా వ్యాస సౌలభ్యం కోసం కేవలం ఉమ్మడి ఆదిలాబాద్ నల్గొండ జిల్లాల్లోని వాడుక పదాలను మాత్రమే పరిశీలిస్తున్నాను.

**కీలక పదాలు :**

ప్రామాణిక పదం, తెలంగాణ పదం, వర్ణం, పదం, మాండలిక పదాలు.

**ప్రవేశిక :**

ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో ఉన్న వ్యవహార భాషను గమనించినట్లయితే వర్ణ ఉచ్చారణలో సామ్యాలు, భేదాలున్నాయి. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్ ఉంటే, దక్షిణ తెలంగాణలో నల్గొండ ఉన్నది. ఆదిలాబాద్ కు మహారాష్ట్ర సరిహద్దు వల్ల ఇక్కడి భాషపై మరాఠీ ప్రభావం కలదు. కానీ నల్గొండకి మరో భాష ప్రభావం ఉన్న స్థితి భౌగోళికంగా కనిపించదు.

**విషయ విశ్లేషణ :**

గత యాభై సంవత్సరాలుగా పుస్తక భాషను పరిశీలించినప్పుడు ఏకీకృత భాషా విధానం కనబడుతుంది. దీన్ని

అనుసరించి ప్రామాణిక పదాలను, తెలంగాణలో సాధారణంగా అన్ని జిల్లాలకు దగ్గరగా ఉచ్ఛరించబడుతున్న పదాలను తెలంగాణ పదాలుగా తీసుకున్నాను.

**సామ్యాలు**

**వర్ణ విభాగం :**

వర్ణం అనగా అర్థభేదక సమర్థాలైన ధ్వనిని వర్ణం అంటాం. వర్ణ విభాగంలో మార్పులను పరిశీలించినప్పుడు ఈ కింది విధమైన మార్పులు, లోపాలు కనబడుతున్నాయి.

**మార్పులు :**

చ>స గా మార్పు : ఈ రెండు జిల్లాల ప్రజల వ్యవహారంలోపదమధ్య,పదాదిచ కారం స కారం గా ఉచ్ఛరించబడుతుంది. ఉదాహరణ విశ్లేషిస్తాను.

| ప్రామాణిక పదం | తెలంగాణ పదం | ఆదిలాబాద్ | నల్గొండ |
|---|---|---|---|
| లేచిన | లేసిన | లేసిన | లేసిన |
| చదువు | సదువు | సదువు | సదువు |
| చుట్టూ | సుట్టు | సుట్టు | సుట్టు |
| చేపలు | శాపలు/ చాపలు | శాపలు | చాపలు |

**ర>లగా మార్పు** : ఈ రెండు జిల్లాల ప్రజల వ్యవహారంలో పదాంత, పడమధ్య ర కారం ల కారం గా వ్యవహరించబడుతుంది. ఉదాహరణ విశ్లేషిస్తాను.

| ప్రామాణిక పదం | తెలంగాణ పదం | ఆదిలాబాద్ | నల్గొండ |
|---|---|---|---|
| అదురు | అదలు | అదలు | అదురు |
| ఎవరు | వొల్లు/ ఎవలు | వొల్లు | ఎవలు |
| బాగున్నార | మంచిగున్నర | మంచిగున్నల | బాగున్నార |
| కరివేపాకు | కల్యామాకు | కల్యామాకు, కల్యాపాకు | కర్యాపాకు/ |

**లోపాలు :**

పదాది 'వ'కార లోపం : ఈ రెండు జిల్లాల ప్రజల వ్యవహారంలో పదాది వ కారం లోపిస్తుంది. నల్గొండ జిల్లా ప్రజల వ్యవహారం లో వ కారం కొన్ని చోట్ల లోపించదు.

| ప్రామాణిక పదం | తెలంగాణ పదం | ఆదిలాబాద్ | నల్గొండ |
|---|---|---|---|
| వచ్చారు | అచ్చిర్రు/ అచ్చిన్రు | అచ్చిల్లు/ అచ్చిన్లు | వొచ్చిర్రు/వొచ్చిన్రు |
| వస్తుండు | అస్తుండు | అత్తుండు | వస్తుండు |
| వేషం | ఏశం | ఏశం | ఏశం |
| వేరుపడ్డరు | ఎరుపడ్డరు/అదాలవడ్డరు | ఎరబడ్డరు,అదాలవడ్డరు | ఎరపడ్డరు/వేరుపడ్డరు |

**భేదాలు**

**వర్ణ విభాగం :**

వర్ణసమీకరణం (స్త > త్త) ఆదిలాబాద్ ప్రజల వ్యవహారంలో అపదాదిపదం లో స కారం లోపించి త కారం ద్విత్వం గా ఉచ్ఛరించబడుతుంది.ఉదాహరణకువస్తుండుగఅత్తుండు, చేస్తంగచేత్తం,ఇస్తేగఇత్తె,మస్తుగమత్తు గా వ్యవహరిస్తారు.ఈ వ్యవహారం నల్గొండ లో ఉండదు.

**పద విభాగం :**

**క్రియారూపాలు** : ఆదిలాబాద్ లోని ముధోల్, భైంసా ప్రాంతల వ్యవహారంలో వర్తమాన సమాపక క్రియ ప్రథమ పురుష ఏకవచనం అంతంలో ఉపయోగించే ధాతువులకు టిండు ప్రత్యయంగా వస్తుంది. ఉదాహరణకు రాస్తుండు > రాయటిండు, తింటుండు > తినాటిండు. మధ్యమ పురుష ఏకవచనంలో అపదాది న కారం, పదాంత ఉత్వం లోపించి ట కారం ఆగమంగా వస్తుంది. ఉదాహరణకు రాస్తున్నవు > రాయాట్నవ్, తింటున్నవు > తినాట్నవ్. భూతకాల సమాపక క్రియ ప్రథమ పురుష ఏకవచన అంతంలో తాలవ్యీకరణం (యడాగమం) జరుగుతుంది. ఉదాహరణకు అన్నాడు > అనాట్య/అనాటుండ్య, తిన్నాడు > తినాట్య/తినాటుండ్య. సమాపక వర్తమాన, భూత, భవిష్యత్ క్రియల ప్రథమ, మధ్యమ పురుష బహువచన రూపాల్లో పురుష ప్రత్యయంగా 'రు 'బదులు 'లు/ల్లు'ను ఆదిలాబాదు వ్యవహారంలో వాడుతున్నారు. ఉదాహరణకు "రాస్తుంరు > రాత్తుల్లు, అన్నారు > అన్నలు, వస్తారు > అత్తలు".

**ప్రార్థనాద్యర్థకం** : పిల్చు, కలియు, లేచు, ఇచ్చు వంటి ధాతువులకు బహువచన ప్రార్థనార్థకాల్లో ఆదిలాబాదు జిల్లాలో అండితో పాటు ఉండి, ండ్రి, న్రి, న్లి రూపాలు కనిపిస్తాయి. ఉదాహరణకు పిల్వండి, దున్నుండి, తెల్సుకొండ్రి, కల్సుకొన్రి, వినున్లి. ఆదిలాబాదులోని ఖనాపూర్, ముదోల్, బోథ్ లలో పిల్వున్లి, కలవున్లి వంటి పదాలలోని వ కారం లోపిస్తుంది. ఉదాహరణకు పిలున్లి, కలున్లి గా వ్యవహరిస్తారు. నల్గొండ జిల్లా ప్రజల వ్యవహార ప్రార్థనార్థ పదాల్లో ధాతువులకు ండ్రి వస్తుంది.

**ఉదాహరణకు**

తినుండ్రి, చేయుండ్రి, పిల్వండ్రి.

**వ్యతిరేక ప్రార్థనాద్యర్థకం :**

ఆదిలాబాద్ జిల్లా ప్రజల వ్యవహార వ్యతిరేక ప్రార్థనాద్యర్థక పదాలలో అక ప్రత్యయం ధాతువుకు ప్రత్యయంగా చేరుతుంది. ఉదాహరణకు పిల్వకు/పిలకు, కల్వకు/కలకు. నల్గొండ జిల్లా ప్రజల వ్యవహార వ్యతిరేక ప్రార్థనాద్యర్థక పదాలలో వద్దు, గాకు, వాకు అనే ప్రత్యయలు ధాతువులకు ప్రత్యయాలు గా చేరుతాయి.ఉదాహరణకు తినొద్దు, ఎక్కొద్దు, వాగబాకు, రావాకు, తినగాకు.

**పదజాలం:**

**ఈ రెండు జిల్లాల్లోని ఏకార్థక మాండలిక పదాల భేదాలు :**

| **ఆదిలాబాద్** | **నల్గొండ** |
|---|---|
| అవ్వ | అమ్మ |
| చిన్నమ్మ | కక్కమ్మ |
| మస్తు, లవ్, బగ్గ | శానా, లెస్స |

| | |
|---|---|
| కైకిలి | కూలీ |
| పంతులు | అయ్యగారు |
| తక్కబిళ్ళ,మెత్త | మెత్త,దిండు |
| కాపాయం,జమ, పోగు | కూడబెట్టడం,పొదుపు |
| పైసలు/కొత్తలు / | డబ్బులు / పైసలు |
| బూరెలు | భక్ష్యాలు/ బచ్చాలు |
| రత్నపూర్ గడ్డ | మోరంగడ్డ |
| గోరు చిక్కుడు కాయ | గోకరకాయ |

**ముగింపు :**

తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర జిల్లా అయిన ఉమ్మడి ఆదిలాబాద్ మరియు దక్షిణ జిల్లా అయిన ఉమ్మడి నల్గొండ జిల్లాల వ్యవహారిక భాషను పరిశీలించినప్పుడు ఈ రెండు జిల్లాల ప్రజల వ్యవహార భాషలో సామ్యాలు భేదాలు ఉన్నాయి. ప్రామాణిక భాషతోపోల్చితె ఆదిలాబాద్ కంటే నల్గొండ జిల్లాకు ఎక్కువ సామ్యాలు ఉన్నట్లు తెలుస్తున్నది.మరియు తెలంగాణ తెలుగు భాషా పదజాలం నల్గొండ కంటే ఆదిలాబాద్ లో ఎక్కువ వ్యవహారం లో ఉంది.అన్య భాష ప్రభావాలు, ఆధునికత సంతరించుకుంటున్నప్పటికీ ఈ మాండలికాలు వాటి ప్రాంతీయ భాష విలక్షణాలను కాపాడుకుంటున్నట్లుగా కూడా మనం గమనించగలం.

**ఆధార గ్రంథాలు :**


1. కృష్ణమూర్తి, భద్రిరాజు.1985, తెలుగు భాషా చరిత్ర, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, నాంపల్లి, హైద్రాబాద్.
2. ప్రతాపరెడ్డి, జె.2007, తెలుగు మాండలికాలు నల్గొండ జిల్లా, తెలుగు అకాడమి, హైద్రాబాద్.
3. రాధాకృష్ణ, బూదరాజు.1985, తెలుగు మాండలికాలు ఆదిలాబాద్ జిల్లా, తెలుగు అకాడమి, హైద్రాబాద్.
4. రెడ్డి శ్యామల, వై. 2007, ప్రసిద్ధ తెలుగు నిఘటువులు- లక్షిత ప్రయోజనాలు, భార్గవ్ పబ్లికేషన్స్, హైద్రాబాద్.
5. శ్రీహరి, రవ్వా.1988, తెలంగాణా మాండలికాలు కావ్యప్రయోగాలు, తెలంగాణ సారస్వత పరిషత్తు, హైద్రాబాద్.
6. శ్రీహరి, రవ్వా.1993, నల్గొండ జిల్లా ప్రజల భాష, పతంజలి పబ్లికేషన్స్, హైద్రాబాద్.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# కొడంగల్ మండలంలో స్త్రీ  జానపద గేయాలు వైవిధ్యం



బంటు నర్సిములు
పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కొడంగల్ వికారాబాద్ జిల్లా.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాసంగ్రహం :**

తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాదు జిల్లాకు చెందిన కొడంగల్ ఒక చారిత్రక, రాజకీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతం. కర్ణాటక సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతం వ్యవసాయానికి, సంస్కృతికి మరియు రాజకీయ ప్రముఖులకు ప్రసిద్ధి చెందింది. కొడంగల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైనది. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొడంగల్ పట్టణంలో కొలువైన శ్రీ మహాలక్ష్మీ వెంకటేశ్వర స్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయాన్ని "పేదల తిరుపతి"గా పిలుస్తారు.

కోడంగల్ మండలంలోని ప్రధాన గ్రామాలలో అంగడి రాయచూర్, అన్నారం, అప్పాయిపల్లి, చిన్న నందిగామ, చిట్లపల్లి, గండ్లేపల్లి, హస్నాబాద్, ఇందనూర్, కస్తూరుపల్లి, నాగారం, పర్సాపూర్, పెద్ద నందిగామ, ప్యాలమద్ది, రావలపల్లి, రుద్రారం, టేకులకోడ్, ఉడిమేశ్వరం, మరియు ఉప్పరపల్లి వంటివి ఉన్నాయి. ఇవే కాకుండా, కొండారెడ్డిపల్లి, లక్ష్మీపల్లి, పాత కోడంగల్ వంటి చిన్న పంచాయతీలు కూడా ఇక్కడ ఉన్న రెవెన్యూ గ్రామాలలో భాగం. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో స్త్రీల జానపద గేయాల్లో వైవిధ్యాన్ని వివరించడమే ఈ  వ్యాస ఉద్దేశం.

జనపదం అనగా పల్లె ప్రజలు. పల్లెల్లో అలరారు కళలను జానపద కళలు అంటారు. పల్లెలనుంచి, సామాన్యుల నుంచి పుట్టిందే జానపద సాహిత్యం. అమ్మ లాలిపాట బిడ్డ ఆకలిని మరిపిస్తుంది, జోలపాట నిద్ర ఒడిలోకి చేరుస్తుంది, పాటకున్న శక్తి అటువంటిది. కష్టజీవుల మనుసుల నుంచి పుట్టినవే జానపద కళలు. పల్లెల్లో ఆటలకు, పాటలకు విడదీయలేని బంధం ఉన్నది. ఇక్కడి సాహిత్యం ప్రజాసాహిత్యం. ఇక్కడ కళలు ప్రజాకళలు. పాటలు,

గేయాలు, కథలు మొదలైనవి అపారమైన సారస్వతము అనేక కళారూపాల్లో వైభవాన్ని పల్లె ప్రజల నాలుకల మీద నాట్యమాడుతాయి, అవే జానపదకళలు. జానపద కళలు అతి ప్రాచీనమైనవి. మానవుల యొక్క అనుభూతులకు, మానసిక చైతన్యనికి, విజ్ఞాన, వినోదాలకు, జాతి సంస్కృతికి, వారసత్వానికి, ఆనందోత్సాహాలకు ప్రతీకలై నిలిచాయి. శ్రమను మర్చిపోయేందుకు పుట్టిన జానపద కళలు అన్ని కళాలకు పునాదులై, అగ్రభాగాన నిలిచి, సామాజిక రుగ్మతలను నిర్మూలించడంలో కూడా ఎంతో ప్రాధాన్యతను సంత రించుకున్న జానపదకళలు. అందులో కొడంగల్ మండలంలోని గ్రామాల్లో స్త్రీల జానపద గేయాలను పరిశీలించడం జరిగినది.

**Keywords :**

జానపద సాహిత్యం, సంస్కృతి-సంప్రదాయాలు, సామెతలు, పొడుపుకథలు, పారమార్థిక గేయాలు, కుటుంబ వ్యవస్థ, శ్రమదోపిడి, మానవీయ విలువలు, స్త్రీల అలంకరాలు.

**ప్రవేశిక :**

కొడంగల్ మండలం తెలంగాణ ప్రాంత ప్రజల తరతరాల జీవన విధానానికి ప్రతిబింబంగా నిలిచింది. జానపద సాహిత్యం. జానపదం అంటే పల్లెటూరు, జనపదంలో జీవనం సాగించేవారు జానపదులు. జానపదుల సంగీత, నాట్య, కళారూపాల ప్రదర్శనల యొక్క సమూహార రూపమే జానపద సాహిత్యం, జానపదులు ఉపయోగించే కథలు, సామేతలు, పొడుపుకథలు, జాతీయాలు, గేయాల ద్వారా జానపదం మౌఖిక ప్రచారంతో విస్తృతంగా వ్యాప్తి చెందింది. జానపద సాహిత్యం అంతా వారి కళలు, భాష, పండుగలు, విశ్వాసాలు, సంస్కృతి మొదలగు జానపదుల ఆచార వ్యవహారాలలో ఇమిడివుంది.

జానపదులు వారి జీవితానుభవాలను, సుఖాలను దుఃఖాలను కూడా పాటల ద్వారా తెలియచేస్తారు. జానపద సాహిత్యంలో స్త్రీలకు సంబంధించిన అనేక సందర్భాల ఆధారంగా స్త్రీల పాటలు వ్యాప్తి చెందాయి. మన తెలుగు సంస్కృతికి జీవనాడిగా వున్నటువంటి జానపద పాటలలో స్త్రీల పాటలు ప్రధానమైనవి. అటువంటి స్త్రీల పాటలు ప్రస్తుత మన సమాజ పరిస్థితులలో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. సాంకేతికరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో కనుమరుగవుతున్న స్త్రీల పాటలను, స్త్రీల పాటలను, వాటి ప్రాధాన్యతను తెలియజేయడమైనది.

**కొడంగల్ మండలం స్త్రీల జానపద గేయాలు – విశ్లేషణ :**

మానవ జీవనంలో కుటుంబవ్యవస్థకు అత్యంత ప్రాధాన్యం ఉంది. కుటుంబ వ్యవస్థకు స్త్రీలు పట్టు కొమ్మలని చెప్పవచ్చు. ఒక కుటుంబంలో స్త్రీ తల్లిగా, భార్యగా, చెల్లిగా, అక్కగా, అత్తగా, మేనత్తగా అమ్మమ్మగా, నానమ్మగా, వదినగా, తోటి కోడలుగా, వియ్యపురాలిగా అనేక పాత్రలు పోషిస్తోంది. ఒక కుటుంబం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లాలంటే స్రీ తన ధర్మాన్ని చక్కగా పోషించినప్పుడే అది సాధ్యమవుతుంది. స్త్రీల గేయాలలో ఎన్నో కుటుంబ విలువలు దాగి ఉన్నాయి. స్త్రీలు కుటుంబ జీవనంలో ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి, ఆత్మీయత, ఆదరణ, ఓర్పు, సహనం, శాంతిసామరస్యం, ప్రేమ వినయ విధేయతలు మొదలగు ఈ గేయాలలో ఇమిడి ఉన్నాయి. ఇంట్లో పనులు చేసుకుంటూ పాడే పాటలద్వారా తమ పిల్లలకు మంచి చెడు నేర్పేవారు. అంటే ఈ గేయాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడేవి. తల్లి పాడే జోలపాటలు, లాలి పాటల ద్వారా పిల్లలు, శబ్ద మాధుర్యాన్ని తద్వారా తల్లి ప్రేమను చవి చూస్తారు. ఆ పాటలలో లయ వారికి ఆనందాన్ని కలిగిస్తుంది.

**ఆశ్శీస్సుల పాట :**

జో అచ్యుతానంద జోజో ముకుందా / రావే పరమానంద రామ గోవిందా
రామ లీల మేఘశ్యామ లాలీ, / తామరస నయన దశరథ తనయా లాలీ
ఏడవకు ఏడవకు వెర్రి నాగన్న / ఏడిస్తే నీ కండ్లు నీలాలు కారు

తల్లి బిడ్డకు స్నానం చేయిస్తూ ఆశీస్సులు అందిస్తుంది. అంగరక్ష, ఆదిరక్ష, చిన్ని నా అబ్బాయికి శ్రీరామరక్ష. పెండ్లి వేడుకలలో పాడే పాటలలో ఇరుపక్షాలవారి కోరికలు బలాబలాలు కవితా వస్తువులు. తమ పిల్ల కలిగిన కుటుంబమున చేరాలని అందరూ కోరుకుంటారు. "అల్ల పూరే వారు పిల్లనడిగేరు, పిల్ల నాని రూపు రేఖలున్నాయి. ఏటేట పండేటి భూములున్నాయి. ఊరి పొలి మేరలో తోటలున్నాయి.

చుటూకొల్లారంపు మిద్దెలున్నాయి. / కుబ్జవారికి మంచి సేద్యపు భూములు ఉన్నాయి
మన పిల్లకు తగ్గ ఈడుజోడేను. / కన్నె నిస్తామని కబురంపుదాము"

అని ఆశపడతారు. ఇక వరుడు వైపు

శ్రీరామ చింతల్ల పండు పండింది / చూచిరావే సీత కోసుకెలదామె
బోర్రెల్ల వారింట్ల కన్య పుట్టింది / చూచి రావే లక్ష్మి చేసుకొందామె

రాములమ్మా 52, అప్పాయిపల్లి గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా.

అని కోరుకుంటారు. వివాహ వేడుకలలో కట్నాల పాట, పెళ్ళి నలుగు పాటలు, దంపుడు పాటలు, వదిన మరదళ్ల పాటలు, అప్పగింతల పాటలు, వియ్యపురాలిని మేలుకొలిపే పాటలు, మంగళహారతి పాటలలో ఆనాటి ఆచార వ్యవహారాలు కొంత హాస్యం తొంగిచూస్తుంది. ఈ పాటల వల్ల పెళ్లి వారిలో కొత్తదనం పోయి, బంధుత్వం బలపడుతుంది. స్నేహానురాగాలు వెల్లివిరుస్తాయి.

**కట్నముల పాట :**

సువ్వి సువ్వి రామచంద్ర / సువ్వి సువ్వి కోల్సిసాంద్ర
సువ్వి సీతమ్మ మాకు శుభములమ్మ / గాదైన పసిడి రాకళ్లు పట్టుకొని రాజనములు
కుందెనందు నిండు నుంచి కట్నములు / దంచిరవుడు, కంద రదనలెంతో వింత -
కుదురుచుండగా....

పూణ్యావతి 56, కస్తూరుపల్లి గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా.

ఈ పాటలో ఆంగిక, వాచిక, అభివ్యక్తీకరణ స్త్రీల మనో సౌందర్యాన్ని తెలుపుతాయి.

**నలుగు పాటలు :**

నలుగుగిడ రారే నలినాక్షులారా /నలిననాబునకు నవ మోహనాగునకు
నలుగుకు రారా నీవు నవనీతచోరా, వేగరారా / దేవ వేణుగోపాలా

మైసయ్య 62, నాగారం, గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా

- అని నలుగు పెడతారు. వధూవరులకు నలుగు పెడుతూ పాడే పాటలలో ప్రేమ, ఆత్మీయత వారిని కుటుంబ జీవన పట్ల సానుకూల దృక్పథం పెంపొందించుకొనే విధంగా ఉంటాయి. వియ్యాలవారిని వధూవరులను గూర్చి పాడే పాటలలో హాస్యముంటుంది. ఎక్కడ దొరికినాడమ్మ ఈ పెండ్లి కొడుకు

**ఉదా :**

అడ్జెడు మానెడు పోసినాము / అరిసరైనా వండినాము
అంగుడైనా జూపడాయె / అర మొగము పెళ్ళికొడుకు
వియ్యపు రాలిని హాస్యమాడుతూ..

కృష్ణమూర్తి 65, ఉడిమేశ్వరం గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా.

అప్పగింతలపాటల్లో పిల్లలకు తల్లిదండ్రులు కొత్త ఇంట్లో ఎలా ఉండాలో, చెబుతారు.

అత్తగారితో పోరు చేయబోకమ్మ / భర్త మనసు తెలిసి మసలు కోవమ్మ
పెద్దల చిన్నవారిని చేరదీయమ్మ / మన్నించు నీతోటి చేసిన మంకు పోరెల్ల
ఎరుగని అత్తింట్లో చేయబోకమ్మ"

అంకాలమ్మ 69, రుద్రారం గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా.

అంటూ తల్లి పాడే పాటలో, అమ్మాయికి తగిన శిక్షణ లభిస్తుంది. పౌరాణిక పాటలలో పారుజాత పల్లవి, సుభద్ర కళ్యాణము, గంగా గౌరి సంవాదం ప్రసిద్ధమైనది.

**సుభద్ర కళ్యాణం పాటలో :**

పెండ్లి వేడుకలు, చక్కగా వర్ణింపబడినాయి.
శశియు రుక్కిణి సత్యభామయును చెంగి పేరంటములు జేయుచురేల
చెరుకులు తరిగిరి శుభకరంబుగను
జలకమిద్ధరికిని నరుగునను అమర్చె దివ్యాం బరమ్ములు
దివ్య మాలికలు దివ్య భూపాణమ్ములు
దివ్యాంగనములు ధరియిరోయి

నర్సింహ నాయక్ 52, చిన్న నందిగామ గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా.

పారుజాత పల్లవి పాటలో సత్యభామ అహంకారం, రుక్కిని భక్తిభావన చెప్పబడ్డాయి.

కృష్ణుడు ఇంద్ర లోకం నుండి తెచ్చిన పారిజాత పువ్వు రుక్మిణికీయి సత్యభామ కనుక వహించి నారదుడు ఇరువురికి జగడం పెట్ట కృష్ణుడు ఇంద్రుని గెలిచి చెట్టునే పెకలించి సత్యభామ ఇంటి పెరటి చెట్టుగానాదె.

ఈ గేయంలో కృష్ణుడు భక్తికి లొంగుతాడని చెప్పబడింది. పూచిన పువ్వులన్నీ రుక్కిని కడకప్పుడు వెళ్ళే తుద్మదలయి పువులు అన్నీ రుక్మిణి పై వ్రాలి పారిజాతపు చెట్టు సత్యభామ పెరట వేయుటగాని పూచిన పువులు అన్నీ నీపై వ్రాలెగది .... అనుచూ నారదుడు పలురా హస్తములు ముకుళించి నారదునికి కృష్ణునికి మ్రొక్కెను. రుక్మిణీ లేనప్పుడు గోవిందా కృష్ణహరి గోపాలా హరి యనుచు పారిజాతపు పువ్వు మెవరు పాడిన విన్నాను. సతులకు సౌభాగ్యం గల్గును సంతోషమున వుంద్రూ అంటూ ఫలశ్రుతి ఉంది. అన్నాచెల్లెళ్ల అనుబంధం తెలిపే పాటలు ఎన్నో ఉన్నాయి.

ముగ్గురమ్మలతోడ నేబుట్టినాను / నా నడుము మువ్వంచు చీర గోరింది
నలుగురన్నల తోడ నేబుట్టినాను / నా నడుము నల్లంచు చీర గోరింది.
అయిదుగురన్నల తోడ నేబుట్టినాను / నావొళ్లు అద్దాల రవిక గోరింది

రేణుక 60 పర్సాపూర్ గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా.

అని పాడే గేయంలో చెల్లెల కోరికలు అన్నలకు మురిపంగా అడగటం తెలుస్తున్నది. స్త్రీలు అన్నలు రాగానే తమ బాధను చెప్పుకొని, పుట్టింటిని చూసి రావాలని కోరుకుంటారు.

కలవారి కోడలు కలికి కామాక్షి / కడుగుతున్నది పప్పు
కడవలో బోసి / అప్పుడే వచ్చెను ఆమె పెద్దన్న
కాళ్ళకు నీళ్ళిచ్చి కన్నీరు నింపె"

అప్పుడు ఆమె అన్న

ఎందుకు కన్నీరు ఏమి కష్టాలు / తుడుచుకో చెల్లెలా మూడుచుకో కురులు
పెట్టుకో సొమ్ములు కట్టుకో చీరే / చేరి మీ అత్త మామలకు చెప్పి రావమ్మా"

సిద్దయ్య 75, హస్నాబాద్, గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా

అంటారు. ఈ గేయాలలో స్త్రీలకు కుటుంబ మర్యాద పెద్దలకిచ్చే మర్యాద వ్యక్తమవుతున్నాయి. బావమరదళ్ళ పాటల్లో హాస్యం గోచరిస్తుంది.

బావా బావా పన్నీరు
బావను పట్టుకు తన్నేరు

స్త్రీల గేయములో భాష మాండలికమే సామెతలు నుడికారాలతో నిండి ఉంటుంది. కొన్ని పదాలు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి.

**ఉదా :** కడవ, బువ్వ, పెండ్లాము, మక్కువ ,పెక్కు,చేపట్ట, మరుగు, మరుపు, పుస్తె, వేగిరం, మేళం, మెరవణి మొదలగునవి. కొన్ని పాటలలో ఆనాటి వస్తు వర్ణన ఉంది.

కోడలు : కుర్చీ పీటల మీద కూర్చున్న ఓ అత్త
మా అన్నలొచ్చేరు మమ్మంపుతార

అత్త : నేనెరుగ నేనెరుగ నీ మామనడుగు

కోడలు : పట్టె మంచం మీద పడుకొన్న మామ

మా అన్నలొచ్చారు మమ్మంపుతార అని అడుగుతుంది. కుర్చిపీట, పట్టెమంచం ఉపయోగించిన వస్తువులు, ఈ పాటలో వ్యక్తమైనాయి. కొన్ని పాటలలో పల్లెల వర్ణన ఉంది.

పగిడి పళ్ళెంలోన పాదాలుగడిగి / అపరంజి పళ్ళెంలో ఆర్తిపట్టీ
పచ్చన్ని పచ్చన్ని పందిల్ల

చంద్రకళ, లక్ష్మీపల్లి గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా

కుడిపాద మెత్తించి, పెండ్లి కుమారుని పై వివాహ వేదికపై కూర్చుండబెడతారు. కొన్ని గేయాలలో స్త్రీల అలంకారాలు, నగలు, వస్త్ర విశేషాల వర్ణన ఉంది. పట్టుచీరలు, అద్దాల రయికలు, అడ్డచీర, మువ్వల పట్టి, కరకంచు ముక్కుపుల్ల, చెవుల దిద్దులు, ముత్యాలసరాలు, పట్టుపావడాలు, రత్నకంకణాలు, మొదలగునవి వర్ణించబడినాయి. కొత్త కోడలు చేసే మంగళ వారం నోములు, వరలక్ష్మి వ్రతం, ఏకాగ్రతను ప్రేమను పెంచేవి. స్త్రీల గేయాలలో పిల్లల పెంపకం, కుటుంబంలో కలిగే తీరు, అలంకరణ, ఆదరణ, నోములు, వ్రతాలు ఇవన్నీ కుటుంబ విలువలను తెలియజేస్తున్నాయి. ఈ విధంగా స్త్రీ గేయాలు ఆనందాన్ని, మానసిక వికాసాన్ని కల్గించడమే కాక, కుటుంబంలో ప్రేమ సౌభ్రాతృత్వాలను పెంపొందించడానికి తోడ్పడుతున్నాయని చెప్పవచ్చు.

మన భారతదేశం గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలుకు పుట్టినిల్లు. ఈ సాంప్రదాయాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా, ఒక్కో ప్రత్యేకతతో ఉంటాయి. ఈ సంస్కృతి, సాంప్రదాయాలు, ఒక తరం నుండి ఇంకో తరం వారికి వారసత్వంగా వస్తాయి. ఇలా ఒక్కో తరం వారికి చేరడం వలన సంస్కృతి, సాంప్రదాయాలు బ్రతికి, భవిష్యత్ తరాలవారికి వారధిగా నిలిచి అందరికి మన గొప్ప సాంప్రదాయం తెలియజేస్తుంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండంలో

బతుకమ్మ పండుగ తెలిసిన ప్రతి ఆడపడుచుకు తెలిసే పాట ఇది...

ఏమేమి పువ్వపునే గౌరమ్మ / ఏమేమి కాయప్పునే గౌరమ్మ
తంగేడు పువ్వప్పునే గౌరమ్మ / తంగేడు కాయప్పునే గౌరమ్మ

సునీత, పాత కోడంగల్ గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా

ఇలా గుమ్మడి, గునుగు, గోరంట, కట్ల, మందార అంటూ రకరకాల పూలను చెప్తూ పాట పాడుతారు. దీన్ని బట్టి ఆకాలంలో దొరికే ఔషధ గుణాలున్న పూల గురించి మనకు తెలుస్తుంది.

జనకు జనకునింట్లో కోల్ / సత్య జనకునింట్లో కోల్
పుట్టింది సీతమ్మ కోల్ / పురుడే కోరింది కోల్
పెరిగింది సీతమ్మా కోల్ పెళ్ళి కోరింది కోల్

ఎన్. అప్పలమ్మ 69, కస్తూరుపల్లి గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా

పండుగకి అన్నలు అక్కచెల్లెళ్ళని పుట్టింటికి తీసుకెళ్ళడానికి వాళ్ళ ఇంటికి వచ్చి వారి అత్తమామల అనుమతి తీసుకొని తోబుట్టువులను తమతో తీసుకెళ్ళే పాట... ఇటువంటి పాటల వల్ల కుటుంబం, సంస్కృతి సాంప్రదాయం, బాంధవ్యాలు, బాధ్యతలు తెలుస్తాయి. చక్కటి ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను తెలిపే పాట ఇది.

ఇద్దరక్క చెల్లెల్లు ఉయ్యాలో / ఒక్కురికిచ్చే ఉయ్యాలో
ఒక్కడే మాయన్నఉయ్యాలో / వచ్చన్న పోడాయే ఉయ్యాలో

అంటూ ఈ బతుకమ్మ పండగ 9 రోజలు అక్కచెల్లెళ్ళను తోడబుట్టిన అన్నలు తీసుకెళ్ళి కట్నకానుకలు పెట్టి పంపిచే ఆచారం మనకు తెలుస్తుంది. ఆచార వ్యవహారాలు, సాంప్రదాయం, కుటుంబ బాంధవ్యాలు తెలుస్తాయి. రోజు బతుకమ్మను ఓలలాడించే పాట పాడుతారు.

ఇసుకలో పుట్టిన గౌరమ్మ / ఇసుకలో పెరిగిన గౌరమ్మ
పసుపులో పుట్టిన గౌరమ్మ / పసుపులో పెరిగిన గౌరమ్మ

ఇలా కుంకుమలో, పూలలో, అక్షింతలలో పుట్టిన గౌరమ్మా అంటూ అన్నింటినీ కలిసి చెప్తూ, అన్ని కులాల పేర్లు కూడా చెప్తూ పాట పాడుతారు. అంటే, అందరూ కులమతాలను వీడి, వాటికి అతీతంగా కలసికట్టుగా ఈ పండుగను స్త్రీలు, పిల్లలు కలసి చేసుకుంటారని అర్థమవుతుంది. చివరగా బతుకమ్మను నీళ్ళలో వదిలి మళ్ళీ ఏడు రావాలని వేడుకుంటూ ఓలలాడించే పాట.

హిమవంతు నింట్లో పుట్టి
హిమవంతు నింట్లో పెరిగి

అంటూ శ్రీమహాలక్ష్మి రూపమైన బతుకమ్మను గౌరీదేవిగా భావించి పుట్టింటి నుండి అత్తవారింటికి పంపిస్తున్నట్టుగా భావిస్తూ అత్తవారింట్లో ఎలా మసలుకోవాలో తెలియజేస్తూ సాగే పాట ఇది. అత్తమామల పట్ల బుద్ధి కలిగి వుండాలి, ఎవరితో ఎదురు తిరిగి మాటకు మాట సమాధానం ఇవ్వకూడదు, ఎక్కువగా బయట తిరుగకూడదు సాయంత్రం నిద్రపోవటం మంచిది కాదు, కాళ్ళతో భూమిని తన్నకూడదు, పెళ్ళై అత్తవారింటికి వెళ్ళిన ఆడపిల్లల ప్రవర్తన వలన తల్లిదండ్రులకు, అత్తమామలకు చెడ్డపేరు రాకుండా, కుటుంబ గౌరవమర్యాదలు కాపాడాలి అని, అసలు స్రీలు ఎలా మసులు కోవలో తెలియజేస్తున్నట్టుగా ఉంటుందీ పాట.

పెళ్ళైన ఆడపిల్లలు పండుగ సందర్భంగా పుట్టింటికొచ్చే ఆనవాయితీ ఉండబట్టి చిన్ననాటి స్నేహితులందరినీ కలుసుకోవచ్చని పెళ్ళైన మహిళలంతా ఈ పండుగ కోసం ఆసక్తిగా, ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. ప్రతి

సంవత్సరం స్రీలు అందరూ వారి చిన్ననాటి స్నేహితులను ఈ తొమ్మిది రోజులలో ఒకసారైనా తప్పక కలుస్తారు. స్నేహానికి, ఐకమత్యానికి ప్రతిరూపం ఈ బతుకమ్మ పండుగ. ఈ విధంగా బతుకమ్మ పండుగ భక్తిని పెంపొందించే పండుగ ,అంతేకాక ఆరోగ్యాన్ని , కుటుంబ బాంధవ్యాలను, ప్రకృతిని, సుఖ సంతోషాలను, సంస్కృతీ సాంప్రదాయాలను ఐకమత్యాన్ని తెలియజేసే సంపూర్ణమైన విశిష్టత కలిగిన పండుగ.

**ముగింపు :**

ఇటువంటి ఎన్నో స్రీల పాటలు, జానపద సాహిత్యంలో విశేషంగా వ్యాప్తిచెందాయి. జానపద సాహిత్యంలో స్త్రీల పాటలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. పిల్లలకు తొలి విద్యాగురువుగా తల్లి వ్యవహరిస్తుంది. పిల్లలకు విద్యాబుద్ధులు చెపుతూ రామయణ, భారత, భాగవతాది కథలను పాటలుగా పాడి బిడ్డలకు నీతిని నేర్పిస్తుంది. మేలుకొలుపు పాటలతో ప్రారంభించి లాలి పాటలు, జోలపాటలు, సమర్త పాటలు, పెండ్లి పాటలు, మంగళహారతి పాటలు, వినోద పాటలు మొదలగు ఎన్నో స్త్రీల పాటలు జానపద సాహిత్యంలో వెలువడ్డాయి. ఈ స్త్రీల పాటల ద్వారా మన సంస్కృతికి సంబంధించిన అనేక ఆచార వ్యవహారాలు మనకు అర్థమవుతాయి. మన తెలుగు సంస్కృతి సాంప్రదాయములకు ఆధారాలుగా ఉన్న జానపద స్త్రీల పాటలు ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. వీటి ఆవశ్యకతను తెలియచేయడానికి జానపద స్త్రీల పాటలపై విస్తృత పరిశోధనలు జరగవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం లభ్యమయ్యేటుటవంటి స్త్రీల పాటలను సేకరించడం, లిఖిత పూర్వకంగా భద్రవరచడం, వాటిని ఈ తరానికి అందించడం ద్వార జానపద సాహిత్యంలో ఎంతో గుర్తింపు స్త్రీల పాటలను పరిరక్షించుకోవచ్చని చెప్పవచ్చు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో అంగడి రాయచూర్, గండ్లేపల్లి, హస్నాబాద్, ఇందనూర్, ఉడిమేశ్వరం, రుద్రారం, మొదలైన గ్రామాల్లో ఎక్కువగా స్త్రీ పాటలు కనిపిస్తాయి.

**ఆధార గ్రంథాలు :**


1. స్త్రీల పౌరాణిక పాటలు, 1963 ఏప్రిల్ ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, హైదరాబాద్.
2. వికారాబాద్ జిల్లా గిరిజనుల జానపదగేయాలు - విమర్శనాత్మక వ్యాసం నవ తెలంగాణ, 22.3.2020.
3. పద్మలత, బంజార గేయాలు, తెలుగు శాఖ, 2000. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం.
4. తెలుగు సామెతలు-జనజీవనం, 2009. తెలుగు అకాడమీ హైదరాబాద్.
5. కృష్ణమూర్తి నాయని, తెలుగు జానపద గేయ గాథలు, 1989.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# జాషువా కవిత్వం దళితత్వం



కొడుపుగంటి సంతోష్
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.
సెల్ : 9010384003.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

వేదనాభరిత జీవితానుభవం జాషువాది. జాషువా దళిత కులంలో పుట్టి తన కవిత్వం ద్వారా తన కులాన్ని చీదరించుకున్న బ్రాహ్మణులచే ప్రశంసలు పొందిన కవి. తన జీవితకాలంలో అనేక సందర్భాలలో తనను, తన కులాన్ని అగ్రకులాల వారు ఏ విధంగా అవమానించారో చూసి, అనుభవించి ఆ వేదనను భరించి తన కవిత్వం ద్వారా విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం, నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ నిర్మూలన కోసం పరితపించిన కవి కోకిల జాషువా. తన రచనల ద్వారా బ్రాహ్మణాధిపత్యాన్ని నిర్మూలించి అప్పటి కుల వ్యవస్థ కట్టలు తెంచిన కవి మహాశయుడు జాషువా. సంఘంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తన రచనల ద్వారా ఎదురెళ్లి పోరాడాడు. జాషువా యొక్క కవితా పాండిత్యాన్ని మెచ్చి బ్రాహ్మణ కులస్తులే స్వయంగా ప్రశంసించి అతనికి గండ పెండేరం (బంగారు కడియాలు) తొడిగారు. రైలు ప్రయాణంలో తనకు జరిగిన అన్యాయాన్ని, సంఘంలో తన కులానికి జరిగిన అవమానాన్ని భరించి, సంఘంలో బ్రాహ్మణ వ్యక్తులు దళితులపై చేయుచున్న అన్యాయాలను నిర్మూలించడానికి తన రచనలను సాధనంగా ఎంచుకొని ఆ రచనల ద్వారానే విజయం సాధించాడు.

**కీలక పదాలు :**

వర్ణం, వేదన పడటం, అస్పృశ్యత, అంటరానితనం, నూటికి నూరుపాళ్ళు, దళితత్వం, గాంధేయ సిద్ధాంతం, ధరణీశులు, పంచముడు, దుర్భరస్థితి, అరుంధతి సుతుడు, నిరాధారణ, వర్ణవైషమ్యాలు, నిచ్చెనమెట్లు, విశ్వమానవ సౌభ్రాతృత్వం.

**పరిచయం :**

సాహిత్యం అగ్రకులాల గుత్తుసొత్తుగా చెలామణి అవుతన్న కాలంలో పట్టుదలగా సాధన చేసి వారిలాగా, చాలామంది

కంటే మెరుగుగా కవిత్వం రాయగలనని రుజువు చేయటం జాషువా పరమాశయాలలో ఒకటి. సమాన భౌతిక అవకాశాలు కల్పిస్తే కళాసృజన ఏ ఒక్క కులం స్వంత ఆస్తి కాదని ఆయన ఆచరణలో నిరూపించి చూపినాడు, గుత్తాధిపత్యంగా విర్రవీగే వారి సరసన నిలబడి సముచిత గౌరవాలు పొందాడు. ఆత్మగౌరవానికై ఆవేదన చెంది తన అసమానత ప్రతిభతో (ఏ రిజర్వేషన్లూ లేకుండా) ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

నాలుగు పడగల హైందవ నాగరాజు బుస బుసలకూ, కడుపు దహించి వేసే ఆకటి చీకటి చిచ్చులకూ వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటమంతా ప్రధానంగా వ్యక్తిగతమైనది, జాషువా సామాజిక స్పృహను తనకూ జీవితానికీ మధ్య అగాధాన్ని పూడ్చడానికి పడ్డ సంఘర్షణ నుండే జాషువా సామాజిక పొందినాడు. దళిత కులంలో పుట్టిన జాషువా అందరిలాగే ఆ రోజుల్లో అనేక అవమానాలకు గురైనాడు. పొందిన అవమానాలకు కుంగిపోలేదాయన, ఆవేదన నుండి శోభన ప్రారంభించాడు, ఆ శోధనలో నుండి హృదంతరాళాలలో నుండి ఆయన "శుభరక్త నాళాలలోంచి" ఆవేదనలు అక్షర రూపాలు దాల్చాయి. పదాలు ప్రవహించినవి. కావ్యాలై నిలిచినవి.

**విషయ వివరణ :**

జాషువా సాహిత్యాన్ని పరిశీలిస్తే.. జీవితాన్ని పరిశోధిస్తే.. ఏ వర్ణం వారైతే తనను అంటరానివానిగా అవహేళన చేశారో..

> "ధరణీ సురునిలా లిన్
> చెఱబట్టిన వాని కైతలల్లిన వానిన్
> పాపము లేదని
> పురాణయుగ ధర్మ సూత్రములు ఘోషించున్"

అని ఏ ధర్మసూత్రాలు ఘోషించాయో వాటిని వాటి పద్ధతిలోనే ఎదిరించి నిలవాలనే తపన ఆయనను ఛందోబద్ధమైన పద్యప్రక్రియ వైపు నడిపించి ఉండవచ్చు. అందుకోసం తన జీవితాన్నంతా ఓ తపస్సుగా మార్చిన వైనం కనిపిస్తుంది. ప్రతిభ ఒకరి సొత్తు కాదని నిరూపించడానికి సాహితీరంగంలో ఓ మహాయజ్ఞం సాగించి, సాధించిన ప్రతిభ మనముందు ప్రత్యక్షమవుతుంది. పండితులకు, పండిత కుటుంబాలకే పరిమితమని పేరు పడిన పద్య సాహితీని తన పాదాల చెంత తోకాడించే పెంపుడు కుక్కగా మార్చుకోడానికి జాషువా "పడిన తపన... సాగించిన పరిశ్రమ ఇంతింత కాదు,

> "గణ బాధ రవంత గడచి...
> "యతిని మచ్చిక జేసి యడుగు ముందుకు సాగి"
> "ప్రాస వేదన దాటి..."
> భావంబు పొసగించి..."
> వ్యాకరశాస్త్ర మాదరం పొంది..."
> "శబ్ద మర్యాదలు పాటించి..."

"యతులుంబ్రాసలు బుఱ్ఱలోని సకల వ్యాపారముల్ మాన్పి శాశ్వత 'సంచారము' చేయించి కవిత్వమే తన జీవితంగా.. పద్య రచనే తన సాహితీ జీవనంగా సాగించారాయన. భావ గాఢత పేరుతోనూ, జీవన సంక్లిష్టత పేరుతోనూ నేడు వస్తున్న, దళిత, దళితేతర కవితల కంటే వృత్త ఛందస్సులో వ్రాసినప్పటికీ సామాజిక రుగ్మతల్ని సులభ గ్రాహ్యంగా, తేలికగా చెపపగలిగారు. ఆ కాలంలో అగ్రకులంలో పుట్టిన ఏ పండితునికీ జరగని రీతిలో అనేక సన్మానాలు పొందినారు.

"ఎలమిన్ నన్ను గజేంద్ర వాహనమున నూరేగించి బంగారు మువ్వల పెండేరము కాలికిందొడిగి సంభవించి పూజించి"నారని ఎంతో సంబరపడ్డారాయన.

"............... మధుర
శ్రీనాథుండనెడి బిరుదు చేతను నను స
న్మానించినారు తిరుపతి
లోనన్ వైష్ణవ కవీంద్రులు బండితులున్" అని ఆనందించినారు.

"సత్కవీ.. ప్రసిద్ధుడు, వీర శతావధాని, ఆంధ్రుల శుభరక్త నాళముల రూపము నెత్తిన బ్రాహ్మణుడు" అయిన చెళ్ళపిళ్ళ వారు విజయవాడలో జాషువా కాలికి గండపెండరం తొడగగా - నా జీవితానికి "ఇంకేమి కావలె?" అని 'సంతుష్ట స్వాంతు'లైనారు జాషువా గారు.

**విషయ వివరణ :**

అంటరానితనం అగ్రాసనం వేసుకు కూర్చొన్నా ఆ కాలంలో బ్రాహ్మణ పండితుల చేతే 'శహభాష' అనిపించుకొని, వారితో అనేక సన్మానాలు జరిపించుకొన్నారు. జాతీయోద్యమ కాలంలో తన సమకాలీన కవులలానే అనేక సామాజిక సమస్యలపై స్పందించినప్పటికీ అంటరానితనంపై జాషువా కలం నిరంతర ఆవేదనల్ని వెళ్ళకక్కుతూనే ఉండేది, జాషువా కవిత్వాన్ని విని 'శభాష్' అన్నవారేఎర నీదే కులం అని అడిగి తక్కువగా చూచేవారు. దానికి ఆయన హృదయం తల్లడిల్లిపోయి తీవ్రవేదనకు గురయ్యేది.

నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి రూపు రే
ఖా కమనీయ వైఖరుల గాంచి "భళి భళి"! యన్న వాడె మీ
దేకులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచి పోవచో
బాకున గ్రుమ్మినట్లగును పార్థిక చంద్ర! వచింప సిగ్గగున్"

అని తన వేదనకు పద్య రూపాన్ని కల్పించినారు. ఇలాంటి సన్నివేశాలకు జాషువా జీవితంలో కొదువలేదు. ఆ రోదన వేదనల్లోంచి జనించినదే 'గబ్బిలం' అనే కావ్యం. ఒక్కమాటలో చెప్పాలంటే స్వాతంత్ర్యకాలం నాటి సామాజిక రుగ్మతలు నేడు అంతగా లేనప్పటికీ-కులపరమైన సాంఘిక దురాచారాలు నేటికీ సాగుతూనే ఉన్నాయి. కుల నిర్మూలనా పోరాటాల ఆవశ్యకతను గుర్తించిన నేటి సామాజిక విప్లవ కాలంలో ఉన్నాయి. జాషువాను దళితుల కవిగా నిలబెట్టినది గబ్బిలమే అనుట వాస్తవమనటంలో సందేహం లేదు. గాంధీయవాదిగా అంటరానితనం పట్ల అగ్రహం వెళ్లబుచ్చిన జాషువా... తన కాలంలోని ఇతర స్వాతంత్ర్యోద్యమ కవుల కంటే మిన్నగా అంటరానితనపు అమానుషత్వాన్ని అక్షరరూపంలో అందించగలిగాడు. అంటే అందుకు ప్రధాన కారణం - ఆయన స్వీయానుభవమే! శ్రీశ్రీ అన్నట్లు "అనుభవించి... పలవరించాడు" జాషువా.

ఆనాటి గాంధేయ జాతీయ వాదులలో కూడా అస్పృశ్యతా సమస్య పట్ల కొందరు విముఖులుగా ఉండేవారు. వారిని కూడా జాషువా వదలక ఈ విధంగా...

"అస్పృశ్యతా జాడ్య మాత్మ నాశన మార్గ
మను మాట కన్నాయం బయె గాని
యీశ్వర సృష్టిలో హీనుండు ఘనుడు లే
డను సూక్తి సమ్మత మయ్యెగాని

ఐకమత్యము లేమి నగు పరాధీనత
యుద్ధాన జూచినట్లయ్యె గాని
మన మహాత్ముల వారి దనియింప విధిలేక
నటన జూపించుచున్నారు గాని
"అన్యదేశాలు పరిహాసమాడినపుడు
ఆత్మ నుండుట పరిపాటి యయ్యెగాని
హరిజనుల నుద్ధరించు ప్రయత్నమందు
వెనుక ముందాడు చున్నవి పెద్ద తలలు"

అని ఎత్తి పొడిచారు. ఏదేమైనప్పటికి తన సమకాలీనులలో మిన్నగా అందరికంటే అస్పృశ్యతను గూర్చి ఎలుగెత్తి చాటిన 'కవికోకిల' గుర్రం జాషువా అనుట నూటికి నూరుపాళ్ళు నిజం.

"కుల మతాలు లేని బలమైన జాతిగా
మార్చదలచినాము మానవులను
కుల మతంబు లెన్నికల కాలమున లోన
అడప దడప మాకు నవరసములు"

అంటూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఎన్నికల విధానంలోని లోపాన్ని తూర్పారబట్టారు. మార్క్స్ సిద్ధాంతానికి ఎంత చేరువ కాకున్నా.. గాంధేయ సిద్ధాంతాన్ని ఎంతగా అంటిపెట్టుకున్నా జాషువాలోని దళితతత్వం ఓ మారు సామ్యవాదం వైపు రాక తప్పింది కాదు. అందుకే 'కాంధీశికుడు' అనే గ్రంథంలో,

"కొడవటి టెక్కమున్ దలను గూరిచి కార్మిక కర్షకాళిలో
నడుము బిగించె నీ యుగము నందొక నూతన సామ్యవాద మ
నడిబిడి, దాని దెబ్బకు కకావికలైనది సార్థ జర్మనీ
జడనిధి, నేటి మారుపుల సంఖ్యము తరిచితముల్ విచిత్రముల్"
అని మార్క్స్ సిద్ధాంతాన్ని చెప్పక తప్పింది కాదు జాషువాకు.

**విషయ వివరణ :**

దళిత కులంలో పుట్టి 'ధరణీశులు' మెచ్చుకొనే విధంగా పద్యరీతిల్లో తన "మధుర సుంజల సాహిత్యాన్ని" సృష్టించిన ద్రష్ట గుర్రం జాషువా, ఇక 'గబ్బిలం' కావ్యానికి ప్రాణ వాయువు సమకాలీన సాంఘిక దుస్థితి ఆనాది కాలం నుంచి మనిషికీ మనిషికీ మధ్య అడ్డు గోడలు పెట్టి, మానవతను మటుమాయం చేసిన వర్ణ వ్యవస్థ 'వేయిపడగ'లై విజృంభిస్తున్న కాలం అది, కులం, సంపద వ్యక్తి సాంఘిక ప్రతిపత్తికి కొలబద్దలైన నిలిచిన రోజులవి, 'భారత వీరుడు' ఈ రెంటిని హరించి పంచముని పిప్పి చేస్తున్న దుర్భరస్థితి అది. ఎవరైతే తనను నిరాదరణకు గురి చేస్తున్నారో వారి 'పాదము కందకుండ చెప్పులు కుట్టి జీవనం సాగిస్తున్నాడు అరుంధతీ సుతుడు. అటువంటి వాని సేవకు భారతావని "అప్పుపడ్డది".

"వాడు చెమటోడ్చి ప్రపంచమునకు
భోజనము పెట్టు, వానికి భుక్తి లేదు"

ఇదీ వాని స్థితి, అస్పృశ్యులు పండించే ధాన్యాన్ని దేవాలయాలలో దేవునికి నైవేద్యంగా సమర్పిస్తున్నారు, కానీ ఆ ధాన్యం పండించే వారికి మాత్రం ఆలయ ప్రవేశం లేదు. వ్యక్తి స్వేచ్ఛనూ, మానవతా విలువల్ని నాశనం చేస్తున్న, మనిషికీ మనిషికీ అగాథాన్ని సృష్టిస్తున్న వ్యవస్థ మీద ధ్వజమెత్తి సమతా సిద్ధాంతాన్ని ప్రబోధించినాడు జాషువా.

"ముసలి వాడెన బ్రహ్మకు పుట్టినారు
నలువురు కుమారులనుట విన్నాము గాని
పసరము కన్న హీనుడ భాగ్యుడైన
మైదవ కులస్థుడెవరమ్మా! సవిత్రి"

అసలే చాతుర్దర్ల వ్యవస్థ. అందులో మళ్ళా అయిదవ కులమని ఏదో కులమేమిటి? దీన్ని ఎవరు సృష్టించారు? ఎందుకు సృష్టించారు! సమాధానం లేనివి కావు ఈ ప్రశ్నలు. దేశంలోనే కాదు ఇతర దేశాల్లో కూడా వర్ణవైషమ్యాలు లేకపోలేదు. అయితే హైందవ సమాజంలో 'కులాల వ్యవస్థ' 'నిచ్చెనమెట్ల పద్ధతి'లో ఉండి ఒక కులం అగ్రవర్ణం మరో కులం అధమ వర్ణం వరుసగా నిర్ణయించి ఆ చట్టంలో తరతరాలుగా మార్మికంగా, నిరాటంకంగా దోపిడీ చేస్తున్న వాళ్ళను నిలదీశాడు జాషువా.

**విషయ వివరణ :**

"ఆ అభాగ్యుని రక్తంబు నాహరించి
యినుప గజ్జెల తల్లి జీవనము సేయు!
గసరి బుసకొట్టు నాతని గాలి సోక
నాల్గు పడగల హైందవ నాగరాజు"
పాములకు గాలి ఆహారం అనేది జనసృతి

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణములనే నాలుగు వర్ణాలను పడగలుగా కల్గిన హైందవ నాగరాజు, తాను వాయు భక్షకుడే అయినా... పంమచుని గాలి సోకితే చాలు కసరి బుసకొడతాడట. రేయింబవళ్ళు రెక్కలు ముక్కలు చేసుకొని, తమ అభ్యున్నతికి ఏ పంచముడైతే శ్రమిస్తున్నాడో అతన్ని దరి చేరనీయకుడా పోవటం, అస్పృశ్యత పేరుతో దూరం చేయటం జాషువా హృదయాన్ని కలచివేశాయి. గుండె కుతకుతలాడింది. ఆ అగ్ని పర్వతం నుంచి వెలువడిన లావానే 'గబ్బిలం' కావ్యం.

కవిగా లబ్ధ ప్రతిష్ఠుడైన తర్వాత కూడా సభల్లో, సన్మానాల్లో ప్రసంగించే వక్తలు పంచమ జాతిలో పుట్టి ఇంత గొప్ప కవిగా రాణించినవాడు' అని అంటుంటే జాషువా గుండెలు అవిసిపోయేవి. "నన్ను జాషువాగా ఎందుకు గుర్తించరు?" అని ఆయన అంటుండే వారట. ఇలా జాషువా జీవితంలో కుల ప్రాతిపదిక మీద ఎన్ని దూషణల్ని, తిరస్కారాలు ఎదుర్కొన్నా వాటిని వేటిని లెక్క చేయలేదు. ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నాడు.

గవ్వకు సాటి రాని పలుగాకుల మూక లసూయ చేత న
న్నెవ్విధి దూఱినన్ నను వరించిన శారద లేచి పోవునే
యి వ్యసుధా స్థలిం బొడమరే రసలుబ్దులు ఘంట మూనెదన్
రవ్వలు రాల్చెదన్ గర గరల్ సవరించెద నాంధ్ర వాణికిన్"

ఇలాంటి విశ్వాసంతో, మొక్కవోని ధైర్యంతో జాషువా తనను ఈ గడించిన సమాజానికి ఎదురొడ్డి కవితలు రచించినాడు. "విశ్వమానవ సౌభ్రాతృత్వం, నిర్మత, నిర్జాతీ సంఘం నా ఆదర్శం, ఒక జాతికి మతానికి చెందిన కవిత్వాలు మంచికి కావు, అవి కవిత్వాలే కావు. అలాంటివి వీలునామా కవిత్వాలంటాను. నా భావం సామన్యులకు అందివ్వడానికి ప్రయత్నించాను. గహన సంచారం లేని కవిత్వం నా లక్షణం" అని బాధగా వెల్లడించేవాడు. ఈ ఆదర్శంతోనే ఆయన తన కావ్యాలన్నీ రాశాడు.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. మహాకవి జాషువా వ్యక్తిత్వం కవిత్వం - రెవరెండ్ డా॥. ఆర్.ఆర్. సుందరరావు, గవరనర్‌పేట - ప్రబోధ బుక్ సెంటర్, సి.ఎస్.ఐ. కాంపౌండ్, విజయవాడ - 2.
2. జాషువా సాహిత్యము - మానవతా వాదము; డా॥. యం.యస్. ప్రభాకర్‌రావు ది చిట్టిప్రోలు పబ్లిషర్స్, రామిరెడ్డిపేట, నరసరావుపేట.
3. జాషువా కృతులు సమాలోచన, డా॥. బి. భాస్కరచౌదరి విశ్వప్రభ పబ్లిషింగ్ హౌస్, నేంద్రగుంట, చిత్తూరు జిల్లా.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఉత్తరాంధ్ర సామెత కథలు - బాలల వ్యక్తిత్వం



పట్నాన ధర్మారావు
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.
చరవాణి : 74161 90112, Email :
patnanadharmarao@gmail.com.

ఆచార్య జర్రా అప్పారావు
ప్రొఫెసర్ & హెడ్, తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వవిద్యాలయం
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
చరవాణి : 9492495813
drraojarra@gmail.com



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ఒక్కని భావాలను మరొకరికి తెలియపరిచేదే భాష. సమాజంలో వ్యక్తులను అనుసంధానం చేసి వారి భావాలను వ్యక్తపరిచేది భాష. మనం అనునిత్యం మాట్లాడే భాషకు సామెతలను ఓడిస్తే ఆ భాష వినసొంపుగా ఉంటుంది. సామెతలు ఏ ఒక్క రచయితకు సంబంధించినవి కాదు. అవి ప్రజల అనుభవాల్లో నుంచి పుట్టినవి. సామెతలు అనునవి ఒక జాతి, నాగరికత, ఆహారపు అలవాట్లను, సంస్కృతి , సాంప్రదాయాలను గురించి చెబుతాయి. సామెతలను ఉత్తరాంధ్ర బాల సాహితీ వేత్తలు తరచుగా ఉపయోగించడం వల్ల బాల బాలికల్లో సృజనాత్మకత విలువలను పెంపొందించే ప్రయత్నం జరిగింది. "చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏమి లాభం"కాకిలా కలకాలం బ్రతికే కన్నా హంసలా మూడు నాళ్ళు చాలు" ఇలా అనేకమైన సామెతలను ఉపయోగించి బాల బాలికల వ్యక్తిత్వ వికాసానికి అనేకమంది ఉత్తరాంధ్ర రచయితతో తమ వంతు ప్రయత్నం చేసి విజయవంతమైనారని చెప్పటం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు.

**కీలకాంశాలు :**

తార్కిక శక్తి, లోకోక్తి, సైక్లోపిడియా, దృక్పథం, సంపుటి, ఆమెత, మాధవ సేవ, సద్ది మూట.

**ఉపోద్ఘాతం :**

దేవుని సృష్టిలో మాట్లాడగలిగే అద్భుతమైన శక్తి సామర్థ్యం కల్గిన జీవి మానవుడు తప్ప ఇంకొక ప్రాణి లేదు ఈ భూమి మీద. మాట్లాడ లేని మనిషి లేనట్లే మాట్లాడగలిగే మానవేతర ప్రాణి కూడా ఈ లోకంలో లేదన్నది అక్షర సత్యం. మాట్లాడడం వేరు వినసొంపుగా మాట్లాడడం వేరు. మనిషి కేవలం విషయం పట్ల అవగాహనతో కాకుండా అంత్యప్రాసలు, అలంకారాలు మొదలన వాటితో పాటుగా భాషకు వినసొంపు అనే లక్షణాన్ని అందించే సామెతలు,

జాతీయాలు, పదబంధాలు వాడుతూ / ఉపయోగిస్తూ మాట్లాడితే ఆ ప్రసంగం వీనులవిందుగా ఉంటుంది. శ్రోతలకు ఆ ప్రసంగం ద్వారా కళ్ళలో ఆ భావాన్ని నిర్మింపజేసి కాళ్ళను కదపనీయకుండా చేస్తుంది. పెద్దలు పిల్లలను ఉద్దేశించి మాట్లాడే సందర్భంలో కొన్ని కొన్ని అనుభవాలు జోడింపును (దీనినే సామెత అనవచ్చు) చేసి వారికి ఆలోచనా శక్తిని, తార్కికశక్తిని పెంపొందిస్తారు. సామెత ఉపయోగించడం ద్వారా పిల్లల్లో దాని అర్థం తెలుసుకోవాలనే కుతూహలం పెరిగి వివరాలు సేకరణ మొదలుపెట్టే ప్రయత్నం చేస్తారు. ఇటువంటి సామెతలు గురించి వివరాలను కథల రూపంలో చొప్పించి వివరించారు ఉత్తరాంధ్ర బాలసాహితీవేత్తలు.

**సామెత – అర్థవివరణ :**

సంస్కృతములో "లోకోక్తులు, న్యాయములు" అనే పాటినే తెలుగు భాషలో 'సామెతలు' అని పిలుచుచున్నారు. లోకోక్తి అనే పదానికున్న అర్థమేమిటంటే - విశేషానుభవము కల్గిన పెద్దల మాట. వీటిని చదివినపుడు గానీ, విన్నప్పుడు గానీ నీతిబోధకంగా ఉండి ప్రాపంచిక జ్ఞానాన్ని అభివృద్ధి పరచి ఆనంద పరవశులను చేస్తుంది. ప్రజల బాహుళ్యంలో ఎక్కువగా ప్రచారంలలో ఉండి ఎక్కువసార్లు లేదా మరలా మరలా వాడబడే వాక్య గర్భితమన పదసముదాయం సామెత అవుతుంది. సామెతలకు ఏ ఒక్కరినీ రచయితగా చెప్పలేము. ఎందుకంటే ప్రజలు తమ అనుభవాల్లోంచి సామెతలను పుట్టిస్తారు. సామెతలు అనునవి ఒక జాతి నాగరికతను, వారి ఆహార అలవాట్లను, సంస్కృతి సంప్రదాయాలను గురించి చెబుతుంటాయి. సామెతలన్నియూ పూర్వులైన తాత, ముత్తాతల నాటి అనుభవసారాన్ని తెలియజేసే రసగుళికలుగా అభివర్ణించవచ్చు.

తెలుగులో సామెతలకు సంబంధించి కెప్టెన్.ఎమ్.డబ్ల్యు.కార్ రచించిన "ఆంధ్ర లోకోక్తి చంద్రిక" మొదటిదిగా సాహితీకారులు నిర్ధారించారు. ఆ తరువాత నందిరాజు చలపతిరావు కార్ యొక్క పుస్తకంలోని సామెతలను తిరిగి పునర్ముద్రించే ప్రయత్నం చేసారు. అటు పిమ్మట కాశీనాధుని నాగేశ్వరరావు వారి "ఆంధ్ర వాఙ్మయ సూచిక"లో కొందరి సామెతల పుస్తకాల పేర్లను ఉటంకించారు. సామెతలను అధ్యయనం చేయడాన్ని ఆంగ్లంలో "PAREMIOLOGY" అంటారు. అలాగే సామెతలను సేకరించడాన్ని ఆంగ్లంలో PAREMIOGRAPHY అని అంటారు మానవ జీవితంలో ఒక భాగంగా అల్లుకుపోయిన సామెతలను పండితులు నిర్వచించారు. "నేటి సంభాషణలో సాహిత్యంలో అంగీకరింపబడిన సంక్షిప్త వివేకయుతమయిన పలుకే సామెత" అని ఆఫ్రికన్ యాన్ సైక్లోపీడియా వారు నిర్వచించగా, A Proverb is a racial a porism which has been or still is common use. convexin - advise or counsel variably phor or allegory అని ఛాంపియన్ అను విద్యావేత్త నిర్వచించారు. ఇటువంటి సామెతలను గురించిన పూర్తి వివరాలతో సామెతను ఏ సందర్భంలో వాడుతారో తెలియజేస్తూ దాని వెనుక కథను కథారూపంలో అత్యంత ఆసక్తికరంగా, అనితర సాధ్యమయిన రీతిలో బాల సాహిత్యవేత్తలు వారు ఈ సామెతలను కథాసంపుటిల్లో వివరించారు. ఈ సామెతలను బాల్యదశలోని బాలబాలికలు సవివరంగా తెల్సుకోవడమే కాకుండా ఉపయోగించడంలో లౌక్యాన్ని కథ ద్వారా పొందాలనే ఆకాంక్షను కోరుతున్నట్టు తెలుస్తుంది. 'నేటి బాలలే రేపటిపౌరులు' అన్న పెద్దల మాట ఆధారంగా మొక్కై వంగనిది వంగునా?... ఆర్యోక్తి వెలువడడం ద్వారా బాలలు శారీరకంగా, మానసికంగా దృఢచిత్తులై ఉండాలన్న భావనను వెలుబుచ్చుతున్నాయి. అటువంటి లోకోక్తులను / సామెతలను విరివిగా ఉత్తరాంధ్ర, బాలసాహిత్యవేత్తల రచించడం వల్ల బాలబాలికల్లో మార్పులు తీసుకురావడం, వారిలో సృజనాత్మక విలువలను పెంపొందించే ప్రయత్నం చేసారు రచయితలు.

"చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం" - అనే సామెత ముందు జాగ్రత్త లేని పనులను చేయడం ద్వారా తర్వాత జరిగే పరిణామాలను అత్యంత అసౌకర్యంగా భావించే వాటిగా తయారవుతాయని వివరించారు. ఇటువంటి విషయాన్నే ఉద్దేశ్యంగా తీసుకుని విజయనగరానికి చెందిన శివ్వాం ప్రభాకరం రచించిన "బంగారు

చేప" కథాసంపుటిలోని "తల్లిప్రోత్సాహం" అనే కథలో వివరించారు. తల్లిదండ్రులుగా బిడ్డలను క్రమశిక్షణలో పెట్టివల్సిన వారు చిన్నతనం నుంచే గాలికి వదిలేసి, అతి గారాబం చేసి ఇంట్లో వస్తువులు దాచేసే స్థాయి నుండి గ్రామంలోని ఇళ్లలో కూడా దొంగతనాలు చేస్తాడు. చివరకు జైలుపాలు కావడం, తల్లిదండ్రులు నరకయాతన చెందడం, ఉన్న ఆస్తులన్నీ అమ్ముకోవడం లాంటి దశ్చర్యలకు కారణం బిడ్డను చిన్నతనంలో సరిగా పెంచక 'చేతులు కాలాక ఆకులు పట్టిన చందంలా' అని తల్లి పాత్ర చేత పలికించిన విధానం రమణీయం. (పుటసంఖ్య - 20, బంగారు చేప కథాసంపుటి, శివ్వాం ప్రభాకరం).

పూర్వం రోజుల్లో కర్రల పొయ్యి మీద వంట చేసే వాళ్ళు గిన్నె దించేటప్పుడు చెయ్యి కాలకుండా ఉండేందుకు కాగితం / గుడ్డ / ఆకులను ఉపయోగించేవారు. కానీ కొన్ని సందర్భాలలో కంగారుతో వట్టి చేతులతో దింపడం ద్వారా చేతులు కాలిపోయేవని తద్వారా బాధాకరమైన సంఘటనను ఎదుర్కోవాలనే ఆలోచనను పెద్దలు అనుభవంతో చెప్పిన విషయం. ఈ సామెత ద్వారా బాలబాలికలు ఏదైనా కష్టం, నష్టం జరుగకముందే జాగ్రత్త పడాలి. జరిగిన తర్వాత లబోదిబోమన్నా, ఎంత ఎక్కువ జాగ్రత్త పడినా ఉపయోగం ఉండదని, దాని ద్వారా జరిగే నష్టాన్ని పూడ్చలేమని వివరించారు.

"కర్రవంపు పొయ్యి తీరుస్తుంది" అనే సామెత సాధారణంగా గృహవతావరణానికి సంబంధినదిగా కన్పిస్తుంది. కానీ నిగూఢంగా ఇందులో పిల్లల వ్యక్తిత్వ వికాస దశను, నిర్మాణ క్రమాన్ని గూర్చి తెలియజేస్తుంది. మిక్కిలి వంకరగా ఉండే కర్రలను సైతం పొయ్యిలో పెట్టి నిప్పు పెట్టినపుడు అవి కాలిబూడిదై పొయ్యికనుగుణంగా మారిపోతాయి. అంటే ఎంతటి మొండి అయిన ప్రవర్తన కల్గిన వాడైనా ఒకానొక స్థితిలో మార్పును పొందుతాడనే ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుందీ సామెత. ఈ విషయాన్నే కథలో భాగంగా విశాఖపట్టణం వాసి అయిన ఎమ్.వి.వి. సత్యనారాయణ రాసిన చందమామ కథలు కథాసంపుటిలో "మంత్రపు నిమ్మకాయలు" కథలో తెలియజేసారు. కథలో భాగంగా చింగ్ అనే దర్జీ ఊరిలో ఉన్న వారికి చెప్పిన సమయానికి బట్టల కుట్టి ఇచ్చి తన ఖాతాదారులను సంతృప్తిపరచేవారు. ఈ విషయంలో మిగతావారు విభేదమైనందువల్ల చింగ్ వ్యాపారాన్ని నాశనం చేయాలని వాంగ్ తదితరులు ప్రణాళిక వేసుకొంటారు. ఈ ప్రణాళికను చింగ్ తిప్పికొట్టి వారందరి గర్వాన్ని అణచిపెట్టి తన దారిలోకి తెచ్చుకుంటారు. ఈ సందర్భంలో రచయిత నష్టాన్ని చేకూర్చుదామన్న వాంగ్ బృందాన్ని వంక కర్రలతో పోల్చుతూ, వారి చెడ్డ ఆలోచనలను నుంచి చింగ్ ఎదుర్కొన్న తీరును పొయ్యలోని మంటలతో పోల్చి వివరించారు. (పుటసంఖ్య 29 - చందమామ కథలు, ఎమ్.వి.వి. సత్యనారాయణ)

పిల్లలు బాగా అల్లరి చేసే సందర్భంలో విసిగిపోయిన తల్లిదండ్రులు "బడికి వెళ్తే నీ ఆటలు కట్టిస్తారు" అనీ, ఆకతాయితనం, ఆగడాలు ఎక్కువైన సందర్భంలో "పోలీసులు రంగప్రవేశం చేస్తే మీ ఆటలు వాళ్ళు కట్టిస్తారు" అనీ చుట్టుపక్కల కుటుంబాల వాళ్లు అనుకునే సందర్భంలో ఈ సామెత వాడతారు.

అనుమానం పెనుభూతం - అనే సామెతను సామాజిక జీవన గమనంలో పరిపరి విధాలుగా వాడుతుంటారు. కానీ ఇందులో విషయాన్ని కూడా బాలలకు వర్తింపజేసి ఒక కథను చిత్రించిన వారు పత్రాయుడు కాశీవిశ్వనాథం. రచయిత రాసిన "కాశీ మావయ్య కథలు" సంపుటిలో "అనుమానం" కథలో పుణ్యగిరి వెళ్ళిన పిల్లలు మావయ్యతో చెప్పిన విహారయాత్ర వివరాలు. ఇందులో పిల్లలు తెచ్చుకున్న టిఫిన్‌బాక్స్‌లు చెట్టు కింద పెట్టి అందరూ ఆటలాడుతారు. ఆట సమయం తర్వాత టిఫిన్ తిందామంటే జ్యోతి తెచ్చిన బాక్స్ కన్పించదు. అందరికీ 'కౌశిక్' పైననే అనుమానం అని చెప్పారు. కౌశిక్ తాను తీయలేదని చెప్పినా ఎవరూ వినిపించుకోరు. చివరి నిముషంలో చెట్టుపైనుంచి కోతులెత్తుకెళ్ళిన బాక్స్ పడడంతో ఉప్మా అంతా నేలపాలవుతుంది. అందరూ కౌశిక్‌ను అనుమానించినందుకు గానూ చాలా బాధపడ్డారు. కానీ అప్పటికే కౌశిక్ చెట్టుమూలకు వెళ్ళి అలిగి కూర్చుంటాడు.

పరిస్థితిని గమనించిన టీచర్ "ఒక్కోసారి మనం తప్పు చేయకపోయినా అనుమానిస్తారు. చాలా చాలా వేధిస్తారు అనుమానం అనేది పెనుభూతం వంటిదనీ - భూతం పట్టిన వాని పరిస్థితి ఎలా ఉంటుందో అటువంటి స్థితినే కొన్ని సందర్భాల్లో ఎదుర్కోవల్సి ఉంటుందని చెప్పారు. ఇలాంటి చేదు అనుభవాలను గురించి పెద్దలు వివరిస్తూ 'నిజం నిలకడ మీద తెలుస్తుంది' అనీ ఎవరేమన్నా తప్పు చేయనివాడు పట్టించుకోరాదని "బంగారానికి చెద పట్టునా" అనీ వివరించడం బాలబాలికలలో ఆత్మన్యూనతా భావాన్ని తగ్గించి వారు ఎల్లప్పుడూ సమస్యను ఎదుర్కొని పరిష్కరించుకునేలా ఉండాలని తెలియజేసారు. (పుటసంఖ్య 43 కాశీ మావయ్య కథలు ఏ్రటాయుడు కాశీవిశ్వనాథం).

"కాకిలా కలకాలం బ్రతికేకన్నా హంసలా మూణ్ణాళ్ళుచాలు" - అనేది సమాజంలో నిరుత్సాహవంతంగా, నిరాశవాదంతో కూడిన వ్యక్తులను, గొప్ప ధైర్యగుణం కలిగిన వ్యక్తులతో పోల్చేందుకు పెద్దలు ఉపయోగిస్తారు. కాలం వేయికాళ్ళ జెర్రి వంటిది. అది నడుస్తూ మానవ జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. అందులో ఆ నడకలో కూడా ధైర్యం, తెగింపు, తెగువ చూపించాలని పెద్దలు పిల్లలకు ఉద్బోధ చేస్తారు. ఇటువంటి సామెత అర్థాన్ని ప్రస్ఫుటిస్తూ సి.హెచ్.డి. లక్షణరావు రాసిన 'మంచిమార్గం' కథాసంపుటిలోని కథ - 'కోటలోవేట'. క్షీరసాగర రాజ్యంలో మహారాజుకు లేకలేక పుట్టిన మగసంతానాన్ని సైన్యాధక్షుడు తనకు పుట్టిన బిడ్డను అటుఇటుగా మార్చివేస్తాడు. విధివైపరీత్యా సైన్యాధ్యక్షుడు బిడ్డ రాజు బిడ్డగా, రాజుకు పుట్టిన బిడ్డ సైన్యాధ్యక్షుడి ఇంటిలో పెరుగుతుంటారు. కాలం గడచి ఆ బిడ్డలు యుక్తవయసుకు చేరుకుంటారు. ఒకానొక సమయంలో క్రూరమృగాలు దాడి ఎక్కువవడంతో ప్రజల్ని రక్షించేందుకు, జంతువుల్ని వేటాడేందుకు యువరాజు బయలుదేరగా సైన్యాధ్యక్షుడు కుమారుడు వెంట వెళ్ళవల్సిన అవసరం వస్తుంది. నాకంత ధైర్యం లేదు, నేను రాలేను అని చెప్పిన మాటలకు సభలోని వారంతా వెళ్ళడం గూర్చి గొల్లుమని నవ్వుతారు. అపుడు యువరాజు "ధైర్యమనేది ఎక్కడ నుండో వూడిపడదు, మనం తెచ్చుకోవాలి. మన రాజ్యాన్ని, ఎంతోమంది ప్రాణాల్ని కాపాడిన ఘనత చాలు మనకి. విజయమో వీరస్వర్గమో తేల్చుకోవాలి. వీటికోసం మనం బలయిపోయినా ఫరవాలేదు. కాకిలా కలకాలం బ్రతికే కన్నా హంసలా మూణ్ణాళ్ళు చాలు" అని హితబోధ చేస్తారు రాకుమారుడు. దీనితో మంత్రికుమారుడు తెలివి తెచ్చుకుని "మానవసేవయే మాదవ సేవ అని, నీతో నేనిప్పుడు రాకుంటే బ్రతికున్నా చచ్చినట్లు లెక్క" అని యుద్ధమారంభించి విజయాన్నీ పొంది ఎందరో పౌరులకు ఆదర్శమౌతారు. (పుటసంఖ్య 38, మంచిమార్గం, హెచ్.డి. లక్ష్మణరావు)

"పెద్దల మాట చద్ది మూట" - పెద్దలు మాటలు ఎంతో విలువైనవి, చాలా చాలా ప్రయోజనకరమైనవి అనే అర్థాన్ని తెలియజేస్తుందీ సామెత. పెద్దలు అంటే తమ జీవితాలను బిడ్డల కోసం త్యాగం చేసి, ఎన్నో కష్టాలకు ఓర్చి కష్టాలను అనుభవించి సంపాదించిన జ్ఞాన ప్రదాతలు. వారు తమ తమ అనుభవాల ద్వారా పొంచిన జ్ఞానసారాన్నంతటినీ చిన్నచిన్న సామెతల రూపంలో కొన్ని కొసమెరుపులతో, చిక్కటి హాస్యంతో జత చేసి వారి భావాల్ని వెలువరిస్తారు. ఈ సామెతను ఆధారంగా చేసుకుని పార్వతీపురం వాస్తవ్యులు నారంశెట్టి ఉమామహేశ్వరరావు రాసిన "జవాబు దొరకని ప్రశ్న" కథాసంపుటిలోని 'పెద్దలమాట చద్దిమూట' అనే కథ.

తల్లిగ్రద్ధ, పిల్ల గ్రద్ధ ఆకాశంలో ఎగురుతూ ఉన్న సందర్భంలో పిల్ల గ్రద్దకు ఆకలి వస్తుంది. ఆకలి తీర్చుకోడానికి కలియచూసి సమూహంగా ఉన్న కోడిపిల్లలను చూసి ఎత్తుకొస్తానని తల్లితో చెబుతుంది. అపుడు తల్లిగ్రద్ద అక్కడ ఉన్న కోళ్ల సమూహం నిర్భయంగా తిరుగుతూ తింటున్నాయంటే వాడి సమీపంలోనే వాటి యజమాని ఉండి ఉ ంటాడు కాబట్టి వెళ్ళడం బహుప్రమాదం అని చెప్పి పిల్ల గ్రద్దను వారిస్తుంది. అయితే పిల్ల గ్రద్ధ మాత్రం ప్రతీపనికీ అడ్డు చెబుతావు ఏ పనిని సొంతంగా చేస్తానంటే వద్దంటావు అని తల్లి మీద చిరాకు పడి అత్యధిక వేగంతో కోడిపిల్లను తన్నుకు పోదామనుకుంటుంది. కానీ దగ్గరలోనే ఉన్న కోళ్ళ యజమాని పిల్ల గ్రద్దపై రాయి విసిరి రెక్కకు దెబ్బ తగిలేలా కొడతాడు. యజమాని కోపంగా వెళ్ళి పిల్ల గ్రద్ధను కర్రతో కొట్టి చంపడం, తల్లి గ్రద్ద భోరున

ఏడవడం జరుగుతుంది. కానీ ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోతుంది. (పుటసంఖ్య - 4 జవాబు దొరకని ప్రశ్న - నారంశెట్టి ఉమామహేశ్వరరావు)

ఈ కథ ద్వారా రచయిత "పిల్లల క్షేమం ఉద్దేశించి పెద్దలు మంచి మాటలు చెబుతారని, వాటిని పాటించడం ద్వారా అంతా శుభకరమని లేనిపక్షంలో పూర్తి అనర్ధదాయకం అవుతుందని వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి రేపటి ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించేందుకుగానూ పెద్దలు వివరించే మాటలను, అనుభవాలను పెడచెవిన పట్టకుండా సన్మార్గంలో నడుచుకునేటట్లు వారిని తీర్చిదిద్దాల్సి బాధ్యత పెద్దల పట్ల ఎంత ఉందో వాటిని పాటించాల్సిన బాధ్యత పిల్లలపై కూడా ఉంది. గోటితే పోయేదానికి గొడ్డలి దాకా ఎందుకు? నోటికి అదుపు ఇంటికి పొదుపు, గర్వం తీయని విషయం, మప్పుకుంటే తిప్పుకోలేము వంటి సామెతలను వివరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించగల అత్యంత శక్తివంతమయిన ఆయుధం విద్య అని ప్రఖ్యాత అమెరికన్ గిటారిస్ట్ & గాయకుడు, గేయ రచయిత బి.బి.కింగ్ అభివర్ణించారు. జీవితంలో ముందుకు సాగడానికి విద్యార్థికి మార్గనిర్దేశం చేసే ఒక ప్రసిద్ధ సామెతగా దీనిని విద్యావేత్తలు సూచిస్తారు. మానవ ప్రవర్తన, నీతి జీవిత పాఠాల గురించి విలువైన అంతర్‌దృష్టులను అందించేవిగా సామెతలను చెప్పవచ్చు. మానవుని సుదీర్ఘ జీవితంలో బాల్యం ఎంతో అపురూపమైనది. జీవితానికి సంబంధించిన పునాదిపూర్వక దశ. ఈ దశలో వాళ్ళ మనసుల్లో, మెదడులో ఏర్పరిచిన భావాలే వారి జీవితం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. అటువంటి వాటిలో కుటుంబ సభ్యులు మొదటి పాత్ర పోషిస్తే తరువాత స్థానంగా పాఠశాల ఉంటుంది. పాఠశాల దశలో విద్య అంటే జీవితానికి సన్నాహాలు కాదు, జీతానికై పాటుపడడం కాదు, విద్య అంటే జీవితమే అనే సత్యాన్ని బాలబాలికలకు అందించాలి. జ్ఞానం శక్తివంతమైనది. అటువంటి శక్తిని కేవలం పాఠాల ద్వారానే కాకుండా వ్యవహారంతో కూడిన జ్ఞానాన్ని కూడా పంచిపెట్టాలి.

సామెతల అధ్యయనం వలన భాషా సౌందర్యం అవగతమవుతుంది. భాషా సౌందర్యానికి సంబంధించిన సామెతలను కథలలో చొప్పించి చెప్పడం, అందులోనూ బాలల కథల్లో వారి స్థాయిననుసరించి అవసరమైన వాటిని కథల ద్వారా పాత్రల రూపంలో చెప్పించడం సులభమైన ప్రక్రియ కాదు. అటువంటి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసిన ఉత్తరాంధ్ర బాలల కథారచయితలు / రచయిత్రులు ఎందరో ఉన్నారు. దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అన్నప్పుడు పరిస్థితులు అన్నీ చక్కగా ఉన్నప్పుడే అన్ని పనులు చేసుకోవాలనీ, ఆదిలోనే హంసపాదు అన్నది ఏదైనా పనిని ప్రారంభించిన మొదట్లోనే అడ్డంకులు, ఆటంకాలు ఏర్పడినపుడు క్రుంగిపోరాదని చెబుతారు. అలాగే ఎగిరే పిట్టకు మసాలా నూరడం సామెతకు ఏదో సాధిస్తామని, ఎంతో సంపాదిస్తామని ఊహిస్తూ, ఊహల్లో తేలుతూ చేతిలో ఉన్న అవకాశాలను, ధనాన్ని, విలువైన సమయాన్ని వృధా చేసుకునే సందర్భంలో వినియోగిస్తారు. ఇదంతా ఎలాంటిదంటే 'మబ్బుల్లో నీళ్ళు చూసి ముంత ఒలకబోసుకోవడం' అని అంటారు.

బాల సాహిత్యంలో పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను, సాంఘిక జీవన విధానాన్ని, ఆచారాలను, కట్టుబాట్లను పెద్ద పెద్ద వాక్యాల రూపంలో చెప్పడానికి బదులు ఓ చిన్న సామెతను వాడడం ద్వారా కథానిడివిని తగ్గిస్తూ అందరికీ అర్థమయ్యేలా వాడవచ్చు. భాష ఉన్నంతవరకు సామెతల పుట్టుక అనంతమని గ్రహింపజేయడం ద్వారా భాషా సౌందర్యాన్ని పెంచవచ్చు. సాధారణంగా బాల సాహిత్యంలో నీతి, ప్రవర్తన, తెలివితేటలు, యుక్తి వివేచన, పరివర్తన వంటి విలువల్ని బోధిస్తూ మార్గదర్శకంగా ఉంటుంది. కనుక వీటికి సంబంధించిన కథల్లో సామెతలు చోటు చేసుకుంటాయి. ఉత్తరాంధ్ర బాలసాహితీమూర్తులు వారి కథలలో కథకు అనువుగా సరళంగా ఉండే సామెతలను ఉపయోగించి బాలబాలికలను ఆలోచింపజేసే ప్రయత్నం చేసారు, చేస్తున్నారు కూడా. బాలల జ్ఞానానికి అనువైన సులభశైలిలో సామెతలను కథను అనుసరించి వాడటంలో నేర్పు వహించిన తీరు అత్యంత రమణీయం.

నేటితరం పిల్లలు తెలుగు చదవడంలోనే కాదు మాట్లాడడంలో కూడా తడబడుతున్నారు. కొన్ని పదాలకు అర్థాలు వారికి తెలియవు. కొన్ని పద ప్రయోగాల వాడకం తెలియడం లేదు. అందుకు కారణం పెద్దలు మాటల మధ్యలో ఆనాటి వారివలె సందర్భానుసారంగా సామెతలు, జాతీయాలు వాడకపోవడమే. క్రమేణా సామెతలు, జాతీయాలు, నుడికారాలు కనుమరుగైపోతున్నాయి. ఇటువంటి సమస్య నుంచి గట్టు ఎక్కించడానికి ఉన్నదే బాల సాహిత్యం. పెద్దవారుగా పిల్లల్ని బాలల కథలు, నవలలు, గేయాలు చదవనివ్వండి, వారి ఆలోచనలకు, ఊహలకు రెక్కలు తొడిగేలా చేయాలన్నదే నేటి సామాజిక సమాజపు ఆకాంక్ష.

**ఆధార గ్రంథాలు :**

1) తెలుగు సామెతలు సాంఘిక జీవితం - అక్కిరాజు రమాపతిరావు - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

2) ఉంటే ఉగాది లేకుంటే శివరాత్రి - కాశీ విశ్వనాథం పట్రాయుడు పి.ఆర్. పబ్లిషింగ్ హౌస్ ప్రచురణలు

3) నారంశెట్టి ఉమామహేశ్వరరావు బాలసాహిత్యం పరిశీలన - పిహెచ్.డి గ్రంథం - శరత్‌బాబు జాగరాన

4) ఇంటర్‌నెట్ & వికీపీడియా ప్రసార సాధనాలు

★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# అనంతపురం జిల్లా దశాబ్ది కథలు – స్త్రీ జీవిత చిత్రణ



మఠం బసవరాజ
పరిశోధక విద్యార్థి, తెలుగు & అనువాద విభాగం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.
చరవాణి : 99898 51665

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ప్రాచీన భారతీయ సమాజం పురుషాధిక్య సమాజం. పురుషాదిక్య సమాజం స్త్రీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేసి వివక్షతకు గురిచేసింది. దీనికి కారణం ఆ కాలంలో స్త్రీలకు విద్య , రాజకీయ,ఆర్థిక స్వేచ్ఛ లేకపోవడం. స్త్రీకి స్వేచ్ఛనిస్తే అణిగి మణిగి ఉండదనే భావం పురుషుల్లో పేరుకుపోయింది. పెద్దలు నిర్ణయించిన వివాహమే కలకాలం మనుగడ సాగిస్తుందనే ఆలోచన బలంగా నాటు పోయింది. కాబట్టి ఆడపిల్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి బాల్య వివాహాలు చేశారు. ఈ విధంగా స్త్రీ శక్తిని భారతదేశంలో అణిచివేయబడింది. తర్వాత కాలంలో రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి సంఘసంస్కర్తలు స్త్రీ స్వేచ్ఛ కోసం ఉద్యమించారు.ఫలితంగా స్త్రీలు సమాజంలో గౌరవించబడ్డారు. మారుతున్న సమాజం స్త్రీల ఆలోచన విధానంలో అనేక మార్పులు వచ్చాయి. స్త్రీ చైతన్యం కోసం ఉద్యమించి వారి హక్కులను వాళ్ళు సాధించుకున్నారు. సామాజిక ,ఆర్థిక ,రాజకీయ మొదలకు అనేక రంగాల్లో స్త్రీలు పురుషునితో సమానంగా పోటీపడి వారి సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. కావున నేటి సామాజికాభివృద్ధిలో స్త్రీల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనది. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా స్త్రీలు కూడా తన తన సమస్యలను తామే పరిష్కరించుకొని, సామాజిక శ్రేయస్సు కొరకుతన వంతు బాధ్యతను వారు నిర్వర్తించారు.

**కీలకాంశాలు :**

తారతమ్యం, చాకిరి, వివక్షత, వికృతి, అడ్డ పట్టీలు, లోగిలిల్లు, హోరు.

**ఉపోద్ఘాతం :**

సమాజంలో స్త్రీ పురుషులిద్దరు సమాన ప్రాధాన్యాల్ని కలిగి వుండాలనేది అభ్యుదయవాదుల ఆలోచన. అయితే కొన్ని శతాబ్దాలుగా స్త్రీలు, పురుషాధిక్య సమాజంలో అణచివేయబడడం చారిత్రకంగానూ, సాహిత్యరూపాల్లోనూ

చూస్తున్నాం. దీనికి ప్రధానకారణం స్త్రీకి విద్యావసతి కల్పన లోపమనే తెలుస్తుంది. పురుషుడు మాత్రమే కుటుంబాన్ని చక్కగా సరిదిద్దగలడనేది ప్రాచీనుల అభిప్రాయం. అయితే అనాదిగా వస్తున్న కుటుంబజీవన విధానంలో స్త్రీలు గుర్తింపబడని కుటుంబభారాన్ని వహిస్తున్నారు. ఏనాటికైనా అమ్మాయి ఇతరుల సొత్తు అనేది చాలామందిలో గూడుకట్టుకున్న అభిప్రాయం.

స్త్రీకి విద్య, ఆర్థికస్వేచ్ఛ, సమాజంలో గౌరవం, వైవాహిక స్వేచ్ఛ ఉన్నప్పుడు పురుషుని కన్నా మిన్నగా సమాజంలో రాణిస్తుందనేది స్పష్టం. చాలాకాలం వరకు స్త్రీకి విద్యను దూరం చేశారు. ఆర్థికస్వేచ్ఛ యిస్తే మహిళ అణిగిమణిగి ఉండదనే ఆలోచన పురుషుల్లో పేరుకుపోయింది. పెద్దలు నిర్ణయించిన వివాహమే కలకాలం మనుగడ సాగిస్తుందనే ఆలోచన బలంగా నాటుకుపోయింది. కొన్ని సందర్భాల్లో వయస్సు తారతమ్యాన్ని పట్టించుకోకుండాపోయింది.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బాలికావిద్యను, స్త్రీవిద్యను ప్రోత్సాహించడం బాగా జరుగుతోంది. 'ఇంటికి దీపం ఇల్లాలు' అనేది యథార్థమైన నానుడిగా మారింది. ఒక స్త్రీ విద్యను అభ్యసిస్తే తన పిల్లలతో పాటు కుటుంబసభ్యుల్ని సైతం చైతన్యపరుస్తుందనేది స్పష్టం. సమాజంలో కొన్ని శతాబ్దాలపాటు స్త్రీ విలాసవస్తువుగా భావించబడింది. అయితే పురుషుడితో పాటు బాధ్యతల్ని, సమాజగౌరవాన్ని స్త్రీ కూడా వహించగలదనేది ఆధునిక విషయం. గ్రామసీమల్లో, పట్టణాల్లో కూడా పొట్టకూటి కోసం వచ్చే స్త్రీలను వంచన చేసి ఇబ్బంది పాలుచేసే మేకవన్నె పులులు ఎందరో ఉన్నారు. తన చుట్టూ ఉన్న వికృతచేష్టల్ని ప్రదర్శించే పురుషుల్ని తప్పించుకుని స్త్రీ ధైర్యంగా జీవనం చేయడం చాలా కష్టమని తెలుస్తుంది. మారుతున్న సమాజంలో స్త్రీవాద ఆలోచనలు, బలంగా కొన్ని సందర్భాల్లో వ్యక్తమమౌతున్నాయి. స్త్రీ చైతన్యంవల్ల కుటుంబచైతన్యం తద్వారా సమాజ చైతన్యం వికసిస్తాయి. మహిళా చైతన్యం వల్ల అణగారిన మహిళా వర్గాల్లోని అభ్యుదయ భావపరంపర సమాజాభివృద్ధికి బాటలు పరుస్తుంది.

ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా దశాబ్దికథల్లో చోటు చేసుకున్న స్త్రీలసమస్యల్ని స్త్రీ చైతన్యాన్ని, స్త్రీల జీవితాల్ని స్థాలీపులాకన్యాయంగా విశ్లేషించడం ఈ వ్యాస ముఖ్యోద్దేశం!

అనంతపురం జిల్లా దశాబ్ది కథల్లో కనిపించే స్త్రీల జీవితాలను నాలుగురకాలుగా విభజించుకుని పరిశీలించవచ్చు.

**విద్యావంతులు, ఉద్యోగినుల జీవితం :**

చదువు ఏ సామాజికవర్గంలోనైనా చైతన్యాన్ని తీసుకుని వస్తుంది. అక్షరజ్ఞానమే కాక విషయపరిజ్ఞానం కూడా విద్యలో ప్రధానం. కనుక చదువుకున్న స్త్రీలలో సహజంగానే ఆలోచించే గుణం, ప్రశ్నించే తత్త్వం, ఎదిరించే ధైర్యం కలుగుతాయి. అనంతపురం జిల్లా కథల్లో చదువుకుని ఉద్యోగం చేస్తూగాని, ఉద్యోగం చేయకుండా గాని చైతన్యం కలిగిన స్త్రీలు కొందరు కనిపిస్తారు.

నిర్మలారాణి రచించిన మూడో అవతారం స్త్రీకి ఉద్యోగం అవసరం అని ఆర్థికస్వేచ్ఛను తెలిపే సామాజికచైతన్యం కలిగిన కథ. ఈ కథలో మానస తల్లి వసుంధర. మానస ఉద్యోగం చేస్తున్న మహిళ. వసుంధర ఉద్యోగం వద్దు ఇంటి పట్టునే ఉండమంటుంది. దానికి కారణం మానసను పెళ్లి చేసుకోబోయే వ్యక్తి ఉద్యోగం వదులుకోమని ఇంట్లోనే ఉండమని ఆంక్షలు విధించడమే. మానసకు ఉద్యోగం వదులుకోవటం ఇష్టం ఉండదు. అతనిని పెళ్లి చేసుకోనంటుంది. ఇప్పుడే యిన్ని ఆంక్షలు విధించిన వ్యక్తి భవిష్యత్తులో తనను, తన వ్యక్తిత్వాన్ని గౌరవించే మనిషి కాదని, తన జీవితం సజావుగా సాగదని గ్రహిస్తుంది మానస. "ఉద్యోగం పురుషలక్షణం" అనేది పాత పాట. కానీ నాగరిక సమాజంలో స్త్రీకి ఉద్యోగం చాలా అవసరం. తన కాళ్లమీద తాను నిలబడాలనుకుంటుంది. అమ్మాయి ఉద్యోగం చేయాల్సిన అవసరం చాలా ఉంది. స్త్రీకి నవసమాజంలో ఆర్థిక సమానత్వం ఉండాలనే ఆలోచన మానసలో ఉంది. స్త్రీకి స్వేచ్ఛ ఉండాలి. మగవాడికి ఎంత స్వేచ్ఛ ఉందో స్త్రీకి అంతే స్వేచ్ఛ ఉండాలి. పూర్వ

కాలంలోనైతే 'స్త్రీ చదువుకుని ఉద్యోగం చేయాలా ఊళ్లు వెలగబెట్టాలా' అని అనుకునే వాళ్లు ఛాందస భావాలు కలిగిన వారు. స్త్రీని ఒక భోగ్యవస్తువుగానే చూచేవారు. స్త్రీలు ఇంటిలోనే ఉంటూ చాకిరి చేసేవారు. ఆధునిక కాలంలో స్త్రీలలో చైతన్యం కలిగి స్వేచ్ఛ, ఆర్థిక సమానత్వం కావాలనుకోవటం ఆరంభమైంది. "స్త్రీ స్వేచ్ఛ" అనేది ఆధునిక మహిళ అవసరంగా భావిస్తూ ఉంది. అందుకే "నా పెళ్లికి, ఉద్యోగానికి సంబంధం లేదు. మగవారు ఎందుకు ఉద్యోగం చేస్తారో ఆడవాళ్లూ అందుకే ఉద్యోగం చేయాలి. ఇద్దరికీ ఆర్థికస్వేచ్ఛ ఉండాలి. ఇద్దరికీ అన్నీ విషయాలలోను సమాన బాధ్యతలుండాలి. తన భార్య ఉద్యోగం చేయకూడదని ఆంక్ష పెట్టినవాడు మనిషిగా రేపు ఆమెను గౌరవిస్తాడంటే నాకు నమ్మకంలేదు" అంటుంది మానస.

కేవలం స్త్రీలను పిల్లల్ని కనే యంత్రంగానో, వెట్టి చాకిరి చేసే బానిసగానో చూడటం చాలా తప్పని, స్త్రీకి స్వేచ్ఛ ఉండాలని, తన కాళ్లమీద తాను నిలబడాలంటే స్త్రీ తనకు తగిన ఉద్యోగం ఒకటి చేసి కష్టపడి తన సంపాదనతో సమాజంలో గౌరవంగా బతకాలనీ, స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే యీ దేశం కూడా పురోభివృద్ధి వైపు పయనిస్తుందని, స్త్రీకి ఉద్యోగం అవసరం లేదు అని చెప్పడం కేవలం సమాజంలో పురుషాధిక్యాన్ని చెప్పటమే అవుతుందని మానస యీ కథలో పురుషాధిక్యసమాజంపై తిరుగుబాటును కనబరిచిన మహిళ.

**దళిత స్త్రీ చిత్రణ :**

భారతీయ సమాజం పితృస్వామ్య సమాజమేకాక కుల సమాజం కూడా. భారతదేశంలో వేలాది కులాలున్నాయి. వీటిలో పీడక కులాలు, పీడిత కులాలు ఉన్నాయి. భారతదేశ జనాభాలో ఎనభై అయిదు శాతం మంది ప్రజలు పీడితకులాల వాళ్లే. పురుషస్వామ్య సమాజ పెత్తనం ద్వారా అన్ని కులాలలోని స్త్రీలు ఇబ్బందులపాలు అవుతున్నారు. పీడితకులాలలోని స్త్రీలు అటు పై కులాల స్త్రీ పురుషులతోను, ఇటు పీడిత కులాల పురుషులతోను సతమత మౌతున్నారు. పీడిత కులాలలో కూడా దళితస్త్రీలు పై వర్ణాలలోని స్త్రీపురుషులతో మాత్రమేకాక వృత్తి కులాల స్త్రీపురుషుల ద్వారా బాధలు పడుతున్నారు. అంతేకాక దళితకులం లోని పురుషుల నుంచి కూడా దళితస్త్రీలు ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తోంది. భారతీయ సమాజనిర్మాణంలో దళితస్త్రీల పాత్ర అనిర్వచనీయమైంది. అయినా వాళ్ల జీవితం అత్యంత అవమానకరమైంది. దళిత పురుషులతో పాటు దళిత స్త్రీలు కూడా సాంఘిక వివక్షను ఎదుర్కొంటూ సాంఘికమర్యాదకు దూరమౌతూ శ్రమకు తగిన ఫలితాన్ని పొందలేకపోతున్నారు. వీటికి అదనంగా దళిత స్త్రీలు పై కులాల పురుషుల నుంచి లైంగికహింసకు గురి అవుతుండటం వాస్తవం. దళిత స్త్రీల జీవితాల్లోని ఈ సాంఘిక వికృత వివక్షలు అనంతపురం దశాబ్ది కథలు కొన్నింటిలో కథకులు వాస్తవికంగా చిత్రీకరించారు.

మలుపు అనే కథను నిర్మలారాణి రచించారు. దళితస్త్రీని మోసం చేసి గర్భవతిని చేసిన అగ్రవర్ణ యువకుడిపై తిరుగుబాటును కలిగిన దళితస్త్రీ కథ యిది.

ఈకథలో దళితుడైన నాగప్ప కూతురు సునీత. సునీత, ఉమ ఇద్దరూ స్నేహితురాళ్లు. అనంతపురంలో డిగ్రీవరకు చదువుకుంటారు. సునీతను రఘు ప్రేమించి, వంచించి గర్భవతిని చేస్తాడు. ఆపై పెళ్లి చేసుకోనంటాడు. రఘువాళ్ల నాన్న, కొందరు పెద్దమనుషులు నాగప్ప దగ్గర పంచాయితీ పెడతారు. జరిగిన దానికి అంతో ఇంతో ఇస్తామని సునీత శీలానికి వెలకడతారు. సునీత ఒప్పుకోదు. ఈ విషయం ఉమా ద్వారా మహిళాసంఘం వాళ్లకు తెలుస్తుంది. మహిళాసంఘం వాళ్లు వచ్చి పెళ్లి జరిపించి న్యాయం చేస్తామంటారు.

"నాకు న్యాయం చేస్తామని, అండగా నిలబడతామని మీరంతా వచ్చారు. న్యాయం జరిపించమని గట్టిగా అడగమన్నారు. మౌనవ్రతం చెయ్యమంటున్నారు. మౌనంగా కాదు గొంతు చించుకొని అరుస్తున్నాను. నేను కోరుకునే న్యాయం ఒకటే అరిటాకు ముల్లు సామెతలో ఆడపిల్లను వెలివేసి, ఈటె ల్లాంటి మాటలతో గుచ్చిగుచ్చి చంపారు.

ఆడజన్మకు చెప్పలేనంత అన్యాయం జరిగింది. నేనట్లా చావను. ఈ పరిస్థితికి కారణం అయిన మగవాడిని సమాజం నుండి వెలివెయ్యండి. ఆడదంటే ఆడుకుని విసిరేసే బొమ్మ అనుకునే మగాళ్లకి బుద్ధిచెప్పాలని మీరంతా అన్నారు కదా? అందుకే రఘు లాంటి నీచుల్ని సంఘం నుండి బహిష్కరించండి. ఏ ఆడపిల్ల రఘులాంటి పశువును పెళ్లాడటానికి ముందుకు రాకూడదు. అదే వాడికి సరైన శిక్ష'' అని మహిళాసంఘం వాళ్లతో అంటుంది.

సభ్యసమాజంలో అగ్రవర్ణ కులాల యువకులు దళితస్త్రీలను ప్రేమ పేరుతో వంచించి మోసం చేసి పెళ్లి విషయానికి వచ్చేసరికి తప్పించుకుని మోసం చేస్తున్నారు. ఈ సాంఘిక విషయాన్ని అగ్రకులాల పురుషాధిక్యతను ఎదుర్కొని బిడ్డకు జన్మ నివ్వడానికి కూడా వెరవని వనిత సునీత. దళితస్త్రీ చైతన్యానికి ప్రతీక. ఆధునిక సమాజంలో దళిత యువతులు, అగ్రవర్ణాల యువకుల కపటప్రేమకు, వంచనకు బలి కాకూడదనే ఆలోచనను కలిగిస్తుంది. సమానత్వాన్ని, వివాహ స్వేచ్ఛను, ఆర్థిక సమానత్వాన్ని చాటి చెప్పిన యువతి సునీత.

**వ్యవసాయ మహిళా జీవిత చిత్రణ :**

భారతదేశం వ్యావసాయక దేశం. దేశ జనాభాలో డెబ్బైఅయిదు శాతం మంది భూమిని నమ్ముకుని వ్యవసాయం ప్రధాన ఆధారంగా బ్రతుకుతున్నారు. భారతదేశంలో భూస్వామ్యవ్యవస్థ బలపడటానికి వ్యవసాయం ప్రధానవాహిక అయింది. భూమి సొంతదారులైన రైతులు వ్యవసాయం చేయడానికి అవసరమైన పనిముట్లు తయారుచేసేవాళ్లు. పొలంలో పనిచేసి పంటలు పండించే వాళ్లు - వీరందరూ కలిస్తేనే వ్యవసాయరంగం సంపూర్ణమౌతుంది. వ్యవసాయ వ్యవస్థలో భూస్వామ్య లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అందులో మంచి, చెడు రెండూ వున్నాయి. అనంతపురం జిల్లా యిప్పటికీ ప్రధానంగా వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంది. వ్యవసాయ కుటుంబంలో సాధారణంగా మగవాడిదే పెత్తనంగా ఉంటుంది. స్త్రీలు పురుషుడి ఆదేశాలు అనుసరించడానికే పరిమితం అవుతారు.

వ్యవసాయ కుటుంబాలలోని స్త్రీలు తాము బ్రతకటానికి తమ కన్నబిడ్డల్ని కూడా అమ్ముకునేటట్టు చేయటం గురించి 'నమ్ముకున్న రాజ్యం' కథ మనకు తెలుపుతుంది.

ఇందులో కమలాబాయి అనే పేదమహిళ సున్నపురాళ్లు కొట్టుంటుంది. ఈమెకు రామానాయక్, భీమ్లానాయక్, చెందూ అనే ముగ్గురు కొడుకులతో పాటు కూతురు సక్కుబాయి ఉంటుంది. వీరు కూడా వాళ్ల అమ్మ చెప్పిన పని చేస్తూ సున్నపురాళ్లలో ఉంటారు. పదారేండ్ల కమలాబాయికి సోమ్లానాయక్ తో పన్నెండేండ్ల కిందట వివాహం అయింటుంది. తండ్రి మేగ్యానాయక్ సన్నకారు రైతు కావడంతో కమలాబాయిని ఎక్కువ చదివించలేదు. పెండ్లి తరువాత మెట్టింటి కొచ్చిన కమలాబాయి ఇంట్లో అందరితోనూ కలిసిపోయి వ్యవసాయం చేస్తూ హాయిగా గడుపు తుండేది. అదంతా కలగా మారిపోయి వరుసగా నాలుగైదు సంవత్సరాలు వొరుపు వస్తుంది.

సున్నపురాళ్లను పేర్చి బట్టీలో కనిపిస్తున్న కట్టెలకు అగ్గిపుల్ల గీసి, పక్కబట్టీలో సున్నం తోడుకుని బండిమీద వేసుకుని అమ్మడాని కని సోమ్లానాయక్, కమలాబాయి వెళ్తారు. ఆ బండి పుచ్చుబట్టి నొగల మీదున్న అడ్డపట్టీలు పగిలి అన్నీ వొదులై ఉంటాయి. కొత్త బండి తెచ్చుకునేంత శక్తి కూడా వారికి ఉండదు. సున్నాన్ని అమ్ముకుని, వచ్చిన డబ్బులతో సరుకులు తీసుకుని, యింటికివస్తూ, కరువు వల్ల తగ్గిపోయిన వ్యాపారాన్ని తిట్టుకుంటు వస్తుంటే గుంతకల్లులో పిల్లలను కొనుక్కుంటారనే విషయం గుర్తుకొస్తుంది. రాత్రి భోంచేసిన తరువాత పక్కింటివాళ్లు పక్కపక్కనే ఉన్నందున అందరూ లోగిల్లో కూర్చొని వ్యవసాయం గురించి, వర్షాలు పడలేదని, రాబోయేకాలం గడ్డుకాలం అవుతుందని, టౌను కెళ్దామంటే వెళ్లలేక పోతున్నామని దినదినం గండమవుతున్నదని బాధపడతారు.

కమలాబాయి నెలలు నిండి నొప్పులతో బాధపడుతూ ఆస్పత్రికి వెళ్తుంది. సోమ్లానాయక్ ఆమెను ఓదార్చుతుంటాడు. అక్కడ ఆమెను చూచినవాళ్లు ''ఆ ముసిలిదానికి కడుపా'' అంటే సోమ్లానాయక్ ''ఆమె కింకా ముప్పైరెండేండ్లు

కూడా లేవని కరువువల్ల, పని ఒత్తిడి పెరిగి అలా కనిపిస్తుంద"ని చెప్తాడు. పక్కనున్న వాళ్లు కమలాబాయికి ఆరుమంది పిల్లలని తెలిసి ఆపరేషన్ చేయించుకోవచ్చు కదా అంటే "ఆపరేషన్ సేయిచ్చుకుంటే సంసారం గడసద్దా తల్లీ? పిల్లల్ని అమ్ముకోడానికే కంటావుండాను" అని చెబుతుంది. కమలాబాయి "రగతం పంచుకొని, పేగుతెంచుకొని పుట్టిండే బిడ్డలు ఇద్దరు ఇప్పుడు ఎక్కడున్నారో" అని వేదన పడుతుంది.

వ్యవసాయాన్ని నమ్ముకున్న కమలాబాయికి కరువు పరిస్థితుల్లో కష్టపడినా సంసారం జరగకపోవటంతో తన నలుగురు పిల్లల్ని బ్రతికించుకోవటానికి నవమాసాలు మోసి, రక్తం పంచుకుని పుట్టిన బిడ్డల్ని మనసు చంపుకుని అమ్ముకుంటుంది.

తల్లిదండ్రులు చాలా సహజంగా బ్రతకాల్సిన సమాజంలో కరువు వల్ల సహజ జీవితం లభించక, తాము బతకడం కోసం అమ్ముకోవడానికే పిల్లల్ని కనే పరిస్థితి వస్తుంది. ఇది కరువు కుటుంబవ్యవస్థ మీద చేసే దాడి.

**కరువు కథలు – మహిళా జీవిత చిత్రణ :**

కరువు - కక్షలు, అనంతపురం జిల్లా స్త్రీలమీద విశేషమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. పిల్లల పెళ్లి విషయంలో తల్లడిల్లిపోతున్నది తల్లి. తాగునీటి కోసం గొడవలు పడుతున్నది గృహిణి. అప్పులపాలైన భర్త ఆత్మహత్య చేసుకుంటే గృహిణి వితంతువు అయిపోయి కుటుంబ భారాన్ని మోయాల్సి వస్తోంది. ముఠాకక్షల్లో భర్తలు మరణిస్తే వితంతువు అయిపోయి పిల్లల పెంపకానికి నానావస్థలు పడుతున్నది స్త్రీయే. ముఠాకక్షల్లో ఎదిగొచ్చిన కొడుకులు బలైపోతే పురుషుడికన్నా స్త్రీయే ఎక్కువగా విలవిల్లాడిపోతున్నది స్త్రీయే!. తొమ్మిది నెలలు మోసి కన్న సంతానాన్ని పొట్టకూటి కోసం నిర్దాక్షిణ్యంగా అమ్ముకుంటూ విపరీతంగా బాధపడుతున్నది స్త్రీయే. పేదరికంతో మగ్గుతున్న కుటుంబాన్ని రక్షించటం కోసం వ్యభిచారకూపంలోకి దిగుతున్నది స్త్రీయే. కూతురు వ్యభిచారంలోకి దిగినప్పుడు, ఆమె రోగంతో తిరిగి వచ్చినపుడు గుండెలు బాదుకుంటున్నది స్త్రీ అయిన తల్లే. ఈ పరిణామాలను అనంతపురం జిల్లా కథారచయితలు సమగ్రంగా కాకపోయినా చాలావరకు తమకథల్లో చిత్రించారు.

'వర్తమానం హోరులో' అని ఆర్. శశికళ రచించిన కథలో కుటుంబాన్ని కరువు ఒక ఊరు నుంచి ఇంకొక ఊరికి వెళ్లేట్టు చేసి యీ కథలోని స్త్రీ ప్రాణం పోగొట్టుకొనేటట్టు చేస్తుంది.

ఇందులో సోమిగాడు, భార్య అదిలచ్చిమీ, ఇద్దరు పిల్లలు కరువు రావటంతో ఉన్న ఊర్లో బ్రతకలేక వేరే ఊరికొచ్చి రాళ్లు కొట్టే పనిలో జీవనం సాగిస్తుంటారు. వీళ్లకు ప్రతిరోజూ అర్ధాకలితోనే బ్రతుకు గడిచిపోయేది. చిరిగినబట్ట పేలికలతో రోడ్డు ప్రక్కన చిన్నగుడిసె వారి సంచార జీవితానికి నిదర్శనం.

ఒకరోజు వర్షం మొదలవగానే లక్ష్మికి కళ్లు తిరిగినట్టవుతుంది. వర్షం ఎక్కువ అవటంతో పిల్లలతో సహా సామాన్లు మూట కట్టి దగ్గరున్న హైస్కూల్లోకి చేరుకుంటారు. లక్ష్మి ధర్మాసుపత్రిలో కాన్పు అయినపుడు ఆపరేషన్ చేయించుకుంటే నూర్రూపాయలు యిస్తారని ఆశపడితే అది చేతికందేవేళకు సగం మాత్రమే అవుతుంది. తిండికి గడవని రోజుల్లో పసికందును తీసుకుని పనికి పోవటంతో ఒళ్లంతా పచ్చిపుండవడంతో వర్షం పడుతున్న రాత్రే పిల్లోనికి పాలిస్తూ రక్తస్రావంతో చనిపోతుంది.

సొంత ఊర్లో బ్రతకలేక, వేరే ఊర్లో బ్రతుకుదామనుకున్న సోమిగాని భార్య ఆదిలచ్చిమి అర్ధాకలితో, అనారోగ్యంతో ప్రాణం పోగొట్టుకుంటుంది. కరువు ఆ నిరుపేదల మధ్య రక్తసంబంధం కూడా తెగడానికి కారణమౌతుంది. వర్షం వచ్చి, ఊర్లో పంటలు పండితే తమ ఊరు వెళ్దామనుకుంటారు ఈ కథలోని పాత్రలు. కానీ కరువు యీ కథ లోని స్త్రీని అర్థాంతరంగా బలి తీసుకుంటుంది. ఈ స్త్రీ తమ సొంత ఊర్లో కూటికి జరగక వేరే ఊరువెళ్లి అనాథ శవమైంది. ఈ వర్తమానంలో రైతుల పరిస్థితి అందులోనూ అనంతపురంజిల్లాలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న కుటుంబాలు

చాలా ఉన్నాయి. ఇలా స్త్రీలు సమాజంలో తాము, తమ కుటుంబాల్ని పోషించడంలో ఎన్నో రకాల బాధలను, సమస్యలను ఎదుర్కొంటున్నారో అనంతపురం కథకులు తమ కథల్లో హృద్యంగా చిత్రించారు.

**ఆధార గ్రంథాలు :**


1. బాలగొండ ఆంజనేయులు-మొగ్గల్జడ శ్రీ షిరిడి సాయి పబ్లికేషన్స్, అనంతపురం, మొదటి ముద్రణ: ఏప్రిల్, 2006.
2. రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి-కథాంశం రచయిత, ప్రథమ ముద్రణ, (తెలుగు కథానిక సాహిత్య విమర్శ) ఏప్రిల్, 2006.
3. సింగమనేని నారాయణ-సింగమనేని నారాయణ కథలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
4. సింగమనేనినారాయణ-సమయమూ సందర్భమూ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, (సాహిత్యవ్యాసాలు)
5. జి. నిర్మలారాణి గాజుకళ్లు (కథలు)
6. నూకా రాంప్రసాద్ రెడ్డి - సీమకక్షల కథలు పెన్నేటి పబ్లికేషన్స్,
7. వల్లంపాటి వెంకటసుబ్బయ్య - రాయలసీమలో ఆధునికసాహిత్యం, సామాజిక సాంస్కృతిక విశ్లేషణ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.


★★★

భావవీణ
BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
Article Link : https://www.bhavaveena.com/

# శ్రీరంగాచార్య పరిశోధన ప్రవణత్వము



చింతలపల్లి రాఘవేంద్రరావు
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం,
పాలమూరు విశ్వవిద్యాలయం.
Email :
chraghavenderine@gmail.com

మన్నెమోని కృష్ణయ్య
పరిశోధన పర్యవేక్షకులు,
తెలుగు విభాగం, పాలమూరు
విశ్వవిద్యాలయం.
Mobile : 9494631175



సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.P.) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

తెలంగాణలో ఒక మారుమూల పల్లెలో సామాన్య కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులు అందించిన సంస్కార బలంతో, స్వయంకృషితో ఎదిగి విద్యాబలాన్ని మూటగట్టుకున్నవారు శ్రీ పెరంబూదూరు శ్రీరంగాచార్య. పాలెం ప్రాచ్య కళాశాలలో అధ్యాపకునిగా, ప్రాచార్యునిగా ఎన్నో సంవత్సరాలు బోధన చేసి కళాశాల అభ్యున్నతికి పాటుపడినవారు. తాను చేసిన రచనలు, పరిశోధన, పరిష్కరణలను స్థాలీపులాక న్యాయంగా చూపెట్టడం ఈ వ్యాస ముఖ్యోద్దేశ్యం.

**కీలక పదాలు :**

పరిశోధన, పరిష్కరణ, ప్రణత, సంపాదకీయం.

**ఉపోద్ఘాతం :**

శ్రీరంగాచార్య నిత్య సాహిత్య కృషీవలుడు. సుమారు 40 సంవత్సరాల నుండి సంస్కృత, ఆంధ్ర, ద్రావిడ సాహిత్యంలో నిర్విరామ కృషి సల్పి రవి గాంచని చోట కవి గాంచునన్నట్లు ఎన్నో సాహిత్య కుసుమాలను వికసింపచేసి ఉత్తమ ఆచార్యునిగా, పరిశోధకునిగా, పరిష్కర్తగా, పీఠికాచార్యులుగా గుర్తింపు పొందినారు.

శ్రీరంగాచార్యల పరిశోధన, పరిష్కరణ, సమీక్ష,విమర్శ, ప్రామాణికతకు, ప్రవణతకు పెట్టింది పేరు. శ్రీరంగాచార్య విద్యార్థి దశ నుండే వివిధ పత్రికల్లో కార్టూన్ కవితలు. వ్యంగ్య రచనలను మారు పేర్లతో రాసే వారు. అప్పట్లో ఆంధ్రజనత, స్వతంత్ర, ఆంధ్ర భూమి మొదలైన పత్రికల్లో వచ్చేవి. విస్మరణకు గురైన ఎన్నో పుస్తకాలను, సాహిత్య విషయాలను. ప్రకాశింపజేసిన వారు శ్రీరంగాచార్యులు.

**చందుపట్ల శాసనం :**

(రుద్రమదేవి మరణ శాసణం) చందుపట్ల శాసనంపై (1966 సెప్టెంబర్‌లో) భారతి పత్రికలో ఒక విమర్శనాత్మక వ్యాసం రాశారు. దీనిపై అప్పట్లో విస్తృత చర్చ జరిగింది తదనంతర కాలంలో ఈ శాసనం ఉస్మానియా విశ్వ విద్యాలయం ఎం.ఎ (తెలుగు) విద్యార్థులకు ఒక పాఠ్యాంశంగా రూపొందించారు. ఒకరకంగా ఈ శాసనం ప్రపంచానికి తెలిసేలా చేసినారు శ్రీ రంగాచార్యులు.

**మరింగంటి కవులు :**

తెలుగు నేల మీద మరింగంటి వారి వంశం ఒక సుందర సాహితీవనం మరింగింటి కవులందరూ విధ్వత్కవులు గా ప్రసిద్ధి చెందినారే.. క్రీ. శ. 14 వ శతాబ్ధంమొదలు నేటి వరకు మరింగంటి సాహిత్య విస్తరణ బహుముఖీనమైంది. అలాంటి విశేష సాహిత్య సృజన గల "మరింగంటి కవుల సాహిత్య సేవ" అనే శీర్షికను ప్రధానంగా చేసుకుని పరిశోధన చేసినారు. వీరు ఈ అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నుండి పి. హెచ్.డి. పట్టా పొందినారు. దేనికి సంబంధించి చాలా పరిశోధనా వ్యాసాలు అనేక పత్రికల్లో రాశారు. శ్రీరంగాచార్య ఈ పరిశోధనకు వందల పుస్తకాలు పరిశీలించినారు. వాటిల్లో తెలుగుకు సంబంధించి 81 పుస్తకాలు, సంస్కృతం 15, ఆంగ్ల గ్రంధాలు 2, తమిళ పుస్తకాలు 4, ఉర్దూకు సంబంధించి 2 పుస్తకాలు, నిఘంటువులు 4, 2 ప్రత్యేక సంచికలు, వ్యాసాలు 19 ఉటంకించినారు.

ఈ సిద్ధాంత గ్రంధాన్ని టి.టి.డి. వారు 1990లో ప్రచురించినారు. అప్పటి నుండి నేటి వరకు మరింగంటి కవులను గూర్చిన అన్వేషణ కొనసాగిస్తూనే ఉన్నారు. తదనంతం కాలంలో అనేక గ్రంధాలను పరిష్కరించి మరింగంటి కవుల సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. తెలుగు మరియు తమిళనాట విస్తరించిన వీరి వంశాన్ని తీసుకుని అందులో ఉన్న కవి పండితులను గూర్చి, వారి రచనలను గూర్చి పరిశోధించడం, వాటి ప్రతులను సేకరించడం, అందులోని విషయాలను అంచనా వేయడం, వాటిని పరిష్కరించడం, క్రటించడం,నిబద్ధతలు గల పరిశోధకునిగా శ్రీరంగాచార్యకే సాధ్యపడింది. ఈ పరిశోధన వల్ల శ్రీరంగాచార్య చాలా మంది మరింగంటి కవి పండితుల కావ్యాలను ప్రపంచితం చేసిన మేటి పరిశోధకులు అనడం సత్యదూరం కాని విషయం.

**ప్రతిభా రాఘవం :**

ప్రతిభా రాఘవం శ్రీరంగాచార్య సంపాదకత్వాన వెలువడిన మరొక గ్రంథం. ఇది వీరి తండ్రి గారైన శ్రీ పరుంబార్ రాఘవాచార్యుల రచన. ప్రతిభా రాగవంలో నాలుగు తెలుగు శతకాలు, 8 సంస్కృత స్తోత్రాలు, చాటువులు, బంధ కవిత, చిత్రపద్య పరిచయం ఉన్నాయి. ఇది ప్రతిభా రాఘవమే కాదు, మనోరంజక రచనా లాఘవం కూడా శ్రీరంగాచార్య "ప్రతిభా రాఘవం" అని పేరు పెట్టి వెలుగులోకి తేవటం ముదావహం. ఒక విధంగా తన తండ్రిని అక్షర చిరంజీవిని చేశాడు శ్రీరంగాచార్య. ఈ విధంగా శ్రీ రాఘవాచార్యుల లభ్య సాహిత్యాన్ని పరిష్కరించి ప్రతిభా రాఘవం పేరుతో ప్రాచుర్యలోకి తెచ్చినారు.

**దేశిక సాహితి :**

ఆసూరి మరిగంటి అప్పల దేశికుల రచనల్ని పూర్వ సూరుల సేకరణకు తన సంగ్రహాన్ని కూడా జోడించి "దేశిక సాహితీ" పేరుతో గ్రంథరూపంలో వెలువరించారు శ్రీరంగాచార్య. దీనికి సంపాదకత్వం కూడా వహించి ఈ గ్రంథాన్ని పాఠకలోకానికి పరిచయం చేశారు. వీరు దేశికసాహితలో 18 మంగళ హారతుల్ని క్రోడీకరించారు. ఆ మంగళ హారతుల్లో క్రీడీకరించారు. ఈ మంగళ హారతుల్లో వస్తు వైవిధ్యంతోపాటు భక్తి, జ్ఞానం, వైరాగ్యం, సంప్రదాయానికి ప్రాధాన్యతనిచ్చ విశిష్టాద్వైత ప్రత్యేకతను కవి చాటారని తన సంపాదకీయంలో శ్రీరంగాచార్య తెలియజేశారు.

**ఎర్రగుడిపాటి వేంకటకవి రచించిన విష్ణుమాయా విలాసం :**

శ్రీరంగాచార్య మరియు వజ్జల సుబ్రహ్మణ్య శర్మల సంపాదకత్వంలో వెలువడిన మరొక గ్రంథ రాజం ఇది. 2014లో టిటిడి ప్రచురణ సంస్థ ప్రచురించింది. ఈ గ్రంథానికి "సమర్పణం" పేరుతో గొప్ప పీఠిక శ్రీరంగాచార్య రాశారు. ఇందులో 8 మంది కవులురాసిన 8 విష్ణు మాయా విలాస కావ్యాలు ఉన్నట్లుగా శ్రీరంగాచార్య విమర్శనాత్మకంగా పేర్కొన్నారు. తెలుగు సాహితీ లోకంలో ఎన్నో రచనలు మరుగునపడి విస్మరణకు గురైనవి. భాగ్యం కలిగించి గురుతరమైన బాధ్యతను డా॥. శ్రీ రంగాచార్య తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. ఆ క్రమంలో ఎ.పి. సాహిత్య అకాడమీ వీరి పరిష్కరణతో దశరథరాజ నందన చరితము, తాలాంక నందిని పరిణయం ప్రబంధాలను వెలువరించారు. అందులో ఒకటి ఓవర్ధనం వెంకట నర్సింహాచార్యుల రచన "శ్రీ లక్ష్మీ నృసింహ వైభవం". శ్రీలక్ష్మీ నృసింహ వైభవం ఒక కొత్త "లాలి ప్రహరి" ప్రక్రియ. ఇటువంటి రచనలు తెలుగులో వెలుగు చూసినవి తక్కువ. ఈ రచనలను పరిష్కరించాలన్నప్పుడు ఈ ప్రక్రియ నిర్వహణ విశేషాలు, ఛందోవిశేషాలు, ఇలాంటి ప్రక్రియను కవులు ఏ సందర్భంలో రచిస్తారు, దాని పూర్వాపరాలు, సమయ సందర్భాలు మొదలైన అంశాలను పరిశీలించుకోవాల్సి ఉంటుంది. కవి ప్రతిభను కూడా పరిగణనలోకి తీసుకుని ఇందులోని కావ్య నిర్మాణ చతురతను సమగ్రమైన రీతిలో విచారించుకొని గ్రంథ పరిష్కరణకు పూనుకోవాల్సి ఉంటుంది. శ్రీ రంగాచార్యులకు ఈ గ్రంథ పరిష్కరణ చేసే సమయానికి ఈ విషయంలో విశేష అనుభవం ఉంది. ఆ అనుభవంతో ఈ రచనను పరిష్కరించి మొదటగా 2006 సంవత్సరంలో తెలుగు సాహితీ ప్రపంచానికి అందుబాటులోకి తెచ్చారు. "శ్రీలక్ష్మీ నృసింహ వైభవం" ఉపోద్ఘాతంలో కేవలం కవి విశేషాలే కాకుండా వారి ఇతర రచనలు, వారి సంపాదకత్వంలో వచ్చిన కృతులను ప్రక్రియానుసారంగా విభజించి కవి ప్రతిభను తెలియపర్చి పరిష్కర్తపై ఉండే గురుతల బాధ్యతను గొప్పగా నిర్వహించారు శ్రీరంగాచార్య.

**సంపాదకత్వ ప్రతిభకు కీటురాయి "రసార్ణవ సుధాకరం" :**

రసార్ణవ సుధాకరం సర్వజ్ఞ సింగ భూపాలుని (1425-75) విరచితం. ఇది సంస్కృత అలంకారిక గ్రంథం. ఈ రసార్ణవ సుధాకరం గ్రంథానికి సంపాదకులు శ్రీరంగాచార్య. సాహిత్య గ్రంథాలను సమీక్షించటం, పీఠికలు రాయటం ఒక ఎత్తు అయితే, అలంకారిక గ్రంథాన్ని పరామర్శించటం మరో ఎత్తు. దీనికి సంపాదకత్వం వహించి ముద్రణకు సిద్ధం చేయటం అంటే అనేక గ్రంథాలను పరిశీలించి, సరిచూసి, తప్పులను పరిహరించి ఒప్పులను నిర్ధారించుకుని ప్రకటించాల్సి ఉంటుంది. సంపాదకునికి ఈ విషయమై స్పష్టమైన అవగాహన ఉండాలి. పూర్వగ్రంథాల్లో ప్రక్షిప్తాలు, సాధు రూపాలేవో నిర్ధారించుకోవటం కత్తి మీద సాము లాంటిది. ఈ గ్రంథం 5వ ముద్రణ రంగాచార్య సంపాదకత్వంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ముద్రించింది. వారి విశిష్ట కృషికి ఈ గ్రంథం నిదర్శనం.

**శ్రీవైష్ణవ కరదీపిక :**

సాహిత్య నిత్య కృషీవలుడైన శ్రీరంగాచార్యా పరిశోధనాత్మకంగా ఒక మంచి గ్రంథాన్ని సమాజానికి అందించారు. నేటి తరానికి చెందిన శ్రీ వైష్ణవ యువత తమ వంవ మూలాలు, ఇంటి పేర్లు, సమాజానికి అందించారు. నేటి తరానికి చెందిన శ్రీ వైష్ణవ యువత తమ వంశ మూలాలు, ఇంటి పేర్లు, ప్రవర, ఋషులు, వారి గురువుల వివరాలు తెలుసుకోలేకపోతున్న నేటి పరిస్థితుల్లో శ్రీరంగాచార్య తమ అనుభవాన్ని రంగరించి "శ్రీవైష్ణవ కరదీపిక" (పరిచర్య) గ్రంథ రచన చేసి లోకానికి అందించారు. ఈ రచన పరిణామంలో చిన్నదే అయినా విషయాకృతిలో గొప్పది.

**చాటువుల చరిత్ర చెప్పిన శ్రీరంగాచార్య :**

శ్రీరంగాచార్య సాహిత్య కృషిలో ఆవిష్కృతమైన మరొక చిరుదివ్వె "తెలుగు చాటువులు". ఈ లఘు గ్రంథంలో

పేర్కొన్న చాటు పద్యాలన్నీ అందరికీ అనుభవంలో ఉన్నవే. ప్రతి విషయాన్ని సరళమైన భాషతో, భావంతో ద్వారా విశద పరిచారు శ్రీరంగాచార్య.

**శ్రీ రంగాచార్య మోనోగ్రాఫ్ "పులిజాల రంగారావు" :**

ప్రపంచ తెలుగు మహాసభలు - 2017 సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ తలపెట్టిన సాహితీయజ్ఞంలో భాగంగా తెలంగాణ వైతాళికుల్లో ఒకరైన పులిజాల రంగారావు మోనోగ్రాఫ్ శ్రీరంగాచార్య రచించారు. పులిజాల రంగారావు జీవిత విశేషాలను తెలియజేసే క్రమంలో రచయిత శ్రీరంగాచార్య ఆనాటి తెలంగాణ పరిస్థితుల మీద వెలుగును సారిస్తూ ఆ వెలుగులో మనల్ని 1929 నాటి కాలానికి తీసుకెళ్తారు. ఒక చైతన్య వాహికలో పాఠకులను నడిపిస్తూ ఆంధ్ర మహాసభ వ్యవస్థాపకుల్లో ఒకరైన పులిజాల రంగారావుని మనకు పరిచయం చేస్తారు. నిజాం వ్యతిరేక పోరాటం, భారత స్వతంత్ర పోరాటం ఆంధ్ర మహాసభలు, జాగీర్దారీ వ్యవస్థ, గ్రంథాల ఉద్యమం, వయోజన విద్య, తెలంగాణ విముక్త పోరాటం, ఆనాటి నిజాం రాష్ట్ర పరిస్థితులు మొదలైన వాటిని ఈ పుస్తకంలో శ్రీరంగాచార్య ఆవిష్కరించారు. ఈ మోనోగ్రాఫ్ చివర్లో పులిజాల పత్రికలకు రాసిన వ్యాసాలను పొందుపరచి ఆయన చేసిన సాహిత్య సేవను పాఠకులకు అందజేశారు. అదేవిధంగా గోలకొండ పత్రికలో 'భవ్య మతులారా' అనే శీర్షికతో పులిజాల రాసిన తెలగు పద్యాలను పొందుపరిచారు. పులిజాల దేశసేవను, సమాజ అభ్యున్నతిని కోరుతూ అభ్యుదయ భావాలను గుప్పిస్తూ, మూఢనమ్మకాలను గర్హిస్తూ రాసిన అనేక పద్యాలను చేర్చి పులిజాల రంగారావులో నెలకొని ఉన్న సారస్వత సామరస్యతను సాహితీ లోకానికి పరిచయం చేశారు శ్రీరంగాచార్య.

**పింగళి సూరవ కవితా వైభవం :**

శ్రీరంగాచార్య "పింగళి సూరన కవితా వైభవం"ను 1981లో రాశారు. పింగళి సూరవ కవిత్వ రహస్యాలను అందించిన గ్రంథం పింగళి సూరన్న కవితా వైభవం. సూరవ మూడు కావ్యాలలోని (కళాపూర్ణోదయం, ప్రభావతీ ప్రద్యుమ్నం, రాఘవ పాండవీయం), ఆణిముత్యాలనదగిన పద్యాలను తీసుకొని వాటి యందలి ఔన్నత్యాన్ని విశ్లేషించారు. "సూరనను లోకశాస్త్ర కావ్యాధ్యవేక్షణత్వం కలిగి కవియై యోగిపుంగవుడైన మహానుభావునిగా గుర్తించవలయును" (పింగళి సూరన కవితా వైభవం కలిగి కవియై యోగిపుంగవుడైన మహానుభావునిగా గుర్తించవలయును" (పింగళి సూరన కవితా వైభవం - పు. 26) అంటారు శ్రీరంగాచార్య. ఈ వాక్యం వారు సూరన కావ్యాన్ని అధ్యయనం చేసిన తీరును తెలుపుతుంది. శ్రీరంగాచార్య కొన్ని పద్యాలనే ఎంపిక చేసుకున్నప్పటికీ, పద్యాల ఎంపికలో కూడా వారి పాండిత్యం అర్థమవుతుంది. సూరన దృక్పథాన్ని, శాస్త్ర పాండిత్యానిన చక్కగా విశ్లేషించినారు. ఈ పద్యాల్లో కొన్ని వైదుష్యాన్ని, కొన్ని వర్ణనలను, మరికొన్ని కవిత్వాన్ని తెలియజేసేవి ఉండటం వారి ఔచిత్యాన్ని తెలియజేసేవి ఉండటం వారి ఔచిత్యానికి, పరిశోధనాత్మక విమర్శకు గీటురాళ్లు. "ఇట్టి వాడు కవి" అనడానికి రాఘవ పాండవీయం, కళాపూర్ణోదయములు, "ఇట్టి కవిత్వ కళ" అనటానికి ప్రభావతీ ప్రద్యుమ్నము సాక్ష్యాలు (పింగళి సూరన కవితా వైభవం, పు. 4) ఇట్టిది కావ్యాలతో పింగళి సూరన కవితా ప్రతిభను, కవిత్వతత్వాన్ని ధోరణిని తెలియజేశారు శ్రీరంగాచార్య.

**ఉపసంహారం :**

శ్రీరంగాచార్య సంపాదకీయ, పీఠికలు, గ్రంథ పరిష్కర్ణలు, సాహిత్య వ్యాసాలు, మొదలైన వాటి ద్వారా నేను తెలుసుకున్న విషయాలు ప్రస్తావిస్తే ఇది పెద్ద పుస్తకం అవుతుంది. వీటన్నిటిని పరిశీలిస్తే వారు సంప్రదాయ సాహిత్యాన్ని పూర్తిగా అవపోశన పట్టిన వారుగా కనిపిస్తారు. వీరి పీఠికలు సిద్ధాంత గ్రంథ పరిశోధన స్థాయిని గుర్తుకు తెస్తాయి. భాషా శైలి గ్రాంథిక వ్యవహారిక మిశ్రమంగా ఉంటుంది.

ఒక పరిష్కర్తగా, పరిశోధకునిగా, సంపాదకులుగా, రచయితలుగా వెలుగు చూడని ఎన్నో పుస్తకాలను సూర్యావలోకనం కల్గించిన ప్రకాశకులుగా వారి సాహిత్య కృషి, పరిశోధనా ప్రవణత మా లాంటి పరిశోధకులకు మార్గదర్శనం చేస్తుంది. వారి మార్గంలో తెలుగు సాహిత్య సేవకునిగా పయనించే అదృష్టం కలిగింది.

**ఆధార గ్రంథాలు :**


1. శ్రీరంగాచార్య, జీవనపర్వం, 2012, రాజేంద్ర సాయి ప్రచురణలు, హైదరాబాద్.
2. శ్రీరంగాచారయ, సంపా, రసార్ణవ సుధాకరము 2011, తెలంగాణ ప్రభుత్వ ప్రాచ్య గ్రంథాలయం, హైదరాబాద్.
3. శ్రీరంగాచార్య పీఠికలు, 2017 పూర్వోదయ ప్రచురణలు, హైదరాబాద్.
4. శ్రీరంగాచార్య, పింగళి సూరవ కవిత వైభవం, 1981 యువభారతి, హైదరాబాద్.
5. శ్రీరంగాచార్య, జీవనపర్వం, 2022, ఓం సాయి గ్రాఫిక్స్, హైదరాబాద్.
6. సుందరం, ఆర్.వి.యస్., శిల్పశాస్త్రం, 2011, ఆంధ్రప్రదేశ్ అకాడమీ ప్రచురణ, హైదరాబాద్.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# జోగులాంబ గద్వాల జిల్లా జానపద గేయాలు - నైతిక విలువలు



టి. వెంకట నర్సింహులు
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
చరవాణి : 9160741733.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

పంట పొలాల్లో, ప్రకృతి మాత ఒడిలో, పచ్చని పల్లెల్లో జానపదులు పాడుకునే పాటలలో దాగివున్న అంతరార్థాన్ని తరచి చూస్తే ఎన్నో అద్భుతాలను దర్శించవచ్చు. జానపదులు ఆశువుగా కైకట్టి పాడిన పాటలలో ఎన్నదగిన విషయాలు సమకూర్చబడి ఉంటాయి. అనుభవంతో రంగరించిన నీతి మాటలు, తల్లిదండ్రుల బాధ్యతలు, పెద్దలు పిల్లలకి సూచించిన నియమాలు, సమాజంలో మెలగవలసిన తీరు, కుటుంబ బాధ్యతలు, గౌరవ మర్యాదలు, బంధుత్వ విలువలు, తోడబుట్టిన వారితో మసులుకునే తీరు, భార్యాభర్తల మధ్య ఉండవలసిన అన్యోన్యతలు, కోడలు అత్తవారింటిలో నడుచుకునే తీరు, ఇంటికి వచ్చిన కోడల్ని అత్తింటి వారు ఏ విధంగా ఆదరించాలి మొదలైన విషయాలు జానపదులు పాడుకునే గేయాలలో పొందుపరచబడి ఉంటాయి. పరిశోధనలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో క్షేత్ర పర్యటన ద్వారా సేకరించిన జానపద గేయాలలో దాగివున్న నైతిక విలువలను ప్రబోధించే విషయాలను గురించి తెలియజేయడం ఈ పత్ర ఉద్దేశ్యం.

**కీలక పదాలు :**

తెలుగు సాహిత్యం, జానపద సాహిత్యం, జోగులాంబ గద్వాల జిల్లా, జానపద గేయాలు, క్షేత్ర పరిశోధన, నైతిక విలువలు, కుటుంబ బాధ్యతలు, గౌరవ మర్యాదలు, ఆదర్శవంతమైన జీవితం.

**ఉపోద్ఘాతం :**

"స్వేచ్ఛ, హక్కులు, విధులు మొదలైన విషయాల్లో మనుషుల మధ్య పోటీ పెరిగి ఘర్షణలు తలెత్తవచ్చు. అలాంటప్పుడు మనుషులు, గుంపులు, సమాజాలు, జాతులు వారి వారి అవసరాలు తీర్చుకోడానికై సావధానంతో సంప్రదింపులు చేసికొని ఏ ఒక్కరికి అన్యాయం జరుగకుండా సాధ్యమైనంత వరకు అందరికి మేలు జరిగే పద్ధతిలో

వ్యవహరించడానికి ఒక ఒప్పందానికి వస్తారు. ఆ ఒప్పందాలు రాను రాను చట్టాలుగా నైతిక సూత్రాలుగా మారిపోతాయి. అనగా ఒప్పందం కుదుర్చుకొన్న నాటి నుండి ఒప్పందాన్ని ఉల్లంఘించడం తప్పుగాను, పాటించడం ఒప్పుగాను భావించబడుతుంది. ఈ రకంగా ప్రజలలో నైతిక స్పృహ వస్తుంది. ఇక్కడ వ్యక్తుల పరిమితులు లేక స్వేచ్ఛ కొంత తగ్గించుకోవడం జరుగుతుంది. సామాజిక పలుకుబడి పెరుగుతుంది."(నైతిక తత్త్వ శాస్త్రం, కె. విల్సన్. పుట 11)

నైతిక విలువలు అంటే ఏది మంచి, ఏది చెడు, ఏది సరైనది, ఏది సరైనది కాదు అని నిర్ణయించే ప్రవర్తనా సూత్రాలు. నైతిక విలువలు ఒక మనిషిలో నిజాయితీ, బాధ్యత, సహనం, గౌరవం మొదలైన సద్గుణాలను పెంపొందించి ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి సహాయపడతాయి. సమాజంలో ఒక వ్యక్తిని మంచివాడు అన్నారు అంటే అతను నైతిక విలువలతో కూడిన జీవితాన్ని అనుసరిస్తున్నాడని అర్థం. అయితే మానవుల్లో నైతిక విలువలను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించేది అతని కుటుంబం, అతని చుట్టూ ఉన్న వాతావరణం.

"ఉదర పోషణార్థమై, జీవన భృతికై మహారాజుల ఆస్థాన్నాల్లో జానపద గేయ సాహిత్య సృష్టి జరగలేదు. కేవలం బ్రతుకులోని తీయందనాన్ని, విషాధాన్ని చవిచూచిన జానపదుడు తన గుండెల నిండా మార్మోగించిన శంఖారావమే జానపద గేయంగా రూపొందింది." (జానపద విజ్ఞానాధ్యయనం, జి. ఎస్. మోహన్, పుట 43) కావున మనిషి జీవితంలోని కష్ట సుఖాలు, మంచిచెడులు జానపద గేయాలలో నిక్షిప్తమై ఉంటాయి. మనిషి తన వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి కావాల్సిన విషయాలు పాటల ద్వారా పెద్దల నుండి పిల్లలు తెలుసుకోవచ్చు. చెప్పేవాడు లేకే చెడిపోతారు అంటారు కాబట్టి ఏది మంచి ఏది చెడు అనే వివేచన కలిగిన అనుభవజ్ఞులు చెప్పిన మాటలు మానవునిలో నైతికతను పెంపొందించడానికి ఉపయోగపడతాయి. అటువంటి నైతికతను పెంపొందించడంలో జానపద గేయాలు ఎంతవరకు దోహదపడుతున్నాయో ఈ పత్రం ద్వారా తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది.

**విషయ వివరణ :**

జోగులాంబ గద్వాల జిల్లాలో క్షేత్ర పర్యటన ద్వారా సేకరించిన జానపద గేయాలను నైతిక బోధ దృష్ట్యా పరిశీలించి, పాటలలో ఉన్న విషయం ఆధారంగా కింది విధంగా విశ్లేషణ జరిపాను.

**జోగులాంబ గద్వాల జిల్లా జానపద గేయాలలోని నైతిక విలువలు :**

కోత కోసేటప్పుడు పాడుకునే కింది శ్రామిక గేయంలో అన్నదమ్ముల మధ్య ఉండవలసిన అనుబంధం గురించి తెలుపబడింది. కష్టనష్టాల్లో రాముడి వెంటనే నడిచిన లక్ష్మణుడిని తలుచుకుంటూ రామలక్ష్మణ సోదరతత్వాన్ని స్మరిస్తున్నారు.

"కంది సేను కోత కొయ్యంగ మిగిలింది" - 2 సార్లు
"కోసి వత్తమ్మ తమ్ముడా లస్మణా వేర పోదమ తమ్ముడా" - 2 సార్లు
"వర్రి సేను కోత కొయ్యంగ మిగిలింది" - 2 సార్లు
"కోసి వత్తమ్మ తమ్ముడా లస్మణా వేర పోదమ తమ్ముడా" - 2 సార్లు
"కొర్ర చేను కొంత కొయ్యంగ మిగిలింది" - 2 సార్లు
"కోసి వత్తమ్మ తమ్ముడా లస్మణా వేర పోదమ తమ్ముడా" - 2 సార్లు

(పాడిన వారు : జయమ్మ, వయసు - 46 సం., ధరూరు గ్రామం & మండలం, జోగులాంబ గద్వాల జిల్లా)

అన్నకు తోడుగా తమ్ముడు ఉండాలి అనే నైతికత ఈ పాటలో కనబడుతుంది. చేతికి వచ్చిన పిల్లలు దూరమైతే

తల్లిదండ్రులకి ఎంత దుఃఖం ఉంటుందో అలాగే చేతికి వచ్చిన పంట, ఈదురు గాలుల వలనో, వాన వలనో నాశనం అయితే రైతులకి కూడా అంతే దుఃఖం కలుగుతుంది. అందుకే వరి, కంది, కొర్ర పంటలు కోతకు వచ్చాయి కాబట్టి త్వరగా వాటిని కొయ్యాలి అని తమ్ముడు లక్ష్మణుడికి రాముడు చెబుతున్నట్లుగా ఈ పాటలో ఉంది. పంట అధికమొత్తంలో ఉన్నప్పుడు కూలి వాళ్ళని తెచ్చుకొని వారితోపాటు ఇంట్లోవాళ్ళు కలిసి పని చేస్తారు. పని చేయగా మిగిలి ఉన్న కొద్ది పనిని తర్వాత రోజు ఇంటివారే చేసుకుంటారు. అలా కోత కొయ్యంగా మిగిలిన కాస్త పంటను కోత కోయడానికి తనతో పాటు రావాల్సిందిగా తమ్ముడికి అన్న చెబుతున్నాడు. ఈ పాటలో వేర పోదామ తమ్ముడా అన్నారు దాని అర్థం విడిపోవడం కాదు ఏరుకోవడం. కోత కోసేటప్పుడు చాలా పంట కింద పడిపోతుంది దానిని ఏరడం అనే అర్థాన్ని గ్రహించాలి. అన్నదమ్ములు కలిసి పని చేసుకోవాలని, కుటుంబ బాధ్యతను కూడా పంచుకోవాలి తెలియపరిచారు. అన్నదమ్ములు వేరుపడకుండా కలిసి ఉండే ఉమ్మడి కుటుంబ ఛాయలు ఈ పాటలో చూడవచ్చు.

శోకాతప్త హృదయంతో పుట్టింటికి వచ్చిన ఆడపిల్ల దుఃఖానికి ప్రతీకగా అమావాస్య చీకటిని తీసుకొని పాడిన పాట కిందిది.

ఆదీవారమునాడు వామాసానాడూ
వసపాడి వడిపీల్ల పుట్నింటీకొచ్చే
వసపాడి వడిపీల్ల పుట్నింటీకొచ్చే
తల్లీ వరుణేళ్ళేమో ఉండిపొమ్మనె
తల్లీ వరునేళ్ళేమో ఉండిపొమ్మనే
తండ్రీ వరిబువ్వదీని వెళ్లిపొమ్మనె
తండ్రీ వరిబువ్వదీని వెళ్లిపొమ్మనే
వన్నా వంగడికోయి బియ్యము లేవనె
వన్నా వంగడికోయి బియ్యము లేవనే
వదినే వరికూడోండి వండిలేనన
వదినే వరికూడోండి వండిలేననే
తమ్ముడూ తలవోకీలి దాటిపొమ్మనె
తమ్ముడూ తలవోకీలి దాటిపొమ్మనే
దండ్యాన చీరాలు దగ్గున్నా మండె
దండేన చీరాలు దగ్గున్నా మండే
ఇల్లూ ఇల్లల్ల గాలి తలవోకీలి గాలే

(పాడిన వారు : శ్యామలమ్మ, వయసు - 56 సం., మన్నాపురం గ్రామం, ధరూరు మండలం, జోగులాంబ గద్వాల జిల్లా)

ఇంటికి వచ్చిన బిడ్డను తల్లి ఆరు నెలలు ఉండమని అన్నది. తండ్రి అన్నం తిని వెళ్ళమన్నాడు. అన్నదమ్ములకు, వదినకి ఆ అమ్మాయి ఉండటం ఇష్టం లేనందున అన్న అంగడికి పోయి బియ్యము లేవని చెప్పాడట, వదిన అన్నం వండి కూడా లేదు అని చెప్పిందట, తమ్ముడేమో తలవాకిలి దాటిపొమ్మని అన్నాడు. ఆమె మనసు ఇంకా బాధకు గురి అయ్యింది. దీనితో దండెంలో ఉన్న చీరలు కాలిపోయాయి, ఇల్లు, వాకిలి కాలిపోయాయి. అంటే ఇంటి

ఆడపడుచును నిరాదరిస్తే, ఆమె దుఃఖానికి కారణం అయితే ఆ ఇల్లు నాశనం అవుతుందనే విషయాన్ని తెలపడం జానపదుల ఉద్దేశ్యం. వదినా మరదళ్ల మధ్య మనస్పర్థలు రావడం, అన్నదమ్ముల మధ్య గొడవలు రావడం మొదలైన విషయాలు కుటుంబాలలో కనిపిస్తూ ఉంటాయి. కలహాలతో ఉండే ఇల్లు, ఇంటికి వచ్చిన ఆడపిల్లను కష్టపెట్టే వారి ఇల్లు కాలిపోతుంది అంటే వృద్ధి లేకుండా ఆగిపోతుందనే విషయానికి ప్రతీకగా దండెంలో ఉన్న బట్టలు కాలిపోయాయి అని అన్నారు. అందరూ కలిసిమెలిసి ఉండాలి, ఆడపడచు పట్ల ఆప్యాయతను కలిగి ఉండాలి. అలాంటి ప్రేమానురాగాలతో ఉన్న ఇల్లు వృద్ధి చెందుతుంది అనే విషయాన్ని అందరు తెలుసుకోవాలనే ఉద్దేశ్యం ఈ పాటలో ప్రస్ఫుటమవుతుంది.

తొమ్మిది నెలలు మోసి, కని పెంచిన తన కూతురుని పెళ్ళి అయిన తర్వాత అల్లుని చేతిలో పెడుతూ తల్లి పాడే కింది పాటను పరిశీలిస్తే భర్త అడుగుజాడల్లో నడవమని కూతురికి తల్లి నేర్పిన హితవు కనిపస్తుంది.

"తొమ్మిదినేళ్ళు మోసి పన్నెండేండ్లు సాకి" - 2 సార్లు
"పన్నెండేండ్లు సాకి పరుల సేతికిచ్చి" - 2 సార్లు
"అమ్మ చూడు నీల వల్లుడున్న జాడ" - 2 సార్లు
"అల్లుడున్న జాడ మల్లెపూల వాడ" - 2 సార్లు
"మల్లెపూలదండ మాల చేతికిచ్చి" - 2 సార్లు
"మాల సేతికిచ్చి నీకు ఈచ్చినను" - 2 సార్లు
"సెండు బూలదండ సేతికిచ్చినను" - 2సార్లు
"చంద్రవోతి నీవు సెండాడవమ్మా" - 2 సార్లు
బాల క్రిష్ణ నువ్వు బంతులాడవయ్యా

(పాడిన వారు : సరోజమ్మ, వయసు - 68 సం., గుంటిపల్లి గ్రామం, గద్వాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లా)

పన్నెండు సంవత్సరాల వయసు కలిగిన బాలికకి పెళ్ళి చేశారు. బాల్య వివాహ వ్యవస్థ ఉన్నపుడు ఏర్పడిన పాటగా చెప్పవచ్చు. తల్లిదండ్రి తర్వాత ఆ అమ్మాయి బాధ్యత భర్తదేనని చెబుతూ, అల్లుడున్న జాడ మల్లెపూల వాడ అంటూ భర్త అడుగుజాడల్లో నడుచుకోవాలని పెళ్ళి కూతురికి తల్లి సూచించింది. పెళ్ళి అయిన తర్వాత పూలను బంతిలా చుట్టి నూతన వధూవరులతో బంతులాట ఆడించే క్రమంలో పాడే పాట ఇది. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న విషయాలకే కలహాలు పెరిగి విడాకుల వరకు వెళ్ళి కుటుంబాలు విచ్ఛిన్నం అవడం ఈ మధ్య కాలంలో చూస్తున్నాము. అటువంటి అనర్థాలు జరగకుండా ఒక తల్లి తన కూతురికి హితవును బోధించడం ఈ పాటలో చూడవచ్చు. భర్త అడుగుజాడల్లో నడవాలని, కష్టమైనా నష్టమైనా అతనితో ఉండాలి అని భర్త ఉన్న జాడనే మల్లెపూల వాడ లాంటిది అని తెలుపుతుంది. కాపురాలు కూలకుండా అన్యోన్య దాంపత్యం గడపడానికి ఇటువంటి మాటలు ఉపకరిస్తాయి.

ఈ లోకంలో ఎంగిలి పడకుండా శ్రేష్ఠమైనది ఏది లేదని తెలిపేది కింది పాట.

"వాండాల వన్నాము తిందామనీ పోతే వగ్గి ముట్టినేంగిలో" - 2 సార్లు
"ఎంగిలెంగిలనవాకు వెలము సంఘము దేవి జగమూల ఎవరెంగిలో - 2 సార్లు
"ఇస్తార్ల వన్నాము తిందామనీ పోతే ఈగ ముట్టినేంగిలో" - 2 సార్లు

"ఎంగిలెంగిలనవాకు వెలము సంఘము దేవి జగమూల ఎవరెంగిలో" - 2 సార్లు
"అమ్మ సంటిల పాలు జవిరి సీకుదమంటె అన్న ముట్టిన వెంగిలో" - 2 సార్లు
"ఎంగిలెంగిలనవాకు వెలము సంఘము దేవి జగమూల ఎవరెంగిలో - 2 సార్లు
"బాయిలా నీళ్ళన్ని తాగుదామని పోతే కప్ప ముట్టినేంగిలో" - 2 సార్లు
"ఎంగిలెంగిలనవాకు వెలము సంఘము దేవి జగమూల ఎవరెంగిలో" - 2 సార్లు

(పాడిన వారు: గోవిందమ్మ, వయసు - 59 సం., మన్నాపురం గ్రామం, ధరూరు మండలం, జోగులాంబ గద్వాల జిల్లా)

ఆండలో (అధిక మొత్తంలో వంటకి వాడే పెద్దపాటి పాత్ర, బేసిన్) వండిన అన్నం తిందామని అనుకుంటే అది అగ్గి ముట్టిన ఎంగిలి, విస్తరలో అన్నం వేసుకొని తిందామంటే అది ఈగ ముట్టిన ఎంగిలి, బావిలోని నీరు తాగుదామనుకుంటే ఆ నీళ్ళు కప్ప ముట్టిన ఎంగిలి, చివరికి అమ్మ చనుబాలు కూడా అన్నయ్య (మొదటి సంతానం) ముట్టిన ఎంగిలి. జగములో ఎంగిలి కానటువంటిది ఏది లేదన్న పరమార్థాన్ని తెలియపరిచారు. కొందరు మనుషులు ప్రతీది మొట్టమొదట తమకే దక్కాలి అని, ఆ వస్తువులు శ్రేష్ఠమైనవా కాదా అని అపోహ పడుతూ ఉంటారు, అటువంటి వారికి ఈ పాటలోని మాటలు కనువిప్పును కలిగిస్తాయి. జగములో తల్లి పాలతో సహా ఎంగిలి పడనిది అంటూ ఏది లేదని జానపదులు తెలిపిన వాస్తవికత ఈ పాట ద్వారా వ్యక్తం అయ్యింది.

జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఈడిగోళ్ళ అంజనయ్య గురించి పాడుకునే విషాదాత్మకమైన కింది కథాగేయాన్ని పరిశీలించినట్లయితే,

అన్నన్న వంజన్నా ఇడిగోళ్ళ వంజానయ్యా
వంజనయ్య వంజానయ్యా ఇడిగోళ్ళ వంజానయ్యా
పుట్టింది యా ఊరయ్యా ఇడిగోళ్ళ వంజానయ్యా
పెరిగింది యా ఊరయ్య ఇడిగోళ్ళ వంజానయ్యా
పుట్టింది తప్పలమొరుసే ఇడిగోళ్ళ వంజానయ్యా
పెరిగింది తప్పలమొరుసే వీడిగోళ్ళ వంజానయ్యా
అంజనయ్య పుట్టినప్పుడే ఇడిగోళ్ళ వంజానయ్యా
తల్లిదండ్రీ తీరిపొయిరే ఇడిగోళ్ళ వంజానయ్యా
మెనమామ కంకాలయ్యా విడిగోళ్ళ వంజానయ్యా
మేనత్తా లచ్చిమి దేవి ఇడిగోళ్ళ వంజానయ్యా
ములిచేత ఎన్నా బెట్టి వీడిగోళ్ళ వంజానయ్యా
మూడిన్నెల్లూ సాకిరమ్మా ఇడిగోళ్ళ వంజానయ్యా
అరిచేత ఎన్నా బెట్టీ వీడిగోళ్ళ వంజానయ్యా
వరిన్నెల్లూ సాకిరమ్మా ఇడిగోళ్ళ వంజానయ్యా
అయ్యయ్యో వాంజనయ్యా వీడిగోళ్ళ వంజానయ్యా
అంతాయ ఈంతాయా ఇడిగోళ్ళ వంజానయ్యా
వాడేటి బాలుడాయా ఇడిగోళ్ళ వంజానయ్యా

(పాడిన వారు: బోజమ్మ, వయసు - 80 సం., మన్నాపురం గ్రామం, ధరూర్ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా)

అంజనయ్య పుట్టినప్పుడే తల్లిదండ్రి మరణించారు, అతని ఆలనాపాలనా బాధ్యతలను మేనమామ కంకాలయ్య తీసుకున్నాడు. అంజనయ్య పెరిగి పెద్దయ్యి, మేనమామతో కలిసి కులవృత్తి చేస్తాడు. చివరకు పాముకాటుకు గురి అయ్యి మరణిస్తాడు. ఇదొక విషాద గాథ. తల్లిదండ్రిలేని పిల్లలు అనాథలు అవ్వకుండా వారి ఆలనా పాలనా చూసే బాధ్యత మేనమామది అనే నైతిక ప్రబోధాన్ని ఈ పాటలో మనం గమనించవచ్చు. అందుకే మేనమామను తండ్రి తర్వాత తండ్రిలాంటి వాడు అంటారు. పిల్లల పుట్టువెంట్రుకలు తీసినప్పటి నుండి పెళ్ళి చేసేదాక మేనమామ పాత్ర ఎంతో కీలకమైనదిగా మన ఆచారాలలో భాగమై ఉంది.

శ్రీ వేంకటేశ్వర స్వామికి బీబీ నాంచారికి మధ్య సంవాద రూపంలో నడుస్తున్న కింది పాటలో,

గన్ను గన్నంటానీ గంటాలు గోట్టినడే
బొమ్ము బొమ్మంటానీ సెంకూలు పాట్టినడే
వేడు గోండల స్వామీ శ్రీ వెంకటేశా వెక్కాడున్నవు స్వామి

బియ్యమ్మూ వాట్టయ్యా బిచ్చమ్మూ పాట్టయ్యా
బియ్యమ్మూ నేనొళ్ళ బిచ్చమ్మూ నేనొళ్ళా
వేడు గోండల స్వామీ శ్రీ వెంకటేశా వెక్కాడున్నవు స్వామి.

ఏమీ వొళ్ళనీ వాడా వేలా వస్తివి స్వామీ
బిమచారి బ్రమ సేత నేనెళ్ళి వోస్తినీ
వేడు గోండల స్వామీ శ్రీ వెంకటేశా వెక్కాడున్నవు స్వామి

ఏడు మంది వన్నాలు నాకూ ఉన్నరు స్వామీ
నీకొక్క వన్నాలు నాకొక్క బావా గారే
వేడు గోండల స్వామీ శ్రీ వెంకటేశా వెక్కాడున్నవు స్వామి

(పాడిన వారు: లక్ష్మి కాంతమ్మ, వయసు-80 సం., వీరాపురం గ్రామం, గద్వాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లా)

వేంకటేశ్వర స్వామి యాచకుని రూపంలో బీబీ నాంచారి దగ్గరికి వచ్చాడు, అప్పుడు బీబీ నాంచారమ్మ స్వామితో “బియ్యమ్మూ వాట్టయ్యా బిచ్చమ్మూ పాట్టయ్యా” అని అంటుంది, ఈ బియ్యము, బిచ్చము నాకు వద్దు అని స్వామి అంటాడు. అలాంటప్పుడు ఎందుకు వచ్చావు అని నాంచారమ్మ అడుగుతుంది. నాంచారి మీద భ్రమ కలిగి వచ్చాను అని చెప్తాడు. తనకోసమే వచ్చాడన్న విషయం నాంచారమ్మకి అర్థమైంది. నాకు ఏడు మంది అన్నలు, ఏడు మంది వదినలు, తల్లిదండ్రి ఉన్నారు వారందరిని కాదని నీతో ఎలా రాగలను అంటుంది. అంటే ఉన్నపరంగా నీతో వచ్చేస్తే మా ఇంటి పరువు ఏమైపోతుంది అని ఆమె ఉద్దేశ్యం. అప్పుడు స్వామి ఇలా అంటాడు నీ తల్లిదండ్రి నాకు అత్తమామలు, మీ అన్నావదినలు నాకు అక్కాబావలు. అంటే కుటుంబ అంగీకారంతోనే నిన్ను చేపడతానని స్వామి చెప్పాడు దానికి నాంచారమ్మ అంగీకరిస్తుంది. యువత ప్రేమ మోజులో తల్లిదండ్రులను కాదని పారిపోయి వివాహాలు చేసుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అటువంటి వారికి ఇలాంటి పాటలు కనువిప్పును కలిగిస్తాయి. దేవతలు సైతం ఇంటి పరువు గురించి ఆలోచించారు మానవులం మనమెంత అని ఆలోచింపచేసే విధంగా ఒక జానపద గాయకురాలు కైకట్టి పాడిన పాట ఇది.

**ముగింపు :**

ఈ విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని జానపద గేయాలు మానవులలో నైతిక విలువలను పెంపొందించడంలో

దోహదపడుతున్నాయి. "హితేన సహితం సాహిత్యం" కావున సాహిత్యం అంటేనే హితమును బోధిస్తుంది. మేలును చేకూరుస్తుంది. అలాగే జానపద సాహిత్యంలో భాగమైనటువంటి జానపద గేయాలు కూడా సమాజానికి నీతిని బోధించడంలో తమవంతు కృషి చేస్తున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. జానపదులు పాడుకునే పాటలు ఏదో ఒక రూపంలో ఔన్నత్యాన్ని చాటుతూనే ఉన్నాయి. మానవులకు ఉండవలసిన కనీస బాధ్యతలను పాటలలో పొందుపరచిన జానపదుల జ్ఞానం విశేషమైనది. కాబట్టి మౌఖిక రూపంలో ఉన్న జానపద గేయాలను సేకరించి, పరిశోధన చేయవలసిన ఆవశ్యకత ఉంది.

**పాటలు పాడిన వారు :**

1. గోవిందమ్మ, వయసు - 59 సం., మన్నాపురం గ్రామం, ధరూర్ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా
2. జయమ్మ, వయసు - 46 సం., ధరూరు గ్రామం �డ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా
3. బోజమ్మ, వయసు - 80 సం., మన్నాపురం గ్రామం, ధరూర్ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా
4. లక్ష్మి కాంతమ్మ, వయసు-80 సం., వీరాపురం గ్రామం, గద్వాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లా
5. శ్యామలమ్మ, వయసు - 56 సం., మన్నాపురం గ్రామం, ధరూర్ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా
6. సరోజమ్మ, వయసు - 68 సం., గుంటిపల్లి గ్రామం, గద్వాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లా

**ఉపయుక్త గ్రంథాలు :**


1. మోహన్, జి. ఎస్. 2024. జానపద విజ్ఞానాధ్యయనం. ద్రావిడ విశ్వవిద్యాలయం. కుప్పం.
2. రామరాజు, బిరుదురాజు. 2015. తెలుగు జానపదగేయ సాహిత్యము. తెలుగు అకాడమి. హైదరాబాదు.
3. విల్సన్, కె. 1999. నైతిక తత్త్వశాస్త్రం. గమేలియల్ గ్రాఫిక్స్. హైదరాబాదు.
4. సుందరం, ఆర్వీయస్. 2017. తెలుగు కన్నడ జానపద గేయాలు. కీర్తన గ్రాఫిక్స్. మైసూరు.
5. సుందరం, ఆర్వీయస్. 2018. ఆంధ్రుల జానపద విజ్ఞానం. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. హైదరాబాదు.


★★★

భావవీణ BHAVAVEENA (A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# కోనసీమ గ్రామ నామాలు - చారిత్రక నేపథ్యం



చంద్రమౌళి నాగమహాలక్ష్మి
లెక్చరర్, సి.ఆర్.రెడ్డి విద్యా కళాశాల ఏలూరు, పరిశోధక విద్యార్థిని,
ఆంధ్రా విశ్వవిద్యాలయం విశాఖపట్నం.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**ఉపోద్ఘాతం :**

భాషాశాస్త్ర విభాగంలో భాగమై, సామాజిక వ్యవస్థలో ప్రాముఖ్యత ఉన్న నామ విజ్ఞాన సంపద కొన్ని వేల సంవత్సరాల నుండి ఉన్నప్పటికీ కొద్దికాలం నుంచి మాత్రమే దీని గురించి పరిశోధించడం జరుగుతోంది.

ఏ సమాజంలోనైనా వ్యక్తి పేర్లు గాని, ఇంటి పేర్లు గాని, ఊరు పేర్లు గాని, వీధుల పేర్లుగాని, గ్రామల పేర్లుగాని, అర్థం, పర్థంలేని మాటలుకావు. ప్రతి ఊరికీ, కొంత చరిత్ర ఉన్నట్లే, ప్రతి ఊరిపేరుకు, వీధి పేరుకు, ఇంటి పేరుకు కొంత చరిత్ర ఉంటుంది. ఆ పేరు రావడానికి ఏదో ఒక కారణం, కనపడుతుంది. నామ విజ్ఞాన శాస్త్రాన్ని ఒక ప్రత్యేక శాస్త్రంగా అధ్యయనం చేసి పరిశోధనలు చేస్తే సత్ఫలితాలు వస్తాయి.శాసనాలు ఆధారంగా ఆ ప్రదేశ, చరిత్ర ప్రజల జీవన పరిస్థితులు ఆధారాలు లభిస్తాయి.

త్రిలింగ దేశంలో అంతర్వేది పుణ్యప్రదేశంలో ఉభయ గోదావరి మధ్య దేశంలో 'విశ్వామిత్ర క్షేత్రము' అను పేరిట సస్యశ్యామలమై భూదేవికి కంఠహార నాయకమణియైన ఈ భూభాగము ' కోనసీమ' అను పేరిట విరాజిల్లుతోంది. స్వర్గమునకు కాస్త తక్కువైనదని అర్థము. "క:ఊన: సీమాయస్యాస్సా కోనసీమ"

దేవతానివాసమై ఇంద్రనగరంలా, శివ మతానుసారమై కైలాసంలా, విష్ణు కథలతో నిండినదై వైకుంఠపురంలా , పుష్ప ఫలభరితమై చైత్రరథంలా, వాగ్దేవీ విలాసమై బ్రహ్మసభలా, ధన కనకరత్న సంపన్నమై అలకానగరంలా నీలకంఠ (నెమలి, శివుడు) సంపన్నమైవిష్ణువులా, శివునితో (మంగళము)తో కూడా గౌరీ దేవిలా, పద్మాలంకృతమైన లక్ష్మీదేవిలా, సకల కళాయుతమైన వాగ్దేవిలా, పదక్రమ లక్షణ లక్ష్మితమై -వేదమాతలా అనంతరత్న ప్రభవమై హిమవతోపర్వతంలా, భోగిమండలముతో (నాలుగు, భోగపురుషులు) పాతాళంలా, లక్ష్మీ ప్రసన్నమై పాలసంద్రంలా, సర్వవేదాంత సారజ్ఞులతో సనతేఅఉస్రజాతునిలా, సమస్త వేదపురాణేతిహాస పఠన పాఠనాదులచే వ్యాసునిలా, రామయణ కథా-కదనాదులచే

వాల్మీకిలా, వేణునాధ మనోహరమై వంశీకృష్ణునిలా, దినదిన ప్రవర్ధమానమై శుక్లపక్ష చంద్రునిలా, సకల మనోరథములను ఈడేర్చునదై చింతామణిలా, కీచకశతమై (వెదురపొదలు) విరాటనగరంలా, (విరాటుని రాజధాని పక్షులకు నిలయము) రంభ సమాశ్లిష్టమై (రంభతో, అరటితోటలో) నలకూభరునిలా పుష్ప ఫలశోభితమై వసంతునిలా, యువతీ మనోహరమైన మన్మధునిలా జితమన్మధులైన ఋషిఉంగవులలో, శైవాశ్రమంలా, చిత్రవర్ణశోభలతో నెమలిపింఛంలా సత్యవ్రత పాలనలో ధర్మంలా, పరమ ప్రయోజనకమై, మధుకరవృత్తిలా, మానసరంజనియై హంసలా, నిరంతర దానధారలలో (దానజలములతో, గజములగండు స్థలజిలములతో) కరీంద్రంలా, ద్విజరాజమయమై (గరుత్మంతుడు, పక్షులు) విష్ణుని వాహనంలా, సరాగప్లవమై (రాగం-తానం-పల్లవి, లేత చిగురాకులు) గానకళలా, బహుళస్కందమై (వృక్షముల మానులు విభాగములు) భాగవతంలా ధ్వనిశోభితమై (మంచిధ్వనులు, వ్యంగార్ధములు) సుకవిత్వంలా, ఉత్తమ పురుషాశ్రయమై (ధర్మార్ధకామ మోక్షపదము-సజ్జనాశ్రయము)గొప్పకావ్యంలా, మూర్తీభవించిన పుణ్యరాశిలా, సమస్త సన్మంగళములకు, నిలయమై కోనసీమ విరాజిల్లుచున్నది.

**చారిత్రక ప్రాముఖ్యత కలిగిన గ్రామాలు – సంఖ్య :**

కోనసీమలోని పలుగ్రామాల నామాలు చారిత్రాత్మకంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఒక్కొక్క గ్రామనామం పరిశీలించినట్లుయితే ఎంతో నేపథ్యం కల్గినవిగా గోచరిస్తాయి. ప్రతీ గ్రామనామానికి ఎంతో కొంత చరిత్ర ఉంటుంది. అది పురాణంగా కాని చారిత్రకంగా గానీ ఏదో ఒక ప్రాముఖ్యత కలిగేఉంటాయి యీ గ్రామనామాలు.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కోనసీమ గోదావరి పాయలు బంగాళాఖాతంమధ్య ఉన్న దీపాల సమూహం ఈ కోనసీమ అని చెప్పొచ్చు.

**వాడపల్లి :**

తూర్పు గోదావరి జిల్లా ఆత్రేయపురం మండలంలో గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రశాంతమై నగరం, మండల కేంద్రమైన ఆత్రేయపురంనుండి 5కి.మీ. దూరంలోనూ, రాజమండ్రికి 25 కి.మీ.దూరంలో ఉంది. వాడపల్లి ఒకప్పుడు ఓడపల్లిగా పేరుంది - సంస్కృతంలో దీనినే 'నౌకాపురి 'అనే వారు

**మసకపల్లి :**

సంస్కృతంలో మస్కరి అంటే చేతి క్రింద దండం పట్టుకుని తపస్సు చేసే ముని అని అర్ధం.అంటే మస్కరులుండే 'పురి'కనుక స్కరపురి అని పేరు కలిగింది. క్రమంగా'మసకపల్లి' అయినది.ఈ గ్రామం ఒక త్రివేణీ సంగమం. గోదావరి ఏడుపాయల్లో 3 పాయలు ఇచట సంగమిస్తాయి. అవి 1) ఆత్రేయ, 2) భరద్వాజస, 3) గౌతమి.

**పలివెల :**

తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట మండలం పలివెల గ్రామం ఉంది. పూర్వం ఈ గ్రామం 'పల్లవపురం'గా పిలువబడేది. కాలక్రమేణ, పలివెలగా నామాంతరం చెందింది. పల్వము అనగా గొయ్యి అని అర్ధం. ఈ ప్రాంతాన్ని పూర్వకాలంలో పల్వలు పాలించడం వలన పల్లవ నుండి పలివెల అయ్యిందని ఇక్కడి నివాసితులు చెబుతున్నారు. సాహిత్య చరిత్ర ఆధారంగా శ్రీనాధుడు తన 'కాశీఖండం', భీమఖండం, 'శివరాత్రి హాత్మ్యం'లో ఈ స్వామివారిని కొప్పయ్య, కొప్పులింగడు అని గొప్పగా వర్ణించాడు. ఈ యనే తన ఇలవేల్పు అని పేర్కొన్నాడు. పేరయ్య లింగకవి కూడా తన ఒడయనంబి విలాసంలో ఈ స్వామిని వర్ణిస్తూ ఈ చిన్నపల్లెను ఒక గొప్ప పట్టణముగా చెబుతూ ఇంద్రుడు ఒక్కసారి ఇక్కడకు వస్తే తన స్వర్గాన్నే మర్చిపోతాడంటూ చాల గొప్పగా వర్ణించాడు. అంతటి ప్రాముఖ్యత కల్గిన ఈ గ్రామం సాహిత్య ఆధారాలవలన క్రీ॥శ॥ పద్నాల్గవ శతాబ్దం నాటికే ఇది గొప్ప పుణ్యక్షేత్రంగా విలసిల్లిందని

తెలుస్తున్నది. ఈ పలివెల అమృతలింగేశ్వరస్వామి ఆలయానికి నలువైపులా నదులు ప్రవహిస్తూ ఉంటాయి. తూర్పున కౌశిక, దక్షిణాన సాంఖ్యాయని, ఉత్తరాన మాండవి, పడమటన పల్వల ప్రవహిస్తూ ఉంటాయి.

**వక్కలంక :**

అంబాజీపేట మండలానికి చెందిన గ్రామం. అమలాపురంనకు 9.కి.మీ. దూరంలో ఉంది. ఈ గ్రామంలో పోకతోటలు ఎక్కువగా ఉండటం వలన 'వక్కలంక' అనే పేరు వచ్చింది.

**లొల్ల :**

ఆత్రేయపురం మండలానికి చెందిన గ్రామం.ఈ గ్రామంలో అందమైన లాకుల ప్రత్యేకత కలిగిన ప్రదేశం కావడంతో సినిమాల చిత్రీకరణ జరుగుతూ ఉంటాయి. తూర్పు గోదావరికి ప్రవహించే ప్రధాన కాలువలు,4 కాలువులు గోదావరి నుంచి విడుదల వ్వుతున్నాయి. కాబట్టి 'లొల్ల' అయినది.

**అప్పనపల్లి :**

"ముందుకు కదిలిన ఇన్నోవా పెదపట్నం, నగరం, మామిడికుదురు, దాటి అప్పనపల్లిలో ఆగింది. ఆ ఊరు వెంకటేశ్వర క్షేత్రం. వెనకటికి మొల్లేటి రామస్వామిగారు బతికున్నప్పుడు గుడికట్టి చాలా రుచిగా ఉండే పులిహోరా కలిపించి భక్తులు తిన్నంత పెట్టించేవారట." మామిడికుదురు మండలానికి చెందిన గ్రామం. అమలాపురంనుండి పదికిలోమీటర్ల దూరంలో ఉంది. మామిడి కుదురు మండలానికి చెందిన గ్రామం, అమలాపురం నుండి 10 కి.మీ. దూరంలో ఉంది.

'వాయువేగుల అప్పన' అనే ఋషిద్వారా ఈ పేరు వచ్చింది. ఆ ఋషి ఇక్కడ కళ్యాణార్థం తపస్సు చేశాడు. ఈ గ్రామం పవిత్రమైన వైనతేయనది. ఒడ్డున ఉన్నది. వైనతేయనదిలో అప్పనపల్లిలంక చిన్న ద్వీపం ఉంది. పచ్చని నిండుగా పెరిగిన వృక్షాలతో అందంగా కన్పిస్తుంది. ఈ ఊరికి మూడు ప్రక్కలా గోదావరి, నాల్గవ వైపున బంగాళాఖాతం ఉన్నాయి.

**పుల్లేటి కుర్రు :**

తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేట మండలానికి చెందిన గ్రామం పుల్లేటి కుర్రు. ఊరిపేరు - ' పులివేటకుర్రు ' అనే పేరు వచ్చింది. ఓ అందమైన పుల్లేటికుర్రు. పూర్వం అభయారణ్య ప్రాంతంలో పులి ఒక భక్తుని తరమసాగింది. భయంతో అతను ప్రాణాలు కాపుడుకోవడానికి ఒక బిల్వ వృక్షం ఎక్కికూర్చోగా, వ్యాఘ్రం ఆ చెట్టు క్రిందనే కాపలా కాసింది. ఏమి చెయ్యాలో దిక్కుతోచని పరిస్థితుల్లో బిల్వ పత్రములతో పులిపై పరమశివుని స్మరిస్తూ వేయసాగాడు. కొంత సేపటికి మారేడు ఆకులు కప్పబడి, అలాగే ఉంది. వెంటనే క్రిందకి దిగి ఆహారంలోకి వెళ్ళి విషయం చెప్పి, పులిని చంపడానికి కర్రలతో అక్కడికి వచ్చి ఆకులు కదిపి చూడగా, ఆకులు క్రింద శివలింగం కనిపించెను. స్వయంభూగా వెలిసిన ఆ శివుని 'వ్యాఘ్రేశ్వరుడు' అన్నారు.

కనుక ఈ ఊరికి 'పులివేట' ఊరు అనే పేరు వచ్చింది. కాలక్రమేణా 'పుల్లేటి కుర్రుగా' రూపాంతరం చెందింది. అమలాపురంనకు 5 కి.మీ. దూరంలో ఉంది. సంక్రాంతి సమయంలో ఇక్కడ ' ప్రభల తీర్థం ' నిర్వహించబడుతోంది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి పొందింది.

**ఇందుపల్లి :**

తూర్పు గోదావరిజిల్లా అమలాపురంనకు చెందిన గ్రామం. అమలాపురానికి రెండు మైళ్ళ దూరంలో ఉంది. ఈ ఊరు రెండు భాగాలుగా ఉంది. ఊరు ప్రవేశించగానే అరవగరువు వస్తుంది. తరువాత చెరువు వస్తుంది. ఈ

గ్రామం వీధులుగా ఉంటుంది. పుల్లెల రామచంద్రుడు గారు ఈ గ్రామం వారే. ఆయన గొప్ప పండితుడు. సంస్కృతంలో గొప్ప ప్రావీణ్యుడు. ఈయన పేరు భారతదేశం నలుమూలలా వ్యాప్తి చెందింది.

**ముమ్మిడివరం :**

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం మండలానికి చెందిన గ్రామం. ఇది సమీప పట్టణమైన అమలాపురంనకు 15 కి.మీ దూరంలో ఉంది. ఈ గ్రామం అమలాపురంనకు దగ్గర్లో ఉన్న పట్టణం. 1989 సం॥ వరకూ ముమ్మడివరం, అమలాపురం తాలూకాలో ఉండేది. తర్వాత కాలంలో మండలాలు వచ్చాక, ముమ్మడివరానికి ప్రతిపత్తి కల్పించబడింది. ముమ్మడివరం 16.6500 చీ$8^2$ 1167$^0$ జు(7)(3) సమద్రమట్టానికి 36 అడుగుల ఎత్తులో మాత్రమే ఉంది.

**కొత్తలంక :**

కొత్తలంక తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం మండలానికి చెందిన గ్రామం మండల కేంద్రానికి 38 కి.మీ. దూరంలో ఉంది. ఇది మండల కేంద్రమైన ముమ్మిడివరానికి 5.కి.మీ. దూరంలోనూ, సమీప పట్టణమైన అమలాపురానికి 20 కి.మీ దూరంలో వుంది. ఈ గ్రామానికి బోరుబావుల ద్వారా ఏడాది పొడుగునా త్రాగునీరు అందుతోంది. ఈ గ్రామంలో వేంచేసియున్న 'శ్రీవలీ బాబా దర్గా' హిందూ ముస్లీం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి 11 నెలలకొకసారి జరిగే ఉరుసు ఉత్సవాలకు ప్రతీకగా రాష్ట్ర నలుమూలల నుంచి ముస్లీం సోదరులు ఇక్కడకొస్తారు.

**నేదునూరు :**

ఈ గ్రామం అయినపల్లి మండల గ్రామం. ఇది మండల కేంద్రమైన అయినవిల్లి నుండి 2 కి.మీ. దూరంలోనూ, సమీప పట్టణమైన అమలాపురం నుండి 10 కి.మీ.దూరంలోనూ ఉంది. ఈ గ్రామంలో సుమారుగా 5 అడుగుల ఎత్తుగల జైన్ విగ్రహము, (కూర్చుని ఉండగా) 5 అడుగులు ఉంది. ఈ గ్రామం యొక్క పూర్వ పేరు. ' జైనూరు' అని అది కాలక్రమేణా 'నేదునూరు'గా మారింది. ఈ గ్రామాలలో కొన్ని జైన్ విగ్రహాలు, జైనుల కాలం నాటి పెద్ద పెద్ద ఇటుకలు కొన్ని సందర్భములలో నూతులు తవ్వినప్పుడు బయటపడ్డాయి. ఈ గ్రామం పండిత గ్రామం. పూర్వము అనేక మంది వేద పండితులు ఉండేవారు. ఈ గ్రామం ఇప్పటికీ బ్రహ్మశ్రీ లంకావేంకట రామశాస్త్రిగారిది ఈ గ్రామమే. జిల్లా రహదారి ఈ గ్రామం గుండా పోతుంది.

"చిత్త ముప్పొంగ గాంజే యెత్తికొందఱు
పార్వతీపతి, యంచు పలుకువారు
కొందరు భక్తితోంగు సమముల్ దెచ్చినీ
విమల పాదంబుల విసరువారు
చక్కంగనీ యొద్ద జరుగు మంగళవాద్య
నినదంబులాసక్తి వినెడువారు
పాయుంబాపములని ప్రిభ వహించెడివారి
నడుమంగాళ్ళును బట్టినడుచువారు

గీ॥ నగచుబ్రజవెల్ల వెనుకొన నమితలోచ
నోత్సవంబయ్యెనీ ప్రభయుత్సవంబు।
నిఖిల లోకేశ! భవనాశ ! నేదునూరి
శ్రీయుమాచెన్న మల్లేశ ! నేదునూరి
శ్రీయుమాచెన్న మల్లేశ! శేషభూష ॥

**భావము :**

అఖిల లోకేశ్వరా ! సంసార తాపత్రయనాశకా ! నేదునూరు పురనివాసా ! శ్రీ ఉమా చెన్నమల్లేశా! భుజంగ భూషణా ! ఓ పార్వతీపతీ ! అని

మనసు ఉప్పొంగచేతులెత్తి నీ నామములను పలుకుచూ కొందరు శ్రద్ధా భక్తులతో పువ్వులను తెచ్చి నీ పాదముయందు ఉంచి ఆనందించువారు కొందరు. ప్రభమందున్న మంగళ వాయిద్య ధ్వనులను ఆసక్తితో వినెడువారు కొందరూ తమ పూర్వపు పాపములు నశించుటుకై ప్రభావాహకుల నడుమ నుండి దూరెడు వారు కొందరు అగుచూ జయజయధ్వానాలతో ప్రజాసమూహముల తరలివచ్చుచుండగా, నీ ప్రభావాహనోత్సవము నయినానందకరమై విరాజిల్లుచున్నది.

**ముక్తేశ్వరం :**

ఈ గ్రామం అయినవిల్లి మండలానికి చెందిన గ్రామం. అమలాపురానికి 14 కి.మీ.దూరంలో గోదావరి నదీ తీరమున ఉన్న గ్రామం ముక్తేశ్వరం. 30-40 సం॥ల క్రితం అగ్రహారంగా ఉంది.ఊరికి కొద్ది దూరంలోనే గోదావరి తీరం. ఆవలి ప్రక్కన కోటిపల్లిరేవు. ఈ మధ్య బ్రిటీషు వారి కాలంలో వేయబడ్డ రైల్వే లైను కాకినాడ - కోటిపల్లి రైల్వే లైను పునరుద్ధరింపడింది.

**పాశర్లపూడి :**

మామిడికుదురు మండలానికి చెందిన గ్రామం. మండల కేంద్రం నుండి 3 కి.మీ. దూరంలోనూ, అమలాపురం నుండి 12 కి.మీ దూరంలోనూ ఉంది. 'చమురు, సహజవాయు సంస్థ (ఓఎన్‌జీసీ) వారి గ్యాస్ డ్రిల్లింగ్ పనులు ఈ గ్రామం సమీపంలో జరిగినప్పుడు ఇక్కడ జరిగిన బ్లో అవుట్' వార్తల్లోకెక్కింది. 1995 సం॥లో 19వ నవంబరు బావివద్ద జనవరి 8న మొదలైన బ్లో అవుట్ 65 రోజుల పాటు కొనసాగినది. మార్చి 15 నాటికి అదుపులోకి వచ్చింది. వసురాయ కవిగా ప్రసిద్ధి చెందిన వడ్డాది సుబ్బారాయ కవి ఈ పాశర్లపూడి గ్రామస్తులే.

**నగరం :**

మామిడి కుదురు మండలానికి చెందిన గ్రామం ఇది. మండల కేంద్రమైన మామిడి కుదురు నుండి 2 కి.మీ. దూరంలోనూ, అమలాపురం నుండి 12 కి.మీ. దూరంలోనూ ఉంది. ఈ గ్రామంలో హిందువులు, ముస్లీంలు, క్రైస్తవులు కలిసి మెలిసి ఉంటారు.ఈ గ్రామంలో ముస్లీంల శాతం ఎక్కువ. ఇక్కడ మొహరం, హర్బయన్, క్రిస్మస్, సంక్రాంతి, దీపావళి, దొడ్డి గంగానమ్మ జాతర బాగా చేస్తారు. గ్రామం గ్రామ దేవత దొడ్డి గంగానమ్మ తల్లి, ఇక్కడ జరిగే జాతర అంగరంగ వైభవంగా చేస్తారు. ఈ గ్రామంలో కాస్తాలు, నానరొట్టెలు, షేర్వా, గరాజీలు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఈ గ్రామానికి రెండు వైపులా దర్గాల వలన ఈ ఊరు సురక్షితంగా ఉందని ఇక్కడి ప్రజల నమ్మకం.

**జగ్గన్నపేట :**

ఈ గ్రామం మామిడికుదురు మండలంలోని గ్రామం. మండల కేంద్రానికి 5 కి.మీ. దూరంలో ఉంది. ఈ గ్రామంలో 6 లేక 7 సినిమా థియేటర్లు ఉన్నాయి. ఈ గ్రామంలో వసతులు ఎక్కువ ఈ కూడలి నుంచి తూర్పు వైపు నగరం, పడమర వైపు రాజోలు, ఉత్తరం వైపు కడలి, దక్షిణం వైపు నుండి అమలాపురం వెళ్ళొచ్చు. అమలాపురానికి నగరం మీదుగా, బోడసకుర్రు , రేవు మీదుగా కూడా మార్గం వుంది.

**ఆదుర్రు :**

ఈ గ్రామం మామిడికుదురు మండలానికి చెందిన గ్రామం. మండల కేంద్రం నుండి 7 కి.మీ. దూరంలో

ఉంది. ఈ గ్రామం వైనతేయ నది ఒడ్డున ఉన్నది. ఈ గ్రామం చారిత్రకమైన బౌద్ధారామంగా ఉంది. ఆదుర్రు బౌద్ధ స్థూపం పేరెన్నికగన్నది. దీని వ్యాసం 32 అడుగులు, చుట్టుకొలత 162 అడుగులు. ఇక్కడ ఒక ఎత్తయిన దిబ్బలో త్రవ్వకాలు సాగిస్తుండగా ఆదుర్రు స్థూపం బయల్పడింది. ఈ స్థూపం గురించి స్థానికులుగా ఒక కథ ప్రచారంలో ఉంది. అశోకుడు కట్టించిన 84 స్థూపాల్లో 64 మహా స్థూపాలు, అందులో మూడు దివ్యస్థూపాలు ఉన్నాయనీ అందులో ఆదుర్రు ఒకటని ప్రచారంలో ఉంది. " అశోకుడు 3-2 శతాబ్ధికాలంలో ఆదుర్రులో బౌద్ధక్షేత్రాన్ని నిర్మించి తన కుమార్తె అయిన సంఘమిత్రను ఆ క్షేత్రానికి పర్యవేక్షుకురాలిగా నియమించాడు. ఆ కాలంలో అనేక మంది నౌకాయానం ద్వారా విదేశీయులు ఓడబోది చేరుకొని అది ఊరైన ఆదుర్రు వచ్చి ఉత్సవాలు జరిపే వారని తెలుస్తోంది. ఒకప్పటి ఓడలరేవుగా మారింది."

**శివకోడు :**

రాజోలు మండలానికి చెందిన గ్రామం. మండల కేంద్రం నుండి 2 కి.మీ. దూరంలోనూ, అమలాపురం నుండి 30 కి.మీ.దూరంలో ఉంది. శివకోడు గ్రామం. మొదటి పేరు-శివ క ఓటి' - కాలక్రమేణా అది శివకోడుగా మారింది.-రామ, రావణ యుద్ధం అనంతరం రాముడు కోటవ సంఖ్య కోటివ లింగాన్ని ప్రతిష్టించాడని ప్రతీతి.

**సఖినేటిపల్లి :**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన గ్రామం. ఇది సమీప పట్టణం నరసాపురం నుండి 10.కి.మీ. దూరంలో ఉంది. శ్రీరాముడు వనవాస కాల మందు ఈ ఊరి మీదుగా ప్రయాణిస్తూ, ఈ పల్లెను చూసి సఖీ । నేటికీ పల్లెలో బసచేద్దాం! అనడంతో ఊరి వారంతా శ్రీరాముని మాట మీదుగా మనపల్లె నేటి నుండి 'సఖీనేటిపల్లి' గానే పిలవడుతుంది అనుకున్నారట. సఖినేటిపల్లిలో పత్తి కామమ్మ, మహాదానశీలి, ఎందరో అభాగ్యులకు జీవితాన్నిచ్చింది. ఆమె దానగుణానికి బ్రిటీషు వారు సైతం ముగ్ధులైనారు.

"సఖినేటిపల్లి కాల్వగట్టుకి ఆనుకుని ఉన్న అర యకరం నేలలో బంగాళా పెంకుటిళ్ళు, డూప్లెక్స్ హౌసు, చుట్టూ గేదెల సావిడి, మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఎండ పొడ కూడా తాక్కుండా చుట్టూరా కొబ్బరి చెట్లలో కప్పేసుంటాది తాతారావు ఇల్లు తాతారావు గారి బెంజికారు కథలో విషయం సఖినేటిపల్లి గ్రామంలో తాతారావు అనే పెద్ద మనిషి అంటే గ్రామంలో అందరికీ గౌరవంతో కూడుకున్న భయం. ఎప్పట్నుంచో అతనికి బెంజికారు కొనుక్కోవాలనే ఆశతో ఉంటాడు." అనే వర్ణన గోదావరికి సంబంధించిన కథలలో బెంజికారుతో పాటు, సఖినేటిపల్లి అందాలను గురించి వర్ణన ఎంతో వినసొంపుగా ఉంటుంది.

సఖినేటిపల్లి మండలానికి చెందిన గ్రామం. ఈ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది. అంతర్వేదికి ఆనుకొని ఉన్న గ్రామం ఇది. ఈ గ్రామం రామేశ్వరం, గుడిమ్రోల అంతర్వేది గ్రామాలకు మధ్యగా ఉంది. ఇది ప్రధానంగా మత్స్యకార గ్రామం. చేపలు బాగా దొరుకును. గోదావరి నది చివరిపాయ విశిష్టనది, ఈ గ్రామం మీదుగా అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఆనదీ తీరంలో అంతర్వేది కంటే ముందు వచ్చే గ్రామం ఇది.

**అంతర్వేదిపాలెం :**

కఖినేటిపల్లి మండలానికి చెందిన గ్రామం అంతర్వేదిపాలెం. మండల కేంద్రం నుండి 4.కి.మీ. దూరంలో ఉంది. ఈ గ్రామంలో జీవనోపాధి రీత్యా గల్ఫ్ ప్రాంతానికి వెళ్ళేవారే ఎక్కువ.

**అమ్లీపురం :**

అమలాపురం పూర్వనామం 'అమృతపురి' అని కాలక్రమేణా అమ్లీపురిగా కాలానుగుణంగా అమలాపురంగా మారిందని చెప్తారు. అమలాపురంలో అమలేశ్వరస్వామి, సిద్దేశ్వరస్వామి, మల్లేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, చంద్రమౌళీశ్వరస్వామి, ఆలయాల వల్ల ఈ ఊరు పంచలింగాపురంగా పిలువడడేది.

'కోనసీమకు కేంద్ర బిందువు అమలాపురం, గౌతమీ, వైనతేయకౌసిక, వశిష్టపాయల చీనాంబరాలు ధరించిన గోదారమ్మ ఒడ్డున ఎన్నో పుణ్యక్షేత్రాలు స్వయంభూలుగా, దైవ ప్రతిష్టగా విలసిల్లుతూ కోనసీమవాసుల కొంగు బంగారంగా ఉన్నారు. వాటిలో అయినవిల్లి సిద్ధివినాయకుడు. క్షణం వీక్షిస్తే ముక్తినిచ్చే క్షణముక్తేశ్వరుడు, నిత్యకళ్యాణప్రియుడు, కళ్యాణానుగ్రహకారకుడు మహాదేవుడైన వీరేశ్వరుడు అమ్మ భద్రకాళితో మురముళ్ళలో, అంతర్వేదిలో లక్ష్మీ నృసింహస్వామి, గౌతముడు వేంచేసి ప్రతిష్ఠించిన కుండలేశ్వరుడు, భారతదేశంలోనే ఉన్న రెండు శనైశ్చరాలయాలలో అత్యంత మహిమగల మందరేశ్వరుడు మందపల్లిలో, అప్పనపల్లిలో కొబ్బరితోటలో వెలసిన వెంకన్న ఇవికాక అమలాపురంలో స్వయంభూ వెంకటేశ్వరుడు, 200 సం॥ పూర్వం నుండి వేంంచేసి ఉన్న చెన్నమల్లేశ్వరుడు, అతిపురాతనమైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత కృష్ణేశ్వరస్వామి, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం, అమలాపురానికి ఇలా అన్ని దుక్కులా పుణ్యక్షేత్రాలతో అలరారుతోంది''.

**ముగింపు :**

ఇక్కడి మన్య ప్రాంతంలో దొరికిన పూర్వశిలాయుగపు మానవుల శిలా పరికరాలను బట్టి చూస్తే చరిత్ర కందని కాలం నుంచి ఈ ప్రాంతంలో మానవులు నివసించేవారని తెలుస్తోంది. ఈ ప్రాంతం మౌర్యులతోనే చారిత్రక యుగం ప్రారంభమయింది. తరువాత ఛేది వంశీయులు, శాతవాహనులు, గాంగవంశజులు, కళింగగులు, చాళుక్యులు, మౌర్యులు అనేక రాజవంశీయులు పరిపాలించారు.

**ఉపయుక్త గ్రంథ సూచి :**


1. ఆంధ్రుల జానపద విజ్ఞానం. ఆర్.వి.యస్. సుందరం గారు
2. ఏకాదశరుద్రీయం -తోపెళ్ళ ప్రభాకరం
3. ఆ పాతమధురాలు - చాగంటి ప్రసాదు
4. జగ్గన్నతోట ప్రభల తీర్థం సంగ్రాహచరిత్ర - గొర్తి సత్యనారాయణ గారు


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253

**Article Link :** *https://www.bhavaveena.com/*

# కాళిదాసు కుమార సంభవ వ్యాఖ్యానాలు - తులనాత్మక పరిశీలన



**బొమ్మిశెట్టి రామాంజినేయులు**
పరిశోధక విద్యార్థి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్,
Cell : 6304784388, Email : bommisettyramanjineyulu123@gmail.com.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస ఉద్దేశం :**

సాహిత్యరంగానికి చెందిన పరిశోధన రచయితయొక్క వైశిష్ట్యాన్ని నిరూపించ దలుచుకున్నప్పుడు, ఒక కావ్యతత్వాన్ని నిరూపించదలచినప్పుడు, ఒక యుగము నందలి కవులను, ఇరు రచయితల మధ్య లేదా రెండు రచనల మధ్య తారతమ్యాలను అధ్యయనం చేయదలచినపుడు 'తులనాత్మక పరిశీలన' అవసరమవుతుంది. ఈ తులనాత్మక పరిశీలన విమర్శ మౌలికాంశాలలో ఒక ముఖ్య లక్షణం. 'విమర్శ' వలన కవియొక్క నిజమైన ప్రతిభ, కావ్యానికి గల నిజమైనమహత్తు బయటపడ్తుంది. ఈ తులనాత్మక పరిశీలన సాహిత్యానికి లాభాన్ని చేకూరుస్తుంది. పాఠకులు ఎక్కువ విషయాలను తెలుసుకోగలుగుతారు. విజాతీయమైన ప్రక్రియలమధ్య కనబడే భేద సాదృశ్యాలను విడమర్చి చూపవచ్చు. పరస్పర ప్రభావ బలాబలాలను నిరూపించడానికి తులనాత్మక అధ్యయనం చేయవచ్చు. ఈ పరిశీలనలో విభిన్న భాషా సాహిత్యాలను లేదా ఒకే భాషలోని విభిన్న ప్రక్రియలకు మధ్యగల తారతమ్యాలను విశ్లేషించవచ్చు. వ్యాఖ్యాన చక్రవర్తిగా పేరుపొందిన మల్లినాథుని వ్యాఖ్యతో ఇతర వ్యాఖ్యల్ని పోల్చడం ఈ వ్యాస ముఖ్యోద్దేశం. అయితే కావ్యం మొత్తానికి ఉన్న వ్యాఖ్యానాన్ని తులనాత్మక పరిశీలన చేయడం ఇక్కడ సాధ్యం కాదు కాబట్టి కొన్ని శ్లోకాలకు గల వ్యాఖ్యానాన్ని మాత్రమే ఈ వ్యాస పరిధిగా తీసుకొని విశ్లేషించడం కింద గమనించవచ్చు. ఈ వ్యాసాన్ని రాయడంలో గుణాత్మక పరిశోధనా పద్ధతి ఉపకరించింది. మల్లినాథసూరి వ్యాఖ్యానం ఇతర వ్యాకర్తలకన్నా ఎందుకు ప్రాముఖ్యత కలిగిందో తెలుసుకోవడానికి ఈ వ్యాసం ఉపకరిస్తుంది.

**కీలక పదాలు :**

మల్లినాథసూరి, కాళిదాసు, రావి మోహనరావు, చలమచర్ల, వ్యాఖ్యానం, తులనాత్మక పరిశీలన

**మల్లినాథసూరి - పరిచయం :**

సంస్కృతంలో మహాకవిగా కాళిదాసుకు ఎంత పేరు వచ్చిందో, అంతపేరు ఆయన పుస్తకాలకు వ్యాఖ్యానాలు

రాసిన మల్లినాథునికి కూడా వచ్చింది. ఒకవిధంగా కొనఊపిరితో ఉన్న కాళిదాసు కావ్యాలకు మల్లినాథసూరి తన వ్యాఖ్యాన సంజీవనితో ప్రాణం పోశాడని పండితలోకం ప్రశంసించింది.

కాళిదాసు మేఘసందేశం, రఘువంశం, కుమార సంభవం కావ్యాలకేకాక భారవి కిరాతార్జునీయానికి, మాఘుని శిశుపాలవధకూ, శ్రీహర్షుని నైషధీయ చరితానికీ ఇంకా ఎన్నో సంస్కృత రచనలకు అనన్య సామాన్యమైన వ్యాఖ్యలు రాసి ఆ కావ్యాలకు వన్నె తెచ్చారు. ఆయా కవుల ప్రతిభా విశేషాలను మల్లినాథసూరి చెప్పిన తరువాతనే పాఠకలోకం, పండితలోకం గ్రహించింది.

మహామహోపాధ్యాయ బిరుదాంకితుడైన మల్లినాథసూరి భాష, వ్యాకరణం, ఛందోలంకార శాస్త్రాలన్నింటిలో గొప్ప పండితుడు. తన కాలంనాడు మరే వ్యాఖ్యాతలు చెప్పని అంశాలను తన బహుశాస్త్ర పాండిత్యం చేత విపులీకరించి నిరూపించి చూపించాడు. ఒక వ్యాఖ్యాతకు ఇంత కీర్తిప్రతిష్ఠలు రావడమనేది కేవలం మల్లినాథసూరికే సాధ్యమయింది.

**వ్యాఖ్యానం – విశిష్టత :**

“విశేషేణ ఆఖ్యానమ్ వ్యాఖ్యానమ్” అనే వ్యుత్పత్తిని బట్టి వ్యాఖ్యానం అంటే విశేషంగా చెప్పడం అని అర్థం. అంటే ప్రతిపదార్థం మాత్రమే కాక ప్రతిపదార్థ, విశేషార్థ, తాత్పర్య నిర్ణయం, వ్యాకరణ విశేష నిర్ణయం, సమాసపద విగ్రహ నిర్ణయం, సలక్షణాలంకార నిర్ణయం మొదలైనవి అని అర్థం. దీన్నే “వ్యాఖ్యానతో విశేష ప్రతిపత్తి” అని అంటారు.

ఎందరో లక్షణ కర్తలు, వ్యాఖ్యాతలు, విమర్శకులు వ్యాఖ్యాన లక్షణాలను వ్యాఖ్యానం ఉండవలసిన విధానాలను తెలియజేశారు. వ్యాఖ్యాన లక్షణాలను తెలిపే ఈ శ్లోకం చాలా ప్రసిద్ధి చెందింది.

పదచ్ఛేదః పదార్థోక్తిః, విగ్రహో వాక్యయోజనా ।
ఆక్షేపస్య సమాధానం, వ్యాఖ్యానం పఞ్చలక్షణమ్॥

‘పదచ్ఛేదం’ అంటే పదవిభాగం చేయడం. ఇది వ్యాఖ్యాన మొదటి లక్షణం. ‘పదార్థోక్తి’ అంటే పదాలకు అర్థాలు చెప్పడం. అంటే ప్రతి పదార్థం తెలియజేయడం. దీనినే టిప్పణి, టీకగా చెప్పవచ్చు. ‘విగ్రహ వాక్యాలు చెప్పడం’ అనేది సమాసగత పదాలకు విగ్రహవాక్యాలను వివరించడం. ఆముక్తమాల్యద, మనుచరిత్ర మొదలైన ప్రబంధాలలో సంస్కృత పదభూయిష్ఠ సమాసాలు ఎక్కువగా ఉంటాయి. అటువంటివి సామాన్య పాఠకుడికి అర్థం కావడం కష్టం. అందువల్ల విగ్రహ వాక్యాలు వివరించడం వల్ల పాఠకుడు కావ్యార్థాన్ని గ్రహించగలుగుతాడు. ‘వాక్యయోజనం’ వాక్యసంబంధాన్ని తెలియజేయడం. అన్వయానికి ఇబ్బందిగా ఉన్న వాక్యబంధాన్ని చెప్పడం. ‘ఆక్షేపాలకు సమాధానాలు ఇవ్వడం’ అంటే పదం, వస్తువు, రసం, ధ్వని మొదలైన విషయాలలోని ఎటువంటి ఆక్షేపాలకైనా ప్రామాణికంగా సమాధానం చెప్పడం.

మల్లినాథసూరి కావ్యాలకు వ్యాఖ్యానాలు రాసేటప్పుడు మూడు పద్ధతులు పాటించాడు. అవి.

1) “ఇహాన్వయ ముఖేనైవ సర్వం వ్యాఖ్యాయతేమయా” అన్వయముఖంగా వ్యాఖ్య రాయడం.
2) “నామూలం లిఖ్యతే కించిత్” మూలంలో లేని అంశాలను చెప్పకపోవడం.
3) “నా?నపేక్షితముచ్యతే” అనపేక్షిత విషయాలను వదిలేయడం.

అన్వయముఖంగా వ్యాఖ్య రాయడం వల్ల చదివే వాళ్లకు కావ్యం సులభంగా అర్థమవుతుంది. మూలంలో లేని అంశాలను చెప్పడం వల్ల చదివే పాఠకులు కావ్య మార్గంలో కాక ఇతర మార్గంలోకి వెళ్ళే అవకాశం ఉంది. కాబట్టి

వ్యాఖ్యాత పాఠకులను కావ్యమార్గంలో నడిచే విధంగా వ్యాఖ్య రాయాలి. అనవసరమైన అంశాలను చెప్పకూడదు. అవసరమైన విషయ వివరణ వల్ల పాఠకులు కావ్యం మార్గంలోనే, కవి భావించిన మార్గంలోనే వెళతాడు. కాబట్టి పాఠకులను కవిమార్గంలో నడిపే బాధ్యత వ్యాఖ్యాతదేనని మల్లినాథుడు పాటించిన పై మూడు పద్ధతులను బట్టి తెలుస్తుంది.

**కుమార సంభవం – తులనాత్మకత :**

కుమార సంభవానికి వ్యాఖ్యాతలు చాలామంది ఉన్నారు. అందులో రావి మోహనరావు రాసిన మృణాళినీ వ్యాఖ్య, శ్రీ చలమచర్ల వేంకట శేషాచార్యులు రాసిన వ్యాఖ్య తీసుకొని మల్లినాథసూరి వ్యాఖ్యతో పోల్చడమైంది.

శ్లో॥ మనీషితాః సన్తి గృహేషు దేవతా స్తపః క్వ వత్సే! క్వ చ తావకం వపుః।
పదం సహేత భ్రమరస్య పేలవం శిరీషపుష్పం న పునః పతత్రిణః॥
(కుమార సంభవం 5వ సర్గ 4వ శ్లోకం)

తల్లి మేనకా దేవి పార్వతితో చెప్పిన మాటలివి. వత్సా! నీకు నచ్చిన దేవతలు మన ఇంట్లో ఉన్నారు. తపస్సెక్కడ, నీ తనువెక్కడ. మృదువైన దిరిసెన పువ్వు తనపై తుమ్మెద కాళ్ళను భరిస్తుందేకానీ పక్షి వాలిన సహింపదు కదా అని శ్లోకార్థం.

చలమచర్ల వేంకట శేషాచార్యులు ప్రతిపదానికి అర్థాన్ని వివరిస్తూ పోయారు. వీరు 'మనీషితాః' అనే పదానికి 'నీ మనసుకు నచ్చిన' అనే అర్థాన్ని చెప్పారు (వేంకటశేషాచార్యులు. 2000 : 3). రావి మోహనరావు రాసిన మృణాళినీ వ్యాఖ్యలో అదే పదానికి 'పరిపక్వమనస్కులైన' అని అర్థాన్ని, 'మనసః ఈషితాః' షష్ఠీ తత్పురుష విగ్రహ సమాసాన్ని తెలియజేశారు. అలాగే 'గృహేషు' పదానికి 'గృహేషు - గృహే?పి' అను పాఠాంతరాలను చూపారు(మోహనరావు. 2011: 16)..

'తావకం' అనే పదానికి చలమచర్ల వేంకట శేషాచార్యులు, రావి మోహనరావు 'నీదగు' అని అర్థాన్నే చెప్పారు కానీ ఆ శబ్దమూలరూపాన్ని వివరించలేకపోయారు. రావి మోహనరావు ఈ శ్లోకంలో విషమాలంకారము, అర్థాంతర న్యాసాలంకారం, దృష్టాంతాలంకారం ఉందని చంద్రాలోకము నుండి లక్షణాలు చూపారు (మోహనరావు.2011: 18). మల్లినాథసూరి వ్యాఖ్యలో ప్రతి పదాన్ని విశ్లేషణ చేస్తూ ప్రమాణరూపాలు తెలియజేశారు. మల్లినాథుడు 'తావకమ్' పదానికి 'యుష్మదస్మదోరస్యతరస్యాం ఖఞ్'(అష్ట.4.3.1), 'తవకమమకా వేకవచనే (అష్ట.4.3.2)' అష్టాధ్యాయిలోని ఈ రెండు సూత్రాల ద్వారా యుష్మద్ంఖఞ్?=తావకమ్ రూపాన్ని సాధించారు. అంతేకాక అలంకార లక్షణం ఏవిధంగా ఇమిడి ఉందో పాఠకుల హృదయాలకు హత్తుకునేలా వివరిస్తాడు. కాని చలమచర్ల వేంకట శేషాచార్యులు, రావి మోహనరావు అలంకారం చెప్పి ఊరుకున్నారు. లక్ష్య లక్షణ సమన్వయం చేయలేదు.

"యథా ప్రసిద్ధై ర్మధురం శిరోరుహై ర్జటాభిర వ్యేవ మభూ త్తదాననమ్
న షట్పదశ్రేణిభి రేవ పంకజం సశైవలాసంగమపి ప్రకాశతే"
(కుమార సంభవం 5వ సర్గ 9వశ్లోకం)

పై శ్లోకం పార్వతీదేవి తపస్సును గురించి చెబుతుంది. ఆ పార్వతి ముఖం చక్కగా శిరోజములు అలంకరించు కొన్నప్పుడు మాత్రమే కాదు తైలాది సంస్కారము లేక జడలు కట్టుకొని ఉన్నప్పుడు కూడా అందంగా ఉండెను. పద్మం తుమ్మెదలు వాలినపుడే కాదు నాచు చుట్టుతో ఉన్నా అందంగా ఉండును కదా అని శ్లోకార్థం.

పై శ్లోకానికి చలమచర్ల వేంకట శేషాచార్యులు పదవిభాగం చేసుకుంటూ అర్థాన్ని చెప్పారు. రావి మోహనరావు మృణాళినీ వ్యాఖ్యలో కొంచెం విపులంగా వివరించారు. పదాలకు సమాసాలపేర్లు, సంధిరూపాలు, కావ్య ప్రయోగాలు

చూపారు. ఈ శ్లోకంలో అర్థాంతరన్యాసాలంకారంతో పాటు మల్లినాథుడు చెప్పని ప్రతివస్తూపాలంకారం ఉందని నిరూపించాడు (మోహనరావు.2011:31). చాలా వరకు రావి మోహనరావు తన మృణాళినీ వ్యాఖ్యలో మల్లినాథుని వ్యాఖ్యను అనుకరిస్తూ అతను ప్రస్తావించని కొత్త విషయాలను కూడా గ్రహించి పాఠకులకు అందించారు.

'ప్రసిద్ధ' అనే పదానికి పై ఇద్దరు వ్యాఖ్యాతలు అలంకరించబడిన అర్థాన్నే చెప్పారు. కానీ మల్లినాథసూరి 'ప్రసిద్ధైర్భూషితైః' అని చెప్పారు. అంటే ప్రసిద్ధమైన అలంకారాలతో, అందమైన గుణాలతో అలంకరించబడినదనే విశేషమైన అర్థం స్ఫురిస్తుంది. అలాగే వ్యాఖ్యలోనే విగ్రహరూపాలు (పంకజమ్ పద్మం), వ్యాకరణ విశేషాలు (ప్రసిద్ధౌ ఖ్యాతభూషితౌ, స్వాధుప్రియా తు మధురౌ - ఇత్యమరః), సమాసం పేర్లు (సహ శైవలాసంగేన సశైవలాసంగ మపి 'తేన స హేతి తుల్యయోగే' ఇతి బహువ్రీహిః). ఈ విధమైన వ్యాఖ్య చలమచర్ల వేంకట శేషాచార్యులు, రావి మోహనరావు వ్యాఖ్యలలో ఇంత స్పష్టత కనిపించదు.

స్వయం విశీర్ణద్రుమపర్ణవృత్తి తా పరా హి కాష్ఠా తపస స్తయా పునః
తద ప్యపాకీర్ణ మతః ప్రియంవదాం వదం త్యపర్ణేతి చ లాం పురావిదః
(కుమార సంభవం 5వ సర్గ 28వశ్లోకం)

రాలిన ఆకులనే ఆహారంగా తీసుకొని జీవించుట తపమునకు పరాకాష్ఠ (గొప్పతనం) కదా. అలాంటి ఆకులను కూడా పార్వతీ దేవి తినకుండా ఉండడం వల్ల ఆమెను పురాణవేత్తలు 'అపర్ణ' అని సంబోధించారని పై శ్లోక తాత్పర్యం. ఈ శ్లోకానికి మల్లినాథసూరి వ్యాఖ్యను నేను ఎంచుకున్న కవుల వ్యాఖ్య మధ్య వ్యత్యాసం గమనిద్దాం.

పై శ్లోకం పూర్తిగా అపర్ణ అని పిలువబడే పార్వతీదేవి చుట్టూ తిరుగుతుంది. మల్లినాథుడు ప్రధానంగా ఆ శబ్దాన్ని గ్రహించి అపర్ణేతి అని కాళిదాసు ప్రయోగించడానికి గల కారణాన్ని చూపాడు. అందుకు వామనుడి కావ్యాలంకార సూత్రవృత్తి గ్రంథంలోని సూత్రాన్ని(ఇతి శబ్దాభిహితే ద్వితీయానుపపత్తేః)ఉదహరించాడు(కాళిదాసు.2023:170). ఇదే శబ్దానికి రావి మోహనరావు, చలమచర్ల వేంకట శేషాచార్యులు 'అపర్ణ అనియు' అనే అర్థాన్ని మాత్రమే చెప్పి వదిలేశారు.

మల్లినాథసూరిది అన్వయముఖమైన వ్యాఖ్యానం. పాఠకులకు అన్వయక్లిష్టత కలగకుండా చెప్పడమే ఇతని ప్రత్యేకత. అలాగే 'ప్రియంవదా' అనే శబ్దాన్ని పాణిని సూత్రాల ఆధారంగా వివరించాడు(కాళిదాసు.2023:170). ఇలా ప్రతి ముఖ్యపదానికి అమరకోశం, అష్టాధ్యాయి మొ?? ప్రమాణాలను చూపడం మల్లినాథుని వ్యాఖ్యలో చూడొచ్చు. రావి మోహనరావు 'ప్రియంవదామ్' శబ్దం ద్వితీయా విభక్తిలో ఉందని మాత్రమే చెప్పారు తప్ప ఈ విధమైన రూపసాధన వివరించలేదు. అదే చలమచర్ల వేంకట శేషాచార్యుల వ్యాఖ్యలో కేవలం అర్థాన్ని మాత్రమే చెప్పారు.

దివం యది ప్రార్థయసే వృథా శ్రమః పితుః ప్రదేశా స్తవ దేవభూమయః
అథోపయన్తారమలం సమాధినా న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్
(కుమార సంభవం 5వ సర్గ 45వశ్లోకం)

బ్రహ్మచారి వేషంలో ఉన్న శివుడు పార్వతితో చెప్పిన మాటలివి. నీవు తపస్సుచే స్వర్గమును కోరుకోవడం నిష్ఫలం. ఎందుకంటే దేవతలు నివసించునది నీ తండ్రి ప్రదేశమే కదా. అట్లుకాక వరుడు కావాలనుకుంటే అది నీకు తగదు. ఏవిధంగా అంటే రత్నము వెతకదు. అది వెతకబడుతుందని పై శ్లోక తాత్పర్యం.

రావి మోహనరావు ఈ శ్లోక వ్యాఖ్యలో 'ఉపయన్తారమ్' అనే శబ్దానికి 'వరుని' అని అర్థం చెప్పి విగ్రహవాక్యాన్ని సరిగ్గా వివరించలేకపోయారు. మల్లినాథసూరి 'ఉపయన్తారం వరం' వరున్ని కోరుకోవడం అని అర్థాన్ని స్పష్టంగా

ఒక్కమాటలో తెలియజేశాడు. చలమచర్ల వేంకట శేషాచార్యులు గారి వ్యాఖ్యలో కూడా ఇంత స్పష్టత అసలే కనిపించదు.

కాళిదాసు ఉపమాలంకారాలను ప్రయోగించడంలో బాగా ప్రసిద్ధి. ఒక్క ఉపమాలంకారమే కాదు శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు ఎన్నిటినో ప్రయోగించాడు. కుమారసంభవానికి ప్రసిద్ధ వ్యాఖ్య అయిన మల్లినాథుని సంజీవని వ్యాఖ్యలో ఈ శ్లోకానికి అలంకారం ఉందనే చెప్పలేదు. కానీ రావి మోహనరావు తన మృణాళినీ వ్యాఖ్యలో అర్థాంతర న్యాసాలంకారంతో పాటు అప్రస్తుతప్రశంసాలంకారాన్ని చంద్రాలోక లక్షణాలతో చాలా మంచిగా ఉదహరించాడు (మోహనరావు.2011:124)

చలమచర్ల వేంకట శేషాచార్యులు మల్లినాథసూరి వ్యాఖ్యను గ్రహించి తాను కూడా ఏ అలంకారాన్ని ప్రస్తావించలేదు.

తం వీక్ష్య వేపథుమతీ సరసాంగయష్టి ర్నిక్షేపణాయ పద ముద్ధృత ముద్వహంతీ
మార్గాచలవ్యతిక రాకులితేవ సింధుః శైలాధిరాజతనయా న యయౌ న తస్థౌ
(కుమార సంభవం 5వ సర్గ 85వ శ్లోకం)

ఆ శంకరుని చూడగానే పార్వతి శరీరం కంపించింది. అవయవాలు చెమటతో తడిసిపోయాయి. ఆమె పోవుటకై ఎత్తిన పాదం అట్లే నిలిపి, మార్గములో ఎదురైన కొండను చూచి సంభ్రాంతి పొందిన దానివలె పార్వతి అక్కడి నుంచి పోలేక, ఉండలేక ఉండెనని శ్లోక తాత్పర్యం.

ఈ శ్లోక వ్యాఖ్యానంలో రావి మోహనరావు సాత్వికభావాలలో ఒకటైన 'వేపథుః' శబ్దమూల రూపాన్ని అష్టాధ్యాయి నుంచి గ్రహించాడు (ట్వితో?థుచ్) (పాణిని.2007: 3.3.8). దీనిని సర్వజ్ఞాన సంపన్నుడైన మల్లినాథసూరి గ్రహించకుండా అయితే ఉండడు. కానీ పాఠకులకు సాత్వికభావమైన వేపథువును సులభంగా అందించాలనే కాంక్షతో "వీక్ష వేపథుమతీ కమ్పవతీ" అని సులభతరమైన మార్గంలో వివరించాడు(కాళిదాసు.2023:224). ఈ విషయాన్ని చలమచర్ల వేంకట శేషాచార్యులు గ్రహించనే లేదు.

మల్లినాథసూరి ఈ శ్లోక వ్యాఖ్యలో కూడా అలంకారం చెప్పలేదు. బహుశా ఇందలో అలంకారం అనపేక్షిత విషయంగా గ్రహించి చెప్పలేదేమో. చలమచర్ల వేంకట శేషాచార్యులు కూడా మల్లినాథసూరి బాటలోనే నడిచారు. కానీ రావి మోహనరావు తన మృణాళినీ వ్యాఖ్యలో ఈ శ్లోకంలో ఉపమాలంకారం ఉందని చెప్పాడు (మోహనరావు. 2011:222).

భిన్నమైన ధోరణిలో ఎక్కడా అర్థం చెడకుండా మల్లినాథుని వ్యాఖ్య ఉంటుంది. మిగిలిన వ్యాఖ్యాతలకు మల్లినాథునికి గల భేదమిక్కడ స్పష్టంగా తెలుస్తోంది. కవితో సమానమైన హృదయ ధర్మం కలవాడే సహృదయుడు. అలాంటి సహృదయుడు మల్లినాథసూరి. కవి హృదయం గ్రహించి మనకు అందించాడు. అందుకే మల్లినాథసూరికి చేతనైనంతగా ఇతరులకు వీలుకాదు.

**ముగింపు :**

కాళిదాస గిరాంసారం కాళిదాస స్సరస్వతీ
చతుర్మఖో?థవా సాక్షాద్విదుర్నాన్యేతు మాదృశాః.

కాళిదాసు వాక్కులలోని సారము కాళిదాసు, సరస్వతికి తెలుస్తుంది. అథవా సాక్షాత్తు (స్వయంగా) చతుర్ముఖుడైన బ్రహ్మకైనా తెలుస్తుంది. సామాన్యులు ఆ సారాన్ని గ్రహించలేరు. అలాంటి సామాన్యులలో ఒకడినైన నాకు (మల్లినాథసూరి) దక్షిణావర్తనాథాది మహానుభావులు ఏర్పరిచిన రాజమార్గం తోడుగా కూడా కాళిదాసు వాక్కులు గ్రహించడానికి అవకాశం లభించింది అని సవినయంగా చెప్పుకున్న వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథసూరి.

మల్లినాథసూరి తాను చెప్పిన ప్రతిమాటకు ప్రమాణం చూపాడు. చలమచర్ల వేంకట శేషాచార్యులు, రావి మోహనరావు వ్యాఖ్యలలో ప్రమాణరూపాలు కనిపించవు. వీరిద్దరూ పదవిభజన చేసి పదాన్వయ క్రమంలో అర్థాన్ని చెప్పారు. అంతేకాని ఆ పదాల మూల రూపాలను అందుకోలేకపోయారు. కానీ మల్లినాథసూరి కేవలం వ్యాఖ్యాత మాత్రమే కాదు వ్యాకరణం, అలంకారశాస్త్రం, తర్కం, జ్యోతిష్యం వంటి అనేక శాస్త్రాల్లో నిష్ణాతుడు. వివిధ నిఘంటువులు, పాణిని వ్యాకరణ సూత్రాలను ఉటంకిస్తూ ఆయన ఇచ్చే వివరణలు ఆయన పాండిత్యానికి నిదర్శనం

ఈ వ్యాసం మల్లినాథసూరి వ్యాఖ్యాన వైఖరిని, వైశిష్ట్యాన్ని నిరూపించడానికి ప్రామాణికంగా ఉపకరిస్తుంది.

**ఉపయుక్త గ్రంథసూచి :**


1. కాళిదాసు.2023. కుమార సంభవం(ప్రకాశకులు - వావిళ్ల రామస్వామిశాస్త్రులు & సన్స్). చెన్నై: వి.వి.యస్.పబ్లిక్ ట్రస్ట్.
2. పాణిని. 2007. అష్టాధ్యాయి. ఢిల్లీ: ఎ.కె. లిథోగ్రాఫర్స్.
3. మోహనరావు, రావి. 2011. కుమారసమ్భవమహాకావ్యమ్(మృణాళినీ వ్యాఖ్య). హైదరాబాద్: కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
4. వేంకట శేషాచార్యులు, చలమచర్ల. 2000. కుమార సంభవం(వ్యాఖ్యానం). హైదరాబాద్: జయంతి పబ్లికేషన్స్.
5. శంకరరావు, గుమ్మా. 2019. మల్లినాథసూరి జీవితం - రచనలు. హైదరాబాద్: కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
6. హేమలత, దంటు. 2009. తెలుగులో వ్యాఖ్యాన సంప్రదాయం ఉత్పత్తి, వికాసాలు. హైదరాబాద్: వేణు గ్రాఫిక్స్.


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి నవలలు - స్త్రీల హక్కుల ఉల్లంఘన



డా॥. సురేఖ దుగులూరు
పాఠశాల సహాయకులు (తెలుగు), ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, సత్యవేడు.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.P.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

భారతీయ సమాజంలో స్త్రీలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా ముందుగా సాగుతున్నప్పటికీ, ఇంకా అనేక సందర్భాల్లో వారి హక్కులు ఉల్లంఘించబడుతున్నాయి. కుటుంబంలో, సమాజంలో, విద్యా ఉద్యోగాది రంగాలలో వివక్ష అణచివేత, హింస, ఆర్థికదోపిడీ వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. బాల్యవివాహాలు, స్త్రీ అక్రమరవాణా, లైంగిక వేధింపులు, గృహహింస వంటిని స్త్రీల హక్కుల ఉల్లంఘనకు దారి తిస్తున్నా విధానం ఈ వ్యాసంలో చర్చింబడింది.

**కీలక పదాలు :**

స్త్రీల హక్కులు, బాలికలు, యువతులు, అక్రమరవాణా, గృహహింస, లైంగిక వేధింపులు, బహుభార్యత్వం మొ॥వి.

**ప్రవేశిక :**

ఆధునిక తెలుగు సాహిత్యంలోని దాదాపు అన్నీ ప్రక్రియలను రుచి చూసిన (చూపిన) ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు 'ఇందుగలడందు లేడను సందేహంబు వలదు' అన్నట్లు అన్నీ సాహిత్య ప్రక్రియలలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు.

గుంటూరు జిల్లా వేజెండ్ల గ్రామంలో శ్రీమతి విశ్రాంతమ్మ, శ్రీరామయ్య దంపతులకు 1939 జూలై1న జన్మించిన దళిత పుష్పం ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు. 1944వ సంవత్సరంలో వేజెండ్లలోని ఏ.బి.యం ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభించి, అంచెలంచెలుగా పాఠశాల విద్యను, కళాశాల విద్యను పూర్తి చేసి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి.ఏ ఆనర్సును పూర్తి చేశారు. తదనంతరం 1968లో ఆచార్య కోరాడ మహాదేవశాస్త్రి గారి

పర్యవేక్షణలో 'తెలుగు వ్యాస పరిణామం' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. 40సం॥ల పాటు అధ్యాపక వృత్తిలో కొనసాగిన ఆచార్య ఇనాక్‌గారు 19సం॥ల వయస్సులో అంటే 1959లో గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ట్యూటర్‌గా జీవితాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా 1998 నుండి 2001 వరకు బాధ్యతలను నిర్వహించి, పదవీ విరమణ పొందారు.

"యత్రనార్యాస్తు పూజ్యంతే, రమంతే తత్రదేవతా:" అన్నది లోకోక్తి. (ఎక్కడ స్త్రీలు పూజింపడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు) అయితే " ఒక నూతన ప్రాణిని ప్రపంచంలోకి పంపాలంటే పరమాత్ముడైనా మాతృమూర్తిని ఆశ్రయించాల్సిందే" అన్నది ఇనాక్ గారి అభిప్రాయం (సౌభాగ్యవతి పుట,16). నిజజీవితంలో స్త్రీని గౌరవించడం అన్నది ఇనాక్ గారికి వెన్నతో పెట్టిన విద్య. కీ.శే అయిన తల్లి విశ్రాంతమ్మ గారిని, భార్య అయిన శ్రీమతి భాగీరథీ గారిని ఎంత ఆరాధించారో చూస్తే ఆయన రచనల్లో స్త్రీలకు ఇచ్చిన ప్రాధాన్యత మనకు అర్థమవుతుంది.

"యతులైనా, మునులైనా స్త్రీని తల్లిగా భావించాలి" అని అంటారు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి. మన దేశంలో ప్రాచీన కాలం నుంచి స్త్రీకి సమున్నత స్థానం ఉంది. శాతవాహన రాజులు రాజ్యాన్ని పరిపాలించిన సమయంలో కూడా తమ పేర్ల పక్కన తల్లిపేర్లు పెట్టుకోవడం మనం గమనించాము. ఉదా: వాసిష్ఠీ పుత్ర శాతకర్ణి, యజ్ఞశ్రీ శాతకర్ణి మొ॥వారు.

అయితే ప్రాచీన కాలంలో స్త్రీలు అణచివేతకు గురియై, వంట ఇంటికి, కట్టెల పొయ్యికి పరిమితమైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ అణచివేతను ప్రశ్నిస్తూ స్త్రీవాద సాహిత్యం వచ్చింది. స్త్రీవాద సాహిత్యం అంతా స్త్రీల హక్కుల్ని ప్రశ్నిస్తూసాగింది. ఆ క్రమంలోనే అనేక మంది ఆధునిక కవులు స్త్రీల హక్కుల్ని తమ రచనల్లో చొప్పించి సమాజంలో చైతన్యాన్ని కల్గించారు. ఇనాక్‌గారి నవలలు స్త్రీలు, దళితులు, అసహాయ జనుల పక్షాన నిలిచే ఆలోచనలకు ప్రతీకలుగా కన్పిస్తాయి. వీడి నవలల్లో ఉన్న స్త్రీలు దాదాపుగా అక్షరజ్ఞానం ఉన్న, అక్షరజ్ఞానం లేని దళిత స్త్రీలే. వీరి నవలల్లోని పాత్రలు ఆధునిక సమాజంలోని నిజ జీవితాలకు ప్రతీకలు. ఇనాక్ గారి నవలల్లో స్త్రీల హక్కులకు భంగం కలగకుండా స్త్రీకి సమున్నత స్థానాన్ని ఇవ్వడం మనం గమనించవచ్చు. అలాగే స్త్రీల హక్కులను ఉల్లంఘించిన పాత్రలు కూడా మనకు దర్శనమిస్తాయి.

**విషయ వివరణ :**

1. అనాథ - స్త్రీల హక్కుల ఉల్లంఘన
2. రెండు కళ్ళు - మూడుకాళ్ళు - స్త్రీల హక్కుల ఉల్లంఘన
3. సర్కారు గడ్డి - స్త్రీల హక్కుల ఉల్లంఘన
4. రంధి - స్త్రీల హక్కుల ఉల్లంఘన

**ఆచార్య ఇనాక్ నవలలు – స్త్రీల హక్కుల ఉల్లంఘన**

**అనాథ :**

అనాథలయిన పోలి, పోలితల్లి, హేమలత, వసంత జీవితాలు ఎగుడుదిగుడుగా నడవడాన్ని చిత్రించిన నవల అనాథ.

ఈ నవలలో వేశ్యకులంలో పుట్టిన పోలి, పెళ్ళికి ముందు వేశ్యగా, భోగినిగా జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటుంది. నాటకాలు వేసే సమయంలో పోలిని ఇష్టపడి, పోలి సమ్మతితో పోలేరయ్య పెళ్ళి చేసుకుంటాడు. ఇలా పోలి, పోలేరయ్య భార్యగా గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవిస్తున్న సమయంలో పోలేరమ్మ జాతరకు గిత్తను నరకడానికి

ఎత్తిన కత్తి మెడపై పడి పోలేరయ్య మరణించడంతో పోలి అనాథ అవుతుంది. అనాథ అయిన పోలిపై అనేక మంది కామాంధుల చూపు పడుతుంది. ఇక్కడ "పురుషాధిపత్య సమాజంలో స్త్రీ అబల! నిస్తేజ! దౌర్జన్య పీడితురాలు! సహజంగా సమాజగతంగా స్త్రీ అమయకురాలు. ఆ అమయకత్వాన్ని సమాజం తనకనుగుణంగా మలచుకుంటుంది. ప్రేమ పేరుతో మెసగిస్తుంది." అన్న ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి గారి మాటలు పోలి విషయంలో మనం గమనించవచ్చు. ఈ క్రమంలో చెడ్డ అలవాట్లున్న రౌడీ, పోకిరి వెదవ 'నరసాయ్య' పోలిపై కన్నేసి, తన కోర్కె తీర్చమంటాడు ఆమె దానికి ఒప్పుకోకపోవడంతో ఆమె పూరిపాకను తగులబెట్టి, ఆమెను చంపాలని చూశాడు. ఈనవలలో వసంత అనే స్త్రీని కూడా సినిమా హాలు యాజమాని ఆమెపై కన్నేసి, ఆమెను బంధిస్తాడు.

**హక్కుల ఉల్లంఘన :**

భారత రాజ్యాంగం స్త్రీలకు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించింది. ఆస్వేచ్ఛకు భంగం కలిగితే కమీషన్ ఆఫ్ సతి (నివారణ) చట్టం 1987 ఉల్లంఘించినట్లే. ఈచట్టం మహిళలపై శారీరక మానసిక దాడిని ఖండిస్తుంది. ఈనవలలో నరసాయ అనే పోకిరి, కమీషన్ ఆఫ్ సతి యాక్ట్‌ను ఉల్లంఘించాడని అర్థమవుతుంది.

**రెండు కళ్ళు - మూడు కాళ్ళు :**

ఈనవలలో 4సం॥ల సీత అనే అమ్మాయిని బెనర్జీగాంగ్ అనే మాఫియా గాంగ్, బలవంతంగా తీసుకెళ్ళి, ఆమెను ఆవిటి పిల్లగా మార్చి ఆమెపై లైంగికదాడులు చేసి, ఆమెచే భిక్షాటన చేయించి వచ్చిన డబ్బును ముసాఖాన్ ద్వారా లాక్కుంటూ జీవితాన్ని కొనసాగిస్తూ ఉంటారు.

**హక్కులు ఉల్లంఘన :**

- ఈ నవలలో బెనర్జీ మరియు ముసాఖాన్ యువతుల అక్రమ రవాణా నిరోధక చట్టం 1956ను ఉల్లంఘించినట్లు తెలుస్తుంది.
- ఈ చట్టం ప్రకారం బాలికలను, యువతలను బలవంతంగా తీసుకెళ్ళి అమ్మడం, లైంగిక దాడి చేయడం మరియు వ్యభిచారం చేయించడం, అవయవలను తొలగించి వారిని అవిటి వారిగా మార్చడం నేరం.

ఇక్కడ అంబేద్కర్ అన్నట్లు "మానవ హక్కులు ఎవరో ప్రసాదించిన వరాలు కావు, ప్రతి మనిషి జన్మతో పొందే సహజ హక్కులు" వాటి ఉల్లంఘనకు పాల్పడడం అన్నది అపరాదం.

**సర్కారు గడ్డి :**

ఈ నవలలో సర్కారు జిల్లాల నుంచి వచ్చిన గడ్డిని దించే 14 హమాలీ ముఠాలకు నాయకుడైన దళిత ముఠామేస్త్రీ మూడు పెళ్ళిళ్ళు చేసుకొని, ముగ్గురు భార్యలకు కలిపి, 10 మంది సంతానాన్ని కన్నాడు. ముగ్గురు భార్యలతో సేవలు చేయిచుంకుంటూ సంతోషంగా జీవితాన్ని గడుపుతూ ఉంటాడు.

**హక్కులు ఉల్లంఘన :**

హిందూ వివాహ చట్టం 1956 ప్రకారం పురుషులు లేదా స్త్రీకి ఒకరి కంటే ఎక్కువ భార్యలు భర్తలు ఉంటే అది నేరం. మొదటి భార్య బ్రతికుండగానే రెండవ పెళ్ళి చేసుకోవడం అనేది ఈనవలలో చిత్రీకరించబడింది.

ఈ నవలలో దళిత ముఠామేస్త్రి మొదటి భార్య, ఏకపత్నీవ్రతుడైన భర్త కావాలని కోరి, ఇతనిని వివాహం ఆడి ఉండవచ్చు. కానీ మొదటి భార్య హక్కుని, స్వేచ్ఛను ఉల్లంఘిస్తూ ముఠామేస్త్రి మరో రెండు పెళ్ళిళ్ళు చేసుకోవడం అనేది హిందూ వివాహ చట్టం 1956కు విరుద్ధం. ఇదే నవలలో హైస్కూలు విద్య కూడా పూర్తికాకుండానే అనంతపురం జిల్లా బెళుగుప్ప దగ్గర పల్లెవాసులైన లచ్చుమక్క, యంగటేశులు, పుసుపు కొమ్ములతో పెళ్ళి చేసుకుంటారు. ఇది బాల్య వివాహాల నిషేదచట్టం 2006కు వ్యతిరేకం.

**రంధి :**

ఈ నవలలో 'సువ్వి' అనే వేజెండ్ల మాదిగ అమ్మాయి చదువుకోవడం రాముడనే శూద్రపు కులస్థుడికి నచ్చక, ఆమెను వేధించి మానభంగం చేస్తానని ప్రమాణం చేసి, వివాహం నిశ్చయమైన సువ్విపై మానభంగం చేయడానికి ప్రయత్నిస్తాడు. ఆ తరుణంలో సువ్వి ప్రాణ కోల్పోయిందని నిశ్చయించుకుని రాముడు వెళ్ళిపోగా సువ్వి తండ్రి కోటయ్య సువ్విని కాపాడి చందిరికి ఇచ్చి వివాహం చేశాడు. పెళ్ళిన సువ్విపై కూడా రాముడు అనేక మార్లు దాడికి పాల్పడి ఆమెకు మత్తు ఇంజక్షన్లు ఇచ్చి, చంపాలని చూశాడు.

**హక్కుల ఉల్లంఘన :**

భారతీయ మహిళలకు తన మాన, ప్రాణాలను కాపాడుకునే హక్కు భారతరాజ్యాంగం కల్పించింది. భారతీయ మహిళలను ఆత్యాచారం, బంధించడం లాంటివి చేసిన వ్యక్తులకు భారతీయ శిక్షాస్మృతి 1960 చట్టం ప్రకారం శిక్షార్హులు.

ఈ రంధి నవలలో రాముడు పైహక్కు ఉల్లంఘించినట్లు తెలుస్తుంది.

**ఉపసంహారం :**

ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి నవలల్లో స్త్రీల హక్కులను ఉల్లంఘించిన పాత్రలు అక్కడక్కడ దర్శనమిస్తాయి. సమాజాన్ని చిత్రించాలని, సహజంగా వాస్తవికంగా ఉన్నదిఉన్నట్లుగా చిత్రించాలని ప్రయత్నించాను. ఉన్నదున్నట్లుగానే గాక ఉండవలసిన, ఉండబోయే, ఉండి తీరాల్సిన సమాజాన్ని చిత్రించడంలో నా లక్ష్యం దాగివుంది" అన్న రచయిత మాటలు వాస్తవిక సమాజాన్ని చిత్రించాలన్న రచయిత ఆరాటానికి ప్రతీకలు. స్త్రీ హక్కులను ఉల్లంఘించే వ్యక్తులు నిజ జీవితంలో ఉన్నారు కాబట్టే రచయిత తన రచనల్లో వారిని చేర్చారని అర్థమవుతుంది. స్త్రీల హక్కులను పరిరక్షంచవలసిన అవసరాన్ని నవలల ద్వారా సూచించారు రచయిత.

**ఆధార గ్రంధాలు :**


1. అనాథ
2. రెండుకళ్ళు - ముడు కాళ్ళు (ఆచార్య కొలకలూరి ఇనాక్ నవలా సాహిత్యం సమాజ సందర్శనం)
3. సర్కారు గడ్డి
4. రంధి
5. ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్యంపై విమర్శనం, సం: ఆచార్య కొలకలూరి మధుజ్యోతి
6. ఆచార్య కొలకలూరి ఇనాక్ షష్టిపూర్తి సన్మాన సంచిక
7. ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సమాలోకనం. సం. గుజ్జర్లమూడి కృపాచారి
8. Google


★★★

భావవీణ BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*

# ఇంజమూరి నర్సిములు పాటలు - భాషా విశేషాలు



మఠంస్వామి రేవప్పయ్య
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్,
ఫోన్ : 9441140238.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**వ్యాస సంగ్రహం :**

ఆత్మ గౌరవం కోసం కలం కత్తిని పదును చేసుకొని మొదలుపెట్టిన యుద్ధంలో తనకు ఎదురైన ప్రతి విషయాన్ని పాటగా మలుచుకున్న పోరాట యోధుడు ఇంజమూరి నర్సిములు, కలం పేరు "న్యూ రివల్యూషన్" పొడిగా "ఎన్నార్"గా సుప్రసిద్ధుడు. సమాజాన్ని సంస్కరించే ఉపాధ్యాయుడిగా, కవిగా, కార్యకర్తగా, నాయకుడిగా, గాయకుడిగా తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకుంటూ పోయిన దళిత బహుజన బహురూపి. మార్క్సిజం, అంబేద్కరిజంల వెలుతురులతో ప్రకాశిస్తున్న దళిత మేధావి ఇంజమూరి నర్సిములు.

ఈ పాటలన్ని ఎవరి మొప్పుకోసమో రాసినవి కావు. ఒక్కసారే రాసినవి కూడా కాదు. సామాజిక పరిస్థిలకు అనుగుణంగా అనేక ఉద్యమాలను యాది జేస్తూ, నిరంతర పోరాటాలను ప్రతిబింబిస్తూ కేవలం ప్రగతిశీల భావ జాలాలను మరికొన్నిసార్లు విప్లవ భావాలను నిర్భయంగా ప్రజలకు ఎలుగెత్తి వినిపించిన చైతన్య నగారాలు.

**కీలకాంశాలు :**

పాటను కొచ్చెగా చెక్కుకొని వస్తాడీ కవి. తను ఏం రాసినా ప్రజల కోసమే. అది కూడా ప్రజల భాషలోనే, ప్రజల సమస్యలపైనే. పాటను జనం గుండెల్లో కూర్చోబెట్టి ఊరేగిస్తాడు. జోలపాట మొదలు బీడీలు చేస్తూ పాడే పాటలు, నాట్ల పాటలు, బతుకమ్మ పాటలు, ఉద్యమ పాటలు, సంతోషానికి, దు:ఖానికి, లాలనకి, పాలనకి, అస్తిత్వ పోరాటానికి, అసలైన ఆరాటానికి, అన్నింటికీ పాటై మోగుతాడు ఇంజమూరి నర్సిములు. ప్రతీది తెలంగాణ భాషలోనే, శ్వాసలోనే పలికిస్తాడు కవి.

**ప్రవేశిక :**

మానవుడు తన అభిప్రాయాలను, ఆలోచనలను నోటితో వ్యక్తం చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయమే

భాష. మానవుడు మొదట తన భావాలను ధ్వనుల ద్వారా, సంకేతాల ద్వారా ఇతరులకు తెలియజేసేవాడు. తర్వాత చిన్న చిన్న పదాలను ఉచ్ఛరించడం ప్రారంభించి భాషను నిర్మించుకున్నాడు. 'భాష్' అనే ధాతువు నుండి పుట్టింది 'భాష' శబ్దం. ఈ ధాతువుకు 'టు స్పీక్' (To speak) అనే అర్థమున్నది. 'భాష్యతే అనయా ఇతి భాషా' అంటే భాషించేందుకు సాధనమయ్యేది అని భాష శబ్దానికి వ్యుత్పత్తి. భాషను భాషావేత్తలనేకమంది అనేక రకాలుగా నిర్వచించారు. ఆచార్య గోళ్ళ నారాయణరెడ్డి (జి.ఎన్.రెడ్డి) తన 'భాషా విజ్ఞాన పరిచయం'లో "పరస్పర భావ ప్రకటనకు, సంభాషణకు, ఆలోచనకు మానవులకున్న అత్యద్భుత సాధనం భాష" అని నిర్వచించాడు. అలాగే బూదరాజు రాధాకృష్ణ "తమ తమ అభిప్రాయాలను అన్యోన్యంగా తెలుసుకోవటానికి ప్రజలు ఉపయోగించే ధ్వని సమాహారమే భాష" అన్నారు. ఈ నిర్వచనాలను బట్టి భావ ప్రకటనకు ఉపయోగపడే ప్రధాన సాధనమే భాష అని, సమాజంలో ఒకరి భావాలు మరొకరికి తెలియటానికి వీలుగా ఏర్పడిన ధ్వని సంకేతాల నియత నిర్మాణమే భాష అని స్పష్టమవుతుంది.

**విషయ వివరణ :**

**తెలంగాణ భాషా అస్తిత్వం – చారిత్రక నేపథ్యం :**

తెలంగాణ ప్రజలు మొదటి నుంచి కాపాడుకోవడానికి తండ్లాడిన వాటిల్లో భాష అత్యంత ప్రాధానమైంది. కాకతీయులు పతనమైన తర్వాత మొగలులు, ఢిల్లీ పాదుషాలు, గోల్కొండ సుల్తానూ, నిజాం నవాబులు, బ్రిటీషర్లు పరిపాలించిన నేపథ్యంలో భౌగోళికంగా తెలంగాణ ప్రాంతం తన అస్తిత్వాన్ని కొంత కోల్పోవలసివచ్చింది. తెలంగాణ భాష తన స్వేచ్ఛను పోగొట్టుకొని తన ఇంటిలోనే తను అనాథ అయ్యింది. సుమారుగా నాలుగు వందల ఏండ్లు తెలుగేతర భాషలు అధికారభాషలుగా చెలామణి అయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తర్వాత కూడా తెలంగాణ భాషకు ఏనాడు గౌరవం దొరకలేదు. ఆంధ్రరాష్ట్రం నుంచి వచ్చిన వలసవాదులు తెలంగాణ భాషకున్న గౌరవాన్ని కూడా దిగజార్చారు. తెలుగు చలన చిత్రాల్లలో తెలంగాణ యాసను ఒక దుష్ట భాషగా, వికట భాషగా వక్రీకరించి చూపించారు. ప్రతినాయక పాత్రలకు, కమెడియన్లకు మాత్రమే మన యాసను పరిమితం చేసారు. ఏ భాషకైనా మాండలికమే జీవధాతువు. మాండలికాల్లో తేడాలు, యాసలు, వ్యత్యాసాలు ఉండడమే భాషకు జీవలక్షణాలు. ఈ సంగతి మరచిపోయి వలస ప్రభుత్వాలు తెలంగాణ యాసను తొక్కేయాలని చూసినప్పుడు, తెలంగాణ ప్రజలు తమ జీవనాడిని ఎప్పటికప్పుడు పరిరక్షించుకున్నారు.

**ఇంజమూరి నర్సిములు (ఎన్నార్) పాటల ప్రత్యేకత :**

కవి తాను ఏ ప్రాంతం వాడైతే అతని మీద ఆ ప్రాంతం భావజాలకు సంబంధించిన ప్రభావం తప్పక ఉండి తీరుతుంది. ఇంజమూరి పాటల్లో తెలంగాణ యాస ప్రాణపదమై అగుపడుతుంది. ఈ విషయంలో ఇంజమూరిపై కాళోజి వ్యవహారిక భాషా ప్రభావం స్పష్టం. అందునా ఇంజమూరి సొంతగడ్డైన మెతుకు సీమ (మెదక్) భాష సుస్పష్టంగా కనిపిస్తుంది. ఇంజమూరి (ఎన్నార్) ఎప్పుడు యతి ప్రాసల కోసం, శ్రుతిలయలకోసం, ఉపమాన ఉపమేయ అలంకారాది శాస్త్రాల కోసం పాటలు రాసిన కవి కాదు. కళ్ళముందు జరుగుతున్న దోపిడి-దౌర్జన్యాలు, ఆకలి - దప్పికలు, అత్యాచారాక్రంధనలు, భేదాలు-మోదాలు మొదలగు అనేక సంఘటనల సజీవ సాక్ష్యాలే ఆయన పాటలు. ఎవరో మెచ్చుకోవాలని కాక తన గుండెకు ఏ సమస్యల పలుకులు మొలకలై గుచ్చుకున్నప్పుడు కలం నుండి జలజల రాలిన బాష్పాలు ఆయన పాటలు; ఇవి స్పటికమంత స్వచ్ఛమైనవి. ఏ ఉలుకులు ఒయ్యారాలు పోక, వంద అష్ట వంకరలు తిరగక, తేటగా సూటిగా తాను చెప్పదలచిననదేదో నిర్మొహమాటంగా, కుండ బద్దలు కొట్టినట్టు ఉండడం ఎన్నార్ పాటల ముఖ్య లక్షణం. తెలంగాణ సంస్కృతి - పాటల వైవిధ్యంతెలంగాణ ప్రాంతీయ అస్తిత్వం, ఇక్కడి సంస్కృతి పొరుగునున్న ఆంధ్రప్రదేశ్ కంటే విభిన్నమైంది. ఆంధ్రప్రాంతంలో ఆంగ్లేయుల ప్రభావం వల్ల ఆంగ్లపదాలు అక్కడి భాషలో కనిపిస్తే, తెలంగాణలో ఉర్దూ, అరబ్బీ, పారసీ, కన్నడ, మరాఠి పదాల పోహళింపు

ఎక్కువ. ఇవన్నీ కలసి తెలంగాణ భాషకు ఒక విలక్షణతను సంతరింపజేసింది. తెలంగాణ సంస్కృతిలో పాట ప్రాణసమానమైంది; పాట లేకుండా తెలంగాణ సంస్కృతి లేదు. ఈ పాటకు మూలం గ్రామ సంస్కృతిలో ఉన్న శ్రమయే కారణం. ఇక్కడి ప్రతి ఉద్యమం పాటతోనే మొదలైంది. ప్రత్యేక తెలంగాణ సిద్ధించడానికి కూడా పాటయే ప్రధాన కారణం. ఇంజమూరి పాట కూడా తెలంగాణ సమాజంలో ఒక పరివర్తన తీసుకొనిరావడానికి ఎప్పుడూ ముందుంది. మాండలిక పదాల విశ్లేషణ"ఒక భాషా సమాజం వారు వ్యవహరించే భాషలో వైయక్తిక భేదాలు, ప్రాంతీయ భేదాలు, కులవర్గ వృత్తుల్ని ఆశ్రయించిన భేదాలు తప్పక ఉంటాయి. వీటినే మాండలికాలు (Dialects) అంటారు". తెలంగాణ జీవితపు యథార్థ గాథలను లోతుగా పరిశీలిస్తూ తెలంగాణ మాండలిక భాషలో గత నాలుగు దశాబ్దాల నుండి కవి రచయితలు వైవిధ్యం సృష్టిస్తున్నారు. సామాజిక నిబద్ధత సాహిత్యానికి ఉండాలన్న విషయాన్ని ఇంజమూరి తన పాటల ద్వారా నిరూపించారు. ఇంజమూరి తన పాటల మొదటి, రెండవ సంపుటాల్లో ఉపయోగించిన కొన్ని ముఖ్యమైన మాండలిక పదాలు, వాటి భాషా విశేషాలు క్రింది పట్టికలలో చూడవచ్చు:

**ఎన్నార్ పాటలు మొదటి సంపుటి – పదకోశం**

| క్రమ సంఖ్య | మాండలిక పదం | భాషా విభాగం / మూలం | ప్రామాణిక అర్థం | పాటల్లో ప్రయోగం |
|---|---|---|---|---|
| 1 | సెర్వు | దేశ్యం | చెరువు | వేల సంఖ్యలున్న సెర్వుకుంటలు. |
| 2 | దుంకు | దేశ్యం | దూకు, దుముకు | చెంగుచెంగునా చేపపిల్లలు దుంకే కాలం ఏమైపాయే. |
| 3 | బాడ్సె | వైకృత విశేషణం | బాడిస | వడ్రంగి బాడ్సె మూలవడ్డాది. |
| 4 | మస్కురోళ్ళు | ఉర్దూ జన్యం | సుంకరోళ్ళు | మస్కురోల్లకు, మంగలోల్లకు, మాదిగోల్లకు వట్టి చేతులే మిగిలినాయి. |
| 5 | పోరగాల్లు | దేశ్యం | పిల్లగాండ్లు | చదువుకున్న మా పోరగాల్లకు కొలువులేమి దొరుకలేదురా. |
| 6 | సేతుల | విశేష్యం | చేతుల్లో | నారును సేతులబట్టి నాట్లువేయంగరో. |
| 7 | ఇగనన్న | అవ్యయం | ఇకనైనా | ఇగనన్న మేలుకొని ఒక్కటౌదాములే. |
| 8 | సింగిడి | విశేష్యం | ఇంద్రధనువు | తొలిపొద్దు పొడుపోలే సింగిడిపూతవోలే. |
| 9 | సోపతి | ఉర్దూ జన్యం, విశేష్యం | స్నేహం | సోపతన్న దోస్తానన్న ఫ్రెండ్షిప్ అదేనయా. |
| 10 | కంపెండ్లు | ఆంగ్ల జన్యం, విశేష్యం | కంపెనీలు | కంపెండ్లన్ని మూతబడితే కార్మికన్నల కడుపుమాడె. |
| 11 | ఇజ్జత్ | ఉర్దూ జన్యం, విశేష్యం | ప్రతిష్ఠ, పరువు, మానం | ఇజ్జత్ కోసం ఆరాటపడ్డా వెంటబడి సంపుడాయె. |
| 12 | పొప్పెడి సెట్టు | విశేష్యం | బొప్పాయి చెట్టు | మట్టిలో మునిగె రైతన్నను పొప్పెడి సెట్టు ఎక్కించినారు. |

| | | | | |
|---|---|---|---|---|
| 13 | మట్కా | విశేష్యం | సట్టా వ్యాపారము (జూదం) | సారా బందుజేయనోడు మట్కా బందు జేయనోడు. |
| 14 | గరిబు | హిందుస్తానీ జన్యం, విశేష్యం | బీదవాడు | గాంధీ, ఉస్మానియాలే గరిబులకు దిక్కునాయినా ఓరినాయనో. |
| 15 | బొంద | విశేష్యం | సమాధి, గుంత | లేనివాళ్ళు బొందకైరి ఓరినాయనో. |
| 16 | సర్కార్ | హిందుస్తానీ విశేష్యం | ప్రభుత్వం | సారా సర్కారోన్ని సవాల్ జేయాలే. |
| 17 | పిరెం | వైకృత విశేషణం | ఎక్కువ వెల, ప్రియం | కొందామంటె పిరెం పిరెం, తిదామంటె గరం గరం. |
| 18 | గోస | విశేష్యం | ఘోష, బాధ, ఉసురు | సెప్పరాని బాధలు మిగిలే, సూడరాని గోసలు మిగిలే. |
| 19 | బంజర్ల గొడ్డు | హిందుస్తానీ విశేష్యం | బందెల దొడ్డిలో పశువు | బంజర్ల గొడ్ల తీరు బతుకలేను బావ. |

## 2. ఎన్నార్ పాటలు రెండవ సంపుటి – పదకోశం

| క్రమ సంఖ్య | మాండలిక పదం | భాషా విభాగం / మూలం | ప్రామాణిక అర్థం | పాటల్లో ప్రయోగం |
|---|---|---|---|---|
| 1 | మెహర్భాని | ఉర్దూ విశేష్యం | దయతోచేసే ఉపకారం | మెహర్భాని కోసమెపుడు నీవు రాయొద్దు. |
| 2 | రంది | దేశ్యం, విశేష్యం | చింత, యావ, మనోవ్యాధి | వికలాంగులారా మీరు దిగులు జెందకండి....రందిజెందకండి |
| 3 | ఆగం | దేశ్యం, విశేష్యం | అల్లరి, గలభా, నాశనం | అడవినే నమ్ముకున్న అడవిబిడ్డలు ఆగం. |
| 4 | సోయి | దేశ్యం, విశేష్యం | స్పృహ, ధ్యాస | పరీక్షలు అయ్యేదాక, సోయిలవుండురో జర సోయిలుండురో. |
| 5 | ఆవారా | ఫారసీ జన్యం | పోకిరి, దేశ దిమ్మరి, బద్మాశ్ | పనిపాటలు లేక పోరలు ఆవారగ దిరుగుతున్నరు. |
| 6 | కయ్యందీసుడు | దేశ్యం, విశేష్యం | లడాయీ, జగడము, యుద్ధము | ఏమివాడనో, ఏమి ఊరో తాగితాగి కయ్యందీస్తరు. |
| 7 | బాంచెన్ | దేశ్యం, విశేష్యం | బానిస, బానిసను అనడం | అండలేని బతుకుబండి నడిపిస్తున్న... కొడుకా బాంచెనైతా |
| 8 | పైస | ఉర్దూ జన్యం, విశేష్యం | డబ్బు, దమ్మిడీ | పైస బలము లేకపోయినా కులబలము ఉండాలంటరు. |

| | | | | |
|---|---|---|---|---|
| 9 | పాలోల్లు | దేశ్యం, విశేష్యం | దాయాదులు, భాగార్లు | ఏ బలములేని వాల్లమూ పాలోల్లు కక్ష గదుతరు |
| 10 | కంగాలు | దేశ్యం, విశేషణం | చెడినది, నీచము, అసహ్యాము | ఈ కంగాలు పనులేందో ఓ సారులు పనిచేసే |
| 11 | బాయి | దేశ్యం, విశేష్యం | బావి, బొంద | బలవంతం పెండ్లిజేస్తే బాయిలవడి చస్తనే. |
| 12 | జబర్దస్తీ | అరబ్బీ, ఫారసీ జన్యం | బలాత్కారము, ఒత్తిడి | జబర్దస్తీ పెండ్లితోని బాగువడ్డదెవరమ్మా. |
| 13 | ఇమ్మతు | హిందుస్తానీ విశేష్యం | ధైర్యము, శక్తి | ఇమ్మతుఇచ్చేవాల్లేఉంటే.. ఇంజనీర్ల మౌతామాని. |
| 14 | చెల్లెండ్లు | దేశ్యం, విశేష్యం | చెల్లి, చెల్లాయి, చెల్లెలు | ఇంట్ల ఉన్న చెల్లెండ్లను యాది జేసుకో. |
| 15 | జెంగు | ఫారసీ జన్యం | యుద్ధం | జెంగుకే జై జై అందమా - మా బిడ్డల్లార |
| 16 | లాగోడి | దేశ్యం, విశేష్యం | పంట వేయడానికి అయిన ఖర్చు | లక్షలొస్తాయనుకుంటె లాగోడికి ఎల్లకపాయె. |

**ముగింపు :**

కవి రచయితల్లో ప్రాంతీయ సమస్యల పట్ల స్పందన ఎక్కువైనప్పటి నుండి మాండలిక భాషా ప్రయోగం కూడా విస్తృతంగా సాగుతోంది. ప్రాంతీయ వృత్తి మాండలికాలకు తెలంగాణ ప్రజా సాహిత్యంలో, ముఖ్యంగా పాటల్లో సముచిత స్థానం లభించింది. ఇంజమూరి నర్సిములు తన పాటల్లో అవసరానికి అనుగుణంగా తెలంగాణ దేశ్యపదాలను, ఈ ప్రాంత చరిత్రతో మరియు జనజీవనంతో మమేకమైన విభిన్న అన్యదేశ్యాలను (ఉర్దూ, ఫారసీ, అరబ్బీ, హిందుస్తానీ మొదలైనవి) ప్రయోగించి తన ప్రాంతంపై, మాతృభాషపై ఉన్న మమకారాన్ని అద్భుతంగా ఋజువుచేసాడు. ఆయన పాటలు కేవలం కళాఖండాలు కావు, తెలంగాణ అస్తిత్వానికి, భాషా పరిపుష్టికి నిలువెత్తు సాక్ష్యాలు.

**ఆధారగ్రంథాలు :**


1. ఎన్నార్ పాటలు మొదటి సంపుటి,
2. ఎన్నార్ పాటలు రెండవ సంపుటి,
3. ఆచార్య గోళ్ళ నారాయణరెడ్డి, భాషావిజ్ఞాన పరిచయం (జి.ఎన్.రెడ్డి),
4. వ్యావహారిక భాషా వికాసం.బూదరాజు రాధాకృష్ణ,
5. మహతి, సాహిత్య వ్యాసాలు, యువభారతి.


★★★

BHAVAVEENA
(A Monthly Peer-Reviewed Telugu Research Journal)
Journal of Arts, Literary, Culture & Language Study
ISSN 2456 - 4702
Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002. Andhra Pradesh, India. Cell : 7386529274, 7989781963.
BHAVAVEENA | Volumne-23 | Issue-5 | May 2026 | Peer-Reviewed | ISSN No. : 2456-4702 | RNI No. APTEL/2003/12253
**Article Link :** *https://www.bhavaveena.com/*



# The Writer's Way of Understanding about the Pagodas At Mavalivaram
## (A study of writer's way on Temple sculpture)

***Dr. Naga Janu Surepally***
Art Education faculty, HuzurNagar, Suryapeta, Telangana.

సమర్పణ (D.O.S) : 20-05-2026 ఎంపిక (D.O.A) : 28-05-2026 ప్రచురణ (D.O.P) : 01-06-2026

**Abstract :**

Descent of Ganga is the most remarkable sculptural composition at Mahabalipuram.it is one of the largest and oldest sculptural panel know in the world. In this famous relief, the story of the descent of Ganga has engraved on large boulders of granite rocks, there is a narrow fissure in which the Nagraj and Nagkanya (the god and goddess of serpentines ) have been carved out.On this relief panel, the sculptors had carved out celestials like the sun, the moon and earth, water and Rumph's. Among the numerous humans, animals, and deities and other creatures, a prominent bearded figure is identified as Bhagirath, who is standing on one leg and stretching his arms upwards to pray lord Shiva to release one stream of the Ganga from his hair locks and flew her down on the earth for sake of human being.Two well modelled and life, like elephants along with one cat balancing on her two rear legs, a deer, lion and ducks have also been shown.This relief, measured about thirty meters in length and more then fifteen meters high.It was engraved during the regime of Mahendra Varman -1 and son Mamalla, it is also know the Arjuna's Penance. This temple sculpture of few famous research scholars bellow i am finding /covered those writers way of understandings about the Pagodas and at Mavalivaram

**Key words :**

Pagodas, Arjuna penance, Roct Art, Sculpturs,storytelling.

**Introduction :**

Descent of Ganga is the most remarkable sculptural composition at Mahabalipuram.it is one of the largest and oldest sculptural panel know in the world. In this famous relief, the story of the descent of Ganga has engraved on large boulders of granite rocks, there is a narrow fissure in

which the Nagraj and Nagkanya (the god and goddess of serpentines) have been carved out.On this relief panel, the sculptors had carved out celestials like the sun, the moon and earth, water and Rumph's. Among the numerous humans, animals, and deities and other creatures, a prominent bearded figure is identified as Bhagirath, who is standing on one leg and stretching his arms upwards to pray lord Shiva to release one stream of the Ganga from his hair locks and flew her down on the earth for sake of human being.Two well modelled and life, like elephants along with one cat balancing on her two rear legs, a deer, lion and ducks have also been shown.This relief, measured about thirty meters in length and more then fifteen meters high.It was engraved during the regime of Mahendra Varman -1 and son Mamalla, it is also know the Arjuna's Penance. This temple sculpture of few famous research scholars bellow i am finding /covered those writers way of understandings about the Pagodas and at Mavalivaram.

**Kavalilakshamayya :**

I would like writing about Kavali lakshamayya, was born in Andharapradesh. I would like write about Kavali article is the pagodas and at Mavalivaram. What he is express of stories, his way of seeing according to Hindus stories. He was written of the pagodas and at Mavalivaram. His was description of pagodas according to Mahabhratham and Ramayanam. He is written every part of icons while form of work of art with myth of Hindus (its like Astadhasa Puranas, Ithashass), as his approaching of the story of pagodas. He is writing as subject, 1.Draupadi the lawful wife of the Pandavas. 2. Eight-armed Durga, treading with her foots the head of Mahishasura.3.large round butter ball made by Draupadi. Half of this is said to be eaten by a cat, which gives the ball a chipped appearance. The cat is seen, with its fore paws upraised, tied to the hill on which Arjuna is performing penance. 4. On the wall to the north of the Garbhagriha is Varahasvami, On the Garbhagriha story is Varahasvami. Altogether, there are nine figures at the North end.5.on the east wall and facing to the west is the story of Gaja lakshmi, on her lotus throne, altogether, there are figures of five women, one man, and two elephants' heads. On the south side (of the Garbhagriha) is a four-aremd Durga of the story, altogether eight human figures, a Lion and a Deer. Facing Varahasvami, on the south wall is eight armed trivikram. It is Bali Chakravati had given him there paces of land of the story. Brahma is bathing this foot with water from his scred water pot and worshipping it. In front os Vishhnu is Jambavat, according to Astadhasa Puranas.6. On the East side of hill, the rock has been fashioned into figures representing Arjua's penance, as (in the story of ) kirata and Arjuna. on krishana's left the rock is fissured, to naga-maind. 7.not only subjects very icon of the stories, it's like indra, dramaraja, bhima, isvars, garudas,gandharavars,kinnaras,kim purushas, siddhas, vidyadharans pramathas, rishis, five pandavas, rayala gopuras, krishan hold up the mountain govardan with his left hand like an umbrella, abhaya to the gopikas, balaram, vrishbhesvara, ramanujas, velugoti singham nayadu, pasupathi, paramesvara is brahma with fouer faces. Below paravati and prameshvara. The south of the king harisekhra, varadarajasvami, punaya . srirama ,anjaneyas, mahamuni, subhramanysavami, siva. Vimana etc. Here I would like review of his article. kavali lakshamyya was every place and every icons of the stories written. But he was not written specially icon of village goddess (garamadevathalu) names, their work of art. He was written only Shivas temples off what there place work of art and stores, (Shiva temples in front of temples their called Garamadevathalu ), but ( Shiva ) in front of some temples (Pontalinganna godess) work of art, stores and myth of their lives culture, why he was not written? he was great writer, what I wrote story have According to Astadhasa puranus. And Encylopaedia of South Indian Folklore was written by Dr.Pulikonda Subhchary.

He was written as objects, with link to subjects. His is took the materials of temple architectures, culture instruments, goddess off things. it like as day to day life lives their part of thing it likes facing varahasvami,on the south wall, Is armed trivikrama, holding the sankha ,chakra, gadaand etc. Arjuna holding the pasupatastra, damarukama, trisulam. *Seated in the lotus position.* From depiction of the stores any goddess customs, they were expressions, with dramatic way...And hand crafts things. The story had been going (eyes) with great part of culture linked subjects and objects.

**J.Goldingham :**

I would like writing about J.Goldingham article. What he written about the seven pagodas at Mahabalipuram. His knows as visuals work of art, so he has written the story his way of style.1.the attention, passing over the smaller objects, is first arrested by a Hindu pagoda, covered with sculpture, and hewn from a single mass of rock. The surface of the rock ,about ninety feet in extent, and thirty in height covered with figures in bas-relief. A gigantic figure of the god Krishna is most conspicuous, with Arjuna his favorite, in the Hindu attitude of prayer. Here void of flesh, as to representation of a living person. Below is a venerable figure, said to be the father of Arjuna. And here are the representations of several animals, and of one which the Brahmans name simha, or lion. But by no means alikeness of that animal, wanting the peculiar characteristic, the mane. 2. This scene, his understand, is taking from whose actions are celebrated in that work. This was probably intended as a place of worship. A scene of sculpture fronts the entrance, said to represent Krishna attending the herds of Ananda. 3. One of group represents a man diverting an infant, by playing on a flute, and holding the instruments as we do. A gigantic figure of the god, with the gopis, and several good representations of nature, are observed. 4. The Braman before mentioned informed him that their Puranas contained no account of any of the structures here described, except the stone pagodas of bricks at the village, built by Dharmaraja and his brothers. How he ever, gave him the following traditional account. he is written about the stores according to inscriptions at Mahabalipuram. He understood of the story according to inscription.

**Both Conclusion :**

Kavali lakshamayya was concluded not only Arjuna's, Ganavatans. He is written as a pagodas and monuments, what was showing pagodas as work of art at Mamabalipuram, his articulated every icons tap to bottoms with their customs, it understands of village materials. It's like "Nulaka Mancham" in Telugu, (it's like sleeping bed cuts), Vadera community carving stones,Viswabramin(like Gold Smiths, wood carving etc.) Materials, Gola community were things. He was wrote myth and Mahabharatam stories while *relations* are According to myth *their relationships* with *one* another. he was founded countable number of animals, birds, male, female figures, gopurams, pillars, he is knowing of culture of goddess so his wrote every things with mandalikam words, some times village language words(it's like village every one are knowing). J. Goldingham is finally wrote his also representation of Hindu goddess based on story .he was took scenece, his understated take from the Mahabharata. As knows of visual art person his took forms of icons and work of art as mathematical calculations. Its like countable word and numbers of rocks, pagodas, etc. he is written every thing is said to be, said to be. Some stores were his way wrote. It's like projects.

**Ananda K. Coomaraswamy :**

Here I would like saying about *Ananda*K. *Coomaraswamy.*.he was expression the story of subjects and objects.1.with these sculptures must be mentioned the open-air rock-cut tirtham commonly knows as Arjuna's Penance" it's like — here a great rock wall with a median fissure, had

been covered on both sides with sculptured figures of deities, human beings, nagas, and animals of all kinds, approaching or facing towards the fissure, and for the most part with hands joined in adoration.2.the Dravidian temple in its simplest form it's like of stories examples probably shiva, an emaciated yogi(Bhagairatha figure).3.the fissure is occupied by the Nagas, who are beings associated with the waters.5.Amongesht which the monumental elephants may be spicily mentioned.4.May be intention of him, it's like in the same style and probably of the same period are the kapila and unfinished elephants of the isurumuniya vihara at Anuradhapura in Ceylon.

5. He was wrote the story commonly known as"Arjuna's Penance", and if any further evidence were needed to support the suggestion of goloubew that the whole scene represents the Descent of the ganges.6.named after the five Pandavas, they all appear to be saiva shrines.the Sahadeva,dharmaraja and Bhima rathas have characteristic pyramidal roofs of three distinct storey's.

**Padma Kaimal :**

I would likewriting about Padma kaimal article way. Kaimal was expression may be 1.Do these figures, carved during the seventh century, allude to penance the warrior Arjuna undertakes in order to gain a supreme weapon' or to the mythical king Bhagiratha's successful efforts to bring the celestial river Ganga (Ganges) to earth? 2. Posed as exclusive alternatives, neither argument has won universal acceptance. Both stories corre-late with many of the figures on this rock, and yet elements of the composition resist each narrative with equal stubbornness.3. mamallapuram does not represent an isolated non-European example of these modes of expression.4. It is in the deliberate nature of these ambiguities that her find out their colleagues' political readings of the Mamallapuram relief to make the most sense.5.Many of the themes articulated in this relief converge upon a set of ideas about king-ship. 6. Here she way it's like story of Arjuna's Penance is related in the Mahabhairata and in a poem (Mahakaivya) reputedly popular at the Pallava court, the Kirataijuuniyam by Bharavi.Arjuna's story more than the other wild creatures surrounding it, it receives no particular sculptural emphasis.6.it'like of Penance in Ganga's story is only a prelude to the fall of waters, which could explain why the cleft rather than the ascetic draws the attention of almost every figure in the composition. She articulated both stories according to Research Scholar arguments.

Objects are Sharing the earthly realm with them are all manner of animals, among them lions, elephants, monkeys, lizards, turtles, deer, antelope, geese, mice, and a cat and same instruments, As well as the voices within the Descent and Penance relief itself. She is wrote with evidence and references and political who its changes, goings as work of art.

Padma kaimal and Coomaraswamy, both are written the same story but padma kaimal was says art and thinking, too king as art, with all ways.*Coomaraswamy*Was same story wrote briefly as aesthetically and story dedicated goddess.

**Vincent A. Smith :**

I would likewriting aboutVincent A. Smith what his articulate Mahabalipuram monuments story. 1. A huge relief picture, covering a sheet of rock 96 feet in length and 43 in breadth, depicts incidents in the story of the Pandava hero. Arjunas, as told in the Mahabharatha epic.2.he did not eat at all, but completed his penance by standing on the tip of his great toe, the other leg being lifted from the ground, and his hands raised above his head.3.the old worshipers lower down is the

Brahman Drona. Some lives like figure of elephants are under the proper left half of the relief, not reproduced here.4.the picture is designed for edification rather than as a work of art and is therefore lacking in composition.

Maria graham and Reginald Heber: they are wrote the there is a tradition, that a large city, and five magnificent pagodas, have been swallowed up at this place by the sea. They have mentioned, and one still entire in the village, making the seven pagodas whence the place had its name. here writer says to look at the temple dedicated to Vishnu (here called vistoo )an elegant building, highly ornamented without, but he was sented as supporting on the tip of his little finger the mountaian Goverd hana, to protect worshippers from the wrath of indea. the face of a large rock is carved into above ahundered figures of men and animals, mostly of natural size though some are much larger, and some rather smaller representing tapass of arjoou. the rest of the figures to the right and left appear in postures of adoration. Among them are birds, monkeys, lions, elephants, and figures partly human, with the legs of beasts, and wings at the hips. The five sons of pandoo (a king of India, of the Chandra vumshum, or moon race)having lost at play, to their cousin duryodum, their whole dominions, and being obliged to retire to the place there is tradition, that a large city, and five magnificent pagodas have been swallowed up at this place by the sea. Both writers wrote romantic way as subjects and objects they were knows of work of art.Maria graham and Reginald Heber and Vincent A. Smith are written their way of understanding the story and work of art.

**Conclusion :**


Those are covered iconography is the branch of history of art in which they study the images of deities, temple, sculptors styles and uges granite rock space. With the regional variation in iconography, it has been observed that the styles of images are distinct according to writer's. Finding those regions, religions, time period, ruler's they interest, the artisans way of styles like Panchabuthalu, time of working human and animals composition. Those writers understaning of temple and sculpture, and stories beyond.

**Biblography/Reference :**

1. Lakshmiah, Kavali,Description of Pagodas & C. at Mavalivaram,1803.
2. Heber Reginald, Narrative of a Journey through the Upper Provinces of India, 1828.
3. Goldingham, James, Some Account of the Sculptures at Mahabalipoorum), 1807.
4. Ananda K coomaraswami, Introducation of indian art 1877-1947.
5. VincentA.Smith, A history of fine arts in india &Ceylon , Oxford at the Clarendon press,1814. Online link: https://puratattva.in/mahabalipuram-past-references-1801-to-1900/

★★★

భావవీణ
June 2026
Journal of Arts, Literary, Culture & Language Study
Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253
Web : www.bhavaveena.com




Edited, Printed and Published by Dr. Pitta Santhi, Rohini Towers, 2/11, Brodipet, Guntur - 522002.
Andhra Pradesh, Cell : 7386529274, 7989781963, Web : www.bhavaveena.com,
E-mail : parisodhanatelugu@gmail.com, Printed at : GLS Enterprises,
Guntur - 522 002. Ph. 9494 660 509.